వేంకట్రామ గ్రంథమాల : తృతీయపుష్పము

శ్రీమద్వాల్మీకి రామాయణాన్తర్గత

# సుందరకాండము

విమర్శకశిరోమణి

బ్రహ్మశ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రులవారి

ఆంధ్ర తాత్పర్య సహితము

ప్రకాశకులు :

వేంకట్రామ గ్రంథమాల

వ్యవస్థాపకులు :

వేంకట్రామ అండ్ కో.,

విజయవాడ - మద్రాసు - హైదరాబాదు

1963

294.5922
PAP

CI

శ్రీమద్వాల ... యణాన్తర్గత

# సుంద ... ాండము

విమర్శకశిరోమణి

బ్రహ్మశ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రులవారి

ఆంధ్ర తాత్పర్య సహితము

ప్రకాశకులు:

వేంకట్రామ గ్రంథమాల

వ్యవస్థాపకులు:

వేంకట్రామ అండ్ కో.,

విజయవాడ - మద్రాసు - హైదరాబాదు

1963

హక్కులు మా యధీనము ] [ వెల రు 6-25 న.పై.

Dr. B R.A.O.U LIBRARY
Acc No. N-32
Date 29-4-1992
Call No. యాత్ర్యము. రు. 6-25 న. పై. PAP

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.N. LIBRARY
Acc.

వేంకట్రామ్ పవర్ ప్రెస్
ఏలూరు

A00A104B146

# విజ్ఞప్తి

ఆంధ్ర దేశమున అర్ధశతాబ్దికిపైగా మేము సంస్కృతాంధ్ర, ఆంగ్ల, తమిళ వాఙ్మయములందు పలుపుస్తకములను ప్రచురించి భాషాసేవచేయుట పాఠకలోక మెఱిగినదే. మునుపటికంటె మిన్నగ సంస్కృతాంధ్ర వాఙ్మయములలోని ప్రాచీన ఉత్తమగ్రంథములను సులభగ్రాహ్య మగునటుల సమర్థులగు పండితశ్రేష్ఠుల పీఠిక - లఘుటీక - ప్రతిపద టీకాతాత్పర్య విశేషార్థములను చేర్చి - సర్వాంగసుందరముగ ప్రకటించదలచి 1961 సంవత్సరమున 'వేంకట్రామ గ్రంథమాల' యనుపేరుతో నీ విభాగమును కవిపండితాశీర్వాదపూర్వకముగ నెలకొల్పి యున్నాము.

## వేంకట్రామ గ్రంథమాల - తొలిపుష్పము

ఆంధ్రభాషోద్ధారకులయిన శ్రీ కృష్ణరాయల యొక్క ఆస్థానపండితులు-మధురకవి శ్రీ ధూర్జటి వ్రాసిన శ్రీకాళహస్తి మాహాత్మ్యమును - బ్రహ్మశ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రులవారి ఉపోద్ఘాత - లఘుటీకలనుచేర్చి ముద్రించి, ప్లవ - విజయదశమి (19-10-61) నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులవారి అధ్యక్షతను, ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ అధ్యక్షులు - కేంద్రమంత్రులు అగు గౌ॥ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే ఆవిష్కరణమహోత్సవము జరిపించితిమి.

2

## వేంకట్రామ గ్రంథమాల - ద్వితీయపుష్పము

శ్రీమద్భగవద్గీత – 18 అధ్యాయములు మూలశ్లోకములును కీ॥ శే॥ ఆదిపూడి సోమనాథరావుగారి ఆంధ్రపద్యానువాదమును శ్రీ నోరిరామశర్మగారి తాత్పర్యవిశేషార్థములు, శ్రీ బులుసు అప్పన్నశాస్త్రిగారి పీఠికయు చేర్చి ముద్రించి, శుభకృతు – ఉగాది నాడు ఆవిష్కరణమహోత్సవము జరిపించినాము.

## వేంకట్రామ గ్రంథమాల - తృతీయపుష్పము

శ్రీమద్వాల్మీకిరామాయణాన్తర్గత సుందరకాండము – మూలశ్లోకములును, కాకినాడ పీఠికాపుర కళాశాలాంధ్ర పండితులు, వ్యాకరణవిద్యాప్రవీణ – విమర్శక శిరోమణి బ్రహ్మశ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రులువారి ఆంధ్రతాత్పర్యములును, ప్రబంధప్రమాతృప్రమేయవైలక్ష్యములను సుబోధముగ తెలుపుచు వ్రాసిన తొలిపలుకునుచేర్చి ముద్రించి పాఠకలోకమునకు సమర్పించుచుంటిమి.

ఈ విధముగ స్వల్పకాలములో మా వేంకట్రామ గ్రంథమాలను పుష్పత్రయముతో అలరింపచేసిన కవి పండితులకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

మా యీ ప్రయత్నమును ప్రజలును, ప్రభుత్వమును ఆదరించి, తగిన ప్రోత్సాహమొసంగ వేడుచున్నాము.

ఇట్లు
బుధజనవిధేయులు

2—1—1963

ఈదర వేంకట్రావుపంతులు,
ఈదర వేంకట్రామయ్య, బి.కాం.,
ప్రొప్రయిటర్లు:
వేంకట్రామ గ్రంథమాల - ఏలూరు.

1

# తొలి పలుకు

శ్రీరామచంద్రుఁడు శ్రీకృష్ణభగవానుఁడును భారతీయుల కనాది కాలమునుండియుఁ బరమోపాస్యమైన దేవతామూర్తులు. భారతదేశమునందు జన్మించినవారికందఱకు, శ్రీరామచంద్రుని చరిత్రముతోను, శ్రీకృష్ణుని దివ్యగాథతోను బరిచయమనునది కొలఁదిగనో, గొప్పగనో యుండకమానదు. శ్రీరామచంద్రచరిత్రమును వాల్మీకిమహర్షియును, శ్రీకృష్ణచరిత్రమును వ్యాసమహర్షియును తపస్సమాధినిష్ఠులై సకలలోకకల్యాణమునకై ప్రవచించియున్నట్లు, శ్రీమద్రామాయణ మహాభారతములందున్న యుపక్రమవాక్యములనుబట్టి తెలియుచున్నది. పుణ్యశ్లోకచరిత్రము కలికల్మషనాశకమని మనభారతీయులందఱకు దృఢమైన విశ్వాసము. అట్టి ప్రత్యయముగలవారు నేఁటికి నభ్యుదయాకాంక్షులై రామాయణ భారతములను జదువుట, చదివించుటకూడ సాగించుచు నేయున్నారు. అందును రామాయణములోని సుందరకాండమును, భారతములోని భగవద్గీతను నిత్యము నియమముతోఁ బారాయణము చేయుచుండుటకూడ, చిరకాలమునుండి వచ్చుచున్న భారతీయసంప్రదాయములలో నొకటి.

శ్రీమద్రామాయణము సకలవేదసారమైన గాయత్రీ మంత్రాక్షరములతోఁ గూర్పఁబడిన ఛందోమయమైన ఆర్షగ్రంథము. వేదప్రతిపాదితధర్మనిరూపకము. ఈ విషయ మీ క్రిందిశ్లోకమునం దిట్లు నిరూపితమైనది.

శ్లో. వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే
    వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా.

వేదవేద్యుఁడైన పరమపురుషుఁడు (భగవంతుఁడు) దశరథసుతుఁడై (శ్రీరామచంద్రుఁడై) జన్మించినపుడు, వాల్మీకిమహర్షి వలన వేదమే సాక్షాత్తుగ రామాయణమై రూపొందినదని యీ శ్లోకభావము. దీనినిబట్టి శ్రీమద్రామాయణము వేదప్రతిపాదితమై ఐహికాముష్మికఫలసాధకమైన ధర్మమును బోధించునని విదితమగుచున్నది. ఆస్తికులైన వారికి, ఉదాత్తానుదాత్తాది స్వరములతోఁగూడిన వేదమును నియమముగఁ బారాయణముచేయుటవలన గలిగెడిసుకృతము, ఛందోబద్ధమై పరమపురుషచరిత్రతోఁగూడిన రామాయణ

మును పారాయణము చేయుటవలన లభించుననునది సంప్రదాయసిద్ధమైన విషయము. కనుకనే సుకృతము నాకాంక్షించువారు వేదపారాయణముతో పాటు రామాయణపారాయణను గావించుచు నైహికాముష్మికాభ్యుదయ ముల నందుచున్నారు. ఆధ్యాత్మికాభ్యున్నతితో శాశ్వతానందమునిచ్చు మోక్షప్రాప్తికై భగవంతునారాధించుట, ఆస్తికులైన భారతీయులందఱకుఁ బ్రధానలక్ష్యము కావున తత్సాధనకై ఆర్షగ్రంథ పారాయణను, తదర్థాను సంధానము నత్యావశ్యకమగుచు వచ్చినది.

మంత్రరూపమైన వేదమును నియమముగఁ బారాయణముచేయుట వలననే విశేషముగ ఫలమునిచ్చునని వేదమునందే తెలుపఁబడియున్నది. వేదములోని పూర్వభాగములు అగ్న్యాధానము మొదలు అశ్వమేధము వఱకు నాచరింపఁదగిన క్రతువులను బోధించును. ఏయే వేదభాగమే యే క్రతువిధానమును బోధించునో, ఆయాభాగమును నియమముగఁ బఠించిన నాయాక్రతువులుచేసిన ఫలములభించునని కూడ వేదమే తెలుపుచున్నది. వేద ప్రతిపాదితమైన ధర్మమును బోధించుటకై మహర్షులు రూపొందించిన రామాయణాదిగ్రంథములుకూడ వానిని పఠించువారి కాయా భాగములందుఁ బ్రతిపాదితమైన ధర్మమును సమకూర్చుచుండుటచే వేదమును నియమముతోఁ బారాయణము చేసినట్టులే, యార్షగ్రంథపారాయణముచేసి యభ్యుదయము నందుచుండుట మనకుఁ జాలకాలమునుండి యవ్యాహతముగ వచ్చుచున్న సంప్రదాయము.

శ్లో. సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనన్దనః
పార్థో వత్స స్సుధీ ర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్.

ఉపనిషత్తులన్నియు గోవులు. నందగోపసుతుఁడైన శ్రీకృష్ణుఁడు పాలుపితుకువాఁడు. అర్జునుఁడుదూడ. గొప్పదైనగీతామృతము (భగవద్గీతయను నమృతము) పాలు. విద్వాంసుఁడీ పాలుత్రాగువాఁడు. దీనినిబట్టి తెలియ వచ్చునదేమన – భగవద్గీత యుపనిషత్సార భూతమని. కావుననే మోక్షముఁ బడయఁగోరువారీ భగవద్గీత ననుసంధానించుచుందురు. గీతాసారము నాస్వాదించుటకు విద్వాంసుఁ డధికారి యనుటచే దానికి సరిపడినబుద్ధి సౌష్ఠవమున్నవాఁడు ఆగీతాదుగ్ధమమృతత్వము నిచ్చునని యీ శ్లోకమునుబట్టి తెలియవచ్చుచున్నది.

మోక్షార్థులు భారతాంతర్గతమైన భగవద్గీత నెట్లు పారాయణము చేయుదురో, ఐహికాభ్యుదయమును గోరువారు, రామాయణాన్తర్గతమైన సుందరకాండమునట్లే పారాయణము చేయుచుందురు. భగవద్గీతలో తెలిపిన విధముగ నాల్గురీతులయిన వ్యక్తులు భగవంతుని భజించుచుందురు. వారిలో ఆర్తులు (క్లేశములచేఁ బీడింపఁబడినవారు) మొదటివారు. అట్టి వారి కీ సుందర కాండ పారాయణ ముఖ్యముగఁ గ్లేశనివారకము, అభ్యుదయసంధాయకమును. ఈకాండములోఁ గ్లేశమునందుఁ జిక్కుకొనియున్న సీతకు శ్రీరామునకు, వారికనుచరులుగా నుండిన సుగ్రీవాదివానరులకు ఆశ్వాస మేర్పడినదిగాన దీనిని బఠించు పాఠకులకుఁగూడ హృదయమునందడుగడుగున నాశ్వాస మేర్పడుటతోపాటు విజయలాభ సమన్వితమైన యానందము గలుగుచుండును. హనుమంతుఁడు తానారంభించిన కార్యమున విజయము సాధించి, సఫలోద్యోగుఁడైనాఁడుగనుక, నేదేనిపని ప్రారంభించి విజయము నాకాంక్షించు వారి కీ సుందరకాండ పఠనము సర్వథా కార్యసాఫల్య సంపాదకమనుట నిర్వివాదమైన విషయము.

సుందరకాండ పారాయణమువలన, రామాయణమంతయుఁ బారాయణము చేయుటవలనఁ గలిగెడిఫలము లభించుననునదిగూడ నొక విశేషము. సుందరకాండములో రామాయణారంభమునుండియు జరిగినకథను, హనుమంతుఁడు శింశపా వృక్షముపైనుండి సీతాదేవి కాశ్వాసముగలుగుటకై సంక్షేపముగఁ దెలుపును. తరువాతఁగూడ, సీతాదేవి నోదార్చి, సముద్రము దాఁటి యీవలియొడ్డునకువచ్చి, జాంబవంతుఁ డడిగినమీఁదట, సముద్ర లంఘనము మొదలు నంతవఱకును దాను నెఱపిన వీరకృత్యముల నన్నిటిని దెలుపుచు, సీతావృత్తాంతమునంతయు వివరించును. ఈ విధముగ నీ సుందర కాండము రామాయణకథకు ద్విరావృత్తి రూపమయి, సంపూర్ణ రామాయణ పారాయణఫలము నొసఁగఁజాలియున్నది. కావుననే రామాయణ పారాయణముచేసి సుకృతమునార్జింపఁగోరువారు సుందరకాండ పారాయణమునే విశేషముగఁ జేయుచుందురు.

శ్లో. చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.

శ్రీరామచంద్రుని చరిత్రము నూరుకోట్ల శ్లోకముల విస్తృతి (స్వర్గాది లోకములందు) కలదనియు, ఇందలి యొక్కొక్క యక్షరము మహాపాతకములను నశింపఁజేయుననియు నీ శ్లోకభావము. భగవంతునిచరిత్రము సకలకల్మష హారమై, మననముచే మనస్సునందలి రజస్తమస్సులను దూరముచేసి, చిత్తమున కేకాగ్రతను గలిగించుచు, సత్త్వగుణమును బ్రసాదించును. సత్త్వమభివృద్ధి నందినకొలఁది, భగవద్భక్తి సమృద్ధమై మోక్షమార్గము సులభమగును. జ్ఞాన విజ్ఞానముల నార్జింపఁజాలిన మానవజన్మము లభించినప్పుడే జననమరణాది క్లేశములు లేకుండ శాశ్వతానందమునిచ్చు మోక్షపురుషార్థమును సాధింప వలయునుగాన, శాశ్వతానందము నాకాంక్షించువారికి, రఘువరచరితము ననుసంధానముచేయుట సన్మార్గసాధకమనుట నిశ్చయము. రామనామ సంకీర్తనము మోక్షసంపాదకమనువిషయము, ఆర్షవిజ్ఞానమునందుఁ బ్రసిద్ధమైన విషయము. చరమకాలములోఁ గాశీక్షేత్రమున బ్రాణములువిడుచు బ్రాణికి, పరమేశ్వరుఁడు తారకమంత్రముగా రామనామము నుపదేశించునను విషయమును, శ్రీశంకరభగవత్పాదులు 'శ్రీరామభుజంగప్రయాత' మను స్తోత్రమునం దీ క్రిందివిధముగఁ దెలిపియున్నారు.

శ్లో. యదావర్ణయత్కర్ణమూలేఽన్తకాలే
శివో రామరామేతి రామేతి కాశ్యామ్
తదేకం పరం తారకబ్రహ్మరూపం
భజేఽహం భజేఽహం భజేఽహం భజేఽహమ్.

కాశీలో శివుడు, చరమకాలమునందు ప్రాణుల కర్ణమూలమునందు రామ రామ యని యుపదేశించునదియే అద్వితీయమై పరాత్పరమైన తారక బ్రహ్మ స్వరూపము. అట్టి పరబ్రహ్మ స్వరూపమును భజించెదనని భావము. దీనిచే రామనామము తారక బ్రహ్మస్వరూపమని, అనఁగా తారకమంత్ర మనియు దెలియుచున్నది.

శ్రీరామచంద్ర స్వరూపాను సంధానము ఆపన్నాశకమను విషయమును శ్రీ శంకర భగవత్పాదులీ క్రింది విధముగఁ దెలిపినారు.

శ్లో. యదా మత్సమీపం కృతాన్తస్సమేత్య
ప్రచణ్డప్రకోపైర్భటైర్భీషయేన్మామ్,

తదావిష్కరోమి త్వదీయం స్వరూపం
సదాపత్ప్రణాశం సకోదణ్డబాణమ్॥

యముఁడు నా దగ్గరకువచ్చి, తీవ్రకోపముగల భటులచే నన్ను భయ పెట్టినపుడు, నెల్లపుడు ఆపదలను నశింపఁజేయు ధనుర్బాణములతోఁ గూడిన నీ స్వరూపమును నెదుటఁ బెట్టెదనని భావము. ఆపత్కాలమున ధనుర్బాణ ధారియైన శ్రీరాము ననుసంధానముసేయుట, భయనివారకమనుట స్పష్టము.

శ్రీరామునిచరితముతోపాటు, ఆతనికిఁ బరమభక్తుఁడై సీతారామ పాదసేవకుఁడై, మహాపరాక్రమశాలియై జగజ్జననీ జనకులకు నాశ్వాసము గలిగించిన హనుమంతునిచరిత్ర మీ సుందరకాండములో నిరూపింపఁబడినది. శ్రీరామచంద్రు నుపాస్యదైవముగ భావించువారు, ఆతనికి భక్తాగ్రగణ్యుఁడైన హనుమంతుని గూడ భక్తితో భావించునప్పుడే రామభక్తిభావము ప్రవృద్ధమగుననుట సంప్రదాయానుగతము. అట్టి హనుమంతుని చరిత్ర మీ సుందరకాండములో సర్వాధికముగ నిరూపితమైనది.

హనుమంతుని మూర్తిని భావింపవలసినవిధమును శ్రీశంకరభగవత్పాదు లీ విధముగ నిరూపించి యున్నారు :

శ్లో. దూరీకృతసీతార్తిః ప్రకటీకృత రామవైభవ స్ఫూర్తిః,
దారితదశముఖకీర్తిః, పురతో మమ భాతు హనుమతో మూర్తిః.

సీతాదేవి కేర్పడియున్న రాక్షసపీడను దూరముచేసినట్టి, శ్రీరాముని వైభవసమృద్ధిని ప్రకటించినట్టి, రావణునికీర్తిని చీల్చిచెండాడినట్టి హనుమంతుని మూర్తి నాయెదుట భాసించుఁ గాక! యని యీశ్లోక భావము. ఈశ్లోకములో సుందరకాండమునందు నిరూపించిన హనుమంతుని చరిత్ర మంతయు సంక్షేప ముగఁ దెలుపఁబడినది. హనుమంతుఁడు శింశపావృక్షమునుమీఁదనుండి, శ్రీరాముని సందేశము తెలుప మొదలు పెట్టినప్పటికి సీత రావణుని వాక్యములచేతను, రాక్షసీ భాషణములచేతను హెచ్చుగ భయపెట్టబడినదై, ప్రాణములు వదలుటకుఁ దన జడ నురిగా మెడకుఁ జుట్టుకొనియుండును. ఆ సమయమునం దామెకు శ్రీరాముని కుశలవార్త వినిపించి, తగిన యాశ్వాసము గలిగించి, ఆమెకుఁగల యార్తినంతను, బోగొట్టినవాఁడు

హనుమంతుఁడు. శ్రీరామచంద్రుని విభవమును లంకాపట్టణమునందంతటను ముందుగఁ జాటి చెప్పినవాఁడును హనుమంతుఁడే.

హనుమంతుఁడు శ్రీరామచంద్రుని విభవమును లంకాపట్టణమునందుఁ జాటిచెప్పిన తీరు ముమ్మాఱు కూర్పఁబడినది. ఆ క్రమ మిది.

శ్లో. జయ త్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః,
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః
దాసోఽహం కోసలేన్ద్రస్య రామస్యాక్లిష్టకర్మణః
హనుమాన్ శత్రుసైన్యానాం నిహన్తా మారుతాత్మజః
నరావణసహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్
శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చసహస్రశః
అర్దయిత్వా పురీం లంకా మభివాద్యచ మైథిలీమ్
సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసామ్.

హెచ్చుబలముగల రామునకు జయము. మహాబలుఁడైన లక్ష్మణునకు జయము. రాఘవునిచేఁ గాపాడఁబడిన సుగ్రీవునకు జయము. క్లేశరహితమైన పనులుగల కోసలాధిపతియైన శ్రీరామునకు నేను దాసుఁడను. శత్రుసైన్యముల హతమార్చువాయుసుతుఁడైన హనుమంతుఁడను. యుద్ధములో రాళ్లతోను చెట్లతోను నేను కొట్టుచుండఁగ, వేయిమంది రావణులయినను నాయెదుట నిలువలేరు. లంకాపట్టణమును జిందఱవందఱచేసి, సీతాదేవికి నమస్కరించి, రాక్షసు లందఱును జూచుచుండఁగనే నా తలపెట్టినపని పూర్తిగ నిర్వర్తించి వెడలిపోయెదనని యీ శ్లోకముల భావము. శ్రీరామచంద్రుని విభవమెట్టిదో, దానిని శ్రీరామచంద్రుఁడు లంకలో నడుగుపెట్టుటకుముందే హనుమంతుఁడు లంకావాసు లందఱకు నెఱుఁగఁజేసినవాఁడు. చెప్పినట్లు చేసినవాఁడు కూడ.

కార్యవిజయము నాకాంక్షించి సుందరకాండ పారాయణము చేయఁ గోరువారు ప్రతి సర్గకు ప్రారంభమున నీ నాల్లు శ్లోకములను బఠించుచుఁ బారాయణము సాగించి, విజయములను సాధించుటగూడ సాంప్రదాయికముగ వచ్చుచున్న విషయమే. తాను సాధింపఁబోవు పనిని నిర్భయముగఁ జాటి చెప్పి దాసుఁడైన తనపరాక్రమమునుబట్టి, తన ప్రభువునకుఁగల పరాక్రమము

నూహింపుఁడని చాటి చెప్పిన హనుమంతుని చరిత్రముచే శ్రీరామచంద్రుని వైభవము లంకలో ముందుగనే లంకావాసులకుఁ దెలియవచ్చినది. పది ముఖములు, ఇరువది బాహువులు గలిగి మూఁడులోకములం దాతని నెదిరించు వాఁడు లేఁడన్న రావణుని కీర్తిని, అశోకవనికా భంగముచేతను, రాక్షస సంహారముచేతను, లంకాదాహముచేతను చీల్చి చెండాడినవాఁడు హనుమంతుఁడు. త్రిలోకకంటకుఁడై, తన కెదురులేదనుకొని గర్వించు రావణునకు భీతిని గలిగించి, ఆతని నేపాటియు లెక్కసేయక మాటాడిన మహావీరుఁడుగ హనుమంతుఁడీ సుందరకాండములోఁ గనఁబడుచున్నాఁడు.

హనుమంతునకు సీతారాముల యెడలఁగల భక్తిభావము నవగతము చేసికొనిన శ్రీరాముని యనుగ్రహమునకుఁ బాత్రుఁడు కాఁదలఁచిన వాని కెంతటి భక్తిభావ మపేక్షితమో తెలియును. హనుమంతుఁడు శ్రీరాముని చరిత్రము వినవచ్చినచోటులందు శిరసున దోసిలిగూర్చి, యానంద బాష్పములను కన్నులలో నించుచుండునని యీక్రింది ధ్యానశ్లోకము తెలుపుచున్నది.

శ్లో. యత్ర యత్రరఘునాథ కీర్తనం । తత్ర తత్ర కృతమస్తకాఞ్జలిమ్,
బాష్పవారి పరిపూర్ణ లోచనం । మారుతిం నమత రాక్షసాన్తకమ్.

ఈవిషయమును శ్రీ శంకరభగవత్పాదులీ క్రిందివిధముగఁ దెలిపినారు.

శ్లో. సదా రామ రామేతిరామామృతం తే । సదారామ మానన్ద నిష్యన్ద కన్దమ్,
పిబన్తం నమన్తం హసన్తం సుదన్తం । హనూమన్తమన్తర్భజే తం నితాన్తమ్.

హనుమంతుఁ డెల్ల వేళలందు సౌఖ్యదాయి. ఆనంద ప్రవాహమునకు మూలకందమునగు రామనామామృతమును గ్రోలుచు, శ్రీరామునకు నమస్కరించుచు, దంతములు బైటఁ బడునట్లు నవ్వుచుండును. అట్టి శ్రీరామ నామామృత పాన పరవశుఁడైన హనుమంతు నెల్లవేళలందు నేను సేవించెద ననినా రాపరమయోగి. కావుననే శ్రీమద్రామాయణమును బఠింపఁ గోరువా రెవ్వరైనను శ్రీరామభక్తాగ్రగణ్యుఁడైన హనుమంతుని ముందుగ స్మరించియే యావెనుక శ్రీరాముని సంస్మరింతురు. హనుమంతుని భక్తిభావమట్టిది. అట్టి హనుమంతుని చరిత్ర మీ సుందరకాండమునం దతిసుందరముగ వాల్మీకి నోటవెలువడిన వాక్కులలో వినవచ్చును.

శ్రీమద్రామాయణ మత్యాశ్చర్య నిధానము. శ్రీరామచంద్రుని చరిత్రమునం దంతటను భావించిన కొలఁది విస్మయము కలుగుచునే యుండును. హనుమంతుఁడు సంపాతివచనమున సముద్రము దాటుట కుద్యమించినది మొదలు, తిరిగి సుగ్రీవాదుల సన్నిధిని శ్రీరామచంద్రునకు సీతావృత్తాంతమును తెలుపునంతవఱకు నా మహావీరుఁడు నిర్వహించిన కార్యములన్నియు నాశ్చర్యమునే కలిగించును. శ్రీరాముని చరిత్ర మాశ్చర్య నిధానమను మాట రామాయణప్రారంభమునం దిట్లు తెలుపఁబడియున్నది.

శ్లో. ఆశ్చర్య మిదమాఖ్యానం మునినా సంప్రకీర్తితమ్
చిరనిర్వృత్త మప్యేత త్ప్రత్యక్షమివ దర్శితమ్॥

వాల్మీకి మహర్షి కీర్తించిన యీ శ్రీరామచరిత్ర మాశ్చర్యకరము. ఈ చరిత్రము జరిగి చాలకాలమైనను, మహర్షి పలికిన పలుకులచే ప్రత్యక్షముగ చూపింపఁబడినదని భావము. కవికూర్చినకూర్పునుబట్టి యెప్పుడో జరిగిపోయిన విషయ మిప్పుడు కన్నులయెదుట జరుగుచున్నట్లు కాన్పింపఁ జేయుట యత్యాశ్చర్య కరమైన విషయము కాకమానదు. ఇట్టి దృశ్యసాక్షాత్కార పద్ధతి వాల్మీకి రచనములో నుండినట్లు మఱియే యితర కవిరచనలందును గానరాదనుట సత్యము. కావుననే రామాయణములో నిరూపించు ప్రతి విషయము పాఠకునకు సత్యముగాఁ దోఁచి తన్మయత్వమును గలిగించి, ఆనంద పరవశత్వమును గలిగించును. ఈ సుందరకాండములో హనుమంతుఁడు నిర్వర్తించిన పనులన్నియు, ఆడిన మాటలన్నియు సత్యముగనే గానవచ్చును గాని, అగునా? కాదా? యను సంశయమున కేతావునందు నెడమిచ్చునదిగా నుండవు.

రామాయణ మహాకావ్యమునందలి ప్రత్యక్షరము సత్యమనుకొనుటకుఁ బాఠకుని హృదయమం దీ కావ్యమును, వాల్మీకిమహర్షి సమాధినిష్ఠుఁడై సరస్వతి తననోటఁ బలికించినవిధముగఁ బలికెనను ప్రత్యయ మేర్పడి యుండవలెను. రామాయణములోఁ దెలిపినవిధముగ శ్రీరాముఁడు విష్ణు నవతారమనియు, ఋక్షవానర సమూహము దేవతాంశ సంభూతమనియు భావించిననాఁడే శ్రీమద్రామాయణ వాక్యములు సత్య ప్రతిపాదకము లగును. కానినాఁడు వానరుఁడైన హనుమంతుఁడు నూరామడలమేర సముద్రమును దాఁటుటగాని, సురస యను నాగమాతముఖమునఁ బ్రవేశించి

బయటకివచ్చుటగాని, సింహికను హతమార్చుటకు సముద్రములోని కురికి మీఁదికి లేచుటగాని, లంకాపురిలో సూక్ష్మరూపముతోను, స్థూలరూపముతోను సంచరించి విజయమును సాధించుటగాని సరిపడనే సరిపడదు. ఆర్షవచనములం దనాదికాలమునుండి భారతీయుల కేర్పడియున్న భక్తిశ్రద్ధలు పాఠకుల చిత్తములం దేర్పడియున్నప్పుడే రామాయణమునందలి విషయములన్నియు త్రికాలసత్యములై కాన్పించును.

సుందరకాండములో వర్ణించిన ప్రతివిషయము పరమసుందరముగా నుండును. పర్వతములు, వనములు, సముద్రములు, నదులు, భవనములు, ఉద్యానములు సుందరముగా నుండెననుట సహజమే. కాని వానిని వర్ణించిన క్రమము, ఆక్రమములోఁ గానవచ్చెడి సౌందర్యము చాల చిత్రముగా నుండును. లోకమువృష్టిలో క్రూరకర్ముఁడు, వికృతాకారుఁడు నగు రావణుఁడు, ఈ సుందరకాండలో దేవతాస్త్రీలకు, నాగకన్యలకు, రాక్షస స్త్రీలకు స్వయముగఁ గోరఁదగిన సౌందర్యవంతుఁడుగను, మహాతేజశ్శాలిగను గానవచ్చును. రావణుఁడు బ్రహ్మతేజస్సంపన్నుఁడుగను, హనుమంతుఁ డంతటి మహావీరునకుఁ దత్తరపాటును గలిగించినవాఁడుగను గానవచ్చును. లంకలో నడుగుపెట్టినది మొదలు తిరిగి వచ్చునంతలో హనుమంతుఁ డాతని ముమ్మాఱు చూచును. పుష్పకవిమానములో నిద్రించియుండఁగా మొదటఁ జూచినపుడు తత్తరపడును. తాను శింశపావృక్షమునందున్నప్పుడు సీతాదేవిని ప్రలోభింపఁ జేయుటకు అంతఃపురస్త్రీలతోఁ గూడి వచ్చినపు డాతని తేజస్సునకు బెదరి కొమ్మలమాటున నాకులగుబురులో నణఁగిపోవును. ఇంద్రజిత్తు తనమీఁదఁ బ్రయోగించిన బ్రహ్మాస్త్రమునకుఁ గట్టువడి, బిమ్మట నస్త్రవిముక్తుఁడైనను, పాశబద్ధుఁడై రావణునితో సంవాదము చేయుటకై యాతనియెదుటఁ బడినప్పుడు హనుమంతుఁ డిట్లనుకొనును.

శ్లో. అహో రూప మహో ధైర్య మహో సత్త్వ మహో బలమ్
అహో రాక్షసరాజస్య సర్వలక్షణయుక్తతా.
యద్యధర్మో న బలవాన్ స్యా దయం రాక్షసేశ్వరః
స్యా దయం సురలోకస్య స శక్రస్యాపి రక్షితా.

ఏమి యీ యాకారము ? ఏమిధైర్యము ? ఏమినిగ్రహము ? ఏమి బలము ? ఈ రాక్షసరాజునకు సకలలక్షణములు సమకూడి యుండుటయేమి ?

అధర్మము బలమైనదై యీతని నపమార్గమున నడిపింపకున్న నీతఁడు దేవేంద్ర సహితముగ దేవలోకమునకుఁగూడ రక్షకుఁడై యుండెడివాఁడు అని భావించును. ఈతఁడుచేయు ఘాతుక కృత్యములచే లోకములన్నియు నీతనికి భయపడుచున్నవి. ఈతనికిఁ గోపమువచ్చిన జగత్తునంతను సముద్రముగఁ జేయఁజాలునని హనుమంతుఁ డెన్నియోరీతుల భావించును. ఇతరకాండము లలోకంటె నీ సుందరకాండములోనే రావణుని సహజమైన స్వరూపము బహు విలక్షణముగ గోచరించును.

సీతాదేవి సౌందర్యము, ఆమె పాతివ్రత్యము సత్యోదాత్తముగ నీ సుందరకాండములో రూపొందినవి. దానిని పాఠకులు సద్భావముతో భావించిన గోచరించును. దానిని వివరించిచెప్పుట దుర్ఘటము. ప్రతి విషయము భావనాగమ్యముగనుండును. హనుమంతుఁడు శింశపావృక్షముపై నుండి సీతాదేవినిగాంచి, ఆ చెట్టుక్రిందనుండిన మూర్తియే సీతయనుకొని యిట్లు భావించును. "బంగారురంగుగల శరీరముతోఁగూడిన యీమెయే శ్రీరాముని ప్రేయసి పట్టమహిషి. ఇట్టిదిగావుననే యీమె యాతని కన్నులకు దూరమైనను మనసునకు దూరమగుటలేదు. ఈదేవి మన స్సు రామునిమీఁద, రాముని మన స్సీదేవిమీఁద స్థిరముగ నిలిచియుండుటచే క్షణకాలమైనను వీరు జీవింపఁగలుగుచున్నారు. సమానమైనశీలము, వయస్సు, నడవడి, కులము గల సీతకు రాముఁడు, రామునకుసీత సర్వథా తగియున్నారు. సీతయిట్టిది గావుననే శ్రీరాముఁడీమెకై విరాధుని కడతేర్చినాఁడు. ఖరదూషణాదులను ఖండించినాడు. వాలిరాజ్యమున సుగ్రీవుని స్థాపించినాఁడు. దాఁటశక్యము గాని సముద్రమును నేను దాఁటివచ్చినాను. త్రిలోకరాజ్యమైనను సీతాదేవి గోటికైనను సరిపడదు" హనుమంతుఁ డిట్లనుకొనుటలో సీతారాముల సౌందర్యము, సౌజన్యము, శౌర్యము, సకలలక్షణములు బహువిలక్షణములని తెలియవచ్చును. సీతారాముల ప్రణయముకూడ సత్యోదాత్తమని తెలియవచ్చును.

రావణుఁడు సీతాదేవితో జరిపిన సంభాషణమును బట్టిచూచిన ఆమె సౌందర్యమునకు సాటిలేదని తెలియును. రావణుఁడు సీతాదేవితో "ప్రపంచమంతను సృజించుబ్రహ్మ నిన్నుసృజించి, అటుమీద సౌందర్యసృష్టి మానివేసె ననుకొందును. నీ సౌందర్యమునకు సాటియైనది మఱియొకటి కనఁబడదు. చంద్రాననా! నీ శరీరమునెక్కడఁజూచిన నక్కడ నాకన్ను

కట్టివేయఁబడుచున్నది. నిన్ను చూచినమీఁద నాభార్యల యెడ ప్రీతినంద లేకుంటిని'' అని యనును. ముల్లోకములందు సుందరులైన వనిత లాతనివలచి భార్యలైయున్నారు. సీతాదేవి సౌందర్య మా యందకత్తెలయెడ రావణునకు ప్రీతిలేకుండ జేయుచున్నదనిన సీతసౌందర్యము త్రిలోకాతీతమనిపించును. ఈ సుందరకాండములో సీతాదేవి సౌందర్య మెంత విలక్షణముగ రూపొంది నదో, యామె పాతివ్రత్యముకూడ నత్యుదాత్తముగఁ జిత్రింపబడినది.

శ్రీరామునియెడల నామెకుఁగల పతిభక్తితో నామె, రావణుఁడెంత భయపెట్టినను నేపాటియు జంకక నాతని నొక తృణప్రాయునిగాఁజేసి మాటాడినది. ఎన్నియోవిధముల నాతనికి నీతిని బోధించినది. ఆతఁడెన్ని విధముల లోభపెట్టినను నేపాటియు సరకుసేయక యాతని నధిక్షేపించినది. ఆతనికి బదులుచెప్పుటలో పారదార్యమెంతటి హానికరమో సహేతుకముగ నిరూపించినది. అచట సీతాదేవి పలికినపలుకులు అభ్యుదయము కోరువారి కందఱకు సమాదరణీయములు, సమాచరణీయములు. ఈ క్రింది శ్లోకార్థమును బాగుగ భావించినవానికి పారదార్య ప్రవృత్తి కలుగఁబోదు.

శ్లో. యథా తవ తథాన్యేషాం దారా రక్ష్యా నిశాచర
ఆత్మాన ముపమాం కృత్వా స్వేషు దారేషు రమ్యతామ్.

సీతాదేవి బదులుచెప్పినమాటలకు రావణుఁడు కోపించి "రెండు మాసములు గడువు. అప్పటికి నీవునన్ను భర్తగా నంగీకరింపకున్న చల్ది భోజనమునకై నిన్నుకోసివేయుదురు." అనినను నామె వెనుదీయక, తీవ్రముగ నాతని నిందించి 'నాభర్తయనుమతి లేదుకనుక, తపస్సుచే నిన్ను భస్మము చేయుట మానితిని' అని బదులు చెప్పును. దీనినిబట్టి సీతాదేవికిఁగల తపశ్శక్తి, పతిభక్తి తెల్లమగుచున్నవి.

శింశపావృక్షమునందుండి సీతాదేవికి రావణునకుజరిగిన సంభాషణమును వినినమీఁదట హనుమంతునకు సీతయెడల నేర్పడిన సద్భావ మాహాతీతము. హనుమంతుఁడు కృతకృత్యుఁడై సముద్రమునుదాఁటి యీవలియొడ్డునకువచ్చి, సీతాదేవిశీలము ఆమెయెడ రావణునివర్తనము నెట్లున్నదో, యున్నదున్నట్లు చెప్పుమని జాంబవంతుఁడడిగినపుడు, సీతాదేవియున్నదిక్కునకు నమస్కరించి యిట్లు పలికెను.

శ్లో. శీల మాసాద్య సీతాయా మమ చ ప్రవణం మనః
తపసా ధారయే ల్లోకాన్ క్రుద్ధో వా నిర్దహేదపి
సర్వథాతిప్రవృద్ధోఽసౌ రావణో రాక్షసాధిపః
తస్య తాం స్పృశతో గాత్రం తపసా న వినాశితమ్
న తదగ్నిశిఖా కుర్యా త్సంస్పృష్టా పాణినా సతీ
జనకస్యాత్మజా కుర్యా ద్యత్క్రోధకలుషీకృతా.

సీతాదేవిశీలము పరికించునంతకు నా మనసామెయెడల భక్తివినమ్రమైనది. రాక్షసరాజయిన రావణుఁడుకూడ సర్వవిధముల పెచ్చుపెరిగియున్నాఁడు. తనతపస్సుచే లోకములన్నియు నిలుపఁగలఁడు. కోపము వచ్చెనా, లోకములనన్నిటిని తగులఁబెట్టఁగలఁడు. సీతాదేవిని తాఁకియును అతఁడు తపస్సుచే తనశరీరమును నశింపకుండఁజేసికొనినాఁడు. క్రోధకలుషితయైన జనకసుతచేసినట్లు, అగ్నిహోత్రజ్వాలను చేతితోఁదాఁకినను చేయదు. ఈమాటలలో రావణునకుఁగల కోపము, తపశ్శక్తి, సీతాదేవికిఁగల పాతివ్రత్యమహాత్త్వముకూడ విలక్షణములైనవని తెలియుచున్నది.

సీతాదేవి పాతివ్రత్యమహిమనుచేతనే, హనుమంతునితోఁకను దగులఁబెట్టవలెనని పుట్టించిన యగ్ని తోఁకను దహింపక చల్లఁబడెనని యీ సుందరకాండమునందే తెలుపఁబడియున్నది. "సీతతో మాటాడిన యెఱ్ఱని ముఖముగల కోతికి నిప్పంటించి యూరంతయుఁ ద్రిప్పుచున్నారు" అని సీతాదేవికి రాక్షసస్త్రీలు తెలిపినంతనే, సీత అగ్నికభిముఖయై హనుమంతునకు మంగళము నాకాంక్షించుచు, "నేను భర్తకుసేవచేసియున్న, తపస్సుచేసియున్న, నాకు పాతివ్రత్యమున్న, హవ్యవాహనా! నీవు హనుమంతునకుఁ జల్లగా నుండుము" ఇత్యాదిగాఁ బ్రతిజ్ఞచేయును. ఆమె ప్రార్థనచేతను, అగ్నికి స్నేహితుఁడు తనకుఁ దండ్రియగు వాయుదేవుని యనుగ్రహముచేతను, హనుమంతుని తోఁకనంటుకొన్న యగ్నితాపము కలిగింపలేదని, దానికి హనుమంతుఁడబ్బురపడి, అది సీతాదేవి పాతివ్రత్యమహిమచే గలిగెనని యనుకొనును.

ఈ సుందరకాండములోని ప్రతిసంశయము ప్రతినిశ్చయము నెక్కడి కక్కడ సమర్థితములగుచునే యుండును. హనుమంతుఁడు సీతాదేవి లంకలోఁ బడుచున్న యిడుములుచూచి, నావీపుపై నెక్కిన నిన్నిప్పుడే శ్రీరాముని

యొద్దకుఁ గొనిపోవుదు నన్నప్పుడు, అట్లుచేయుటలోఁ గలిగెడి బాధకము లన్నియుఁ దెలిపి, "వానరా! పతిభక్తిని పురస్కరించుకొని, రామునికంటె మఱియొకని శరీరమును నేను స్పృశింపను. బలాత్కారముగ గొనివచ్చిన రావణుని శరీరస్పర్శము కలిగినది. రక్షకుఁడులేక పరవశనై అశక్తురాలనైన నేను దానికేమి చేయుదును. శ్రీరాముఁడు బంధు సహితముగ రావణు నిక్కడఁజంపి, నన్నుఁదీసికొని వెళ్లినచో, నది యాతనికి సరిపడును." అని బదులుచెప్పెను. ఈచివరివాక్యములకు హనుమంతుఁడపరిమితానంద భరితుఁడై నీవు నీకు సరిపడినమాట పలికితివి. ఈ మాటలు నీభర్తకు వినిపింతునను. సీతాదేవినోట వెలువడిన యీ మాటలలో పాతివ్రత్య పరాకాష్ఠ, తీవ్ర ప్రతీకారేచ్ఛ తలమున్కలుగా గోచరించును.

శ్రీమద్రామాయణ మత్యాశ్చర్యనిధానము. లంకనుదాఁటి యీవలకు వచ్చినపుడు, జాంబవంతుఁడు సీతాదేవి స్థితిగతులనుగూర్చి నీవుచేసినపనుల గూర్చి యున్నదున్నట్లు తెలుపుము. నీవుచెప్పినది వినినమీఁదట, శ్రీరామున కే విషయము తెలుపవలెనో, ఏది దాఁచిపెట్టవలెనో, యాలోచింతము అనును. శ్రీరాఘుని యెదుటకువెళ్ళి, సీతావృత్తాంతమును దెలుపునపుడు, శ్రీరాముని ప్రశ్నల ననుసరించి, సీతావృత్తాంతమునే తెలుపునుగాని, లంకాదాహమును గూర్చి హనుమంతుఁడు తెలుపఁడు. శ్రీరాముఁడు చేసిన ప్రశ్న పరంపరకు బదులుచెప్పుటలో లంకాదాహవిషయమునకుఁ బ్రసక్తియేలేకుండఁబోయినది. 'దృష్టాసీతా' అను నుపక్రమమే విచిత్రమైనది. అశోక వనభంగముచేసినపుడు రాక్షసస్త్రీలువచ్చి, 'యీ వానరుని నీవెఱుఁగుదువా?'యని ప్రశ్నించినపుడు సీత 'పాముకాళ్లు పామునకే తెలియును' అని, బదులుచెప్పినతీరును చాల విచిత్రము. ఇట్టి ఘట్టము లడుగడుగున రామాయణమం దంతటను గాన వచ్చుచునేయుండును.

ఇఁక నీ సుందరకాండములో హనుమంతుఁడు సముద్రమును దాఁటి లంకలోఁ బ్రవేశించునపుడు, రావణాంతఃపురములో నిద్రించియున్న స్త్రీలను జూచినపుడు, అశోకవనములోఁ బ్రవేశించినపుడు, తిరిగి సముద్రమును దాఁటినపుడు, వర్ణించిన వర్ణనా విషయములు అత్యంత సుకుమారములు. ఉదాత్తభావ సమన్వితములును. సుందరకాండములో అడుగడుగునఁ గానవచ్చెడి దృశ్యముల వర్ణనము చాల హెచ్చు. ఆ వర్ణనము లన్నియు కథాకథనములో లీనమై పోవుచుండును. రావణాంతఃపురములో హనుమం

తుఁడు పరవశలై నిద్రించియున్న స్త్రీలను జూచెనని తెలుపుచు, ఆ స్త్రీల సౌందర్యమును చిత్రముగ వర్ణించును. ఆ వర్ణనములో నాయా స్వరూపము మన కన్నుల యెదుటఁ గానవచ్చుటకై, వివిధములైన యలంకారములుఁగూడి యుండును. ఆ యలంకారము లన్నియు కృత్రిమాలంకారములు గాక సహజములైయుండి, ప్రతివిషయము సత్యమే యనిపించును. అశోకవనములో నేర్పఱచిన క్రీడాశైలమునుండి యొక సెలయేఱు ప్రవహించిన తీరును వర్ణించుచు ప్రణయకంపితయై ప్రసన్నయైన వనితనుగా వర్ణించినాఁడు. హనుమంతుఁడు త్రికూట పర్వతమునుండి యీవలియొడ్డునకు సముద్రమును దాఁటి వచ్చునపుడు, మీఁదనున్న ఆకాశమునుగూడ సముద్రమునుగా రూపించి, క్రింది మీఁది సముద్రముల నడుమ హనుమంతుని బయనింపఁజేసి నాఁడు. ఈ నిర్వహణముకూడ చాల చిత్రమనిపించును.

ప్రకృతి సౌందర్యవర్ణన మీ సుందరకాండమునం దెక్కడఁబట్టిన నక్కడ గానవచ్చును. దానిని వివరించుట కూడ మిక్కిలి కష్టము. కావ్యజీవితమైన వ్యంగ్యార్థము పాఠకుని భావనను బట్టి అడుగడుగున స్ఫురించుచునే యుండును. వ్యంగ్యార్థ స్ఫురణమనునది భావనాబలమును బట్టి పాఠకున కేర్పడవలయునే గాని, అది వివరించుటకు వలనుపడునది గాదు. మిగిలిన కాండము లన్నిటిలోకంటె నీ సుందరకాండములో వర్ణనములు చాల హెచ్చు. వానిని పాఠకు లవగతముచేసికొనుటకుఁ గొంత వలనుపడునట్లు, ఈ సుందరకాండములో మూలమున కెదురుగా, మూలానుగతమైన తాత్పర్యము వివరింపఁబడియున్నది. తాత్పర్యములో వివరించిన విషయములనుబట్టి, మూలమునందలి పదములకు సన్నిహితమైన యర్థమును గుర్తించుట కనువుగఁ గూర్పఁబడినది. కావునఁ బాఠకులు, ఈ సుందర కాండమునందలి విషయముల నవగతముచేసికొని, అర్థానుసంధాన మూలకమయిన యభ్యుదయము నందఁగలరని భావన.

రామాయణ రూపమున వాల్మీకినోట వెలువడిన సారస్వత విలాసము ప్రసన్నగంభీరమై, పాఠకుల చిత్తసంస్కారమును బట్టి, విలక్షణమైన యర్థములను స్ఫురింపఁజేయుచుండును. ఆ వాక్కులలో ప్రత్యక్షరము విశేషార్థ సమన్వితమై యుండును. అది భావనాగమ్యమేగాని, వివరించుటకు వీలుగానిది. ఆర్షవచనము లన్నియు నా విధముగనే యుండును. అవన్నియు కామదుఘములే. శ్రీమద్రామాయణమును అభ్యుదయాకాంక్షులై పారాయ

ణము చేయఁగోరువారికి, అర్థానుసంధానమున నానంద మధికముగఁ గలుగుట కవకాశముండునని యెంచి, నాబుద్ధికి స్ఫురించిన యర్థము నీ శ్లోకములకుఁ దాత్పర్యముగ ననుసంధానించితిని. జగద్గురు శ్రీ కాంచీ కామకోటిపీఠాధీశ్వరులు సంతరించిన రామాయణములోని సుందరకాండ శ్లోకములు మూలముగా నీ గ్రంథమందు గ్రహింపఁబడినవి.

సంస్కృతభాషలో విశేష పరిజ్ఞానము గలవారికి, రామాయణార్థము నవగతము చేసికొనుటకుఁ బ్రసిద్ధమైన వ్యాఖ్యలెన్నియో యున్నవి. సంస్కృత భాషాపరిజ్ఞాన మంతగలేక, సుందరకాండములోని శ్లోకముల కర్థమును తెలిసికొనుచుఁ బారాయణము చేసికొనవలయునని భావించువారి కీ గ్రంథము సహకరించునని యెంచి, ఏతన్మూలకముగఁ గొంతవఱకు సంస్కృత సారస్వత సేవచేయు సద్భావముతో శ్రీ ఈదర వేంకట్రామయ్యగారు నన్నీపని చెయుమని కోరఁగా, నాశక్తికొలఁది నేనీపనిని నిర్వర్తించి యుంటిని. ఏతన్మూలకముగ సుందరకాండములోని ప్రతిశ్లోకమునందలి భావమును నా బుద్ధి కందినంతవఱకు భావించుట కవకాశము కలిగించినందులకు శ్రీ వేంకట్రామయ్యగారికి నాధన్యవాదముల నర్పించుచున్నాను.

ఆంధ్రులకు పరమపవిత్ర పారాయణ గ్రంథముగా నీ సుందరకాండ మును శ్రీ వేంకట్రామ గ్రంథమాలలోఁ దృతీయపుష్పముగా సంతరింపఁ జేసిన శ్రీ వేంకట్రామయ్యగారికి, వారిచే నిట్టి సత్కార్యములు చేయించుటలో బ్రధాన చోదకులైన శ్రీ పాలుట్ల పాలంకయ్యగారికిని, శ్రీరామచంద్రుఁడు సకలాభ్యుదయములను సమకూర్చుగాతమని యా శ్రీరామున కంజలించు వాఁడను.

ఇట్లు విబుధ విధేయుఁడు,

చిలుకూరి పాపయ్యశాస్త్రి.




శ్రీరామచంద్రః శ్రితపారిజాతః
సమస్త కల్యాణ గుణాంబురాశిః
సీతాముఖాంభోరుహ చంచరీకః
నిరన్తరం మంగళ మాతనోతు.

చంద్రబింబ సమాకారం
వాంఛితార్థ ప్రదాయకం
హనూమత్సేవితం ధ్యాయేత్
సుందరేకాండ ఉత్తమే.

16(a)


V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
DPRI
Acc. No

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్.

16(b)

శ్రీమతే రామచంద్రాయ నమః

# శ్రీమత్ సున్దరకాణ్డ పారాయణ ఫలమ్

## బ్రహ్మాణ్డపురాణే - అగస్త్య సంహితాయామ్

— హరిః ఓమ్ —

ఋషయః

సఙ్కటే విషమే ప్రాప్తే క ఉపాయో వదస్వ నః,
ఇత్యుక్తః కుమ్భజో హృష్టో మునీన్ ప్రోవాచ పూర్ణధీః. 1

అగస్త్యః

పశుపుత్రప్రదం పౌత్రవృద్ధిదం కల్మషాపహమ్,
ధన్య మాయుష్య మారోగ్యదాయకం పుణ్యవర్ధనమ్. 2

జ్ఞానభక్తిప్రదం నృణాం ముక్తివైరాగ్యదాయకమ్,
దుర్భిక్షభేదనం సద్య స్సువృష్టిప్రద మవ్యయమ్. 3

క్షయాపస్మారకుష్ఠాది సర్వరోగనివారణమ్,
కామధేనుసమం భూమౌ కల్పవృక్షసమం భువి. 4

గృహవృద్ధికరం పుంసాం చిన్తితార్థప్రదాయకమ్,
సర్వవశ్యకరం ప్రోక్తం విశేషకనిదర్శనమ్. 5

బ్రహ్మతేజోభివృద్ధించ దుర్ఘటార్థ ప్రదాయకమ్,
భూతభేతాళకూశ్మాణ్డభేదకం సర్వసిద్ధిదమ్. 6

భరద్వాజానుకూలంచ సర్వకష్టనివారణమ్,
వాదార్థసిద్ధిదం లోకే సర్వవశ్యప్రదాయకమ్. 7

సర్వమంగళదం నృణాం దారిద్ర్యభయనాశనమ్,
సౌందర్యకాండ మఖిలం కృత్వా పారాయణం సకృత్. 8

కృత్వా న్యాసం విధానేన ధ్యాత్వా వాయుసుతం హృది,
పారాయణం చరే ద్ధీమాన్ సౌన్దర్యం సర్వదాయకమ్. 9

న్యాసహీనే హరే దాయు ర్ధ్యానహీనేతు నిష్ఫలమ్,
కీలకేన వినా రోగీ శక్తిహీనే దరిద్రతా. 10

కోశపూజనహీనేతు సర్వనాశో భవే ద్ధ్రువమ్,
బీజహీనే జ్ఞానహీనో భవే న్నాత్ర తు సంశయః. 11

షడ్వర్ణజపహీనేతు మూలమన్త్రవిహీనతః.
నిర్ద్రవ్యో భవే త్కలత్రాణాం నాశమేతి న సంశయః. 12

గురుభక్తివిహీనేతు నిష్ఫలం నాత్ర సంశయః,
హనుమద్విజయం కాండం యః పారాయణ మాచరేత్. 13

విధినా సర్వసిద్ధించ ప్రాప్నోత్యేవ న సంశయః,
ఆన్తం పారాయణం నిత్యం ద్విముహూర్తం దినోదయాత్.

మండలాన్తం చరే ద్యస్తు మండలాధిపతి ర్భవేత్,
సౌందర్యకాండం సకలం చతుర్వింశతివాసరే. 15

పారాయణం చరే ద్భక్త్యా లభే త్పుత్రాంశ్చ సున్దరాన్,
హనుమద్విజయం కాండం శుద్ధః పారాయణం చరేత్. 16

ద్విషడ్దినాని యక్షేశమిత్రో భవతి నాన్యథా,
వృష్టికామ స్సప్తరాత్రం జ్ఞానకామ స్తథైవచ. 17

జయకామో మండలాన్తం భూకామీ తు తథైవచ,
పశుకామః పంచరాత్రం శక్తీవై మండలం శుభమ్. 18

అన్నార్థీతు చతుర్వింశద్దినానిచ నసంశయః,
ఆయురారోగ్య మైశ్వర్యం భవే త్పారాయణే సదా. 19

పారాయణం సదా యస్తు కుర్యా ద్భక్తిసమన్వితః,
నిష్కామస్సన్ ఋషిశ్రేష్ఠా నియమస్తు యథోచితమ్. 20

స కామో నియమేనైవ చరే త్పారాయణం శుభమ్,
అక్షారలవణాశీచ తాంబూలం వర్జయే ద్బుధః. 21

సతైలాభ్యంజనం ప్రోక్తం సకామస్య విశేషతః,
నారీసఙ్గం వృథా వార్తాం కణ్డూతిం పరదూషణమ్. 22

తన్ద్రీం ప్రమాదం నిద్రాంచ హాస్యం స్త్రీభాషణం తథా,
త్యజే ద్భక్ష్యం చ మధురం కేవలం సక్తుభక్షణం. 23

నిస్సఙ్గీ భూమశయన శ్చరే త్పారాయణం శుభమ్,
మధ్యే పారాయణే యస్తు లోకవార్తా ముదాహరేత్. 24

పారాయణంతు సకలం నిష్ఫలం నాత్రసంశయః,
మానీ పారాయణం కృత్వా సర్వాభీష్టా న్యవాప్నుయాత్.

యదిస్యా జ్జృంభణాదీని శరీరేచ మహర్షయః,
ద్విరాచమ్య ప్రమృజ్యాథ నేత్రే పారాయణం చరేత్. 26

స్వయం కర్తు మశక్తశ్చేత్ బ్రాహ్మణైః కారయే చ్ఛుభమ్
ఆశు రోగప్రశమనం త్రిదినా త్సప్తవారకమ్. 27

పారాయణం చ కృత్వా తు రోగశాన్తి ర్భవిష్యతి,
ప్రథమే ద్వితీయే త్రీణి తృతీయే తు ద్వివారకమ్. 28

ఆవర్తనస్య చైకస్య ద్వినిష్కం పుష్ప మీరితమ్,
దత్వా నిష్కాని సద్భక్త్యా యథాశక్తి మహర్షయః. 29

నిత్యం యః పాఠయే త్కాణ్డం హనుమద్విజయాఙ్కితమ్,
సురేశపద మాప్యాథ పూజిత స్తేన భక్తితః. 30

సత్యలోకాధిపో భూయా న్నాత్ర కార్యా విచారణా,
కృత్వాతు సుందరంకాణ్డం పారాయణ మఘాపహమ్. 31

సిద్ధో భూయా న్న సందేహః కిముతాఖిలసంపదః,
జన్మప్రభృతి యత్పాపం యత్పాపం పూర్వజన్మని. 32

నశ్య త్యేవ న సన్దేహ స్సకృ త్పారాయణేనచ,
అస్య సున్దరకాణ్డస్య సమం మన్త్రం న విద్యతే. 33

ఏతత్పారాయణా త్సిద్ధి ర్యది నైవ భవే ద్భువి,
న కేనాపి భవే త్సిద్ధి రితి బ్రహ్మానుశాసనమ్. 34

సమస్త మన్త్రరాజోఽయం ప్రబలో నాత్ర సంశయః,
బీజకాణ్డ మితి ప్రోక్తం సర్వం రామాయణేష్వపి. 35

తస్మా త్పారాయణం కృత్వా ధన్యా భవత తత్త్వతః.

ఇతి బ్రహ్మాండపురాణే అగస్త్యసంహితాయాం
సుందరకాండ పారాయణ ఫల నిరూపణం నామ పంచమోఽధ్యాయః

---

II

# బ్రహ్మాణ్డపురాణే - ఉమాసంహితాయామ్

హరిః ఓమ్

శ్రుత్వేమం సున్దరం కాండం పురా వాల్మీకినా కృతమ్,
యత్ర ప్రవృత్తి స్సీతాయా రామస్యచ నివేదనమ్. 1
సన్తానార్థీ ధనార్థీ వా సామ్రాజ్యార్థీ చ మానవః,
రాజబంధవిమోక్షార్థీ మోక్షార్థీ వాపి యో భవేత్. 2
త త్తత్ఫల మావాప్నోతి సీతారామ ప్రసాదతః,
ఆవృత్త్యా చైకవింశత్యా పుత్రసంతాన మాప్నుయాత్. 3
పంచవింశతి సర్గాంశ్చ ప్రత్యహం పఠతేతు యః,
మహద్ధన మవాప్నోతి గృహధాన్యాది కంచ సః. 4
ప్రత్యహం స ప్తసర్గాంశ్చ పఠిత్వా వత్సరం నరః,
మహత్సామ్రాజ్య మాప్నోతి పృథ్వీంద్రై శ్చ ప్రపూజ్యతే. 5
చతుస్త్రింశతి సర్గాంశ్చ పఠిత్వా యుగ్మకే దినే,
తావత్యాచైవ ధృత్యాచ రాజబన్ధా ద్విముచ్యతే. 6
యథాశక్తి పఠిత్వాతు యావజ్జీవం నరో త్తమః,
ఐహికంతు సుఖం ప్రాప్య మోక్ష మీయా త్పరత్రచ. 7
అనావృష్ట్యాం ప్రవృత్తాయా మపి గృహ్యా నివృత్తయే,
పఠేచ్చ సున్దరం కాణ్డం సువృష్టిశ్చ తతో భవేత్. 8
కిం బహూ క్తేన విధినా సర్వాభీష్ట ప్రదాయకమ్,
నాతోఽన్య ద్విద్యతే లోక ఇహాముత్ర ఫలప్రదమ్. 9
విప్రశ్రేష్ఠా దిదం శ్రుత్వా శక్త్యా బ్రాహ్మణ భోజనమ్,
పూజయేదేవ చాచార్యం గోభూవస్త్రాదిభూషణైః. 10

ఇతి బ్రహ్మాండపురాణే-ఉమాసంహితాయాం
సుందరకాండ పారాయణ ఫలమ్.

# శ్రీమత్సున్దరకాణ్డ పారాయణోపక్రమః

## స్మార్త సంప్రదాయః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాన్తయే. 1

వాగీశాద్యాః సుమనసః సర్వార్థానా ముపక్రమే,
యం నత్వా కృతకృత్యాః స్యు స్తం నమామి గజాననమ్. 2

దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటికమణిమయీ మక్షమాలాం దధానా
హస్తే నైకేన పద్మం సితమపి చ శుకం పుస్తకం చాపరేణ,
భాసా కున్దేన్దుశంఖస్ఫటికమణినిభా భాసమానా సమానా
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా. 3

కూజన్తం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వన్దే వాల్మీకికోకిలమ్. 4

వాల్మీకే ర్మునిసింహస్య కవితా వనచారిణః,
శృణ్వన్ రామకథానాదం కో న యాతి పరాంగతిమ్. 5

యః పిబ న్సతతం రామచరితామృతసాగరమ్,
అతృప్త స్తం మునిం వన్దే ప్రాచేతస మకల్మషమ్. 6

గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలా రత్నం వన్దే ఽనిలాత్మజమ్. 7

అఞ్జనానన్దనం వీరం జానకీశోకనాశనమ్
కపీశ మక్షహన్తారం వన్దే లఙ్కాభయఙ్కరమ్. 8

ఉల్లంఘ్య సిన్ధో స్సలిలం సలీలం
యశ్శోకవహ్నిం జనకాత్మజాయాః.
ఆదాయ తేనైవ దదాహ లఙ్కాం
నమామి తం ప్రాఞ్జలి రాఞ్జనేయమ్. 9

ఆఞ్జనేయమతిపాటలాననం
కాఞ్చనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం
భావయామి పవమాననన్దనమ్. 10

యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాఞ్జలిమ్,
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాన్తకమ్. 11

మనోజవం మారుతతుల్యవేగం,
జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం,
శ్రీరామదూతం శిరసా నమామి. 12

యః కర్ణాఞ్జలిసంపుటై రహరహ స్సమ్యక్పిబ త్యాదరా
ద్వాల్మీకే ర్వదనారవిన్దగలితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధి జరావిపత్తిమరణై రత్యన్తసోపద్రవం,
సంసారం స విహాయ గచ్ఛతి పుమా న్విష్ణోః పదంశాశ్వతమ్.

తదుపగతసమాససన్ధియోగం,
సమమధురోపనతార్థ వాక్యబద్ధమ్,
రఘువరచరితం మునిప్రణీతం,
దశశిరసశ్చ వధం నిశామయధ్వం. 14

వాల్మీకిగిరిసంభూతా రామసాగరగామినీ,
పునాతు భువనం పుణ్యా రామాయణమహానదీ. 15

శ్లోకసారసమాకీర్ణం సర్గకల్లోలసంకులమ్,
కాణ్డగ్రాహమహామీనం వన్దే రామాయణార్ణవమ్. 16

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా. 17

వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామణ్డపే
మధ్యే పుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభఞ్జనసుతే తత్త్వం మునిభ్యః పరం,
వ్యాఖ్యాన్తం భరతాదిభిఃపరివృతం రామం భజే శ్యామలమ్.

వామే భూమిసుతా పురశ్చ హనుమా న్పశ్చాత్సుమిత్రాసుతః,
శత్రుఘ్నో భరతశ్చ పార్శ్వదళయో ర్వాయ్వాదికోణేషుచ,
సుగ్రీవశ్చ విభీషణశ్చ యువరా ట్తారాసుతో జామ్బవాన్,
మధ్యే నీలసరోజకోమలరుచిం రామం భజే శ్యామలమ్. 19

నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ
దేవ్యైచ తస్యై జనకాత్మజాయై,
నమోఽస్తు రుద్రేన్ద్రయమానిలేభ్యో
నమోఽస్తు చన్ద్రార్కమరుద్గణేభ్యః. 20

[*ఇతఃపరం సంకల్పాదికం, అంగన్యాసాదికంచ కృత్వా, శ్రీ కోశోపరి యథార్హం సంపూజ్య పారాయణ మారభేత.]

---

* 17, 18, 19 పుటసంఖ్యాయాం ద్రష్టవ్యమ్

# శ్రీ వైష్ణవ సంప్రదాయః

శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్,
యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిమ్. 1

లక్ష్మీనాథసమారంభాం నాథయామునమధ్యమామ్
అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరామ్. 2

యో నిత్య మచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే,
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసిన్ధో
రామానుజస్యచరణౌ శరణం ప్రపద్యే. 3

మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానాం
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం
శ్రీమ త్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా. 4

భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్,
భక్తాంఘ్రిరేణు పరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్. 5

## — శ్రీశైల పూర్ణ విషయమ్ —

పితామహస్యాపి పితామహాయ
ప్రాచేతసాదేశఫలప్రదాయ
శ్రీభాష్యకారోత్తమదేశికాయ
శ్రీశైలపూర్ణాయ నమో నమస్తాత్.

## శ్రీభాష్యకార ప్రభృతిస్వాచార్య పర్యన్త ధ్యానశ్లోకాః

యో నిత్య మచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే
అస్మద్గురోః భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే. 7

రామానుజపదచ్ఛాయా గోవిందాహ్వానపాయినీ,
తదాయత్తస్వరూపా సా జీయా న్మద్విశ్రమస్థలీ. 8

శ్రీవత్సచిహ్నమిశ్రేభ్యో నమ ఉక్తిమ ధీమహి
య దుక్తయ స్త్రయీకంఠే యాన్తి మంగళసూత్రతామ్. 9

శ్రీపరాశరభట్టార్యః శ్రీరంగేశపురోహితః,
శ్రీవత్సాంకసుత శ్శ్రీమాన్ శ్రేయసే మేస్తు భూయసే. 10

నమో వేదాంతవేద్యాయ జగన్మంగళహేతవే
యస్య వాగమృతాసారపూరితం భువనత్రయమ్. 11

వేదాన్తవేద్యామృతవారిరాశేః
వేదార్థసారామృతపూర మగ్ర్యం,
ఆదాయ వర్షం త మహం ప్రపద్యే
కారుణ్యపూర్ణం కలివైరిదాసం. 12

శ్రీకృష్ణపాదపాదాబ్జే నమామి శిరసా సదా
యత్ప్రసాదప్రభావేన సర్వసిద్ధి రభూ న్మమ. 13

శ్రీమత్కృష్ణసమాహ్వాయ నమో యామునసూనవే,
యత్కటాక్షైకలక్ష్యాణాం సులభ శ్శ్రీధర స్సదా. 14

లోకాచార్యాయ గురవే కృష్ణపాదస్య సూనవే,
సంసారభోగిసందష్టజీవజీవాతవే నమః. 15

నమ శ్శ్రీశైలనాథాయ కుంతీనగరజన్మనే,
ప్రసాదలబ్ధపరమప్రాప్యకైంకర్యశాలినే. 16

శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్
యతీన్ద్రప్రవణం వందే రమ్యజామాతరమునిమ్. 17
రమ్యజామాతృయోగీన్ద్ర పాదరేఖామయంసదా
తదాయత్తాత్మసత్తాదిం రామానుజమునిం భజే. 18

తతః స్వాచార్య శ్లోకానుసంధానమ్

శ్రీమదచ్యుత శ్రీశఠకోప రామానుజ వరవర స్వాచార్యేభ్యోనమః.

వాల్మీకి ధ్యానమ్

కూజన్తం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వన్దే వాల్మీకికోకిలమ్. 1
వాల్మీకే ర్మునిసింహస్య కవితా వనచారిణః,
శృణ్వ న్రామకథానాదం కో నయాతి పరాంగతిమ్. 2
యః పిబ న్సతతం రామచరితామృతసాగరమ్,
అతృప్త స్తం మునిం వన్దే ప్రాచేతస మకల్మషమ్. 3

ఆఞ్జనేయ ప్రార్థనా

గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలా రత్నం వన్దే ఽనిలాత్మజమ్. 4
అఞ్జనానన్దనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహన్తారం వన్దే లఙ్కాభయఙ్కరమ్. 5
మనోజవం మారుతతుల్యవేగం
జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి. 6
ఉల్లఙ్ఘ్యసిన్ధో స్సలిలం సలీలం
య శ్శోకవహ్నిం జనకాత్మజాయాః,
ఆదాయ తేనైవ దదాహ లఙ్కాం
నమామి తం ప్రాఞ్జలి రాఞ్జనేయమ్. 7

ఆఞ్జనేయమతిపాటలాననం
కాఞ్చనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం
భావయామి పవమాననన్దనమ్. 8
యత్రయత్ర రఘునాథకీర్తనం
తత్రతత్ర కృతమస్తకాఞ్జలిం,
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాన్తకమ్. 9

శ్రీరామాయణ ప్రార్థనా

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా. 10
తదుపగతసమాస సన్ధియోగం
సమమధురోపనతార్థ వాక్యబద్ధమ్,
రఘువరచరితం మునిప్రణీతం
దశశిరసశ్చవధం నిశామయధ్వమ్. 11

శ్రీరామచంద్ర ప్రార్థనా

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘువరాన్వయరత్నదీపమ్,
ఆజానుబాహు మరవిన్దదలాయతాక్షం
రామం నిశాచరవినాశకరం ప్రపద్యే. 12
వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామణ్డపే
మధ్యే పుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభఞ్జనసుతే తత్త్వం మునిభ్యః పరం
*వ్యాఖ్యాన్తం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్.

*[ఇతఃపరం సంకల్పాదికం, అంగన్యాసాదికంచ కృత్వా
శ్రీకోశోపరి యథార్హాం సంపూజ్య పారాయణ మారభేత.]

---

* 17, 18, 19 పుటసంఖ్యాయాం ద్రష్టవ్యమ్

# మాధ్వసంప్రదాయః

శుక్లామ్బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాన్తయే. 1

లక్ష్మీనారాయణం వన్దే తద్భక్తప్రవరోహి యః,
శ్రీమదానన్దతీర్థాఖ్యో గురుస్తంచ నమామ్యహమ్. 2

వేదే రామాయణే చైవ పురాణే భారతే తథా,
ఆదా వన్తేచ మధ్యేచ విష్ణుః సర్వత్ర గీయతే. 3

సర్వవిఘ్నప్రశమనం సర్వసిద్ధికరం పరమ్,
సర్వజీవప్రణేతారం వన్దే విజయదం హరిమ్. 4

సర్వాభీష్టప్రదం రామం సర్వారిష్టనివారకమ్,
జానకీజాని మనిశం వన్దే మద్గురువన్దితమ్. 5

అభ్రమం భఙ్గరహిత మజడం విమలం సదా,
ఆనన్దతీర్థ మతులం భజే తాపత్రయాపహమ్. 6

భవతి యదనుభావా దేడమూకోఽపి వాగ్మీ
జడమతి రపి జన్తు ర్జాయతే ప్రాజ్ఞమౌలిః,
సకలవచనచేతో దేవతా భారతీ సా
మమ వచసి విధత్తాం సన్నిధిం మానసేచ. 7

మిథ్యా సిద్ధాన్త దుర్ధ్వాన్త విధ్వంసన విచక్షణః,
జయతీర్థాఖ్యతరణి ర్భాసతాం నో హృదమ్బరే. 8

చిత్రైః పదైశ్చ గమ్భీరై ర్వాక్యై ర్మానై రఖణ్డితైః,
గురుభావం వ్యఞ్జయన్తీ భాతి శ్రీజయతీర్థవాక్. 9

కూజన్తం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వన్దే వాల్మీకికోకిలమ్. 10

వాల్మీకే ర్మునిసింహస్య కవితా వనచారిణః,
శృణ్వ న్రామకథానాదం కో నయాతి పరాంగతిమ్. 11

యః పిబ న్సతతం రామ చరితామృతసాగరమ్,
అతృప్త స్తం మునిం వన్దే ప్రాచేతస మకల్మషమ్. 12

గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలా రత్నం వన్దే ఽనిలాత్మజమ్. 13

అంజనానన్దనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహన్తారం వన్దే లఙ్కాభయఙ్కరమ్. 14

మనోజవం మారుతతుల్యవేగం
జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి. 15

ఉల్లఙ్ఘ్య సిన్ధో స్సలిలం సలీలం
యః శోకవహ్నిం జనకాత్మజాయాః,
ఆదాయ తేనైవ దదాహ లఙ్కాం
నమామి తం ప్రాఞ్జలి రాఞ్జనేయమ్. 16

ఆఞ్జనేయ మతిపాటలాననం
కాఞ్చనాద్రి కమనీయ విగ్రహమ్,
పారిజాత తరుమూల వాసినం
భావయామి పవమాన నందనమ్. 17

యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాఞ్జలిమ్,
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాన్తకమ్. 18

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మ నా. 19

ఆపదా మపహర్తారం దాతారం సర్వసమ్పదామ్,
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్.

తదుపగత సమాస సన్ధియోగం,
సమమధురోపనతార్థ వాక్యబద్ధమ్,
రఘువరచరితం మునిప్రణీతం
దశశిరసశ్చవధం నిశామయధ్వమ్. 21

వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామణ్డపే,
మధ్యే పుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభఞ్జనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాన్తం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్.

వన్దే వన్ద్యం విధిభవ మహేన్ద్రాది బృన్దారకేన్ద్రై
ర్వ్యక్తం వ్యాప్తం స్వగుణగణతో దేశతః కాలతశ్చ,
ధూతావద్యం సుఖచితిమయై ర్మఙ్గళై ర్యుక్తమఙ్గైః
సానాథ్యం నో విదధ దధికం బ్రహ్మ నారాయణాఖ్యమ్. 23

Dr. BRAOU LIBRARY
Acc. No!
Class No·

భూషారత్నం భువనవలయ స్యాఖిలాశ్చర్యరత్నం
లీలారత్నం జలధిదుహితు ర్దేవతామౌలిరత్నమ్,
చిన్తారత్నం జగతి భజతాం సత్సరోజ ద్యురత్నం
కౌసల్యాయాం లసతు మమ హృన్మణ్డలే పుత్రరత్నమ్. 24

మహావ్యాకరణామ్భోధిమన్థమానసమన్దరమ్,
కవయన్తం రామకీర్త్యా హనుమన్త ముపాస్మహే. 25

ముఖ్యప్రాణాయ భీమాయ నమో యస్య భుజాన్తరమ్,
నానావీరసువర్ణానాం నికషాశ్మాయితం బభౌ. 26

స్వాన్తస్థానన్తశయ్యాయ పూర్ణజ్ఞాన మహార్ణసే,
ఉత్తుఙ్గవాక్తరఙ్గాయ మధ్వదుగ్ధాబ్ధయే నమః. 27

వాల్మీకే ర్గౌః పునీయా న్నో మహీధరపదాశ్రయా,
యద్దుగ్ధ ముపజీవన్తి కవయ స్తర్ణకాఇవ. 28

సూక్తిరత్నాకరే రమ్యే మూలరామాయణార్ణవే,
విహరన్తో మహీయాంసః ప్రీయన్తాం గురవో మమ. 29

హయగ్రీవ హయగ్రీవ హయగ్రీవేతి యో వదేత్,
తస్య నిస్సరతే వాణీ జహ్నుకన్యా ప్రవాహవత్. 30

* ఇతఃపరం సంకల్పాదికం అంగన్యాసాదికం చ కృత్వా, శ్రీకోశోపరి
యథార్హం సంపూజ్య పారాయణాదికం కార్యమ్.

---

* 17, 18, 19 పుటసంఖ్యాయాం ద్రష్టవ్యమ్.

# శ్రీమత్సుందరకాండ మంత్రానుష్ఠానక్రమః

చన్ద్రబిమ్బ సమాకారం వాఞ్ఛితార్థ ప్రదాయకమ్
హనూమత్సేవితం ధ్యాయే త్సున్దరే కాణ్డ ఉత్తమే.

— సంకల్పమ్ —

ఆచమ్య - ప్రాణానాయమ్య, శుభేశోభనముహూర్తే ... ... ... ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ ... ... గోత్రస్య ... ... నామధేయస్య మమ అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య విజయాయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థకామమోక్ష చతుర్విధఫల పురుషార్థసిద్ధ్యర్థం, సర్వానిష్టనివారణార్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం శ్రీమత్సుందరకాండ పారాయణం కరిష్యే.

అస్యశ్రీ సుందరకాణ్డ మహామన్త్రస్య వాల్మీకి ఋషిః, అనుష్టుప్ఛందః, ఆంజనేయో దేవతా, రామదూతాయ కపయ ఇతి బీజం, నమో వాతాత్మజాయ ఇతి శక్తిః, సముద్రతారకాయ ఇతి కీలకమ్, సర్వానిష్టనివారణార్థే, సర్వాభీష్టసిద్ధ్యర్థే శ్రీసుందరకాండపారాయణజపే వినియోగః.

— అథ అంగన్యాసః —

ఉదధిక్రామిణే తుభ్యం నమో రాక్షసమర్దినే
అంగుష్ఠాభ్యాం నమః
ఛాయాగ్రహ వినాశాయ సురసా మారకాయచ
తర్జనీభ్యాం నమః

మైనాకదర్శినే తుభ్యం మైనాకగిరిమానినే
మధ్యమాభ్యాం నమః
ఆకాశ గామినే దేవమాయినే సర్వదాయినే
అనామికాభ్యాం నమః
వాయుపుత్రాయ ధీరాయ లంకాదర్పాపహారిణే
కనిష్ఠికాభ్యాం నమః
అష్టమంత్రి సుతానాంచ గర్వభంగకృతే నమః
కరతలకరపృష్ఠాభ్యాం నమః.

—అథ కరన్యాసః—

ఉదధిక్రామిణే తుభ్యం నమో రాక్షసమర్దినే,
జ్ఞానాత్మనే - హృదయాయ నమః.
ఛాయాగ్రహ వినాశాయ సురసా మారకాయచ
ఐశ్వర్యాత్మనే - శిరసే స్వాహా.
మైనాకదర్శినే తుభ్యం మైనాకగిరి మానినే
శక్త్యాత్మనే - శిఖాయై వషట్.
ఆకాశగామినే దేవ మానినే సర్వదాయినే
బలాత్మనే - కవచాయ హుమ్.
వాయుపుత్రాయ ధీరాయ లజ్జాదర్పాపహారిణే
తైజసాత్మనే - నేత్రత్రయాయ వౌషట్.
అష్టమంత్రిసుతానాంచ గర్వభంగకృతే నమః
వీర్యాత్మనే - అస్త్రాయ ఫట్.
అక్షహన్త్రే నమస్తుభ్యం పుచ్ఛవహ్ని ప్రదీపినే
ఓంభూర్భువస్సువరో మితి దిగ్బంధః.

—♦ ధ్యానమ్ ♦—

సర్వారిష్టనివారకం శుభకరం పిఙ్గాక్షమక్షాపహం
సీతాన్వేషణతత్పరం కపివరం కోటీన్దుసూర్యప్రభం
లఙ్కాద్వీపభయంకరం సకలదం సుగ్రీవసమ్మానితం
దేవేంద్రాది సమస్తదేవవినుతం కాకుత్థ్సదూతం భజే.

బుద్ధిర్బలం యశో ధైర్యం నిర్భయత్వ మరోగతా
అజాడ్యం వాక్పటుత్వంచ హనూమత్స్మరణా ద్భవేత్.

(తతః యథాశక్తి శ్రీకోశోపరి భగవదారాధనం కార్యమ్)

జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః.
దాసోఽహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్టకర్మణః,
హనుమా ఞ్ఛత్రుసైన్యానాం నిహన్తా మారుతాత్మజః.
న రావణసహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్,
శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చ సహస్రశః.
అర్దయిత్వా పురీం లఙ్కా మభివాద్యచ మైథిలీమ్,
సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసామ్.
ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథిర్యది,
పౌరుషే చాప్రతిద్వంద్వ శ్శరైనం జహి రావణిమ్.
తపస్స్వాధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరం,
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకి ర్మునిపుంగవమ్.

శ్రీ సీతాలక్ష్మణ భరతశత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః ఇత్యుక్త్వా పారాయణ మారభేత.

# శ్రీమత్సున్దరకాణ్డ పారాయణ సమాపనక్రమః

## స్మార్త సంప్రదాయః

[పారాయణావసానే శ్రీకోశోపరి పునః పూజాం కృత్వా]

స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః,
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాః సమస్తాః సుఖినో భవన్తు. 1

కాలేవర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణాః సన్తు నిర్భయాః. 2

అపుత్రాః పుత్రిణ స్సన్తు పుత్రిణ స్సన్తు పౌత్రిణః,
అధనా స్సధనా స్సన్తు జీవన్తు శరదాంశతమ్. 3

చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్,
ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్. 4

శృణ్వ న్రామాయణం భక్త్యా యః పాదం పదమేవవా,
సయాతి బ్రహ్మణః స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా. 5

రామాయ రామభద్రాయ రామచన్ద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయేనమః. 6

యన్మఙ్గలం సహస్రాక్షే సర్వదేవ నమస్కృతే,
వృత్రనాశే సమభవ త్తత్తే భవతు మఙ్గలమ్. 7

మఙ్గలం కోసలేన్ద్రాయ మహనీయ గుణాత్మనే,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మఙ్గలమ్. 8

యన్మఙ్గలం సుపర్ణస్య వినతాఽకల్పయ త్పురా,
అమృతం ప్రార్థయానస్య త త్తే భవతు మఙ్గలమ్. 9

అమృతోత్పాదనే దైత్యాన్ ఘ్నతో వజ్రధరస్య యత్,
అదితి ర్మఙ్గలం ప్రాదా త్తత్తే భవతు మఙ్గలమ్. 10

త్రీ న్విక్రమాన్ ప్రక్రమతో విష్ణో రమిత తేజసః,
యదాసీ న్మఙ్గలం రామ త త్తే భవతు మఙ్గలమ్. 11

ఋతవః సాగరా ద్వీపా వేదా లోకా దిశశ్చ యే,
మఙ్గలాని మహాబాహో దిశన్తు తవ సర్వదా. 12

కాయేన వాచా మనసేన్ద్రియైర్వా
బుద్ధ్యాత్మనావా ప్రకృతేః స్వభావాత్
కరోమి యద్య త్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి.

అనంతరం (24 పుట సంఖ్యా) ఫలశ్రుతిః పఠనీయా

---

## శ్రీ వైష్ణవ సంప్రదాయః

[పారాయణావసానే శ్రీకోశోపరి పునః పూజాం కృత్వా]

ఏవ మేత త్పురావృత్త మాఖ్యానం భద్ర మస్తు వః
ప్రత్యాహరత విస్రబ్ధం బలం విష్ణోః ప్రవర్ధతామ్. 1
లాభ స్తేషాం జయ స్తేషాం కుత స్తేషాం పరాభవః,
యేషా మిన్దీవరశ్యామో హృదయే సుప్రతిష్ఠితః. 2

కాలేవర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సన్తు నిర్భయాః. 3

కావేరీ వర్ధతాం కాలే కాలేవర్షతు వాసవః,
శ్రీరఙ్గనాథో జయతు శ్రీరఙ్గ శ్రీశ్చ వర్ధతామ్. 4

స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవన్తు. 5

మఙ్గలం కోసలేన్ద్రాయ మహనీయ గుణాత్మనే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మఙ్గలమ్. 6

వేదవేదాన్తవేద్యాయ మేఘశ్యామలమూర్తయే,
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మఙ్గలమ్. 7

విశ్వామిత్రాన్తరఙ్గాయ మిథిలానగరీపతేః,
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మఙ్గలమ్. 8

పితృభక్తాయ సతతం భ్రాతృభి స్సహ సీతయా,
నన్దితాఖిల లోకాయ రామభద్రాయ మఙ్గలమ్. 9

త్యక్తసాకేతవాసాయ చిత్రకూట విహారిణే,
సేవ్యాయ సర్వయమినాం ధీరోదారాయ మఙ్గలమ్. 10

సౌమిత్రిణాచ జానక్యా చాపబాణాసిధారిణా,
సంసేవ్యాయ సదా భక్త్యా స్వామినే మమ మఙ్గలమ్. 11

దణ్డకారణ్యవాసాయ ఖణ్డితామరశత్రవే,
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మఙ్గలమ్. 12

సాదరం శబరీదత్తఫల మూలాభిలాషిణే,
సౌలభ్యపరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయ మఙ్గలమ్. 13

హనుమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే,
వాలిప్రమథనాయాస్తు మహావీరాయ మఙ్గలమ్. 14

శ్రీమతే రఘువీరాయ సేతూల్లఙ్ఘితసిన్ధవే,
జితరాక్షసరాజాయ రణధీరాయ మఙ్గలమ్. 15
ఆసాద్య నగరీం దివ్యా మభిషిక్తాయ సీతయా,
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మఙ్గలమ్. 16
మఙ్గలాశాసనపరై ర్మదాచార్యపురోగమైః,
సర్వైశ్చపూర్వై రాచార్యైః సత్కృతాయాస్తు మఙ్గలమ్. 17

శ్రీమదచ్యుత శ్రీ శఠకోప రామానుజ వరవర స్వాచార్యేభ్యోనమః

* అనంతరం (24 పుటసంఖ్యా) ఫలశ్రుతిః పఠనీయా.

---

## మాధ్వసంప్రదాయః

[పారాయణావసానే శ్రీకోశోపరి పునః పూజాం కృత్వా]

స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః,
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవన్తు. 1
కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సన్తు నిర్భయాః. 2
లాభ స్తేషాం జయ స్తేషాం కుత స్తేషాం పరాభవః,
యేషా మిన్దీవరశ్యామో హృదయే సుప్రతిష్ఠితః. 3
మఙ్గలం కోసలేన్ద్రాయ మహనీయ గుణాత్మనే,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మఙ్గలమ్. 4
కాయేన వాచా మనసేన్ద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతే స్స్వభావాత్,
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి. 5

* అనంతరం (24 పుటసంఖ్యా) ఫలశ్రుతిః పఠనీయా.

---

శ్రీమత్సుందరకాణ్డ పారాయణ సమాపనే పఠనీయ

# ఫలశ్రుతిః

తతో రావణనీతాయా స్సీతాయా శ్శత్రుకర్శనః,
ఇతి శ్లోకం సమాకర్ణ్య కార్యసిద్ధిం లభే న్నరః. 1
సుందరాదిమసర్గస్థ హనూమద్విక్రమాదికమ్,
శ్రుత్వాపస్మారకుష్ఠాది భూతబేతాలనాశనమ్. 2
సనిర్జిత్య పురీం శ్రేష్ఠా మితి శ్లోకాదిమాక్షరమ్,
శ్రుత్వా బన్ధా ద్విముక్తస్సన్ బ్రహ్మభూయాయ కల్పతే. 3
సీతాసన్దర్శనం శ్రుత్వా వీతశోకో భవిష్యతి,
శ్రుత్వాతు త్రిజటా స్వప్నం దుస్స్వప్నం నశ్యతి ధ్రువమ్. 4
శ్రీరామముద్రికాదానం యే శృణ్వన్త్యాదరేణ తు
నిర్జిత్య శత్రూన్ సంగ్రామే స్థిరం రాజ్యం వ్రజన్తి తే. 5
ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధా ఇత్యత్ర చాదిమమ్,
శ్రుత్వా చతుర్దశం వర్ణ మసఙ్గో వాయువచ్చరేత్. 6
హనూమద్గ్రహణం శ్రుత్వా బన్ధా న్ముచ్యేత మానవః,
లఙ్కాదాహాదికం శ్రుత్వా తాపత్రయ హతి ర్భవేత్. 7
మఙ్గలాభిముఖ తస్మిన్ శ్లోకే య త్ప్రథమాక్షరం
తద్గాయత్ర్యాః పంచదశం శ్రుత్వా మద్రూపభా గ్భవేత్. 8
శ్రుత్వాతు పంచమం కాణ్డం హనూమద్విజయాఙ్కితం
ఆంజనేయప్రసాదేన బ్రహ్మలోకం స గచ్ఛతి. 9

ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు

[తతః శ్రీగాయత్రీ రామాయణమ్ అనుసంధేయమ్]

# శ్రీ గాయత్రి రామాయణమ్

తపస్స్వాధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరం
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకి ర్మునిపుంగవమ్. 1

స హత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః
ఋషిభిః పూజిత స్సమ్యక్ యథేంద్రో విజయీ పురా. 2

విశ్వామిత్ర స్సధర్మాత్మా శ్రుత్వా జనకభాషితం
వత్స రామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్. 3

తుష్టా వాస్య తదా వంశం ప్రవిశ్య స విశాంపతేః
శయనీయం నరేంద్రస్య తదా ఽఽసాద్య వ్యతిష్ఠత. 4

వనవాసం హి సంఖ్యాయ వాసాం స్యాభరణానిచ
భర్తార మనుగచ్ఛంత్యై సీతాయై శ్వశురో దదౌ. 5

రాజా సత్యంచ ధర్మంచ రాజా కులవతాం కులం,
రాజా మాతా పితాచైవ రాజా హితకరో నృణామ్. 6

నిరీక్ష్య స ముహూర్తంతు దదర్శ భరతో గురుమ్,
ఉటజే రామ మాసీనం జటావల్కలధారిణమ్. 7

యది బుద్ధిః కృతా ద్రష్టు మగస్త్యం తం మహామునిం,
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహాయశాః. 8

భరతస్యార్యపుత్రస్య శ్వశ్రూణాం మమచ ప్రభో,
మృగరూప మిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి. 9

గచ్ఛ శీఘ్ర మితో రామ సుగ్రీవం తం మహాబలం,
వయస్యం తం కురు క్షిప్ర మితో గత్వాద్య రాఘవ. 10

దేశకాలౌ ప్రతీక్షస్వ క్షమమాణః ప్రియాప్రియే,
సుఖదుఃఖ సహః కాలే సుగ్రీవవశగో భవ. 11

వంద్యాస్తేతు తపస్సిద్ధాః తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యా మపి సీతాయాః ప్రవృత్తిం వినయాన్వితైః. 12

సనిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణీం,
విక్రమేణ మహాతేజా హనుమాన్ మారుతాత్మజః. 13

ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః,
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్. 14

మంగళాభిముఖీ తస్య సా తదాసీ న్మహాకపేః,
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హవ్యవాహనమ్. 15

హితం మహార్థం మృదుపూర్వసంహితం
వ్యతీతకాలాయతి సంప్రతి క్షమమ్
నిశమ్య తద్వాక్య ముపస్థితజ్వరః
ప్రసజ్గవా నుత్తర మేత దబ్రవీత్. 16

ధర్మాత్మా రక్షసాం శ్రేష్ఠా స్సంప్రాప్తోయం విభీషణః
లంకైశ్వర్యం ధ్రువం శ్రీమా నయం ప్రాప్నోత్యకణ్టకమ్. 17

రణే వజ్రపాతాశనిసన్నిపాతా
న చుక్షుభే నాపి చచాల రాజా.
స రామబాణాభిహతో భృశార్తః
చచాల చాపంచ ముమోచ వీరః. 18

యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః.
తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్. 19

న తే దదృశిరే రామం దహన్త మరివాహినీం 20
మోహితాః పరమాస్త్రేణ గాన్ధర్వేణ మహాత్మనా.

ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్య శ్చ మైథిలీ, 21
బద్ధాంజలి పుటా చేద మువా చాగ్నిసమీపతః.

చలనా త్పర్వ తేన్ద్రస్య గణా దేవాశ్చ కమ్పితాః, 22
చచాల పార్వతీచాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్.

దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదనభాజనమ్, 23
సర్వమేవావిభక్తం నో భవిష్యతి హరీశ్వర.

యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్, 24
తామేవ రాత్రిం సీతాపి ప్రసూతా దారకద్వయమ్.

ఇదం రామాయణం కృత్స్నం గాయత్రీబీజసంయుతం 25
త్రిసన్ధ్యం యః పఠే న్నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే.

ఇతి గాయత్రీ రామాయణమ్.

[సంధ్యావందనానంతరం శ్రీగాయత్రీరామాయణం అనుసంధేయమ్.]

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | పీఠికా | |
| 2. | శ్రీ మత్సుందరకాండ పారాయణఫలమ్ | 1 |
| | బ్రహ్మాండపురాణే - అగస్త్యసంహితాయామ్ | |
| | ,, ఉమాసంహితాయామ్ | 5 |
| 3. | శ్రీమత్సుందరకాండ పారాయణోపక్రమః | |
| | స్మార్త సంప్రదాయః | 6 |
| | శ్రీవైష్ణవ సంప్రదాయః | 9 |
| | మాధ్వ సంప్రదాయః | 13 |
| 4. | శ్రీమత్సుందరకాండ మంత్రానుష్ఠానక్రమః | |
| | సంకల్ప, అంగన్యాస కరన్యాస ధ్యానపూజాదయః | 17 |
| 5. | శ్రీమత్సుందరకాండ పారాయణసమాపనక్రమః | |
| | స్మార్త సంప్రదాయః | 20 |
| | శ్రీవైష్ణవ సంప్రదాయః | 21 |
| | మాధ్వ సంప్రదాయః | 23 |
| 6. | శ్రీమత్సుందరకాండ పారాయణ ఫలశ్రుతిః | 24 |
| 7. | శ్రీగాయత్రీరామాయణమ్ | 25 |

| సర్గసంఖ్యా : | మూలశ్లోకాః - తాత్పర్యసహితాః | | పుటసంఖ్యా |
|---|---|---|---|
| 1. | సాగరలంఘనమ్ | ... | 2 |
| 2. | నిశాగమనప్రతీక్షా | ... | 46 |
| 3. | లంకాధిదేవతావిజయః | ... | 58 |
| 4. | లంకాపురీప్రవేశః | ... | 70 |
| 5. | భవనవిచయః | ... | 76 |
| 6. | రావణగృహావేక్షణమ్ | ... | 88 |
| 7. | పుష్పకదర్శనమ్ | ... | 98 |
| 8. | పుష్పకానువర్ణనమ్ | ... | 106 |
| 9. | సంకులాంతఃపురం | ... | 110 |
| 10. | మందోదరీదర్శనమ్ | ... | 126 |

| | | | |
|---|---|---|---|
| 11. | పానభూమివిచయః | ... | 138 |
| 12. | హనూమద్విషాదః | ... | 148 |
| 13. | హనూమన్నిర్వేదః | ... | 156 |
| 14. | అశోకవనికావిచయః | ... | 172 |
| 15. | సీతోపలంభః | ... | 184 |
| 16. | హనుమత్పరితాపః | ... | 196 |
| 17. | రాక్షసీపరివారః | ... | 204 |
| 18. | రావణాగమనమ్ | ... | 212 |
| 19. | కృచ్ఛ్రగతసీతోపమాః | ... | 220 |
| 20. | ప్రణయప్రార్థనా | ... | 226 |
| 21. | రావణతృణీకరణమ్ | ... | 234 |
| 22. | మాసద్వయావధికరణమ్ | ... | 244 |
| 23. | రాక్షసీప్రరోచనమ్ | ... | 254 |
| 24. | రాక్షసీభర్త్సనమ్ | ... | 260 |
| 25. | సీతానిర్వేదః | ... | 270 |
| 26. | ప్రాణత్యాగసంప్రధారణమ్ | ... | 276 |
| 27. | త్రిజటాస్వప్నః | ... | 286 |
| 28. | ఉద్బంధనవ్యవసాయః | ... | 300 |
| 29. | శుభనిమిత్తాని | ... | 306 |
| 30. | హనూమత్కృత్యాకృత్యవిచిన్తనమ్ | ... | 310 |
| 31. | రామవృత్తసంశ్రవః | ... | 320 |
| 32. | సీతాస్వప్నాది వితర్కః | ... | 326 |
| 33. | హనూమజ్జానకీ సంవాదోపక్రమః | ... | 330 |
| 34. | రావణ శంకానివారణమ్ | ... | 338 |
| 35. | విశ్వాసోత్పాదనమ్ | ... | 346 |
| 36. | అఙ్గులీయకప్రదానమ్ | ... | 366 |
| 37. | సీతాప్రత్యానయనానౌచిత్యమ్ | ... | 378 |
| 38. | వాయసవృత్తాన్త కథనమ్ | ... | 392 |
| 39. | హనూమత్సందేశః | ... | 408 |
| 40. | హనూమత్ప్రేషణమ్ | ... | 420 |
| 41. | ప్రమదావన భఞ్జనమ్ | ... | 426 |

| | | | |
|---|---|---|---|
| 42. | కింకరనిషూదనమ్ | ... | 432 |
| 43. | చైత్యప్రాసాదదాహః | ... | 442 |
| 44. | జమ్బుమాలి వధః | ... | 448 |
| 45. | అమాత్యపుత్ర వధః | ... | 454 |
| 46. | సేనాపతి పఞ్చక వధః | ... | 458 |
| 47. | అక్షకుమార వధః | ... | 468 |
| 48. | ఇంద్రజిదభియోగః | ... | 482 |
| 49. | రావణ ప్రభావదర్శనమ్ | ... | 500 |
| 50. | ప్రహస్త ప్రశ్నః | ... | 504 |
| 51. | హనూమదుపదేశః | ... | 510 |
| 52. | దూతవధ నివారణమ్ | ... | 520 |
| 53. | పావకశైత్యమ్ | ... | 528 |
| 54. | లఙ్కాదాహః | ... | 538 |
| 55. | హనూమద్విభ్రమః | ... | 552 |
| 56. | ప్రతిప్రయాణోత్పతనమ్ | ... | 560 |
| 57. | హనుమత్ప్రత్యాగమనమ్ | ... | 568 |
| 58. | హనుమద్వృత్తాన్త కథనమ్ | ... | 580 |
| 59. | అనన్తరకార్య పర్యాలోచనమ్ | ... | 616 |
| 60. | అంగద జాంబవ త్సంవాదః | ... | 624 |
| 61. | మధువన ప్రవేశః | ... | 628 |
| 62. | దధిముఖ ఖిలీకారః | ... | 634 |
| 63. | సుగ్రీవ ప్రహర్షః | ... | 644 |
| 64. | హనూమదాద్యాగమనమ్ | ... | 650 |
| 65. | చూడామణి ప్రదానమ్ | ... | 660 |
| 66. | సీతాభాషిత ప్రశ్నః | ... | 666 |
| 67. | సీతాభాషితానువచనమ్ | ... | 670 |
| 68. | హనూమత్సమాశ్వాసవచనానువాదః | ... | 680 |



యత్ర యత్ర రఘునాథకీర్తనమ్
తత్ర తత్ర కృత మస్తకాఞ్జలిమ్
బాష్పవారి పరిపూర్ణలోచనమ్
మారుతిం నమత రాక్షసాన్తకమ్.



అంగులీయక ప్రదానమ్

వానరోఽహం మహాభాగే దూతో రామస్య ధీమతః,
రామనామాఙ్కితంచేదం పశ్య దేవ్యఙ్గులీయకమ్. (366 పుట)

# సున్దరకాణ్డము

# శ్రీమద్రామాయణే, సున్దరకాణ్డే

## ప్రథమస్సర్గః.

# సాగర లంఘనమ్

తతో రావణనీతాయా స్సీతాయా శ్శత్రుకర్శనః, 1
ఇయేష పద మన్వేష్టుం చారణాచరితే పథి.

దుష్కరం నిష్ప్రతిద్వంద్వం చికీర్షన్ కర్మ వానరః, 2
సముదగ్రశిరోగ్రీవో గవాంపతి రివా బభౌ.

అథ వైడూర్యవర్ణేషు శాద్వలేషు మహాబలః, 3
ధీర స్సలిలకల్పేషు విచచార యథాసుఖమ్.

ద్విజా న్విత్రాసయన్ ధీమా నురసా పాదపాన్ హరన్, 4
మృగాంశ్చ సుబహూ న్నిఘ్నన్ ప్రవృద్ధ ఇవ కేసరీ.

నీలలోహితమాంజిష్ఠపత్రవర్ణై స్సితాసితైః, 5
స్వభావవిహితైశ్చిత్రై ర్ధాతుభి స్సమలంకృతమ్.

కామరూపిభి రావిష్ట మభీక్ష్ణం సపరిచ్ఛదైః, 6
యక్షకిన్నర గంధర్వై ర్దేవకల్పైశ్చ పన్నగైః.

స తస్య గిరివర్యస్య తలే నాగవరాయుతే, 7
తిష్ఠన్ కపివర స్తత్ర హ్రదే నాగ ఇవాబభౌ.

# సుందరకాండ - తాత్పర్యము

## సర్గము - 1.

1. సుగ్రీవాజ్ఞచే దక్షిణదిక్కునందు సీతాదేవిని వెదకుటకు బయలు దేరిన అంగదుఁడు మున్నగువానరులు, సంపాతివచనముచే సీతాదేవి లంకాపట్టణమునం దుండెనని తెలిసికొనిరి. జాంబవంతునిప్రేరణచే హనుమంతుఁడు సీతాదేవిని చూచివచ్చుటకై సముద్రమును దాటుటకు మనస్సునందు నిశ్చయముచేసికొనెను. పిమ్మట, శత్రువులను మర్దించు హనుమంతుఁడు, రావణుడు తీసికొనిపోయిన సీతాదేవి జాడను, దేవగాయకబృందము సంచరించు ఆకాశమార్గమున తెలిసికొనవలె ననుకొనెను.

2. హనుమంతుఁడు వానరుఁడయ్యును, చేయ శక్యముగాని పనిని నిరాఘాటముగ చేయదలచి, శిరస్సును, కంఠమును మీదికెత్తి వృషభరాజువలె ప్రకాశించెను.

3. తరువాత ఆ మహాబలశాలి, వైడూర్యమాణిక్యపురంగు గలిగి, నీటితోసమానమయిన పచ్చికబయళ్ళలో ధీరుడై స్వేచ్ఛగా తిరిగెను.

4. ఆ బుద్ధిశాలి పక్షులను భయపెట్టుచు, రొమ్ముతో చెట్లను పెల్లగించుచు, పెక్కుజంతువులను హింసించుచు, పెచ్చుపెరిగిన సింహమువలె ప్రకాశించెను.

5 - 7. అచటి పర్వతము నలుపు, ఎఱుపు, కషాయము, ఆకుపచ్చ, తెలుపునలుపు కలిసినరంగులు కలిగి, సహజముగ నేర్పడిన చిత్రమైనరాళ్ళచే నలంకరింపబడి యుండెను. కామరూపధారులై, యెల్లపుడు మంచివస్త్రములు దాల్చు యక్షులు, కిన్నరులు, గంధర్వులు, దేవతలతో సమానమైన నాగశ్రేష్ఠులు నచట కూడియుండిరి. ఆ కపిశ్రేష్ఠుడు మంచియేనుఁగులతో గూడినట్టి ఆ మహేంద్రపర్వతప్రదేశమునందుండి, మడుగులోనుండిన మగయేనుగువలె నొప్పెను.

స సూర్యాయ మహేంద్రాయ పవనాయ స్వయంభువే, 8
భూతేభ్యశ్చాంజలిం కృత్వా చకార గమనే మతిమ్.

అంజలిం ప్రాఙ్ముఖః కుర్వన్ పవనాయాత్మయోనయే, 9
తతో హి వవృధే గంతుం దక్షిణో దక్షిణాం దిశమ్.

ప్లవంగప్రవరై ర్దృష్టః ప్లవనే కృతనిశ్చయః, 10
వవృధే రామవృద్ధ్యర్థం సముద్ర ఇవ పర్వసు.

నిష్ప్రమాణశరీరస్సన్ లిలంఘయిషు రర్ణవం, 11
బాహుభ్యాం పీడయామాస చరణాభ్యాం చ పర్వతమ్.

స చచాలాచలశ్చాపి ముహూర్తం కపిపీడితః, 12
తరూణాం పుష్పితాగ్రాణాం సర్వం పుష్ప మశాతయత్.

తేన పాదపముక్తేన పుష్పౌఘేణ సుగంధినా, 13
సర్వత స్సంవృత శ్శైలో బభౌ పుష్పమయో యథా.

తేన చోత్తమవీర్యేణ పీడ్యమాన స్స పర్వతః, 14
సలిలం సంప్రసుస్రావ మదం మత్త ఇవ ద్విపః.

పీడ్యమాన స్తు బలినా మహేంద్ర స్తేన పర్వతః, 15
రీతీ ర్నిర్వర్తయామాస కాంచ నాంజన రాజతీః.

ముమోచ చ శిలా శ్శైలో విశాలా స్సమనశ్శిలాః, 16
మధ్యమేనార్చిషా జుష్టో ధూమరాజీ రివానలః.

గిరిణా పీడ్యమానేన పీడ్యమానాని సర్వతః, 17
గుహావిష్టాని భూతాని వినేదు ర్వికృతై స్స్వరైః.

8. హనుమానుఁడు సూర్యునకు, దేవేంద్రునకు, వాయువునకు, బ్రహ్మదేవునకు, పంచమహాభూతములకు దోసిలియొగ్గి ప్రయాణము చేయవలె ననుకొనెను.

9. సమర్థుఁడైన యాతఁడు, తూర్పుగతిరిగి తన తండ్రియైన వాయుదేవునకు నమస్కరించి, దక్షిణదిక్కునకు పోవదలఁచి, శరీరమును పెంచెను.

10. వానరులు చూచుచుండగ, సముద్రమునుదాటుటకు నిశ్చయము చేసికొని, శ్రీరాముని యభ్యుదయమునకై, పర్వసమయములందు సముద్రము పొంగినట్లు పెరిగెను.

11. మితిలేని శరీరము గలిగి, సముద్రమును దాటదలఁచుచు, నాతఁడు చేతులతోను, కాళ్ళతోను పర్వతమును పీడించెను.

12. హనుమంతుఁడు పీడించినంతనే, ఆ పర్వతముకూడ క్షణకాలము గజగజలాడెను. ఆ కదలిక (చివరవఱకు) పుష్పించినచెట్లనుండి పూవులన్నిటిని క్రిందికి రాల్చెను.

13. చెట్లనుండిపడిన ఆ పూవులగుట్టలు బాగుగ పరిమళించుచు పర్వతమంతయు అలముకొనినవి. దానిచే నా కొండ పూలకొండవలె నుండెను.

14. మంచిపరాక్రమముగల హనుమంతుఁడు, పీడించినంతనే ఆ పర్వతము, మదపుటేనుగు మదము నొలికించునట్టులు నీటి నొలికించెను.

15. బలశాలియైన ఆతఁడుపీడించినంతనే మహేంద్రపర్వతము పచ్చని, నల్లని, తెల్లని రేఖలను వెలయించెను. (ఆ యా రంగులుగల రాళ్లు పగిలిన చోట నాయా రేఖలు బయలువెడలె ననుట.)

16. అగ్నిహోత్రుఁడు, నడుమభాగమున మంటలుగలిగి పొగలను వదలినట్టులు, ఆ పర్వతము మణిశిలలతోగూడిన పెద్దపెద్దరాళ్లను వదలెను.

17. హనుమంతుఁ డా పర్వతమును పీడింపగా, ఆ పర్వతగుహలలో నుండిన ప్రాణులన్నియు పీడనంది, వికృతమైన కంఠధ్వనులతో మొత్తుపెట్టినవి.

స మహాసత్త్వసన్నాద శ్శైలపీడానిమిత్తజః, 18
పృథివీం పూరయామాస దిశ శ్చోపవనాని చ.

శిరోభిః పృథుభి స్సర్పా వ్యక్తస్వస్తికలక్షణైః, 19
వమంతః పావకం ఘోరం దదంశు ర్దశనై శ్శిలాః.

తా స్తదా సవిషై ర్దష్టాః కుపితై స్తై ర్మహాశిలాః, 20
జజ్వలుః పావకోద్దీప్తా బిభిదుశ్చ సహస్రధా.

యాని చౌషధజాలాని తస్మిన్ జాతాని పర్వతే, 21
విషఘ్నాన్యపి నాగానాం న శేకు శ్శమితుం విషమ్.

భిద్యతే ఽయం గిరి ర్భూతైరితి మత్వా తపస్వినః, 22
త్రస్తా విద్యాధరా స్తస్మా దుత్పేతు స్స్త్రీగణై స్సహ.

పానభూమిగతం హిత్వా హైమ మాసవ భాజనం, 23
పాత్రాణి చ మహార్హాణి కరకాంశ్చ హిరణ్మయాన్.

లేహ్యా నుచ్చావచా న్భక్ష్యాన్ మాంసాని వివిధాని చ, 24
ఆర్షభాణి చ చర్మాణి ఖడ్గాంశ్చ కనకత్సరూన్.

కృతకంఠగుణాః క్షీబా రక్తమాల్యానులేపనాః 25
రక్తాక్షాః పుష్కరాక్షాశ్చ గగనం ప్రతిపేదిరే.

హారనూపురకేయూరపారిహార్యధరాః స్త్రియః, 26
విస్మితా స్సస్మితా స్తస్థు రాకాశే రమణై స్సహ.

దర్శయంతో మహావిద్యాం విద్యాధరమహర్షయః, 27
సహితా స్తస్థు రాకాశే వీక్షాం చక్రుశ్చ పర్వతమ్.

18. పర్వతమునకు రాపిడి యేర్పడుటచే పుట్టిన జంతువులధ్వని, భూమిని, దిక్కులను, సమీపమందున్న అడవులను నిండించెను.

19. అచటి సర్పములు స్వస్తికపుగుర్తు బయటబడునట్టులు పెద్ద పెద్ద పడగలు విప్పి, భయంకరముగ అగ్నిని గ్రక్కుచు, కోఱలతో ఱాళ్లను కఱచినవి.

20. కోపగించిన విషసర్పములు కఱచినపుడు, పెద్దపెద్దఱాళ్లు మంటలు రేగి మండినవి. వేనవేలుగ ముక్కలైనవికూడ.

21. ఆ పర్వతమునందు మొలచిన ఓషధులు, సర్పముల విషమును హరించునవైనను, మంటలు గ్రక్కెడి యా విషమును శాంతింపజేయలేక పోయినవి.

22. ఈ పర్వతము భూతములచే పగులగొట్టబడుచున్నదనుకొని ధీనులైన విద్యాధరులు భయపడి స్త్రీలగుంపులతోగూడి యచటనుండి యెగిరి పోయిరి.

23 - 25. వారు మద్యపానముచేయు ప్రదేశమునందుండు బంగారుకల్లుకుండను, హెచ్చువిలువగల పానపాత్రలను, బంగారపు ముంతలను, నంజుకొనుపదార్థమును, అనేకవిధములైన పిండివంటలను, వివిధములయిన మాంసములను, ఎద్దుతోలు డాళ్ళను, బంగారుపిడులుగల కత్తులను వదలి, మెడలలో పేరులుదాల్చి, మత్తెక్కి, ఎఱ్ఱని పూలమాలికలు, ఎఱ్ఱనిమైపూతలు ధరించి, సహజముగ పద్మములవంటి కన్నులుగలవారైనను కన్నులు ఎఱుపెక్కి ఆకాశమును జేరిరి.

26. మెడలో హారములు, కాళ్ల కండెలు, భుజములకు దండకడియములు, ముంజేతికి కంకణములు ధరించిన స్త్రీలు ఆశ్చర్యపడుచు మందహాసము చేయుచు భర్తలతోగూడి ఆకాశమున నిలిచిరి.

27. మహర్షులైన విద్యాధరులు అణిమాదిమంత్రసిద్ధిని చూపించుచు తమప్రియురాండ్రతో గూడి ఆకాశమందుండి ఆ పర్వతమును చూచిరి.

శుశ్రువుశ్చ తదా శబ్ద మృషీణాం భావితాత్మనాం, 28
చారణానాం చ సిద్ధానాం స్థితానాం విమలేఽంబరే.

ఏష పర్వతసంకాశో హనుమా న్మారుతాత్మజః, 29
తితీర్షతి మహావేగ స్సముద్రం మకరాలయమ్.

రామార్థం వానరార్థం చ చికీర్షన్ కర్మ దుష్కరం, 30
సముద్రస్య పరం పారం దుష్ప్రాపం ప్రాప్తు మిచ్ఛతి.

ఇతి విద్యాధరా శ్శ్రుత్వా వచ స్తేషాం మహాత్మనాం, 31
తమప్రమేయం దదృశుః పర్వతే వానరర్షభమ్.

దుధువే చ సరోమాణి చకంపే చా చలోపమః, 32
ననాద సుమహానాదం సుమహానివ తోయదః.

ఆనుపూర్వ్యేణ వృత్తం చ లాంగూలం లోమభిశ్చితం, 33
ఉత్పతిష్యన్ విచిక్షేప పక్షిరాజ ఇవోరగమ్.

తస్య లాంగూల మావిద్ధ మాత్తవేగస్య పృష్ఠతః, 34
దదృశే గరుడేనేవ హ్రియమాణో యథోరగః.

బాహూ సంస్తంభయామాస మహాపరిఘసన్నిభౌ, 35
ససాద చ కపిః కట్యాం చరణౌ సంచుకోచ చ.

సంహృత్య చ భుజౌ శ్రీమాన్ తథైవ చ శిరోధరాం, 36
తేజ స్సత్త్వం తథా వీర్య మావివేశ స వీర్యవాన్.

మార్గ మాలోకయన్ దూరా దూర్ధ్వం ప్రణిహితేక్షణః, 37
రురోధ హృదయే ప్రాణా నాకాశ మవలోకయన్.

28. వారపుడు విమలాకాశమునందున్న సంయములయిన ఋషులు, దేవగాయకబృందము, సిద్ధులు ఈ క్రింది విధముగ ననుకొనుచుండగా వినిరి.

29, 30. పర్వతముతో సమానుఁడు వాయుసుతుడుఅయిన యీ హనుమంతుఁడు గొప్పవేగముతో మొసళ్ళకు నిలయమైన సముద్రమును దాటదలచియున్నాఁడు. శ్రీరామునికొఱకు, వానరులకొఱకు, చేయశక్యము గాని పనిచేయదలపెట్టి, పొందుటకు వీలుగాని యీ సముద్రపు టావలి యొడ్డును పొందవలెననుకొనుచున్నాడు.

31. విద్యాధరులు ఈ విధముగ తపశ్శాలు రనుకొనుమాటలు విని, పర్వతమమీదనుండెడి వానరోత్తముని జూచిరి. ఆతఁ డింతింతనరాని వాడుగా నుండెను.

32. పర్వతమును బోలిన హనుమంతుఁడు రోమములు విదిలించి, తానుకూడ కదలెను. పెద్దమేఘము ఉఱిమినట్లు పెద్దగా ధ్వనిచేసెను.

33. మీది కెగురదలచినవాడై, రోమము లలముకొని చుట్టగానుండిన తోకను గరుత్మంతుడు పామునువలె పొడిగించెను.

34. వేగముదాల్చిన హనుమంతుని పృష్ఠమున (వెనుక) దగిలియున్న తోక, గరుడుడు తన్నుకొనిపోవుచున్న పామువలె గాన్పించెను.

35, 36. దుముకునపుడు పెద్దకఱ్ఱలవంటి బాహువులను కదలకుండ జేసెను. పృష్ఠభాగమునుమోపి కూర్చుండెను. పాదములుముడిచెను. తరువాత చేతులను, కంఠమును ముడుచుకొని పరాక్రమమును, బలమును, సామర్థ్యమును దనయం దావేశింపజేసికొనెను.

37. తాను పోవుమార్గమును దూరముగ చూచుచు, చూపును మీదికి సారించి, ఆకాశము నవలోకించుచు ప్రాణములను హృదయమునం దణచి పెట్టెను.

పద్భ్యాం దృఢ మవస్థానం కృత్వా స కపికుంజరః, 38
నికుంచ్య కర్ణౌ హనుమా నుత్పతిష్య న్మహాబలః,
వానరా న్వానరశ్రేష్ఠ ఇదం వచన మబ్రవీత్. 39

యథా రాఘవనిర్ముక్త శ్శర శ్శ్వసనవిక్రమః,

గచ్ఛే త్తద్వద్గమిష్యామి లంకాం రావణపాలితాం. 40
న హి ద్రక్ష్యామి యది తాం లంకాయాం జనకాత్మజామ్.

అనేనైవ హి వేగేన గమిష్యామి సురాలయం, 41
యది వా త్రిదివే సీతాం న ద్రక్ష్యామి కృతశ్రమః,

బద్ధ్వా రాక్షసరాజాన మానయిష్యామి రావణమ్. 42
సర్వథా కృతకార్యోఽహ మేష్యామి సహ సీతయా,

ఆనయిష్యామి వా లంకాం సముత్పాట్య సరావణామ్, 43

ఏవముక్త్వా తు హనుమా న్వానరా న్వానరోత్తమః.
ఉత్పపాతాథ వేగేన వేగవా నవిచారయన్, 44
సుపర్ణమివ చాత్మానం మేనే స కపికుంజరః.

సముత్పతతి తస్మింస్తు వేగాత్తే నగరోహిణః, 45
సంహృత్య విటపాన్ సర్వాన్ సముత్పేతు స్సమంతతః.

సమత్తకోయష్టిభకాన్ పాదపాన్ పుష్పశాలినః, 46
ఉద్వహ న్నూరువేగేన జగామ విమలేఽంబరే.

ఊరువేగోద్ధతా వృక్షా ముహూర్తం కపి మన్వయుః, 47
ప్రస్థితం దీర్ఘమధ్వానం స్వబంధుమివ బాంధవాః.

38-39. పాదములను గట్టిగా ఆనించి, చెవులను ముడిచి, మహాబలుడై హనుమంతుడు మీది కెగురదలచుచు తోడివానరులతో నిట్లనియెను.

40 - 42. "శ్రీరామచంద్రుండు విడిచిపెట్టినబాణ మేవిధముగ వాయువేగముతో పోవునో, నేను నట్లులే రావణుడు పాలించు లంకాపట్టణమునకు పోవుదును. లంకాపట్టణములో ఆ జానకీదేవిని చూడకపోయినచో, ఈ వేగముతోనే స్వర్గలోకమునకు పోయెదను. స్వర్గమునందు శ్రమపడినను సీతాదేవి కనబడకున్న రాక్షసరాజయిన రావణుని కట్టి తీసికొనివచ్చెదను. చేయవలసినపనులన్నియు చేసి సీతాదేవితోకూడ తిరిగి వచ్చెదను. రావణ సహితముగ లంకను పెల్లగించి తీసికొనియైన వచ్చెదను.

43, 44. హనుమంతుండు వానరులతో నీ విధముగ పలికి, వేగముతో మీది కెగిరెను. ఆ వేగముతో వెనుక ముందు లాలోచింపలేదు. ఆ కపివర్యు డపుడు తన్నుఁ గరుత్మంతు డనుకొనెను.

45. అత డెగురుచుండగ, ఆ వేగమున కచటివృక్షములు కొమ్మల నన్నిటిని ముడుచుకొని, అంతటను మీది కెగిరినవి.

46. మత్తకోకిలములును పూవులతో నొప్పుచున్న వృక్షములను తొడలవేగముచే మీదికి గొనిపోవుచు నాతడు స్వచ్ఛమైన ఆకాశమున పయనించెను.

47. తొడలవేగముచే నెగురగొట్టబడిన వృక్షములు, క్షణకాల మా వానరమువెంట వెళ్లెను. అది తమఆత్మబంధువు చాలదూరముపోవుటకు బయలుదేరినపు డితరబంధువు లాతని వెంటబడినట్లుండెను.

తమూరువేగోన్మథితా స్సాలాశ్చాన్యే నగోత్తమాః, 48
అనుజగ్ము ర్హనూమంతం సైన్యా ఇవ మహీపతిమ్.

సుపుష్పితాగ్రై ర్బహుభిః పాదపై రన్వితః కపిః, 49
హనుమా న్పర్వతాకారో బభూవాద్భుతదర్శనః.

సారవంతోఽథ యే వృక్షా న్యమజ్జన్ లవణాంభసి, 50
భయా దివ మహేంద్రస్య పర్వతా వరుణాలయే.

స నానాకుసుమైః కీర్ణః కపి స్సాంకురకోరకైః, 51
శుశుభే మేఘసంకాశః ఖద్యోతై రివ పర్వతః.

విముక్తా స్తస్య వేగేన ముక్త్వా పుష్పాణి తే ద్రుమాః, 52
అవశీర్యంత సలిలే నివృత్తా స్సుహృదో యథా.

లఘుత్వే నోపపన్నం తద్విచిత్రంసాగరేఽపతత్, 53
ద్రుమాణాం వివిధం పుష్పం కపివాయుసమీరితమ్.

పుష్పౌఘేనానువిద్ధేన నానావర్ణేన వానరః, 54
బభౌ మేఘ ఇవాకాశే విద్యుద్గణవిభూషితః.

తస్య వేగసమాధూతైః పుష్పై స్తోయ మదృశ్యత, 55
తారాభి రభిరామాభి రుదితాభి రివాంబరం.

తస్యాంబరగతౌ బాహూ దదృశాతే ప్రసారితౌ, 56
పర్వతాగ్రా ద్వినిష్క్రాంతౌ పంచాస్యావివ పన్నగౌ.

పిబన్నివ బభౌ చాపి సోర్మిమాలం మహార్ణవమ్, 57
పిపాసురివ చాకాశం దదృశే స మహాకపిః.

48. తొడలవేగముచే పెల్లగించబడిన ఏపెచెట్లు, ఇతరవృక్షములు సైన్యములు రాజువెంటఁబడినట్లు, ఆ హనుమంతుని వెంటబడినవి.

49. పుష్పించిన కొనలుగలు చెట్లతోగూడిన ఆ వానరము పర్వతమువలె చూచువారి కాశ్చర్యము కలిగించెను.

50. సారముగలిగిన వృక్షములు సముద్రములో మునిగి, దేవేంద్రుని భయముచే పర్వతములు సముద్రములో మునిగినట్లుండెను.

51. మొలకలతో, మొగ్గలతో గూడిన వివిధములయిన పూవులు అలముకొని మేఘముతో సమానమైన ఆ వానరము మిణుగురుపురుగు లలమికొనియున్న పర్వతమువలె ప్రకాశించెను.

52. ఆంజనేయుని వేగమునుండి వదలబడి వృక్షములు పూవులను క్రిందకు రాల్చి, నీటిలో నిలిచిపోయినవి. అవి జలాశయముదగ్గర స్నేహితులు వెనుకకు మరలినట్లుండెను.

53. వానరుని వాయువు చెదరగొట్టిన వివిధములయిన పూవులు, వేగముతో చిత్రముగా సముద్రములో పడెను.

54. వివిధములయిన రంగులుగల పూలమొత్తములు ఒడలికంటుకొనిన వానరము మెఱుపుగుంపులతో నొప్పి బయలుదేరుచున్న మేఘమువలె ప్రకాశించెను.

55. హనుమంతుని గమనవేగముచే, చెదరగొట్టబడిన పూవులతో గూడిననీరు, మనోహరమైన నక్షత్రము లుదయించిన ఆకాశమువలె కాన్పించెను.

56. ఆకాశమునందు చాచిన ఆతనిచేతులు పర్వతము కొననుండి బయలుదేరిన అయిదేసి ముఖములుగల రెండు పాములవలె కనిపించుచుండెను. చేతివ్రేళ్లు పాములనోళ్ళవలె నుండెననుట.

57. కాంతిసంపన్నుడైన ఆ మహాకపి, తరంగపంక్తులతో గూడిన సముద్రమును త్రాగివేయువానివలెను ఆకాశమును త్రాగివేయువానివలెను కనబడెను.

తస్య విద్యుత్ప్రభాకారే వాయుమార్గానుసారిణః 58
నయనే విప్రకాశేతే పర్వతస్థా వివానలౌ.

పింగే పింగాక్షముఖ్యస్య బృహతీ పరిమండలే, 59
చక్షుషీ సంప్రకాశేతే చంద్రసూర్యా వివోదితౌ.

ముఖం నాసికయా తస్య తామ్రయా తామ్ర మాబభౌ, 60
సంధ్యయా సమభిస్పృష్టం యథా త త్సూర్యమండలం.

లాంగూలం చ సమావిద్ధం ప్లవమానస్య శోభతే, 61
అంబరే వాయుపుత్రస్య శక్రధ్వజ ఇవోచ్ఛ్రితః.

లాంగూలచక్రేణ మహాన్ శుక్లదంష్ట్రోఽనిలాత్మజః, 62
వ్యరోచత మహాప్రాజ్ఞః పరివేషీవ భాస్కరః.

స్ఫిగ్దేశేనాభితామ్రేణ రరాజ స మహాకపిః, 63
మహతా దారితేనేవ గిరి ర్గైరికధాతునా.

తస్య వానరసింహస్య ప్లవమానస్య సాగరమ్,
కక్షాంతరగతో వాయు ర్జీమూత ఇవ గర్జతి.

ఖే యథా నిపతంత్యుల్కా హ్యుత్తరాంతా ద్వినిస్సృతా, 65
దృశ్యతే సానుబంధా చ తథా స కపికుంజరః.

పతత్పతంగసంకాశో వ్యాయత శ్శుశుభే కపిః, 66
ప్రవృద్ధ ఇవ మాతంగః కక్ష్యయా బధ్యమానయా.

ఉపరిష్టా చ్ఛరీరేణ ఛాయయా చావగాఢయా, 67
సాగరే మారుతావిష్టా నౌరి వాసీ త్తదా కపిః.

58. వాయుమార్గమున బడిపోవుచుండగ మెఱుపులవలె మెఱయు చున్న ఆతని కన్నులు, పర్వతమందు రెండగ్నులు వెలుగుచున్నట్లుండెను.

59. వానరముఖ్యుని, పింగళవర్ణము గలిగి వలయరేఖలుగల పెద్ద కన్నులు, ఉదయించిన చంద్రసూర్యులవలె ప్రకాశించుచున్నవి.

60. హనుమంతుని యెఱ్ఱనిముక్కుతో గూడిన యెఱ్ఱనిముఖము సంధ్యారాగ మలమికొనిన సూర్యమండలమువలె ప్రకాశించెను.

61. దాటుచున్న వాయుసుతుని నంటియున్న తోక, ఆకాశములో మీదికెత్తబడిన ఇంద్రధ్వజములె ప్రకాశించుచుండెను.

62. తెల్లనిపండ్లుగల వాయుసుతుడు లాంగూల (తోక) వలయముతో గూడి, గుడికట్టిన సూర్యునివలె విరాజిల్లెను.

63. అంతటను ఎఱ్ఱనయిన తోకమొదలుతో, ఆకపి వెల్లగిలిన పెద్ద జేగురుతాయితోగూడిన పర్వతమువలె ప్రకాశించెను.

64. సముద్రము దాటుచున్న ఆ వానరోత్తముని, బాహుమూలముల నుండి వచ్చు వాయువు మేఘమువలె ఉఱుముచుండెను.

65. ఆ కపివర్యుడు, ఉత్తరపుకొననుండి బయలుదేరిన తోకచుక్క తోకతోకూడి బయలుదేరునట్లు కనబడెను.

66. వ్రాలుచున్న సూర్యునితో సమానుడై పొడవైన యా కపి, నడుమునకు త్రాడు కట్టగా పొడవైన ఏనుగువలె శోభిల్లెను.

67. అప్పుడా కపి, మీదిభాగమున శరీరము, క్రిందిభాగమున సముద్ర మున ప్రవేశించిన నీడయు గలిగి, సాగరములో వాయువునకు వశమైన నావ వలె నుండెను.

N-32
Dr. BRAOU LIBRARY
Acc. No
Class No 294.5922 PAP.

యం యం దేశం సముద్రస్య జగామ స మహాకపిః, 68
స స తస్యోరువేగేన సోన్మాద ఇవ లక్ష్యతే.

సాగర స్యోర్మిజాలానా మురసా శైలవర్ష్మణా, 69
అభిఘ్నం స్తు మహావేగః పుప్లువే స మహాకపిః.

కపివాతశ్చ బలవాన్ మేఘవాతశ్చ నిస్సృతః, 70
సాగరం భీమనిర్ఘోషం కంపయామాసతు ర్భృశమ్.

వికర్ష న్నూర్మిజాలాని బృహంతి లవణాంభసః, 71
పుప్లువే కపిశార్దూలో వికిర న్నివ రోదసీ.

మేరుమందరసంకాశా నుద్గతాన్ స మహార్ణవే, 72
అతిక్రామ న్మహావేగ స్తరంగాన్ గణయన్నివ.

తస్య వేగసముద్ధూతం జలం సజలదం తదా, 73
అంబరస్థం విబభ్రాజ శారదాభ్ర మివాతతమ్.

తిమినక్రఝషాః కూర్మా దృశ్యంతే వివృతా స్తదా, 74
వస్త్రాపకర్షణేనేవ శరీరాణి శరీరిణామ్.

ప్లవమానం సమీక్ష్యాథ భుజంగా స్సాగరాలయాః, 75
వ్యోమ్ని తం కపిశార్దూలం సుపర్ణ ఇతి మేనిరే.

దశయోజనవిస్తీర్ణా త్రింశద్యోజన మాయతా, 76
ఛాయా వానరసింహస్య జలే చారుతరాఽభవత్.

శ్వేతాభ్రఘనరాజీవ వాయుపుత్రానుగామినీ, 77
తస్య సా శుశుభే ఛాయా వితతా లవణాంభసి.

68. ఆ పెద్దవానరుఁడు సముద్రప్రదేశమునకు దేనికి జేరునో, ఆతని తొడలవేగముచే నా యా ప్రదేశము పిచ్చెక్కినట్టులు కానవచ్చుచుండెను.

69. ఆ మహాకపి, పర్వతాకారమైన తనవక్షస్థలముతో సముద్రపు తరంగములను డీకొనుచు మహావేగముతో సాగరము దాటెను.

70. బలమైనవానరమునుండి బయలుదేరిన వాయువు, మేఘమునుండి బయలుదేరిన వాయువునుగూడి, భయంకరముగ ధ్వనిచేయుచున్న సాగరమును మిక్కిలిగ కదలించినవి.

71. పెద్దవైన ఉప్పునీటి కెరటముల నాకర్షించుచు కపిశార్దూలము భూమ్యాకాశములను చిమ్మివేయుచున్నట్టులు దాటెను.

72. మహాసముద్రమునందు బయలుదేఱి, మేరుమందరపర్వతములతో సమానములయిన తరంగములను, లెక్కపెట్టుచున్నట్టులుండి, మహావేగముతో లంఘించెను.

73. హనుమంతుని వేగముచే, మీదికెగురగొట్టబడిన జలము, మేఘముతో గూడి, ఆకాశమందువ్యాపించిన శరత్కాలమేఘమువలె ప్రకాశించెను.

74. అపుడు తిములు, మొసళ్లు, చేపలు, తాబేళ్లు బయటపడి, బట్టలు లాగివేయబడిన దేహధారులశరీరములవలె కానవచ్చినవి.

75. ఆకాశమునం దెగురుచున్న ఆ కపిశార్దూలమును జూచి, సముద్రమునందున్న సర్పములు ఆతని గరుత్మంతునిగా తలచినవి.

76. వానరసింహుని నీడ పదియోజనముల వెడల్పు, ముప్పదియోజనములు పొడవుగలిగి, నీటిలో అందముగానుండెను.

77. ఉప్పునీటిలో వ్యాపించుచు, వాయునూను ననుసరించిన యా నీడ, తెల్లనిమేఘఖండముల వరుసవలె ప్రకాశించెను.

శుశుభే స మహాతేజా మహాకాయో మహాకపిః, 78
వాయుమార్గే నిరాలంబే పక్షవానివ పర్వతః.

యేనాసౌ యాతి బలవాన్ వేగేన కపికుంజరః, 79
తేన మార్గేణ సహసా ద్రోణీకృత ఇవార్ణవః.

ఆపాతే పక్షిసంఘానాం పక్షిరాజ ఇవాబభౌ 80
హనుమా న్మేఘజాలాని ప్రకర్షన్ మారుతో యథా.

ప్రవిశ న్నభ్రజాలాని నిష్పతంశ్చ పునః పునః
ప్రచ్ఛన్నశ్చ ప్రకాశశ్చ చన్ద్రమా ఇవ లక్ష్యతే. 81

పాండురారుణవర్ణాని నీలమాంజిష్ఠకాని చ, 82
కపినా కృష్యమాణాని మహాభ్రాణి చకాశిరే.

ప్లవమానం తు తం దృష్ట్వా ప్లవంగం త్వరితం తదా, 83
వవృషుః పుష్పవర్షాణి దేవగంధర్వచారణాః.

తతాప న హి తం సూర్యః ప్లవంతం వానరోత్తమమ్, 84
సిషేవే చ తదా వాయూ రామకార్యార్థసిద్ధయే.

ఋషయస్తుష్టువుశ్చైనం ప్లవమానం విహాయసా. 85
జగుశ్చ దేవగంధర్వాః ప్రశంసంతో మహౌజసం,

నాగాశ్చ తుష్టువు ర్యక్షా రక్షాంసి విబుధాః ఖగాః. 86
ప్రేక్ష్య సర్వే కపివరం సహసా విగతక్లమం,

తస్మిన్ ప్లవగశార్దూలే ప్లవమానే హనూమతి. 87
ఇక్ష్వాకుకులమానార్థీ చింతయామాస సాగరః,

78. గొప్పతేజస్సు, పెద్దశరీరముగల ఆ మహాకపి నిరాధారమైన వాయుమార్గమునందు రెక్కలుగల పర్వతమువలె ప్రకాశించెను.

79. ఈ కపిశ్రేష్ఠుడు వేగముతో నే మార్గమునుబట్టి పోవుచుండెనో ఆ మార్గమునందు సముద్రము వెంటనే దొప్పపడినట్లగుచుండెను.

80. పక్షులగుంపులోఁబడినపుడు పక్షిరాజువలె ప్రకాశించెను. హనుమంతుఁడు వాయువువలె మేఘములగుంపును చెదరించుచుండెను.

81. హనుమంతుఁడు మాటిమాటికి మేఘబృందములో ప్రవేశించుచు బయటికి వచ్చుచు మేఘములచాటున బడుచు బయటికి వచ్చుచు ఉన్న చంద్రునివలె కొన్పించుచుండెను.

82. ఆ కపి చెదరగొట్టిన పెద్దమేఘములు తెలుపు, ఎఱుపు, నలుపు, కపాయపు రంగుగలవై విలసిల్లుచుండెను.

83. అపుడా వానరము తొందరగ దుముకుచుండుట చూచి, దేవతలు, గంధర్వులు, చారణులు (దేవగాయకబృందములు) పుష్పవర్షములు కురిపించిరి.

84. దాటుచున్న వానరాధిపతికి సూర్యుడు తాపము కలిగించలేదు. శ్రీరామచంద్రున కాంజనేయుడు చేయవలసినపని పూర్తియగుటకు వాయు వాతని సేవించెనుకూడ.

85. ఆకాశమున పోవుచున్న మహాశక్తిమంతుడైన హనుమంతుని ఋషులు స్తుతించిరి. దేవతలు, గంధర్వులు ప్రశంసించుచు పాటలుపాడిరి.

86. నాగులు, యక్షులు, రక్షస్సులు, దేవతలు, గరుడులు ఆకాశమం దాయాసములేకుండ పయనించు కపివరు నాకస్మికముగ చూచి స్తుతించిరి.

87. కోతులలో పెద్దపులివంటి ఆ హనుమంతుడు దుముకుచుండగ ఇక్ష్వాకువంశమునకు గౌరవమురావలెనని సముద్రు డిట్లాలోచించెను.

సాహాయ్యం వానరేంద్రస్య యది నాహం హనూమతః. 88
కరిష్యామి భవిష్యామి సర్వవాచ్యో వివక్షతాం,

అహ మిక్ష్వాకునాథేన సగరేణ వివర్ధితః, 89
ఇక్ష్వాకుసచివశ్చాయం నావసీదితు మర్హతి,

తథా మయా విధాతవ్యం విశ్రమేత యథా కపిః. 90
శేషం చ మయి విశ్రాంత స్సుఖేనాతి పతిష్యతి,

ఇతి కృత్వా మతిం సాధ్వీం సముద్రశ్ఛన్న మంభసి. 91
హిరణ్యనాభం మైనాక మువాచ గిరిసత్తమం

త్వ మిహాసురసంఘానాం పాతాళతలవాసినామ్, 92
దేవరాజ్ఞా గిరిశ్రేష్ఠ పరిఘ స్సన్నివేశితః,

త్వ మేషాం జాతవీర్యాణాం పునరే వోత్పతిష్యతామ్. 93
పాతాళస్యాప్రమేయస్య ద్వార మావృత్య తిష్ఠసి,

తిర్యగూర్ధ్వమధశ్చైవ శక్తి స్తే శైల వర్ధితుమ్, 94
తస్మాత్సంచోదయామి త్వా ముత్తిష్ఠ నగసత్తమ.

స ఏష కపిశార్దూల స్త్వా ముపైష్యతి వీర్యవాన్, 95
హనూమాన్ రామకార్యార్థం భీమకర్మా ఖమాప్లుతః.

అస్య సాహ్యం మయా కార్య మిక్ష్వాకుహితవర్తినః, 96
మమ హీక్ష్వాకవః పూజ్యాః పరం పూజ్యతమా స్తవ.

కురు సాచివ్య మస్మాకం న నః కార్య మతిక్రమేత్, 97
కర్తవ్యమకృతం కార్యం సతాం మన్యు ముదీరయేత్.

88. 'వానరోత్తముడైన హనుమంతునకు నేను సాహాయ్యము చేయ కుండిన అనుకొనదలచిన వారికందఱకు నిందింపదగినవాడ నగుదును.

89. నేను ఇక్ష్వాకువంశప్రభువయిన సగరునివలన వృద్ధిపొందినాను. ఇక్ష్వాకువంశప్రభువులకు దూతయయిన యీ హనుమంతుఁడు బాధపడదగిన వాఁడు కాఁడు.

90. ఈ వానరుడు విశ్రమించి పోవునట్లు నేను చేయవలెను. నాయందువిశ్రాంతి తీసికొనిన మిగిలినదూరమును సుఖముగా దాటగలుగును.

91. సముద్రుఁడీ విధముగ తగురీతి నాలోచించి నీటిలో అణగి యున్న నడుమ బంగారముగల మైనాకుడను పర్వతసత్తమునితో నిట్లనెను.

92. "ఓ గిరిసత్తమా! దేవరాజగు ఇంద్రుడు, పాతాళలోకమునం దుండెడి రాక్షసులకు నిన్నొక అడ్డుగా (నిన్నొక ప్రాకారముగ) ఇచట నుంచినాడు.

93. ఈ రాక్షసులు పరాక్రమము పొడమి, తిరిగి మీదికెగురదలచి నపుడు, నీవు హద్దులేని పాతాళమునకు ద్వారము నావరించియుందువు.

94. ఓ పర్వతోత్తమా! నీ కడ్డముగను మీదికిని, క్రిందికిని, పెరుగు టకు శక్తికలదు. కావున నిన్ను ప్రేరేపించుచున్నాను. లెమ్ము.

95. కపివర్యుడు పరాక్రమవంతుఁడునగు ఈహనుమంతుడు నీదగ్గఱకు వచ్చును. ఈతడు శ్రీరామచంద్రుని పనిని సాధించుటకై భయంకర కృత్యములు చేయుచు ఆకాశమునం దెగురుచున్నాడు.

96. ఇక్ష్వాకువంశమునకు మేలు చేయుచున్న యీతనికి నేను సాహాయ్యమును చేయవలయును. నాకు ఇక్ష్వాకురాజులు పూజింపదగిన వారు. నీకు మఱింత పూజింపతగినవారు.

97. మనపని మీరిపోకుండ మంత్రిత్వము నెఱపుము. చేయదగినపని చేయకున్న, సజ్జనులకుకోపము పుట్టించును. (చిత్తక్లేశమును కలిగించును.)

సలిలాదూర్ధ్వముత్తిష్ఠతిష్ఠత్వేష కపి స్త్వయి, 98
అస్మాకమతిథిశ్చైవ పూజ్యశ్చ ప్లవతాం వరః.

చామీకర మహానాభ! దేవగంధర్వసేవిత!, 99
హనుమాం స్త్వయి విశ్రాంత స్తత శ్శేషం గమిష్యతి.

కాకుత్థ్సస్యానృశంస్యం చ మైథిల్యాశ్చ వివాసనమ్, 100
శ్రమం చ ప్లవగేంద్రస్య సమీక్ష్యోత్థాతుమర్హసి.

హిరణ్యనాభో మైనాకో నిశమ్య లవణాంభసః, 101
ఉత్పపాత జలా త్తూర్ణం మహాద్రుమలతాయుతః.

స సాగరజలం భిత్వా బభూవా భ్యుత్థిత స్తదా, 102
యథా జలధరం భిత్వా దీప్తరశ్మి ర్దివాకరః.

స మహాత్మా ముహూర్తేన పర్వత స్సలిలావృతః, 103
దర్శయామాస శృంగాణి సాగరేణ నియోజితః.

శాతకుంభమయై శ్శృంగై స్సకిన్నరమహోరగైః, 104
ఆదిత్యోదయసంకాశై రాలిఖద్భి రివాంబరం.

తప్తజాంబూనదై శ్శృంగైః పర్వతస్య సముత్థితైః, 105
ఆకాశం శస్త్రసంకాశ మభవత్కాంచనప్రభం.

జాతరూపమయై శ్శృంగై ర్భ్రాజమానై స్స్వయంప్రభైః, 106
ఆదిత్యశతసంకాశ స్సోఽభవ ద్గిరిస త్తమః.

తముత్థితమసంగేన హనూమా నగ్రత స్స్థితమ్, 107
మధ్యే లవణతోయస్య విఘ్నోఽయమితి నిశ్చితః.

98. నీటినుండి మీదికిలెమ్ము. ఈ వానరుడు నీ మీద నిలుచుగాక. ఈ కపిసత్తముడు మన కతిథియు, పూజింపదగినవాడును.

99. పెద్దపెద్ద బంగారుశిఖరములు గలవాడా! దేవతలచే, గంధర్వులచే పూజింపబడువాడా! మైనాక! హనుమంతుడు నీమీద విశ్రమించి, పిమ్మట మిగిలిన భాగమును దాటిపోవును.

100. శ్రీరాముని దయామయత్వమును, సీత ప్రవాసమందుండుటను, వానరోత్తముని శ్రమను పరికించి, నీవు మీదికి లేవవలయును."

101. హిరణ్యశిఖరుడైన మైనాకుడు సముద్రునిమాటవిని పెద్దచెట్లతో తీగలతోకూడి నీటిలోనుండి వెంటనే మీదికి వచ్చెను.

102. ప్రకాశించు కిరణములుగల సూర్యుడు మేఘము చీల్చుకొని వచ్చినట్లు మైనాకుఁ డపుడు సముద్రపు నీటినిచీల్చుకొని మీదికివచ్చెను.

103. మహాత్ముడైన మైనాకుడు నీటిలో నొదిగియుండియు, సముద్రుడు ప్రేరేపించినంతనే క్షణములో శిఖరములను కానిపింపజేసెను.

104. కిన్నరులతో పెద్దపెద్ద నాగులతోగూడిన బంగారుశిఖరములు, సూర్యోదయముతో సమానమై, ఆకాశమును రాయుచున్నట్లుండెను.

105. పర్వతమునుండి బయటికి వచ్చిన, కరగబోసిన బంగారుశిఖరములచే, కత్తివలె నల్లనయిన ఆకాశము, బంగారుకాంతిగల దయ్యెను.

106. సహజమైన కాంతితో వెలుగుచున్న బంగారు శిఖరములచే, ఆ పర్వతము నూఱుసూర్యులతో సమానముగా నుండెను.

107. ఉప్పునీటినడుమనుండి బయలుదేరి సహాయములేకుండ ఎదుట నిలచిన ఆ మైనాకుని జూచి, ఇది విఘ్నమని నిశ్చయించుకొనెను.

స తముచ్ఛ్రిత మత్యర్థం మహావేగో మహాకపిః, 108
ఉరసా పాతయామాస జీమూతమివ మారుతః

స తథా పాతిత స్తేన కపినా పర్వతోత్తమః, 109
బుద్ధ్వా తస్య కపేర్వేగం జహర్ష చ ననంద చ.

తమాకాశగతం వీర మాకాశే సముపస్థితః, 110
ప్రీతో హృష్టమనా వాక్యమబ్రవీ త్పర్వతః కపిం.

మానుషం ధారయన్ రూప మాత్మన శ్శిఖరే స్థితః, 111
దుష్కరం కృతవా న్కర్మ త్వమిదం వానరోత్తమ.

నిపత్య మమ శృంగేషు విశ్రమస్వ యథాసుఖమ్, 112
రాఘవస్య కులే జాతై రుదధిః పరివర్ధితః.

స త్వాం రామహితే యుక్తం ప్రత్యర్చయతి సాగరః, 113
కృతే చ ప్రతికర్తవ్య మేష ధర్మ స్సనాతనః.

సోఽయం త్వత్ప్రతికారార్థీ త్వత్తస్సమ్మానమర్హతి, 114
త్వన్నిమిత్తమనేనాహం బహుమానా త్ప్రచోదితః.

యోజనానాం శతం చాపి కపిరేష సమాప్లుతః, 115
తవ సానుషు విశ్రాంత శ్శేషం ప్రక్రమతామితి.

తిష్ఠ త్వం కపిశార్దూల మయి విశ్రమ్య గమ్యతామ్, 116

తదిదం గంధవ త్స్వాదు కందమూలఫలం బహు, 117
తదాస్వాద్య హరిశ్రేష్ఠ విశ్రాంతోఽనుగమిష్యసి.

108. హెచ్చుగా పెరిగిన ఆ పర్వతమును అతివేగముగల ఆవానరుడు వాయువు అడ్డమువచ్చిన మేఘమును కూల్చినట్లు వక్షముచే కూల్చెను.

109. ఆ పర్వతశ్రేష్ఠము కోతిచే అట్లు పడవేయబడి, ఆ వానరుని వేగము తెలిసికొని సంతోషించి మెచ్చుకొనెను.

110. మైనాకుడాకాశమునందున్న ఆ కపివీరుని, ఆకాశమునందే సమీపించి, సంతోషించి, ఈమాట పలికెను.

111. "వానరోత్తమా! ఇతరులకుచేయరాని సముద్రముదాటుటయను పని నీవు చేసినావు. నా శిఖరములమీదికి దిగి స్వేచ్ఛగా విశ్రమింపుము.

112, 113. శ్రీరామచంద్రునివంశమందు పుట్టినవారిచే సముద్రుడు వృద్ధిపొందింపబడినాఁడు. శ్రీరామునకు మేలుచేయబూనిన నిన్ను సాగరుడు తిరిగి పూజించుచున్నాఁడు. ఉపకారము చేసినపుడు ప్రత్యుపకారము చేయవలయునను నిది పురాతనమైన ధర్మము.

114. ఈ సాగరుడు నీకు బదులుతీర్చి, నీవలన గౌరవమును పొందఁ దగియున్నాఁడు. నీకొఱకై నన్నితఁడు గౌరవముతో ప్రేరేపించినాఁడు.

115. ఈ కపి ఆకాశమున నూఱామడలమేర దాటుచున్నాడు. నీ శిఖరములమీద విశ్రమించి మిగిలినమేరకు పోవుగాక, యనినాడు.

116. ఓ కపిసత్తమా! ఆగుము. నాయందు విశ్రమించి వెళ్ళుము.

117. కపిసత్తమా! అందువలన మంచివాసన గలిగి, తీయగానున్న కందమూలఫలములను హెచ్చుగ తిని, విశ్రమించి వెళ్ళవచ్చును.

అస్మాకమపి సంబంధః కపిముఖ్య త్వయాఽ స్తివై, 118
ప్రఖ్యాత స్త్రిషు లోకేషు మహాగుణపరిగ్రహః

వేగవంతః ప్లవంతో యే ప్లవగా మారుతాత్మజ, 119
తేషాం ముఖ్యతమం మన్యే త్వామహం కపికుంజర!.

అతిథిః కిల పూజార్హః ప్రాకృతోఽపి విజానతా, 120
ధర్మం జిజ్ఞాసమానేన కిం పునర్యాదృశో భవాన్.

త్వం హి దేవవరిష్ఠస్య మారుతస్య మహాత్మనః, 121
పుత్త్రస్తస్యైవ వేగేన సదృశః కపికుంజర.

పూజితే త్వయి ధర్మజ్ఞ పూజాం ప్రాప్నోతి మారుతః, 122
తస్మాత్త్వం పూజనీయో మే శృణు చాప్యత్ర కారణమ్

పూర్వం కృతయుగే తాత పర్వతాః పక్షిణోఽభవన్, 123
తేఽభి జగ్ము ర్దిశస్సర్వా గరుడానిలవేగినః.

తత స్తేషు ప్రయాతేషు దేవసంఘా స్సహర్షిభిః, 124
భూతాని చ భయం జగ్ము స్తేషాం పతనశంకయా,

తతః క్రుద్ధ స్సహస్రాక్షః పర్వతానాం శతక్రతుః, 125
పక్షాం శ్చిచ్ఛేద వజ్రేణ తత్ర తత్ర సహస్రశః.

స మా ముపాగతః క్రుద్ధో వజ్రముద్యమ్య దేవరాట్, 126
తతోఽహం సహసా క్షిప్త శ్శ్వసనేన మహాత్మనా.

అస్మిన్లవణతోయే చ ప్రక్షిప్తః ప్లవగోత్తమ ! 127

118. కపివర్యా! నీతో మాకుగల సంబంధము మూడు లోకము లందు ప్రసిద్ధమైనది గలదు. అది గొప్పగుణములు గలవారు స్వీకరించుట యనునది.

119. వాయుసుతా! వానరోత్తమా! వేగముగలిగి దుమికెడి కోతులలో నిన్నునేను ముఖ్యమైనవానినిగా తలచుచున్నాను.

120. తెలిసినవానికి అతిథి సామాన్యుడైనను పూజింపదగినవాడు గదా! ధర్మమెఱుగగోరువానికి నీవంటివానివిషయము చెప్పనేల?

121. కపివర్యా! నీవుమహాత్ముఁడు, దేవోత్తముఁడు అయిన వాయువునకు కుమారుఁడవు. వేగమున అతనికి సమానుఁడవు.

122. ధర్మము తెలిసినవాఁడా! నిన్ను పూజించిన ఈ పూజ వాయుదేవునకు చెందును. అందుచే నీవు నాకు పూజింపదగినవాడవు. నిన్ను పూజించుటలో కారణమునుగూడ వినుము.

123. అయ్యా! పూర్వము కృతయుగమునందు పర్వతములు రెక్కలు గలవై యుండినవి. అవి గరుడవేగము, వాయువేగము గలిగి, అన్నిదిక్కులకు పోవుచుండెడివి.

124. పిమ్మట అవి బయలుదేరినపుడు దేవసంఘములు, ఋషిసంఘములు, భూతములు, పర్వతములు క్రిందపడునేమోయను సంశయముతో భయపడిరి.

125. తరువాత సహస్రాక్షుడైన ఇంద్రుడు కోపించి, వజ్రాయుధముచే పర్వతముల రెక్కల నక్కడక్కడకు వేలకొలదిగ ముక్కలుచేసెను.

126, 127. కపివర్యా! దేవేంద్రుడు కోపించినవాడై వజ్రాయుధము నెత్తి నామీదికివచ్చెను. అంతట మహాత్ముడయిన వాయువు నన్నెత్తికొని వచ్చి యీ ఉప్పునీటిలో పడవైచెను.

గుప్తపక్షసమగ్రశ్చ తవ పిత్రాఽభిరక్షితః,
తతోఽహం మానయామి త్వాం మాన్యో హి మమమారుతః
త్వయా మే హ్యేష సంబంధః కపిముఖ్య మహాగుణః

అస్మిన్నేవం గతే కార్యే సాగరస్య మమైవ చ, 129
ప్రీతిం ప్రీతమనాః కర్తుం త్వమర్హసి మహాకపే.

శ్రమం మోక్షయ పూజాం చ గృహాణ కపిసత్తమ, 130
ప్రీతిం చ బహుమన్యస్వ ప్రీతోఽస్మి తవ దర్శనాత్.

ఏవముక్తః కపిశ్రేష్ఠ స్తం నగోత్తమ మబ్రవీత్, 131
ప్రీతోఽస్మి కృతమాతిథ్యం మన్యు రేషోఽపనీయతామ్.

త్వరతే కార్యకాలో మే అహశ్చ వ్యతివర్తతే, 132
ప్రతిజ్ఞా చ మయా దత్తా న స్థాతవ్య మిహాంతరా.

ఇత్యుక్త్వా పాణినా శైల మాలభ్య హరిపుంగవః, 133
జగా మాకాశమావిశ్య వీర్యవాన్ ప్రహసన్నివ,

స పర్వతసముద్రాభ్యాం బహుమానా త్ప్రచోదితః, 134
పూజిత శ్చోపపన్నాభి రాశీర్భి రనిలాత్మజః.

అథోర్ధ్వం దూరముత్పత్య హిత్వా శైలమహార్ణవౌ, 135
పితుః పంథానమాస్థాయ జగామ విమలేఽంబరే.

తతశ్చోర్ధ్వ గతిం ప్రాప్య గిరిం తమవలోకయన్, 136
వాయుసూను ర్నిరాలంబే జగామ విమలేఽంబరే.

128. నీతండ్రి నా రెక్కలన్నియు చెడకుండ నన్ను రక్షించెను. అందువలన నేను నిన్ను గౌరవించుచున్నాను. వాయువు నాకు గౌరవింపదగిన వాడు. వానరోత్తముడ! నీతో నాకుగల ఈసంబంధము గొప్ప విలువగలది.

129. ఈ పని యిట్లు జరిగినది కావున, కపివరా! నీవు సంతుష్టినందిన మనస్సు గలవాఁడవై సముద్రమునకును, నాకును సంతోషమును కలిగింపఁదగి యున్నావు.

130. కపివర్యా! నీ వలసట తీర్చుకొనుము. నాపూజను గ్రహింపుము. మా సంతుష్టి నాదరింపుము. నీవు కానవచ్చినందులకు నేనెంతయు సంతసించితిని.

131. ఇట్లు పలికినంత నే కపివర్యుఁడు మైనాకునితో నిట్లనెను. "నేను సంతసించినాను. నా కతిథిసత్కారము ముట్టినది. ఈ చిత్తక్లేశమును తొలగించుకొనుము."

132. చేయదగిన పనికి, చెందిన సమయము నన్ను తొందఱపెట్టు చున్నది. ప్రొద్దుమీఱిపోవుచున్నది. వానరులకు నేను మాట యిచ్చి యున్నాను. కావున ఇచట మధ్యలో ఆగుటకు వీలులేదు."

133. ఈ విధముగ పలికి వానరోత్తముడు మైనాకుని చేతితో తాకి ఆకాశమున ప్రవేశించి, పరాక్రమముతోగూడి మందహాసము చేయుచు పయనించెను.

134. ఆ వాయుసుతుని మైనాకుఁడు, సముద్రుఁడును గౌరవముగా చూచి, తగినఆశీర్వచనములచే పూజించిరి.

135, 136. తరువాత వాయుసుతుఁడు దూరముగ మీదికెగిరి, పర్వత సముద్రములను వదలి స్వచ్ఛమైన ఆకాశమునందు, వాయుమార్గమున పయనించెను. అంతకంటెను మీదికిపోయి, ఆ పర్వతమును చూచుచు నిరాధార మైన విమలాకాశమున ప్రయాణముసాగించెను.

తద్ద్వితీయం హనుమతో దృష్ట్వా కర్మ సుదుష్కరం, 137
ప్రశశంసు స్సురాస్సర్వే సిద్ధాశ్చ పరమర్షయః.

దేవతా శ్చాభవన్హృష్టా స్తత్రస్థా స్తస్య కర్మణా, 138
కాంచనస్య సునాభస్య సహస్రాక్షశ్చ వాసవః,

ఉవాచ వచనం శ్రీమా౯ పరితోషా త్సగద్గదం, 139
సునాభం పర్వత శ్రేష్ఠం స్వయమేవ శచీపతిః.

హిరణ్యనాభ ! శైలేంద్ర ! పరితుష్టోఽస్మి తే భృశం, 140
అభయం తే ప్రయచ్ఛామి తిష్ఠ సౌమ్య ! యథాసుఖమ్.

సాహ్యం కృతం త్వయా సౌమ్య విక్రాన్తస్య హనూమతః, 141
క్రమతో యోజనశతం నిర్భయస్య భయే సతి.

రామస్యైష హితాయైవ యాతి దాశరథే ర్హరిః, 142
సత్క్రియాం కుర్వతా తస్య తోషితోఽస్మిభృశం త్వయా.

తతః ప్రహర్ష మగమ ద్విపులం పర్వతో త్తమః, 143
దేవతానాం పతిం దృష్ట్వా పరితుష్టం శతక్రతుమ్.
సవై దత్తవర శ్శైలో బభూ వావస్థిత స్తదా, 144

హనుమాంశ్చ ముహూర్తేన వ్యతిచక్రామ సాగరమ్.
తతో దేవా స్సగంధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః, 145
అబ్రువ౯ సూర్యసంకాశాం సురసాం నాగమాతరమ్.

అయం వాతాత్మజ శ్శ్రీమా౯ ప్లవతే సాగరోపరి, 146
హనూమా న్నామ తస్య త్వం ముహూర్తం విఘ్నమాచర.

137, 138. ఇతరు లేపాటియు చేయరానట్టిది, హనుమంతుఁడు చేసినట్టి ఆ రెండవ పనిచూచి, సురలందఱు, సిద్ధులు, మహర్షులు ఆతఁడు నిర్వహించిన పనికి మెచ్చుకొనిరి.

139. అక్కడ నున్న దేవతలు హిరణ్యనాభుఁడైన మైనాకుఁడు నిర్వహించిన పనిని చూచి సంతసించిరి. సహస్రాక్షుఁ డయిన దేవేంద్రుఁడు సంతోషాతిశయమున గద్గదస్వరమేర్పడగ స్వయముగ మైనాకునితో నిట్లనెను.

140. "పర్వతరాజ! హిరణ్యనాభ! నీవు చేసినపనికి నేనెంతయు సంతసించితిని. నీ కభయము నిచ్చుచున్నాను. నీ యిచ్చవచ్చినట్లుండుము.

141. భయపడదగిన విషయమునందు నిర్భయుఁడై, నూఱామడలు దాటుటకై పరాక్రమించిన హనుమంతునకు నీవు సహాయము చేసినావు.

142. ఈ వానరుఁడు దశరథరాముని హితమునకై వెళ్లుచున్నాఁడు. వానికి నీవు సత్కారముచేసినందులకు నేనెంతయు సంతసించితిని."

143, 144. పిమ్మట పర్వత శ్రేష్ఠము, దేవతలకు ప్రభువయిన యింద్రుఁడు సంతసించుట చూచి, తాను మిక్కిలిగ సంతోషించెను. ఇట్టు లాపర్వతము దేవేంద్రునివలన వరములను గైకొని నిలిచిపోయెను.

145. హనుమంతుఁడును క్షణకాలములో సముద్రము నతిక్రమించెను. పిమ్మట దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు సూర్యవర్చస్సుగల నాగులకు తల్లియైన సురసతో నిట్లనిరి.

146. "వాయుసుతుడైన హనుమంతుఁడనువాఁడు సముద్రముమీద దుముకుచున్నాఁడు. ఆతనికి నీవు క్షణకాలము విఘ్నముచేయుము.

రాక్షసం రూపమాస్థాయ సుఘోరం పర్వతోపమం, 147
దంష్ట్రాకరాళం పింగాక్షం వక్త్రం కృత్వా నభస్స్పృశమ్.

బలమిచ్ఛామహే జ్ఞాతుం భూయశ్చాస్య పరాక్రమం, 148
త్వాం విజేష్య త్యుపాయేన విషాదం వా గమిష్యతి.

ఏవముక్తా తు సా దేవీ దైవతై రభిసత్కృతా, 149
సముద్రమధ్యే సురసా బిభ్రతీ రాక్షసం వపుః.

వికృతం చ విరూపం చ సర్వస్య చ భయావహం, 150
ప్లవమానం హనూమంత మావృత్యేద మువాచ హ.

మమ భక్షః ప్రదిష్ట స్త్వ మీశ్వరై ర్వానరర్షభ, 151
అహం త్వాం భక్షయిష్యామి ప్రవిశేదం మమాననమ్.

ఏవముక్త స్సురసయా ప్రాంజలి ర్వానరర్షభః, 152
ప్రహృష్టవదన శ్శ్రీమాన్ సురసాం వాక్య మబ్రవీత్.

రామో దాశరథిః శ్రీమాన్ ప్రవిష్టో దండకావనం, 153
లక్ష్మణేన సహ భ్రాత్రా వైదేహ్యాచాపి భార్యయా.

అన్యకార్యవిషక్తస్య బద్ధవైరస్య రాక్షసైః, 154
తస్య సీతా హృతా భార్యా రావణేన యశస్వినీ.

తస్యా స్సకాశం దూతోఽహం గమిష్యే రామశాసనాత్,
కర్తుమర్హసి రామస్య సాహ్యం విషయవాసిని.

147, 148. మిక్కిలి భయంకరమైనది, పర్వతమును బోలినదియునగు రాక్షసాకారము దాల్చి, కోఱలచే భయముగొల్పునది, పచ్చని కన్నులుగలది యైన ముఖమును ఆకాశమంతచేసి, ఈతని బలమును, పరాక్రమమును తెలిసికొన గోరుచున్నాము. ఉపాయముచే నిన్నుగెలుచునో, లేక బాధపడునో చూడవలెను.

149, 150. ఇట్లనినంతనే ఆ సురసాదేవి, దేవతలచే గౌరవింపబడినదైన సముద్రమధ్యమునందు రాక్షసశరీరము ధరించెను. అందఱకు భయమును గలిగించు వికృతరూపమును దాల్చి, దాటుచున్న హనుమంతుని దారి నడ్డగించి, ఇట్లనెను.

151. 'మా ప్రభువులు నిన్ను నాకాహారముగ చూపించినారు. నేను నిన్ను మ్రింగివేయుదును. నానోటిలో ప్రవేశింపుము.

152. సురసయిట్లు పలుక శ్రీమంతుడైన వానరోత్తముఁడు వికసించిన ముఖముగలవాఁడై సురసతో నిట్లనెను.

153-155. దశరథపుత్రుఁడైన రాముఁడు లక్ష్మణుఁడను సోదరుని తోడను, సీతయను భార్యతోడను గూడి దండకారణ్యమును ప్రవేశించెను. మఱియొక పనిలో నిమగ్నుడైయుండిన రామునకు (శ్రీరామునకు) రాక్షసులతో వైరమేర్పడినది. రావణుఁడు పేరువడసిన, రామభార్యయగు సీత నపహరించెను. రామశాసనముచే నేను సీతాదేవిదగ్గరకు దూతగా పోయెదను

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D P R I.
Acc. No

అథవా మైథిలీం దృష్ట్వా రామం చాక్లిష్టకారిణమ్, 156
ఆగమిష్యామి తే వక్త్రం సత్యం ప్రతిశృణోమి తే.

ఏవముక్తా హనుమతా సురసా కామరూపిణీ, 157
అబ్రవీ న్నాతివర్తే న్మాం కశ్చిదేష వరో మమ.

తం ప్రయాంతం సముద్వీక్ష్య సురసా వాక్యమబ్రవీత్, 158
బలం జిజ్ఞాసమానా వై నాగమాతా హనూమతః.
ప్రవిశ్య వదనం మేఽద్య గంతవ్యం వానరోత్తమ, 159
వర ఏష పురా దత్తో మమ ధాత్రేతి సత్వరా.
వ్యాదాయ వక్త్రం విపులం స్థితా సా మారుతేః పురః, 160

ఏవముక్తస్సురసయా క్రుద్ధో వానరపుంగవః
అబ్రవీత్కురు వై వక్త్రం యేన మాం విషహిష్యసే, 161

ఇత్యుక్త్వా సురసాం క్రుద్ధో దశయోజనమాయతామ్.
దశయోజనవిస్తారో బభూవ హనుమాం స్తదా, 162

తం దృష్ట్వా మేఘసంకాశం దశయోజనమాయతమ్.
చకార సురసా చాస్యం వింశద్యోజనమాయతమ్, 163

తద్దృష్ట్వా వ్యాదితం చాస్యం వాయుపుత్త్రస్సుబుద్ధిమాన్.
దీర్ఘజిహ్వం సురసయా సుఘోరం నరకోపమం, 164
ససంక్షిప్యాత్మనః కాయం జీమూత ఇవ మారుతిః
తస్మిన్ముహూర్తే హనుమాన్ బభూవాంగుష్ఠమాత్రకః 165

156. ఈ దేశనివాసినినైన నీవు శ్రీరామునకు సాహాయ్యమును చేయదగుదువు. లేదా, సీతాదేవిని చూచి, సత్కార్యము లాచరించు శ్రీరామచంద్రుని జూచి, నీ నోటిలో ప్రవేశించెదను. ఇది సత్యమని నీకు శపథము చేయుచున్నాను.''

157. హనుమంతుఁ డిట్లనినంతనే కామరూపిణియైన సురస యిట్లనెను 'నన్నెవ్వడును మీఱిపోరాదు. ఇది నాకొక వరము.'

158 - 160., హనుమంతుఁడు ముందునకు పోవుట చూచి, నాగమాతయైన సురస ఆతని బలమును తెలిసికొనదలచినదై యిట్లనెను. 'వానరోత్తమా! నా నోటిలో ప్రవేశించియేపోవలెను. బ్రహ్మ నాకీ వరము నిచ్చినాఁడు.' ఇట్లని ఆమె తొందరగ పెద్దనోరు తెఱచి, హనుమంతుని యెదుట నిలిచెను.

161. సురస యిట్లు పలుకగా, వానరపుంగవుఁడు కోపించి 'నన్ను మింగివేయఁగల నోరు తెఱవు'మని యామెతో ననెను.

162. హనుమంతుఁడు పదియామడలు పెరిగియున్న సురసతో నిట్లని, తానప్పుడు కుపితుఁడై పదియామడలమేర శరీరమును పెంచెను.

163. పదియోజనములువిస్తృతమై, మేఘమువలెనుండిన హనుమంతుని జూచి, సురస తన ముఖమును ఇరువది యామడల మేరకుపెంచెను.

164, 165. బుద్ధిశాలియైన వాయుసుతుఁడు పొడవైన నాలుకతో భయంకరమైన నరకమును బోలి తెఱవబడియున్న ముఖమును జూచి, మేఘమువలె తనశరీరమును మిక్కిలి తక్కువచేసి, ఆ క్షణమునందే బొటన వ్రేలిపాటి శరీరము గలవాఁడాయెను.

సోఽభిపత్యాశు తద్వక్త్రం నిష్పత్య చ మహాజవః.
అంతరిక్షే స్థితశ్శ్రీమా నిదం వచన మబ్రవీత్, 166

ప్రవిష్టోఽస్మి హి తే వక్త్రం దాక్షాయణి నమోఽస్తు తే.
గమిష్యే యత్ర వైదేహీ సత్యశ్చాసీద్వర స్తవ, 167

తం దృష్ట్వా వదనాన్ముక్తం చంద్రం రాహుముఖాదివ.
అబ్రవీత్సురసా దేవీ స్వేన రూపేణ వానరమ్, 168

అర్థసిద్ధ్యై హరిశ్రేష్ఠ గచ్ఛ సౌమ్య యథాసుఖమ్.
స మానయస్వ వైదేహీం రాఘవేణ మహాత్మనా, 169

తత్తృతీయం హనుమతో దృష్ట్వా కర్మ సుదుష్కరమ్.
సాధుసాధ్వితి భూతాని ప్రశశంసు స్తదా హరిమ్, 170

జగామాకాశ మావిశ్య వేగేన గరుడోపమః.
సేవితే వారిధారాభిః పతగైశ్చ నిషేవితే, 171
చరితే కైశికాచార్యై రైరావతనిషేవితే.
సింహకుంజరశార్దూలపతగోరగవాహనైః, 172
విమానైస్సంపతద్భిశ్చ విమలైస్సమలంకృతే.
వజ్రాశనిసమాఘాతైః పావకై రుపశోభితే, 173
కృతపుణ్యైర్మహాభాగైస్స్వర్గజిద్భిరలంకృతే.
వహతా హవ్యమత్యర్థం సేవితే చిత్రభానునా, 174
గ్రహచంద్రార్కనక్షత్రతారాగణవిభూషితే.
మహర్షిగణ గంధర్వ నాగయక్షసమాకులే, 175

166. అతఁడా నోటిలో ప్రవేశించి, వెంటనే వేగముతో బయటికి వచ్చి, ఆకాశమునందు నిలిచి ఈ మాట ననెను.

167. 'ఓ దక్షపుత్రీ! నీ నోటిలో ప్రవేశించినాను. నీకు నమస్కారము. సీతాదేవి యున్నచోటికి పోయెదను. నీవరముకూడ సత్యమైనది.'

168. రాహువునోటినుండి చంద్రుఁడు బయటబడినట్లు, తననోటినుండి బయటబడిన హనుమంతునిజూచి, దేవతయైన సురస నిజరూపముదాల్చి, ఆ వానరునితో నిట్లనెను.

169. "సౌమ్యుడా! వానరశ్రేష్ఠుడా! నీ కార్యము సిద్ధించుటకై స్వేచ్ఛగా పొమ్ము, మహాత్ముఁడైన శ్రీరామునిచే సీతాదేవిని ఆదరింపజేయుము.

170. ఇతరులకు చేయశక్యముగానిహనుమంతుఁడుచేసిన మూడవ పనిని చూచి, భూతములన్నియు అపుడాకాశిని బాగు బాగని మెచ్చుకొనినవి.

171-178. హనుమంతుఁ డాకాశమును ప్రవేశించి గరుడ వేగముతో పయనించెను. అతఁడు పోవు వాయుమార్గము ఉదకధారలతో గూడినది. పక్షులు పారాడునది. విద్యాధరులు సంచరించునది. ఐరావతముతో వెలసినది. సింహములు, ఏనుగులు, పెద్దపులులు, పక్షులు, పాములు, వాహనము లుగాగలవారు, విమానముల నెక్కువారును తిరుగుటచే నలంకరింపబడినది. వజ్రాయుధమురాపిడి పిడుగుల రాపిడిచే బయలుదేరిన అగ్నులతో శోభించు నది. పుణ్యమాచరించి స్వర్గమును సాధించిన మహానుభావు లలంకరించినది. విశేషముగ హోమద్రవ్యములను మోయుచున్న అగ్నిహోత్రుఁడు సంచరించు నది. గ్రహములు, చంద్రుఁడు, సూర్యుఁడు, నక్షత్రముల తారలగుంపులు వీనిచే నలంకరింబడినది. మహర్షిగణములతో, గంధర్వులతో, నాగులతో, యక్షులతో, నిండియున్నది. ఇతరసంపర్కములేనిది. స్వచ్ఛమైనది. అంతటను వ్యాపించి యున్నది. గంధర్వులు విహరించునది. దిగ్గజను లాక్రమించి యున్నది. చంద్రసూర్యులు సంచరించు మార్గమైనది. మంగళకరమైనది. ప్రాణి

వివిక్తే విమలే విశ్వే విశ్వావసునిషేవితే.
దేవరాజగజాక్రాంతే చంద్రసూర్యపథే శివే, 176
వితానే జీవలోకస్య వితతే బ్రహ్మనిర్మితే.
బహుశస్సేవితే వీరైర్విద్యాధరగణైర్వరైః, 177
జగామ వాయుమార్గే చ గరుత్మానివ మారుతిః.
హనూమాన్మేఘజాలాని ప్రకర్షన్మారుతో యథా, 178

కాలాగరుసవర్ణాని రక్తపీతసితాని చ.
కపినాకృష్యమాణాని మహాభ్రాణి చకాశిరే, 179

ప్రవిశన్నభ్రజాలాని నిష్పతంశ్చ పునః పునః.
ప్రావృషీన్దురివాభాతి నిష్పతన్ ప్రవిశంస్తదా 180

ప్రదృశ్యమానస్సర్వత్ర హనుమాన్మారుతాత్మజః
భేజేఽంబరం నిరాలంబం లంబపక్ష ఇవాద్రిరాట్, 181

ప్లవమానం తు తం దృష్ట్వా సింహికా నామ రాక్షసీ.
మనసా చింతయామాస ప్రవృద్ధా కామరూపిణీ, 182

అద్య దీర్ఘస్య కాలస్య భవిష్యామ్యహమాశితా.
ఇదం హి మే మహత్సత్త్వం చిరస్య వశమాగతమ్, 183

ఇతి సంచిత్య మనసా ఛాయామస్య సమాక్షిపత్.
ఛాయాయాంగృహ్యమాణాయాంచింతయామాసవానరః, 184

సమాక్షిప్తోఽస్మి సహసా పంగూకృతపరాక్రమః.
ప్రతిలోమేన వాతేన మహానౌరివ సాగరే, 185

సమూహమునకు, బ్రహ్మ నిర్మించిన పెద్దచాందిని యైనది. వీరులయిన విద్యాధరోత్తములు బహువిధముల సేవించునది. అట్టి వాయువునకు మార్గమయిన ఆకాశమునందు వాయుసుతుఁడు హనుమంతుఁడు గరుత్మంతునివలె పయనించెను. అతఁడు వాయువువలె మేఘముల గుంపులను చీల్చుచు ప్రయాణము చేయుచుండెను.

179. వానరము చెదరగొట్టిన పెద్ద పెద్ద మేఘములు, కృష్ణాగరుతో సమానమై ఎఱుపు, పసుపు, తెలుపు రంగుగలవై ప్రకాశించినవి.

180. మాటిమాటికి మేఘమండలిలోనికి పోవుచు బయటికి వచ్చుచున్నపు డాతఁడు, వర్షకాలములో మేఘములమాటునుండి వచ్చుచు పోవుచున్న చంద్రునివలె నొప్పారుచుండెను.

181. వాయుసుతుఁడైన హనుమంతుఁడు, అంతను గాన్పించుచు, వ్రేలాడుచున్న ఱెక్కలుగల పర్వతరాజువలె నిరాధారమైన ఆకాశము నాశ్రయించెను.

182. ఆకాశమునం దెగురుచున్న హనుమంతునిచూచి, కామరూపిణియైన సింహికయను రాక్షసి పెరిగినదై మనస్సులో నిట్లాలోచించినది.

183. 'నేటికి చాలకాలమునకు నేను భుజించినదానను కాగలను. చిరకాలమున కీ పెద్దజంతువు నాకు చేజిక్కినది.'

184. ఇట్లాలోచించి సింహిక హనుమంతుని నీడనుబట్టి లాగెను. నీడను లాగుచుండగ, వానరుఁ డిట్లాలోచించెను.

185. ప్రతికూలమైనగాలిచే సముద్రములో పెద్దఓడ నిలిచిపోయినట్టులు, ఆకస్మికముగలాగబడుటచే కుంటువడిన పరాక్రమముగలవాడనైతిని.

తిర్యగూర్ధ్వమధశ్చైవ ప్రేక్షమాణ స్తతః కపిః.
దదర్శ స మహాస్సత్త్వముత్థితం లవణాంభసః, 186

తద్దృష్ట్వా చింతయామాస మారుతిర్వికృతాననం.
కపిరాజేన కథితం సత్త్వమద్భుతదర్శనమ్, 187
ఛాయాగ్రాహి మహావీర్యం తదిదం నాత్ర సంశయః.

స తాం బుద్ధ్వార్థతత్త్వేన సింహికాం మతిమాన్కపిః, 188
వ్యవర్ధత మహాకాయః ప్రావృషీవ బలాహకః.

తస్య సా కాయముద్వీక్ష్య వర్ధమానం మహాకపేః, 189
వక్త్రం ప్రసారయామాస పాతాలాంతరసన్నిభం.

ఘనరాజీవ గర్జంతీ వానరం సమభిద్రవత్, 190

స దదర్శ తతస్తస్యా వివృతం సుమహన్ముఖం.
కాయమాత్రం చ మేధావీ మర్మాణి చ మహాకపిః, 191

స తస్యా వివృతే వక్త్రే వజ్రసంహననః కపిః.
సంక్షిప్య ముహురాత్మానం నిపపాత మహాబలః, 192

ఆస్యే తస్యా నిమజ్జంతం దదృశుస్సిద్ధచారణాః.
గ్రస్యమానం యథా చంద్రం పూర్ణం పర్వణిరాహుణా, 193

తతస్తస్యా నఖైస్తీక్ష్ణైర్మర్మాణ్యుత్కృత్య వానరః.
ఉత్పపాతాథ వేగేన మనస్సంపాతవిక్రమః, 194

తాం తు దృష్ట్వాచ ధృత్యాచ దాక్షిణ్యేన నిపాత్య హి.
స కపిప్రవరో వేగాద్వవృధే పునరాత్మవాన్, 195

186. తరువాత ఆ కపి, అడ్డముగను, మీఁదికి, క్రిందికి చూచుచు, ఉప్పునీటినుండి లేచిన పెద్దజంతువును జూచెను.

187-188. వాయుసుతుఁడు వెగటయిన ముఖముగలదానినిజూచి యిట్లాలోచించెను. సుగ్రీవుఁడు చెప్పినట్లుగ నీడనుబట్టి లాగునట్టి ఆశ్చర్యను గొలుపునది, గొప్పశక్తిగల జంతు విదియే. దీనిలో సంశయములేదు.

189. బుద్ధిశాలియైన కపి యామెను విషయ పర్యాలోచనమున సింహికనుగా నిశ్చయించి, వర్షకాలమునందు మేఘమువలె శరీరమును పెద్దచేసి పెరిగెను.

190. సింహిక, ఆ పెద్దకోతి శరీరము పెరుగుటచూచి, పాతాళ వివరముతో సమానమగునట్లుగ నోరు తెరచెను.

190. మేఘపంక్తివలె గర్జనముచేయుచు హనుమంతుని మీఁదికి దుమికెను.

191. మేధావియైన (ఊహాపోహకుశలుడైన) ఆ మహాకపి, తెఱచు కొనిన సింహిక పెద్దనోరును, శరీరపరిమాణమును, మర్మస్థానములను చూచెను.

192. వజ్రశరీరుఁడు, మహాబలశాలియగు ఆ కపి, తెఱచుకొనియున్న సింహికనోటిలో, మాటి మాటికి తనశరీరమును తగ్గించిపడెను.

193. గ్రహణపర్వమునందు రాహువునోటిలోఁబడిన పూర్ణచంద్రుని వలె, సింహిక నోటిలో మునిగిపోవుచున్న హనుమంతుని సిద్ధులు, చారణులు చూచిరి.

194. పిమ్మట వానరుఁడు పదునైనగోళ్లతో ఆమె మర్మస్థానములు చీల్చివైచి, మనోవేగముతో సమానమైన గమనవేగముతో మీదికెగిరెను.

195. మనోనిగ్రహముగల కపివర్యుఁడు సింహికను చూపుచే, ధైర్య ముచే, పటుత్వముచే పడవైచి, మరల వేగముతో పెరిగెను.

హృతహృత్సా హనుమతా పపాత విధురాఽంభసి.
స్వయంభువేవ హనుమాన్ సృష్టస్తస్యా వినాశనే, 196

తాం హతాం వానరేణాశు పతితాం వీక్ష్య సింహికామ్.
భూతాన్యాకాశచారీణి తమూచుః ప్లవగోత్తమం, 197

భీమమద్య కృతం కర్మ మహత్సత్త్వం త్వయా హతమ్.
సాధయార్థ మభిప్రేత మరిష్టం ప్లవతాంవర! 198

యస్య త్వేతాని చత్వారి వానరేంద్ర యథా తవ.
స్మృతిర్ధృతిర్మతిర్దాక్ష్యం సకర్మసు న సీదతి, 199

స తైస్సంభావితః పూజ్యైః ప్రతిపన్నప్రయోజనః.
జగామాకాశ మావిశ్య పన్నగాశనవత్కపిః, 200

ప్రాప్తభూయిష్ఠపారస్తు సర్వతః ప్రతిలోకయన్.
యోజనానాం శతస్యాంతే వనరాజిం దదర్శ హ, 201

దదర్శ చ పతన్నేవ వివిధద్రుమభూషితమ్.
ద్వీపం శాఖామృగశ్రేష్ఠో మలయో పవనానిచ, 202

సాగరం సాగరానూపం సాగరానూపజా న్ద్రుమాన్.
సాగరస్య చ పత్నీనాం ముఖాన్యపి విలోకయన్, 203

స మహామేఘసంకాశం సమీక్ష్యాత్మాన మాత్మవాన్.
నిరుంధంత మివాకాశం చకార మతిమాన్మతిమ్, 204

కాయవృద్ధిం ప్రవేగం చ మమ దృష్ట్వైవ రాక్షసాః.
మయి కౌతూహలం కుర్యురితి మేనే మహాకపిః, 205

196. బ్రహ్మదేవునిచే సింహికనాశనముకై సృజింపబడినట్లు, హనుమంతుఁ డామె హృదయమును చీల్చివేయగా, నామె పరవశయై నీటిలో పడిపోయెను.

197. హనుమంతునిచే చంపబడి వెంటనే పడిపోయిన సింహికను చూచి, ఆకాశమునందుసంచరించెడి భూతములు అవానరోత్తమునితో నిట్లనిరి.

198. 'ఓ కపివరా! నీ వతిభయంకరమైన పని చేసితివి. ఒక పెద్ద జంతువు నీచే సంహరింపబడినది. నీకభిమతమైన ప్రయోజనమును నిర్బాధముగా సాధింపుము.

199. వానరోత్తమా! నీకుండినట్లెవనికి జ్ఞాపకశక్తి, ధైర్యము,బుద్ధి, సమర్థత కూడియుండునో, యాతఁడు పనులుచేయునపుడు బాధపడఁడు."

200. పూజ్యులైన ఆకాశసంచారిభూతములచే నాతఁ డా విధముగ గౌరవింపబడినవాఁడై, సిద్ధమైన ప్రయోజనముగలవాఁడై, వానరుఁడు ఆకాశమునబడి గరుత్మంతునివలె వెడలెను.

201. సముద్రపు టావలియొడ్డును జేరి అంతటను పరికించుచు, నూఱామడల తుదిని వనములపంక్తిని చూచెను.

202. శాఖామృగము ఆవలియొడ్డునపడుచునే, వివిధములయిన వృక్షములచే నలంకరింపబడిన ద్వీపమును, మలయపర్వతము నంటియున్న అడవులను చూచెను. చెట్లమీద తిరిగెడి మృగముగావున ముందుగ చెట్లనేచూచెననుట.

203. సముద్రుని, సముద్రమునకుజెందిన జలప్రాయమైన భూమిని, అచట మొలచిన వృక్షములను, సముద్రునిభార్యలైన నదుల ముఖములను చూచుచుండెను.

204. మనోనిగ్రహముకలవాఁడు బుద్ధిశాలియైన హనుమంతుఁడు పెద్ద మేఘమువలె ఆకాశము నావరించుకొనినట్లున్న తన్ను యిట్లాలోచించెను.

205. 'నా యీ పెరిగిన శరీరమును, హెచ్చయిన వేగమును చూచి రాక్షసులు నన్ను చూడ ముచ్చటపడుదు' రనుకొనెను.

తత శ్శరీరం సంక్షిప్య తన్మహీధరసన్నిభమ్.
పునః ప్రకృతిమాపేదే వీతమోహ ఇవాత్మవాన్, 206

త ద్రూప మతిసంక్షిప్య హనుమాన్ప్రకృతౌ స్థితః.
త్రీన్క్రమానివ విక్రమ్య బలివీర్యహరో హరిః, 207

స చారు నానావిధరూపధారీ పరం సమాసాద్య సముద్రతీరం.
పరై రశక్యః ప్రతిపన్నరూప స్సమీక్షితాత్మా సమవేక్షితార్థః,

తతస్స లంబస్య గిరేస్సమృద్ధే విచిత్రకూటే నిపపాత కూటే.
స కేతకోద్దాలక నారికేలే మహాద్రికూటప్రతిమో మహాత్మా,

తతస్తు సంప్రాప్య సముద్రతీరం 210
సమీక్ష్య లంకాం గిరిరాజమూర్ధ్ని,
కపిస్తు తస్మి న్నిపపాత పర్వతే
విధూయ రూపం వ్యథయ న్మృగద్విజాన్.

స సాగరం దానవపన్నగాయుతం 211
బలేన విక్రమ్య మహోర్మిమాలినం,
నిపత్య తీరే చ మహోదధే స్తదా
దదర్శ లంకామమరావతీమివ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం
సుందరకాండే సాగరలంఘనంనామ
ప్రథమః సర్గః

206. తరువాత పర్వతముతో సమానమైన ఆ శరీరమును తగ్గించి, మనోనిగ్రహముగలవాఁడు మోహమును వదలి మరల ప్రకృతిలో బడినట్టులు పూర్వస్థితికి వచ్చెను.

207. మూఁడడుగులు వ్యాపించి, బలిచక్రవర్తి పరాక్రమమును హరించిన విష్ణుమూర్తివలె, హనుమంతుఁడంతకుముందున్న పెద్దయాకారమును సంక్షేపింపఁజేసి, వెనుకటిస్థితియందుండెను.

208. అందమైన అనేకవిధములయిన ఆకారములను ధరించిన హనుమంతుఁడు ఇతరులకు శక్యముగాని సముద్రపుటావలి యొడ్డునుజేరి, తన శరీరమునుజూచి, నిర్వహింపవలసిన ప్రయోజనమును పరికించి, దానికి తగిన యాకారమును ధరించెను.

209. తరువాత పెద్దపర్వతశిఖరముతో సమానుఁడు, మహాత్ముఁడునగు హనుమంతుఁడు వ్రేలాడుచున్నట్లులున్న పర్వతశిఖరమున వ్రాలెను. ఆ శిఖరము సర్వసమృద్ధమై ఆశ్చర్యములకు నిలయమై, మొగలి, కొండగోగు, కొబ్బరి చెట్లు కలదియై యుండెను.

210. పిమ్మట సముద్రపుటొడ్డునుజేరి, మంచిపర్వతమువిూద నుండిన లంకాపట్టణమునుచూచి, తన ముందటిరూపమును దూరముచేసి, జంతువులను, పక్షులను పీడించుచు, ఆపర్వతమువిూదికి దుమికెను.

211. హనుమంతుఁడు రాక్షసులతో, నాగులతో నిండి, పెద్దపెద్ద తరగముల పంక్తులుగల సముద్రమును తనబలముచేదాటి, సముద్రతీరమునదిగి, అప్పుడమరావతివలెనున్న లంకను జూచెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే
చతుర్వింశతి సహస్రికాయాం సహితాయాం
సుందరకాండే సాగరలంఘనంనామ
ప్రథమః సర్గః

## ద్వితీయస్సర్గః.

# నిశాగమనప్రతీక్షా

స సాగరమనాధృష్య మతిక్రమ్య మహాబలః, 1
త్రికూటశిఖరే లంకాం స్థితాం స్వస్థో దదర్శ హ.

తతః పాదపముక్తేన పుష్పవర్షేణ వీర్యవాన్, 2
అభివృష్టః స్థిత స్తత్ర బభౌ పుష్పమయో యథా

యోజనానాం శతం శ్రీమాం స్తీర్త్వా ఽప్యుత్తమవిక్రమః, 3
అనిశ్శ్వస న్కపి స్తత్ర న గ్లాని మధిగచ్ఛతి.

శతాన్యహం యోజనానాం క్రమేయం సుబహూన్యపి, 4
కిం పునస్సాగరస్యాన్తం సంఖ్యాతం శతయోజనమ్.

స తు వీర్యవతాం శ్రేష్ఠః ప్లవతామపి చోత్తమః, 5
జగామ వేగవాన్ లంకాం లంఘయిత్వా మహోదధిమ్.

శాద్వలాని చ నీలాని గన్ధవన్తి వనాని చ, 6
గండవంతి చ మధ్యేన జగామ నగవంతి చ.

శైలాంశ్చ తరుభిశ్ఛన్నాన్ వనరాజీశ్చ పుష్పితాః, 7
అభిచక్రామ తేజస్వీ హనూమాన్ ప్లవగర్షభః.

స తస్మిన్నచలే తిష్ఠన్ వనాన్యుపవనాని చ, 8
స నగాగ్రే స్థితాం లంకాం దదర్శ పవనాత్మజః.

## ద్వితీయః సర్గః

# నిశాగమన ప్రతీక్ష

1. మహాబలశాలియగు హనుమంతుఁడు, దాటశక్యముగాని సముద్రమును దాటి, త్రికూటపర్వతశిఖరమునందున్న లంకాపట్టణమును స్వస్థచిత్తుఁడై చూచెను.

2. పిమ్మట పరాక్రమవంతుఁడైన అతఁడు, చెట్లనుండిపడిన పూలవానచే వర్షింపబడుచు అచట పుష్పమూర్తివలె నుండెను.

3. శ్రీమంతుఁడు, ఉత్తమపరాక్రమవంతుఁడు అగు హనుమంతుఁడు నూఱామడలమేర దాటియు, ఆ పర్వతశిఖరమునందు నిట్టూర్పులువిడువలేదు. అలసటనుసైతము పొందలేదు.

4. ఇట్టి నూఱామడల నెన్నిటినైనను నేను దాటివేసెదను. నూఱామడల లెక్కగల యీ సముద్రపారమును దాటగలుగుట మాట లెక్కయేమిటి ?

5. అతఁడు పరాక్రమవంతులలో గొప్పవాఁడు. దుమికెడివారిలోను దొడ్డవాఁడు. కావున పెద్దసముద్రమును దాటి వేగముగ లంకను జేరెను.

6, 7. వానరశ్రేష్ఠుఁడయిన హనుమంతుఁడు, నడుమను చాపఱాళ్ళు గలిగి నల్లనయిన పచ్చికబయళ్ళను, పర్వతశిఖరములుగలిగి పరిమళముగల వనములను దాఁటి వెళ్ళెను. వృక్షములుకప్పియున్న పర్వతములను, పుష్పించిన వనపంక్తులను ఆ తేజశ్శాలి అతిక్రమించి వెడలెను.

8. వాయుసుతుఁ డా పర్వతమునందుండి, పెద్దవనములను ఉద్యానవనములను, పర్వతాగ్రమునందున్న లంకాపట్టమును చూచెను.

సరళాన్ కర్ణికారాంశ్చ ఖర్జూరాంశ్చ సుపుష్పితాన్, 9
ప్రియాలాన్ముచులిందాంశ్చ కుటజాన్కేతకానపి.
ప్రియంగూన్ గంధపూర్ణాంశ్చనీపాన్సప్తచ్ఛదాంస్తథా, 10
అసనాన్ కోవిదారాంశ్చ కరవీరాంశ్చ పుష్పితాన్.

పుష్పభారనిబద్ధాంశ్చ తథా ముకులితానపి, 11
పాదపాన్ విహగాకీర్ణాన్ పవనాధూతమస్తకాన్.

హంసకారండవాకీర్ణా వాపీః పద్మోత్పలాయుతాః, 12
ఆక్రీడాన్ వివిధాన్ రమ్యాన్ వివిధాంశ్చ జలాశయాన్.
సంతతాన్ వివిధై ర్వృక్షై స్సర్వర్తు ఫలపుష్పితైః, 13
ఉద్యానాని చ రమ్యాణి దదర్శ కపికుంజరః.

సమాసాద్య చ లక్ష్మీవాన్ లంకాం రావణపాలితాం, 14
పరిఖాభి స్సపద్మాభిస్సోత్పలాభి రలంకృతామ్.
సీతాపహరణార్తేన రావణేన సురక్షితాం, 15
సమంతాద్విచరద్భిశ్చ రాక్షసైః కామరూపభిః.
కాంచనేనావృతాం రమ్యాం ప్రాకారేణ మహాపురీమ్, 16
గృహైశ్చ గ్రహసంకాశై శ్శారదాంబుద సన్నిభైః.
పాండురాభిః ప్రతోళీభి రుచ్చాభి రభిసంవృతాం, 17
అట్టాలకశతాకీర్ణాం పతాకాధ్వజమాలినీమ్.
తోరణైః కాంచనైర్దీప్తామ్ లతాపంక్తివిచిత్రితైః, 18
దదర్శ హనుమాన్ లంకాం దివి దేవపురీ మివ.

గిరిమూర్ధ్నిస్థితాం లంకాం పాండురై ర్భవనై శ్శుభైః, 19
సదదర్శ కపిశ్శ్రీమాన్ పురమాకాశగం యథా.

9, 10. అచట పుష్పించిన చెట్లను, దేవదారువులను, కొండగోగులను, ఖర్జూరములను, చార, పరిమళభరితమైన కుంకుమ, వావిలి, ఏడాకుల అరటులను, పూచిన వేగిస, దేవకాంచనము, కరవీరములను అతఁడు చూచెను.

11. ఆ వృక్షములు పూవులబరువుతో కూడినవియు, మొగ్గ తొడిగినవియు, పక్షులతో నిండినవియు, వాయువుచే కదలు శిరోభాగములు కలవియునై యుండెను.

12, 13. పద్మములతో కలువలతో నిండి, హంసలతో, జలపక్షులతో గూడిన దిగుడుబావులను, అందమైన పెక్కు విహారస్థానములను, పలువిధములయిన జలాశయములను ఆతఁడు కాంచెను. అన్నిఋతువులందును పుష్పించునవి, ఫలించునవియైన చెట్లతో గుబురుకొని అందగించియున్న ఉద్యానవనములను చూచెను.

14-18. లక్ష్మీసంపన్నుఁడైన రావణుఁడు పాలించుచున్న లంకాపట్టణమును సమీపించి చూచెను. ఆ పురము పద్మములతో, కలువలతో గూడిన కందకములచే అలంకరింపఁబడి యుండెను. సీతాపహరణమునందు చిక్కుకొనిన రావణుఁడు, కామరూపులై అంతట తిరుగుచున్న రాక్షసులు దానిని రక్షించుచుండిరి. బంగారపుప్రాకారము చుట్టును గలిగి అందమైన పెద్దపట్టణమది. నవగ్రహములను పోలిన, శరత్కాల మేఘముల వంటి గృహము లచట నుండెను. తెల్లనై, పెద్దవైన రాచబాటలతో నిండి యుండెను. వందలకొలఁది బురుజులతో నిండి, జెండాలవరుసలుగలిగి యుండెను. లతాపంక్తులు చిత్రించిన బంగారపుతోరణములతో వెలుగుచుండెను. స్వర్గమందు అమరావతివలె నుండిన లంకను నాతఁడు చూచెను.

19. తెల్లనివై మంగళాకరములైన భవనములతో పర్వతాగ్రమునందున్న ఆ పట్టణము ఆకాశమం దున్నట్టులు ఆతనికి కనుపించెను.

పాలితాం రాక్షసేంద్రేణ నిర్మితాం విశ్వకర్మణా, 20
ప్లవమానామివాకాశే దదర్శ హనుమాన్పురీమ్.

వప్రప్రాకారజఘనాం విపులామ్బు నవామ్బరాం, 21
శతఘ్నీశూలకేశాన్తా మట్టాలకవతంసకామ్.
మనసేవ కృతాం లంకాం నిర్మితాం విశ్వకర్మణా, 22
ద్వారముత్తర మాసాద్య చిన్తయామాస వానరః.

కైలాసనిలయప్రఖ్యా మాలిఖన్తీమివా మ్బరమ్, 23
డీయమానామివాకాశ ముచ్ఛ్రితై ర్భవనై శ్శుభైః.

సమ్పూర్ణాం రాక్షసై ర్ఘోరై ర్నాగై ర్భోగవతీమివ, 24
అచిన్త్యాం సుకృతాం స్పష్టాం కుబేరాధ్యుషితాం పురా.

దంష్ట్రిభి ర్బహుభిశ్శూరై శ్శూలపట్టసపాణిభిః, 25
రక్షితాం రాక్షసైర్ఘోరై ర్గుహా మాశీవిషైరివ.

తస్యాశ్చ మహతీం గుప్తిం ప్రాకారం చ నిరీక్ష్య సః, 26
రావణం చ రిపుం ఘోరం చింతయామాస వానరః

ఆగత్యాపీహ హరయో భవిష్యంతి నిరర్థకాః, 27
న హి యుద్ధేన వై లంకా శక్యా జేతుం సురైరపి.

ఇమాంతు విషమాం దుర్గాం లంకాం రావణపాలితాం, 28
ప్రాప్యాపి స మహాబాహుః కిం కరిష్యతి రాఘవః.

అవకాశో న సాంత్వస్య రాక్షసేష్వభిగమ్యతే, 29
న దానస్య నభేదస్య నైవ యుద్ధస్య దృశ్యతే.

20. దేవశిల్పియగు విశ్వకర్మ నిర్మింపగా, రావణుఁడను ఇంద్రుఁడు పాలించుచున్న ఆ లంకాపురము ఆకాశమునందు తేలుచున్నట్టులు హనుమంతునకు కాన్పించెను.

21, 22. వేదికతో కూడిన ప్రాకారమును కటిప్రదేశము గలది, విస్తారమైన నీరను నూతనవస్త్రము కలది, శతఘ్నులు (ఫిరంగులు), శూలములు అను తలవెంట్రుకల కొనలుగలది, బురుజులను ఆభరణములు గలదియు నగు ఆ లంకాపురిని విశ్వకర్మ నిర్మించునపుడు మనస్సుతో తయారుచేసినట్లుండెను. దాని ఉత్తరద్వారమును సమీపించి హనుమంతుఁ డిట్లాలోచించెను.

23. ఇది కైలాసస్థానము (అలకాపురి) తో సమానముగ నున్నది. ఆకాశము నొరయుచున్నట్లున్నది. ఎత్తైన భవనములచే ఆకాశముమీదికి పోవుచున్నట్లున్నది.

24. ఘోరరాక్షసులతో నిండిన లంకాపురి సర్పములతో నిండిన భోగవతివలె నున్నది. ఇది ఊహింపరానిది. బాగుగనిర్మింపబడినది. పూర్వము దీనిని కుబేరుఁడు అధివసించియుండె ననుట తెల్లముగ తెలియుచున్నది.

25. కోరలు గలిగి, శూలములు పట్టాకత్తులు చేతులలో ధరించిన ఘోరమైన రాక్షసశూరులు రక్షించుచుండగా, ఈ పట్టణము ఘోరమైన సర్పములు కాచుచున్న గుహవలె ఉన్నది.

26. ఆ పట్టణమునకు సమకూడిన పెద్ద (రక్షణను) ప్రాకారమును పరికించి, రావణుని ఘోరమైనశత్రువునిగాచూచి ఆ వానరుఁ డిట్టు లాలోచించెను.

27. కోఁతు లిక్కడికి వచ్చియు ప్రయోజనములేనివా రగుదురు. దేవతలకైన లంకాపట్టణము యుద్ధముచేసి జయించుటకు శక్యముగాదు.

28. రావణపరిపాలితమై, ప్రతికూలమైనది, ప్రవేశింపరానిది అగు దీనిని, గొప్పబాహుపరాక్రమముగల శ్రీరాముఁడు చేరియు ఏమిచేయఁగలఁడు?

29. రాక్షసులవిషయమున సామవాక్యమున కవకాశము లేనేలేదు. దానమునకుగాని, భేదమునకుగాని, యుద్ధమునకుగాని అవకాశము కాన్పింపదు.

చతుర్ణామేవ హి గతిర్వానరాణాం మహాత్మనాం, 30
వాలిపుత్రస్య నీలస్య మమ రాజ్ఞశ్చ ధీమతః.

యావజ్జానామి వైదేహీం యది జీవతివా నవా, 31
తత్రైవ చింతయిష్యామి దృష్ట్వా తాం జనకాత్మజామ్.

తత స్స చింతయామాస ముహూర్తం కపికుంజరః, 32
గిరిశృంగే స్థిత స్తస్మిన్ రామస్యాభ్యుదయే రతః.

అనేన రూపేణ మయా న శక్యా రక్షసాం పురీ, 33
ప్రవేష్టుం రాక్షసై ర్గుప్తా క్రూరైర్బలసమన్వితైః.

ఉగ్రౌజసో మహావీర్యా బలవంతశ్చ రాక్షసాః, 34
వంచనీయా మయా సర్వే జానకీం పరిమార్గతా.

లక్ష్యాలక్ష్యేణ రూపేణ రాత్రౌ లంకాపురీ మయా, 35
ప్రవేష్టుం ప్రాప్తకాలం మే కృత్యం సాధయితుం మహత్.

తాం పురీం తాదృశీం దృష్ట్వా దురాధర్షాం సురాసురైః, 36
హనూమాం శ్చింతయామాస వినిశ్వస్య ముహుర్ముహుః.

కేనోపాయేన పశ్యేయం మైథిలీం జనకాత్మజాం, 37
అదృష్టో రాక్షసేంద్రేణ రావణేన దురాత్మనా.

న వినశ్యేత్కథం కార్యం రామస్య విదితాత్మనః, 38
ఏకామేకశ్చ పశ్యేయం రహితే జనకాత్మజామ్.

భూతాశ్చార్థా విపద్యంతే దేశకాలవిరోధితాః, 39
విక్లబం దూతమాసాద్య తమస్సూర్యోదయే యథా.

30. మహాత్ములయిన వానరులలో అంగదుఁడు, నీలుఁడు నేను, బుద్ధి మంతుఁడు సుగ్రీవుఁడు అను నీ నలుగురము మాత్రమే ఇచటికి రాగలము.

31. ఇపుడు సీతాదేవి జీవించియున్నదో లేదో తెలిసికొందును. జానకిని చూచిన, అక్కడనే యేమిచేయవలెనో ఆలోచించెదను.

32. తరువాత ఆ వానరశ్రేష్ఠుఁడు ఆ పర్వతశిఖరమునందే నిలిచి, శ్రీరాముని అభ్యుదయమును కోరుచు క్షణకాల మాలోచించెను.

33. క్రూరులు, బలముగలవారు అయిన రాక్షసులు కాఁచుచున్న ఈ లంకాపురిని నే నీ రూపముతో ప్రవేశించుటకు వీలుపడదు.

34. సీతాదేవిని వెదకునట్టి నేను, తీవ్రమైనతేజము, గొప్పపరాక్ర మము, బలముగల రాక్షసులనందఱను వంచింపవలెను.

35. మహత్తరమైన యీ పనిని సాధించుటకు, రాత్రివేళ నీ లంకా పట్టణములో కనబడీ కనబడని రూపముతో ప్రవేశించుట నాకు యుక్తము.

36. దేవతలకు గాని రాక్షసులకు గాని తాకరానిదానినిగా ఆ లంకాపురినిచూచి, హనుమంతుఁడు మాటిమాటికి నిట్టూర్పులు విడుచుచు ఆలోచించెను.

37. రాక్షసరాజై దుష్టుఁడైన రావణునకు కాన్పించక జనకసుతను సీతను ఏ యుపాయముచే చూచెదను ?

38. తన్ను తా నెఱిగిన శ్రీరామునికార్య మెట్లు చెడకుండును ? ఏకాంతమునందు ఒంటరిగానుండిన సీతాదేవిని నేనొంటరినై యెట్లు చూచెదను ?

39. అధీరుఁడైన దూత సమకూడినపుడు, సిద్ధమైన ప్రయోజనము లయినను, దేశకాలవిరోధములు కలవియై, సూర్యోదయమున చీకటివలె నశించిపోవును.

అర్థానర్థాంతరే బుద్ధిర్నిశ్చితాఽపి న శోభతే, 40
ఘాతయంతి హి కార్యాణి దూతాః పండితమానినః

న వినశ్యేత్కథం కార్యం వైక్లబ్యం న కథం భవేత్, 41
లంఘనం చ సముద్రస్య కథం ను న వృథా భవేత్.

మయి దృష్టే తు రక్షోభీ రామస్య విదితాత్మనః, 42
భవేద్వ్యర్థమిదం కార్యం రావణానర్థమిచ్ఛతః.

న హి శక్యం క్వచిత్స్థాతు మవిజ్ఞాతేన రాక్షసైః, 43
అపి రాక్షసరూపేణ కిముతాన్యేన కేనచిత్.

వాయురప్యత్ర నజ్ఞాతశ్చరేదితి మతిర్మమ, 44
న హ్యస్త్యవిదితం కించిద్రాక్షసానాం బలీయసామ్.

ఇహాహం యది తిష్ఠామి స్వేన రూపేణ సంవృతః, 45
వినాశముపయాస్యామి భర్తురర్థశ్చ హీయతే.

తదహం స్వేన రూపేణ రజన్యాం హ్రస్వతాం గతః, 46
లంకామభిగమిష్యామి రాఘవస్యార్థసిద్ధయే.

రావణస్య పురీం రాత్రౌ ప్రవిశ్య సుదురాసదాం, 47
విచిన్వన్ భవనం సర్వం ద్రక్ష్యామి జనకాత్మజామ్.

ఇతి సంచింత్య హనుమాన్ సూర్యస్యాస్తమయం కపిః, 48
ఆచకాంక్షే తదా వీరో వైదేహ్యా దర్శనోత్సుకః.

సూర్యే చాస్తం గతే రాత్రౌ దేహం సంక్షిప్య మారుతిః, 49
పృషదంశకమాత్రస్సన్ బభూవాద్భుతదర్శనః.

40. బుద్ధి అర్థానర్థముల విషయమున నిశ్చయముకలదియైనను ప్రకాశింపదు. తాము పండితులమని అభిమానముగల దూతలు పనులను పాడుచేయుచుందురు.

41. పని యెట్లు చెడిపోకుండును ? నాకు అధీరత్వము (పండితాభిమానిత్వము) ఎట్లు కలుగకుండును ? సముద్రమును దాటివచ్చుట యెట్లు వ్యర్థముకాకుండును ?

42. రాక్షసులకు నేను కనబడినచో, ఆత్మపరిజ్ఞానియై రావణున కనర్థమును గోరుచున్న శ్రీరామచంద్రుని ఈ పనియంతయు వ్యర్థమై పోవును.

43. రాక్షసరూపము ధరించినను రాక్షసులకు తెలియకుండ ఎచ్చటను ఉండుటకు శక్యముకాదు. మరియొకరూపములో నుండిన చెప్పవలసినదేమున్నది ?

44. వాయువుకూడ ఇచట తెలియకుండ సంచరింపఁడని నాయూహ. బలవంతులయిన రాక్షసులకు తెలియని దేదియు ఉండదు.

45. నేను నా ఆకారముతోడనే యున్నచో నశించిపోయెదను. దానివలన ప్రభుకార్యముకూడ నశించును.

46. కావుననే శ్రీరాముని ప్రయోజనము సిద్ధించుటకై రాత్రివేళ నా రూపముతోనే తగ్గించి లంకాపురిలోపలికి వెళ్ళెదను.

47. ఏ పాటియు ప్రవేశించరాని యీ రావణునిపట్టణమున రాత్రి వేళ ప్రవేశించి, భవనములన్నియు వెదకి జానకీదేవిని చూచెదను.

48. ఇటు లాలోచించి, వీరుఁడైన హనుమంతుడు సీతాదేవిని చూచు కుతూహలముగలవాఁడై సూర్యుని అస్తమయము నపుడు కోరెను.

49. సూర్యుఁడస్తమింపగనే వాయుసుతుఁడు తనదేహమును తగ్గించి, పిల్లియంతటివాఁడై చూచుట కాశ్చర్యమును గలిగించువాఁడయ్యెను.

ప్రదోషకాలే హనుమాన్ తూర్ణముత్ప్లుత్య వీర్యవాన్, 50
ప్రవివేశ పురీం లంకాం సువిభక్తమహాపథామ్,

ప్రాసాదమాలావితతాం స్తంభైః కాంచనరాజతైః, 51
శాతకుంభమయైర్జాలైర్గంధర్వనగరోపమామ్.

సప్తభౌమాష్టభౌమైశ్చ స దదర్శ మహాపురీం, 52
తలైస్స్ఫాటికసంకీర్ణైః కార్తస్వరవిభూషితైః.

వైదూర్యమణిచిత్రైశ్చ ముక్తాజాలవిరాజితైః, 53
తలైశ్శుశుభిరే తాని భవనాన్యత్ర రక్షసామ్.

కాంచనాని విచిత్రాణి తోరణాని చ రక్షసాం, 54
లంకాముద్యోతయామాసు స్సర్వతస్సమలంకృతామ్.

అచింత్యామద్భుతాకారాం దృష్ట్వా లంకాం మహాకపిః, 55
ఆసీద్విషణ్ణో హృష్టశ్చ వైదేహ్యా దర్శనోత్సుకః.

స పాండురోద్విద్ధవిమానమాలినీం
మహార్హజాంబూనద జాలతోరణాం,
యశస్వినీం రావణబాహుపాలితాం
క్షపాచరైర్భీమబలైస్సమావృతామ్. 56

చంద్రోఽపి సాచివ్యమివాస్య కుర్వన్
తారాగణైర్మధ్యగతో విరాజన్,
జ్యోత్స్నావితానేన వితత్య లోక
ముత్తిష్ఠతే నైకసహస్రరశ్మిః. 57

50. పరాక్రమశాలియైన హనుమంతుఁడు రాత్రివేళ శీఘ్రముగ మీఁదికెగిరి తీర్చిన పెద్దబాటలుగల లంకాపురిని ప్రవేశించెను.

51. ఆ పురము బంగారు, వెండిస్తంభములతోను, బంగారపు గవాక్షములతోను గూడిన మేడలవరుసలతో విపులమై గంధర్వపట్టణమును బోలియుండెను.

52, 53. ఏడు ఎనిమిది అంతస్తుల భవనములతోగూడిన పెద్దపట్టణము నాతడు చూచెను. అచటి ప్రదేశములు స్ఫటికములునాటబడి బంగారముతో అలంకరింపబడియుండెను. రాక్షసులభవనములు వైడూర్యమాణిక్యములతో గూడి ముత్యాలజాలరులతో ప్రకాశించు చిత్రములుగల ప్రదేశములతో ప్రకాశించినవి.

54. విచిత్రములైన బంగారు తోరణములు రాక్షసులలంకను అంతటను అలంకరింపబడినట్లుచేసి ప్రకాశింపఁజేసినవి.

55. ఊహింపరాని అద్భుతాకారముగల లంకాపురిని ఆ మహావానరముచూచి, సీతాదేవిని చూచుటకు తొందరకలవాడై, దుఃఖించువాఁడు, సంతోషించువాఁడునుకూడ ఆయెను.

56. తెల్లని యెత్తయిన ఏడంతస్తులమేడల వరుసలుగలిగి, మిక్కిలి విలువగల బంగారుగవాక్షములు తోరణములు గలిగి, రావణబాహువులచే పరిపాలితమై ప్రతిష్ఠవహించి, మహాబలశాలులైన రాక్షసులతో నిండియున్న ఆ లంకాపురి నాతఁడు చూచెను.

57. చంద్రుఁడుకూడ హనుమంతునకు సాహాయ్యముచేయుచున్నటుల, నక్షత్రసమూహమునడుమనుండి ప్రకాశించుచు, వెన్నెలచాందినీచే లోకమును వ్యాపించి అనేకవేల కిరణములతో మీదికి లేచుచుండెను.

శంఖప్రభం క్షీరమృణాళవర్ణ
ముద్గచ్ఛమానం వ్యవభాసమానం,
దదర్శ చంద్రం స కపిప్రవీరః
పోప్లూయమానం సరసీవ హంసమ్. 58

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం
సుందరకాండే నిశాగమనప్రతీక్షా నామ
ద్వితీయః సర్గః.

---

## తృతీయస్సర్గః.

# లంకాధిదేవతావిజయః

స లంబశిఖరే లంబే లంబతోయద సన్నిభే, 1
సత్త్వమాస్థాయ మేధావీ హనూమా న్మారుతాత్మజః.

నిశి లంకాం మహాసత్త్వో వివేశ హనుమాన్కపిః 2
రమ్యకాననతోయాఢ్యాం పురీం రావణపాలితామ్.
శారదాంబుధరప్రఖ్యై ర్భవనై రుపశోభితాం, 3
సాగరోపమనిర్ఘోషాం సాగరానిలసేవితామ్.
సుపుష్టబలసంగుప్తాం యథైవ విటపావతీమ్, 4

చారుతోరణనిర్యూహాం పాండురద్వారతోరణామ్.

భుజగాచరితాం గుప్తాం శుభాం భోగవతీమివ,

58. శంఖపుకాంతితో పాలతామరతూడుల రంగుతో మీదికివచ్చుచు మిక్కిలి ప్రకాశించుచున్న చంద్రుని, ఆ కపివీరుఁడు సరస్సులో ఈఁదుచున్న హంసనువలె చూచెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం
సుందరకాండే నిశాగమనప్రతీక్షా నామ
ద్వితీయః సర్గః

---

## తృతీయః సర్గః

# లంకాధిదేవతావిజయః

1. మేధాసంపన్నుఁడైన హనుమంతుఁడు, ప్రేలాడుశిఖరములు గలిగి, ప్రేలాడు మేఘమువలె నుండిన లంబమను పర్వతమునందుండి ధైర్యమును వహించి, మహాబలశాలియైన ఆకపి రాత్రివేళ లంకాపట్టణమును ప్రవేశించెను.

2, 3, 4. ఆపట్టణము అందమైన వనములతో, నీటితో నిండియుండెను. రావణునిచే పాలింపఁబడుచుండెను. శరత్కాలమేఘములనుపోలిన మేడలతో ప్రకాశించుచుండెను. సముద్రమువలె ధ్వనించుచుండెను. సముద్రపుగాలి వీచుట కలిగియుండెను. అలకాపట్టణమువలె బలిష్ఠమైనబలముచే రక్షింపఁబడుచుండెను.

అందమైన బహిర్ద్వారములందలి మత్తవారణములు కలిగియుండెను. తెల్లనయినద్వారములు, తోరణములు గలిగియుండెను.

సర్పముల సంచారముగలిగి వానిచే రక్షింపబడుచు మంగళకరమైన భోగవతి (పాతాళమునందలి పట్టణము) వలె నుండెను.

తాం స విద్యుద్ఘనాకీర్ణాం జ్యోతిర్గణనిషేవితామ్. 5
చండమారుత నిర్హ్రాదాం యథాచాప్యమరావతీం,

శాతకుంభేన మహతా ప్రాకారేణాభిసంవృతామ్.
కింకిణీజాలఘోషాభిః పతా  రలంకృతామ్,
ఆసాద్య సహసా హృష్టః ప్ర  మభిపేదివాన్. 7

విస్మయావిష్టహృదయః పురీమా  క్య సర్వతః,

జాంబూనదమయైర్ద్వారై ర్వైదూర్యకృతవేదికైః. 8
వజ్రస్ఫటికముక్తాభి ర్మణికుట్టిమభూషితైః,
తప్తహాటకనిర్యూహై రాజతామలపాండురైః. 9
వైదూర్యతలసోపానై స్స్ఫాటికాంతరపాంసుభిః,
చారుసంజవనోపేతైః ఖమివోత్పతితైశ్శుభైః. 10

క్రౌంచబర్హిణసంఘుష్టై రాజహంసనిషేవితైః, 11
తూర్యాభరణనిర్ఘోషైస్సర్వతః ప్రతినాదితామ్.

వస్వోకసారా ప్రతిమాం సమీక్ష్య నగరీం తతః, 12
ఖమివోత్పతితాం లంకాం జహర్ష చ ననందచ.

తాం సమీక్ష్య పురీం లంకాం రాక్షసాధిపతేశ్శుభాం, 13
అనుత్తమామృద్ధిమతీం చింతయామాస వీర్యవాన్.

నేయమన్యేన నగరీ శక్యా ధర్షయితుం బలాత్, 14
రక్షితా రావణబలై రుద్యతాయుధధారిభిః.

కుముదాంగదయోర్వాపి సుషేణస్య మహాకపేః, 15
ప్రసిద్ధేయం భవేద్భూమి ర్మైందద్వివిదయోరపి.

5. మెఱుపులతో, మేఘములతో నిండి, కాంతిసమూహముతోఁగూడి, తీవ్రమైన గాలిచప్పుడుగలిగి అమరావతివలె నుండెను.

6, 7. పెద్ద బంగారుప్రాకారముతో చుట్టుకొని యుండెను. చిఱుగంటల ధ్వనులుగల జెండాలతో అలంకరింపఁబడియుండెను. అట్టిపట్టణమును వెంటనే సమీపించి, సంతసించి, ప్రాకారమును జేరెను.

పట్టణమంతయు చూచి ఆశ్చర్యముతో నిండిపోయెను.

8, 9, 10. బంగారుద్వారములు, వైడూర్యమణులతో నిర్మించిన అరుగులు, వజ్రములు, స్ఫటికములు, ముత్యములు, మణులు తాపిన ప్రదేశములు కరగబోసినబంగారముతో నిర్మించిన మత్తవారణములు, వెండితో తయారై తెల్లనైన మత్తవారణములు, వైడూర్యములఁతాపిన మెట్లు, నడుమ భాగమున స్ఫటికపుధూళి కలిగి అందమైన భవంతులతో ఆకాశమున కెగురుచున్నట్లుండెను.

11. ఆపురము జలపక్షుల, నెమిళ్లధ్వనులతో, రాజహంసల విరావములతో, భేరీల ఆభరణముల చప్పుళ్లతో అంతట ప్రతిధ్వనించుచుండెను.

12. అలకాపురితో సమానమై ఆకాశమున కెగురుచున్నట్టులున్న లంకాపురిని జూచి హనుమంతుఁడు సంతోషించెను. మెచ్చుకొనెనుకూడ.

13. సర్వోత్తమమైనది, సర్వసమృద్ధిగలది, రాక్షసరాజైన రావణునిది అగు శుభలక్షణముగల ఆ లంకాపురిని చూచి పరాక్రమశాలియైన హనుమంతుఁడిట్లాలోచించెను.

14. సంసిద్ధమైన ఆయుధములుదాల్చి రావణ సైనికులు రక్షించుచున్న ఈ పట్టణముశక్తితో ప్రవేశించుట కితరునకెవ్వనికిని శక్యముకాదు.

15. కుముదునకుగాని, అంగదునకుగాని, మహావానరమగు సుషేణునకుగాని, మైందద్వివిదులకుగాని ఈ భూమి తెలియుటకు వీలగును.

వివస్వత స్తనూజస్య హరేశ్చ కుశపర్వణః, 16
ఋక్షస్య కేతుమాలస్య మమ చైవ గతిర్భవేత్.

సమీక్ష్య చ మహాబాహూ రాఘవస్య పరాక్రమమ్, 17
లక్ష్మణస్య చ విక్రాంత మభవత్ప్రీతిమా న్కపిః.

తాం రత్నవసనోపేతాం గోష్ఠాగారా వతంసకాం, 18
యంత్రాగార స్తనీ మృద్ధాం ప్రమదామివ భూషితామ్.

తాం నష్టతిమిరాం దీప్తై ర్భాస్వరైశ్చ మహాగృహైః, 19
నగరీం రాక్షసేంద్రస్య దదర్శ స మహాకపిః.

అథ సా హరిశార్దూలం ప్రవిశంతం మహాబలమ్, 20
నగరీ స్వేన రూపేణ దదర్శ పవనాత్మజమ్.

సా తం హరివరం దృష్ట్వా లంకా రావణపాలితా, 21
స్వయమేవోత్థితా తత్ర వికృతాననదర్శనా.

పురస్తాత్కపివర్యస్య వాయుసూనో రతిష్ఠత, 22
ముంచమానా మహానాద మబ్రవీ త్కపిస త్తమమ్.

క స్త్వం కేన చ కార్యేణ ఇహ ప్రాప్తో వనాలయ, 23
కథయస్వేహ య త్తత్త్వం యావత్ప్రాణా ధరంతి తే.

న శక్యా ఖల్వియం లంకా ప్రవేష్టుం వానర త్వయా, 24
రక్షితా రావణబలై రభిగుప్తా సమంతతః.

అథ తామబ్రవీద్వీరో హనూమా నగ్రతస్థితాం 25
కథయిష్యామి తే త త్త్వం యన్మాం త్వం పరిపృచ్ఛసి.

16. సూర్యసుతుఁడైన సుగ్రీవుఁడు, కుశపర్వుఁడను కోతి, కేతమాలుఁడను ఎలుగుబంటి, నేనును మాత్రమే లోనికి పోగలము.

17. పెద్దబాహువులుగల హనుమంతుఁడు శ్రీరామునిపరాక్రమమును లక్ష్మణునిపరాక్రమమును చూచి సంతసించెను.

18. రత్నఖచిత ప్రదేశములను. వస్త్రముగలది, గోశాలాదులను అలంకారములుగలది, యంత్రగృహములను స్తనములుగలదియునై సర్వ సమృద్ధమై ఆ పురి అలంకరించుకొనిన స్త్రీవలె నుండెను.

19. దీపములచే ప్రకాశించెడి పెద్ద గృహములచే చీకటిలేకయున్న రాక్షసరాజుపట్టణము నా కపివర్యుఁడు చూచెను.

20. ఆ కపివర్యుఁడు మహాబలిశాలియై ప్రవేశించు లంకాపురి నిజ రూపముతో వాయుసుతుని చూచెను.

21. రావణుని పాలననునందున్న లంకాపురి ఆ కపివర్యునిచూచి, వికృతమైనముఖాకృతి దాల్చి స్వయముగ లేచివచ్చి,

22. కపిసత్తముఁడైన వాయుసుతునియెదుట నిలిచెను. పెద్దగ కేకలు పెట్టుచు కపివర్యునితో నిట్లనెను.

23. ఓ వానరమా ! నీ వెవఁడవు ? ఏపనికై యిచటికి వచ్చితివి ? నీప్రాణములు నిలచియున్నంతలోనే యథార్థమేదో అది చెప్పుము.

24. ఓ వానరా ! రావణసైన్యములు అంతటను అలముకొని రక్షించు చున్న ఈ లంకాపట్టణము నీకు ప్రవేశించుటకు శక్యముగాదు.

25. పిమ్మట వీరుఁడైనహనుమంతుఁడు ఎదురుగానుండిన ఆమెతో నిట్లనెను. నీవు నన్నడిగినదానికి యథార్థమును చెప్పెదను.

కాత్వం విరూపనయనా పురద్వారే ఽవతిష్ఠసే, 26
కిమర్థం చాపి మాం రుద్ధ్వా నిర్భర్త్సయసి దారుణా.

హనూమద్వచనం శ్రుత్వా లంకా సా కామరూపిణీ, 27
ఉవాచ వచనం క్రుద్ధా పరుషం పవనాత్మజమ్.

అహం రాక్షసరాజస్య రావణస్య మహాత్మనః, 28
ఆజ్ఞాప్రతీక్షా దుర్ధర్షా రక్షామి నగరీమిమామ్.

న శక్యా మా మవజ్ఞాయ ప్రవేష్టుం నగరీ త్వయా, 29
అద్య ప్రాణైః పరిత్యక్తః స్వప్స్యసే నిహతో మయా.

అహం హి నగరీ లంకా స్వయమేవ ప్లవంగమ, 30
సర్వతః పరిరక్షామి హ్యేతత్తే కథితం మయా.

లంకాయా వచనం శ్రుత్వా హనూమా న్మారుతాత్మజః, 31
యత్నవా న్స హరిశ్రేష్ఠః స్థితశ్శైల ఇవాపరః.

స తాం స్త్రీరూపవికృతాం దృష్ట్వా వానర పుంగవః, 32
ఆబభాషే ఽథ మేధావీ సత్త్వవా న్ప్లవగర్షభః.

ద్రక్ష్యామి నగరీం లంకాం సాట్టప్రాకారతోరణాం, 33
ఇత్యర్థమిహ సంప్రాప్తః పరం కౌతూహలం హి మే.

వనాన్యుపవనానీహ లంకాయాః కాననాని చ, 34
సర్వతో గృహముఖ్యాని ద్రష్టుమాగమనం హి మే.

తస్య తద్వచనం శ్రుత్వా లంకా సా కామరూపిణీ 35
భూయ ఏవ పునర్వాక్యం బభాషే పవనాత్మజమ్.

26. వికృతమయిన కన్నులతో ఈ పురద్వారమందున్న నీవెవతవు? నీవు దారుణముగ నన్ను (అడ్డుపెట్టి) భయపెట్టెద వెందులకు?

27. కామరూపిణియైన ఆ లంకాపురి హనుమంతునిమాట విని కోపించి పరుషముగా నాతనితో పలికెను.

28. 'నేను రాక్షసరాజు, మహాత్ముఁడు అయిన రావణుని ఆజ్ఞ ననువర్తించుదాననై, ఇతరులకు లొంగనిదాననై, ఈ పట్టణమును రక్షించుచున్నాను.

29. నన్ను త్రోసివేయకుండ నీ వీ పట్టణమున ప్రవేశింప వీలుపడదు. నేను నిన్ను హింసించిన ఇప్పుడే ప్రాణములు వీడి నిద్రించెదవు.

30. ఓ వానరా! నేను లంకాపురీదేవతను. స్వయముగ ఈ పట్టణమునంతను రక్షించుచుందును. నీ కీవిషయము తెలిపితిని.'

31. వాయుసుతుఁడగు హనుమంతుఁడు లంకాపురి పలికిన పలుకులు విని, ప్రయత్నపూర్వకముగ వేఱొకపర్వతమువలె చలింపకుండెను.

32. వానరవర్యుఁడు, మేధాసంపన్నుఁడు, ధీరుఁడునగు హనుమంతుఁడు స్త్రీరూపమున వికృతముగానుండిన లంకాపురిని చూచి యిట్లుపలికెను.

33. 'అంతస్తులు, ప్రాకారములు, తోరణములుగల లంకాపట్టణమును చూచుటకు నే నిచటికి వచ్చితిని. దీనినిచూడవలెనను కుతూహలము నాకు హెచ్చుగాఁ గలదు.

34. లంకాపట్టణమందున్న ఉద్యానవనములు, చిట్టడవులు, పెద్దవనములు, ఇచట నంతటను ఉన్న ప్రశస్తమైనగృహములు చూచుటకే నా యీ రాక.'

35. స్వేచ్ఛారూపిణియైన లంక ఆంజనేయులు తెలిపిన ఆ మాటను మరల విని, వాయుసుతునితో తిరిగి యిట్లనెను.

మామనిర్జిత్య దుర్బుద్ధే రాక్షసేశ్వరపాలితా, 36
న శక్యమద్య తే ద్రష్టుం పురీయం వానరాధమ.

తత స్స హరిశార్దూలస్తామువాచ నిశాచరీం, 37
దృష్ట్వా పురీమిమాం భద్రే పునర్యాస్యే యథాగతమ్.

తతః కృత్వా మహానాదం సా వై లంకా భయావహం, 38
తలేన వానరశ్రేష్ఠం తాడయామాస వేగితా.

తత స్స కపిశార్దూలో లంకయా తాడితో భృశం, 39
ననాద సుమహానాదం వీర్యవాన్ పవనాత్మజః.

తత స్సంవర్తయామాస వామహస్తస్య సోఽంగులీః, 40
ముష్టినాఽభి జఘానైనాం హనూమాన్ క్రోధమూర్ఛితః.

స్త్రీ చేతి మన్యమానేన నాతిక్రోధ స్స్వయంకృతః, 41
సా తు తేన ప్రహారేణ విహ్వలాంగీ నిశాచరీ.
పపాత సహసా భూమౌ వికృతాననదర్శనా, 42

తతస్తు హనుమాన్ ప్రాజ్ఞ స్తాం దృష్ట్వా వినిపాతితామ్.
కృపాం చకార తేజస్వీ మన్యమానః స్త్రియం తు తాం, 43

తతో వై భృశసంవిగ్నా లంకా సా గద్గదాక్షరమ్.
ఉవాచాగర్వితంవాక్యం హనూమంతం ప్లవంగమం, 44

ప్రసీద సుమహాబాహో త్రాయస్వ హరిసత్తమ.
సమయే సౌమ్య తిష్ఠంతి సత్త్వవంతో మహాబలాః, 45

అహం తు నగరీ లంకా స్వయమేవ ప్లవంగమ.
నిర్జితాహం త్వయా వీర విక్రమేణ మహాబల, 46

36. 'దుష్టబుద్ధీ! నీచవానరా! రాక్షసరాజుపాలించుచున్న యీ లంకా పట్టణమును నన్ను జయింపకుండ నీవు చూచుటకు శక్యముకాదు.'

37. తరువాత! ఆ కపివర్యుఁడు ఆ రాక్షసితో నిట్లనెను. 'కల్యాణీ ! ఈ పట్టణమును చూచి వచ్చినత్రోవనే వెళ్ళెదను.'

38. పిమ్మట, లంక భయముకలిగించునట్లు పెద్దగాఅరచి, వేగముగా అరచేతితో వానరోత్తముని కొట్టెను.

39. అంతట లంక కపివర్యుని గట్టిగ కొట్టినపుడు పరాక్రమవంతుఁడైన పవనసుతుఁడు పెద్దపెట్టున ధ్వనిచేసెను.

40. తరువాత హనుమంతుఁడు కోపముచే నొడలుతెలియక, ఎడమ చేతివ్రేళ్ళను ముడిచి, పిడికిలితో లంకను పొడిచెను.

41. స్త్రీయని తలచుటచే ఆతఁడు అంతగ కోపమును తెచ్చుకొనలేదు.

42, ఆ రాక్షసి ఆ దెబ్బచే శిథిలమైన అవయవములు కలదై, వికృతమైన ముఖాకృతికలదియై వెంటనే నేలపై బడెను.

43. 44. ప్రాజ్ఞుఁడైన హనుమంతుఁడు ఆమె పడిపోవుట చూచి తేజశ్శాలిఅయినను ఆమెను స్త్రీయనితలచి జాలిపడెను. అంతట లంక మిక్కిలి కంగారుపడుచు గద్గదస్వరముతో గర్వములేనిమాటను హనుమంతునితో పలికెను.

45. "బాహుపరాక్రమవంతుఁడా ! వానరోత్తమా ! ప్రసన్నుఁడవై రక్షింపుము. సౌమ్యుఁడా! ధైర్యసంపన్నులు, మహాబలవంతులు అయినవారు నియమమునకు కట్టువడియుందురు.

46. వానరమా ! నేను స్వయముగనే లంకాపురిని. వీరుఁడా ! మహాబలశాలీ ! నీపరాక్రమముచే నేను జయింపబడితిని.

ఇదం చ తథ్యం శృణు వై బ్రువంత్యా మే హరీశ్వర.
స్వయంభువా పురా దత్తం వరదానం యథా మమ, 47

యదా త్వాం వానరః కశ్చిద్విక్రమాద్వశమానయేత్.
తదా త్వయా హి విజ్ఞేయం రక్షసాం భయమాగతం, 48

స హి మే సమయస్సౌమ్య ప్రాప్తోఽద్య తవ దర్శనాత్.
స్వయంభువిహితస్సత్యో న తస్యాస్తి వ్యతిక్రమః, 49

సీతానిమిత్తం రాజ్ఞస్తు రావణస్య దురాత్మనః.
రక్షసాం చైవ సర్వేషాం వినాశస్సముపాగతః, 50

తత్ప్రవిశ్య హరిశ్రేష్ఠ పురీం రావణపాలితామ్.
విధత్స్వ సర్వకార్యాణి యాని యానీహ వాంఛసి, 51

ప్రవిశ్య శాపోపహతాం హరీశ్వర 52
పురీం శుభాం రాక్షసముఖ్యపాలితాం,
యదృచ్ఛయా త్వం జనకాత్మజాం సతీం
విమార్గ సర్వత్ర గతో యథాసుఖమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే చతుర్వింశతి సహస్రికాయాం
సంహితాయాం సుందరకాండే లంకాధిదేవతా విజయోనామ
తృతీయః సర్గః

47. పూర్వము బ్రహ్మదేవుఁడు నాకు వరప్రదాన మెట్లుచేసెనో. యథార్థమును తెలిపెదను వినుము.

48. ఎప్పుడు నిన్నొక వానరుఁడు తనపరాక్రమముచే వశముచేసి కొనునో, అప్పుడు రాక్షసులకు భయమువచ్చినట్లు నీవు తెలిసికొనుము.

49. సౌమ్యుఁడా! నిన్నుచూచినంతనే నాకా సమయము వచ్చినది బ్రహ్మ కూర్చిపెట్టినది సత్యమే. దానికి తిరుగులేదు.

50. సీతాదేవికారణముగా దురాత్ముఁడైన రావణరాజునకు, రాక్షసు లందఱకు వినాశము సమీపించినది.

51. కావున, వానరోత్తమా! రావణపరిపాలితమైన యీపట్టణమును ప్రవేశించి నీవు చేయదలచినపనులన్నియు చేయుము.

52. వానరరాజా! బ్రహ్మశాపముచే దెబ్బతిని రాక్షసరాజుచే పాలింపఁబడుచున్న శుభలక్షణములుగల యీ పట్టణమును ప్రవేశించి, నీవు పతివ్రతయైన సీతాదేవిని చూచెడి తలంపుతో అన్నిచోటులకుపోయి స్వేచ్ఛగా వెదకుము."

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే లంకాధిదేవతా విజయోనామ

తృతీయః సర్గః

## చతుర్థస్సర్గః

# లంకాపురీప్రవేశః

స నిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణీం, 1
విక్రమేణ మహాతేజా హనూమా న్కపిసత్తమః.

అద్వారేణ మహాబాహుః ప్రాకారమభిపుప్లువే, 2
నిశి లంకాం మహాసత్త్వో వివేశ కపికుంజరః

ప్రవిశ్య నగరీం లంకాం కపిరాజహితంకరః. 3
చక్రేఽథ పాదం సవ్యం చ శత్రూణాం స తు మూర్ధని,

ప్రవిష్ట స్సత్త్వసంపన్నో నిశాయాం మారుతాత్మజః 4
స మహాపథమాస్థాయ ముక్తపుష్పవిరాజితం,

తతస్తు తాం పురీం లంకాం రమ్యామభియయౌ కపిః. 5
హసితోత్కృష్టనినదై స్తూర్యఘోషపురస్సరైః,

వజ్రాంకుశనికాశైశ్చ వజ్రమాలావిభూషితైః. 6
గృహముఖ్యైః పురీ రమ్యా బభాసే ద్యౌరివాంబుదైః,

ప్రజజ్వాల తదా లంకా రక్షోగణగృహైశ్శుభైః. 7
సితాభ్రసదృశైశ్చిత్రైః పద్మస్వస్తికసంస్థితైః,

వర్ధమానగృహైశ్చాపి సర్వతస్సువిభూషితా.

తాం చిత్రమాల్యాభరణాం కపిరాజహితంకరః, 8
రాఘవార్థం చరన్ శ్రీమాన్ దదర్శ చ ననంద చ.

# చతుర్థః సర్గః

# లంకాపురీప్రవేశః

1, 2. మహాతేజశ్శాలి, వానరోత్తముఁడు అగు హనుమంతుఁడు కామరూపిణియైన లంకాపురిని, తనపరాక్రమముచే జయించి, ఆ మహాభుజుఁడు ద్వారమున్నచోటునుండి గాక ప్రాకారమును దుమికెను. మహాబలశాలియగు వానరోత్తముఁడు రాత్రివేళ లంకాపట్టణమును ప్రవేశించెను.

3. కపిరాజగు సుగ్రీవునకు మేలుచేయునట్టి ఆతఁడు లంకాపట్టణమున ప్రవేశించి శత్రువులశిరస్సుపై ఎడమకాలు పెట్టెను.

4. ధైర్యసంపన్నుఁడైన వాయుసుతుఁడు రాత్రివేళ జారినపూవులతో ప్రకాశించుచున్న రాచబాటనుబట్టి లోనికి ప్రవేశించెను.

5, 6. పిమ్మట ఆతఁడు, అందమైనలంకాపట్టణమును జేరెను. పెద్దనవ్వులధ్వనులు గలవి, భేరీధ్వనులు గలవి, ఐరావతముతో సమానమైనవి, వజ్రమాలిక లలంకరించియున్నవి అగు మంచిగృహములతో, మేఘములచే ఆకాశమువలె, అందముగ ఆ పట్టణము ప్రకాశించుచుండెను.

7. తెల్లనిమేఘమువలె చిత్రముగానుండి పద్మాకారమున స్వస్తికాకారమున నుండిన మంగళకరమైన రాక్షసగృహములచే లంకాపట్టణము మిక్కిలి వెలుగొందెను.

వర్ధమానములను పేరుగల గృహములచేత ఆ పుర మంతట అలంకరింపబడి యుండెను.

8. సుగ్రీవునకు హితముచేయువాఁడై, శ్రీరామచంద్రుని ప్రయోజనమునకై తిరుగుచు శ్రీమంతుఁడగు హనుమంతుఁడు, చిత్రమైనపూలమాలలు అలంకారములుగల ఆ పురమును చూచి సంతసించెను.

భవనాద్భవనం గచ్ఛన్ దదర్శ పవనాత్మజః, 9
వివిధాకృతిరమ్యాణి భవనాని తత స్తతః.

శుశ్రావ మధురం గీతం త్రిస్థానస్వరభూషితం, 10
స్త్రీణాం మదసమృద్ధానాం దివి చాప్సరసామివ.

శుశ్రావ కాంచీనినదం నూపురాణాం చ నిస్వనం, 11
సోపాననినదాంశ్చైవ భవనేషు మహాత్మనామ్.

ఆస్ఫోటిత నినాదాంశ్చ క్ష్వేళితాంశ్చ తత స్తతః, 12
శుశ్రావ జపతాం తత్ర మంత్రాన్ రక్షోగృహేషు వై.

స్వాధ్యాయనిరతాంశ్చైవ యాతుధానాన్ దదర్శ సః, 13
రావణ స్తవసంయుక్తాన్ గర్జతో రాక్షసానపి.

రాజమార్గం సమావృత్య స్థితం రక్షోబలం మహత్, 14
దదర్శ మధ్యమే గుల్మే రాక్షసస్య చరాన్బహూన్.

దీక్షితాన్ జటిలాన్ ముండాన్ గోఽజినాంబరవాససః, 15
దర్భముష్టిప్రహరణానగ్నికుండాయుధాం స్తథా.

కూటముద్గరపాణీంశ్చ దండాయుధ ధరానపి, 16
ఏకాక్షా నేకకర్ణాంశ్చ లంబోదరపయోధరాన్.

కరాలాౕ భుగ్నవక్త్రాంశ్చ వికటాౕ వామనాం స్తథా, 17
ధన్వినః ఖడ్గినశ్చైవ శతఘ్నీ ముసలాయుధాన్.

పరిఘోత్తమహస్తాంశ్చ విచిత్ర కవచోజ్జ్వలాౕ, 18
నాతిస్థూలా న్నాతికృశాౕ నాతిదీర్ఘాతిహ్రస్వకాన్.

9. కమ్రక్రమముగా ఒక భవనమునుండి మఱియొక భవనమునకు పోవుచు, వాయుసుతుఁడు అనేకవిధములయిన ఆకారములుగలిగి అందమైన భవనములను చూచెను.

10. స్వర్లోకమునందు అప్సరసలవలె మదవతులైన స్త్రీలు, మూడు స్థానములందు స్వరము లందముగ పలికించుచున్న తీయనిపాటను వినెను.

11. గొప్పవారియిండ్లలో మొలనూళ్లధ్వనులను, అందెలచప్పుళ్లను, మెట్లనుండివచ్చు ధ్వనులను వినెను.

12. అక్కడక్కడ భుజములు చఱచుకొనిన చప్పుళ్లను సింహనాదములను వినెను. రాక్షసగృహములలో జపించుచున్నవారి మంత్రముల ధ్వనులను వినెను.

13. వేదాధ్యయన సంపన్నులగు రాక్షసుల నాతఁడు చూచెను. రావణుని స్తోత్రముచేయుచు గర్జించుచున్న రాక్షసులుకూడ కానవచ్చిరి.

14. పెద్దరాక్షససైన్యము రాచబాటను ఆవరించుకొని యుండెను. మధ్యమప్రాకారమునందు రాక్షసగూఢచారులను పెక్కుమందిని చూచెను.

15-21. ఎద్దుచర్మములను కట్టుకొనిన గృహస్థులను వానప్రస్థులను, సన్న్యాసులను, పిడికెడుదర్భలు ఆయుధములుగాగలవారిని, అగ్నిహోత్రకుండము లాయుధములుగాగలవారిని, దాగలివంటి సుత్తివంటి ఆయుధములను చేత దాల్చినవారిని, కఱ్ఱలు ఆయుధములుగా పట్టినవారిని, ఒక కన్ను, ఒక చెవిగల వారిని, వ్రేలాడుపొట్టలు కుచములుగలవారిని, భయంకరమైనవారిని, వంచుకుపోయిన ముఖముగలవారిని, వికృతమైనవారిని, పొట్టివారిని, ధనుస్సులు చేతబట్టినవారిని, కత్తులు చేతదాల్చినవారిని, ఫిరంగులు రోకళ్ళు ఆయుధములుగాగలవారిని, మంచి పరిఘులు (ఇనుపకట్ల కఱ్ఱలు) చేతనున్నవారిని, విచిత్రమైన కవచములచే మెఱయువారిని, అంతగ లావులేనివారిని, అంతగ సన్నగలేనివారిని, అంతగ పొడుగు పొట్టి కానివారిని, అంత

నాతిగౌరా న్నాతికృష్ణా న్నాతికుబ్జా న్నవామనాన్, 19
విరూపాన్ బహురూపాంశ్చ సురూపాంశ్చ సువర్చసః.

పతాకాధ్వజి నశ్చైవ దదర్శ వివిధాయుధాన్, 20
శక్తివృక్షాయుధాంశ్చైవ పట్టిసాశనిధారిణః.

క్షేపణీపాశహస్తాంశ్చ దదర్శ స మహాకపిః, 21
స్రగ్విణ స్త్వనులిప్తాంశ్చ వరాభరణభూషితాన్.

నానావేషసమాయుక్తాన్ యథాస్వైరగతాన్ బహూన్, 22
తీక్ష్ణశూలాయుధాంశ్చైవ వజ్రిణశ్చ మహాబలాన్.

శతసాహస్ర మవ్యగ్ర మారక్షం మధ్యమం కపిః. 23
రక్షోధిపతినిర్దిష్టం దదర్శాంతః పురాగ్రతః.

స తదా తద్గృహం దృష్ట్వా మహాహాటకతోరణం, 24
రాక్షసేంద్రస్య విఖ్యాతమద్రిమూర్ధ్ని ప్రతిష్ఠితమ్.

పుండరీకావతంసాభిః పరిఖాభిఃసమావృతం, 25
ప్రాకారావృతమత్యంతం దదర్శ స మహాకపిః.

త్రివిష్టపనిభం దివ్యం దివ్యనాదవినాదితం, 26
వాజిహేషితసంఘుష్టం నాదితం భూషణై స్తథా.

రథై ర్యానై ర్విమానైశ్చ తథా గజహయైశ్శుభైః, 27
వారణైశ్చ చతుర్దంతై శ్శ్వేతాభ్రనిచయోపమైః.

భూషితం రుచిరద్వారం మత్తైశ్చ మృగపక్షిభిః, 28

ఎఱుపు నలుపు కానివారిని, అంతగ గూని పొట్టి కా... రూపములు అనేకరూపములు గలవారిని, మంచిరూ... గలవారిని, జండాకఱ్ఱలతో గూడిన జండాలు, వివిధముల... కలవారిని చూచెను. శక్తులు, చెట్లు ఆయుధములుగాగల ... పిడుగులు దాల్చినవారిని, వడిసెలలు చేతదాల్చినవారిని ఆ పెద్దకోతి చూచెను.

22, 23. మాలలు వేసికొని, గంధములు పూసికొని, మంచి ఆభరణములుదాల్చి వివిధములయిన వేషములతో ఇష్టమువచ్చినట్లు తిరుగువారిననేకులను చూచెను. పదునైనశూలములు, ఆయుధములు, వజ్రాయుధములు ధరించి మహాబలవంతులైనవారు, వందలు వేలునుగల మధ్యమ గుల్మమును అంతఃపురమునకు ముందు రావణునకు నిర్దేశింపబడినదానిని ఆ కపి చూచెను.

24, 25. పెద్ద బంగారుతోరణములుగలిగి, పర్వతశిఖరమందు నెలకొనియుండి, రాక్షసరాజుదని ప్రసిద్ధమైన ఆ గృహమును కపివర్యుఁడు చూచెను. ఆ గృహము పద్మములతో నిండిన కందకములతో చుట్టుకొనియుండెను. ప్రాకారములచే మిక్కిలిగా చుట్టబడియుండెను.

26. ఆ గృహము స్వర్గముతోసమానమై దివ్యముగ నుండెను. దివ్యమైన ధ్వనులతో మ్రోయుచుండెను. గుఱ్ఱములసకిలింపులతో ఘోషించుచు, భూషణములచే మ్రోగుచునుండెను.

27, 28. రథములతో, ప్రయాణసాధనములతో, విమానములతో, శుభప్రదమైన ఏనుగులతో, గుఱ్ఱములతో, తెల్లని మేఘములగుంపులనుబోలి నాలుగు దంతములుగల మత్తగజములతో అలంకరింపబడి, అందమైన ద్వారముతో కూడియుండెను. అచట మత్తిల్లిన మృగములు, పక్షులు అలంకారముగా నుండెను.

Dr. BRAOU LIBRARY
Acc. No: N-32
Class No: 294.5922

రక్షితం సుమహావీర్యైర్యాతుధానైస్సహస్రశః. 29
రాక్షసాధిపతేర్గుప్తమావివేశ గృహంకపిః,

సహేమజాంబూనదచక్రవాలం 30
మహార్హముక్తామణిభూషితాంతం,
పరార్ధ్యకాలాగరుచందనాక్తం
స రావణాంతఃపుర మావివేశ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం
సుందరకాండే లంకాపురీప్రవేశో నామ
చతుర్థః స్సర్గః.

---

## పఞ్చమస్సర్గః

# భవనవిచయః

తత స్స మధ్యంగత మంశుమంతం 1
జ్యోత్స్నావితానం మహదుద్వమంతం,
దదర్శ ధీమా౯ దివి భానుమంతం
గోష్ఠే వృషం మత్తమివ భ్రమంతమ్.

లోకస్య పాపాని వినాశయంతం 2
మహోదధిం చాపి సమేధయంతం,
భూతాని సర్వాణి విరాజయంతం
దదర్శ శీతాంశు మథాభియాంతమ్.

Acc No 1



29. మంచిపరాక్రమముగలిగిన వేలకొలది రాక్షసులు రక్షించుచు రహస్యముగానుండిన రావణగృహము నా కోతి ప్రవేశించెను.

30. బంగారు ప్రాకారముతో గూడినది, పెద్దవెలగల ముత్యములతో, మణులతో అలంకృతమైనది; కృష్ణాగరుతో మంచిగందముతో పూయబడినది అయిన రావణునిఅంతఃపురము నా హనుమంతుఁడు ప్రవేశించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం
సుందరకాండే లంకాపురీప్రవేశోనామ
చతుర్థః సర్గః

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA D.P.R.I.
Acc. No. 32

## పంచమః సర్గః

## భవనవిచయః

1. తరువాత హనుమంతుఁడు ఆకాశమధ్యమునందున్న చంద్రుని చూచెను. ఆతడు కిరణములు సారించి వెన్నెలగుంపును వెలార్చుచు గోశాలలో మత్తెక్కి తిరుగుచున్న వృషభమువలె ఆకాశమున తిరుగుచుండెను.

2. అంతట చంద్రుఁడు లోకములోనివారి పాపములను నశింపజేయుచు, సముద్రము నుప్పొంగించుచు, సకలప్రాణులను ప్రకాశింపజేయుచు వచ్చుచుండుట జూచెను.

యథా భాతి లక్ష్మీర్భువి మందరస్థా 3
తథా ప్రదోషేషు చ సాగరస్థా,
తథైవ తోయేషు చ పుష్కరస్థా
రరాజ సా చారునిశాకరస్థా.

హంసో యథా౽ రాజత పంజరస్థః 4
స్సింహో యథా మందరకన్దరస్థః,
వీరో యథా గర్వితకుంజరస్థః
చ్చంద్రో౽పి బభ్రాజ తథాంబరస్థః.

స్థితః కకుద్మానివ తీక్ష్ణశృంగో 5
మహాచలశ్శ్వేత ఇవోచ్చశృంగః,
హస్తీవ జాంబూనదబద్ధశృంగో
రరాజ చంద్రః పరిపూర్ణశృంగః.

వినష్టశీతాంబుతుషారపంకో 6
మహాగ్రహగ్రాహవినష్టపంకః,
ప్రకాశలక్ష్మ్యాశ్రయ నిర్మలాంకో
రరాజ చంద్రో భగవాన్ శశాంకః.

శిలాతలం ప్రాప్య యథా మృగేంద్రో 7
మహారణం ప్రాప్య యథాగజేంద్రః,
రాజ్యం సమాసాద్య యథానరేంద్ర
స్తథా ప్రకాశో విరరాజ చంద్రః.

3. భూలోకమున మందరపర్వతమందున్నశోభ, రాత్రివేళ సముద్రము లందున్నశోభ, నీళ్ళలోవికసించినపద్మములందున్నశోభఅందమైన ఆ చంద్రుని యందుండి ప్రకాశించెను.

4. ఆకాశమందున్న చంద్రుఁడు, వెండిపంజరమందున్న హంసవలె, మందరపర్వత శిఖరమునందున్న సింహమువలె, మదపుటేనుగుమీఁదనున్న వీరునివలె దీపించెను.

5. సంపూర్ణకిరణుఁడైన చంద్రుఁడు, తీక్ష్ణమైన (సూదియైన) కొమ్ములు గలిగియున్న ఆఁబోతువలె, ఎత్తయిన శిఖరములుగ తెల్లని పర్వతమువలె, బంగారముపూసిన దంతములుగల ఏనుఁగువలె విరాజిల్లెను.

6. భగవంతుఁడైన చంద్రుఁడు నశించిపోయిన చల్లని నీరు మంచుఅను బురదగలవాఁడై, సూర్యునిపట్టుచే నశించిన చీకటిగలవాఁడై, కాంతిసంపద లభించుటచే స్వచ్ఛమైన కలంకముగలవాఁడై విరాజిల్లెను.

7. రాత్రిప్రదేశమును పొందిన సింహమువలె, గొప్పయుద్ధమునందున్న గజరాజువలె, రాజ్యమునుపొందిన నరపాలునివలె ప్రకాశించువాఁడై చంద్రుఁడు విరాజిల్లెను.

ప్రకాశచంద్రోదయనష్టదోషః 8
ప్రవృద్ధరక్షః పిశితాశదోషః,
రామాభిరామేరిత చిత్తదోషః
స్వర్గప్రకాశో భగవాన్ ప్రదోషః

తంత్రీస్వనాః కర్ణసుఖాః ప్రవృత్తాః 9
స్వపంతి నార్యః పతిభిస్సువృత్తాః,
నక్తంచరాశ్చాపి తథా ప్రవృత్తా
విహర్తుమత్యద్భుత రౌద్రవృత్తాః.

మత్తప్రమత్తాని సమాకులాని 10
రథాశ్వభద్రాసన సంకులాని,
వీరశ్రియా చాపి సమాకులాని
దదర్శ ధీమాన్ స కపిః కులాని.

పరస్పరం చాధిక మాక్షిపంతి 11
భుజాంశ్చ పీనానధివిక్షిపంతి,
మత్తప్రలాపా నధివిక్షిపంతి
మత్తాని చాన్యోన్య మధిక్షిపంతి.

రక్షాంసి వక్షాంసి చ విక్షిపంతి 12
గాత్రాణి కాంతాసు చ విక్షిపంతి,
రూపాణి చిత్రాణి చ విక్షిపంతి
దృఢాని చాపాని చ విక్షిపంతి.

8. దేదీప్యమానముగ చంద్రుఁ డుదయించుటచే చీకటి తొలగిపోయి నది. రాక్షసులకు మాంసభక్షణమను దోషము పెరిగినది. ప్రేయసీ ప్రియుల చిత్తములలో కోపాది దోషములు దూరమయినవి. శోభాసంపన్నమై భగవత్స్వరూపమైన ఆ రాత్రివేళ స్వర్గతుల్యమై ఆనంద దాయకమైనది.

9. చెవులకు విందైన వీణావాద్యములు వినవచ్చినవి. స్త్రీలు భర్తలతో గూడి నిద్రించు చున్నారు. రాత్రివేళ సంచరించు గుడ్లగూబలు, రాక్షసులు కూడ ఆశ్చర్యము, భయమును గలిగించునట్టులు విహరించుటకు మొదలు పెట్టినారు.

10. అచటి గృహములు, సహజముగ ఘనదించి, మద్యపానముచే మత్తెక్కిన ప్రాణులతో ఆకులమైయుండెను. రథములతో గుఱ్ఱములతో ఉత్తమాసనములతో గూడియుండెను. వీరలక్ష్మితో గూడిన జనులుండిరి. అట్టిగృహముల నాతఁడు చూచెను.

11, 12. అచటిరాక్షసులు ఒకరినొకరు మితిమీఱి పరిహ సించు చున్నారు. బలిసినభుజములను ఒకరిపైనొకరు విసురుచున్నారు. మత్తెక్కిన మాటల ననుకొనుచున్నారు. మధుపానమత్తతచే ఒకరి నొకరు భయపెట్టుకొనుచునున్నారు. ఱొమ్ములను విఱుచుకొనుచున్నారు. అంద కత్తెలమీఁద తమఒడళ్ళు పడవేయుచున్నారు. చిత్రములయిన ఆకారము లను కనిపింపజేయున్నారు. గట్టిధనుస్సులను విసురుకొనుచున్నారు.

దదర్శ కాంతాశ్చ సమాలపంత్య 13
స్తథాపరా స్తత్ర పున స్స్వపంత్యః,
సురూపవక్త్రాశ్చ తథా హసంత్యః
క్రుద్ధాః పరాశ్చాపి వినిశ్శ్వసంత్యః.

మహాగజైశ్చాపి తథా నదద్భి 14
స్సుపూజితైశ్చాపి సదా సుసద్భిః,
రరాజ వీరైశ్చ వినిశ్శ్వసద్భి
ర్హ్రదో భుజంగై రివ నిశ్శ్వసద్భిః.

బుద్ధిప్రధానాన్ రుచిరాభిధానాన్ 15
సంశ్రద్దధానాన్ జగతః ప్రధానాన్,
నానావిధానాన్ రుచిరాభిధానాన్
దదర్శ తస్యాం పురి యాతుధానాన్.

ననంద దృష్ట్వా చ స తాన్ సురూపాన్ 16
నానాగుణానాత్మగుణానురూపాన్,
విద్యోతమానా న్స తదానురూపాన్
దదర్శ కాంశ్చిచ్చ పునర్విరూపాన్.

తతో వరార్హా స్సువిశుద్ధభావా 17
స్తేషాం స్త్రియ స్తత్ర మహానుభావాః,
ప్రియేషు పానేషు చ సక్తభావా
దదర్శ తారా ఇవ సుప్రభావాః.

13. అచట కొందఱుస్త్రీలు మధురముగ మాటాడుచున్నారు. మఱికొందఱు నిద్రించుచున్నారు. మంచిఆకారములు ముఖములుగల కొందఱు నవ్వుచున్నారు. మఱికొందఱు కోపముతో పెద్దగా నిట్టూర్పులు విడుచుచున్నారు. అట్టిస్త్రీలను చూచెను.

14. ఆ పురము ఘీంకరించుచున్న పెద్దఏనుఁగులతో, పూజింపఁబడు చున్న సజ్జనులతో, గూడియుండెను. పెద్దగ నిట్టూర్చుచున్న వీరులతో గూడి రోజుచున్న సర్పములతో గూడిన మడుగుఁవలె నుండెను.

15. ఆ పట్టణములో రాక్షసులు మంచిబుద్ధిగలవారు, మంచిపనులు చేయువారు, మిక్కిలి శ్రద్ధగలవారు, లోకమునకు ముఖ్యులు, వివిధము లయిన పనులుచేయువారు, అందమయిన నామములు గలవారునై యుండిరి. వారిని చూచెను.

16. హనుమంతుఁడు మంచిఆకారములు, అనేకసద్గుణములు, తమ గుణములకు తగినపనులు గల రాక్షసులనుగూచి ఆనందించెను. మంచిరూప ములు గలిగి ప్రకాశించువారిని కొందఱను, వికృతాకారము గలవారిని మఱికొందఱిని చూచెను.

17. తరువాత అతఁడు వారిస్త్రీలను చూచెను. వారు ప్రియులకు సరిపడినవారు. పరిశుద్ధమయిన హృదయముగలవారు. గొప్పమహిమగలవారు, ప్రియులయెడ, మద్యపానములయెడ ఆసక్తిగలవారు. వారుమంచిప్రభావము గల నక్షత్రములవలె నుండిరి.

శ్రియా జ్వలంతీ స్త్రపయోపగూఢా 18
నిశీథకాలే రమణోపగూఢాః,
దదర్శ కాశ్చి త్ప్రమదోపగూఢా
యథా విహంగాః కుసుమోపగూఢాః.

అన్యాః పునర్హర్మ్యతలోపవిష్టా 19
స్తత్ర ప్రియాంకేషు సుఖోపవిష్టాః,
భర్తుః ప్రియా ధర్మపరా నివిష్టా
దదర్శ ధీమా న్మదనాభివిష్టాః.

అప్రావృతాః కాంచనరాజివర్ణాః 20
కాశ్చిత్పరార్థ్యా స్తపనీయవర్ణాః,
పునశ్చ కాశ్చిచ్ఛశలక్ష్మవర్ణాః
కాంతప్రహీణా రుచిరాంగవర్ణాః.

తతః ప్రియాన్ప్రాప్య మనోభిరామాన్ 21
సుప్రీతియుక్తాః ప్రసమీక్ష్య రామాః,
గృహేషు హృష్టాః పరమాభిరామాః
హరిప్రవీర స్స దదర్శ రామాః.

చంద్రప్రకాశాశ్చ హి వక్త్రమాలాః 22
వక్రాక్షిపక్ష్మాశ్చ సునేత్రమాలాః,
విభూషణానాం చ దదర్శ మాలా
శ్శతహ్రదానామివ చారుమాలాః.

18. అచటి స్త్రీలు కొందఱు కాంతితో వెలుగుచుండిరి. కొందఱు సిగ్గుతో గూడి యుండిరి. కొందఱు అర్ధరాత్రమునందు ప్రియులచే కౌగిలించుకొనఁబడియుండిరి. సంతోషముతో నిండిన కొందఱు పూవులనంటుకొని యున్న పక్షులవలెయుండిరి.

19. ఇతరస్త్రీలుకొందఱు మేడలమీద గూర్చుండినారు. అచట ప్రియులఒడిలో సుఖముగానుండిరి. భర్తలకిష్టమైనవారు, ధర్మమందాసక్తి గలవారు, వివాహితలు మన్మథావేశముతో గూడినవారు. ఆ బుద్ధిశాలి అట్టి వారిని చూచెను.

20. కొందఱుస్త్రీలు మేనిముసుగులేనివారై బంగారురేఖరంగుగలిగి యుండిరి. కొందఱు కరగినబంగారపు రంగుగలిగియుండిరి. కొందఱు చంద్రుని రంగుగలిగి యుండిరి. కొందఱు భర్తలు దగ్గఱలేక విరహిణులై అందమైన అవయవముల రంగుగలవారై యుండిరి.

21. తరువాత కపివీరుఁడు తమ మనసునకునచ్చిన ప్రియులనుపొంది మంచిసంతోషముతోగూడిన స్త్రీలను (అభిసారికలను) చూచెను. ఇండ్లలో సంతోషముగలిగి మిక్కిలిమనోహరముగానుండిన స్త్రీలను చూచెను.

22. ఆ స్త్రీల చంద్రకాంతిగల ముఖములవరుసలను, వంకరైన ఱెప్పలుగల కన్నులవరుసలను, మెఱుపుతీగల మాలికలవంటి అలంకారముల వరుసలను ఆతఁడు చూచెను.

న త్వేవ సీతాం పరమాభిజాతాం 23
పథి స్థితే రాజకులే ప్రజాతాం,
లతాం ప్రఫుల్లామివ సాధుజాతాం
దదర్శ తన్వీం మనసాభిజాతామ్.

సనాతనే వర్త్మని సన్నివిష్టాం 24
రామేక్షణాం తాం మదనాభివిష్టాం,
భర్తుర్మనశ్శ్రీమదనుప్రవిష్టాం
స్త్రీభ్యో వరాభ్యశ్చ సదావిశిష్టామ్.

ఉష్ణార్దితాం సానుసృతాస్రకంఠీం 25
పురా వరార్హోత్తమ నిష్కకంఠీం,
సుజాతపక్ష్మామభిరక్తకంఠీం
వనే ప్రనృత్తామివ నీలకంఠీమ్.

అవ్యక్తరేఖామివ చన్ద్రరేఖాం 26
పాంసుప్రదిగ్ధామివ హేమరేఖాం,
క్షతప్రరూఢామివ బాణరేఖాం
వాయుప్రభిన్నామివ మేఘరేఖామ్.

సీతామపశ్యన్మనుజేశ్వరస్య 27
రామస్య పత్నీం వదతాం వరస్య,
బభూవ దుఃఖాభిహతశ్చిరస్య
ప్లవంగమో మంద ఇవాచిరస్య.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
భవనవిచయోనామ పంచమస్సర్గః.

23. మిక్కిలి అందమైనది, ధర్మమార్గమందున్న రాజకులమునం దవతరించినది, బాగుగబయలుదేరి వికసించిన లతవలెనుండునది, మనస్సునుండి జన్మించినదియగు సీతనుమాత్ర మాతఁడు చూడలేదు.

24. సీత పురాతనమైన పాతివ్రత్యధర్మమునందు చేరియుండునది, రామునియందు దృష్టిగలిగి మన్మథావేశముతో గూడినది, భర్తమనస్సులోఁ ప్రవేశించియున్నది, శ్రేష్ఠమైనస్త్రీలకంటె విశిష్టయైనది.

25. విరహతాపముచే పీడింపబడినది. కన్నీటితోఁగూడిన కంఠముఁ గలది, రామునితోఁగూడియున్నప్పుడు శ్రేష్ఠమైన కంఠాభరణము గలది, చక్కనిఱెప్పలు గలది, మధురమైన కంఠస్వరముగలిగి, అరణ్యములోఁ నాట్యముచేయు ఆడునెమిలివలె నుండునది.

26. స్పష్టముగ కానరాని చంద్రరేఖవలె నుండునది, దుమ్ముపూసిన బంగారుకణికవలె నుండునది, దెబ్బనుండి మొలచిన బాణరేఖవలె నుండునది. వాయువుచే చెదరగొట్టబడిన మేఘమాలవలె నుండునది.

27. మాటాడువారిలోఁ ఉత్తముఁడగు ఆకపివరుఁడు మనుజాధిపతి యగు శ్రీరాముని ధర్మపత్నియగుసీతను చూడక, హెచ్చుగదుఃఖమునకు వశుఁడై వెంటనే మూఢునివలె నుండెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
భవనవిచయోనామ పంచమఃసర్గః.

---

## షష్ఠస్సర్గః

# రావణ గృహావేక్షణమ్

స నికామం విమానేషు విషణ్ణః కామరూపధృత్, 1
విచచార పునర్లంకాం లాఘవేన సమన్వితః.

ఆససాదాథ లక్ష్మీవాన్ రాక్షసేంద్రనివేశనం, 2
ప్రాకారేణార్కవర్ణేన భాస్వరేణాభిసంవృతమ్.

రక్షితం రాక్షసైర్ఘోరైః సింహైరివ మహద్వనమ్, 3
సమీక్షమాణో భవనం చకాశే కపికుంజరః.

రూప్యకోపహితైశ్చిత్రైస్తోరణైర్హేమభూషితైః, 4
విచిత్రాభిశ్చ కక్ష్యాభిర్ద్వారైశ్చ రుచిరైర్వృతమ్.

గజాస్థితైర్మహామాత్రైః శూరైశ్చ విగతశ్రమైః, 5
ఉపస్థితమసంహార్యైర్హయైస్స్యందనయాయిభిః.

సింహవ్యాఘ్రతనుత్రాణైర్దాంతకాంచనరాజతైః, 6
ఘోషవద్భిర్విచిత్రైశ్చ సదా విచరితం రథైః.

బహురత్నసమాకీర్ణం పరార్థ్యాసనభాజనం, 7
మహారథసమావాసం మహారథమహాసనమ్.

దృశ్యైశ్చ పరమోదారైస్తైస్తైశ్చ మృగపక్షిభిః, 8
విచిత్రైర్బహుసాహస్రైః పరిపూర్ణం సమంతతః.

# షష్ఠః సర్గః

# రావణగృహావేక్షణమ్

1. కామరూపముగల హనుమంతుఁడు రాక్షసభవనములలో సీతను కాంచక, దుఃఖించినవాఁడై, వేగముతోఁగూడి, మఱల లంకాపట్టణమున తిరుగుటకు మొదలుపెట్టెను.

2. తరువాత లక్ష్మీసంపన్నుఁడైన హనుమంతుఁడు రాక్షసరాజయిన రావణుని నివాసభవనమును ప్రవేశించెను. ఆ భవనము సూర్యనిరంగుతో ప్రకాశించు ప్రాకారముతో చుట్టుకొనియుండెను.

3. సింహములచే మహారణ్యమువలె ఘోరరాక్షసులచే రక్షింపఁబడుచున్న ఆ భవనమును చూచుచు కపివర్యుఁడు ప్రకాశించెను.

4. బంగారపు నీ రానినవియు బంగారముతో అలంకరింపబడినవి అగు చిత్రములయిన తోరణములతోను, విచిత్రములయిన ప్రాకారములతోను, అందమైనద్వారములతోను కూడియుండెను.

5. గజముల నధిష్ఠించిన ప్రధానపురుషులతోను, అలసటలేని శూరులతోను, నశింపజేయుటకువీలులేని రథములను లాగు గుఱ్ఱములతోను, కూడియుండెను.

6. సింహముల, పెద్దపులుల చర్మములు కప్పినవి, దంతములతోను బంగారముతోను వెండితోను తయారైనవి, ధ్వనిగలవి, విచిత్రమైనవి అగు రథము లెప్పుడు తిరుగుచుండెను.

7. ఆ భవన మనేకరత్నములు నాటబడియున్నది. శ్రేష్ఠమయిన ఆసనములు, పాత్రలు గలది. మహారథులకు చక్కని నివాసస్థానమయినది. గొప్ప గొప్ప రథముల పెద్దధ్వనికలది.

8. చూడఁదగినవి, మిక్కిలిపెద్దవి. విచిత్రమైనవి అగు అనేకసహస్రములు (వేలు) మృగములతో, పక్షులతో అంతట నిండియుండెను.

వినీతై రంతపాలైశ్చ రక్షోభిశ్చ సురక్షితం, 9
ముఖ్యాభిశ్చ వరస్త్రీభిః పరిపూర్ణం సమంతతః.

ముదితప్రమదారత్నం రాక్షసేంద్రనివేశనం,
వరాభరణసంహ్రాదైస్సముద్రస్వననిస్స్వనమ్.

తద్రాజగుణసంపన్నం ముఖ్యైశ్చవరచందనైః, 11
మహాజనై స్సమాకీర్ణం సింహైరివ మహద్వనమ్.

భేరీమృదంగాభిరుతం శంఖఘోషవినాదితం, 12
నిత్యార్చితం పర్వహుతం పూజితం రాక్షసైస్సదా.

సముద్రమివ గంభీరం సముద్రమివ నిస్స్వనం, 13
మహాత్మనో మహద్వేశ్మ మహారత్నపరిచ్ఛదమ్.
మహారత్నసమాకీర్ణం దదర్శ స మహాకపిః,

విరాజమానం వపుషా గజాశ్వరథసంకులమ్. 14
లంకాభరణమిత్యేవ సోఽమన్యత మహాకపిః,

చచార హనుమాం స్తత్ర రావణస్యసమీపతః. 15

గృహాద్గృహం రాక్షసానాముద్యానాని చ వానరః, 16
వీక్షమాణో హ్యసంత్రస్తః ప్రాసాదాంశ్చ చచార సః.

అవప్లుత్య మహావేగః ప్రహస్తస్య నివేశనం, 17
తతోఽన్యత్పుప్లువే వేశ్మ మహాపార్శ్వస్య వీర్యవాన్

9. శిక్షితులై బాహ్యభాగరక్షకులయిన రాక్షసులచే చక్కగరక్షింపబడుచుండెను. ప్రధానులయిన ఉత్తమస్త్రీలతో నంతట నిండియుండెను.

10. సంతోషించియున్న స్త్రీరత్నములుగలది. రాక్షసోత్తములకు నివాసమైనది. మంచిమంచి ఆభరణముల చప్పుళ్ళచే సముద్రధ్వనివలె ధ్వనించునది.

11. ఆ భవనము రాజలాంఛనములైన ఛత్రచామరాదులతోను, ముఖ్యమయిన మంచిగందములతోను కూడియుండెను. మహాజనులతోనిండి, సింహములతోనిండిన మహారణ్యమువలె నుండెను.

12. భేరీల మద్దెళ్ళ చప్పుడుతోనిండినది, శంఖధ్వనిచే ప్రతిధ్వనించునది, రాక్షసులు నిత్యము ఆభవనమును అర్చించుచు పర్వములందు హోమము చేయుచు పూజించుచుందురు.

13. సముద్రమువలె గంభీరమయినది, సముద్రమువలె ధ్వనిచేయునది, మహారత్నములచే అలంకరింపఁబడినది, గొప్పగొప్ప రత్నములతో నిండినది, అగు మహాత్ముఁడైనరావణుని మహాగృహమును ఆ మహాకపి చూచెను.

14. ఆకారముతో విరాజిల్లునది, గజములతో, అశ్వములతో, రథములతో నిండినది అగు ఆ భవనము లంకాపట్టణమున కలంకారమని మహావానరము తలచెను.

15. ఆ భవనమునందు రావణునిదగ్గఱనే హనుమంతుఁడు తిరిగెను.

16. రాక్షసులగృహములను, ఉద్యానవనములను, భవనములను నిర్భయముగ చూచుచు, అతఁడొక యింటినుండి మఱియొక యింటికి తిరుగుచుండెను.

17. హనుమంతుఁడు మహావేగముతో ప్రహస్తుని నివాసముపైనురికెను. తరువాత పరాక్రమవంతుఁడైన మహాపార్శ్వుని యింటిపై నురికెను.

అథ మేఘప్రతీకాశం కుంభకర్ణనివేశనం 18
విభీషణస్య చ తథా పుప్లువే స మహాకపిః.

మహోదరస్య చ గృహం విరూపాక్షస్య చైవ హి, 19
విద్యుజ్జిహ్వస్య భవనం విద్యున్మాలే స్తథైవ చ.
వజ్రదంష్ట్రస్య చ తథా పుప్లువే స మహాకపిః,

శుకస్య చ మహావేగః సారణస్య చ ధీమతః. 20
తథా చేంద్రజితో వేశ్మ జగామ హరియూథపః,

జంబుమాలేస్సుమాలేశ్చ జగామ భవనంతతః. 21

రశ్మికేతోశ్చ భవనం సూర్యశత్రో స్తథైవ చ, 22
వజ్రకాయస్య చ తథా పుప్లువే స మహాకపిః.

ధూమ్రాక్షస్య చ సంపాతే ర్భవనం మారుతాత్మజః, 23
విద్యుద్రూపస్య భీమస్య ఘనస్య విఘనస్య చ.

శుకనాసస్య వక్రస్య శఠస్య వికటస్య చ, 24
హ్రస్వకర్ణస్య దంష్ట్రస్య రోమశస్య చ రక్షసః.

యుద్ధోన్మత్తస్య మత్తస్య ధ్వజగ్రీవస్య రక్షసః, 25
విద్యుజ్జిహ్వేంద్రజిహ్వానాం తథా హస్తిముఖస్య చ.

కరాళస్య పిశాచస్య శోణితాక్షస్య చైవ హి, 26
క్రమమాణః క్రమేణైవ హనుమాన్మారుతాత్మజః.

తేషు తేషు మహార్హేషు భవనేషు మహాయశాః, 27
తేషామృద్ధిమతామృద్ధిం దదర్శ స మహాకపిః.

18. పిన్ముట మేఘమువంటి కుంభకర్ణగృహముమీఁద, అటులనే విభీషణుని గృహముమీఁదను ఆ మహాకపి దుమికెను.

19. మహోదరుని గృహముమీఁద, విరూపాక్షుని యింటిమీఁద, విద్యుజ్జిహ్వుని భవనముమీఁద, అటులనే విద్యున్మాలి గృహముమీఁద, వజ్రదంష్ట్రుని భవనముమీఁద దుమికెను.

20. వానరసేనాధిపతియైన హనుమంతుఁడు మహావేగముతో బుద్ధిమంతులయిన శుకసారణులగృహములమీఁదికి, ఇంద్రజిత్తు గృహముమీఁదికి, దుమికెను.

21. తరువాత జంబుమాలి, సుమాలి యనువారి యిండ్లకు పోయెను.

22. రశ్మికేతువు భవనమునకు, సూర్యశత్రువు భవనమునకు, అటులనే వజ్రకాయుని భవనమునకు అతఁడు దుమికెను.

23. వాయుసుతుఁడు, ధూమ్రాక్షుని, సంపాతియనువాని, విద్యుద్రూపుని, భీముని, ఘనుని, విఘనుని గృహములకు దుమికెను.

24. శుకనాసుని (చిలుకముక్కువాని) వక్రుని (వంకరవాని) శఠుని, వికటుని, హ్రస్వకర్ణుని (చిన్నచెవులుగలవాని), దంష్ట్రుని (కోరలుగలవాని), రోమశుని (రోమములుగలవాని) గృహములకు పోయెను.

25, 26, 27. యుద్ధోన్మత్తుఁడనువాని, మత్తుని, ధ్వజగ్రీవుఁడను రాక్షసుని (జండావంటి కంఠముగలవాని), విద్యుజ్జిహ్వుని, ఇంద్రజిహ్వుని, హస్తిముఖుని (ఏనుగుముఖమువంటిముఖముగలవాని), కరాలుని, పిశాచుని, శోణితాక్షుని (రక్తపుకన్నులుగలవాని), గృహములను క్రమముగా దాటుచు హనుమంతుఁడు, గొప్ప విలువగలిగిన భవనములలో సర్వసమృద్ధులుగల వారి వారి యభివృద్ధిని చూచెను.

సర్వేషాం సమతిక్రమ్య భవనాని సమంతతః, 28
ఆససాదాథ లక్ష్మీవా న్రాక్షసేంద్ర నివేశనమ్.

రావణస్యోపశాయినో్య దదర్శ హర్యూథపః, 29
విచరన్హరిశార్దూలో రాక్షసీర్వికృతేక్షణాః.
శూలముద్గరహస్తాశ్చ శక్తితోమరధారిణీః,

దదర్శ వివిధాన్ గుల్మాన్ తస్య రక్షపతేర్గృహే. 30

రాక్షసాంశ్చ మహాకాయా న్నానాప్రహరణోద్యతాన్, 31
రక్తాన్ శ్వేతాన్ స్థితాంశ్చాపి హరితాంశ్చ మహాగజాన్.
కులీనాన్ రూపసంపన్నాన్ గజాన్పరగజారుజాన్, 32
నిష్ఠితాన్ గజశిక్షాయా మైరావతసమాన్యుధి.
నిహంతౄన్పరసైన్యానాం గృహే తస్మిన్ దదర్శ సః,

క్షరతశ్చ యథా మేఘాన్ స్రవతశ్చ యథా గిరీన్. 33
మేఘస్తనితనిర్ఘోషాన్ దుర్ధర్షాన్ సమరే పరైః,

సహస్రం వాహినీస్తత్ర జాంబూనదపరిష్కృతాః. 34
దదర్శ రాక్షసేంద్రస్య రావణస్య నివేశనే.

శిబికా వివిధాకారా స్స కపిర్మారుతాత్మజః, 35
హేమజాలపరిచ్ఛన్నా స్తరుణాదిత్యవర్చసః,

లతాగృహాణి చిత్రాణి చిత్రశాలాగృహాణి చ 36
క్రీడాగృహాణి చాన్యాని దారుపర్వతకానపి,
కామస్య గృహాకం రమ్యం దివాగృహాకమేవ చ. 37
దదర్శ రాక్షసేంద్రస్య రావణస్య నివేశనే,

28. అంతటను ఉన్న రాక్షసు లందఱి భవనములను దాటినవెనుక, లక్ష్మీసంపన్నుఁడైన హనుమంతుఁడు రాక్షసాధిపతి గృహమును జేరెను.

29. వానరసేనాధిపతి రావణుని సమీపమున పరుండిన స్త్రీలను చూచెను. వారు వికృతమైనకన్నులు గలిగి, శూలములు, ముద్గరములు, శక్తులు, తోమరములు దాల్చియుండిరి.

30. ఆ రాక్షసాధిపతి గృహమునందు వివిధములయిన సైన్యములను అతఁడు చూచెను.

31, 32. పెద్దశరీరములు గలిగి వివిధములయిన ఆయుధములతో సంసిద్ధులయిన రాక్షసులను చూచెను. ఎఱ్ఱనివి, తెల్లనివి, నల్లనివి, ఆకుపచ్చనివి అయిన మహాగజములను చూచెను. మంచిజాతిలో పుట్టినవి, మంచి రూపము గలవి, ఇతరుల యేనుఁగులను పీడించునవి, గజశిక్షలో ఆరితేరినవి, యుద్ధమునందు ఐరావతముతో సమానమైనవి అగు గజముల నా రావణ భవనమునం దాతఁడు చూచెను.

33. ఆయేనుఁగులు వర్షించుచున్న మేఘములవలెను, సెలయేళ్ళు ప్రవహించుచున్న పర్వతములవలె నుండెను. మేఘముల ఉరుమువంటి ఘీంకార ములు గలిగి, యుద్ధమునం దితరులచే కదల్పరానివిగా నుండెను.

34. రాక్షసరాజయిన రావణుని గృహమునందు సువర్ణాలంకార ములచే అలంకరింపబడిన వేలకొలదిసైన్యములను చూచెను.

35. బంగారుజాలరులు కప్పి, లేతసూర్యునిరంగుగల పాలకీలు వివిధ మయిన ఆకారములుగలవి ఆ వాయుసుతునకు కానవచ్చెను.

36. 37. చిత్రములయిన పొదరిళ్లు, చిత్రములయిన ఆ కుటీరములు, ఇతరమయిన క్రీడాగృహములు, కఱ్ఱలతో నిర్మించిన విహారపర్వతములు, అందమయిన మన్మథగృహము, పగటివేళ వినోదమునిచ్చు గృహము ఆ రావణునిగృహమునందు గలవు. వానిని చూచెను.

సమందరగిరిప్రఖ్యం మయూరస్థానసంకులమ్. 38
ధ్వజయష్టిభిరాకీర్ణం దదర్శ భవనోత్తమం,

అనేకరత్నసంకీర్ణం నిధిజాలసమావృతం. 39
ధీరనిష్ఠితకర్మాంతం గృహం భూతపతేరివ,

అర్చిర్భిశ్చాపి రత్నానాం తేజసా రావణస్య చ. 40
విరరాజాథ తద్వేశ్మ రశ్మిమానివ రశ్మిభిః,

జాంబూనద మయాన్యేవ శయనాన్యాసనాని చ. 41
భాజనాని చ శుభ్రాణి దదర్శ హరియూథపః,

మధ్వాసవకృతక్లేదం మణిభాజనసంకులమ్. 42
మనోరమ మసంబాధం కుబేరభవనం యథా,

నూపురాణాం చ ఘోషేణ కాంచీనాం నినదేన చ. 43
మృదంగతలఘోషైశ్చ ఘోషవద్భిర్వినాదితం,

ప్రాసాదసంఘాతయుతం స్త్రీరత్నశతసంకులం, 44
సువ్యూఢకక్ష్యం హనుమాన్ప్రవివేశ మహాగృహమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే, ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణ గృహావేక్షణం నామ షష్ఠః సర్గః.

38. అతఁడు మందరపర్వతముతో సమానమైనది, నెమిళ్ళగూళ్ళతో నిండినది, జండాకొయ్యలతో గూడినదిఅగు మంచిభవనమును చూచెను.

39. ఆ భవనము అనేక రత్నములతో నిండియుండెను. నిధుల సమూహముతో చుట్టుకొనియుండెను. ధీరులు నిష్ఠతో బలికర్మలు పూర్తిచేసి నిర్మించిన భూతపతిగృహమువలె నుండెను.

40. రత్నముల కాంతులతో రావణుని తేజస్సుతో, గూడియున్న ఆ భవనము కిరణములతోగూడిన సూర్యునివలె విరాజిల్లుచుండెను.

41. ఆ వానరసేనాధిపతి బంగారపుమంచములు, పీటలు, పరిశుభ్రమయిన పాత్రలు చూచెను.

42. ఆ భవనము కుబేరునిభవనమువలె తేనెలతో, ఆసవముతో (మద్యముతో) తడిసియుండెను. మాణిక్యపుపాత్రలు కలిగి, మనోహరమై తొడత్రొక్కిడి లేకయుండెను.

43. అందెల చప్పుడుచేతను, మొలనూళ్ళ ధ్వనిచేతను, మద్దెళ్ళ చప్పుళ్ళతోను ఆ భవనము ప్రతిధ్వనించుచుండెను.

44. మేడల గుంపుతోగూడినది, వందలకొలది ఉత్తమస్త్రీలతో నిండినది, విశాలమైన, ముంగిలి వాకిళ్లు గలది అగు ఆ మహాగృహమును హనుమంతుఁడు ప్రవేశించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణ గృహావేక్షణం నామ షష్ఠః సర్గః

---

## స ప్త మ స్స ర్గః.

# పు ష్ప క ద ర్శ న మ్

స వేశ్మజాలం బలవాన్ దదర్శ 1
వ్యాసక్తవైడూర్యసువర్ణజాలం,
యథా మహత్ప్రావృషి మేఘజాలం
విద్యుత్పినద్ధం సవిహంగజాలమ్.

నివేశనానాం వివిధాశ్చ శాలాః 2
ప్రధానశంఖాయుధ చాపశాలాః,
మనోహరాశ్చాపి పునర్విశాలాః
దదర్శ వేశ్మాద్రిషు చంద్రశాలాః.

గృహాణి నానా వసురాజితాని 3
దేవాసురైశ్చాపి సుపూజితాని,
సర్వైశ్చ దోషైః పరివర్జితాని
కపి ర్దదర్శ స్వబలార్జితాని.

తాని ప్రయత్నాభి సమాహితాని 4
మయేన సాక్షాదివ నిర్మితాని,
మహీతలే సర్వగుణోత్తరాణి
దదర్శలంకాధిపతేర్గృహాణి.

తతో దదర్శోచ్ఛ్రిత మేఘరూపం 5
మనోహరం కాంచనచారురూపం,
రక్షోధిపస్యాత్మబలానురూపం
గృహోత్తమం హ్యప్రతిరూపరూపం.

# సప్తమః సర్గః

# పుష్పకదర్శనమ్

1. బలవంతుఁడైన హనుమంతుఁడు వైడూర్యమణులు బంగారము కూర్చిన భవనముల గుంపును చూచెను. అది మెఱుపులతోఁగూడి, పక్షుల గుంపులుగల వర్షాకాలమేఘమాలవలె కాన్పించెను.

2. ఆ గృహములకు సంబంధించి, ముఖ్యమయిన శంఖములతో ఆయుధములమతో, ధనుస్సులతో నొప్పుచున్న వివిధములయినశాలలను చూచెను. మఱియు ప్రాసాదములను, పర్వతములందు మనోహరములు, విశాలములు అగు శిరోగృహములను చూచెను.

3. వివిధములయిన ధనములతో ప్రకాశించునవి, దేవతలు, రాక్షసులు కూడ పూజించునవి, ఏవిధమయిన దోషములు లేనివి, తన బలముచే సంపాదించుకొనినవి అగు గృహములను ఆ వానరము చూచెను.

4. ఆ గృహములు ప్రయత్నపూర్వకముగ అంతటకూర్పబడినవి. మయుఁడు తానే నిర్మించినట్లున్నవి. భూతలమునందలి సకల గుణములతో నొప్పియున్నవి. అట్టిరావణగృహముల నాతఁడు చూచెను.

5. గృహములను చూచినతరువాత రాక్షసాధిపతిబలమునకు సరిపడిన ఉత్తమగృహమును చూచెను. అది పెద్దమేఘమువలె మనోహరముగానుండెను. బంగారపురంగుగలిగి యుండెను. సాటిలేనిఅందము గలిగియుండెను.

మహీతలే స్వర్గమివ ప్రకీర్ణం 6
శ్రియా జ్వలంతం బహురత్నకీర్ణం,
నానాతరూణాం కుసుమావకీర్ణం
గిరే రివాగ్రం రజసావకీర్ణమ్.

నారీప్రవేకై రివ దీప్యమానం 7
తటిద్భిరంభోదవదర్చ్యమానం,
హంసప్రవేకై రివ వాహ్యమానం
శ్రియా యుతం ఖే సుకృతాం విమానమ్.

యథా నగాగ్రం బహుధాతుచిత్రం 8
యథా నభశ్చ గ్రహచంద్రచిత్రం,
దదర్శ యుక్తీకృతమేఘచిత్రం
విమానరత్నం బహురత్నచిత్రం.

మహీకృతా పర్వతరాజిపూర్ణా 9
శైలాః కృతా వృక్షవితానపూర్ణాః,
వృక్షాః కృతాః పుష్పవితానపూర్ణాః
పుష్పంకృతం కేసర పత్రపూర్ణమ్.

కృతాని వేశ్మానిచ పాండరాణి 10
తథా సుపుష్పాణ్యపి పుష్కరాణి,
పునశ్చ పద్మాని సకేసరాణి
ధన్యాని చిత్రాణి తథా వనాని.

6. ఆ గృహము భూలోకమున కవతరించిన స్వర్గమువలె నుండెను. అనేకరత్నములు పొదుగబడి శోభతో వెలుగుచుండెను. బహువిధములయిన వృక్షముల పూవులతోనిండి పుప్పొడితోనిండిన పర్వతశిఖరమువలె నుండెను.

7. ఉత్తమస్త్రీలతో వెలుగుచు మెఱుపులతో అందగించు మేఘము వలె నుండెను. ఉత్తమమైన హంసలు మోయుచున్నట్టులుండెను. ఆకాశ మందున్న పుణ్యాత్ముల విమానము (దేవగృహము) వలె శోభించుచుండెను.

8. అనేకరత్నములతో చిత్రమయిన ఆ విమానశ్రేష్ఠము, అనేక విధములయిన రంగులధాళ్ళతో చిత్రమైన పర్వతశిఖరమువలె, గ్రహములతో చంద్రునితోఁగూడి చిత్రమైన ఆకాశమువలె, కూర్పబడిన చిత్రమయిన మేఘముల సమూహమువలె కాన్పించెను.

9. అచటి భూమి పర్వతముల వరుసతోనిండింపబడినది. పర్వతములు వృక్షములగుంపుతో నిండింపబడినవి. వృక్షములు పుష్పసమూహముతో నిండింపబడినవి. పూవులు కేసరములతో, దళములతో నిండింపబడినవి.

10. భవనములు తెల్లగాచేయబడినవి. సరస్సులు మంచిపూవులు గలిగి యున్నవి. పద్మములు కేసరములుగలిగి యున్నవి. మఱియు వనములు చిత్రములు, ధన్యములునైయున్నవి.

పుష్పాహ్వయం నామ విరాజమానం 11
రత్నప్రభాభిశ్చ విఘూర్ణమానం,
వేశ్మోత్తమానామపి చోచ్చమానం
మహాకపిస్తత్ర మహావిమానమ్.

కృతాశ్చ వైదూర్యమయా విహంగా 12
రూప్యప్రవాలైశ్చ యథా విహంగాః,
చిత్రాశ్చ నానావసుభిర్భుజంగా
జాత్యానురూపా స్తురగాశ్శుభాంగాః.

ప్రవాళజాంబూనదపుష్పపక్షా 13
స్సలీలమావర్జితజిహ్మపక్షాః,
కామస్య సాక్షాదివ భాంతి పక్షాః
కృతా విహంగా స్సుముఖా స్సుపక్షాః.

నియుజ్యమానాస్తు గజా స్సుహస్తా 14
స్సకేసరాశ్చోత్పలపత్త్రహస్తాః,
బభూవ దేవీ చ కృతా సుహస్తా
లక్ష్మీస్తథా పద్మిని పద్మహస్తా.

ఇతీవ తద్గృహ మభిగమ్య శోభనం 15
స విస్మయో నగమివ చారు శోభనం,
పునశ్చ తత్పరమసుగంధి సుందరం
హిమాత్యయే నగమివ చారు కందరం.

11. పుష్పమను పేరుతో ప్రకాశించునది, రత్నకాంతులతో తిరుగుచున్నది, ఉత్తమభవనములన్నిటికంటె ఎత్తయినది అగు గొప్ప విమానమును మహాకపి అచటచూచెను.

12. వైదూర్యమణిమయమైన పక్షులు నిర్మింపబడినవి. వెండి, బంగారము, పవడములు వీనితో పక్షులవలె నిర్మితములైనవి. వివిధములయిన ధనములతో సర్పములు, అందమయిన అవయవములుంగలిగి జాత్యశ్వములవంటి గుఱ్ఱములు నిర్మింపబడినవి.

13. పవడపు బంగారపుపూవులుచెక్కిన ఱెక్కలుగలవి, విలాసముగా వంచబడి వంకరైన ఱెక్కలుగలవి అగు మంచిముఖములు, మంచిఱెక్కలుగల పక్షులు ప్రత్యక్షముగ మన్మథునిపక్షములోనివానివలె ప్రకాశించినవి.

14. మంచి తుండములుంగలిగి కేసరములుంగల కలువరేకులతో నిండిన తుండములుగలవై తమంతటతాము పనిచేయు గజములు చిత్రింపబడినవి. మంచిహస్తములుగల లక్ష్మీదేవియు, పద్మాకరమునందు పద్మము చేతదాల్చిన లక్ష్మియు నిర్మింపబడినవి.

15. అందమై, మంగళకరమైన పర్వతమువలెనుండిన శుభప్రదమైన ఆ గృహమునుజేరి హనుమంతుఁ డాశ్చర్యపడెను. ఆగృహము వసంతకాలమున అందమైన చఱియలుగల పర్వతమువలె మంచిపరిమళముగలిగి సుందరముగానుండెను.

తత స్స తాం పర మభిపత్య పూజితాం 16
చరన్ పురీం దశముఖబాహుపాలితాం,
అదృశ్యతాం జనకసుతాం సుపూజితాం
సుదుఃఖితః పతిగుణవేగనిర్జితామ్.

తత స్తథా బహువిధ భావితాత్మనః 17
కృతాత్మనో జనకసుతాం సువర్త్మనః,
అపశ్యతోఽభవదతిదుఃఖితం మన
స్సుచక్షుషః ప్రవిచరతో మహాత్మనః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
పుష్పక దర్శనం నామ సప్తమః సర్గః

16. ఆతఁడు, రావణబాహువులచే రక్షింపఁబడుచు పూజింపబడుచున్న లంకాపురిని సమీపించి తిరుగుచు, అందరిచే పూజింపబడునది, భర్తకుగల సద్గుణముల వేగముచే వశీకృతయైన జానకీదేవిని కాంచక మిక్కిలిదుఃఖము గలవాఁడాయెను.

17. తరువాత సీతాదేవి కానరానందులకు మహాత్ముఁడయినహనుమంతుని మనస్సు మిక్కిలి దుఃఖించెను. ఆతఁడు మనస్సులో పరిపరివిధముల భావించువాఁడు, బుద్ధిసూక్ష్మతగలవాఁడు, మంచిమార్గమునపోవువాఁడు, మంచిచూపు గలవాఁడును.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
పుష్పక దర్శనం నామ సప్తమః సర్గః

# అ ష్ట మ స్స ర్గః

## పుష్పకాను వర్ణనమ్

స తస్య మధ్యే భవనస్య సంస్థితం 1
మహద్విమానం బహురత్నచిత్రితం,
ప్రతప్తజాంబూనదజాల కృత్రిమం
దదర్శ వీరః పవనాత్మజః కపిః.

తదప్రమేయా ప్రతికారకృత్రిమం 2
కృతం స్వయం సాధ్వితి విశ్వకర్మణా,
దివం గతం వాయుపథే ప్రతిష్ఠితం
వ్యరాజదాదిత్యపథస్య లక్ష్మవత్.

న తత్ర కించి న్న కృతం ప్రయత్నతో 3
న తత్ర కించి న్న మహార్ఘ రత్నవత్,
న తే విశేషా నియతా స్సురేష్వపి
న తత్ర కించి న్న మహావిశేషవత్.

తపస్సమాధానపరాక్రమార్జితం 4
మనస్సమాధానవిచారచారిణం,
అనేకసంస్థానవిశేషనిర్మితం
తత స్తత స్తుల్య విశేషదర్శనమ్.

## అ ష్ట మః స ర్గః

# పుష్పకాను వర్ణనమ్

1. వీరుఁడయిన వాయుసుతుఁడు, ఆ భవనమునకు నడుమనుండినది, అనేక రత్నములచే చిత్రింపబడినది, కరగబోసిన బంగారముచే తయారయిన గవాక్షములతో శోభించునదియగు గొప్పవిమానమును చూచెను.

2. అది ఇట్టిదని చెప్పరాని ప్రతిమాదులచే శోభించునది. విశ్వకర్మ బాగనుకొని నిర్మించినది. ఆకాశమునకు పోవునది. వాయుమార్గమున నిలుచునది. సూర్యుని మార్గమునకు చిహ్నమువలె ప్రకాశించునది.

3. దానిలో ప్రయత్నపూర్వకముగ చేయనిదేదియులేదు. పెద్దవిలువ గల రత్నములులేని దేదియులేదు. దేవతల భవనములలోగూడ ఆ విశేషములు తిన్నగాలేవు. పెద్దవిశేషములేనిదేదియు అచటలేదు.

4. తపస్సునందలి ఏకాగ్రతయొక్క పరాక్రమముచే అది సంపాదిత మైనది. మనస్సునకునచ్చిన ఆలోచనకు తగునట్లు సంచరించునది. అనేకమయిన ఆకారవిశేషములచే నిర్మితమైనది. అచ్చటచ్చట సమానమైన విశేషములు గానవచ్చునది.

మన స్సమాధాయ తు శీఘ్రగామినం 5
దురావరం మారుతతుల్యగామినం,
మహాత్మనాం పుణ్యకృతాం మహర్ధినాం
యశస్వినా మగ్ర్య ముదామివాలయమ్.

విశేషమాలంబ్య విశేషసంస్థితం 6
విచిత్రకూటం బహుకూటమండితం,
మనోఽభిరామం శరదిందు నిర్మలం
విచిత్రకూటం శిఖరం గిరేర్యథా.

వహంతి యం కుండలశోభితాననా 7
మహాశనా వ్యోమచరా నిశాచరాః,
వివృత్త విధ్వస్త విశాలలోచనా
మహాజవా భూతగణాస్సహస్రశః.

వసంతపుష్పోత్కరచారుదర్శనం 8
వసంతమాసాదపి కాంతదర్శనం,
స పుష్పకం తత్ర విమాన ముత్తమం
దదర్శ తద్వానరవీరసత్తమః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
పుష్పకవర్ణనం నామ అష్టమః సర్గః

5. ప్రభు చిత్తమునకు నచ్చునట్లు తొందరగపోవునది. పాపాత్ములకు పొందరానిది. వాయువుతో సమానముగా నడుచునది. మహాత్ములు, పుణ్యము చేసినవారు, గొప్ప సంపదగలవారు, కీర్తిగలవారు, పెద్దసంతోషము గలవారు అగుదేవతల విమలగృహమువలె నుండునది.

6. విశేషమునుబట్టి విశేషముగానుండునది. విచిత్రమయిన శిఖరములు గలది. అనేకశిఖరములచే అలంకరింపబడినది. మనస్సునకు తుష్టిగలిగించునది. శరత్కాలచంద్రునివలె నిర్మలమైనది. విచిత్రమైన చిన్నచిన్న శిఖరములుగల పెద్దగిరిశిఖరమువలె నుండినది.

7. ఆవిమానము కుండలములచే శోభించు ముఖములుగలవారు, విశేషముగ భుజించువారు, ఆకాశమందుతిరుగువారు అగు రాక్షసులు, తిరుగుడుపడిన, వంగిన, పెద్ద కన్నులుగలవారు, గొప్పవేగముగలవారునగు వేలకొలది పిశాచములును రక్షించునట్టిది.

8. వసంతవేళయందలి పుష్పసమూహమువలె అందముగా కనిపించు నది, వసంతమాసముకంటె మనోహరముగా కనిపించునదియగు పుష్పకమను నట్టి ఉత్తమవిమానమును ఆ వానరవీరశ్రేష్ఠుడు చూచెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
పుష్పకవర్ణనం నామ అష్టమః సర్గః

## నవమస్సర్గః

# సంకులాంతఃపురమ్

తస్యాలయవరిష్ఠస్య మధ్యే విపులమాయతం 1
దదర్శ భవనశ్రేష్ఠం హనుమాన్మారుతాత్మజః.

అర్ధయోజనవిస్తీర్ణ మాయతం యోజనం హి తత్, 2
భవనం రాక్షసేంద్రస్య బహుప్రాసాదసంకులమ్.

మార్గమాణస్తు వైదేహీం సీతా మాయతలోచనాం, 3
సర్వతః పరిచక్రామ హనుమా నరిసూదనః.

ఉత్తమం రాక్షసావాసం హనుమా నవలోకయన్, 4
ఆససాదాథ లక్ష్మీవాన్ రాక్షసేంద్రనివేశనమ్.

చతుర్విషాణై ర్ద్విరదై స్త్రివిషాణై స్తథైవ చ, 5
పరిక్షిప్త మసంబాధం రక్ష్యమాణ ముదాయుధైః.

రాక్షసీభిశ్చ పత్నీభీ రావణస్య నివేశనం, 6
ఆహృతాభి శ్చ విక్రమ్య రాజకన్యాభిరావృతమ్.

త న్నక్రమకరాకీర్ణం తిమింగిల ఝషాకులం, 7
వాయువేగసమాధూతం పన్నగై రివ సాగరమ్.

యా హి వైశ్రవణే లక్ష్మీ ర్యాచేంద్రే హరివాహనే, 8
సా రావణగృహే సర్వా నిత్యమే వానపాయినీ.

యా చ రాజ్ఞః కుబేరస్య యమస్య వరుణస్య చ, 9
తాదృశీ తద్విశిష్టా వా ఋద్ధీ రక్షోగృహేష్విహ.

## నవమః సర్గః

# సంకులాంతఃపురమ్

1. ఆ ఉత్తమభవనము మధ్యను, విశాలము, పొడవైనది అగు మంచి భవనమును వాయుపుత్రుఁడు హనుమంతుఁడు చూచెను.

2. ఆ రాక్షసరాజు భవనము, ఆమడలో సగము వెడల్పు, ఆమడ పొడుగు గలిగి పెక్కు మేడలతో కూడియుండెను.

3. శత్రువులను నశింపజేయు హనుమంతుఁడు, విశాలనేత్రయైన సీతాదేవిని వెదకుచు ఆ భవనమునంతను చుట్టివచ్చెను.

4. ఉత్తమమైన రాక్షసభవనమును హనుమంతుఁడు పరికించుచు, క్రమముగ రాక్షసరాజు నివసించుచోటును సమీపించెను.

5. ఆ నివాసస్థానమును నాలుగుదంతములుగల ఏనుఁగులు, మూఁడు దంతములు గల ఏనుఁగులు చుట్టువారి యుండెను. ఆయుధములుగల జనులు దానికి బాధలేకుండ రక్షించుచుండిరి.

6. రావణనివాసము భార్యలయిన రాక్షసస్త్రీలతోను, పరాక్రమము చూపించి తీసికొనిరాబడిన రాజకన్యలతోను నిండియుండెను.

7. ఆ భవనము మొసళ్లతో గూడి, తిమింగిలములతో, చేపలతో నిండి, పాములతో వాయువేగముచే చెదరగొట్టబడిన సముద్రమువలె నుండెను.

8. కుబేరునకు గల సంపదయు, దేవేంద్రునకుగల సంపదయు కలసి, రావణగృహమునం దెల్లప్పుడు ఎడబాయకుండెను.

9. రాజైన కుబేరునకు, యమునకు, వరుణునకు ఏసమృద్ధిగలదో, అట్టిది, లేక అంతకంటె హెచ్చగు సమృద్ధి రావణగృహములం దుండెను.

MEMORIA
V.R.NARL
D P R I.

తస్య హర్మ్యస్య మధ్యస్థం వేశ్మ చాన్యత్సునిర్మితం, 10
బహునిర్యూహసంకీర్ణం దదర్శ పవనాత్మజః.

బ్రహ్మణోఽర్థే కృతం దివ్యం దివి యద్విశ్వకర్మణా, 11
విమానం పుష్పకం నామ సర్వరత్నవిభూషితమ్.

పరేణ తపసా లేభే యత్కుబేరః పితామహాత్, 12
కుబేర మోజసా జిత్వా లేభే తద్రాక్షసేశ్వరః.

ఈహామృగసమాయుక్తైః కార్తస్వరహిరణ్మయైః, 13
సుకృతై రాచితం స్తంభైః ప్రదీప్తమివ చ శ్రియా.

మేరుమందరసంకాశై రాలిఖద్భిరివాంబరం, 14
కూటాగారై శ్శుభాకారై స్సర్వత స్సమలంకృతమ్.

జ్వలనార్కప్రతీకాశం సుకృతం విశ్వకర్మణా, 15
హేమసోపానసంయుక్తం చారు ప్రవరవేదికమ్.

జాలవాతాయనై ర్యుక్తం కాంచనై స్స్ఫాటికై రపి, 16
ఇంద్రనీల మహానీల మణి ప్రవరవేదికమ్.

విద్రుమేణ విచిత్రేణ మణిభిశ్చ మహాధనైః, 17
నిస్తులాభిశ్చ ముక్తాభి స్తలేనాభివిరాజితమ్.

చందనేన చ రక్తేన తపనీయ నిభేన చ, 18
సుపుణ్యగంధినా యుక్త మాదిత్యతరుణోపమమ్.

విమానం పుష్పకం దివ్య మారురోహ మహాకపిః.

10. ఆ భవనమునకు నడుమ చక్కగ నిర్మితమైన మఱియొక గృహమును చూచెను. అది అనేకమయిన మత్తవారణములతో నిండి యుండెను.

11, 12. అంతరిక్షమునందు విశ్వకర్మ బ్రహ్మదేవునికొఱకు సమస్త రత్నాలంకృతమైన పుష్పకమను విమానమును నిర్మించెను. కుబేరుడు గొప్ప తపస్సుచేసి బ్రహ్మవలన ఆ విమానమును సంపాదించెను. రాక్షసేశ్వరుడైన రావణుడు కుబేరుని తనపరాక్రమముచే జయించి ఆ విమానమును పొందెను.

13. ఆ విమానము బంగారముతోను, వెండితోను నిర్మించిన తోడేలు బొమ్మలు కలిగియుండెను. బాగుగతయారుచేసిన స్తంభములతో గూడి శోభతో వెలుగొందుచుండెను.

14. మేరుమందర పర్వతములను బోలిన, ఆకాశమును రాయుచున్నట్లుండిన మంచిఆకారముగల మేడ అంతస్తులచే అంతటను అలంకరింపబడియుండెను.

15. అది అగ్నిని, సూర్యుని బోలియుండెను. విశ్వకర్మచే బాగుగ తయారుచేయబడినది. బంగారుమెట్లతో గూడియుండెను. అందమైన మంచివేదికలతో (కూర్చుండెడి చోటులు) కూడి యుండెను.

16. బంగారముతో, స్ఫటికములతో నిర్మించిన గవాక్షములతో కూడి యుండెను. ఇంద్రనీలములు, మహానీలములు, మంచిమణులు కూర్చిన వేదికలు గలిగియుండెను.

17. ఆ పుష్పకవిమానము అడుగుభాగము విచిత్రమైన పవడములతో, గొప్పవిలువగల మణులతో, సాటిలేని ముత్యములతో ప్రకాశించుచుండెను.

18. మంచి పవిత్రమైన పరిమళముగలిగిన రక్తచందనముతోను, బంగారముతో సమానమయిన రక్తచందనముతోనుగూడి లేతసూర్యుని బోలి యుండెను.

మహాకపి అట్టిదివ్యమైన పుష్పకవిమానము నెక్కెను.

తత్రస్థ స్స తదా గంధం పానభక్ష్యాన్న సంభవం, 19
దివ్యం సమ్మూర్ఛితం జిఘ్రద్రూపవంత మివానిలమ్.

స గంధ స్తం మహాసత్త్వం బంధుర్బంధు మివోత్తమం, 20
ఇత ఏహీత్యువాచేవ తత్రయత్ర స రావణః.

తత స్తాం ప్రస్థితశ్శాలాం దదర్శ మహతీం శుభాం, 21
రావణస్య మనః కాంతాం కాంతామివ వరస్త్రియమ్.

మణిసోపానవికృతాం హేమజాలవిరాజితాం, 22
స్ఫాటికైరావృతతలాం దంతాంతరిత రూపికామ్.

ముక్తాభిశ్చ ప్రవాలైశ్చ రూప్యచామీకరైరపి, 23
విభూషితాం మణిస్తంభై స్సుబహుస్తంభభూషితామ్.

సమై రృజుభి రత్యుచ్చైః సమంతాత్సువిభూషితైః, 24
స్తంభైః పక్షై రివాత్యుచ్చై ర్దివం సంప్రస్థితామివ.

మహత్యా కుథయా స్తీర్ణాం పృథివీలక్షణాంకయా, 25
పృథివీమివ విస్తీర్ణాం సరాష్ట్రగృహమాలినీమ్.

నాదితాం మత్తవిహగై ర్దివ్యగంధాధివాసితాం, 26
పరార్థ్యాస్తరణోపేతాం రక్షోధిప నిషేవితామ్.

ధూమ్రా మగరుధూపేన విమలాం హంసపాండరాం, 27
చిత్రాం పుష్పోపహారేణ కల్మాషీ మివ సుప్రభామ్.

19. అప్పుడు అతఁడచటనుండి, పానీయములనుండి, తినుబండారముల నుండి, అన్నమునుండి పుట్టి వ్యాపించిన దివ్యమైనపరిమళమును, ఆకారము దాల్చిన గాలినివలె వాసనచూచెను.

20. ఆ పరిమళము, ఆ మహామృగమును, ఒక బంధువు మంచిబంధువును పిలిచినట్లు, రావణుఁడున్నచోటికి, ఇటురమ్మని పిలిచినట్లుండెను.

21. పిమ్మట అచటికి బయలుదేరి గొప్పది, మంగళకరమైనది అగు నివేశనమును చూచెను. ఆ శాల, రావణుని మనస్సునకు ఉత్తమయయి, మనోహరయయిన కాంతవలె ప్రియముగానుండెను.

22. విశేషముగ మాణిక్యసోపానములు నిర్మించియున్నది. బంగారు సమూహముతో ప్రకాశించునది. స్ఫటికములతో నిండిన అడుగుభాగము గలది. దంతపుపనిచే తెల్లజిల్లేడుచెట్టును క్రిందుచేయుచున్నది.

23. ముత్యములతో, పవడములతో, వెండిబంగారములతో గూడిన మణిస్తంభములచే అలంకరింపబడినది. అనేకమైన స్తంభములచే అలంకృతమైనది.

24. అంతటను చక్కగ అలంకరించియున్న సమమైన, తిన్నని మిక్కిలి యెత్తైన స్తంభములతోగూడి, రెక్కలతో ఆకాశమునీదికి బయలుదేరినట్లుండెను.

25. భూమిలక్షణములు ముద్రించిన పెద్దతివాచిపరచియున్న ఆ శాల రాష్ట్రములతో, ఇండ్లవరుసలతోకూడి విశాలమైనభూమివలె నుండెను.

26. మత్తెక్కిన పక్షులచే ధ్వనించునది, దివ్యమైన గంధముచే పరిమళింపచేయబడినది. శ్రేష్ఠమయిన ఆస్తరణలతో కూడినది. రావణుఁడు సేవించునది.

27. అగరుధూపపు పొగతోనిండినది. స్వచ్ఛమై హంసవలె తెల్లగా నుండినది. పుష్పములు కూర్చుటచే చిత్రమైనది. కామధేనుసంతానమువలె మంచికాంతిగలిగినది.

మనస్సంహ్లాదజననీం వర్ణస్యాపి ప్రసాదినీం, 28
తాం శోకనాశినీం దివ్యాం శ్రియ స్సంజననీ మివ.

ఇంద్రియాణీంద్రియార్థైశ్చ పంచపంచభి రుత్తమైః, 29
తర్పయామాస మాతేవ తదా రావణపాలితా,

స్వర్గోఽయం దేవలోకోఽయ మింద్రస్యేయం పురీ భవేత్, 30
సిద్ధిర్వేయం పరా హి స్యాదిత్యమన్యత మారుతిః.

ప్రధ్యాయత ఇవాపశ్యత్ప్రదీపాం స్తత్ర కాంచనాన్, 31
ధూర్తానివ మహాధూర్తై ర్దేవనేన పరాజితాన్.

దీపానాం చ ప్రకాశేన తేజసా రావణస్య చ, 32
అర్చిర్భి ర్భూషణానాం చ ప్రదీప్తేవాభ్యమన్యత.

తతోఽపశ్యత్కుథాఽఽసీనం నానావర్ణాంబరస్రజం, 33
సహస్రం వరనారీణాం నానావేష విభూషితమ్.

పరివృత్తేఽర్ధరాత్రేతు పాననిద్రావశంగతం, 34
క్రీడిత్వోపరతం రాత్రౌ ప్రసుప్తం బలవత్తదా.

తత్ప్రసుప్తం విరురుచే నిశ్శబ్దాంతరభూషణం, 35
నిశ్శబ్దహంసభ్రమరం యథా పద్మవనం మహత్.

తాసాం సంవృతదంతాని మీలితాక్షాణి మారుతిః, 36
అపశ్య త్పద్మగంధీని వదనాని సుయోషితామ్.

ప్రబుద్ధానీవ పద్మాని తాసాం భూత్వా క్షపాక్షయే, 37
పున స్సంవృతపత్రాణి రాత్రావివ బభు స్తదా.

28. ఆ భవనము మనస్సునకు ఆహ్లాదమును కలిగించునది. రంగునుకూడ అలంకరించునది శోకమును పోగొట్టునది. దివ్యమయినది. సంపదను కలిగించునది వలె ఉన్నది.

29. రావణపరిపాలితమైన ఆ శాల, ఉత్తమమైన రూపరసగంధ శబ్దస్పర్శములను ఇంద్రియగోచరమైన విషయములచే, త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణములను ఇంద్రియములను తల్లివలె సంతోషపెట్టెను.

30. ఇది స్వర్గమో, దేవలోకమో, ఇంద్రునిపట్టణమైన అమరావతియో, బ్రహ్మలోకమో కావలయునని వాయుసుతుఁడు తలఁచెను.

31. అచట బంగారపుదీపములను ధ్యానించుచున్న వానివలె నిశ్చలుఁడై చూచెను. ఆ చూపు మిక్కిలిశక్తిగల జూదరులచే జూదమునం దోడింపబడిన సామాన్యజూదరులను చూచినట్లుండెను.

32. ఆ భవనము దీపములవెలుగుచేతను, రావణుని తేజస్సుచేతను అలంకారముల కాంతులచేత మండుచున్నట్లనిపించెను.

33. తరువాత కంబళముపై కూర్చున్నవారు, పెక్కురంగులుగల వస్త్రములు, మాలికలు ధరించినవారు, అనేక వేషములు దాల్చినవారు అగు ఉత్తమస్త్రీలను వేయిమందిని చూచెను.

34. వారు అర్ధరాత్రసమయమున మద్యపానముచే వచ్చెడి నిద్రకు వశులైయున్నారు. ఆటలాడుటమాని గట్టినిద్రలో మునిగియుండిరి.

35. ధ్వనిచేయని లోపలి యలంకారములు గల ఆ స్త్రీసమూహము హంసలు, తుమ్మెదలు చప్పుడుచేయని పెద్దపద్మాకరమువలె నుండెను.

36. కప్పబడిన పన్నులు, మూయబడిన కన్నులు గలిగి పద్మములవలె పరిమళించు చక్కని ఆ స్త్రీల ముఖములను హనుమంతుఁడు చూచెను.

37. రాత్రివేళ గతించినప్పుడు వికసించిన పద్మములు, మరల రాత్రివేళ రేకులు ముడిగిపోయినట్టులు వారిముఖములు ప్రకాశించెను.

ఇమాని ముఖపద్మాని నియతం మత్తషట్పదాః, 38
అంబుజానీవ ఫుల్లాని ప్రార్థయంతి పునఃపునః.

ఇతి చామన్యత శ్రీమా నుపపత్త్యా మహాకపిః, 39
మేనే హి గుణతస్తాని సమాని సలిలోద్భవైః.

సా తస్య శుశుభే శాలా తాభిస్స్త్రీభి ర్విరాజితా, 40
శారదీవ ప్రసన్నా ద్యౌస్తారాభి రభిశోభితా.

స చ తాభిః పరివృతశ్శుశుభే రాక్షసాధిపః, 41
యథా హ్యుడుపతి శ్శ్రీమాంస్తారాభి రభిసంవృతః.

యాశ్చ్యవంతేఽంబరాత్తారాః పుణ్యశేషసమావృతాః, 42
ఇమాస్తాస్సంగతాః కృత్స్నా ఇతి మేనే హరి స్తదా.

తారాణామివ సువ్యక్తం మహతీనాం శుభార్చిషాం, 43
ప్రభావర్ణప్రసాదాశ్చ విరేజు స్తత్ర యోషితామ్.

వ్యావృత్త కచపీనస్రక్ప్రకీర్ణవరభూషణాః, 44
పానవ్యాయామకాలేషు నిద్రాపహృతచేతసః.

వ్యావృత్తతిలకాః కాశ్చిత్కాశ్చిదుద్భ్రాంతనూపురాః, 45
పార్శ్వే గలితహారాశ్చ కాశ్చిత్పరమయోషితః.

ముక్తాహారాఽవృతా శ్చాన్యాః కాశ్చిద్విస్రస్తవాససః, 46
వ్యావిద్ధరశనాదామా కిశోర్య ఇవవాహితాః.

అకుండలధరాశ్చాన్యా విచ్ఛిన్న మృదితస్రజః, 47
గజేంద్రమృదితాః ఫుల్లా లతా ఇవ మహావనే.

38. మత్తెక్కిన తుమ్మెదలు, వీరిముఖపద్మములను వికసించిన పద్మములనువలె తప్పక మాటిమాటికి కోరుచుండును.

39. యుక్తిచే ఆ మహావానర మిట్లనుకొనెను. గుణమునుబట్టి ఆ శ్రీమంతులు వారిముఖములు పద్మములతో సమానమని తలచెను.

40. ఆ స్త్రీలతో ప్రకాశించుచున్న ఆ రావణగృహము శరత్కాలములో ప్రసన్నమై నక్షత్రములతో శోభిల్లుచున్న ఆకాశమువలె ప్రకాశించెను.

41. ఆ రాక్షసప్రభువు ఆ స్త్రీలతో చుట్టుకొనియుండి, నక్షత్రములతోఁగూడియున్న చంద్రునివలె శోభావంతుఁడై యుండెను.

42. పుణ్యక్షేమముతో ఆకాశమునుండి క్రిందకుజారిన తారలే వీరందఱు ఇట్లుగూడినారని ఆ కపి అప్పుడనుకొనెను.

43. అచటి స్త్రీలకు, శుభప్రదమైన తేజస్సుగల నక్షత్రములకువలె కాంతి, రంగు, ప్రసన్నతయు స్పష్టముగా తేజరిల్లినవి.

44. వారు విరిగిపోయిన జడముడులు, పెద్దమాలికలుగలవారై చెదరిపోయిన మంచిఅలంకారములుగలవారై, మద్యపానముతరువాతి పరిశ్రమ సమయములందు నిద్రచే వివశమైన చిత్తముగలవారైరి.

45. కొంతమంది స్త్రీలు చెదరినబొట్లుగలవారు, కొందఱువిరిగిపోయిన అందెలుగలవారు, కొందఱుఉత్తమస్త్రీలు ప్రక్కనుజారినహారములుగలవారు.

46. కొందఱు తెగినముత్యాలహారములు చుట్టుకొనియున్నారు. కొందఱు జారినవస్త్రములు గలవారైయున్నారు. తెగిపోయిన మొలనూళ్లు గల కొందరు నేలపైదొర్లుచున్న ఆడుగుఱ్ఱపుపిల్లలవలె నుండిరి.

47. మఱికొందఱు కుండలములు (కర్ణాభరణములు) ఊడి తెగి నలిగిపోయిన మాలికలుగలిగి, మహారణ్యములో ఏనుఁగులు త్రొక్కివేసిన వికసించిన తీగలవలె నుండిరి.

చంద్రాంశుకిరణాభాశ్చ హారాః కాసాంచిదుత్కటాః, 48
హంసా ఇవ బభు స్సుప్తాః స్తనమధ్యేషు యోషితామ్.

అపరాసాం చ వైడూర్యాః కాదంబా ఇవ పక్షిణః, 49
హేమసూత్రాణి చాన్యాసాం చక్రవాకా ఇవాభవన్.

హంసకారండవాకీర్ణా శ్చక్రవాకోపశోభితాః, 50
ఆపగా ఇవ తా రేజు ర్జఘనైః పులినై రివ.

కింకిణీజాలసంకోశా స్తా హేమవిపులాంబుజాః, 51
భావగ్రాహా యశ స్తీరా స్సుప్తా నద్య ఇవాఽఽబభుః.

మృదుష్వంగేషు కాసాంచిత్కుచాగ్రేషు చ సంస్థితాః, 52
బభూవు ర్భూషణానీవ శుభా భూషణరాజయః.

అంశుకాంతాశ్చ కాసాంచి న్ముఖమారుత కంపితాః, 53
ఉపర్యుపరివక్త్రాణాం వ్యాధూయంతే పునఃపునః.

తాః పతాకా ఇవోద్ధూతాః పత్నీనాం రుచిరప్రభాః, 54
నానావర్ణా స్సువర్ణానాం వక్త్రమూలేషు రేజిరే.

వవల్గుశ్చాత్ర కాసాంచిత్కుండలాని శుభార్చిషాం, 55
ముఖమారుతసంసర్గా న్మందం మందం సుయోషితామ్,

శర్కరాఽసవగంధైశ్చ ప్రకృత్యా సురభిస్సుఖః, 56
తాసాం వదననిశ్శ్వాస స్సిషేవే రావణం తదా.

రావణానన శంకాశ్చ కాశ్చి ద్రావణయోషితః, 57
ముఖానిస్మ సపత్నీనా ముపాజిఘ్రి న్పునః పునః.

48. కొంతమంది స్త్రీలకు స్తనములనడుమనుండిన చంద్రకిరణముల వంటి పెద్దపెద్ద ముత్యాలహారములు, నిద్రించినహంసలవలె ప్రకాశించెను.

49. మఱికొందఱి వైడూర్యమణులు కలహంసలవలె ఒప్పుచుండెను. ఇంకొక కొందఱి బంగారుత్రాళ్లు చక్రవాకపక్షులవలె ప్రకాశించుచుండెను.

50. ఆ వనితలు, హంసలతో కన్నెలేడిపిట్టలతో నిండినవై, చక్రవాకపక్షులతో ప్రకాశించు నదులవలె నుండిరి. వారల కటిప్రదేశములు ఇసుకతిన్నెలవలె నుండెను.

51. నిద్రించియున్న ఆ స్త్రీలు, చిరుగంటలసమూహమను మొగ్గలు, ముఖములను విస్తారమైన బంగారుపద్మములు, శృంగారభావములను మొసళ్ళు కాంతులను ఒడ్లు గలిగి నదులవలె ప్రకాశించిరి.

52. కొంతమంది వనితలకు మృదువైన అవయవములయందు స్తనముల కొనలందు నిలిచిన అలంకారరేఖలు భూషణములవలె ప్రకాశించినవి.

53. కొంతమంది స్త్రీలకు నోటిగాలిచే కదలింపబడిన వస్త్రముల కొనలు ముఖములమీద మాటిమాటికి కదలుచుండెను.

54. మంచిదేహకాంతిగల రావణభార్యలకు ముఖముల మొదట ఆ వస్త్రములఅంచులు అందమయినకాంతులు గలిగి పెక్కురంగులు గలిగి కదల్పబడుచున్న జండాలవలె ప్రకాశించినవి.

55. మంగళకరమైన కాంతులుగల కొందఱు స్త్రీలకు కుండలములు ముఖవాయువుతాకుటవలన మెల్లమెల్లగా కదలుచుండెను.

56. తీయని మద్యము పరిమళములచేతను, స్వభావముచేతను పరిమళించుచు సుఖమునిచ్చు ఆ స్త్రీల ముఖవాయువు అప్పుడు రావణుని సేవించెను.

57. కొంతమంది రావణుని స్త్రీలు రావణుని ముఖములనుకొని మాటి మాటికి సవతులముఖములనే వాసన చూచుచుండిరి.

అత్యర్థం సక్తమనసో రావణే తా వరస్త్రియః, 58
అస్వతంత్రాస్సపత్నీనాం ప్రియమేవాఽఽచరంస్తదా.

బాహూనుపనిధాయాన్యాః పారిహార్యవిభూషితాన్, 59
అంశుకాని చ రమ్యాణి ప్రమదాస్తత్ర శిశ్యిరే.

అన్యా వక్షసి చాన్యస్యాస్తస్యాః కాశ్చిత్పునర్భుజం, 60
అపరా త్వంకమన్యస్యాస్తస్యాశ్చాప్యపరా భుజౌ.

ఊరుపార్శ్వకటీ పృష్ఠమన్యోన్యస్య సమాశ్రితాః, 61
పరస్పరనివిష్టాంగ్యో మదస్నేహవశానుగాః.

అన్యోన్యస్యాంగ సంస్పర్శాత్ప్రీయమాణాః సుమధ్యమాః 62
ఏకీకృతభుజాస్సర్వాః సుషుపుస్తత్ర యోషితః.

అన్యోన్యభుజసూత్రేణ స్త్రీమాలా గ్రథితా హి సా, 63
మాలేవ గ్రథితా సూత్రే శుశుభే మత్తషట్పదా.

లతానాం మాధవే మాసి ఫుల్లానాం వాయుసేవనాత్, 64
అన్యోన్యమాలాగ్రథితం సంసక్తకుసుమోచ్చయమ్.

వ్యతివేష్టితసుస్కంధ మన్యోన్యభ్రమరాకులం, 65
ఆసీద్వనమివోద్ధూతం స్త్రీవనం రావణస్య తత్.

ఉచితేష్వపి సువ్యక్తం న తాసాం యోషితాం తదా, 66
వివేకశ్శక్య ఆధాతుం భూషణాంగాంబరస్రజామ్.

రావణే సుఖసంవిష్టే తాస్స్త్రియో వివిధప్రభాః, 7
జ్వలంతః కాంచనా దీపాః ప్రైక్షంతా నిమిషా ఇవ.

58. ఆ ఉత్తమస్త్రీలు రావణునియందు మిక్కిలి ఆసక్తిగల చిత్తముగలవారై, నిద్రచే అస్వతంత్రులై సవతులకు మంచినే చేసిరి.

59. అక్కడ మఱికొందఱు స్త్రీలు వలయముల పెట్టుకొనిన బాహువులను, అందమయిన వస్త్రములను తలగడగా పెట్టుకొని నిద్రించిరి.

60-62. వేఱొక్కతె మఱియొకతె వక్షస్స్థలమును, ఆమె భుజమును మఱికొందఱు, ఇంకొక్కతె వేఱొకతె ఒడిని, మఱియొకతె ఆమె భుజములను పట్టుకొనియుండిరి. ఆస్త్రీలు ఒండొరుల తొడలు, ప్రక్కలు, కటిప్రదేశములు, పిఱుదులు పట్టుకొనినవారై, ఒకరిపైనొకరు శరీరములు పడవైచి, మదముచేనయిన ప్రేమకు వశవర్తినులై యుండిరి. చక్కని నడుములు గల ఆస్త్రీలందఱు ఒకరిశరీరము లొకరికి తాకుటవలన సంతసించుచు భుజములు కలిపి అచట నిద్రించియుండిరి.

63. ఒండొరులభుజములను సూత్రముచేకూర్పబడిన స్త్రీలను ఆ మాలిక, మత్తెక్కిన తుమ్మెదలతోగూడి త్రాడులోగ్రుచ్చబడిన పూల మాలికవలె ప్రకాశించెను.

64. 65. వసంతమాసములో వసంతవాయువు తగులుటవలన వికసించిన లతలు ఒకదానితో నొకటి మాలగాకూడి, ఒకదానిపూవు లొకదానికి తగుల్కొని, తారుమారయిన మొదళ్లు కలవై ఒకదానిమీది తుమ్మెద లొకదానిమీద మూగి చెదరిన వన మెట్లుండునో రావణునిస్త్రీలనెడు వనము ఒకరి మాలిక లొకరికి, ఒకరి పూవులొకరికి, ఒకరిమూపు లింకొకరికి, ఒకరి కేశము లింకొకరికి తగుల్కొని చెదరియుండెను.

66. తగిన స్థానములందున్నను అప్పుడా స్త్రీలకుచెందిన అలంకారములు, అవయవములు, వస్త్రములు, మాలికలు స్పష్టముగ ఇవి వీరివని, విడదీయుటకు శక్యముగాకుండెను.

67. వివిధములయిన కాంతులుగల ఆస్త్రీలు, రావణుఁడు సుఖముగ నిద్రించి, వెలుగుచున్న బంగారుదీపములై ఱెప్పపాటులేకుండ చూచుచున్న ట్లుండిరి.

రాజర్షిపితృదైత్యానాం గంధర్వాణాం చ యోషితః, 68
రాక్షసానాం చ యాః కన్యా స్తస్య కామవశం గతాః.

యుద్ధకామేన తాస్సర్వా రావణేన హృతాస్త్రియః, 69
సమదా మదనే నైవ మోహితాః కాశ్చిదాగతాః.

న తత్ర కాశ్చిత్ప్రమదాః ప్రసహ్య 70
వీర్యోపపన్నేన గుణేన లబ్ధాః
న చాన్యకామాపి న చాన్యపూర్వా
వినా వరార్హాం జనకాత్మజాం తామ్.

న చాకులీనా న చ హీనరూపా 71
నాదక్షిణా నా నుపచారయుక్తా,
భార్యాభవత్తస్య న హీనసత్త్వా
నచాపి కాంతస్య న కామనీయా.

బభూవ బుద్ధిస్తు హరీశ్వరస్య 72
యదీదృశీ రాఘవధర్మపత్నీ,
ఇమా యథా రాక్షసరాజభార్యా
స్సుజాతమస్యేతి హి సాధుబుద్ధేః.

పునశ్చ సోఽచింతయదార్తరూపో 73
ధ్రువం విశిష్టా గుణతో హి సీతా,
అథాయమస్యాం కృతవాన్ మహాత్మా
లంకేశ్వరః కష్ట మనార్యకర్మ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సంకులాంతఃపురంనామ నవమఃసర్గః.

68. రాజర్షుల, పితృదేవతల, దితిపుత్రుల, గంధర్వుల, రాక్షసుల కన్యకలు కామమోహితలై అతని స్త్రీలయిరి.

69. యుద్ధమందు కోరికగల రావణునిచే ఆస్త్రీలందఱు తీసికొని రాబడిరి. మదముతోగూడిన కొందఱు మన్మథునిచేతనే మోహితలై వచ్చిరి.

70. పరాక్రమసంపన్నుడైన రావణునిచే బలాత్కారముగ తీసికొని రాబడినవారు ఆ స్త్రీలలో ఎవ్వరునులేరు. ఇతరపురుషునియందు కోరిక గలదిగాని, అంతకుముందు మఱియొక భర్తగలదిగాని, ఉత్తమురాలైన జానకి తక్క మఱియెవ్వతెయు లేదు.

71 ఉత్తమకులమున పుట్టనిదిగాని, తక్కువ సౌందర్యముకలదిగాని, అసమర్థురాలుగాని, ఉపచారములు లేనిదిగాని, తక్కువ శక్తిగలదిగాని, ప్రియునకు కోరదగనిదిగాని ఆ రావణునకు భార్యకాలేదు.

72. సద్బుద్ధిగల కపిరాజైన ఆంజనేయుల కిట్టి బుద్ధిగలిగినది. శ్రీరామ చంద్రుని ధర్మపత్నియైన సీతకూడ, ఈ రాక్షసరాజభార్యలుండినట్లు భర్తృ సంగతయై యున్నచో ఈ రావణునిపుట్టుక మంచిదై యుండెడిది.

73. తిరిగి ఆ హనుమంతుఁ డార్తినివహించినవాఁడై ఆలోచించెను. సీతాదేవి పాతివ్రత్యాదిగుణములచే ఉత్తమురా లనుట నిశ్చయము. ఈ లంకాధిపతి మహాత్ముఁడైనను ఈమె యెడల తనకు కష్టమును గలిగించు తుచ్ఛమైనపని చేసినాఁడు.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే, ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సంకులాంతఃపురంనామ నవమః సర్గః.

## దశమస్సర్గః

# మందోదరీదర్శనమ్

తత్ర దివ్యోపమం ముఖ్యం స్ఫాటికం రత్నభూషితం, 1
అవేక్షమాణో హనుమాన్ దదర్శ శయనాసనమ్.

దాంతకాంచనచిత్రాంగై ర్వైడూర్యైశ్చ వరాసనైః, 2
మహార్హాస్తరణోపేతై రుపపన్నం మహాధనైః.

తస్య చైకతమే దేశే సోఽగ్ర్యమాలావిభూషితం, 3
దదర్శ పాండరం ఛత్రం తారాధిపతి సన్నిభమ్.

జాతరూపపరిక్షిప్తం చిత్రభాను సమప్రభం, 4
అశోకమాలావితతం దదర్శ పరమాసనమ్.

వాలవ్యజనహస్తాభిర్వీజ్యమానం సమంతతః,
గంధైశ్చ వివిధైర్జుష్టం వరధూపేన ధూపితమ్.

పరమాస్తరణాస్తీర్ణ మావికాజిన సంవృతం, 6
దామభిర్వరమాల్యానాం సమంతాదుపశోభితమ్.

తస్మిన్ జీమూతసంకాశం ప్రదీప్తోత్తమకుండలం, 7
లోహితాక్షం మహాబాహుం మహారజతవాససమ్.

లోహితేనానులిప్తాంగం చందనేన సుగంధినా, 8
సంధ్యారక్తమివాకాశే తోయదం సతటిద్గణమ్.

## దశమః సర్గః

# మందోదరీదర్శనమ్

1. హనుమంతుఁడు ఆభవనమునందు పరికించుచు, దివ్యమైనదివలె ఉన్నది, స్ఫటికములతో తయారయినది, రత్నము లలంకరించినది అగు ప్రధానమయిన మంచమును చూచెను.

2. అది, దంతములతో బంగారముతో చేసిన విచిత్రమైనఅవయవములు గలిగి, వైడూర్యమణినిర్మితములై, విలువగలిగిన పరుపులుంగలిగి, గొప్పవెలగల ఆసనములతో కూడియుండెను.

3. ఆ మంచమున కొకచోట, మంచిమాలిక లలంకరించియున్న, చంద్రునితో సమానమయిన తెల్లనిఛత్రమును (తెల్లగొడుగును) చూచెను.

4. బంగారముతో కూడినదై, సూర్యునివంటి కాంతిగలిగి, అశోక పుష్పమాలికలు విస్తారముగా గలిగిన మంచిఆసనమును చూచెను.

5. వింజామరలు చేతబట్టుకొని స్త్రీలంతట వీచుచుండిరి. వివిధము లయిన సుగంధద్రవ్యములతో గూడియుండెను. మంచిధూపములచే పొగ వేయబడి యుండెను.

6. ఉత్తమమైన దుప్పటి పఱచియున్నది, గొఱ్ఱెచర్మముతో గూడినది శ్రేష్ఠమైనపూలమాలలతో అంతటను శోభించుచున్నది.

7, 8. ఆ పర్యంకమునందు మేఘముతో సమానుఁడు, మిక్కిలి ప్రకాశించుచున్న ఉత్తమమైన కర్ణాభరణములు కలవాఁడు, ఎఱ్ఱనైన కన్నులు గలవాఁడు. గొప్పబాహువులు గలవాఁడు, బంగారువస్త్రము గలవాఁడు. మంచి పరిమళముగల రక్తచందనముపూసికొనినవాఁడై, సంధ్యాకాలమునందు ఎఱ్ఱనై ఆకాశమునందున్న మెఱుపులతో గూడిన మేఘమువలె ఉన్నవాఁడు.

వృతమాభరణైర్దివ్యైస్సురూపం కామరూపిణం, 9
సవృక్షవనగుల్మాఢ్యం ప్రసుప్తమివ మందరమ్.

క్రీడిత్వోపరతం రాత్రౌ వరాభరణభూషితం, 10
ప్రియం రాక్షసకన్యానాం రాక్షసానాం సుఖావహమ్.

పీత్వాఽప్యుపరతం చాపి దదర్శ స మహాకపిః, 11
భాస్వరే శయనే వీరం ప్రసుప్తం రాక్షసాధిపమ్.

నిశ్శ్వసంతం యథా నాగం రావణం వానరర్షభః, 12
ఆసాద్య పరమోద్విగ్నస్సోపాసర్పత్సుభీతవత్.

అథారోహణ మాసాద్య వేదికాంతర మాశ్రితః, 13
క్షీబం రాక్షసశార్దూలం ప్రేక్షతేస్మ మహాకపిః.

శుశుభే రాక్షసేంద్రస్య స్వపత శ్శయనోత్తమం, 14
గంధహస్తిని సంవిష్టే యథా ప్రస్రవణం మహత్.

కాంచనాంగదసన్నద్ధౌ చ దదర్శ మహాత్మనః, 15
విక్షిప్తౌ రాక్షసేంద్రస్య భుజావింద్రధ్వజోపమౌ.

ఐరావతవిషాణాగ్రైరాపీడనకృతవ్రణౌ, 16
వజ్రోల్లిఖితపీనాంసౌ విష్ణుచక్రపరిక్షతౌ.

పీనౌ సమసుజాతాంసౌ సంగతౌ బలసంయుతౌ, 17
సులక్షణ నఖాంగుష్ఠౌ స్వంగుళీతల లక్షితౌ.

సంహతౌ పరిఘాకారౌ వృత్తౌ కరికరోపమౌ, 18
విక్షిప్తౌ శయనే శుభ్రే పంచశీర్షావివోరగౌ.

9. మంచి రూపముగలిగి, ఇచ్చవచ్చినరూపమును ధరింపగలవాఁడై దివ్యమైనఆభరణములతోఁగూడి, పెద్దచెట్లుగల వనములతో, పొదలతో నిండి నిద్రించియున్న మందరమువలె నుండినవాఁడు.

10. రాత్రివేళ క్రీడించి విరమించినవాఁడు, మంచిఆభరణము లలంకరించుకొనినవాఁడు, రాక్షసకన్యలకు ఇష్టమైనవాఁడు, రాక్షసులకు సుఖముకలిగించువాఁడు.

11, 12. పానముచేసి విరమించినవాఁడు అగు వీరుఁడయిన రాక్షసప్రభువును ఆ మహాకపి (హనుమంతుడు) ప్రకాశించు ప్రక్కపై పండుకొనియుండఁగా చూచెను. వానరోత్తముఁడు బుసకొట్టుచున్న పామువలెనుండిన రావణుని సమీపించి, మిక్కిలికంగారుపడి, భయపడిన వానివలె వెనుకకు తగ్గెను.

13. తరువాత మెట్లమీఁదుగ మఱియొకఅరుగు నాశ్రయించి, మహావానరము, బలిసినరాక్షసోత్తముని చూచుచుండెనట.

14. రాక్షసరాజు నిద్రించుచున్న మంచిదైన మంచము, మదపుటేనుఁగెక్కిన గొప్పదయిన ప్రస్రవణగిరివలె ప్రకాశించెను.

15. బంగారుబాహుపురులు కూర్చినవి, చాపబడినవి, ఇంద్రధ్వజముతో సమానమైన మహాత్ముఁడైన రాక్షసేశ్వరుని బాహువులు చూచెను.

16. అతనిబాహువులు ఐరావతదంతముల కొనలతో డీకొని కాయలుగాచినవి. వజ్రాయుధము ఒరసికొని బలసినమూపులుగలవి. విష్ణుచక్రముచే నలగగొట్టబడినవి.

17. బలిసినవి, సమముగ చక్కగ బయలుదేరిన మూపులుగలవి, సరిపడినవి, బలముతోఁగూడినవి, మంచిలక్షణములుగల గోళ్ళు, బొటనవ్రేళ్ళు గలవి, చక్కని అంగుళిప్రదేశములతో ఒప్పినవి.

18. ఒకదానితోనొకటికలసి పరిఘలవలె ఉన్నది, వర్తులాకారమై ఏనుఁగుతుండముల బోలియున్నవి, పరిశుభ్రమైన ప్రక్కయందు చాచబడి అయిదుతలలుగల పామువలెనుండినవి.

శశక్షతజకల్పేన సుశీతేన సుగంధినా, 19
చందనేన పరార్థ్యేన స్వనులిప్తౌ స్వలంకృతౌ.

ఉత్తమస్త్రీవిమృదితౌ గంధోత్తమ నిషేవితౌ, 20
యక్ష పన్నగ గంధర్వ దేవ దానవ రావిణౌ.

దదర్శ సకపిస్తస్య బాహూశయన సంస్థితౌ, 21
మందరస్యాంతరే సుప్తౌ మహాహీ రుషితావివ.

తాభ్యాం స పరిపూర్ణాభ్యాం భుజాభ్యాం రాక్షసేశ్వరః, 22
శుశుభేఽచలసంకాశశ్శృంగాభ్యామివ మందరః.

చూతపున్నాగసురభి ర్వకుళోత్తమసంయుతః, 23
మృష్టాన్నరస సంయుక్తః పానగంధపురస్సరః.
తస్య రాక్షససింహస్య నిశ్చక్రామ మహాముఖాత్, 24
శయానస్య వినిశ్వాసః పూరయన్నివ తద్గృహమ్.

ముక్తామణివిచిత్రేణ కాంచనేన విరాజితం, 25
మకుటేనాపవృత్తేన కుండలోజ్జ్వలితాననమ్.

రక్తచందనదిగ్ధేన తథా హారేణ శోభినా, 26
పీనాయతవిశాలేన వక్షసాఽభి విరాజితమ్.

పాండరేణాపవిద్ధేన క్షౌమేణ క్షతజేక్షణం, 27
మహార్హేణ సుసంవీతం పీతేనోత్తమవాససా.

19. చెవులపిల్లి రక్తమువంటిది, మిక్కిలి చల్లనిది, మంచి పరిమళము గలది అగు శ్రేష్ఠమైన చందనము బాగుగ పూసికొనినవి, చక్కగ అలంకరింపబడినవి.

20. ఉత్తమస్త్రీలచే మర్దనము చేయబడినవి, మంచి సుగంధద్రవ్యముల సేవగలవి, యక్షులను, నాగులను, గంధర్వులను, దేవతలను, దానవులను మొఱపెట్టించునవి.

21. అట్టి రావణుని బాహువులను ఆ హనుమంతుఁడు ప్రక్కయందుండగ చూచెను. అవి మందరపర్వతమునడుమ నిద్రించుచు కోపగించియున్న మహాసర్పముల వలె నుండెను.

22. పరిపూర్ణమైన ఆ భుజములతో రాక్షసప్రభువు, పర్వతమును పోలినవాఁడై, రెండుశిఖరములతో గూడిన మందరపర్వతమువలె శోభిల్లెను.

23, 24. మామిడి, సురపొన్న, పొగడపూవుల పరిమళముతో కూడినది, సమృద్ధమైన అన్నముల సారముతో గూడినది, మద్యముల పరిమళముతో గూడినది అగు నిట్టూర్పు, నిద్రించిన ఆ రాక్షసశ్రేష్ఠుని పెద్దముఖమునుండి బయలుదేరి, ఆ పడకటింటిని నింపివేయుచున్నట్లుఁండెను.

25. అతఁడు ముత్యములతో, మణులతో విచిత్రమై, బంగారముతో ప్రకాశించుచు కొంచెముతొలగియున్న కిరీటముతో కూడి, కుండలములతో వెలుగుచున్నముఖము గలవాఁడు.

26. రక్తచందనము పూసికొని, మంచిహారము వేసికొని, బలిసి, పొడవు వెడల్పుగల వక్షస్థలముతో విరాజిల్లువాఁడు.

27. ఎఱ్ఱనికన్నులు గలవాఁడు, తెల్లనిపట్టువస్త్రము నుత్తరీయముగి దాల్చినవాఁడు. మంచివిలువగలిగి పసుపురంగుగల ఉత్తమవస్త్రమును కట్టుకొనినవాఁడు.

మాషరాశిప్రతీకాశం నిశ్శ్వసంతం భుజంగవత్, 28
గాంగే మహతి తోయాంతే ప్రసుప్తమివ కుంజరమ్.

చతుర్భిః కాంచనైర్దీపైర్దీప్యమానచతుర్దిశం, 29
ప్రకాశీకృతసర్వాంగం మేఘం విద్యుద్గణైరివ.

పాదమూలగతాశ్చాన్యా దదర్శ సుమహాత్మనః, 30
పత్నీస్స ప్రియభార్యస్య తస్య రక్షఃపతేర్గృహే.

శశిప్రకాశవదనా శ్చారుకుండలభూషితాః, 31
అమ్లానమాల్యాభరణా దదర్శ హరియూథపః.

నృత్తవాదిత్రకుశలా రాక్షసేంద్రభుజాంకగాః, 32
వరాభరణధారిణ్యో నిషణ్ణా దదృశే హరిః.

వజ్రవైదూర్యగర్భాణి శ్రవణాంతేషు యోషితాం, 33
దదర్శ తాపనీయాని కుండలాన్యంగదాని చ.

తాసాం చంద్రోపమైర్వక్త్రైశ్శుభై ర్లలితకుండలైః, 34
విరరాజ విమానం తన్నభస్తారాగణైరివ.

మదవ్యాయామఖిన్నా స్తా రాక్షసేంద్రస్య యోషితః, 35
తేషు తేష్వవకాశేషు ప్రసుప్తా స్తనుమధ్యమాః.

అంగహారై స్తథైవాన్యా కోమలైర్నృత్తశాలినీ, 36
విన్యస్తశుభసర్వాంగీ ప్రసుప్తా వరవర్ణినీ.

28. మినుములరాశిని బోలినవాఁడు, సర్పమువలె బుసకొట్టుచున్న వాఁడు, గొప్పదై గంగానదినీటి సమీపమున నిద్రించుచున్న ఏనుఁగువలె నుండినవాఁడు.

29. నాలుగు బంగారుదీపములు నాలుగుదిక్కులందు వెలుగుచుండ, ప్రకాశింపజేయబడిన సకలావయవములు కలవాఁడై మెఱుపుల గుంపుతో గూడిన మేఘమువలె నుండెను.

30. మహాత్ముఁడు, భార్యలయెడల ప్రీతిగలవాఁడు అగు ఆ రాక్షస రాజు గృహమునందు, అతని పాదమూలమును పొందియున్న భార్యలను మఱి కొందఱను హనుమంతుఁడు చూచెను.

31. వానరసేనాధిపతి, చంద్రునివలె ప్రకాశించు ముఖములు గల వారిని, అందమైన కుండలముల నలంకరించుకొనినవారిని, వాడని పూల మాలికలలంకరించుకొన్నవారిని చూచెను.

32. నాట్యమునందు, వాద్యమునందు నేర్పుగలిగి, రాక్షసరాజు భుజములను ఒడిని ఆశ్రయించి, మంచిఆభరణములు ధరించి కూర్చుండి యున్నవారిని చూచెను.

33. స్త్రీల చెవులకొనలందు వజ్రములు, వైడూర్యములు తాపిన బంగారపుకుండలములను, దండకడియములను చూచెను.

34. ఆ స్త్రీల చంద్రునివంటి ముఖలతోను, మంగళకరమై అందమైన కుండలములతోను కూడి శయనగృహము నక్షత్రముల సమూహములతో గూడిన ఆకాశమువలె ప్రకాశించెను.

35. మదముతోగూడిన పరిశ్రమమువలని ఆయాసముచే అలసిన రాక్షసరాజ స్త్రీలు, సూక్ష్మమైన నడుములు కలవారై ఆ యా అవకాశము లలో గాఢముగా నిద్రించియున్నారు.

36. ఆ విధముగనే మఱియొక ఉత్తమవనిత, శుభమైన సకలావయవ నిర్మాణము కలదై మృదువైన అంగవిన్యాసములలో నాట్యముతో నొప్పు చున్నదై నిద్రించెను.

కాచిద్వీణాం పరిష్వజ్య ప్రసుప్తా సంప్రకాశతే, 37
మహానదీప్రకీర్ణేవ నళినీ పోతమాశ్రితా.

అన్యా కక్షగతేనైవ మడ్డుకేనాసితేక్షణా, 38
ప్రసుప్తా భామినీ భాతి బాలపుత్రేవ వత్సలా.

పటహం చారుసర్వాంగీ పీడ్య శేతే శుభస్తనీ, 39
చిరస్య రమణం లబ్ధ్వా పరిష్వజ్యేవ భామినీ.

కాచిద్వంశం పరిష్వజ్య సుప్తా కమలలోచనా, 40
రహః ప్రియతమం గృహ్య సకామేవ చ కామినీ.

విపంచీం పరిగృహ్యాన్యా నియతా నృత్తశాలినీ, 41
నిద్రావశ మనుప్రాప్తా సహకాంతేవ భామినీ.

అన్యా కనకసంకాశై ర్మృదుపీనై ర్మనోరమైః, 42
మృదంగం పరిపీడ్యాంగైః ప్రసుప్తా మత్తలోచనా.

భుజపార్శ్వాంతరస్థేన కక్షగేన కృశోదరీ, 43
పణవేన సహానింద్యా సుప్తా మదకృతశ్రమా.

డిండిమం పరిగృహ్యాన్యా తథై వాసక్తడిండిమా, 44
ప్రసుప్తా తరుణం వత్స ముపగూహ్యేవ భామినీ.

కాచిదాడంబరం నారీ భుజసంయోగపీడితం, 45
కృత్వా కమలపత్రాక్షీ ప్రసుప్తా మదమోహితా.

కలశీమపవిధ్యాన్యా ప్రసుప్తా భాతి భామినీ, 46
వసంతే పుష్పశబలా మాలేవ పరిమార్జితా.

37. ఒకతె వీణను కౌగిలించుకొని నిద్రించినదై గొప్పనదిచే పెల్లగింపబడి నావనానుకొనియున్న పద్మలతవలె ప్రకాశించుచుండెను.

38. నల్లని కన్నులుగల మఱియొకవనిత, మడ్డుకమను వాద్యమును చంకలో బెట్టుకొని నిద్రించుచున్నదై, వాత్సల్యముగలిగి చిన్నపిల్లవానిని చంకబెట్టుకొనినట్లుండెను.

39. అందమైన సమస్తావయవములు గలిగి, మంచి స్తనములుగల ఒక వనిత, భేరీని కౌగిలించుకొని, చిరకాలమునకు ప్రియునిపొంది, కౌగిలించుకొని పండుకొనిన స్త్రీవలె పరుండెను.

40. ఒక పద్మలోచన వేణువు కౌగిలించుకొని నిద్రించుచు, ఏకాంతముగ తనకిష్టమైనవానిని కౌగిలించుకొని కోరికతీర్చుకొనినకామినివలెనుండెను.

41. మఱియొకతె వీణనుపట్టుకొని నాట్యవిలాసముకలదై ప్రియునితో కూడియున్న కాంతవలె నిద్రకు వశురాలయ్యెను.

42. మఱియొక మత్తలోచన (మత్తెక్కిన కన్నులుగలది) బంగారముతో సమానమై మెత్తనివై బలిసియున్న అవయవములతో మద్దెల నానుకొని నిద్రించెను.

43. మఱియొక కృశోదరి (చిక్కిననడుముగలది) భుజముల ప్రక్కలకు నడుమ చంకలో మద్దెలబెట్టుకొని, మదముచే అలసి నిద్రించెను.

44. మఱియొకభామిని (స్త్రీ) భేరిని కౌగిలించుకొనియుండి ఇంకొక భేరితోకూడినదై, యువకుడగు బిడ్డను కౌగిలించుకొనినట్లు నిద్రించెను.

45. తామరరేకులవంటి కన్నులుగల మఱియొక వనిత, భుజముల పట్టుచే భేరిని పీడించుచు, మదముచే ఒడలుతెలియకుండ నిద్రించుచుండెను.

46. మఱియొకతె కుండను పగులగొట్టి నిద్రించుచు, వసంతకాలములో పూవులచేచిత్రవర్ణముగలిగి నీటితోతడుపబడినమాలికవలెప్రకాశించుచుండెను.

పాణిభ్యాం చ కుచౌ కాచి త్సువర్ణకలశోపమౌ, 47
ఉపగూహ్యాబలా సుప్తా నిద్రాబలపరాజితా.

అన్యా కమలపత్రాక్షీ పూర్ణేందుసదృశాననా, 48
అన్యామాలింగ్య సుశ్రోణీం ప్రసుప్తా మదవిహ్వలా.

ఆతోద్యాని విచిత్రాణి పరిష్వజ్య వరాస్త్రియః 49
నిపీడ్య చ కుచైస్సుప్తాః కామిన్యః కాముకానివ.

తాసా మేకాంతవిన్యస్తే శయానాం శయనే శుభే, 50
దదర్శ రూపసంపన్నా మపరాం స కపిస్త్రియమ్.

ముక్తామణిసమాయుక్తైర్భూషణై స్సువిభూషితాం, 51
విభూషయంతీ మివ తత్స్వశ్రియా భవనోత్తమమ్.

గౌరీం కనకవర్ణాంగీ మిష్టా మంతఃపురేశ్వరీం, 52
కపి ర్మందోదరీం తత్ర శయానాం చారురూపిణీమ్.

స తాం దృష్ట్వా మహాబాహుర్భూషితాం మారుతాత్మజః,
తర్కయామాస సీతేతి రూపయౌవనసంపదా. 53

హర్షేణ మహతా యుక్తో ననంద హరియూథపః,

ఆస్ఫోటయామాస చుచుంబ పుచ్ఛం
ననంద చిక్రీడ జగౌ జగామ
స్తంభా నరోహ న్నిపపాత భూమౌ
నిదర్శయన్ స్వాం ప్రకృతిం కపీనామ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
మందోదరీదర్శనంనామ దశమ స్సర్గః.

47. ఒకతె బంగారుకుండలవంటి కుచములను చేతులతో కౌగిలించుకొని నిద్రబలమునకు లొంగిపోయినదై నిద్రించెను.

48. పద్మదళములవంటి కన్నులుకలిగి పూర్ణచంద్రునివంటి ముఖము గలిగిన మఱియొకతె, మంచిపిఱుదులుగల యింకొకతెను కౌగిలించుకొని, మదముచే ఒడలు తెలియక నిద్రించెను.

49. మఱికొందఱు స్త్రీలు విచిత్రములైన వాద్యములను కౌగిలించుకొని, కామముగల స్త్రీలు కాముకులనువలె కుచములచే పీడించుచు నిద్రించియుండిరి.

50. ఆ స్త్రీలలో, రహస్యముగ నుంచబడిన మంచి మంచముపై నిద్రించియున్నది, సౌందర్యసంపన్నురాలైయున్న మఱియొక స్త్రీని హనుమంతుఁడు చూచెను.

51. ఆమె ముత్యములతో, మణులతోకూడిన అలంకారముల నలంకరించుకొని, తనశోభచే ఆ భవనరాజమును అలంకరించుచుండి నట్లుండెను.

52, 53. పచ్చనిది, బంగారురంగుగల అవయవములుగలది, రావణుని కిష్టమైనది, అంతఃపురమునకు రాణియైనదియగు మందోదరియను అందకత్తెను హనుమంతుఁడచట నిద్రించుచుండగా చూచెను. మహాబాహువైన వాయుసుతుఁడు అలంకరింపబడియున్న ఆమెను చూచి, రూపయౌవనముల సంపదచే సీతయని యూహించెను.

వానరసేనాధిపతి గొప్పసంతోషముతోగూడి ఆనందించెను.

54. కోతులకు సహజమైన స్వభావమును కనబఱచుచు తోకను చఱచెను, ముద్దుపెట్టుకొనెను, సంతోషించెను. గంతులువైచెను, పాడెను, నడచెను. స్తంభములనెక్కి క్రిందికి దుమికెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతిసహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
మందోదరీ దర్శనంనామ దశమస్సర్గః.

## ఏకాదశస్సర్గః

# పానభూమి విచయః

అవధూయ చ తాం బుద్ధిం బభూ వావస్థిత స్తదా, 1
జగామ చాపరాం చింతాం సీతాం ప్రతి మహాకపిః.

న రామేణ వియుక్తా సా స్వప్తుమర్హతి భామినీ, 2
న భోక్తుం నాప్యలంకర్తుం న పాన ముపసేవితుమ్.

నాన్యం నరముపస్థాతుం సురాణామపి చేశ్వరం, 3
న హి రామసమః కశ్చిద్విద్యతే త్రిదశేష్వపి.

అన్యేయమితి నిశ్చిత్య పానభూమౌ చచార సః.

క్రీడితేనాపరాః క్లాంతాః గీతేన చ తథాఽపరాః, 4
నృత్తేన చాపరాః క్లాంతాః పానవిప్రహతా స్తథా.

మురజేషు మృదంగేషు పీఠికాసు చ సంస్థితాః, 5
తథాఽఽ స్తరణముఖ్యేషు సంవిష్టాశ్చాపరాః స్త్రియః.

అంగనానాం సహస్రేణ భూషితేన విభూషణైః, 6
రూపసంలాపశీలేన యుక్తగీతార్థభాషిణా.

దేశకాలాభియుక్తేన యుక్తవాక్యాభిధాయినా, 7
రతాభిరతసంసుప్తం దదర్శ హరిపుంగవః.

అన్యత్రాపివరస్త్రీణాం రూపసంతాపశాలినామ్ 8
సహస్రం యువతీనాంతు ప్రసుప్తం స దదర్శ హ

179

# ఏ కా ద శ స్స ర్గః

# పానభూమి విచయః

1. మందోదరి విషయమున సీతాదేవియను బుద్ధిని తొలగించి, స్వస్థ చిత్తుఁడైయుండి, మహావానరుఁడు సీతనుగూర్చి మఱియొక ఆలోచనలో ప్రవేశించెను.

2. ఆ భామిని (సీత) రామునుండి వియోగమునుపొందినదై నిద్రింప రాదు. భుజించుటకుగాని, అలంకరించుకొనుటకుగాని, సురాపానము చేయుటకుగాని తగదు.

3. దేవతలకు ప్రభువైన ఇంద్రుఁడైనను పరపురుషుని ఆమె సేవింప దగదు. దేవతలలోసైతము రామునితో సమానుఁడు ఒక్కఁడును లేఁడు.

ఈమె వేఱని నిశ్చయించుకొని ఆతడు పానభూమిలో సంచరించెను.

4. అక్కడ ఆటచే కొందఱు అలసినారు. మఱికొందఱు పాటచే అలసినారు. నాట్యముచే కొందఱు అలసినారు. పానముచే కొందఱు అలసి యున్నారు.

5. వాద్యములమీద, మద్దెళ్ళమీద, పీటలమీద కొందఱు ఉండిరి. అటులనే మంచి ఆస్తరణలపై (తివాచీల) మఱికొందఱు స్త్రీలు ఉండిరి.

6, 7 స్త్రీసహస్రము (వేలకొలది స్త్రీలు) అలంకారముల నలంకరించు కొని, చక్కనిరూపము, తగినమాటలు మంచిస్వభావము గలిగి, తగురీతిని, భరతశాస్త్రార్థమును తెలుపగలిగినదై దేశకాలములకు సరిపడి, తగినమాటలు పలుకునట్టిదై సురతశ్రమచే నిద్రించియుండుటను వానరశ్రేష్ఠుడు చూచెను.

8. మఱియొక తావునందుకూడ యువతులయిన వేయిమంది స్త్రీలు రూపము, చక్కనిమాటలు కలవారై నిద్రించుట నా హనుమంతుఁడు చూచెను.

దేశకాలాభియుక్తంతు యుక్తవాక్యాభిధాయిచ. 9

తాసాం మధ్యే మహాబాహు శ్శుశుభే రాక్షసేశ్వరః. 10
గోష్ఠే మహతి ముఖ్యానాం గవాం మధ్యే వృషో యథా

స రాక్షసేంద్ర శ్శుశుభే తాభిః పరివృత స్స్వయమ్, 11
కరేణుభి ర్యథాఽరణ్యే పరికీర్ణో మహాద్విపః.

సర్వకామై రుపేతాం చ పానభూమిం మహాత్మనః. 12
దదర్శ కపిశార్దూల స్తస్య రక్షఃపతేర్గృహే,

మృగాణాం మహిషాణాం చ వరాహాణాం చ భాగశః. 13
తత్ర న్యస్తాని మాంసాని పానభూమౌ దదర్శ సః.

రౌక్మేషు చ విశాలేషు భాజనే ష్వర్ధభక్షితాన్, 14
దదర్శ కపిశార్దూలో మయూరాన్కుక్కుటాం స్తథా.
వరాహవాధ్రీణసకాన్ దధిసౌవర్చలాయుతాన్, 15
శల్యాన్ మృగమయూరాంశ్చ హనుమా నన్వవైక్షత.

క్రకరా న్వివిధా న్సిద్ధాం శ్చకోరా నర్ధభక్షితాన్, 16
మహిషా నేకశల్యాంశ్చ చ్ఛాగాంశ్చ కృతనిష్ఠితాన్.

లేహ్యా, నుచ్చావచా న్పేయాన్ భోజ్యాని వివిధాని చ, 17
తథాఽఽమ్లలవణో త్తంసై ర్వివిధై రాగషాడబైః.

హార నూపుర కేయూరై రపవిద్ధై ర్మహాధనైః, 18
పానభాజనవిక్షిప్తైః ఫలైశ్చ వివిధై రపి.
కృతపుష్పోపహారా భూ రధికం పుష్యతి శ్రియమ్.

9. ఆ స్త్రీసహస్రముకూడ దేశకాలములకు సరిపడి తగినవాక్యములు పలుకునది.

10. ఆ స్త్రీలనడుమ గొప్ప బాహువులుగల రాక్షసరాజు, పెద్ద గోశాలలో ముఖ్యమైనగోవులనడుమ ఆబోతువలె ప్రకాశించెను.

11. ఆ రాక్షసరాజు స్వయముగ ఆ స్త్రీలతోఁగూడి, అరణ్యములో ఆడుఏనుఁగులతో చుట్టుకొనియున్న పెద్దమగయేనుఁగువలె ప్రకాశించెను.

12. మహాత్ముఁడైన ఆ రాక్షసేంద్రుని గృహములో కపివరేణ్యుఁడు కోరికలన్నిటితో కూడియున్న పానభూమిని చూచెను.

13. అతఁడు అచట పానభూమిలో (మద్యములు త్రాగుచోట) భాగములుగ ఉంచిన లేళ్ల, దున్నపోతుల, అడవిపందుల మాంసములు చూచెను.

14, 15. పెద్దవయిన బంగారుపాత్రలలో సగము తినిన నెమళ్ళను, కోళ్ళను వానరోత్తముఁడు చూచెను. పెరుగుతోను, సువర్చల లవణముతోను కూడిన పందులను, మేకలను, శల్యమృగములను, లేళ్ళను, నెమిళ్ళను హనుమంతుఁడు చూచెను.

16. వండి సిద్ధముచేసిన వివిధములయిన కొక్కెరలను, సగము తినిన చకోరపక్షులను, దున్నపోతులను, ఒక్కయెముక గలిగిన చేపలను, సరిపడినట్లు వండిన మేకలను చూచెను.

17. బహువిధములయిన రుచిచూడదగిన పదార్థములను, త్రాగదగిన వానిని, వివిధములైన భుజింపదగినవానిని, పులుపు, ఉప్పులతోగూడివివిధము రాగములతోను, షడ్రసభరితములైన పిండివంటలతోగూడినవానినిచూచెను.

18. చెదరిపడిన గొప్పవిలువగల హారములతో, అందెలతో, దండ కడియములతో, పానపాత్రలందు చిమ్మబడిన వివిధములైన పండ్లతోగూడి, పుష్పములుంచిన భూమి అధికముగ శోభిల్లెను.

తత్ర తత్ర చ విన్యస్తై స్సుశ్లిష్టైః శయనాసనైః, 19
పానభూమి ర్వినా వహ్నిం ప్రదీప్తేవోపలక్ష్యతే.

బహుప్రకారై ర్వివిధై ర్వరసంస్కారసంస్కృతైః, 20
మాంసైః కుశలసంపృక్తైః పానభూమిగతైః పృథక్.

దివ్యాః ప్రసన్నా వివిధాస్సురాః కృతసురా అపి, 21
శర్కరాఽఽసవ మాధ్వీక పుష్పాసవ ఫలాసవాః.
వాసచూర్ణైశ్చ వివిధై ర్మృష్టా స్తైస్తైః పృథక్పృథక్, 22

సంతతా శుశుభే భూమి ర్మాల్యైశ్చ బహుసంస్థితైః, 23
హిరణ్మయైశ్చ వివిధై ర్భాజనై స్స్ఫాటికై రపి.

జాంబూనదమయైశ్చాన్యైః కరకై రభిసంవృతా.

రాజతేషు చ కుంభేషు జాంబూనదమయేషు చ, 24
పానశ్రేష్ఠం తదా భూరి కపి స్తత్ర దదర్శ సః.

సోఽపశ్య చ్ఛాతకుంభాని శీధో ర్మణిమయాని చ, 25
రాజతాని చ పూర్ణాని భాజనాని మహాకపిః.

క్వచిదర్ధావశేషాణి క్వచిత్పీతాని సర్వశః, 26
క్వచిన్నైవ ప్రపీతాని పానాని స దదర్శ హ.

క్వచిద్భక్ష్యాంశ్చ వివిధాన్ క్వచిత్పానాని భాగశః, 27
క్వచిదన్నావశేషాణి పశ్య న్వై విచచార హ.

19. అచ్చటచ్చట వేసిన తగినమంచములచే పానభూమి అగ్ని లేకుండగనే మండుచున్నట్లు కనబడుచుండెను.

20. అనేకరీతుల వివిధములయిన, మంచిపద్ధతులలో సంస్కరింప బడినవి. నేర్పరులచే వండబడి పానభూమిలో వేఱుగానుండినవి అగు మాంసములతో కూడియుండుట చూచెను.

21, 22. దివ్యములయివిన, ప్రసన్నములయినవి (చూచుటకింపయినవి) అగు మద్యములు, కృత్రిమములయిన మద్యములు, శర్కరాసవము (పంచదార నుండి తీసిన మద్యములు), ఇప్పపువ్వునుండి తీసిన మద్యములు, ఫలములనుండి తీసిన మద్యములు, వివిధములయిన పరిమళపుచూర్ణములతోఁగూడినవి వేఱు వేఱుగ హనుమంతునిచే చూడబడెను.

23. పానభూమి అనేకములుగానున్న మాలికలతో ఎడతెగనిదై శోభించెను. అనేకవిధములయిన బంగారుపాత్రలతో స్ఫటికపాత్రలతో ఒప్పియుండెను.

మఱికొన్ని బంగారు కమండలువులతో ఆవరింపబడియుండెను.

24. ఆ కపివర్యుఁడచట వెండిపాత్రలలోను, బంగారుపాత్రలలోను విస్తారమైన మంచిపానీయములను (త్రాగదగినవానిని) చూచెను.

25. ఆ మహావానరుఁడు నిండియున్న బంగారపు, మాణిక్యపు, వెండి కల్లుపాత్రలను చూచెను.

26. ఒకచోట త్రాగగా సగము మిగిలినవి, ఒకచోట పూర్తిగా త్రాగినవి, ఒకచోట ఏమియు త్రాగనివి అగు పానపాత్రల నాతఁడు చూచెను.

27. కొన్నిచోట్ల పలువిధములయిన పిండివంటలను, కొన్నిచోట్ల కొన్నిపానీయభాగములను, కొన్నిచోటులందు అన్నశేషములను (తిని మిగిల్చిన అన్నములను) చూచుచు ఆతడు తిరిగెను.

క్వచిత్ప్రభిన్నైః కరకైః క్వచిదాలోలితైర్ఘటైః, 28
క్వచిత్సంప్రయుక్తమాల్యాని మూలాని చ ఫలాని చ.

శయనాన్యత్ర నారీణాం శుభ్రాణి బహుధా పునః, 29

పరస్పరం సమాశ్లిష్య కాశ్చిత్సుప్తాః వరాంగనాః,
కాశ్చిచ్చ వస్త్రమన్యస్యాస్స్వపంత్యాః పరిధాయ చ. 30

ఆహృత్య చాబలాః సుప్తా నిద్రాబలపరాజితాః

తాసాముచ్ఛ్వాసవాతేన వస్త్రం మాల్యం చ గాత్రజం, 31
నాత్యర్థం స్పందతే చిత్రం ప్రాప్య మంద మివానిలమ్,

చందనస్య చ శీతస్య శీధోర్మధురసస్య చ. 32
వివిధస్యచ మాల్యస్య ధూపస్య వివిధస్య చ,
బహుధా మారుతస్తత్ర గంధం వివిధ ముద్వమన్. 33
రసానాం చందనానాం చ ధూపానాం చైవ మూర్ఛితః,
ప్రవవౌ సురభిర్గంధో విమానే పుష్పకే తదా. 34

శ్యామావదాతా స్తత్రాన్యాః కాశ్చిత్కృష్ణా వరాంగనాః, 35
కాశ్చిత్కాంచనవర్ణాంగ్యః ప్రమదా రాక్షసాలయే.

తాసాం నిద్రావశత్వాచ్చ మదనేన చ మూర్ఛితమ్, 36
పద్మినీనాం ప్రసుప్తానాం రూప మాసీ ద్యథైవ హి.

ఏవం సర్వ మశేషేణ రావణాంతఃపురం కపిః, 37
దదర్శ సుమహాతేజా న దదర్శ చ జానకీమ్.

28. కొన్నిచోటులందు బ్రద్దలైన కమండలువులతో, కొన్నిచోట్ల త్రిప్పబడిన కడవలతోను కూడియుండెను. కొన్నిచోట్ల మాలికలతోకూడి దుంపలు, పండ్లు ఉండెను.

29. ఇచట శుభ్రమయిన స్త్రీల పడకలను మరల బహువిధములుగ చూచెను.

30. కొంతమంది ఉత్తమస్త్రీలు ఒకరి నొకరు కౌగిలించుకొని నిద్రించిరి. కొందలు నిద్రించుచున్న మఱియొకతె వస్త్రమును కట్టుకొని పండుకొనిరి.

కొందఱుఅబలలు వస్త్రములుతీసివేసి నిద్రాబలమునకులొంగి నిద్రించిరి.

31. వారినిట్టూర్పువాయువుచేత శరీరమందున్న వస్త్రముమాలికలు మందమారుతము తగిలినట్టులుండి హెచ్చుగాకదలుటలేదు. అది చిత్రము.

32, 33, 34. చల్లని మంచిగంధము, మధురమైనమద్యము, వివిధములయిన పూలమాలికలు, వివిధములయిన ధూపములు వీని వివిధములయిన పరిమళములను వెదచిమ్ముచు అచట గాలివీచెను. పానీయముల మంచిగంధముల ధూపముల గుమగుమలాడు పరిమళము అప్పుడు పుష్పక విమానమునందు వ్యాపించెను.

35. ఆ రాక్షసగృహమునందు కొందఱుస్త్రీలు శ్యామలవర్ణముగలిగి శుభ్రముగ నుండినవారు, కొంతమంది మంచిఆడువారు. నల్లనిరంగుగలవారు, కొంతమందిస్త్రీలు బంగారురంగుగల శరీరముగలవారు.

36. వారు నిద్రకు వశులౌటవలన మన్మథునిచే మూర్ఛితమైన ఆ స్త్రీలరూపము నిద్రించిన పద్మలతలరూపమువలె నుండెను.

37. ఈ విధముగ హనుమంతుఁడు రావణాంతఃపురమునంతయు మహాతేజశ్శాలియై చూచెను. కాని జానకీదేవిని చూడనేలేదు.

నిరీక్షమాణశ్చ తదా తాః స్త్రియస్స మహాకపిః 38
జగామ మహతీం, చింతాం ధర్మసాధ్వసశంకితః.

పరదారావరోధస్య ప్రసుప్తస్య నిరీక్షణం, 39
ఇదం ఖలు మమాత్యర్థం ధర్మలోపం కరిష్యతి.

న హి మే పరదారాణాం దృష్టిర్విషయవర్తినీ, 40
అయం చాత్ర మయా దృష్టః పరదారపరిగ్రహః.

తస్య ప్రాదురభూ చ్చింతా పునరన్యా మనస్వినః, 41
నిశ్చితై కాంతచిత్తస్య కార్యనిశ్చయదర్శినీ.

కామం దృష్టా మయా సర్వా విశ్వస్తా రావణస్త్రియః, 42
న హి మే మనసః కించి ద్వైకృత్య ముపపద్యతే.

మనో హి హేతు స్సర్వేషా మింద్రియాణాం ప్రవర్తనే, 43
శుభాశుభా స్వవస్థాసు తచ్చ మే సువ్యవస్థితమ్.

నాన్యత్ర చ మయా శక్యా వై దేహీ పరిమార్గితుం, 44
స్త్రియో హి స్త్రీషు దృశ్యంతే సర్వథా పరిమార్గణే.

యస్య సత్త్వస్య యా యోనిస్తస్యాం తత్పరి మృగ్యతే, 45
న శక్యా ప్రమదా నష్టా మృగీషు పరిమార్గితుమ్.

తదిదం మార్గితం తావచ్ఛుద్ధేన మనసా మయా, 46
రావణాంతఃపురం సర్వం దృశ్యతే న చ జానకీ.

దేవగంధర్వకన్యాశ్చ నాగకన్యాశ్చ వీర్యవాన్,
అవేక్షమాణో హనుమా నై్నవాపశ్యత జానకీమ్.

38. ఆ మహావానరుఁడు ఆ స్త్రీలను మిక్కిలిగచూచుచు, ధర్మమునకు లోపము వచ్చెనను భయముచే శంకగలవాఁడై పెద్దచింతలో పడెను.

39. నిద్రించియున్న ఇతరులభార్యలయిన అంతఃపుర జనమును పరికించుట (పరిశీలనముగాచూచుట) ఇది నాకు మిక్కిలిగ ధర్మమును లోపింప జేయును.

40. నాదృష్టి పరభార్యలవిషయమున ప్రసరింపలేదు. కాని పరుల భార్యను కొనివచ్చిన రావణుఁడు నాచే చూడబడినాఁడు.

41. ధీరుఁడు, స్థిరమైన నిశ్చలమైనచిత్తముగలిగినవాఁడు అగు ఆతనికి కార్యనిర్ణయమును గాంచునట్టి మఱియొకఆలోచన పుట్టెను.

42. నేను విశ్వాసముగల రావణస్త్రీలనందఱను స్వేచ్ఛగ జూచితిని. నామనసునకు కొంచెముకూడ వికారము కలఁగుటలేదు.

43. ఇంద్రియములన్నిటిని మంచిచెడ్డలలో మెలగించుటకు హేతువు మనస్సే. అట్టి నామనస్సు చలింపకుండ ఉన్నది.

44. సీతను మఱియొకచోటవెదకుటకు నాకు శక్యముగాదు. వెదకు నపుడు సర్వథా స్త్రీలను స్త్రీలలోనే వెదకుట జరుగును

45. ఏ ప్రాణి కేదిఉత్పత్తిస్థానమో దాని నచటనే వెదకెదరు. స్త్రీ తప్పిపోయినపుడు ఆడులేళ్లలో నామెను వెదకుట కుదురదు.

46. అందువలన పరిశుద్ధమైన మనస్సుతో నాచే ఈ రావణాంతఃపుర మంతయు వెదుకబడినది. కాని జానకీదేవి కానవచ్చుటలేదు.

47. పరాక్రమశాలియైన హనుమంతుఁడు దేవకన్యకలను, గంధర్వ కన్యకలను నాగకన్యలను చూచుచుండెనుగాని జానకీదేవిని చూడలేదు.

తామపశ్యన్కపి స్తత్ర పశ్యంశ్చాన్యా వర స్త్రియః, 48
అపక్రమ్య తదా వీరః ప్రధ్యాతు ముపచక్రమే.

స భూయ స్తు పరం శ్రీమాన్ మారుతి ర్యత్న మాస్థితః, 49
ఆపానభూమి ముత్సృజ్య తాం విచేతుం ప్రచక్రమే.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే, ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
పానభూ మివిచయోనామ ఏకాదశః సర్గః.

---

## ద్వా ద శ స్స ర్గః

# హనూమద్విషాదః

స తస్య మధ్యే భవనస్య మారుతి 1
ర్లతాగృహాం శ్చిత్రగృహా న్నిశాగృహాన్,
జగామ సీతాం ప్రతి దర్శనోత్సుకో
న చైవ తాం పశ్యతి చారుదర్శనామ్.

స చింతయామాస తతో మహాకపిః 2
ప్రియామపశ్య న్రఘునందనస్య తాం,
ధ్రువం న సీతా ధ్రియతే యథా నమే
విచిన్వతో దర్శనమేతి మైథిలీ.

స రాక్షసానాం ప్రవరేణ జానకీ 3
స్వశీలసంరక్షణతత్పరా సతీ,
అనేన నూనం ప్రతి దుష్టకర్మణా
హతా భవే దార్యపథే పరే స్థితా.

48. సీతాదేవిని చూడక, ఇతరమైన చక్కని స్త్రీలను చూచుచు, అప్పు డచటనుండి తొలగి గట్టిగా ఆలోచింప మొదలుపెట్టెను.

49. శ్రీమంతుఁడైన ఆ మారుతి తిరిగి పూనికవహించి, పానభూమిని వదలి సీతాదేవిని వెదకుటకు మొదలుపెట్టెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
పానభూమివిచయోనామ ఏకాదశస్సర్గః

---

## ద్వా ద శః స ర్గః

# హనూమద్విషాదః

1. వాయుసుతుఁడు సీతను చూడవలెనను తహతహ గలవాఁడై ఆ భవనమునడుమ లతాగృహములను, చిత్రమైనగృహములను, రాత్రివేళ ఉపయోగించుగృహములను చూచెనుకాని, అందముగ గానవచ్చు సీతను మాత్రము చూడలేకపోయెను.

2. శ్రీరామచంద్రుని ప్రేయసియైన సీతను ఆ మహాకపి చూడక, అంతట ఇట్లాలోచించెను. "నేను వెదకుచున్నను సీత నాకు కనబడుటలేదు. కావున జీవించియుండలేదనుట నిశ్చయము.

3. మిక్కిలి చెడుపనులు చేయు ఈ రాక్షసముఖ్యునిచేత, జానకీ దేవి తనశీలమును రక్షించుకొను ఏకాగ్రతకలదై, ఉత్తమమైన సన్మార్గమందు నిలిచియుండగ, తప్పక చంపబడియుండ వచ్చును.

విరూపరూపా వికృతా వివర్చసో 4
మహాననా దీర్ఘవిరూపదర్శనాః,
సమీక్ష్య సా రాక్షసరాజయోషితో
భవే ద్విసష్టా జనకేశ్వరాత్మజా.

సీతా మదృష్ట్వా హ్యనవాప్య పౌరుషం 5
విహృత్య కాలం సహ వానరైశ్చిరం,
న మేఽస్తి సుగ్రీవసమీపగా గతి
స్సుతీక్ష్ణదండో బలవాంశ్చ వానరః.

దృష్టమంతఃపురం సర్వం దృష్ట్వా రావణయోషితః, 6
న సీతా దృశ్యతే సాధ్వీ వృథా జాతో మమ శ్రమః.

కిం ను మాం వానరాస్సర్వే గతం వక్ష్యంతి సంగతాః, 7
గత్వా తత్ర త్వయా వీర కిం కృతం తద్వదస్వ నః.

అదృష్ట్వా కిం ప్రవక్ష్యామి తామహం జనకాత్మజాం, 8
ధ్రువం ప్రాయ ముపైష్యంతి కాలస్య వ్యతివర్తనే.

కింవా వక్ష్యతి వృద్ధశ్చ జాంబవా నంగదశ్చ సః, 9
గతం పారం సముద్రస్య వానరాశ్చ సమాగతాః.

అనిర్వేద శ్శ్రియో మూల మనిర్వేదః పరం సుఖం, 10
అనిర్వేదో హి సతతం సర్వార్థేషు ప్రవర్తకః.

కరోతి సఫలం జంతోః కర్మ యత్తత్కరోతి సః, 11
తస్మా దనిర్వేదకరం యత్నం చేష్టేఽహ ముత్తమమ్.

4. ఆ జనకమహారాజుకూతురు, వికృతమైన ఆకారములు, వికృతమైన వేషములు, వికృతమైనకాంతులు గలిగి, పెద్దముఖములుగలిగి పొడవై వికృతముగా కనిపించెడి యీ రాక్షసరాజు స్త్రీలనుచూచి, నశించిపోయి యుండవచ్చును.

5. సీతను కనుగొనక, పౌరుషమును చూపింపక, వానరులతో కలిసి చిరకాలమువిహరించిన నాకు సుగ్రీవునిదగ్గరకు వెళ్లుటయేలేదు. ఆ వానరుఁడు తీవ్రమైనదండము గలవాఁడు. బలవంతుఁడును.

6. అంతఃపురమంతయు చూచితిని. రావణుని స్త్రీలనందఱను చూచినాను. పతివ్రతయైనసీత కనబడుటలేదు. నేను పడినశ్రమ వ్యర్థమై పోయినది.

7. వానరులందఱు నన్నుకలిసినప్పు డేమందురు ? వీరుడా ! అక్కడికిపోయి నీవేమిచేసితివో మాకు చెప్పుమందురు.

8. ఆ జానకిని కనుగొనక నేను వారి కేమనిచెప్పుదును ? కాలము మీఱిపోవుటచే వారందఱు తప్పక ప్రాయోపవేశము చేయుదురు.

9. వృద్ధుడైన జాంబవంతుఁడు ఆ అంగదుఁడు నన్నేమందురు ? సముద్రము ఆవలియొడ్డు జేరినపుడు నన్ను కలిసికొన్న వానరులేమందురు?

10. దుఃఖింపకుండుట సంపదకు మూలము. సంతోషమే పరమ సుఖము. దుఃఖములేకుండుటయే అన్నిపనులకు ప్రవర్తింపజేయునది.

11. దుఃఖములేకపోవుటయే ప్రాణిచేయుపనులనన్నిటిని సఫలము చేయును. కావున నేను దుఃఖమును కలిగింపనట్టి మంచియత్నమును చేయుదును.

భూయ స్తావ ద్విచేష్యామి న యత్ర విచయః కృతః. 12
అదృష్టాంశ్చ విచేష్యామి దేశా న్రావణపాలితాన్.

ఆపానశాలా విచితా స్తథా పుష్పగృహాణి చ, 13
చిత్రశాలాశ్చ విచితా భూయః క్రీడాగృహాణి చ.

నిష్కుటాంతరరథ్యాశ్చ విమానాని చ సర్వశః, 14
ఇతి సంచింత్య భూయోఽపి విచేతుముపచక్రమే.

భూమీగృహాం శ్చైత్యగృహాన్ గృహాతిగృహకానపి, 15
ఉత్పతన్నిష్పతంశ్చాపి తిష్ఠ న్గచ్ఛన్పునః పునః.
అపావృణ్వంశ్చ ద్వారాణి కవాటా న్యవఘాటయన్. 16
ప్రవిశ న్నిష్పతంశ్చాపి ప్రపత న్నుత్పతన్నపి,
సర్వమప్యవకాశం స విచచార మహాకపిః.

చతురంగుళమాత్రోఽపి నావకాశ స్స విద్యతే, 17
రావణాంతఃపురే తస్మిన్ యం కపి ర్న జగామ హ.

ప్రాకారాంతరరథ్యాశ్చ వేదికా శ్చైత్యసంశ్రయాః,
దీర్ఘికాః పుష్కరిణ్యశ్చ సర్వం తేనావలోకితమ్.

రాక్షస్యో వివిధాకారా విరూపా వికృతాననాః
దృష్టా హనుమతా తత్ర న తు సా జనకాత్మజా.

రూపేణాప్రతిమా లోకే వరా విద్యాధరస్త్రియః, 20
దృష్టా హనుమతా తత్ర న తు రాఘవనందినీ.

12. ఇదివఱకు వెదుకనిచోటులను తిరిగి వెదకెదను. ఇంతకుముందు చూడనట్టి రావణుఁడు పరిపాలించుచున్న ప్రదేశములను వెదకెదను.

13. పానశాలలంతటను వెదకినాను. పూలయిండ్లను వెదకినాను, చిత్రశాలలను వెదకితిని. మఱల విహారగృహములను వెదకినాను.

14. ఇండ్లదగ్గఱనుండెడి ఉద్యానవనవీథులను, విమానములనంతటను వెదకితిని." ఇట్లాలోచించి తిరిగి వెదకుట మొదలుపెట్టెను.

15, 16. భూమిలోపలియిండ్లను, చౌద్ధదేవాలయములను, ఇండ్లమీది యిండ్లను, మాటిమాటికి ఎక్కుచు, దిగుచు, ఆగుచు, నడచుచు, ద్వారములను తెఱచుచు, తలుపులను త్రోయుచు, లోపలికి పోవుచు, బయటికి వచ్చుచు, మీదికెగురుచు, క్రిందికి దుముకుచు ఆ మహావానరము అవకాశమునంతను తిరిగివైచెను.

17. రావణుని అంతఃపురములో ఆ కోతి తిరుగనిచోటు నాలుగు అంగుళములమాత్రముకూడ లేదు.

18. ప్రాకారముమధ్యనున్న వీధులు, రచ్చచెట్లనంటియున్న వేదికలు (కూర్చుండుచోట్లు), దిగుడుబావులు, చిన్నచెఱువులు సమస్తము ఆతఁడు చూచెను.

19. వివిధములయిన ఆకారములుగలవారు, వికృతముగ కనబడువారు, వికృతమైన ముఖములుగలవారగు రాక్షసస్త్రీలు ఆ హనుమంతునకు కనబడిరి. కాని ఆ జానకి కనబడలేదు.

20. సౌందర్యమున సాటిలేని విద్యాధరస్త్రీలు హనుమంతునకు కనబడిరి. కాని రాఘవప్రేయసియైన యా సీత కనబడలేదు.

నాగకన్యా వరారోహాః పూర్ణ చంద్రనిభాననాః, 21
దృష్టా హనుమతా తత్ర న తు సీతా సుమధ్యమా.

ప్రమథ్య రాక్షసేంద్రేణ నాగకన్యా బలాద్ధృతాః, 22
దృష్టా హనుమతా తత్ర న సా జనకనందినీ.

సోఽపశ్యం స్తాం మహాబాహుః పశ్యంశ్చాన్యా వరస్త్రియః, 23
విషసాద ముహుర్ధీమాన్ హనూమాన్మారుతాత్మజః.

ఉద్యోగం వానరేంద్రాణాం ప్లవనం సాగరస్య చ, 24
వ్యర్థం వీక్ష్యానిలసుత శ్చింతాం పునరుపాగమత్.

అవతీర్య విమానాచ్చ హనుమాన్మారుతాత్మజః, 25
చింతాముపజగామాథ శోకోపహతచేతనః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమద్విషాదో నామ ద్వాదశస్సర్గః.

21. ఉత్తమ కటిప్రదేశములుగలవారు పూర్ణచంద్రునివంటిముఖములు గలవారు అగు నాగకన్యల నచట హనుమంతుఁడు చూచెను. మంచినడుముగల సీతమాత్రము కనబడలేదు.

22. రాక్షసరాజు పీడించి బలాత్కారముగ హరించి తీసికొనివచ్చిన నాగకన్యలు హనుమంతునకు కనబడిరి. కాని ఆ జనకపుత్రి కనబడలేదు.

23. మహాబాహువై బుద్ధిమంతుఁడైన వాయుసుతుఁడు హనుమంతుఁడు, సీతను చూడక, ఇతరమైన ఉత్తమస్త్రీలను చూచుచు మాటిమాటికి దుఃఖించెను.

24. వానరోత్తముల ప్రయత్నమును, తన సముద్రలంఘనమును వ్యర్థమగుట చూచి, వాయుసుతుఁడు తిరిగి చింతలోపడెను.

25. పిమ్మట విమానమునుండి దిగి, వాతాత్మజుఁడైన హనుమంతుఁడు దుఃఖముచే తెలివిమాలినవాఁడై చింతలో పడిపోయెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమద్విషాదోనామ ద్వాదశఃసర్గః.

## త్రయోదశస్సర్గః

# హనూమన్నిర్వేదః

విమానాత్తు సుసంక్రమ్య ప్రాకారమ్ హరిపుంగవః 1
హనుమాన్వేగవానాసీ ద్యథా విద్యుద్ఘనాంతరే.

సంపరిక్రమ్య హనుమా న్రావణస్య నివేశనమ్, 2
అదృష్ట్వా జానకీం సీతా మబ్రవీ ద్వచనం కపిః.

భూయిష్ఠం లోలితా లంకా రామస్య చరతా ప్రియం, 3
న హి పశ్యామి వైదేహీం సీతాం సర్వాంగశోభనామ్.

పల్వలాని తటాకాని సరాంసి సరిత స్తథా, 4
నద్యోఽనూపవనాంతాశ్చ దుర్గాశ్చ ధరణీధరాః,
లోలితా వసుధా సర్వా న తు పశ్యామి జానకీం.

ఇహ సంపాతినా సీతా రావణస్య నివేశనే, 5
ఆఖ్యాతా గృధ్రరాజేన న చ పశ్యామి తామహం.

కిం ను సీతాఽథ వైదేహీ మైథిలీ జనకాత్మజా, 6
ఉపతిష్ఠేత వివశా రావణేన హృతాబలాత్.

క్షిప్ర ముత్పతతో మన్యే సీతామాదాయ రక్షసః, 7
బిభ్యతో రామబాణానామంతరా పతితా భవేత్.

అథవా హ్రియమాణాయాః పథి సిద్ధనిషేవితే, 8
మన్యే పతితమార్యాయా హృదయం ప్రేక్ష్య సాగరం.

## త్రయోదశః సర్గః

# హనూమన్నిర్వేదః

1. విమానమునుండి ప్రాకారమునకుజేరి వానరోత్తముఁడైన హనుమంతుఁడు, మేఘములనడుమ మెఱుపువలె వేగముకలవాఁడాయెను.

2. హనుమంతుఁడు రావణునిగృహమును దాటివచ్చి, జనకపుత్రిని సీతను గాంచక, తనలో ఈ మాటలనుకొనెను.

3. "శ్రీరామున కిష్టమును చేయనెంచి లంకాపట్టణమును చాల భాగము గాలించితిని. సకలావయవ శోభనయైన విదేహరాజపుత్రికను సీతను మాత్రము చూడనైతిని.

4. నీటిగుంటలు, చెరువులు, సరస్సులు, చిన్ననదులు, పెద్దనదులు, జలప్రాయప్రాంతమందలి వనప్రదేశములు, ఎక్కరానిపర్వతములు సమస్తమయినభూమి నాచే గాలింపబడినవి. సీతనుమాత్రము కనుగొనలేకున్నాను.

5. రాబందులకు రాజు సంపాతి ఇక్కడ రావణగృహమందు సీత ఉన్నదని చెప్పినాడు. కాని ఆమె నాకు కానరాలేదు.

6. విదేహదేశాధిపతి మిథిలాధిపతి అగు జనకునికూఁతురు సీత రావణునిచే బలాత్కారముగ హరింపబడి కామపరవశురాలై అతని సేవించునా ?

7. ఆ రాక్షసుఁడు సీతనుతీసికొని, రామబాణములకు భయపడుచు తొందరగ తీసికొనివచ్చుచున్నప్పుడు సీత మధ్యలో పడిపోయియుండును.

8. లేక, సిద్ధులుసంచరించు ఆకాశమార్గమున తీసికొనివచ్చుచుండగా సముద్రమునుచూచి, పూజ్యురాలైన సీతహృదయము నడుమపడిపోయి యుండు ననుకొందును.

రావణస్యోరువేగేన భుజాభ్యాం పీడితేన చ, 9
తయా మన్యే విశాలాక్ష్యా త్యక్తం జీవితమార్యయా.

ఉపర్యుపరి వా నూనం సాగరం క్రమత స్తదా, 10
వివేష్టమానా పతితా సముద్రే జనకాత్మజా.

అహో క్షుద్రేణ చాఽనేన రక్షంతీ శీలమాత్మనః 11
అబంధుర్భక్షితా సీతా రావణేన తపస్వినీ.

అథవా రాక్షసేంద్రస్య పత్నీభి రసితేక్షణా, 12
అదుష్టా దుష్టభావాభి ర్భక్షితా సా భవిష్యతి.

సంపూర్ణచంద్రప్రతిమం పద్మపత్రనిభేక్షణమ్, 31
రామస్య ధ్యాయతీ వక్త్రం పంచత్వం కృపణా గతా.

హా రామ లక్ష్మణేత్యేవం హాఽయోధ్యేతి చ మైథిలీ, 14
విలప్య బహు వైదేహీ న్యస్తదేహా భవిష్యతి.

అథవా నిహితా మన్యే రావణస్య నివేశనే, 15
నూనం లాలప్యతే సీతా పంజరసేవ శారికా.

జనకస్య సుతా సీతా రామపత్నీ సుమధ్యమా, 16
కథముత్పలపత్రాక్షీ రావణస్య వశం వ్రజేత్.

వినష్టా వా ప్రణష్టా వా మృతా వా జనకాత్మజా, 17
రామస్య ప్రియభార్యస్య న నివేదయితుం క్షమం.

నివేద్యమానే దోషస్స్యా ద్దోషస్స్యా దనివేదనే, 18
కథం ను ఖలు కర్తవ్యం విషమం ప్రతిభాతి మే.

9. రావణుని తొడలవేగముచేతను భుజముల ఒరపిడిచేతను, పూజ్యురాలైన ఆ విశాలాక్షి జీవితమును విడిచిపెట్టియుండు నని కొందును.

10. అప్పుడు మీఁద మీఁదగ సముద్రము దాటుచుండగ జనకసుత దొర్లుచు సముద్రములో పడియుండును.

11. లేక, బంధువులు లేనిది, దీనురాలు అగు సీత తనశీలమును (సత్ప్రవర్తనమును) రక్షించుకొనునదై యుండ, నీచుఁడైన ఈ రావణుఁడు తినివేసియుండును.

12. నల్లనికన్నులుగలది, దుష్టస్వభావములేనిది అగు సీత దుష్ట స్వభావముగల రాక్షసరాజుభార్యలచే తినబడియుండును.

13. పూర్ణచంద్రునితో సమానమై, తామరరేకులవంటి కన్నులుగల శ్రీరామునిముఖమును ధ్యానించుచు దీనురాలై చనిపోయియుండవచ్చును.

14. మిథిలాధిపతికూఁతురు సీత, హా రామా! హా లక్ష్మణా! హా అయోధ్యా! అని మిక్కిలి మొఱపెట్టి దేహమును వదలివేసియుండును.

15. లేక, రావణునిగృహములోనుండియే సీత పంజరమందుండిన గోరువంకవలె తప్పక విలపించుచుండు ననుకొందును.

16. జనకునికూఁతురు, రామునకు భార్య, చక్కని నడుము గలది, కలువరేకులవంటి కన్నులు గలది అగు సీత రావణున కెట్లులు స్వాధీనయగును?

17. జనకసుత కనబడలేదని గాని, ఎక్కడనో జాఱినదనిగాని, చనిపోయినదనిగాని భార్యయనిన ప్రీతిగల రామునకు తెలుపుట తగినపని కాదు.

18. తెలిపినను తప్పే. తెలుపకున్నను తప్పే. ఏమి చేయవలెను? నాకిది చిక్కుగా కనబడుచున్నది.

అస్మిన్నేవం గతే కార్యే ప్రాప్తకాలం క్షమం చ కిమ్, 19
భవేదితి మతం భూయో హనుమాన్ ప్రవిచారయన్.

యది సీతా మదృష్ట్వాఽహం వానరేంద్రపురీమితః, 20
గమిష్యామి తతః కో మే పురుషార్థో భవిష్యతి.

మమేదం లంఘనం వ్యర్థం సాగరస్య భవిష్యతి, 21
ప్రవేశశ్చైవ లంకాయా రాక్షసానాం చ దర్శనం.

కిం మాం వక్ష్యతి సుగ్రీవో హరయో వా సమాగతాః, 22
కిష్కింధాం సమనుప్రాప్తం తౌ వా దశరథాత్మజౌ.

గత్వా తు యది కాకుత్స్థం వక్ష్యామి పరమప్రియమ్, 23
న దృష్టేతి మయా సీతా తత స్త్యక్ష్యతి జీవితం.

పరుషం దారుణం క్రూరం తీక్ష్ణమింద్రియతాపనమ్, 24
సీతానిమిత్తం దుర్వాక్యం శ్రుత్వా స న భవిష్యతి.

తం తు కృచ్ఛ్రగతం దృష్ట్వా పంచత్వగతమానసమ్, 25
భృశానురక్తో మేధావీ న భవిష్యతి లక్ష్మణః.

వినష్టౌ భ్రాతరౌ శ్రుత్వా భరతోఽపి మరిష్యతి, 26
భరతం చ మృతం దృష్ట్వా శత్రుఘ్నో న భవిష్యతి.

పుత్రాన్ మృతాన్ సమీక్ష్యాథ న భవిష్యంతి మాతరః, 27
కౌసల్యా చ సుమిత్రా చ కైకేయీ చ న సంశయః.

కృతజ్ఞ స్సత్యసంధశ్చ సుగ్రీవః ప్లవగాధిపః, 28
రామం తథాగతం దృష్ట్వా తత స్త్యక్ష్యతి జీవితం.

19. ఈ పని యీ విధముగ తయారైనపుడు చేయవలసినది సరిపడినది ఏ మగునోయని హనుమంతుఁడు మరల బాగుగ ఆలోచించుచు,

20. నేను సీతను చూడకుండ లంకాపురినుండి వెళ్ళినచో నాకే పురుషార్థము సిద్ధించును ?

21. నా యీ సముద్రము దాటివచ్చుట, లంకలో ప్రవేశించుట, రాక్షసులను చూచుటయు వ్యర్థమగును.

22. నేను కిష్కింధకుచేరిన, సుగ్రీవుఁడేమనును ? నన్ను కలసికొనిన వానరు లేమందురు ? ఆ రామలక్ష్మణు లేమందురు ?

23. కిష్కింధకుపోయి శ్రీరామచంద్రునకు, మిక్కిలి అనిష్టమయిన నేను సీతను 'చూడలేదు' అను మాటను చెప్పినంతనే అతడు జీవితమును వదలివేయును.

24. కఠినమైనది, భయంకరమైనది, క్రూరమైనది, తీవ్రమైనది, ఇంద్రియములను పీడించునది అగు సీతనుగూర్చి వినరానిమాటను విని శ్రీరాముఁడు నిలువఁడు.

25. అతఁడు మరణించునని నిశ్చయించుకొని కష్టములోపడి యుండుట చూచి, మిక్కిలి ప్రేమగలవాఁడు మేధాశాలి అగు లక్ష్మణుఁడుకూడ ఉండఁడు.

26. సోదరులు నశించినారని విని భరతుఁడుకూడ మరణించును. భరతుఁడు మరణించుటచూచి శత్రుఘ్నుఁడు ఉండఁడు.

27. పుత్రులుమరణించుటచూచి తల్లులైన కౌసల్య సుమిత్ర కైకేయిలు జీవింపరు. సంశయములేదు.

28. చేసినమేలు మఱువనివాఁడు, సత్యసంధుఁడు, వానరాధిపతి అగు సుగ్రీవుఁడు రాముఁడావిధముగ అగుట చూచినతరువాత తన జీవితమును వదలివేయును.

దుర్మనా వ్యథితా దీనా నిరానందా తపస్వినీ 29
పీడితాభర్తృశోకేన రుమా త్యక్ష్యతి జీవితం.

వాలిజేన తు దుఃఖేన పీడితా శోకకర్శితా, 30
పంచత్వం చ గతే రాజ్ఞి తారాఽపి న భవిష్యతి.

మాతాపిత్రోర్వినాశేన సుగ్రీవవ్యసనేన చ, 31
కుమారోఽప్యంగదః కస్మా ద్ధారయిష్యతి జీవితం.

భర్తృజేన తు దుఃఖేన హ్యభిభూతా వనౌకసః, 32
శిరాంస్యభిహనిష్యంతి తలైర్ముష్టిభిరేవ చ.

సాంత్వేనానుప్రదానేన మానేన చ యశస్వినా, 33
లాలితాః కపిరాజేన ప్రాణాం స్త్యక్ష్యంతి వానరాః.

న వనేషు న శైలేషు న నిరోధేషు వా పునః, 34
క్రీడా మనుభవిష్యంతి సమేత్య కపికుంజరాః.

సపుత్రదారాస్సామాత్యా భర్తృవ్యసనపీడితాః, 35
శిలాగ్రేభ్యః పతిష్యంతి సమేషు విషమేషు చ.

విష ముద్బంధనం వాపి ప్రవేశం జ్వాలనస్య వా, 36
ఉపవాస మథో శస్త్రం ప్రచరిష్యంతి వానరాః.

ఘోర మారోదనం మన్యే గతే మయి భవిష్యతి, 37
ఇక్ష్వాకుకులనాశశ్చ నాశశ్చైవ వనౌకసాం.

సోఽహం నైవ గమిష్యామి కిష్కింధాం నగరీమితః, 38
న చ శక్ష్యామ్యహం ద్రష్టుం సుగ్రీవం మైథిలీం వినా.

29. మనస్సుచెడియున్నది, బాధపడినది, దీనురాలు, ఆనందములేనిది, జాలిపడదగినది, భర్తృదుఃఖముచే పీడింపబడినదియగు రుమ (సుగ్రీవునిభార్య) జీవితమును వదలివేయును.

30. వాలివలనకలిగిన దుఃఖముచే పీడింపబడినది, శోకముచే కృశించినది అగు తారయు (వాలిభార్య) రాజు మరణింపగనే నిలువదు.

31. తల్లిదండ్రులు నశించినపుడు, సుగ్రీవుఁడు నశించినపుడు అంగదకుమారుఁడును జీవితము నెట్లు నిలుపుకొనగలఁడు ?

32. వానరులు ప్రభునాశమున కలిగిన దుఃఖముచే తిరస్కృతులై అరచేతులతో, పిడికిళ్ళతో శిరస్సులు పగులగొట్టుకొందురు.

33. కీర్తిశాలియైన కపిరాజుచే మంచిమాటలతో, దానముతో అభిమానముతో లాలనచేయఁబడినను వానరులు జీవితములు వదలివేయుదురు.

34. వానరోత్తములు కలిసి అడవులలోగాని, పర్వతములందుగాని, గృహములందుగాని మరల వినోదము లనుభవింపరు.

35. ప్రభునాశముచే పీడితులయిన వానరులు పుత్రులతో, భార్యలతోగూడి, మంత్రులతోగూడి, శిలలకొనలనుండి, సమప్రదేశములందు విషమప్రదేశములందు పడుదురు.

36. వారు విషముమ్రింగుటయో, ఉరిపోసికొనుటయో, అగ్నిలో పడుటయో, ఉపవాసముచేయుటయో, ఆయుధములతో పొడిచికొనుటయో చేయుదురు.

37. నేనక్కడికి వెళ్ళినచో భయంకరరోదనమే జరుగునని తలచెదను. ఇక్ష్వాకువంశము నశించుట, వానరులు నశించుటయు జరుగును.

38. ఇట్టి నేను ఇక్కడనుండి కిష్కింధకు పోనేపోను. సీతాదేవి లేనిదే నేను సుగ్రీవుని చూడజాలను.

మయ్యాగచ్ఛతి చేహాస్తే ధర్మాత్మానౌ మహారథౌ, 39
ఆశయా తౌ ధరిష్యేతే వానరాశ్చ మనస్వినః.

హస్తాదానో ముఖాదానో నియతో వృక్షమూలికః, 40
వానప్రస్థో భవిష్యామి హ్యదృష్ట్వా జనకాత్మజాం.

సాగరానూపజే దేశే బహుమూలఫలోదకే, 41
చితాం కృత్వా ప్రవేక్ష్యామి సమృద్ధ మరణీసుతమ్.

ఉపవిష్టస్య వా సమ్య గ్లింగినీం సాధయిష్యతః, 42
శరీరం భక్షయిష్యంతి వాయసాశ్శ్వాపదాని చ.

ఇదం మహర్షిభిర్దిష్టం నిర్యాణమితి మే మతిః, 43
సమ్యగాపః ప్రవేక్ష్యామి నచే త్పశ్యామి జానకీమ్.

సుజాతమూలా సుభగా కీర్తిమాలా యశస్వినీ, 44
ప్రభగ్నా చిరరాత్రాయ మమ సీతామపశ్యతః.

తాపసో వా భవిష్యామి నియతో వృక్షమూలికః, 45
నేతః ప్రతిగమిష్యామి తా మదృష్ట్వాఽసితేక్షణాం.

యదీతః ప్రతిగచ్ఛామి సీతామనధిగమ్య తామ్, 46
అంగదస్సహ తై స్సర్వై ర్వానరై ర్న భవిష్యతి.

వినాశే బహవో దోషా జీవన్ భద్రాణి పశ్యతి, 47
తస్మాత్ప్రాణాన్ ధరిష్యామి ధ్రువో జీవతి సంగమః.

ఏవం బహువిధం దుఃఖం మనసా ధారయన్ముహుః, 48
నాధ్యగచ్ఛ త్తదా పారం శోకస్య కపికుంజరః.

39. నేను వెళ్ళకుండ ఇక్కడనే ఉండినచో, ధర్మాత్ములు, మహారథులు అగు రామలక్ష్మణులు ఆశతో జీవించెదరు. ధీరులైన వానరులు మిగిలియుండెదరు.

40. సీతాదేవిని చూడలేక పోయినపుడు చేతిలోపడిన దానిని తినుచునో, నోటిలోపడినదానిని తినుచునో చెట్టుమొదట నివసించుచు వానప్రస్థుఁడ నగుదును.

41. విస్తారమైన పండ్లు, దుంపలుగల సముద్ర పరిసరములోని జలప్రాయ ప్రదేశమందు, చితిని పేర్చుకొని మండుచున్న అగ్నిలో ప్రవేశింతును.

42. కూర్చుండి, పరమాత్మను సాధించుచున్న నా శరీరమును కాకులు, క్రూరమృగములు (పెద్దపులులు మొదలయినవి) తినివేయగలవు.

43. మహర్షులు చూపించిన నిర్యాణ (మోక్ష) మార్గమిదియని నా యూహ. జానకీదేవి కనబడకపోయిన చక్కగ నీటిలో ప్రవేశించెదను.

44. సీతాదేవిని కనుగొనని నాకు, చక్కగ బయలుదేరిన మూలము కలిగి శుభప్రదమై పేరుతెచ్చెడి కీర్తిమాల చిరకాలమై నశించిపోయినది.

45. నియమముగలవాడనై చెట్లమొదళ్ళలో వసించుచు తపస్సు చేసికొనువాడనైన అగుదునుగాని, నల్లని కన్నులుగల సీతాదేవిని చూడకుండ ఇక్కడనుండి తిరిగివెళ్ళను.

46. సీతాదేవిని తెలిసికొనకుండ నే నిక్కడనుండి వెళ్ళినచో అంగదుడు అచటి వానరులందఱితో కూడ నిలువడు.

47. నశించిపోయిన అనేక దోషములున్నవి. జీవించినవాడు మంగళములను చూచును. అందుచే ప్రాణములు నిలుపుకొందును. జీవించియుండిన కలిసికొనుట నిశ్చయము.

48. ఈ విధముగ అనేకరీతులుగ బయలుదేరిన దుఃఖమును మాటిమాటికి మనస్సుచే ధరించుచు, వానరశ్రేష్ఠుడు దుఃఖమునకు అంతమునపుడు చూడలేకపోయెను.

తతో విక్రమమాసాద్య ధైర్యవాన్ కపికుంజరః, 49
రావణం వా వధిష్యామి దశగ్రీవం మహాబలమ్.
కామమస్తు హృతా సీతా ప్రత్యాచీర్ణం భవిష్యతి.

అథ వైనం సముత్క్షిప్య ఉపర్యుపరి సాగరమ్, 50
రామా యోపహరిష్యామి పశుం పశుపతే రివ.

ఇతి చింతాం సమాపన్న స్సీతా మనధిగమ్య తామ్, 51
ధ్యానశోకపరీతాత్మా చింతయామాస వానరః,

యావత్సీతాం హి పశ్యామి రామపత్నీం యశస్వినీమ్, 52
తావ దేతాం పురీం లంకాం విచినోమి పునః పునః.

సంపాతివచనా చ్చాపి రామం య ద్యానయా మ్యహమ్, 53
అపశ్యన్ రాఘవో భార్యాం నిర్దహే త్సర్వవానరాన్.

ఇహైవ నియతాహారో వత్స్యామి నియతేంద్రియః, 54
న మత్కృతే వినశ్యేయుః సర్వే తే నరవానరాః.

అశోకవనికా చేయం దృశ్యతే యా మహాద్రుమా, 55
ఇమా మభిగమిష్యామి నహీయం విచితా మయా.

వసూ న్రుద్రాం స్తథా దిత్యా నశ్వినౌ మరుతో పిచ, 56
నమస్కృత్వా గమిష్యామి రక్షసాం శోకవర్ధనః.

జిత్వాతు రాక్షసాన్ సర్వా నిక్ష్వాకుకులనందినీమ్, 57
సంప్రదాస్యామి రామాయ యథా సిద్ధిం తపస్వినే.

49. తరువాత వానరోత్తముడు పరాక్రమమును తెచ్చుకొని, ధైర్యము కలవాడై, మహాబలశాలియై పదిశిరస్సులుగల ఈరావణునైనను వధించెదను. సీతనపహరించినను బదులుతీర్చినట్లగును.

50. లేదా, ఈ రావణుని, మీదికెత్తి సముద్రముమీద మీదగా, పశుపతియైన రుద్రునకు పశువునువలె రామునకు గొనిపోయెదను.

51. ఆ వానరుఁడు సీతాదేవినిగూర్చి తెలియలేక, చింతించుచు, ధ్యానముతోను, దుఃఖముతోను ఆవరింపబడిన చిత్తముకలవాడై ఆలోచించెను.

52. కీర్తివతియై రామునికి పత్నియైన సీతను చూచునంతవఱకు ఈ లంకాపురిని మరల మరల వెదకెదను.

53. సంపాతిమాటను పురస్కరించుకొని నేను రాముని తీసికొని వచ్చిన, రాఘవుడు తనభార్యను కాంచక వానరులనందఱను తగులబెట్టివైచును.

54. ఆహారనియమము కలవాడనై, ఇంద్రియనిగ్రహముకలవాడనై యిక్కడనే యుండెదను. నా మూలమున ఆ నర వానరు లందఱు నశింపకుందురు గాక.

55. పెద్ద వృక్షములు గలదిగా కనబడుచున్న ఈ అశోకవనమును ప్రవేశించెదను. దీని నింతకుముందు నేను వెదుకలేదు.

56. రాక్షసులకు దుఃఖమును వృద్ధిచేయువాడనై వసువులను, రుద్రులను, ఆదిత్యులను, అశ్వినీదేవతలను, దేవతలను నమస్కరించిపోయెదను.

57. రాక్షసుల నందఱను జయించి రామునకు ఇక్ష్వాకుకులమును వృద్ధిపొందించెడి సీతాదేవిని, తపస్సుచేయువానికి సిద్ధినివలె చక్కగా నిచ్చెదను.

స ముహూర్త మివ ధ్యాత్వా చింతావిగ్రథితేంద్రియః, 58
ఉదతిష్ఠ న్మహాతేజా హనూమాన్ మారుతాత్మజః.

నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ 59
దేవ్యైచ తస్యై జనకాత్మజాయై
నమోఽస్తు రుద్రేంద్రయమానిలేభ్యో
నమోఽస్తు చంద్రార్కమరుద్గణేభ్యః.

స తేభ్యస్తు నమస్కృత్వా సుగ్రీవాయ చ మారుతిః, 60
దిశః సర్వాః సమాలోక్య అశోకవనికాంప్రతి.

స గత్వా మనసా పూర్వ మశోకవనికాం శుభామ్, 61
ఉత్తరం చింతయామాస వానరో మారుతాత్మజః.

ధ్రువంతు రక్షో బహులా భవిష్యతి వనాకులా, 62
అశోకవనికా చిన్త్యా సర్వసంస్కార సంస్కృతా.

రక్షిణ శ్చాత్ర విహితా నూనం రక్షంతి పాదపాన్, 63
భగవానపి సర్వాత్మా నాతిక్షోభం ప్రవాతివై.

సంక్షిప్తోఽయం మయాత్మాచ రామార్థే రావణస్యచ, 64
సిద్ధిం మే సంవిధాస్యన్తి దేవాః సర్షిగణా స్త్విహ.

బ్రహ్మా స్వయంభూ ర్భగవాన్ దేవా శ్చైవ దిశన్తు మే, 65
సిద్ధి మగ్నిశ్చ వాయుశ్చ పురుహూతశ్చ వజ్రభృత్.

వరుణః పాశహ స్తశ్చ సోమాదిత్యౌ తథైవచ, 66
అశ్వినౌ చ మహాత్మానౌ మరుతః శర్వఏవచ.

58. మహాతేజస్సుగలవాడు వాయుసుతుఁడు హనుమంతుఁడు క్షణకాలము ధ్యానముచే చింతచే ఆకులమైన ఇంద్రియములు కలవాడై లేచెను.

59. లక్ష్మణ సహితుడైన రామునకు నమస్కారము. ఆ జానకీదేవికి నమస్కారము. రుద్రునకు, ఇంద్రునకు, యమునకు, వాయువునకు నమస్కారము. చంద్రునకు, సూర్యునకు, దేవతాగణమునకు నమస్కారము.

60. ఆ వాయుసుతుడు వారికి నమస్కరించి, సుగ్రీవునకు నమస్కరించి, అశోకవనమునుగూర్చి దిక్కులన్నియు చూచెను.

61. మారుతసుతుడైన ఆ వానరుఁడు ముందుగ మనస్సుతో అశోకవనమునుపొంది, తరువాత విషయము నాలోచించెను.

62. చిట్టడవులతో చిందఱ వందఱయై, రాక్షసులతో నిండినదై సమస్త సంస్కారములచే సంస్కరింపబడినదై, అశోకవనము ఊహింపరానిదై యుండుట నిశ్చయము.

63. ఇచట నియోగింపబడిన రక్షకులు, వృక్షములను రక్షించుచుందురు. సర్వాంతర్యామియైన వాయుదేవుడుకూడ అంతగా కదలిక లేకుండ వీచును.

64. రాముని ప్రయోజనముకొఱకై రావణునికొఱకు నేను శరీరమును తగ్గించియున్నాను. ఋషిగణములతో గూడిన దేవతలు ఇచట నాకు కార్యసిద్ధిని కూర్చెదరు.

65, 66. భగవంతుడయిన చతుర్ముఖబ్రహ్మయు, దేవతలు, అగ్ని, వాయువు, వజ్రధారియైన దేవేంద్రుడు, పాశము చేతిలోగల వరుణుఁడు, చంద్ర సూర్యులు, మహాత్ములయిన అశ్వినీదేవతలు, వాయువులు, ఈశ్వరుడును నాకు కార్యసిద్ధి నిచ్చెదరుగాక.

సిద్ధిం సర్వాణి భూతాని భూతానాం చైవ యః ప్రభుః 67
దాస్యన్తి మమ యే చాన్యే హ్యదృష్టాః పథి గోచరాః.

త దున్నసం పాండురదంత మవ్రణం 68
శుచిస్మితం పద్మపలాశలోచనమ్,
ద్రక్ష్యే తదార్యా వదనం కదాన్వహం
ప్రసన్నతారాధిప తుల్యదర్శనమ్.

క్షుద్రేణ పాపేన నృశంసకర్మణా 69
సుదారుణాలంకృతవేషధారిణా
బలాభిభూతా హ్యబలా తపస్వినీ
కథం ను మే దృష్టిపథేఽద్య సా భవేత్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం
సుందరకాండే హనూమన్నిర్వేదో నామ
త్రయోదశస్సర్గః.

67. సకలభూతములు, ఆ భూతములకు ప్రభువగువాడు, నాకు కనఁబడనివారు ఈ మార్గమందున్న ఇతరులు నాకు సిద్ధినొసగెదరు.

68. ఎత్తయిననాసికగలది, తెల్లనిపన్నులుగలది, పరిశుద్ధమయిన నవ్వు గలది, పద్మదళములవంటి కన్నులుగలది, ప్రసన్నమైన చంద్రునివలె కాన వచ్చెడి ఆ సీతాదేవి ముఖమును నేనెప్పుడు చూచెదనో ?

69. నీచుడు, పాపాత్ముడు, క్రూరకృత్యములుచేయువాడు, మిక్కిలి భయంకరముగా అలంకరింపబడిన వేషముదాల్చినవాడు అగు రావణునిచే బలాత్కారముగ కొనిరాబడినఅబల దీనురాలుఅయిన ఆమె ఇప్పుడు నాదృష్టి పథమునం దెట్లు పడునో ?

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం
సుందరకాండే హనూమన్నిర్వేదో నామ
త్రయోదశస్సర్గః.

## చతుర్దశః సర్గః

# అశోకవనికా విచయః

స ముహూర్త మివ ధ్యాత్వా మనసా చాధిగమ్య తామ్, 1
అవప్లుతో మహాతేజాః ప్రాకారం తస్య వేశ్మనః.

స తు సంహృష్టసర్వాంగః ప్రాకారస్థో మహాకపిః, 2
పుష్పితాగ్రాన్ వసంతాదౌ దదర్శ వివిధాన్ ద్రుమాన్.

సాలా నశోకాన్ భవ్యాంశ్చ చంపకాంశ్చ సుపుష్పితాన్, 3
ఉద్దాలకా న్నాగవృక్షాం శ్చూతాన్ కపిముఖా నపి.

అథామ్రవణసంఛన్నాం లతాశతసమావృతామ్, 4
జ్యాముక్త ఇవ నారాచః పుప్లువే వృక్షవాటికామ్.

స ప్రవిశ్య విచిత్రాం తాం విహగై రభినాదితామ్, 5
రాజతైః కాంచనై శ్చైవ పాదపైః సర్వతో వృతామ్.
విహగై ర్మృగసంఘైశ్చ విచిత్రాం చిత్రకాననామ్, 6
ఉదితాదిత్యసంకాశాం దదర్శ హనుమాన్ కపిః.

వృతాం నానావిధై ర్వృక్షైః పుష్పోపగఫలోపగైః, 7
కోకిలై ర్భృంగరాజై శ్చ మత్తై ర్నిత్యనిషేవితామ్.

ప్రహృష్ట మనుజే కాలే మృగపక్షిసమాకులే, 8
మత్త బర్హిణ సంఘుష్టాం నానాద్విజగణాయుతామ్.

మార్గమాణో వరారోహాం రాజపుత్రీ మనిందితామ్, 9
సుఖప్రసుప్తాన్ విహగాన్ బోధయామాస వానరః.

# చతుర్దశః సర్గః

## అశోకవనికా విచయః

1. హనుమంతుడు క్షణముసేపు ధ్యానించినట్లుండి, మనస్సుచే అశోక వనముచేరి, గొప్పతేజస్సుతోగూడి ఆభవన ప్రాకారమునుండి దుమికెను.

2. ప్రాకారమందుండిన పెద్దకోతి, పులకరించిన సకలావయవములు కలవాడై, వసంత ప్రారంభమున పుష్పించినకొనలుగల వివిధములయిన వృక్షములను చూచెను.

3. ఏపెచెట్లను, మంగళకరమైన అశోకవృక్షములను, పుష్పించిన సంపెంగచెట్లను, విరుగుచెట్లను, పొన్నచెట్లను, మామిడిచెట్లను, అంబాలచెట్లు మొదలగుచెట్లను చూచెను.

4. మామిడిచెట్ల తోపుచే కప్పబడినది, వందలకొలది తీగలతో నిండినది అగు వృక్షవాటికలోనికి, నారినుండి విడువబడిన బాణమువలె దుమికెను.

5, 6. విచిత్రమయిన ఆవృక్షవాటిని ప్రవేశించి, పక్షులచే రొదచేయ బడుచున్నది, వెండి బంగారు రంగుగలచెట్లు అంతటకలది,పక్షులతో,మృగముల గుంపులతో విచిత్రమయినది, చిత్రమయిన అడవులు (ఉద్యానవనములు) కలది, ఉదయించిన సూర్యునితో సమానమైనది అగు అశోకవనమును హనుమంతుడు చూచెను.

7. పుష్పములు ఫలములుగల వివిధ వృక్షములతో నిండినది, మత్తెక్కిన కోకిలలు, తుమ్మెదలు నిత్యము సేవించుచున్నది.

8. సంతోషించెడి మనుజులుగల శాలములో మృగములతో, పక్షులతో ఆకులపై మదించిన నెమిళ్ళ కూతలుగలదై, వివిధములయిన పక్షుల గుంపుతోగూడినది.

9. మంచి ఆకారముగలదై, నిందింపబడనిదైన రాజపుత్రిని సీతను వెదకుచు, వానరము సుఖముగా నిద్రించియున్న పక్షులను లేపెను.

(V.R.NARLA) D.P.R.L. Acc. No

ఉత్పతద్భి ర్ద్విజగణైః పక్షైః సాలా స్సమాహతాః, 10
అనేకవర్ణా వివిధా ముముచుః పుష్పవృష్టయః.

పుష్పావకీర్ణః శుశుభే హనుమాన్ మారుతాత్మజః, 11
అశోకవనికా మధ్యే యథా పుష్పమయో గిరిః.

దిశః సర్వాః ప్రధావంతం వృక్షషండగతం కపిమ్, 12
దృష్ట్వా సర్వాణి భూతాని వసన్త ఇతి మేనిరే.

వృక్షేభ్యః పతితైః పుష్పై రవకీర్ణా పృథగ్విధైః, 13
రరాజ వసుధా తత్ర ప్రమదేవ విభూషితా.

తరస్వినా తే తరవః తరసాభిప్రకంపితాః, 14
కుసుమాని విచిత్రాణి ముముచుః కపినా తదా.

నిర్ధూతపత్రశిఖరాః శీర్ణపుష్పఫలాద్రుమాః, 15
నిక్షిప్తవస్త్రాభరణా ధూర్తా ఇవ పరాజితాః.

హనూమతా వేగవతా కంపితా స్తే నగోత్తమాః, 16
పుష్పపర్ణఫలా న్యాశు ముముచుః పుష్పశాలినః.

విహంగసంఘై ర్హీనా స్తే స్కంధమాత్రాశ్రయాద్రుమాః, 17
బభూవు రగమాః సర్వే మారుతేనేవ నిర్ధుతాః.

నిర్ధూతకేశీ యువతి ర్యథా మృదితవర్ణకా, 18
నిష్పీత శుభదంతోష్ఠీ నఖై ర్దంతైశ్చ విక్షతా.

తథా లాంగూలహస్తైశ్చ చరణాభ్యాం చ మర్దితా, 19
బభూ వాశోకవనికా ప్రభగ్నవరపాదపా.

10. మీదికి ఎగురుచున్న పక్షులు రెక్కలతో ఏఁపెచెట్లను పీడింపగా అవి చాల రంగులుగల వివిధములయిన పుష్పములవర్షము కురిసినవి.

11. వాయుసుతుడు హనుమంతుడు పూవులు రాలిన అశోకవనము నడుమ పూలపర్వతమువలె శోభిల్లెను.

12. చెట్లగుంపులోనుండి, అన్నిదిక్కులకు పరుగెత్తుచున్న వానరమును చూచి, ప్రాణులన్నియు వసంతుడని తలచినవి.

13. వృక్షములనుండి రాల్పబడిన వివిధములయిన పూవులతో అలముకొనిన భూమి అలంకరించుకొన్న సుందరివలె ప్రకాశించెను.

14. ఆ వానరుఁడు వేగముతో శక్తికొలది కదలింపగా ఆచటి వృక్షములు విచిత్రమయిన పువ్వులను రాల్చినవి.

15. చెదరింపబడిన ఆకుల కొనలుగలిగి, రాలినపూవులు పండ్లుగల వృక్షములు, వస్త్రములను అలంకారములను ఫణముగబెట్టి ఓడిపోయిన జూదరులవలె నుండెను.

16. వేగముగలహనుమంతుడు కదలింపగా, పుష్పములతో ఒప్పుచున్న ఆ వృక్షములు, వెంటనే పూవులను, ఆకులను, పండ్లను రాల్చినవి.

17. పక్షులగుంపులులేక కాండములు మాత్రమే మిగిలియున్న ఆ వృక్షములన్నియు వాయువుచే విదలింపఁబడినట్లు ఆశ్రయింపరానివైనవి.

18, 19. యువతి జుట్టువిరియబోసికొని, తుడిచివేయబడిన మైపూతగలదై పూర్తిగ ఆనబడిన శుభమయినదంతములు క్రిందిపెదవిగలదై, నఖక్షతములు, (గోటినొక్కులు) దంతక్షతములు (పండ్లనొక్కులు)గలదై యెట్లుండునో, తోకతో, చేతులతో కాళ్ళతో మర్దింపబడినదై విరిగిపోయిన చెట్లుగల అశోకవనము అట్లుండెను.

మహాలతానాం దామాని వ్యధమ త్తరసా కపిః 20
యథా ప్రావృషి వింధ్యస్య మేఘజాలాని మారుతిః.

స తత్ర మణిభూమీశ్చ రాజతీశ్చ మనోరమాః, 21
తథా కాంచనభూమీశ్చ దదర్శ విచరన్ కపిః.

వాపీశ్చ వివిధాకారాః పూర్ణాః పరమవారిణా, 22
మహార్హై ర్మణిసోపానై రుపపన్నా స్తత స్తతః.

ముక్తాప్రవాళసికతాః స్ఫాటికాంతరకుట్టిమాః, 23
కాంచనై స్తరుభి శ్చిత్రై స్తీరజై రుపశోభితాః.

ఫుల్లపద్మోత్పలవనా శ్చక్రవాకోపకూజితాః, 24
నత్యూహరుతసంఘుష్టా హంససారసనాదితాః.

దీర్ఘాభి ర్ద్రుమయుక్తాభిః సరిద్భి శ్చ సమంతతః, 25
అమృతోపమతోయాభిః శివాభి రుపసంస్కృతాః.

లతాశతై రవతతాః సంతానకుసుమావృతాః, 26
నానాగుల్మావృతఘనాః కరవీరకృతాంతరాః.

తతోంబుధరసంకాశం ప్రవృద్ధశిఖరం గిరిమ్, 27
విచిత్రకూటం కూటైశ్చ సర్వతః పరివారితమ్.
శిలాగృహై రవతతం నానావృక్షైః సమావృతమ్, 28
దదర్శ హరిశార్దూలో రమ్యం జగతి పర్వతమ్.

దదర్శ చ నగా త్తస్మా న్నదీం నిపతితాం కపిః, 29
అంకాదివ సముత్పత్య ప్రియస్య పతితాం ప్రియామ్.

20. ఆ కోతి పెద్దతీగల మాలలను (సమూహములను) వేగముతో వర్షాకాలమందు వాయువు వింధ్యపర్వతముమీదనుండెడి మేఘమాలికనువలె చెదరగొట్టెను.

21. అచటతిరుగుచు ఆ వానరుడు, మాణిక్యములున్న ప్రదేశములను, మనోహరమైన వెండిప్రదేశములను, అటులనే బంగారు ప్రదేశములను చూచెను.

22. అచ్చటచ్చట వివిధమయిన ఆకారముగలిగి, మంచినీటితోనిండి విలువ గలిగిన మణిసోపానములతో (మెట్లవరుసలతో) కూడియున్న దిగుడు బావులను చూచెను.

23. అవి ముత్యములు, పవడములు ఇసుకగాగలవి. స్ఫటికములు గూర్చిన మధ్యప్రదేశములుగలవి. ఒడ్డునందు మొలిచిన బంగారురంగు గలిగి చిత్రమైన చెట్లతో శోభించుచున్నవి.

24. అవి వికసించిన తామరపూవుల కలువల సమూహములు కలవి. చక్రవాక పక్షుల ధ్వనులుకలవి. చక్రవాకముల కూతలుగలవి. చాతకముల ధ్వనులతో ఘోషించునవి. హంసల, బెగ్గురు పక్షుల ధ్వనులుగలవి.

25. పొడవయినవి, చెట్లతోకూడినవి, అమృతమువంటి నీరుగలవి, మంగళకరములయినవి అగు నదులంతటను తీర్చబడియున్నవి.

26. వందలకొలది తీగలతో వ్యాపించినవి. కల్పవృక్షముల పూవులతో నిండినవి. అనేకమైన పొదలుకూడి గొప్పగానున్నవి. నడుమ కరవీర వృక్షములుగలవి.

27, 28. పిమ్మట వానరోత్తముడు లోకములో అందమైన పర్వతమును చూచెను. అది మేఘములో సమానముగానుండెను. పెరిగిన శిఖరములుగల పర్వతమది. విచిత్రమయిన శిఖరములు దానికిచుట్టువారియున్నవి. రాతియిండ్లచ్చట నిండియున్నవి. అనేక వృక్షములతో కూడియున్నది.

29. ఆ పర్వతమునుండి జాలువారిన నదిని కపి చూచెను. ఆ నది ప్రియుని ఒడినుండి ఎగిరిపడిన ప్రియురాలివలె నుండెను.

జలే నిపతితాగ్రైశ్చ పాదపై రుపశోభితామ్, 30
వార్యమాణా మివ క్రుద్ధాం ప్రమదాం ప్రియబంధుభిః.

పునరావృత్తతోయాం చ దదర్శ స మహాకపిః, 31
ప్రసన్నా మివ కాంతస్య కాంతాం పున రుపస్థితామ్.

తస్యా దూరా చ్చ పద్మిన్యో నానాద్విజగణాయుతాః, 32
దదర్శ హరిశార్దూలో హనుమా న్మారుతాత్మజః.

కృత్రిమాం దీర్ఘికాం చాపి పూర్ణాం శీతేన వారిణా, 33
మణిప్రవరసోపానాం ముక్తాసికతశోభితామ్.

వివిధై ర్మృగసంఘైశ్చ విచిత్రాం చిత్రకాననామ్, 34
ప్రాసాదైః సుమహద్భిశ్చ నిర్మితై ర్విశ్వకర్మణా.
కృత్రిమైః కాననై శ్చాపి సర్వతః సమలంకృతాం,

యే కేచి త్పాదపా స్తత్ర పుష్పోపగఫలోపగాః, 35
విచిత్రాః సంవృతావృక్షాః ప్రదీప్తా ఇవ సర్వతః.

పున్నాగాః సప్తపర్ణాశ్చ చంపకోద్దాలకా స్తథా, 36
సచ్ఛత్రాః సవితర్దీకాః సర్వే సౌవర్ణవేదికాః.

లతాప్రతానై ర్బహుభిః పర్ణైశ్చ బహుభిర్వృతామ్, 37

కాంచనీం శింశపా మేకాం దదర్శ హనుమాన్ కపిః.

వృతాం హేమమయీభి స్తు వేదికాభి స్సమ న్తతః, 38
సోఽపశ్య ద్భూమిభాగాంశ్చ గర్తప్రస్రవణానిచ.

30. నీటిలోపడిన కొనలుగల వృక్షములతో శోభిల్లుచు, కోపగించిన స్త్రీని ప్రియమైనబంధువులు వలదని వారించుచున్నట్టు లుండెను.

31. ఆ మహావానరుడు మరల పర్వతమునకు తిరిగివచ్చిన నీరుగల నదిని చూచెను. అది కోపమువదలి ప్రసన్న చిత్తయై మరల ప్రియుని దగ్గరకు వచ్చిన ప్రేయసివలె యుండెను.

32. వానరశ్రేష్ఠుడు వాయుసుతుడు అగు హనుమంతుడు, దానికి దగ్గరగా వివిధములయిన పక్షిగణములతో గూడిన పద్మలతలను చూచెను.

33. చల్లని నీటితోనిండి, మంచి మణులు తాపిన మెట్లు గలిగి, ముత్యపుటిసుకతో శోభించుచున్న, కృత్రిమమైన (తయారుచేసిన) దిగుడు బావినికూడ చూచెను.

34. వివిధములయిన మృగముల గుంపులచే విచిత్రమైనది, చిత్రమైన అరణ్యములుగలది, విశ్వకర్మనిర్మించిన పెద్ద పెద్ద భవనములతో, కృత్రిమము లయిన అడవులతో అంతటను అలంకరింపబడినది.

35. అక్కడ పుష్పములతో, ఫలములతో కూడి విచిత్రములై యూని యున్న వృక్షములన్నియు వెలుగుచున్నట్టు లుండెను.

36. పొన్న చెట్లు, ఏడాకుల అరటిచెట్లు, సంపెంగచెట్లు, విరుగుచెట్లు అన్నియు వెల్లగొడుగులతో, చాందినీలతో, బంగారపు వేదికలతో కూడి యుండెను.

37. అనేకమైన లతాసమూహములతో, విస్తారమైన ఆకులతో, అలముకొనియున్న బంగారు శింశపా వృక్షమును (ఇరుగుడుచెట్టును) వానరు డగు హనుమంతుడు చూచెను.

38. అది అంతటను బంగారు వేదికలతో చుట్టువారి యుండెను. ఆత డచటి భూప్రదేశములను, గోతులలోని సెలయేళ్ళను చూచెను.

సువర్ణవృక్షా నపరాన్ దదర్శ శిఖిసన్నిభాన్, 39
తేషాం ద్రుమాణాం ప్రభయా మేరో రివ దివాకరః
అమన్యత తదా వీరః కాంచనోస్మీతి వానరః. 40

తాం కాంచనై స్తరుగణై ర్మారుతేన చ వీజితాం, 41
కింకిణీశతనిర్ఘోషాం దృష్ట్వా విస్మయ మాగమత్.

స పుష్పితాగ్రాం రుచిరాం తరుణాంకుర పల్లవామ్, 42
తా మారుహ్య మహాబాహుః శింశపాం పర్ణసంవృతామ్.

ఇతో ద్రక్ష్యామి వైదేహీం రామదర్శనలాలసామ్, 43
ఇత శ్చేత శ్చ దుఃఖార్తాం సంపత న్తీం యదృచ్ఛయా.

అశోకవనికా చేయం దృఢం రమ్యా దురాత్మనః, 44
చంపకై శ్చందనై శ్చాపి వకులై శ్చ విభూషితా.

ఇయం చ నలినీ రమ్యా ద్విజసంఘనిషేవితా, 45
ఇమాం సా రామమహిషీ ధ్రువ మేష్యతి జానకీ.

సా రామా రామమహిషీ రాఘవస్య ప్రియా సతీ, 46
వనసంచారకుశలా ధ్రువ మేష్యతి జానకీ.

అథవా మృగశాబాక్షీ వనస్యాస్య విచక్షణా 47
వన మేష్యతి సా ర్యేహ రామచిన్తానుకర్శితా.

రామశోకాభిసంతప్తా సా దేవీ వామలోచనా, 48
వనవాసేరతా నిత్య మేష్యతే వనచారిణీ.

39, 40. అగ్నితో సమానమైన మఱికొన్ని బంగారురంగుగల చెట్లను చూచెను. ఆ వృక్షముల కాంతిచే, మేరుపర్వతకాంతిచే సూర్యునివలెనుండి, వీరుడయిన వానరుడు 'నేను బంగారమైతి' నని యనుకొనెను.

41. బంగారపు వృక్షములతో కూడి వాయువు వీచినపుడు వందల కొలది చిరుగంటల చప్పుడుగల శింశపావృక్షమును చూచి ఆశ్చర్యపడెను.

42. మహాబాహుండైన వానరుడు పుష్పించిన కొనలు, లేతమొగ్గలు, చిగుళ్ళుగలిగి, ఆకులతో కప్పబడిన శింశపావృక్షము నెక్కి,

43. రాముని చూడవలెనని ఆతురతగలదై యున్న వైదేహిని ఇక్కడ చూచెదను. దుఃఖార్తయై అలవోకగా ఇటు నిటువచ్చెడి ఆమెనిక్కడ చూచెదను.

44. దురాత్ముడైన రావణుని ఈ అశోకవనము చాల రమ్యముగా నున్నది. సంపెంగలతో, మంచిగంధపుచెట్లతో, పొగడలతో అలంకరింపబడి యున్నది.

45. ఇది పక్షిసంఘము ఆశ్రయించియున్న అందమైన పద్మసరస్సు. రాముని రాణియైన జానకి తప్పక దీనికి వచ్చును.

46. ఆమె మనోహరరామునకు రాణి; రాఘవునకు పతివ్రతయైన ప్రేయసి. సంచారమునందు నేర్పుగలది. అట్టిజానకి తప్పక ఇచటికివచ్చును.

47. లేదా, పూజ్యురాలు లేడిపిల్లకన్నులవంటి కన్నులుగలది అగు ఆమె ఈ వనమునుగుఱ్తెఱిగినదై, శ్రీరామునిచింతచే కృశించి, ఈ వనమునకు వచ్చును.

48. శ్రీరాముని శోకముచే మిక్కిలి తపింపచేయబడినది, అందమైన కన్నులుగలది, ఎల్లప్పుడు అరణ్యవాసమందాసక్తిగలది అగు జానకీదేవి, వనమందు తిరుగునదియై ఇచటికి వచ్చును.

వనేచరణాం సతతం నూనం స్పృహయతే పురా, 49
రామస్య దయితా భార్యా జనకస్య సుతా సతీ.

సంధ్యాకాలమనాః శ్యామా ధ్రువ మేష్యతి జానకీ, 50
నదీం చేమాం శివజలాం సంధ్యార్థే వరవర్ణినీ.

తస్యా శ్చాప్యనురూపేయ మశోకవనికా శుభా, 51
శుభా యా పార్థివేంద్రస్య పత్నీ రామస్యసంమతా.

యది జీవతి సా దేవీ తారాధిపనిభాననా, 52
ఆగమిష్యతి సాఽవశ్య మిమాం శివజలాం నదీమ్.

ఏవంతు మత్వా హనుమాన్ మహాత్మా 53
ప్రతీక్షమాణో మనుజేంద్రపత్నీమ్,
అవేక్షమాణశ్చ దదర్శ సర్వం
సుపుష్పితే పర్ణఘనే నిలీనః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
అశోకవనికా విచయో నామ
చతుర్దశః సర్గః.

49. రామునకు ప్రియమైనభార్య, జనకుని కూతురు, పతివ్రతయైన ఆమె పూర్వము వనములోతిరుగువారిని ఎల్లప్పుడు నిశ్చయముగా ఇష్టపడు చుండెడిది.

50. యౌవనమధ్యస్థయైన జానకి సంధ్యాకాలమునకు మనసుపడునదై తప్పక యిచటికి వచ్చును. సంధ్యాకృత్యమునకై ఆ వనిత మంగళకరమైన జలముగల ఈ నదికి రావచ్చును.

51. రాజోత్తముడైన రామచంద్రునకు శుభరూపిణియైన పత్నిగా ఇష్టమయిన సీతకు, మంగళకరమైన ఈ అశోకవనము తగియున్నది.

52. చంద్రునివంటి ముఖముగల ఆ సీతాదేవి జీవించియుండిన, మంగళకరమైన జలముగల ఈ నదికి తప్పక వచ్చును.

53. మహాత్ముడైన హనుమంతుడు పైవిధముగతలచి, శ్రీరామచంద్రుని భార్యకై నిరీక్షించుచు, బాగుగపుష్పించి దట్టమైన ఆకులుగల శింశుపా వృక్షమునందణగి చూచుచు సమస్తమును దర్శించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
అశోకవనికా విచయోనామ
చతుర్దశః సర్గః.

## పంచదశః సర్గః

# సీతోపలంభః

స వీక్షమాణ స్తత్రస్థో మార్గమాణశ్చ మైథిలీమ్, 1
అవేక్షమాణశ్చ మహీం సర్వాం తా మన్వవైక్షత.

సంతానకలతాభిశ్చ పాదపై రుపశోభితామ్, 2
దివ్యగంధరసోపేతాం సర్వతః సమలంకృతామ్.

తాం సనందనసంకాశాం మృగపక్షిభి రావృతామ్, 3
హర్మ్యప్రాసాదసంబాధాం కోకిలాకులనిఃస్వనామ్.

కాంచనోత్పలపద్మాభి ర్వాపీభి రుపశోభితామ్, 4
బహ్వాసనకుథోపేతాం బహుభూమిగృహాయుతామ్.

సర్వర్తుకుసుమై రమ్యాం ఫలవద్భిశ్చ పాదపైః, 5
పుష్పితానా మశోకానాం శ్రియా సూర్యోదయప్రభామ్.

ప్రదీప్తామివ తత్రస్థో మారుతిః సముదైక్షత. 6
నిష్పత్రశాఖాం విహగైః క్రియమాణామివాసకృత్
వినిష్పతద్భిః శతశః చిత్రైః పుష్పావతంసకైః. 7
ఆమూలపుష్పనిచితై రశోకైః శోకనాశనైః
పుష్పభారాతిభారైశ్చ స్పృశద్భిరివ మేదినీమ్
కర్ణికారైః కుసుమితైః కింశుకైశ్చ సుపుష్పితైః, 8
స దేశః ప్రభయా తేషాం ప్రదీప్త ఇవ సర్వతః.

# పంచదశః సర్గః

## సీతోపలంభః

1. హనుమంతుడు శింశపావృక్షమునందుండి సీతాదేవిని వెదకుచు, అచటిభూమిని పరికించుచు, ఆ అశోకవనమునంతను చూచెను.

2. అది కల్పలతలతో కల్పవృక్షములతో ప్రకాశించుచుండెను. దివ్యమైన పరిమళముతో రసముతోగూడి అంతట అలంకృతమై యుండెను.

3. అది నందనవనముతో సమానమై, మృగములతో, పక్షులతో కూడినదై మేడల భవనముల ఒత్తిడికలదై, కోకిలల సంకులధ్వనికలదై యుండెను.

4. బంగారపు కలువలు తామరపూవులుగల దిగుడుబావులతో శోభించునది. అనేక ఆసనములతో ఆస్తరణలతో కూడినది, అనేకమయిన నేలయిండ్లతో కూడినదై యుండెను.

5. అన్నిఋతువుల పూవులతో, పండ్లతోనిండినచెట్లతో అందమైన పుష్పించిన అశోకముల శోభచే సూర్యోదయ కాంతిగలదియై వెలుగుచున్నట్లుగా ఉన్న అశోకవనికను మారుతి అక్కడనుండి చూచెను.

6, 7, 8. మాటిమాటికి పక్షులచే ఆకులు, కొమ్మలు లేనట్లు చేయబడునదై యుండెను. వందలకొలది చిత్రముగ బయలుదేరుచున్న పుష్పాలంకారములతో గూడి, చెట్లు మొదటినుండియు పుష్పములతో నిండి, శోకమును పోగొట్టెడి అశోకవృక్షములతోను, పూవులబరువుచే నేర్పడిన పెద్దబరువుచే నేలను ముట్టుచున్నట్లున్న పుష్పించిన కొండగోగులతోను, బాగుగ పుష్పించిన మోదుగులతోనుగూడి ఆ ప్రదేశము ఆ వృక్షములకాంతిచే అంతట వెలుగుచున్నట్లు లుండెను.

పుంనాగాః స_ప్తపర్ణాశ్చ చంపకోద్దాలకా _స్తథా, 9
వివృద్ధమూలా బహవః శోభ_న్తేస్మ సుపుష్పితాః.

శాతకుంభనిభాః కేచిత్ కేచి దగ్నిశిఖోపమాః, 10
నీలాంజననిభాః కేచి _త్తత్రాశోకాః సహస్రశః.

వన్దనం వివిధోద్యానం చిత్రం చైత్రరథం యథా, 11
అతివృ_త్తమివాచింత్యం దివ్యం రమ్యం శ్రియావృతమ్.

ద్వితీయమివచాకాశం పుష్పజ్యోతిర్గణాయుతమ్, 12
పుష్పరత్నశతై శ్చిత్రం పంచమం సాగరం యథా.

సర్వర్తుపుష్పై ర్నిచితం పాదపై ర్మధుగంధిభిః, 13
నానానినాదై రుద్యానం రమ్యం మృగగణై ర్ద్విజైః.

అనేకగంధప్రవహం పుణ్యగంధం మనోరమమ్, 14
శైలేంద్ర మివ గంధాఢ్యం ద్వితీయం గంధమాదనమ్.

అశోకవనికాయాం తు తస్యాం వానరపుంగవః, 15
స దదర్శా విదూరస్థం చైత్యప్రాసాదము_త్తమమ్.

మధ్యే _స్తంభసహస్రేణ స్థితం కైలాసపాండరమ్, 16
ప్రవాలకృతసోపానం త_ప్తకాంచనవేదికమ్.
ముష్ణంత మివ చక్షూంషి ద్యోతమాన మివ శ్రియా, 17
విమలం ప్రాంశుభావత్వా దుల్లిఖంత మివాంబరమ్.

9. పొన్నచెట్లు, ఏడాకుల అరటిచెట్లు, సంపెంగచెట్లు, విరుగుచెట్లు మొదళ్లు పెరిగి, అనేకము చక్కగపుష్పించి శోభించుచున్నవట.

10. అచటవేలకొలదిగ నున్న అశోకవృక్షములలో కొన్ని బంగారమును పోలియున్నవి. కొన్ని అగ్నిజ్వాలలను బోలియున్నవి. కొన్ని నల్లని కాటుకను బోలియున్నవి.

11. వివిధములయిన ఉపవనములుగల నందనవనమును (ఇంద్రుని క్రీడావనము) చిత్రమైన చైత్రరథమును (కుబేరుని క్రీడావనము) మీరినట్లుండి, ఊహింపరానిదై దివ్యమై అందమై శోభతోగూడియుండెను.

12. పుష్పములనెడినక్షత్రసమూహముతోగూడిన రెండవ ఆకాశమువలె పుష్పములనెడి వందలకొలది రత్నములతోగూడి చిత్రమైన అయిదవ సముద్రమువలె నుండెను.

13. సమస్తఋతువులలోని పూవులుగలిగి, తేనె పరిమళములు గల వృక్షములతో వ్యాప్తమై యుండెను. వివిధములయిన ధ్వనులుగల మృగముల గుంపులతో, పక్షులతో ఆ ఉద్యానవనము మనోహరముగా నుండెను.

14. అనేకమయిన పరిమళముల ప్రవాహముగలదై, పవిత్రమైన పరిమళముగలిగి మనోహరమై, పరిమళముతో నిండిన పర్వతశ్రేష్ఠమగు రెండవ గంధమాదనమువలె నుండెను.

15. ఆ అశోకవనమునందు వానరోత్తముడు సమీపమందుండిన ఉత్తమమైన రచ్చభవనమును చూచెను.

16, 17. ఆ భవనము నడుమ వేయి స్తంభములతోకూడి కైలాసపర్వతమువలె తెల్లగానుండెను. పవడములతో జేసినమెట్లు, కరగిన బంగారముతో చేసిన వేదికలు కలిగియుండెను. చూపులను హరించుచున్నట్లుండెను. శోభతో వెలుగుచున్నట్లుండెను. స్వచ్ఛమై ఎత్తుగానుండుటచే ఆకాశమును ఒరయుచున్నట్టులుండెను.

తతో మలినసంవీతాం రాక్షసీభిః సమావృతామ్. 18
ఉపవాసకృశాం దీనాం నిఃశ్వసన్తీం పునఃపునః.,
దదర్శ శుక్లపక్షాదౌ చంద్రరేఖా మివామలామ్. 19

మందం ప్రఖ్యాయమానేన రూపేణ రుచిరప్రభామ్, 20
పినద్ధాం ధూమజాలేన శిఖామివ విభావసోః.

పీతేనైకేనసంవీతాం క్లిష్టేనో త్తమవాససా, 21
స పంకా మనలంకారాం విపద్మా మివ పద్మినీమ్.

వ్రీడితాం దుఃఖసంతప్తాం పరిమ్లానాం తపస్వినీమ్, 22
గ్రహేణాంగారకేణేవ పీడితా మివ రోహిణీమ్.

అశ్రుపూర్ణముఖీం దీనాం కృశా మనశనేన చ, 23
శోకధ్యానపరాం దీనాం నిత్యం దుఃఖపరాయణామ్.

ప్రియంజన మపశ్యన్తీం పశ్యన్తీం రాక్షసీగణమ్, 24
స్వగణేన మృగీం హీనాం శ్వగణాభివృతామివ.

నీలనాగాభయా వేణ్యా జఘనంగతయైకయా, 25
నీలయా నీరదాపాయే వనరాజ్యా మహీ మివ.

సుఖార్హాం దుఃఖసంతప్తాం వ్యసనానా మకోవిదామ్, 26
తాం సమీక్ష్య విశాలాక్షీ మధికం మలినాం కృశామ్,
తర్కయామాస సీతేతి కారణై రుపపాదిభిః.

హ్రియమాణా తదా తేన రక్షసా కామరూపిణా, 27
యథారూపాహి దృష్టావై తథా రూపేయ మంగనా.

18, 19. తరువాత, మలినమైన వస్త్రముగలది, రాక్షసస్త్రీలచే చుట్టుకొనబడినది, ఉపవాసములచే కృశించినది, దీనురాలు, మాటిమాటికి నిట్టూర్చుచున్నది, శుక్లపక్షారంభమునందు చంద్రరేఖవలె విమలమైయుండిన స్త్రీని చూచెను.

20. ఆమె, మెల్లగా బయటబడుచున్న సౌందర్యముచే అందమైన కాంతికలదై ధూమసమూహముచే కప్పబడిన అగ్నిజ్వాలవలె నుండెను.

21. పచ్చని నలిగిన ఉత్తమమైన వస్త్రమొక్కటి కట్టుకొనినదై, బురదతో (మాలిన్యముతో) కూడి, అలంకారములులేనిదై, పద్మములులేని పద్మలతవలె నుండెను.

22. సిగ్గుపడియున్నది, దుఃఖముచే తపించినది, కృశించినది, దీనురాలునుఅయి అంగారకగ్రహముచే పీడింపబడిన రోహిణీ నక్షత్రమువలె నుండెను.

23. కన్నీటితోనిండిన ముఖముగలది, దీనురాలు, తిండిలేక కృశించినది, శోకముచేనయినధ్యానమున మునిగినది, దీనురాలయినది, ఎల్లప్పుడు దుఃఖమునందే తగిలిన చిత్తముగలది.

24. ఇష్టమైన జనునిచూడక, రాక్షసస్త్రీల గుంపునే చూచుచు, తన గుంపునుండి విడిపోయి క్రూరమృగములచే చుట్టుకొనబడిన ఆడులేడివలె నుండెను.

25. నల్లత్రాచువలెనుండి, కటిప్రదేశమునంటిన ఒక్కజడతోకూడి, మేఘములుతొలగినవేళ నల్లని వనపంక్తితోగూడిన భూమివలెనుండెను.

26. సుఖములకుతగినది, దుఃఖముచే తపించుచున్నది, కష్టములనెఱుగనిది, విశాలమైన కన్నులుగలది, మలినయై కృశించినదైయున్న ఆమెను చూచి, సరిపడిన కారణములచే సీతయని ఊహించెను.

27. కామరూపముగల రాక్షసుడు తీసికొనిపోవునప్పుడు ఏరూపముగల స్త్రీ చూడబడినదో, ఆ రూపముగలదియే యీ స్త్రీ.

పూర్ణచంద్రాననాం సుభ్రూం చారువృత్తపయోధరామ్, 28
కుర్వంతీం ప్రభయా దేవీం సర్వాతితిమిరా దిశః.

తాం నీలకేశీం బింబోష్ఠీం సుమధ్యాం సుప్రతిష్ఠితామ్, 29
సీతాం పద్మపలాశాక్షీం మన్మథస్య రతిం యథా.

ఇష్టాం సర్వస్య జగతః పూర్ణచంద్రప్రభా మివ, 30
భూమౌ సుతను మాసీనాం నియతా మివ తాపసీమ్.

నిఃశ్వాసబహుళాం భీరుం భుజగేంద్రవధూ మివ, 31
శోకజాలేన మహతా వితతేన న రాజతీం.

సంసక్తాం ధూమజాలేన శిఖామివ విభావసోః. 32

తాం స్మృతీ మివ సందిగ్ధా మృద్ధిం నిపతితా మివ, 33
విహతా మివ చ శ్రద్ధా మాశాం ప్రతిహతామివ.

సోపసర్గాం యథాసిద్ధిం బుద్ధిం సకలుషా మివ, 34
అభూతేనాపవాదేన కీర్తిం నిపతితా మివ.

రామోపరోధవ్యథితాం రక్షోహరణకర్శితామ్, 35
అబలాం మృగశాబాక్షీం వీక్షమాణాం సమంతతః.

బాష్పాంబుపరిపూర్ణేన కృష్ణవక్రాక్షిపక్ష్మణా, 36
వదనేనాప్రసన్నేన నిఃశ్వసన్తీం పునఃపునః.

మలపంకధరాం దీనాం మండనార్హా మమండితామ్, 37
ప్రభాం నక్షత్రరాజస్య కాలమేఘైరివావృతామ్.

28. పూర్ణచంద్రునివంటి ముఖముగలది, చక్కని కనుబొమ్మలుగలది, అందమైన, వర్తులమైన పాలిండ్లుగలది. తన కాంతిచే దిక్కులనన్నిటిని అంధకారము లేనివానిగాజేయు దేవియైనది.

29. నల్లనైన శిరోజనులుగలది, దొండపండువంటి క్రిందిపెదవి గలది, మంచి నడుముగలది, చక్కని అవయవ విన్యాసముకలది, పద్మదళముల వంటి కన్నులుగలదియగు నామెను సీత యనుకొనెను. ఆమె మన్మథునకు సతియైన రతీదేవివలె నుండెను.

30. పూర్ణచంద్రుని కాంతివలె సకలలోకమునకు ఇష్టమైనది, నియమముగల తాపసివలె మంచి శరీరముగలిగి భూమిపై కూర్చున్నది.

31. భయపడిన నాగేంద్రుని భార్యవలె విస్తారముగ నిట్టూర్పులు గలది, విస్తారమై పెద్దదైన దుఃఖసమూహముచే ప్రకాశింపనిది.

32. ధూమసమూహముతోగూడిన అగ్నిజ్వాలవలె నుండినది.

33. ఆమె సందిగ్ధార్థము గల స్మృతివలె, క్షీణించిన సంపదవలె, పోయిన శ్రద్ధవలె, అడ్డుతగిలిన ఆశవలెను నుండినది.

34. విఘ్నముతో కూడిన కార్యసిద్ధివలెను, కలుషమైన బుద్ధివలెను, లేనిపోని అపవాదముచే తరిగిపోయిన కీర్తివలెను ఉండెను.

35. స్త్రీలనిరోధముచే బాధపెట్టబడినది, రాక్షసుడు అపహరించుటచే చిక్కిపోయినది, అబల, లేడిపిల్లకన్నులవంటి కన్నులుగలదై అంతట చూచుచున్నది.

36. కన్నీటితో నిండి, నల్లనై వంకరై కనుఱెప్పలుగలిగి, ప్రసన్నతలేని ముఖముతో మాటిమాటికి నిట్టూర్పులు విడుచుచున్నది.

37. మాలిన్యమునుధరించి, దీనయై, అలంకరించుకొనుటకు తగినది అలంకరించుకొనినదై, వర్షాకాలమేఘములావరించిన చంద్రునికాంతివలె నుండెను.

తస్య సందిదిహే బుద్ధి ర్ముహుః సీతాం నిరీక్ష్యతు, 38
ఆమ్నాయానామయోగేన విద్యాం ప్రశిథిలా మివ.

దుఃఖేన బుబుధే సీతాం హనుమా ననలంకృతామ్, 39
సంస్కారేణ యథా హీనాం వాచ మర్థాంతరం గతామ్.

తాం సమీక్ష్య విశాలాక్షీం రాజపుత్రీ మనిందితామ్, 40
తర్కయామాస సీతేతి కారణై రుపపాదిభిః.

వై దేహ్యాయానిచాంగేషు తదా రామోన్వకీర్తయత్, 41
తాన్యాభరణజాలాని గాత్రశోభీ న్యలక్షయత్.

సుకృతౌ కర్ణవేష్టౌచ శ్వదంష్ట్రౌచ సుసంస్థితౌ, 42
మణివిద్రుమ చిత్రాణి హస్తేష్వాభరణానిచ.

శ్యామాని చిరయుక్తత్వా త్తథా సంస్థానవంతి చ, 43
తాన్యేవైతాని మన్యేహం యాని రామో న్వకీర్తయత్.

తత్ర యాన్యవహీనాని తాన్యహం నోపలక్షయే, 44
యాన్యస్యానావహీనాని తానీమాని న సంశయః.

పీతం కనకపట్టాభం స్రస్తం తద్వసనం శుభమ్, 45
ఉత్తరీయం నగాసక్తం తదా దృష్టం ప్లవంగమైః.

భూషణాని విచిత్రాణి దృష్టాని ధరణీతలే, 46
అనయైవాపవిద్ధాని స్వనవంతి మహాంతిచ.

ఇదం చిరగృహీతత్వా ద్వసనం క్లిష్టవత్తరమ్, 47
తథాపి నూనం తద్వర్ణం తథా శ్రీమ ద్యథేతరత్.

38. ఆవృత్తులులేక శిథిలమైన విద్యనువలె, సీతాదేవిని మాటిమాటికి చూచునప్పటికి హనుమంతునిబుద్ధి సందేహమునందెను.

39. అలంకారములులేని సీతను, వ్యాకరణాది సంస్కారములేక మఱియొక అర్థమును పొందిన వాక్యమునువలె హనుమంతుడు కష్టముమీద తెలిసికొనెను.

40. విశాలమైన కన్నులుగలది, రాజపుత్రి, నిందింపరానిది అగు ఆమెనుచూచి, గుర్తింపజేయు కారణములచే సీతయని గుర్తించెను.

41. రాముడు సీతాదేవి అవయవములయందుండెడివని చెప్పిన అలంకారములు ఆమెశరీరమందు ఒప్పుచుండుట చూచెను.

42. చక్కని కుండలములు, మంచి విన్యాసముగల కర్ణాభరణములు, మాణిక్యములచే పవడములచే చిత్రములయిన హస్తాభరణములు (కంకణములు) రాముడు తెలిపినవియే.

43. చిరకాలమై మాడినవిగాన నల్లబడి ఆయా స్థానములందున్న ఆభరణములు, రాముడు తెలిపినవియే యని తలచెదను.

44. అచట ఋశ్యమూకమందుపడి ఏవితగ్గినవో అవి యిచట నాకు కనబడుటలేదు. ఈమెనుండి తరిగిపోని భూషణము లేవియున్నవో అవి యివియే. సంశయములేదు.

45. బంగారపురేకువలె పచ్చనై జారి, చెట్టునకు తగులుకొని సుగ్రీవాది వానరులు చూచిన శుభప్రదమైన పైటవస్త్ర మేదికలదో అదియేయిది.

46. ధ్వనికలిగి, గొప్పవై, విచిత్రమైన ఆభరణములు నేలమీద కనబడినవి ఈమె పడవేసినవియే.

47. ఈ వస్త్రము చాలకాలమునుండి ధరించుటచే మిక్కిలినలిగినది. అయినను మిగిలినదెట్టిరంగుగలదో, ఇదియు అట్టిరంగుగలదిగనే యున్నది.

ఇయం కనకవర్ణాంగీ రామస్యమహిషీ ప్రియా, 48
ప్రనష్టాపి సతీయాస్య మనసో న ప్రణశ్యతి.

ఇయం సా యత్కృతే రామ శ్చతుర్భిః పరితప్యతే, 49
కారుణ్యే నానృశంస్యేన శోకేన మదనేనచ.

స్త్రీప్రనష్టేతి కారుణ్యా దాశ్రితే త్యానృశంస్యతః, 50
పత్నీనష్టేతి శోకేన ప్రియేతి మదనేనచ.

అస్యా దేవ్యా యథారూప మంగప్రత్యంగ సౌష్ఠవమ్, 51
రామస్య చ యథారూపం తస్యేయ మసితేక్షణా.

అస్యా దేవ్యా మన స్తస్మిం స్తస్యచాస్యాం ప్రతిష్ఠితమ్, 52
తేనేయం స చ ధర్మాత్మా ముహూర్త మపి జీవతి.

దుష్కరం కృతవా న్రామో హీనో యదనయా ప్రభుః, 53
ధారయత్యాత్మనో దేహం న దుఃఖే నావసీదతి.

ఏవం సీతాం తదా దృష్ట్వా హృష్టః పవనసంభవః, 54
జగామ మనసా రామం ప్రశశంస చ తం ప్రభుమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సీతోపలంభోనామ పంచదశః సర్గః.

48. సువర్ణచ్ఛాయగల అవయవములతో గూడిన యీమె శ్రీరామచంద్రునకు ప్రియమైన పట్టమహిషి. ఈమె ఇతనికి దూరమయినను మనస్సునకు దూరమగుటలేదు.

49. ఎవతెకొఱకై రాముడు జాలి, సౌమ్యత, దుఃఖము, మన్మథవికారము అను నాలుగింటిచే తపింపజేయబడుచున్నాడో, ఈమె ఆమె.

50. స్త్రీ కనబడకుండపోయెనని జాలివలన, తన్నాశ్రయించుకొనినదను సౌమనస్యమువలన, ధర్మపత్ని దూరమైనదని దుఃఖమువలన, ప్రియురాలని మన్మథవ్యథవలన ఆతఁడు పరితపించుచున్నాడు.

51. ఈ దేవిరూపము అవయవముల ఉపాంగముల కుదిరిక, రామునకెట్లున్నదో అట్లున్నది. కనుక నల్లనికన్నులుగల ఈమె ఆతనికి తగియున్నది.

52. ఈదేవి మనస్సు రామునియందు, రామునిమనస్సీ సీతాదేవియందు నిలచియున్నది. దానిచే ధర్మాత్మురాలైన యీమె ధర్మాత్ముడయిన ఆతడు క్షణకాలమైన జీవించుచున్నారు.

53. శ్రీరామచంద్ర ప్రభువు, ఈమెలేకుండ తనదేహము నిలుపుకొను చున్నాడు. దుఃఖముచే కూలిపోవుటలేదు. ఇది చేయశక్యముగాని పని చేసినాడు.

54. ఈ విధముగ అప్పుడు వాయుసుతుడు సీతనుచూచి సంతసించి, మనసుచే శ్రీరామునిజేరెను. ఆ ప్రభువును మెచ్చుకొనెనుకూడ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సీతోపలంభో నామ పంచదశః సర్గః.

## షోడశః సర్గః

# హనుమత్పరితాపః

ప్రశస్యతు ప్రశస్తవ్యాం సీతాం తాం హరిపుంగవః, 1
గుణాభిరామం రామం చ పున శ్చింతాపరో భవత్.

స ముహూర్త మివ ధ్యాత్వా బాష్పపర్యాకులేక్షణః, 2
సీతా మాశ్రిత్య తేజస్వీ హనుమాన్ విలలాప హ.

మాన్యా గురువినీతస్య లక్ష్మణస్య గురుప్రియా, 3
యది సీతాపి దుఃఖార్తా కాలో హి దురతిక్రమః.

రామస్య వ్యవసాయజ్ఞా లక్ష్మణస్యచ ధీమతః, 4
నాత్యర్థం క్షుభ్యతే దేవీ గంగేవ జలదాగమే.

తుల్యశీల వయోవృత్తాం తుల్యాభిజనలక్షణామ్, 5
రాఘవోర్హతి వైదేహీం తం చేయ మసితేక్షణా.

తాం దృష్ట్వా నవహేమాభాం లోకకాంతా మివ శ్రియమ్, 6
జగామ మనసా రామం వచనం చేద మబ్రవీత్.

అస్యా హేతో ర్విశాలాక్ష్యా హతో వాలీ మహాబలః, 7
రావణప్రతిమో వీర్యే కబంధ శ్చ నిపాతితః.

విరాధశ్చ హతః సంఖ్యే రాక్షసో భీమవిక్రమః, 8
వనే రామేణ విక్రమ్య మహేంద్రేణేవ శంబరః.

చతుర్దశసహస్రాణి రక్షసాం భీమకర్మణామ్, 9
నిహతాని జనస్థానే శరై రగ్నిశిఖోపమైః.

197

## షోడశః సర్గః

# హనుమ త్పరితాపః

1. వానరోత్తముడు మెచ్చుకొనదగిన సీతాదేవిని మెచ్చుకొని సద్గుణములచే మనోహరుడైన రామునిగూర్చి చింతలోపడినవాడయ్యెను.

2. తేజశ్శాలియైన ఆ హనుమంతుడు క్షణముకాలము ధ్యానించి, కన్నీరు నిండిన కన్నులుగలవాడై సీతనుగూర్చి విలపించెను.

3. పెద్దలచే శిక్షింపబడిన లక్ష్మణునకు గౌరవింపదగినది, పెద్దవాడగు రామునకు ప్రియమైనది అగు సీతాదేవికూడ దుఃఖముచే పీడింపబడినపుడు, కాలము మీఱరానిది.

4. శ్రీరాముని, బుద్ధిమంతుడైన లక్ష్మణుని పరాక్రమము నెఱిగిన దేవి, వర్షాకాలమందలి గంగానదివలె హెచ్చుగా కలతచెందుటలేదు.

5. సమాన శీలము, వయస్సు, నడవడి గలిగి, సరిపడిన కులము, లక్షణములుగల సీతకు రాముడు తగును. రామునకు సీతాదేవి తగును.

6. క్రొత్తబంగారపుకాంతి గలదై లక్ష్మివలె లోకమునకు మనోహరమైన సీతనుచూచి, మనసుచే రామునిజేరి ఈ మాట ననెను.

7. ఈ విశాలాక్షినిగుఱించి, మహాబలశాలి వాలి చంపబడెను. పరాక్రమములో రావణునకు సాటియైన కబంధుడు కూల్చబడినాడు.

8. అరణ్యమునందు శ్రీరాముడు పరాక్రమించి, మహేంద్రుడు శంబరాసురునివలె, భయంకరమైన పరాక్రమముగల విరాధుడను రాక్షసుని యుద్ధమునందు చంపినాడు.

9. భయంకరమైన పనులుచేయునట్టి పదునాలుగువేల రాక్షసులను జనస్థానమందు, అగ్నిజ్వాలలవంటి బాణములచే హతమార్చినాడు,

ఖరశ్చ నిహతః సంఖ్యే త్రిశిరాశ్చ నిపాతితః, 10
దూషణశ్చ మహాతేజా రామేణ విదితాత్మనా.

ఐశ్వర్యం వానరాణాం చ దుర్లభం వాలిపాలితమ్, 11
అస్యా నిమిత్తే సుగ్రీవః ప్రాప్తవాన్ లోకసత్కృతమ్.

సాగరశ్చ మయాక్రాన్తః శ్రీమా న్నదనదీపతిః, 12
అస్యా హేతో ర్విశాలాక్ష్యాః పురీ చేయం నిరీక్షితా.

యది రామః సముద్రాన్తాం మేదినీం పరివర్తయేత్, 13
అస్యాః కృతే జగచ్చాపి యుక్త మిత్యేవ మే మతిః.

రాజ్యంవా త్రిషులోకేషు సీతావా జనకాత్మజా, 14
త్రైలోక్యరాజ్యం సకలం సీతాయా నాప్నుయా త్కలామ్.

ఇయం సా ధర్మశీలస్య మైథిలస్య మహాత్మనః, 15
సుతా జనకరాజస్య సీతా భర్తృదృఢవ్రతా.

ఉత్థితా మేదినీం భిత్త్వా క్షేత్రే హలముఖక్షతే, 16
పద్మరేణునిభైః కీర్ణా శుభైః కేదారపాంసుభిః.

విక్రాంత స్యార్యశీలస్య సంయుగే ష్వనివర్తినః, 17
స్నుషా దశరథస్యైషా జ్యేష్ఠా రాజ్ఞో యశస్వినీ.

ధర్మజ్ఞస్య కృతజ్ఞస్య రామస్య విదితాత్మనః, 18
ఇయం సా దయితా భార్యా రాక్షసీవశమాగతా.

సర్వాన్ భోగాన్ పరిత్యజ్య భర్తృస్నేహబలాత్కృతా, 19
అచింతయిత్వా దుఃఖాని ప్రవిష్టా నిర్జనం వనమ్.

10. తన్నెఱిగిన రాముడు, యుద్ధములో ఖరుని హతమార్చెను. త్రిశిరుడనువానిని పడవైచెను. గొప్పతేజస్సుగల దూషణునికూడ కూల్చివైచెను.

11. వాలి పాలించుచుండగ ఇతరవానరులకు పొందరాని ఐశ్వర్యమును, ఈమెమూలమున సుగ్రీవుడు, జనులు మెచ్చుకొనునట్లుగ పొందినాడు.

12. ఈ విశాలాక్షినిగుఱించి నేను, నదములకు నదులకు ప్రభువయిన సముద్రము దాటితిని; ఈ లంకాపురిని చూచితిని.

13. రాము డీమెకొఱకై సముద్రములు తుదియందుగల ఈ భూమిని త్రిప్పివేసినను, ఈ లోకమునుకూడ త్రిప్పివేసినను, అది తగినదియే యని నా యూహ.

14. త్రిలోకరాజ్యమా, లేక జనకసుతయైన సీతయా గొప్పది? అనునప్పుడు ముల్లోకముల రాజ్యమంతయు సీతాదేవిలో ఒక అంశమునకైన సరిపడదు.

15. ఈమె ధర్మశీలుడు మిథిలాధిపతి మహాత్ముడు అగు జనక మహారాజు కూతురగు సీత. భర్తయందు దృఢమైన వ్రతముగలది.

16. ఈమె యజ్ఞముచేయు పొలమును నాగలితో దున్నినపుడు పద్మపరాగముతో సమానమై శుభమైన యజ్ఞక్షేత్రధూళితోనిండి, భూమిని చీల్చుకొని బయటికివచ్చినది.

17. ఈమె పరాక్రమశాలి, పూజ్యమైన స్వభావముగలవాడు, యుద్ధములలో వెనుకకు అడుగుపెట్టనివాడు అగు దశరథునకు కీర్తిని గొని తెచ్చిన పెద్దకోడలు.

18. ధర్మము నెఱిగినవాడు, కృతజ్ఞుడు, తన్నెఱిగినవాడు అగు రామునకు ప్రియమైన భార్యయగు ఈమె, రాక్షసస్త్రీలకు వశమైనది.

19. భర్తృప్రేమచే బలాత్కరింపబడి, భోగములన్నియు వదలి, దుఃఖముల నాలోచించక, నిర్జనమైనఅరణ్యము నీమె ప్రవేశించెను.

సంతుష్టా ఫలమూలేన భర్తృశుశ్రూషణే రతా, 20
యా పరాం భజతే ప్రీతిం వనేపి భవనే యథా.

సేయం కనకవర్ణాంగీ నిత్యం సుస్మితభాషిణీ 21
సహతే యాతనా మేతా మనర్థానా మభాగినీ.

ఇమాం తు శీలసంపన్నాం ద్రష్టు మిచ్ఛతి రాఘవః 22
రావణేన ప్రమథితాం ప్రపామివ పిపాసితః.

అస్యా నూనం పునర్లాభా ద్రాఘవః ప్రీతి మేష్యతి 23
రాజా రాజ్యా త్పరిభ్రష్టః పునః ప్రాప్యేవ మేదినీమ్.

కామభోగైః పరిత్యక్తా హీనా బంధుజనేన చ 24
ధారయ త్యాత్మనో దేహం తత్సమాగమలాలసా.

నైషా పశ్యతి రాక్షస్యో నేమాన్ పుష్పఫలద్రుమాన్ 25
ఏకస్థహృదయా నూనం రామ మేవానుపశ్యతి.

భర్తానా మపరం నార్యా భూషణం భూషణా దపి 26
ఏషా విరహితా తేన భూషణార్హా న శోభతే.

దుష్కరం కురుతే రామో హీనో య దనయా ప్రభుః, 27
ధారయ త్యాత్మనో దేహం న దుఃఖే నావసీదతి.

ఇమా మసితకేశాన్తాం శతపత్త్రనిభేక్షణామ్, 28
సుఖార్హాం దుఃఖితాం దృష్ట్వా మమాపి వ్యథితం మనః.

క్షితి క్షమా పుష్కరసన్నిభాక్షీ 29
యా రక్షితా రాఘవ లక్ష్మణాభ్యామ్
సా రాక్షసీభి ర్వికృ తేక్షణాభిః
సంరక్ష్యతే సంప్రతి వృక్షమూలే.

హిమహతనలినీవ నష్టశోభా, 30
వ్యసనపరంపరయాతిపీడ్యమానా,
సహచరరహి తేవ చక్రవాకీ,
జనకసుతా కృపణాం దశాం ప్రపన్నా.

అస్యాహి పుష్పావనతాగ్రశాఖాః 31
శోకం దృఢంవై జనయంత్యశోకాః,
హిమవ్యపాయేన చ శీతరశ్మి
రభ్యుత్థితో నైకసహస్రరశ్మిః.

ఇత్యేవ మర్థం కపి రన్వవేక్ష్య 32
సీతేయ మిత్యేవ నివిష్టబుద్ధిః
సంశ్రిత్య తస్మి న్నిషసాద వృక్షే
బలీ హరీణా మృషభ స్తరస్వీ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే హనూమ త్పరితాపోనామ షోడశః సర్గః.

29, భూదేవినిబోలినదై పద్మములను బోలిన కన్నులుగల సీత ఇంతకు ముందు రామలక్ష్మణులచే రక్షింపబడినది. ఇప్పుడు వికృతమైన చూపులుగల రాక్షసస్త్రీలచే చెట్టుమొదట కాపాడబడుచున్నది.

30. మంచుచే పీడింపబడిన పద్మలతవలె వన్నెతరిగినదై, దుఃఖపరం పరచే మిక్కిలి నలిగినదై, జానకీదేవి ప్రియుడు దగ్గరలేని ఆడుచక్రవాక పక్షివలె, జాలిపడదగినఅవస్థను పొందియున్నది.

31. పుష్పములచే వంగిన కొనకొమ్మలుగల అశోకవృక్షములు ఈమెకు గట్టిశోకమును (దుఃఖమును) పుట్టించుచున్నవి. చల్లనికిరణములు గల చంద్రుడును, మంచు తొలగుటచే అనేకమయినవేల కిరణములుగలవాడై బయలుదేరినాడు. (అతడు నీమెకు శోకము కలిగించుచున్నాడు.)

32. బలశాలి, వానరశ్రేష్ఠుడు, శూరుడు అగు ఆ హనుమంతుడు ఈ విధమయిన విషయమును పరికించి, ఈమె సీతయే యని స్థిరపడినబుద్ధి కలవాడై, ఆ వృక్షము నాశ్రయించి కూర్చుండెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే హనూమ
త్పరితాపోనామ షోడశః సర్గః

# సప్తదశః సర్గః

## రాక్షసీపరివారః

తతః కుముదషండాభో నిర్మలో నిర్మలం స్వయమ్ 1
ప్రజగామ నభ శ్చంద్రో హంసో నీలమివోదకమ్.

సాచివ్య మివ కుర్వన్ స ప్రభయా నిర్మలప్రభః 2
చంద్రమారశ్మిభిః సీతైః శిషేవే పవనాత్మజమ్.

స దదర్శ తతః సీతాం పూర్ణచంద్రనిభాననామ్ 3
శోకభారై రివ న్యస్తాం భారై ర్నావ మివాంభసి.

దిదృక్షమాణో వైదేహీం హనూమా న్పవనాత్మజః 4
స దదర్శా విదూరస్థా రాక్షసీ ర్ఘోరదర్శనాః.

ఏకాక్షీ మేకకర్ణాం చ కర్ణప్రావరణాం తథా 5
అకర్ణాం శంకుకర్ణాం చ మస్తకోచ్ఛ్వాసనాసికామ్.

అతికాయోత్తమాంగీంచ తనుదీర్ఘశిరోధరామ్, 6
ధ్వస్తకేశీం తథాఽకేశీం కేశకంబలధారిణీమ్.

లంబకర్ణలలాటాంచ లంబోదరపయోధరామ్, 7
లంబోష్ఠీం చుబుకోష్ఠీంచ లంబాస్యాం లంబజానుకామ్.

# సప్తదశః సర్గః
# రాక్షసీపరివారః

1. పిదప కలువలసమూహమువంటి నిర్మలుడైన చంద్రుడు, సహజముగ నీలమయిన ఆకాశమును, నల్లనైనఉదకమును హంసచేరినట్లు చేరెను.

2. నిర్మలమైనకాంతిగల ఆ చంద్రుడు తన కాంతిచే సాహాయ్యమును చేయుచున్నవాడువలె, చల్లనికిరణములచే వాయుసుతుని సేవించెను.

3. తరువాత ఆతడు పూర్ణచంద్రునితో సమానమైన ముఖముగల సీతాదేవిని చూచెను. శోకభారములచే ఆమె, బరువులచే నీటిలోమునిగిన నావవలె నుండెను.

4. వాయుసుతుడైన హనుమంతుడు సీతాదేవిని చూడగోరినవాడై దగ్గఱనేయున్న భయంకరముగ కానవచ్చెడి రాక్షసస్త్రీలను చూచెను.

5. ఒక్క కన్నుగలదానిని, ఒక్కచెవిగలదానిని, చెవులే వస్త్రములుగా గలదానిని, చెవులులేనిదానిని, మేకులవంటి చెవులుగలదానిని, శిరస్సు మీదికి నిట్టూర్చెడి ముక్కుగలదానిని చూచెను.

6. శరీరమునుమించిన తలగలదానిని, సన్ననిపొడవైన కంఠముగలదానిని, తెగిన జుట్టుగలదానిని, అటులనే జుట్టులేనిదానిని, కంబలమువంటి జుట్టుగలదానిని చూచెను.

7. వ్రేలాడుచున్న చెవులు, నుదురు గలదానిని, వ్రేలాడుచున్న పొట్ట, పాలిండ్లు గలదానిని, వ్రేలాడు పెదవులు గలదానిని, బుగ్గలు పెదవులుగా గలదానిని, వ్రేలాడుముఖము గలదానిని, వ్రేలాడుచున్న మోకాళ్ళు గలదానిని చూచెను.

హ్రస్వాం దీర్ఘాం తథా కుబ్జాం వికటాం వామనాం తథా, 8
కరాలాం భుగ్నవక్త్రాం చ పింగాక్షీం వికృతాననామ్.

వికృతాః పింగలాః కాలీః క్రోధనాః కలహప్రియాః, 9
కాలాయస మహాశూల కూట ముద్గరధారిణీః.

వరాహ మృగశార్దూల మహిషాజశివాముఖీః, 10
గజోష్ట్రహయపాదీశ్చ నిఖాతశిరసోఽపరాః.

ఏకహస్తైకపాదాశ్చ ఖరకర్ణ్యశ్వకర్ణికాః, 11
గోకర్ణీ ర్హస్తికర్ణీశ్చ హరికర్ణీ స్తథాపరాః.

అనాసా అతినాసాశ్చ తిర్యఙ్నాసా వినాసికాః, 12
గజసన్నిభనాసాశ్చ లలాటోచ్ఛ్వాసనాసికాః.

హస్తిపాదా మహాపాదా గోపాదాః పాదచూళికాః, 13
అతిమాత్రశిరోగ్రీవా అతిమాత్రకుచోదరీః.

అతిమాత్రాస్యనేత్రాశ్చ దీర్ఘజిహ్వానఖా స్తథా, 14
అజాముఖీ ర్హస్తిముఖీ ర్గోముఖీః సూకరీముఖీః.

హయోష్ట్రఖరవక్త్రాశ్చ రాక్షసీ ర్ఘోరదర్శనాః, 15
శూలముద్గరహస్తాశ్చ క్రోధనాః కలహప్రియాః.

8. పొట్టిది, పొడుగయినది; అటులనే గూనిది, వికటమయినది, మరుగుజ్జయినది, హెచ్చుతగ్గయినది, వంగినముఖముగలది, పచ్చనికన్నులు గలది, వికృతమయిన ముఖముగలది అగు రాక్షసస్త్రీలు కనబడిరి.

9. వికృతమయిన ఆకారములుగలవారు, పచ్చరంగుగలవారు, నలుపు రంగుగలవారు, కోపస్వభావముకలవారు, దెబ్బలాడుటకు ప్రీతిగలవారై, ఇనుముతో తయారయిన పెద్దశూలములు, దాగలులు, ముద్గరములు ధరించిన స్త్రీలను చూచెను.

10. పంది, లేడి, పెద్దపులి, దున్నపోతు, నక్క - వీనిముఖములవంటి ముఖములు గలవారిని; ఏనుగు, లొట్టిపిట్ట, గుఱ్ఱము - వీని పాదములవంటి పాదములు గలవారిని, పాతుకుపోయిన తలగలిగిన మఱికొందఱిని రాక్షసస్త్రీలను చూచెను.

11. ఒకచేయి, ఒక కాలుగలవారిని, గాడిదచెవులు, గుఱ్ఱపుచెవులు, ఆవుచెవులు, ఏనుగుచెవులు, సింహపుచెవులుగల మఱికొందఱిని చూచెను.

12. ముక్కులేనివారిని, పెద్దముక్కుగలవారిని, అడ్డముగాఉన్న ముక్కుగలవారిని, ముక్కుపోయినవారిని, ఏనుగుముక్కువంటి ముక్కుగల వారిని, నుదుటిమీదికి నిట్టూర్చెడి ముక్కుగలవారిని చూచెను.

13. ఏనుగుపాదములుగలవారిని, పెద్దపాదములుగలవారిని, ఆవు పాదములుగలవారిని, పాదముల పిలకలుగలవారిని, పెద్దపెద్దతలలు, కంఠ ములు గలవారిని, పెద్దపెద్ద కుచములు, పొట్టలు గలవారిని చూచెను.

14. పెద్దపెద్దముఖములు కన్నులుగలవారిని, పొడవైన నాలుకలు గోళ్ళు కలవారిని, గొఱ్ఱెముఖము, ఏనుగుముఖము, ఆవుముఖము, ఆడుపంది ముఖము గలవారిని చూచెను.

15. గుఱ్ఱముల, ఒంటెల, గాడిదల ముఖములవంటి ముఖములు గలవారై ఘోరముగా కానవచ్చు రాక్షసస్త్రీలను చూచెను. శూలములు, ముద్గరములు చేతపట్టుకొని కోపముగలిగి దెబ్బలాడుటలో ప్రీతిగలవారిని చూచెను.

కరాలాధూమ్రకేశీశ్చ రాక్షసీ ర్వికృతాననాః, 16
పిబంతీః సతతం పానం సదా మాంససురాప్రియాః.

మాంసశోణితదిగ్ధాంగీః మాంసశోణితభోజనాః, 17
తా దదర్శ హరిశ్రేష్ఠో రోమహర్షణదర్శనాః.

స్కంధవన్త ముపాసీనాః పరివార్య వనస్పతిమ్, 18
తస్యాధస్తాచ్చ తాం దేవీం రాజపుత్రీ మనిందితామ్,
లక్షయామాస లక్ష్మీవాన్ హనుమా న్జనకాత్మజామ్.

నిష్ప్రభాం శోకసంతప్తాం మలసంకులమూర్ధజామ్, 19
క్షీణపుణ్యాం చ్యుతాం భూమౌ తారాం నిపతితామివ.

చరిత్రవ్యపదేశాఢ్యాం భర్తృదర్శన దుర్గతామ్, 20
భూషణై రుత్తమై ర్హీనాం భర్తృవాత్సల్యభూషణామ్.

రాక్షసాధిపసంరుద్ధాం బంధుభిశ్చ వినాకృతామ్, 21
వియూథాం సింహసంరుద్ధాం బద్ధాం గజవధూ మివ.

చంద్రరేఖాం పయోదాన్తే శారదాభ్రై రివావృతామ్. 22

క్లిష్టరూపా మసంస్పర్శా దయుక్తా మివ వల్లకీమ్, 23
సీతాం భర్తృవశేయుక్తా మయుక్తాం రాక్షసీవశే.

అశోకవనికామధ్యే శోకసాగరమాప్లుతామ్, 24
తాభిః పరివృతాం తత్ర సగ్రహామివరోహిణీమ్.

16. భయంకరమైనవారిని, బూడిదరంగు వెండ్రుకలుకలవారిని, వికృతమైన ముఖముగలవారిని, రాక్షసస్త్రీలను చూచెను. ఎప్పుడు త్రాగుడు త్రాగువారిని, ఎప్పుడు మాంసమనినను, కల్లనినను ప్రీతిగలవారిని చూచెను.

17. మాంసము, రక్తము పూసికొనిన అవయవములు గలవారిని, మాంసము, రక్తము భోజనముగాగల వారిని, చూచిన ఒడలుగగుర్పొడుచు రాక్షసస్త్రీలనా వానరోత్తముడు చూచెను.

18. వారు స్కంధము (మొదలు) గల వృక్షమును చుట్టువారియుండిరి. ఆ చెట్టుక్రింద, నిందింపబడనిది, రాజపుత్రి జనకసుతయగు సీతాదేవిని లక్ష్మీసంపన్నుడైన హనుమంతుడు చూచెను.

19. ఆమె కాంతిలేనిదై, దుఃఖముచే తపింపచేయబడినదై, మలినములో నిండిన శిరోజములుకలదై, పుణ్యముతరిగి నేలకురాలిన నక్షత్రమువలె నుండెను.

20. మంచినడవడి, మంచికులము వీనికిస్వామినియై యున్నది. భర్త దర్శనములేనిదై యున్నది. ఉత్తమమైన అలంకారములులేకున్నను పతివాత్సల్యమే అలంకారముగా గలిగియున్నది.

21. రాక్షసరాజుచే నిరోధింపబడి, బంధువులులేకుండ చేయబడిన ఆమె తనసంఘములేక సింహముచే నిరోధింపబడిన ఏనుగుభార్యవలెనుండెను.

22. శరత్కాలవేళలో శరత్కాల మేఘములావరించిన చంద్రకళ వలె నుండెను.

23. సంస్కారములేక నలిగిన రూపముగలసీత తీగలుకూర్పని వీణ వలె నుండెను. ఆమె భర్తవశమందుండుటకు తగినది, రాక్షసస్త్రీలవశ మందుండుటకు తగనిది.

24. ఆమె అశోకవనమధ్యమున దుఃఖసముద్రములో మునిగియున్నది. రాక్షసస్త్రీలావరింపగ గ్రహముఆవరించిన రోహిణీనక్షత్రమువలె నున్నది.

సా మలేన చ దిగ్ధాంగీ వపుషా చాప్యలంకృతా, 25
మృణాలీ పంకదిగ్ధేవ విభాతి నవిభాతిచ.

దదర్శ హనుమాన్ దేవీం లతా మకుసుమా మివ, 26
మలినేన తు వస్త్రేణ పరిక్లిష్టేన భామినీమ్,
సంవృతాం మృగశాబాక్షీం దదర్శ హనుమాన్ కపిః.

తాం దేవీం దీనవదనా మదీనాం భర్తృతేజసా, 27
రక్షితాం స్వేనశీలేన సీతా మసితలోచనామ్.

తాం దృష్ట్వా హనుమాన్ సీతాం మృగశాబనిభేక్షణామ్, 28
మృగకన్యా మివ త్రస్తాం వీక్షమాణాం సమంతతః.

దహన్తీ మివ నిఃశ్వాసై ర్వృక్షాన్ పల్లవధారిణః, 29
సంఘాత మివ శోకానాం దుఃఖస్యోర్మి మివోత్థితామ్.

తాం క్షామాం సువిభక్తాంగీం వినాభరణ శోభినీమ్, 30
ప్రహర్షమతులం లేభే మారుతిః ప్రేక్ష్య మైథిలీమ్.

హర్షజాని చ సోఽశ్రూణి తాం దృష్ట్వా మదిరేక్షణామ్, 31
ముమోచ హనుమాం స్తత్ర నమశ్చక్రేచ రాఘవమ్.

నమస్కృత్వా చ రామాయ లక్ష్మణాయ చ వీర్యవాన్, 32
సీతా దర్శన సంహృష్టో హనుమాన్ సంవృతోఽభవత్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే రాక్షసీ
పరివారో నామ సప్తదశః సర్గః.

25. ఆమెమలము అలముకొనిన శరీరముగలదై, శరీరముచే అలంకరింప బడినదై బూడిదచలిచి తామరతూడువలె ప్రకాశించునది, ప్రకాశింపనిది అయియుండెను.

26. హనుమంతుడు సీతాదేవిని పూవులులేని లతనువలె చూచెను. మలినమై నలిగియున్న వస్త్రముచే చుట్టబడి, లేడిచూపులుగల వనితను కపియైన హనుమంతుడు చూచెను.

27. ఆ దేవి దీనమైన ముఖముకలదై, భర్త తేజస్సుచే దీనురాలు కానిదైయుండెను. తన పాతివ్రత్యముచే రక్షింపబడి, సీత నల్లకన్నులు కలదై యుండెను.

28. హనుమంతు డట్టిసీతను చూచెను. ఆమె లేడిపిల్లకన్నులవంటి కన్నులుగలదై భయపడిన లేడిపిల్లవలె అంతట చూచుచుండెను.

29. నిట్టూర్పులతో చిగుళ్ళతో గూడిన చెట్లను తగులబెట్టుచున్న ట్లుండి దుఃఖముల ప్రోగువలెను, దుఃఖతరంగములేచినట్టులు నుండెను.

30. కృశించి చక్కగ విభజింపబడిన అవయవములుగలదై ఆభరణము లేకయే శోభించుచున్న మైథిలిని మారుతసుతుడైన హనుమంతుడు చూచి, సాటిలేని సంతోషమును పొందెను.

31. మదముగల కన్నులుగల సీతాదేవిని చూచి ఆ హనుమంతుడు ఆనందబాష్పములను వదలెను. అక్కడనే రాముని నమస్కరించెను కూడ.

32. పరాక్రమవంతుడైన హనుమంతుడు, రామునకు, లక్ష్మణునకు నమస్కరించి, సీతాదేవి కనబడుటచే మిక్కిలి సంతోషించినవాడై రాక్షస స్త్రీలకు కానరానివాడై యుండెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రాక్షసీ పరివారో నామ సప్తదశః సర్గః

212

## అష్టాదశః సర్గః

# రావణాగమనమ్

తథా విప్రేక్షమాణస్య వనం పుష్పితపాదపమ్, 1
విచిన్వత శ్చ వైదేహీం కించి చ్ఛేషా నిశా ఽభవత్.

షడఙ్గవేదవిదుషాం క్రతుప్రవరయాజినామ్, 2
శుశ్రావ బ్రహ్మఘోషాం శ్చ విరాత్రే బ్రహ్మరక్షసామ్.

అథ మంగలవాదిత్రైః శబ్దైః శ్రోత్రమనోహరైః, 3
ప్రాబుధ్యత మహాబాహు ర్దశగ్రీవో మహాబలః.

విబుధ్య తు యథాకాలం రాక్షసేంద్రః ప్రతాపవాన్, 4
స్రస్తమాల్యాంబరధరో వైదేహీ మన్వచిన్తయత్.

భృశం నియుక్త స్తస్యాం చ మదనేన మదోత్కటః, 5
నసతం రాక్షసః కామం శశాకాత్మనిగూహితుమ్.

స సర్వాభరణై ర్యుక్తో బిభ్ర చ్ఛ్రియ మనుత్తమామ్, 6
తాం నగై ర్బహుభి ర్జుష్టాం సర్వపుష్పఫలోపగైః.

వృతాం పుష్కరిణీభి శ్చ నానాపుష్పోపశోభితామ్, 7
సదా మదై శ్చ విహగై ర్విచిత్రాం పరమాద్భుతామ్.

ఈహామృగై శ్చ వివిధై ర్జుష్టాం దృష్టిమనోహరైః 8
వీథీః సంప్రేక్షమాణ శ్చ మణికాంచనతోరణాః.

213

## అష్టాదశః సర్గః

# రావణాగమనమ్

1. హనుమంతుడావిధముగ పూచిన వృక్షములుగల వనమును చూచుచు, సీతాదేవిని వెదకుచుండగ, రాత్రి కొంచెము మిగిలియుండెను.

2. ఆ రాత్రి వేషమున, ఆఱంగములతో గూడిన వేదములు తెలిసిన వారు, ఉత్తమ క్రతువులను (యజ్ఞములను) చేయించగలవారు అగు బ్రహ్మ రక్షస్సులు (పఠించు వేదఘోషను (ధ్వనిని) ఆతడు వినెను.

3. తరువాత చెవులకింపైన మంగళవాద్యధ్వనులతో, గొప్ప బాహువులు, పదిముఖములు, గొప్ప బలముగల రావణుడు మేలుకొనెను.

4. ప్రతాపశాలియైన రాక్షసరాజు, కాలానుసారముగ మేలుకొని, దిగజారిన పూలమాలలు, వస్త్రములు తాల్చినవాడై సీతాదేవిని గూర్చి తలపోసెను.

5. మన్మథ వికారముచే మత్తెక్కి సీతాదేవియందు మిక్కిలి ఆసక్తుడైయున్న రావణుడు, కామవికారమును మనస్సునందు అణచిపెట్టి కొనజాలకపోయెను.

6. రావణుడు సమస్తాలంకారములుదాల్చి, గొప్పశోభనువహించుచు, అశోకవనమును ప్రవేశించెను. ఆ అశోకవనము బహువిధములయిన పూవులు, పండ్లుగల వృక్షములతో గూడియుండెను.

7. చతురస్రాకారమయిన చెఱువులతో చుట్టియుండెను. వివిధమైన పూవులతో విరాజిల్లుచుండెను. ఎప్పుడు మత్తెక్కినపక్షులతో గూడి, విచిత్ర ముగను (మిక్కిలి) చాల అద్భుతముగను ఉండెను.

8. ఆ వనము చూచుటకందమై వివిధములయిన కృత్రిమమృగము లతో గూడి యుండెను. మాణిక్యములు బంగారముతాపిన తోరణములుగల ఉద్యానవీథులను చూచుచు,

నానామృగగణాకీర్ణాం ఫలైః ప్రపతితై ర్వృతామ్, 9
అశోకవనికా మేవ ప్రావిశ త్సంతతద్రుమామ్.

అంగనాః శతమాత్రం తు తం వ్రజన్త మనువ్రజన్, 10
మహేన్ద్ర మివ పౌలస్త్యం దేవగంధర్వయోషితః.

దీపికాః కాఞ్చనీః కాశ్చి జ్జగృహు స్తత్ర యోషితః 11
తాలవ్యజనహస్తా శ్చ తాలవృంతాని చా పరాః.

కాఞ్చనై రపి భృంగారై ర్జహ్రుః సలిల మగ్రతః 12
మండాలాగ్రాన్ బృసీ శ్చైవ గృహ్యాన్యాః పృష్ఠతో యయుః.

కాచి ద్రత్నమయీం స్థాలీం పూర్ణాం పానస్య భామినీ, 13
దక్షిణా దక్షిణేనైవ తదా జగ్రాహ పాణినా.

రాజహంసప్రతీకాశం ఛత్రం పూర్ణశశిప్రభమ్, 14
సౌవర్ణదణ్డ మపరా గృహీత్వా పృష్ఠతో యయౌ.

నిద్రామదపరీతాక్ష్యో రావణ స్యోత్తమాః స్త్రియః, 15
అనుజగ్ముః పతిం వీరం ఘనం విద్యుల్లతా ఇవ.

వ్యావిద్ధహారకేయూరాః సమామృదితవర్ణకాః, 16
సమాగలితకేశాన్తాః సస్వేదవదనా స్తథా.

ఘూర్ణన్త్యో మదశేషేణ నిద్రయా చ శుభాననాః, 17
స్వేదక్లిష్టాంగకుసుమాః సుమాల్యాకులమూర్ధజాః.

9. వివిధములయిన మృగములగుంపులతో గూడి, క్రిందపడిన పండ్లతో నిండి, ఎడతెరిపిలేని చెట్లుగల అశోకవనమునే రావణుడు ప్రవేశించెను.

10. రావణుడు అశోకవనమునకుపోవుచుండగా, వానివెంట నూర్గురు స్త్రీలు దేవేంద్రునివెంట దేవగంధర్వస్త్రీలవలె బయలుదేరిరి.

11. వారిలో కొందఱుస్త్రీలు బంగారుదీపములు పట్టుకొనిరి. కొందఱు వింజామరలు చేత దాల్చిరి. మఱికొందఱు విసనకఱ్ఱలు చేతపట్టుకొనిరి.

12. బంగారు కలశలతో నీటిని కొందఱు ముందుగొని వచ్చుచుండిరి. ఖడ్గములను, ఆసనములను తీసికొని మఱికొందఱు స్త్రీలు వెనుక వచ్చుచుండిరి.

13. సమర్థురాలైన ఒక స్త్రీ, పానీయముతో నిండిన రత్నమయ పాత్రను కుడిచేతితో పట్టుకొనెను.

14. రాజహంసను బోలినది, సంపూర్ణ చంద్రకాంతిగలిగి, బంగారు దండముగల ఛత్రమును బట్టుకొని మఱియొకతె వెనుక వచ్చెను.

15. రావణునికి సంబంధించిన ఉత్తమస్త్రీలు, నిద్రమైక మలము కొనిన కన్నులు గలవారై, వీరుడైనభర్తను మేఘమును మెఱుపుతీగలువలె అనుసరించి వచ్చిరి.

16. ఆ స్త్రీలు చెదరిపోయిన హారములు, దండకడియములుగలవారు, చెరిగిపోయిన మైపూతలుగలవారు, చెదరిపోయిన శిరోజములు గలవారు, చెమటపట్టిన ముఖములు గలవారునైయుండిరి.

17. మంచి ముఖములుగల ఆస్త్రీలు మత్తుమిగులుతోను, నిద్రశేషము తోను తూలుచు, చెమటచే వాడినపూవులవంటి అవయవములు గలవారై పూలమాలలుచెదరిన శిరోజములు కలవారై యుండిరి.

ప్రయాన్తం నైరృతపతిం నార్యో మదిరలోచనాః, 18
బహుమానా చ్చ కామా చ్చ ప్రియాభార్యా స్త మన్వయుః.

స చ కామపరాధీనః పతి స్తాసాం మహాబలః, 19
సీతాసక్తమనా మన్దో మన్దాఞ్చితగతి ర్బభౌ.

తతః కాంచీనినాదంచ నూపురాణాం చ నిఃస్వనమ్, 20
శుశ్రావ పరమస్త్రీణాం స కపి ర్మారుతాత్మజః.

తం చా ప్రతిమకర్మాణ మచిన్త్యబలపౌరుషమ్, 21
ద్వారదేశ మనుప్రాప్తం దదర్శ హనుమాన్ కపిః.

దీపికాభి రనేకాభి స్సమన్తా దవభాసితమ్, 22
గన్ధతైలావసిక్తాభి ర్ధ్రియమాణాభి రగ్రతః.

కామదర్పమదై ర్యుక్తం జిహ్మతా మ్రాయ తేక్షణమ్, 23
సమక్ష మివ కందర్ప మపవిద్ధశరాసనమ్.

మథితామృతఫేనాభ మరజో వస్త్ర ముత్తమమ్, 24
సలీల మపకర్షన్తం ముక్తంవిసక్త మఙ్గదే.

తం పత్త్ర విటపే లీనః పత్త్రపుష్పఘనావృతః, 25
సమీప ముపసంక్రాన్తం నిధ్యాతు ముపచక్రమే.

అవేక్షమాణ స్తు తతో దదర్శ కపికుఞ్జరః, 26
రూపయౌవనసంపన్నా రావణస్య వరస్త్రియః.

18. రాక్షసపతి పోవుచుండగా, మదముతోగూడిన కన్నులుగల స్త్రీలు, ఇష్టమైనభార్యలు, ఆతనిమీది గౌరవమువలన, కామమువలన వాని ననుసరించి వచ్చిరి.

19. ఆ స్త్రీలకు భర్త, మహాబలశాలి యగు రావణుడు, మన్మథ పరవశుడై సీతాదేవియందాసక్తిగల మనస్సుగలవాడై, అలసుడై మెల్లనినడక గలవాడై ప్రకాశించెను.

20. తరువాత, మారుతసుతుడైన ఆ వానరుడు, ఉత్తమస్త్రీలకు చెందిన, ఒడ్డాణములధ్వనిని, అందెలచప్పుడును వినెను.

21. సాటిలేనిపనులు చేసినవాడు, ఊహింపరానిబలము, పౌరుషముగల వాడు అగురావణుడు, ద్వారప్రదేశమునుచేరగా వానరుడైన హనుమంతుడు చూచెను.

22. పరిమళించునూనెలో తడిపి, ఎదుట పట్టుకొనియున్న అనేక దీపములచే, అతడంతటను ప్రకాశింపజేయబడుచుండెను.

23. మన్మథాటోప మదములతోగూడి అలసమై, ఎఱ్ఱనై, విశాల మయిన కన్నులుగల రావణుడు, మన్మథుడు చెఱకువిల్లును వదలి ఎదురుగా నుండినట్లుండెను.

24. చిలికిన నీటినురుగువంటి స్వచ్ఛమైన మంచివస్త్రము జారి బాహుపురిలో తగుల్కొనగా, సవిలాసముగ ఆతడు పైకెత్తుచుండెను.

25. రావణునకు దగ్గరకు చేరుచుండ, ఆంజనేయుడు దాగియున్న కొమ్మలలో నణగి, ఆకులతో, పూవులతో కప్పబడినవాడై, ఏకాగ్రముగ చూడ మొదలుపెట్టెను.

26. వానరోత్తముడంతటను చూచుచుండగ, సౌందర్యయౌవనముల సంపదగల రావణునకు జెందిన ఉత్తమస్త్రీలు కానవచ్చిరి.

తాభిః పరివృతో రాజా సురూపాభి ర్మహాయశాః, 27
తన్మృగద్విజసంఘుష్టం ప్రవిష్టః ప్రమదావనమ్.

క్షీబో విచిత్రాభరణః శఙ్కుకర్ణో మహాబలః, 28
తేన విశ్రవసః పుత్రః సదృష్టో రాక్షసాధిపః.

వృతః పరమనారీభి స్తారాభి రివ చన్ద్రమాః, 29
తం దదర్శ మహాతేజా స్తేజోవన్తం మహాకపిః.

రావణో ఽయం మహాబాహు రితి సంచిత్య వానరః, 30
సోయమేవ పురా శేతే పురమధ్యే మహాబలః.

అవప్లుతో మహాతేజా హనుమాన్ మారుతాత్మజః, 31
సతథా ప్యుగ్ర తెజా స్స న్నిర్ధూత స్తస్య తేజసా
పత్త్రగుల్మాన్తరే సక్తో హనుమాన్ సంవృతో భవత్.

స తా మసితకేశాన్తాం సుశ్రోణీం సంహతస్తనీమ్, 32
దిదృక్షు రసితాపాఙ్గా ముపావర్తత రావణః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణాగమనం నామ అష్టాదశస్సర్గః.

27. గొప్పకీర్తిగల రాక్షసరాజు, చక్కనిరూపముగల ఆ స్త్రీలతో గూడి, మృగముల, పక్షులధ్వనులతో ప్రతిధ్వనించుచున్న ఆ ఉద్యాన వనమును ప్రవేశించెను.

28. మత్తుగలవాడు, విచిత్రమైన అలంకారములుగలవాడు, గొప్ప బలము గలవాడు, శంకుకర్ణుడు, విశ్రవసునికొడుకు రాక్షసుల ప్రభువు అగు రావణుని హనుమంతుడు చూచెను.

29. మహాతేజశ్శాలియగు ఆ పెద్దకోతి, ఉత్తమస్త్రీలతోగూడి, నక్షత్రములతో గూడిన చంద్రునివలె, తేజోవంతుడైన రావణునిచూచెను.

30. వానరుడు, మహాబాహువైన రావణుడీతడేయని యనుకొని, మహాబలశాలియగు ఈతడే ఇంతకుముందు లంకాపురమధ్యమున పండుకొని యున్నవాడని యెంచి,

31. మారుతసుతుడైన హనుమంతుడు మహాతేజస్సు కలిగియూ ఎగిరి పడెను. ఆంజనేయులంతగ ఉగ్రమైన తేజస్సు కలవాడైనను, రావణుని తేజస్సుచేచెదరగొట్టబడి, ఆకులగుబురులో అణగి, పైకి కనబడకుండనుండెను.

32. రావణుడు, నల్లని శిరోజముల కొనలుగలది, చక్కని పిరుదులు గలది, చిక్కని స్తనములుగలది, నల్లని క్రీగంటి చూపులుగలదియగు సీతను చూడదలచినవాడై సమీపించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణాగమనం నామ అష్టాదశస్సర్గః.

## ఏకోనవింశస్సర్గః

# కృచ్ఛ్రగతసీతోపమాః

తస్మిన్నేవ తతః కాలే రాజపుత్రీ త్వనిన్దితా, 1
రూపయౌవనసంపన్నం భూషణోత్తమభూషితమ్,

తతో దృష్ట్వైవ వైదేహీ రావణం రాక్షసాధిపమ్. 2
ప్రావేపత వరారోహా ప్రవాతే కదలీ యథా.

ఆచ్ఛాద్యోదరమూరుభ్యాం బాహుభ్యాం చ పయోధరౌ, 3
ఉపవిష్టా విశాలాక్షీ రుదన్తీ వరవర్ణినీ,

దశగ్రీవస్తు వైదేహీం రక్షితాం రాక్షసీగణైః, 4
దదర్శ సీతాం దుఃఖార్తాం సన్నాం నావ మివార్ణవే.

అసంవృతాయా మాసీనాం ధరణ్యాం సంశితవ్రతామ్, 5
ఛిన్నాం ప్రపతితాం భూమౌ శాఖామివ వనస్పతేః.

మలమణ్డనదిగ్ధాఙ్గీం మణ్డనార్హా మమణ్డితామ్, 6
మృణాలీ పఙ్కదిగ్ధేవ విభాతి న విభాతిచ.

సమీపం రాజసింహస్య రామస్య విదితాత్మనః, 7
సంకల్పహయసంయుక్తై ర్యాన్తీ మివ మనోరథైః.

శుష్యన్తీం రుదతీ మేకాం ధ్యానశోకపరాయణామ్, 8
దుఃఖస్యాన్త మపశ్యన్తీం రామాం రామ మనువ్రతామ్.

# ఏకోనవింశస్సర్గః

# కృచ్ఛ్రగతసీతోపమాః

1, 2. తరువాత ఆ సమయమునందే నిందింపబడని రాజసుతయైన జానకి, సౌందర్యము, యౌవనముగలవాడు, ఉత్తమమైన అలంకారములలంకరించుకొనినవాడు, రాక్షసప్రభువునైన రావణుని చూచినంతనే, ఉత్తమవనితయైన సీత పెనుగాలిలో అరటిబోదెవలె మిక్కిలిగా కంపించెను.

3. విశాలమైనకన్నులుగలిగి, మంచివన్నెగలసీత, పొట్టను తొడలతోను, పాలిండ్లను బాహువులతోను, కప్పుకొని కూర్చుండి ఏడ్చుచుండెను.

4. రావణుడు, రాక్షసస్త్రీ సమూహముచే రక్షింపబడుచున్న జనకసుతయైనసీత, దుఃఖార్తయై, సముద్రములోమునిగిన నావవలెనుండగజూచెను.

5. నిశ్చితమైన వ్రతముగలిగి, ఆస్తరణలేని నేలమీదకూర్చుండి తెగగొట్టబడిన చెట్టుకొమ్మ నేలమీద పడియుండినట్లుండెను.

6. అలంకారస్థానములందు మలముతోపూయబడిన అవయవములు గలది, అలంకరించుకొనదగియుండియు అలంకరించుకొననిదిఅగు సీత, మట్టిచే పూయబడిన తామరతీగవలె ప్రకాశించునది, ప్రకాశింపనిదిగా నుండెను.

7. తనమనస్సెఱిగిన రాజసింహుడైన రామునిదగ్గఱకు సంకల్పములను గుఱ్ఱములుపూన్చిన మనోరథములతో వెళ్ళుచున్నట్లుండెను.

8. ఆమె కృశించిపోవుచు, ఏడ్చుచు, ఒంటరిదై, ధ్యానమునందును, దుఃఖమునందును మునిగినదై, దుఃఖమునకు కడగాంచనిదై, మనోహారిణియై, రామునను సరించుట వ్రతముగాగలదైయుండెను.

వేష్టమానాం తథా విష్టాం పన్నగేన్ద్రవధూ మివ, 9
ధూప్యమానాం గ్రహేణేవ రోహిణీం ధూమకేతునా.

వృత్తశీలకులేజాతా మాచారవతిధార్మికే, 10
పునస్సంస్కారమాపన్నాం జాతా మివ చ దుష్కులే.

సన్నా మివ మహాకీర్తిం శ్రద్ధా మివ విమానితామ్, 11
ప్రజ్ఞా మివ పరిక్షీణా మాశాం ప్రతిహతా మివ.

ఆయతీ మివ విధ్వస్తా మాజ్ఞాం ప్రతిహతా మివ, 12
దీప్తా మివ దిశం కాలే పూజా మపహృతా మివ.

పద్మినీ మివ విధ్వస్తాం హతశూరాం చమూ మివ, 13
ప్రభా మివ తమోధ్వస్తా ముపక్షీణా మివాపగామ్.

వేదీమివ పరామృష్టాం శాన్తా మగ్నిశిఖా మివ, 14
పౌర్ణమాసీ మివ నిశాం రాహుగ్రస్తేన్దుమణ్డలామ్.

ఉత్కృష్టపర్ణకమలాం విత్రాసిత విహఙ్గమామ్, 15
హస్తిహస్తపరామృష్టా మాకులాం పద్మినీ మివ.

పతిశోకాతురాం శుష్కాం నదీం విస్రావితా మివ, 16
పరయా మృజయా హీనాం కృష్ణపక్షనిశా మివ.

సుకుమారీం సుజాతాఙ్గీం రత్నగర్భగృహోచితామ్, 17
తప్యమానా మివోష్ణేన మృణాలీ మచిరోద్ధృతామ్.

9. మణిమంత్రాదుల ఆవేశముకలదై దొర్లుచున్న నాగిని (ఆడు సర్పము) వలె నుండెను. ధూమకేతుగ్రహముచే పీడింపబడుచున్న రోహిణి నక్షత్రమువలెనుండెను.

10. సదాచారముగలిగి, ధర్మవర్తనముగలిగి, మంచినడవడి, మంచి స్వభావముగలిగిన కులమందు పుట్టినదై, మరల చెడుకులమునందు పుట్టి చెడుసంస్కారమును పొందినట్లుండెను.

11. శిథిలమైన మహాకీర్తివలె, అవమానింపబడిన శ్రద్ధవలె, తరిగిన బుద్ధివలె, అడ్డుకొనబడిన ఆశవలె నుండెను.

12. ధ్వంసముచేయబడిన భావిఫలమువలె, అడ్డుకొనబడిన ఆజ్ఞవలె, ఉత్పాతకాలమున మండుచున్న దిక్కువలె, అపహరింపబడిన పూజా ద్రవ్యమువలె నుండెను.

13. ధ్వంసముచేయబడిన తామరతీగవలె, శూరులు కూలిపోయిన సేనవలె, చీకటి యలముకొనిన కాంతివలె, ఇంకిపోయిన నదివలె నుండెను.

14. తుడిచివేయబడిన వేదివలె, చల్లారిన అగ్నిజ్వాలవలె, రాహువు కబలించిన చంద్రమండలముగల పూర్ణిమారాత్రివలె నుండెను.

15. పెల్లగింపబడిన ఆకులు, పూవులు గలిగి, భయపెట్టబడిన పక్షులు గలిగి, ఏనుగుతుండముచే తుడిచివేయబడి చెదరిపోయిన తామరతీగవలె నుండెను.

16. భర్తృదుఃఖాతురయై, ఎండిపోయి వంపివేయబడిన నీరుగల నదివలె నుండెను. ఉత్తమమైన శరీరశుద్ధి లేనిదై, కృష్ణపక్ష రాత్రివలె నుండెను.

17. సుకుమారి, చక్కగ బయలుదేరిన అవయవములు గలది, రత్న ఖచితమైన లోపలియిండ్లలో నుండదగినది, అప్పుడే పెల్లగింపబడి యెండ వేడిచే తపింపచేయబడుచున్న తామరతూడువలె నుండెను.

గృహీతాంమాలితాం స్తంభే యూథపేన వినాకృతామ్, 18
నిఃశ్వసన్తీం సుదుఃఖార్తాం గజరాజవధూ మివ.

ఏకయా దీర్ఘయా వేణ్యా శోభమానా మయత్నతః, 19
నీలయా నీరదాపాయే వనరాజ్యామహీమివ.

ఉపవాసేన శోకేన ధ్యానేన చ భయేనచ, 20
పరిక్షీణాం కృశాం దీనా మల్పాహారాం తపోధనామ్.

అయాచమానాం దుఃఖార్తాం ప్రాఞ్జలిం దేవతా మివ, 21
భావేన రఘుముఖ్యస్య దశగ్రీవపరాభవమ్.

సమీక్షమాణాం రుదతీ మనిన్దితాం
సుపక్ష్మతామ్రాయత శుక్లలోచనామ్,
అనువ్రతాం రామ మతీవమైథిలీం
ప్రలోభయామాస వధాయ రావణః. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
కృచ్ఛ్రగత సీతోపమానామ ఏకోనవింశఃసర్గః

18. పట్టుకొనబడి, స్తంభమునకు కట్టబడి, యూథాధిపతి (మొనగాడు) లేకుండచేయబడి, నిట్టూర్చుచు, దుఃఖార్తయైయున్న గజరాజు భార్య (ఆడేనుగు) వలె నుండెను.

19. పొడవైన ఒక్కజడతోగూడి మేఘములు తొలగిన వెనుక నల్లనివనపంక్తితోగూడిన భూమివలె, అప్రయత్నముగ శోభిల్లుచుండెను.

20. ఉపవసించుటచే, దుఃఖముచే, ఏకాగ్ర చిత్తముతో తలపోయుటచే, భయముచే, క్షీణించి, కృశించి, దీనురాలై, అల్పాహారము కలదై తపోధనురాలై యుండెను.

21. దుఃఖార్తయై దోసిలియొగ్గి, భావముచే శ్రీరామునివలన రావణునకు పరాభవము నంతటను యాచించుచున్న దేవతవలె నుండెను.

22. అంతటను చూచుచు, ఏడ్చుచున్నది, నిందింపబడనిది, మంచి ఱెప్పలుగలిగి యెఱ్ఱనై విశాలమైన తెల్లనికన్నులు గలది, రాముని మిక్కిలిగా అనుసరించుచున్నది అగుసీతను రావణుడు చంపుటకై లోభ పెట్టెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
కృచ్ఛ్రిగత సీతోపమానామ ఏకోనవింశః సర్గః.

---

## వింశః సర్గః

# ప్రణయప్రార్థనా

స తాం పతివ్రతాం దీనాం నిరానందాం తపస్వినీమ్, 1
సాకారై ర్మధురై ర్వాక్యై ర్న్యదర్శయత రావణః.

మాం దృష్ట్వా నాగనాసోరు గూహమానా స్తనోదరమ్, 2
అదర్శన మివాత్మానం భయా న్నేతుం త్వ మిచ్ఛసి.

కామయే త్వాం విశాలాక్షి బహుమన్యస్వ మాం ప్రియే, 3
సర్వాఙ్గగుణసంపన్నం సర్వలోకమనోహరే.

నేహ కేచి న్మనుష్యా వా రాక్షసాః కామరూపిణః, 4
వ్యపసర్పతు తే సీతే భయం మత్తః సముత్థితమ్.

స్వధర్మో రక్షసాం భీరు సర్వథైవ న సంశయః, 5
గమనం వా పరస్త్రీణాం హరణం సంప్రమథ్య వా.

ఏవం చైత దకామాం తు న త్వాం స్ప్రక్ష్యామి మైథిలి, 6
కామం కామః శరీరే మే యథా కామం ప్రవర్తతామ్.

దేవి నేహ భయం కార్యం మయి విశ్వసిహి ప్రియే, 7
ప్రణయస్వ చ తత్త్వేన మైవంభూః శోకలాలసా.

## వింశః సర్గః

# ప్రణయప్రార్థనా

1. రావణుడు, పతివ్రత, దీనురాలు, ఆనందరహిత, తపస్విని యగు సీతనుగూర్చి, మంచి చేష్టలుగల మధురవాక్యములచే తన అభిప్రాయమును కనిపింపజేసెను.

2. ఏనుగుతుండముకంటి తొడలు గలదానా! నన్నుజూచి స్తనములను, కడుపును కప్పుకొనుచు నాభయమువలన, నిన్ను కనబడకుండ చేసికొనవలెనని యనుకొనుచున్నావు.

3. విశాలమైన కన్నులుగలదానా! నిన్ను నేను కోరుచున్నాను. సకలలోకము మనస్సును హరించునట్టి ఓ ప్రియురాలా! సకలావయవ గుణములు కలిగియున్న నన్ను గౌరవముతో ప్రేమింపుము॰

4. ఇక్కడ కొందఱు మనుష్యులుగాని, ఇష్టమువచ్చిన రూపమును దాల్చు రాక్షసులు గాని లేరు. కనుక సీతా! నా నుండి నీకుపుట్టిన భయము పోవుగాక.

5. భయస్వభావముగలదానా! పరస్త్రీ గమనముగాని, బలాత్కారముగ పరస్త్రీల నపహరించుటగాని, రాక్షసులకు సర్వవిధముల స్వధర్మము. సందేహము లేదు.

6. ఇది యిట్లుండినను, జానకీ! నన్నుప్రేమింపనిదే నిన్ను తాకను. నా శరీరమునందు మన్మథవికారము ఇచ్చవచ్చినట్టు లుండుగాక.

7. ఓ దేవీ! ఈ విషయమున భయపడకుము. ప్రేయసీ! నన్ను విశ్వసింపుము. యథార్థముగా నన్ను ప్రేమింపుము. ఈ విధముగ దుఃఖాతురవు కాకుము.

ఏకవేణీ ధరాశయ్యా ధ్యానం మలిన మంబరమ్, 8
అస్థానే ప్యుపవాసశ్చ నైతా న్యౌపయికాని తే.

విచిత్రాణి చ మాల్యాని చందనా న్యగరూణి చ, 9
వివిధాని చ వాసాంసి దివ్యాన్యాభరణాని చ.
మహార్హాణి చ పానాని శయనా న్యాసనాని చ, 10
గీతం నృత్తం చ వాద్యం చ లభమాం ప్రాప్య మైథిలి.

స్త్రీరత్న మసి మైవంభూః కురు గాత్రేషు భూషణమ్, 11
మాం ప్రాప్యహి కథం ను స్యా స్త్వమనర్హా సువిగ్రహే.

ఇదం తే చారు సంజాతం యౌవనం హ్యతివర్తతే, 12
యదతీతం పునర్నైతి స్రోతః శీఘ్ర మపామివ.

త్వాం కృత్వోపరతం మన్యే రూపకర్తా స విశ్వసృట్, 13
న హి రూపోపమా త్వన్యా తవాస్తి శుభదర్శనే.

త్వాం సమాసాద్య వైదేహి రూపయౌవనశాలినీమ్, 14
కః పుమా నతివర్తేత సాక్షా దపి పితామహః.

యద్యత్పశ్యామి తే గాత్రం శీతాంశుసదృశాననే, 15
తస్మిం స్తస్మిన్ పృథుశ్రోణి చక్షు ర్మమ నిబధ్యతే.

భవ మైథిలి భార్యా మే మోహ మేనం విసర్జయ, 16
బహ్వీనా ముత్తమస్త్రీణాం మమాగ్రమహిషీ భవ.

8. ఒక్కజడ, భూమియే ప్రక్క, ఎప్పుడు ఆలోచించుట, మలినమైన వస్త్రము, పనిలేకుండ ఉపవాసము, ఇవి నీకు తగవు.

9. 10. జానకీ! నన్ను పొంది, విచిత్రమయిన మాలికలు, మంచి గంధములు, అగరులు, వివిధములయిన వస్త్రములు, దివ్యములైన ఆభరణములు, మంచివిలువగల పానీయములు, ప్రక్కలు, ఆసనములు (కూర్చుండునవి) పాట, ఆట, వాద్యములు వీనిని పొందుము.

11. నీవు స్త్రీరత్నమైనదానవు. ఇట్లుకాకూడదు. అవయవములయందలంకరించుకొనుము. మంచి ఆకారముగలదానా! నన్ను పొంది నీవు అలంకరించుకొనుట కర్హతలేనిదాన వెట్లగుదువు ?

12. నీకు చక్కగ బయలుదేరిన ఈ యౌవనము గడచిపోవుచున్నది. వేగముగల నీటిప్రవాహమువలె గడచిపోయినది తిరిగిరాదు.

13. మంచి ఆకారములనునిర్మించు ఆ ప్రపంచసృష్టికర్త, నిన్ను తయారుచేసి విరమించినాడని తలచెదను. అందముగ కొనవచ్చుదానా! నీ రూపమునకు సాటియైనది మఱియొకటిలేదు.

14. మంచి రూపముతో, యౌవనముతో ఒప్పుచున్న నిన్నుపొంది, సాక్షాత్తు బ్రహ్మదేవుడయినను కామవశుడుకాకుండ ఎవడుండును ?

15. చంద్రునిబోలినముఖముకలదానా! నీ శరీరమందేయేభాగమును చూచెదనో, పెద్దపిఱుదులుగలదానా! నాచూపు అచ్చటచ్చట కట్టివేయబడుచున్నది.

16. జానకీ! నీవునాకు భార్యవగుము. ఈ మోహమును వదలుము. నాకున్న అనేకులయిన ఉత్తమస్త్రీలలో నీవు మొదటి పట్టపురాణి వగుము.

లోకేభ్యో యాని రత్నాని సంప్రమథ్యాహృతాని వై, 17
తాని మే భీరు సర్వాణి రాజ్యం చైత దహంచ తే.

విజిత్య పృథివీం సర్వాం నానానగరమాలినీమ్, 18
జనకాయ ప్రదాస్యామి తవహేతో ర్విలాసిని.

నేహ పశ్యామి లోకే న్యం యో మే ప్రతిబలో భవేత్, 19
పశ్య మే సుమహ ద్వీర్య మప్రతిద్వంద్వ మాహవే.

అసకృ త్సంయుగే భగ్నా మయా విమృదితధ్వజాః, 20
అశక్తాః ప్రత్యనీకేషు స్థాతుం మమ సురాసురాః.

ఇచ్ఛయా క్రియతా మద్య ప్రతికర్మ తవో త్తమమ్, 21
స ప్రభా ణ్యవసజ్యన్తాం తవాఙ్గే భూషణాని చ.

సాధు పశ్యామి తే రూపం సంయుక్తం ప్రతికర్మణా, 22
ప్రతికర్మాభిసంయుక్తా దాక్షిణ్యేన వరాననే.

భుఙ్క్ష్వ భోగాన్ యథాకామం పిబ భీరు రమస్వచ, 23
యథేష్టం చ ప్రయచ్ఛ త్వం పృథివీవా ధనాని చ.

రమస్వ మయి విస్రబ్ధా ధృష్ట మాజ్ఞాపయస్వ చ, 24
మత్ప్రసాదా ల్లలన్త్యా శ్చ లలన్తాం బాంధవా స్తవ.

బుద్ధిం మమానుపశ్య త్వం శ్రియం భద్రే యశశ్చ మే, 25
కిం కరిష్యసి రామేణ సుభగే చీరవాససా.

17. భయస్వభావముగలదానా! లోకములన్నిటినుండి బలాత్కారముగ గొనివచ్చిన రత్నము లేవిగలవో, ఆ రత్నములన్నియు, నారాజ్యము, నేను నీకే.

18. ఓ విలాసవతీ ! నీకై వివిధములయిన పట్టణముల వరుసలుగల భూమినంతయు జయించి, జనకున కిచ్చెదను.

19. ఈ లోకములో నాతో సమానమైన బలముగలవానిని మఱి యొకనిని చూడను. యుద్ధములో సాటిలేని నాగొప్ప పరాక్రమమును చూడుము.

20. అనేక పర్యాయములు యుద్ధమునందు విరిగినవారై, నాచే విరుగగొట్టబడిన జండాలుగలవారై, దేవతలు, రాక్షసులు నాకు శత్రువు లుగా నుండుటకు అసమర్థులైనారు.

21. నీ కిచ్చవచ్చిన యలంకరణమును నీ విప్పుడు చేసికొందువుగాక. నీ శరీరమునందు కాంతులుచిమ్ము అలంకారములు కూర్చబడుగాక.

22, 23. అలంకారముతో కూడిన నీ రూపము బాగుండుట చూచె దను. మంచిముఖము కలదానా ! అలంకారముతో కూడిన దానవై దాక్షిణ్యముతోగూడి స్వేచ్ఛగా భోగములనుభవింపుము. భయశీలా ! త్రాగుము. క్రీడింపుము. నీ యిష్టము వచ్చినట్లు భూమినిగాని, ధనములను గాని దానము చేయుము.

24. నాయందు విశ్వాసముగలదానవై క్రీడింపుము. ధార్ష్ట్యముగ ఆజ్ఞాపింపుము. నా అనుగ్రహమువలన నీవు విహరించుచుండగ నీబంధువులు కూడ విహరించెదరు గాక.

25. మంగళరూపిణీ! నా సమృద్ధిని చూడుము. నా సంపదను, కీర్తిని చూడుము. సౌభాగ్యవతీ! నారచీరలు ధరించు నీరామునితో నేమిచేసెదవు?

నిక్షిప్తవిజయో రామో గతశ్రీ ర్వనగోచరః, 26
వ్రతీ స్థండిలశాయీ చ శఙ్కే జీవతి వా నవా.

నహి వైదేహి రామ స్త్వాం ద్రష్టుం వా ప్యుపలప్స్యతే, 27
పురో బలాకై రసితై ర్మేఘై ర్జ్యోత్స్నా మివావృతామ్.

నచాపి మమ హస్తా త్త్వాం ప్రాప్తు మర్హతి రాఘవః, 28
హిరణ్యకశిపుః కీర్తి మింద్రహ స్తగతామివ.

చారుస్మితే చారుదతి చారునేత్రే విలాసిని, 29
మనో హరసి మే భీరు సుపర్ణః పన్నగం యథా.

క్లిష్టకౌశేయవసనాం తన్వీ మ ప్యనలంకృతామ్, 30
త్వాం దృష్ట్వా స్వేషు దారేషు రతిం నోపలభా మ్యహమ్.

అన్తఃపురనివాసిన్యః స్త్రియ స్సర్వగుణాన్వితాః, 31
యావత్యో మమ సర్వాసా మైశ్వర్యం కురు జానకి !

మమ హ్యసితకేశాన్తే త్రైలోక్యప్రవరాః స్త్రియః, 32
తా స్త్వాం పరిచరిష్యన్తి శ్రియ మప్సరసో యథా.

యాని వైశ్రవణే సుభ్రూ రత్నానిచ ధనానిచ 33
తాని లోకాంశ్చ సుశ్రోణి మాం చ భుఙ్క్ష్వ యథాసుఖమ్.

న రామ స్తపసా దేవి న బలేన న విక్రమైః, 34
న ధనేన మయాతుల్య స్తేజసా యశసాపివా.

26. రాముడు విజయమును మూలపెట్టినవాడు. పోయిన సంపదగల వాడు. అడవులలో తిరుగువాడు. వ్రతముదాల్చినవాడు. కటికినేలమీద పరుండువాడు. జీవించియుండెనా? లేదా? యని అనుకొనుచున్నాను.

27. ముందు బెగ్గురుపక్షులుండి నల్లని మేఘములచే ఆవరింపబడిన వెన్నెలనువలె జానకీ! రాముడు నిన్ను చూడనుకూడలేడు.

28. హిరణ్యకశిపుడు, ఇంద్రుని చేజిక్కిన కీర్తినివలె, రాముడు నాచేతిలోబడిన నిన్ను పొందజాలడు.

29. అందమైన చిరునవ్వు పన్నులు, కన్నులు విలాసములు కలదానా! భయశీలా! గరుత్మంతుడు పామునువలె, నీవు నామనస్సును హరించు చున్నావు.

30. నలిగిన పట్టువస్త్రమునుదాల్చి, సుకుమారివైనను అలంకరించు కొననిదానవైన నిన్నుజూచినమీద నా భార్యలందు నేను ప్రీతిని పొందలే కుంటిని.

31. సకలగుణములతోకూడి అంతఃపురమందు నివసించెడి స్త్రీలెందఱు గలరో వారందఱికి నీవు జానకీ! ప్రభుత్వమును చేయుము.

32. మూడులోకములందు ఉత్తమమైన స్త్రీలు నాకెందరున్నారో నల్లని శిరోజములకొనలుగల జానకీ! వారందఱు అప్సరసలు లక్ష్మినివలె నిన్ను సేవించెదరు.

33. కుబేరున కెన్నిరత్నములు, ధనములుగలవో వానిని, లోకములను, నన్నును, నీ యిష్టమువచ్చినట్లు అనుభవింపుము.

34. దేవీ! రాముడు తపస్సుచేగాని, బలముచేగాని, పరాక్రమ కృత్యములచేగాని, ధనముచేగాని, తేజస్సుచేగాని, కీర్తిచేగాని నాకు సరిపడినవాడు కాడు.

పిబ విహార రమస్వ భుఙ్క్ష్వ భోగాన్, 35
ధననిచయం ప్రదిశామి మేదినీంచ,
మయి లల లలనే యథాసుఖం త్వం
త్వయి చ సమేత్య లలన్తు బాంధవా స్తే.

కుసుమితతరుజాలసంతతాని భ్రమరయుతాని సముద్రతీరజాని,
కనకవిమలహారభూషితాఙ్గీ విహార మయాసహ భీరు కాననాని.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రి
కాయాం సంహితాయాం సుందరకాండే ప్రణయ
ప్రార్థనానామ వింశఃసర్గః.

---

## ఏకవింశఃసర్గః

## రావణతృణీకరణమ్

తస్య తద్వచనం శ్రుత్వా సీతా రౌద్రస్య రక్షసః, 1
ఆర్తా దీనస్వరా దీనం ప్రత్యువాచ శనై ర్వచః.

దుఃఖార్తా రుదతీ సీతా వేపమానా తపస్వినీ, 2
చిన్తయన్తీ వరారోహా పతిమేవ పతివ్రతా
తృణ మన్తరతః కృత్వా ప్రత్యువాచ శుచిస్మితా.

35. ఓలలనా! త్రాగు, విహరించు, క్రీడించు, భోగముల ననుభవించు, నీకు ధనసమూహమును, భూమిని ఇచ్చుచున్నాను. నాయెడల నీవు స్వేచ్ఛగా విహరింపుము. నిన్నుగూడి నీ బంధువులు విహరించెదరుగాక.

36. ఓ భయశీలా! పుష్పించిన వృక్షసమూహముతో దట్టమైనవి, తుమ్మెదలతో గూడినవి, సముద్రతీరమునందు బయలుదేరినవి, అగు అడవులలో బంగారము, స్వచ్ఛమయిన ముత్యాలహారములు శరీరమందలంకరించుకొని నాతో కూడ విహరింపుము.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే ప్రణయ
ప్రార్థనానామ వింశఃసర్గః.

---

## ఏకవింశః సర్గః
# రావణ తృణీకరణమ్

1. సీత భయంకరరాక్షసుడైన రావణుని ఆ మాటవిని, భయార్తయై, దీనమైన స్వరముగలదై దీనముగా, మెల్లగా మాట బదులుచెప్పెను.

2. సీతాదేవి దుఃఖార్తయై విలపించుచు, దీనురాలై కంపించుచు, చక్కని శరీరముగలిగి పతివ్రతయైన యామె, భర్తనుగూర్చియే ఆలోచించుచుండెను. పరిశుద్ధమైన చిఱునవ్వుగల యామె నడుమను గడ్డిపరకను బెట్టి, రావణునకు బదులుచెప్పెను.

నివర్తయ మనో మత్తః స్వజనే క్రియతాం మనః, 3
న మాం ప్రార్థయితుం యుక్తం సుసిద్ధి మివ పాపకృత్.

అకార్యం న మయా కార్య మేకపత్న్యా విగర్హితమ్, 4
కులం సంప్రాప్తయా పుణ్యం కులే మహతి జాతయా.

ఏవ ముక్త్వా తు వైదేహీ రావణం తం యశస్వినీ, 5
రాక్షసం పృష్ఠతః కృత్వా భూయో వచన మబ్రవీత్.

నాహ మౌపయికీ భార్యా పరభార్యా సతీ తవ, 6
సాధు ధర్మ మవేక్షస్వ సాధు సాధువ్రతం చర.

యథా తవ తథాన్యేషాం దారా రక్ష్యానిశాచర, 7
ఆత్మాన ముపమాం కృత్వా స్వేషు దారేషు రమ్యతామ్.

అతుష్టం స్వేషు దారేషు చలితం చపలేంద్రియమ్, 8
నయన్తి నికృతిప్రజ్ఞం పరదారాః పరాభవమ్.

ఇహసన్తో నవాసన్తి సతోవా నానువర్తసే, 9
తథాహి విపరీతా తే బుద్ధి రాచారవర్జితా.

వచో మిథ్యా ప్రణీతాత్మా పథ్య ముక్తం విచక్షణైః, 10
రాక్షసానా మభావాయ త్వంవా న ప్రతిపద్యసే.

అకృతాత్మాన మాసాద్య రాజాన మనయేరతమ్, 11
సమృద్ధాని వినశ్యన్తి రాష్ట్రాణి నగరాణిచ.

3. నా మీదనుండి మనస్సును మరలింపుము. నీ జనమందు మనస్సు పెట్టుము. పాపపుపనులు చేయువాడు మంచిఫలమును కోరినట్లు నీవు నన్ను కోరుట తగదు.

4. గొప్పవంశమందు జన్మించి, పవిత్రమైన వంశమునకు వచ్చిన నేను, పతివ్రతను నిందితమైన చేయకూడనిపని చేయరాదు.

5. కీర్తిమతియైన జానకి, ఆ రావణునిగూర్చి యిట్లని, ఆ రాక్షసుని లెక్కచేయక తిరిగి యీ మాటననెను.

6. పరునకు భార్యను, పతివ్రతను అగు నేను, నీకు తగిన భార్యను కాను. సజ్జనుల ధర్మమును చూడుము. సజ్జనుల నియమమును బాగుగ ఆచరింపుము.

7. రాక్షసా! నీకు వలెనే యితరులకును తమ భార్యలు రక్షింపదగినవారు. నిన్ను పోటిచేసికొని నీ భార్యలయందు నీవు రమింపుము.

8. తన భార్యలందు సంతుష్టినందని వానిని, చపలచిత్తుని, చంచలమైన ఇంద్రియములు కలవానిని, వంచనచేయుటలో నేర్పుగలవానిని, పరభార్యలు పరాభవించెదరు.

9. ఇక్కడ సజ్జనులు లేనేలేరా? ఉన్నను సజ్జనులను నీవనుసరింపవా? ఏమన, నీ బుద్ధి విపరీతమై సదాచార శూన్యమై యున్నది.

10. అసత్యమునందు కూర్పబడిన చిత్తముగలవాడవై, యుక్తాయుక్తములు తెలిసినవారు చెప్పిన హితమైనవాక్యమును నీవు వినకుండుట రాక్షసులు లేకుండ పోవుటకే.

11. తన్నెఱుగనివాడు, దుర్నీతిపరుడైన రాజు సమకూడిన, సమృద్ధమయిన రాష్ట్రములు, పట్టణములు నశించును.

తథేయం త్వాం సమాసాద్య లంకా రత్నౌఘసంకులా, 12
అపరాధా త్తవైకస్య నచిరా ద్వినశిష్యతి.

స్వకృతై ర్హన్యమానస్య రావణా దీర్ఘదర్శినః, 13
అభినన్దన్తి భూతాని వినాశే పాపకర్మణః.

ఏవం త్వాం పాపకర్మాణం వక్ష్యన్తి నికృతాజనాః, 14
దిష్ట్యై తద్వ్యసనం ప్రాప్తం రౌద్ర ఇత్యేవ హర్షితాః.

శక్యా లోభయితుం నాహ మైశ్వర్యేణ ధనేనవా, 15
అనన్యా రాఘవేణాహం భాస్కరేణ ప్రభా యథా.

ఉపధాయ భుజం తస్య లోకనాథస్య సత్కృతమ్, 16
కథం నామోపధాస్యామి భుజ మన్యస్య కస్యచిత్.

అహ మౌపయికీ భార్యా తస్యైవ వసుధాపతేః, 17
వ్రతస్నాతస్య విప్రస్య విద్యేవ విదితాత్మనః.

సాధు రావణ రామేణ మాం సమానయ దుఃఖితామ్, 18
వనే వాసితయా సార్థం కరేణ్వేవ గజాధిపమ్.

మిత్ర మౌపయికం కర్తుం రామః స్థానం పరీప్సతా, 19
వధంచానిచ్ఛతా ఘోరం త్వయాసౌ పురుషర్షభః.

విదితః సహి ధర్మజ్ఞః శరణాగతవత్సలః, 20
తేన మైత్రీ భవతు తే యది జీవితు మిచ్ఛసి.

12. అటులనే రత్నసమూహములతో నిండియున్న యీలంకా పట్టణము నిన్ను రాజునుగాపొంది, నీ యొక్కని అపరాధమువలన శీఘ్రముగ నశించిపోవును.

13. రావణా! దూరాలోచనములేక పాపకర్ముడవైన నీ చేతలచే నీవు చంపబడినపుడు భూతములు సంతోషించును.

14. ఈ విధముగ, నీచే వంచింపబడిన జనులు, నిన్ను పాపపుపనులు చేయు వానినిగా జెప్పుకొందురు. భయంకరుడయిన వీనికి దైవవశమున ఈకష్టము ప్రాప్తమైనదని సంతసించెదరు.

15. నేను ప్రభుత్వముచేగాని, ధనముచేగాని లోభింపజేయుటకు సాధ్యపడుదానను గాను. సూర్యునితో ప్రభ (కాంతి) వలె నేను రామునితో వేఱుకాని దానను.

16. లోకములన్నిటికి ప్రభువైన శ్రీరాముని యోగ్యమయిన భుజమును తలగడగాజేసికొని, వేఱొకని దేవనిదో భుజమును ఎట్లు తలగడగా జేసికొందును ?

17. విద్యావ్రతస్నాతుడై ఆత్మవేత్తయయిన బ్రాహ్మణునకు వేదవిద్యవలె, భూమిపతియైన రామునకు నేను తగిన భార్యను.

18. రావణా! దుఃఖితనై యున్న నన్ను, అడవిలో యూథవనవతియైన ఆడేనుగుతో గజయూథాధిపతినివలె, రామునితో తగురీతిని కూర్పుము.

19. నీస్థానమును నిలువబెట్టుకొన వలెనన్న, ఘోరమైనవధ నీవు కోరుకొనకున్నచో, పురుషశ్రేష్ఠుడైన రాముని మిత్రునిగా జేసికొనుట నీకు యుక్తము.

20. రాముడు ధర్మమెఱిగినవాడని, శరణముపొందినవారియెడల దయగలవాడని ప్రసిద్ధికెక్కియున్నాడు. నీవు జీవింపగోరినచో వానితో స్నేహము చేయుము.

ప్రసాదయస్వ త్వం చైనం శరణాగతవత్సలమ్, 21
మాం చాస్మై ప్రయతో భూత్వా నిర్యాతయితు మర్హసి.

ఏవం హి తే భవే త్స్వస్తి సంప్రదాయ రఘూత్తమే, 22
అన్యథా త్వం హి కుర్వాణో వధం ప్రాప్స్యసి రావణ.

వర్జయే ద్వజ్ర ముత్సృష్టం వర్జయే దంతకశ్చిరమ్, 23
త్వద్విధం తు న సంక్రుద్ధో లోకనాథ స్సరాఘవః.

రామస్య ధనుషః శబ్దం శ్రోష్యసి త్వం మహాస్వనమ్, 24
శతక్రతువిసృష్టస్య నిర్ఘోష మశనే రివ.

ఇహ శీఘ్రం సుపర్వాణో జ్వలితాస్యా ఇవోరగాః, 25
ఇషవో నిపతిష్య న్తి రామలక్ష్మణలక్షణాః.

రక్షాంసి పరినిఘ్నన్తః పుర్యా మస్యాం సమన్తతః, 26
అసంపాతం కరిష్య న్తి పతంతః కంకవాససః.

రాక్షసేంద్ర మహాసర్పాన్ స రామగరుడో మహాన్, 27
ఉద్ధరిష్యతి వేగేన వైనతేయ ఇవోరగాన్.

అపనేష్యతి మాం భర్తా త్వత్తః శీఘ్ర మరిందమః, 28
అసురేభ్యః శ్రియం దీప్తాం విష్ణు స్త్రిభి రివ క్రమైః.

జనస్థానే హతస్థానే నిహతే రక్షసాం బలే, 29
అశక్తేన త్వయా రక్షః కృత మేత దసాధు వై.

21. శరణాగతులయెడ దయగల రాముని నీవు అనుగ్రహింపజేసికొనుము. ఇంద్రియనిగ్రహము గలవాడవై నన్నాతనికి పంపివేయుట నీకు తగును.

22. శ్రీరామునకు తగురీతిని నన్నర్పించినచో రావణా! నీకు మేలుకలుగును. నీవు మఱియొకవిధముగ చేసినచో తప్పక చావునందెదవు.

23. ఒకప్పుడు ఇంద్రుడు ప్రయోగించిన వజ్రాయుధము నీవంటి వానిని వదలివేయవచ్చును. యముడుకూడ చాలకాలము వదలివేయవచ్చును. లోకనాథుడయిన రాముడు కోపించినచో వదలిపెట్టడు.

24. పెద్దగా చప్పుడుచేయు రాముని ధనుష్టంకారధ్వనిని, దేవేంద్రుడు వదలిన పిడుగుచప్పుడును వలె నీవు వినగలవు.

25. మంచి అలుగులుగలిగి, మండుచున్న ముఖములుగల పాములవలె, రామలక్ష్మణులగుర్తులుగల బాణములు, ఇక్కడకు శీఘ్రముగ వచ్చిపడును.

26. ఈ పట్టణమందంతటను రాబందులుఁ వ్రాలి రాక్షసులను పీకుచు నిరవకాశముగా చేయగలవు.

27. గరుత్మంతుడు పాములనువలె, రాముడను పెద్దగరుడుడు, రాక్షసశ్రేష్ఠులను పెద్దపాములను శీఘ్రముగ ఎత్తికొనిపోవును.

28. విష్ణువు, మూడడుగులతో, వెలుగుచున్న రాక్షసలక్ష్మిని రాక్షసులనుండి తీసికొనిపోయినట్లు, శత్రుసంహారకుడైన నాభర్త నీ నుండి శీఘ్రముగ నన్ను గొనిపోవును.

29. జనస్థానములో స్థానములేకుండ రాక్షససైన్యమును రాముడు చంపివేసినపుడు, ఓ రాక్షసా నీవు అసమర్థుడవై ఈ కూడని పనిచేసితివి.

ఆశ్రమం తు తయోః శూన్యం ప్రవిశ్య నరసింహయోః, 30
గోచరం గతయో ర్భ్రాత్రో రపనీతా త్వయాధమ.

నహి గన్ధ ముపాఘ్రాయ రామలక్ష్మణయో స్త్వయా, 31
శక్యం సందర్శనే స్థాతుం శునా శార్దూలయో రివ.

తస్య తే విగ్రహే తాభ్యాం యుగగ్రహణ మస్థిరమ్, 32
వృత్రస్యే వేన్ద్రబాహుభ్యాం బాహో రేకస్య నిగ్రహః.

క్షిప్రం తవ సనాథో మే రామ స్సౌమిత్రిణా సహ, 33
తోయ మల్ప మివాదిత్యః ప్రాణా నాదాస్యతే శరైః.

గిరిం కుబేరస్య గతో౽థ వాలయం,
సభాంగతో వా వరుణస్యరాజ్ఞః
అసంశయం దాశరథే ర్నమోక్ష్యసే
మహాద్రుమః కాలహతో౽శనే రివ. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణ తృణీకరణం నామ ఏకవింశస్సర్గః

30. నీచుడా ! నరసింహులయిన ఆ సోదరులు బయటికిపోయినపుడు, శూన్యమైన వారి ఆశ్రమమును ప్రవేశించి, నీవు నన్ను తీసికొనివచ్చితివి.

31. రామ లక్ష్మణుల వాసన తగిలినచో, కుక్క పెద్దపులుల దృష్టిలో నిలువ లేనట్టులే వారి చూపుమేరలో నీవు నిలువలేవు.

32. అట్టి నీకు వారిరువురితో విరోధమువచ్చినపుడు, ఇరువురను పట్టుకొనుట, వృత్రాసురుడు ఒక్క బాహువుతో ఇంద్రుని రెండుబాహువులను నిగ్రహించుటవలెనే కల్ల.

33. నా భర్తయైన శ్రీరాముడు లక్ష్మణునితోగూడి, సూర్యుడు స్వల్పమైన నీటినివలె బాణములతో శీఘ్రముగ నీ ప్రాణములు తీసివేయును.

34. కుబేరుని పర్వతమునకు లేక వాని గృహమునకు పోయినను వరుణరాజు సభలోనికి పోయినను, కాలహతమైన మహావృక్షము పిడుగు నుండివలె శ్రీరామునినుండి నీవు తప్పుకొనలేవు. సంశయములేదు.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణ తృణీకరణంనామ ఏకవింశ స్సర్గః.

## ద్వావింశః సర్గః

# మాసద్వయావధికరణము

సీతాయా వచనం శ్రుత్వా పరుషం రాక్షసాధిపః, 1
ప్రత్యువాచ తత స్సీతాం విప్రియం ప్రియదర్శనామ్.

యథాయథా సాన్త్వయితా వశ్యః స్త్రీణాం తథాతథా, 2
యథాయథా ప్రియం వక్తా పరిభూత స్తథాతథా.

సంనియచ్ఛతి మే క్రోధం త్వయి కామ స్సముత్థితః, 3
ద్రవతోఽమార్గ మాసాద్య హయానివ సుసారథిః.

వామః కామో మనుష్యాణాం యస్మిన్ కిల నిబధ్యతే, 4
జనే తస్మిం స్త్వనుక్రోశః స్నేహశ్చ కిల జాయతే.

ఏతస్మా త్కారణా న్నత్వాం ఘాతయామి వరాననే, 5
వధార్హా మవమానార్హాం మిథ్యా ప్రవ్రజితే రతామ్.

పరుషాణీహ వాక్యాని యానియాని బ్రవీషి మామ్, 6
తేషు తేషు వధో యుక్త స్తవ మైథిలి దారుణః.

ఏవ ముక్త్వాతు వైదేహీం రావణో రాక్షసాధిపః, 7
క్రోధసంరంభ సంయుక్తః సీతా ముత్తర మబ్రవీత్.

ద్వౌ మాసౌ రక్షితవ్యౌ మే యోఽవధి స్తే మయాకృతః, 8
తతః శయన మారోహ మమ త్వం వరవర్ణిని.

245

# ద్వావింశః సర్గః

## మాసద్వయావధి కరణము

1. రాక్షసాధిపతియైన రావణుడు వినశక్యముగాని సీతాదేవి పలుకులు వినినతరువాత, ప్రియదర్శనయైన సీతనుగూర్చి పరుషముగ బదులు చెప్పెను.

2. నేను బతిమాలుకొన్నకొలది స్త్రీలకు వశుడనైతిని. ప్రియమును చెప్పినకొలది తిరస్కరింపబడితిని.

3. నీమీద పుట్టిన కామము, నా కోపమును, ప్రక్కదారినిబట్టి పరుగెత్తుచున్న గుఱ్ఱములను తగినసారథివలె అడ్డుకొనుచున్నది.

4. మనుష్యులకు ప్రతికూలమైన కామ మేజనునియందు ఏర్పడునో, వానియెడల దయయూ, ప్రేమయూ పుట్టుచుండును.

5. అందమైన ముఖముకలదానా! ఈ కారణమువలననే, చంపదగిన దానవు, అవమానింపదగినదానవు, పనికిమాలిన సన్యాసమునందు ప్రీతిగల దానవు అగు నిన్ను చంపుటలేదు.

6. జానకీ! నన్నుగూర్చి నీవు పలికెడి వినరాని పలుకులకు, మిక్కిలి దారుణమైన వధ నీకు తగియున్నది.

7. రాక్షసప్రభువయిన రావణుడు జానకితో నిట్లని, క్రోధావేశముతో కూడినవాడై సీతాదేవి కిట్లు బదులుచెప్పెను.

8. నేనుపెట్టిన గడువుచొప్పున రెండుమాసములు నేను నిరీక్షింపవలయును. ఓ రూపవతీ! అప్పటికి నీవు నా పాన్పు నధిష్ఠింపుము.

ద్వాభ్యా మూర్ధ్వంతు మాసాభ్యాం
భర్తారం మా మనిచ్ఛతీమ్, 9
మమ త్వాం ప్రాతరాశార్థ మాలభన్తే మహానసే.

తాం తర్జ్యమానాం సంప్రేక్ష్య రాక్షసేన్ద్రేణ జానకీమ్, 10
దేవగంధర్వకన్యాస్తా విషేదు ర్విపులేక్షణాః.

ఓష్ఠప్రకారై రపరా వక్త్రనేత్రై స్తథాపరాః, 11
సీతా మాశ్వాసయామాసు స్తర్జితాం తేన రక్షసా.

తాభి రాశ్వాసితా సీతా రావణం రాక్షసాధిపమ్, 12
ఉవాచాత్మహితం వాక్యం వృత్తశౌండీర్యగర్వితమ్.

నూనం న తే జనః కశ్చి దస్తి నిశ్శ్రేయసే రతః 13
నివారయతి యో న త్వాం కర్మణోఽస్మా ద్విగర్హితాత్.

మాం హి ధర్మాత్మనః పత్నీం శచీమివ శచీపతేః, 14
త్వ దన్యస్త్రిషు లోకేషు ప్రార్థయే న్మనసాపి కః.

రాక్షసాధమ రామస్య భార్యా మమితతేజసః, 15
ఉక్తవానసి యత్పాపం క్వగత స్తస్య మోక్ష్యసే.

యథా దృప్తశ్చ మాతఙ్గః శశశ్చ సహితో వనే, 16
తథా ద్విరదవ ద్రామో త్వం నీచశశవ త్స్మృతః.

స త్వ మిక్ష్వాకునాథం వై క్షిప న్నపి న లజ్జసే, 17
చక్షుషో ర్విషయం తస్య న తావ దుపగచ్ఛసి.

9. రెండుమాసముల తరువాత నన్ను భర్తనగుటకు ఇచ్ఛయింపకుండిన, నిన్ను నా చలిదిభోజనమునకై వంటశాలలో ఖండించివైచెదరు.

10. రాక్షసరాజు జానకీదేవినట్లు భయపెట్టుటచూచి, విశాలనేత్రలయిన అచటి దేవ గంధర్వకన్యలు దుఃఖించిరి.

11. మఱికొందఱు దేవగంధర్వకన్యలు పెదవుల సంజ్ఞలచేతను, ముఖనేత్ర సంజ్ఞలచేతను రాక్షసునిచే భయపెట్టబడిన సీత నోదార్చిరి.

12. సీత, వారిచే నోదార్చబడి, రాక్షసాధిపతియైన రావణునితో తనకుహితమై పాతివ్రత్య బలగర్వముతోగూడిన వాక్యము నిట్లనెను.

13. ఏ యొక్కఁడు నిన్ను నిందితమైన పనినుండి వారింపకుండుటచే, నీ శ్రేయస్సును కోరుజనుడు నీ వా డెవడును లేడనుట నిశ్చయము.

14. దేవేంద్రుని ధర్మపత్నియైన శచీదేవినివలె, ధర్మాత్ముడైన శ్రీరాముని ధర్మపత్నినైననన్ను, ముల్లోకములందును నీవుగాక మఱియొకడు మనసుచేనైనను కోరువా డెవడుండును ?

15. నీచరాక్షసా ! మహాతేజశ్శాలియగు రామునిభార్యనైన నన్ను గూర్చి పాపపుమాటలాడినావు. నీవెక్కడికిపోయిన ఆతనినుండి తప్పించుకొనగలవు ?

16. ఒకవనములో మదించిన ఏనుగు, చెవులపిల్లి కూడియుండిన, శ్రీరాము డేనుగునకు, నీచుడవయిన నీవు చెవులపిల్లికి సరివత్తురు.

17. నీవింతవఱకు ఆతని కనుచూపులో పడలేదుగావున, ఇక్ష్వాకు వంశ ప్రభువైన రాముని వంచించికూడ సిగ్గుపడుటలేదు.

ఇమే తే నయనే క్రూరే విరూపే కృష్ణపిఙ్గలే, 18
క్షితౌ న పతితే కస్మా న్మా మనార్యనిరీక్షతః.

తస్య ధర్మాత్మనః పత్నీం స్నుషాం దశరథస్యచ, 19
కథం వ్యాహరతో మాం తే న జిహ్వా వ్యవశీర్యతే.

అసందేశాత్తు రామస్య తపస శ్చానుపాలనాత్, 20
న త్వాం కుర్మి దశగ్రీవ భస్మభస్మార్హ తేజసా.

నా పహర్తు మహం శక్యా తస్య రామస్య ధీమతః, 21
విధి స్తవ వధార్థాయ విహితో నాత్ర సంశయః.

శూరేణ ధనదభ్రాత్రా బలైః సముదితేన చ, 22
అపోహ్య రామం కస్మాద్ధి దారచౌర్యం త్వయా కృతం.

సీతాయా వచనం శ్రుత్వా రావణో రాక్షసాధిపః, 23
వివృత్యనయనే క్రూరే జానకీ మన్వవైక్షత.

నీలజీమూతసంకాశో మహాభుజశిరోధరః, 24
సింహసత్త్వగతిః శ్రీమాన్ దీప్తజిహ్వాగ్రలోచనః.

చలాగ్రముకుటప్రాంశు శ్చిత్రమాల్యానులేపనః, 25
రక్తమాల్యాంబరధర స్తప్తాంగదవిభూషణః.

శ్రోణీసూత్రేణ మహతా మేచకేన సుసంవృతః, 26
అమృతోత్పాదనద్ధేన భుజగేనేవ మందరః.

18. నీమడా! క్రూరమై వికృతమై నలుపు పసుపురంగుగల నీ యీ కన్నులు, నన్ను చూచునప్పుడు నేలపైద ఎందుకు పడిపోలేదో ?

19. ధర్మాత్ముడైన ఆ రాముని భార్యను, దశరథునకు కోడలిని అగు నన్నీవిధముగ పలుకుచున్న నీనాలుక యెందులకు ముక్కలగుటలేదో ?

20. రాముని ఆజ్ఞలేకపోవుట వలనను, పాతివ్రత్యమను తపస్సును పాలించుట వలనను, దశకంఠా! భస్మముచేయుటకు తగిన నా తేజస్సుచే నిన్ను భస్మము చేయకుంటిని.

21. బుద్ధిశాలియైన శ్రీరాముని భార్యనైన నేను అపహరించుటకు వీలుపడుదాననుగాను. దైవము నీ చావుకొఱకిట్లు సమకూడినది. దీనిలో సంశయములేదు.

22. శూరుడవు, కుబేరుని సోదరుడవు, బలములతో కూడినవాడవు అగు నీవు, రాముని వంచించి, దారచౌర్యము నెందులకు జేసితివి ?

23. సీతాదేవి పలుకులు విని, రాక్షస రాజయిన రావణుడు, క్రూరమైన కన్నులుత్రిప్పి జానకిని చూచెను.

24, 25. రావణుడు నీలమేఘమును పోలియుండెను పెద్ద భుజములు కంఠముగలిగి యుండెను. సింహమువంటి బలము, నడకగలిగి శోభకలవాడై యుండెను. ప్రకాశించుచున్న నాలుకకొన కన్నులుగలిగి యుండెను. కదలుచున్న అగ్రముగల కిరీటముదాల్చి ఎత్తుగా నుండెను. చిత్రమైన మాలికలు, మైపూతలు గలిగి యుండెను. ఎఱ్ఱని పూలమాలికలు, వస్త్రములు ధరించియుండెను. కరగిపోసిన బంగారపు భుజకీర్తుల నలంకరించుకొని యుండెను.

26. ఆతడు నల్లనైన మొలత్రాడుకట్టుకొని, అమృతమును పుట్టించుటకు సర్పముచుట్టిన మందరపర్వతమువలె నుండెను.

ద్వాభ్యాం సపరిపూర్ణాభ్యాం భుజాభ్యాం రాక్షసేశ్వరః, 27
శుశుభే ఽచలసంకాశః శృంగాభ్యా మివ మందరః.

తరుణాదిత్యవర్ణాభ్యాం కుండలాభ్యాం విభూషితః, 28
రక్తపల్లవపుష్పాభ్యా మశోకాభ్యా మివాచలః.

స కల్పవృక్షప్రతిమో వసన్త ఇవ మూర్తిమాన్, 29
శ్మశానచైత్యప్రతిమో భూషితోఽపి భయంకరః.

అవేక్షమాణో వైదేహీం కోపసంరక్తలోచనః, 30
ఉవాచ రావణః సీతాం భుజఙ్గ ఇవ నిఃశ్వసన్.

అనయేనాభిసంపన్న మర్థహీన మనువ్రతే, 31
నాశయా మ్యహ మద్య త్వాం సూర్యః సంధ్యా మివౌజసా.

ఇత్యుక్త్వా మైథిలీం రాజా రావణః శత్రురావణః, 32
సందిదేశ తతః సర్వా రాక్షసీ ర్ఘోరదర్శనాః.

ఏకాక్షీ మేకకర్ణాం చ కర్ణప్రావరణాం తథా, 33
గోకర్ణీం హస్తికర్ణీం చ లంబకర్ణీ మకర్ణికామ్
హస్తిపా ద్యశ్వపాద్యౌ చ గోపాదీం పాదచూలికామ్, 34
ఏకాక్షీ మేకపాదీం చ పృథుపాదీ మపాదికామ్,

అతిమాత్రశిరోగ్రీవా మతిమాత్రకుచోదరీమ్, 35
అతిమాత్రాస్యనేత్రాం చ దీర్ఘజిహ్వా మజిహ్వికామ్.
అనాసికాం సింహముఖీం గోముఖీం సూకరీముఖీం.

27. రాక్షసరాజు పరిపూర్ణమైన రెండుబాహువులతో, పర్వతమును బోలియుండి, రెండు శిఖరములతో గూడిన మందరపర్వతమువలె ప్రకాశించెను.

28. బాలసూర్యుని రంగుగల రెండుకుండలములు అలంకరించుకొనిన అతడు, ఎఱ్ఱనైన చిగుళ్లు, పుష్పములుగల రెండశోకవృక్షములతో గూడిన పర్వతమువలె ఒప్పెను.

29. కల్పవృక్షమును బోలియుండి, వసన్తునివంటి ఆకారముగలిగి, శ్మశానములోని భవనమును పోలినవాడై అలంకరించుకొనినను, భయంకరుడై యుండెను.

30. రావణుడు కోపముచే ఎఱ్ఱబడినకన్నులు గలవాడై, విదేహరాజ సుతయైన సీతనుచూచుచు, సర్పమువలె రోజుచు, ఆమెతో నిట్లనెను.

31. దుర్నీతిగలవానిని, ధనహీనుని అనుసరించుట వ్రతముగా గల దానా! సూర్యుడు తన తేజస్సుచే, సంధ్యను నశింపజేసినట్లు, నిన్నిప్పుడే నేను నశింపజేసెదను.

32. శత్రుబాధకుడైన రావణరాజు, సీతతోనిట్లని, భయంకరముగ కానిపించెడి రాక్షసస్త్రీల కందఱకు ఆజ్ఞాపించెను.

33, 34, 35. ఆరాక్షస స్త్రీలు ఈవిధముగనుండిరి, ఒక కన్నుగలది, ఒక చెవిగలది, మూసుకుపోయిన చెవిగలది, ఆవుచెవులుగలది, ఏనుగు చెవులు గలది, వ్రేలాడు చెవులుగలది, చెవులులేనిది, ఏనుగుపాదములుగలది, గుఱ్ఱపు పాదములుగలది, ఆవుపాదములుగలది, పిలకలపాదముగలది, ఒకకన్ను, ఒక పాదముగలది, పలుపాదముగలది, పాదములు లేనిది, పెద్దతల, కంఠముగలది, పెద్దకుచములు, పొట్టగలది, పెద్దముఖము కన్నులుగలది, పెద్దనాలుకగలది, నాలుకలేనిది, ముక్కులేనిది, సింహపు ముఖముగలది, ఆవు ముఖముగలది, పందిముట్టె గలదిగా నుండిరి.

యథా మద్వశగా సీతా క్షిప్రం భవతి జానకీ, 36
తథా కురుత రాక్షస్యః సర్వాః క్షిప్రం సమేత్యచ.

ప్రతిలోమానులోమైశ్చ సామదానాదిభేదనైః, 37
ఆవర్జయత వై దేహీం దణ్డస్యోద్యమనేన చ.

ఇతి ప్రతిసమాదిశ్య రాక్షసేన్ద్రః పునఃపునః, 38
కామమన్యుపరీతాత్మా జానకీం పర్యతర్జయత్.

ఉపగమ్య తతః క్షిప్రం రాక్షసీ ధాన్యమాలినీ, 39
పరిష్వజ్య దశగ్రీవ మిదం వచన మబ్రవీత్.

మయా క్రీడ మహారాజ సీతయా కిం తవానయా, 40
వివర్ణయా కృపణయా మానుష్యా రాక్షసేశ్వర!

నూన మస్యా మహారాజ న దివ్యాన్ భోగసత్తమాన్, 41
విదధా త్యమరశ్రేష్ఠ స్తవ బాహుబలార్జితాన్.

అకామాం కామయానస్య శరీర మనుతప్యతే, 42
ఇచ్ఛన్తీం కామయానస్య ప్రీతి ర్భవతి శోభనా.

ఏవ ముక్తస్తు రాక్షస్యా సముత్క్షిప్త స్తతో బలీ, 43
ప్రహసన్ మేఘసంకాశో రాక్షస స్సన్యవర్తత.

ప్రస్థితః స దశగ్రీవః కంపయన్నివ మేదినీమ్, 44
జ్వలద్భాస్కరవర్ణాభం ప్రవివేశ నివేశనమ్.

దేవగంధర్వకన్యాశ్చ నాగకన్యాశ్చ సర్వతః, 45
పరివార్య దశగ్రీవం వివిశు స్తద్గృహోత్తమమ్.

36. 37. జనకసుతయైన సీత ఏవిధముగ చేసిన వెంటనే నాకు స్వాధీనమగునో, ఆవిధముగ రాక్షసస్త్రీలందఱుకలసి శీఘ్రముగ చేయుడు. ప్రతికూలములు, అనుకూలములగు పనులుచేసియో, సామదాన భేదోపాయములతోనో, దండోపాయముతోనో సీతను వంచుడు.

38. రాక్షసరాజీ విధముగ తిరిగితిరిగి రాక్షసస్త్రీల కాజ్ఞాపించి, కామముచే నయిన కోప మలముకొనిన మనస్సుగలవాడై సీతాదేవిని హెచ్చుగ భయపెట్టెను.

39. అంతట ధాన్యమాలిని యను రాక్షసి శీఘ్రముగవచ్చి, రావణుని కౌగిలించుకొని ఇట్లు పలికెను.

40. మహారాజ! నాతో క్రీడింపుము. రాక్షసప్రభూ! వన్నెతరిగి నది, దీనురాలు, మనుష్యస్త్రీ అయిన ఈ సీత నీ కెందులకు ?

41. మహారాజ! దేవోత్తముడు, నీవు బాహుబలముచే సంపాదించిన దివ్యమైన ఉత్తమభోగముల నీమెకీయడనుట నిశ్చయము.

42. తన్ను కోరని దానిని ప్రేమించువాని శరీరము తపించును. తన్ను కోరుదానిని ప్రేమించువానికి మంచి సంతుష్టి కలుగును.

43. ధాన్యమాలిని ఇట్లుపలికి, బలశాలియయిన రావణునిమీదికెత్తెను. ఆ రాక్షసుడు పెద్దగనవ్వుచు మేఘమునుబోలినవాడై అక్కడనుండిమరలెను.

44. రావణుడు భూమిని కదలించుచున్నట్టులు బయలుదేరి, వెలుగు చున్న సూర్యునికాంతివంటి కాంతిగల తన నివాసభవనమును ప్రవేశించెను.

45. దేవకన్యలు, గంధర్వకన్యలు, నాగకన్యలు రావణుని అన్ని వైపుల చుట్టుకొని ఆ గృహములో ప్రవేశించిరి.

సమైథిలీం ధర్మపరా మవస్థితాం, 46
ప్రవేపమానాం పరిభర్త్స్య రావణః,
విహాయ సీతాం మదనేన మోహితః
స్వమేవ వేశ్మ ప్రవివేశ భాస్వరమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
మాసద్వయావధి కరణం నామ ద్వావింశస్సర్గః

---

## త్ర యో విం శః స ర్గః

# రా క్ష సీ ప్ర రో చ న మ్

ఇత్యుక్త్వా మైథిలీం రాజా రావణః శత్రురావణః, 1
సందిశ్య చ తతః సర్వా రాక్షసీ ర్నిర్జగామహ.

నిష్క్రాన్తే రాక్షసేన్ద్రేతు పున రన్తఃపురం గతే, 2
రాక్షస్యో భీమరూపా స్తాః సీతాం సమభిదుద్రువుః.

తతః సీతా ముపాగమ్య రాక్షస్యః క్రోధమూర్ఛితాః, 3
పరం పరుషయా వాచా వైదేహీ మిద మబ్రువన్.

పౌలస్త్యస్య వరిష్ఠస్య రావణస్య మహాత్మనః, 4
దశగ్రీవస్య భార్యాత్వం సీతేన బహుమన్యసే.

46. ధర్మాసక్తిగలదై, వణకిపోవుచున్న జానకిని, రావణుడు భయపెట్టి, ఆ సీతాదేవిని వదలి, మన్మథవికారముచే మోహితుడై, ప్రకాశించుచున్న తనయింటనే ప్రవేశించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే, ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
మాసద్వయావధి కరణం నామ ద్వావింశః సర్గః

---

# త్రయోవింశః సర్గః

# రాక్షసీప్రరోచనమ్

1. అంతట శత్రుఘాతుకుడు రాజుఅయిన రావణుడు, సీతతో ఇట్లని, రాక్షసస్త్రీలందఱను ఆజ్ఞాపించి, వెడలిపోయెను.

2. రాక్షసరాజు బయలుదేఱి, తిరిగి అంతఃపురమును జేరగా, ఇచట భయంకరరూపములుగల ఆరాక్షసస్త్రీలు సీతదగ్గఱకు పరుగెత్తిరి.

3. తరువాత రాక్షసస్త్రీలు, సీతదగ్గరకువచ్చి, కోపముతో ఒడలు తెలియనివారై, మిక్కిలి వెగటయినమాటలతో జానకి నిట్లనిరి.

4. సీతా! నీవు, పులస్త్యవంశమందు పుట్టినవాడు, ఉత్తముడు, మహాత్ముడు, పదికంఠములుగలవాడు అగురావణునకు భార్యవగుటను మెచ్చుకొనుటలేదు.

తత స్త్వేకజటానామ రాక్షసీ వాక్య మబ్రవీత్, 5
ఆమన్త్ర్య క్రోధతామ్రాక్షీ సీతాం కరతలోదరీమ్.

ప్రజాపతీనాం షణ్ణాంతు చతుర్థోయః ప్రజాపతిః, 6
మానసో బ్రహ్మణః పుత్రః పులస్త్యఇతివిశ్రుతః.

పులస్త్యస్యతు తేజస్వీ మహర్షి ర్మానసః సుతః, 7
నామ్నా స విశ్రవానామ ప్రజాపతిసమప్రభః.

తస్య పుత్రో విశాలాక్షి రావణః శత్రురావణః, 8
తస్య త్వం రాక్షసేంద్రస్య భార్యా భవితు మర్హసి.

మయోక్తం చారు సర్వాఙ్గి వాక్యం కిం నానుమన్యసే,

తతో హరిజటానామ రాక్షసీ వాక్య మబ్రవీత్, 9
వివర్త్యనయనే కోపా న్మార్జారసదృశేక్షణా.

యేన దేవా స్త్రయస్త్రింశ ద్దేవరాజశ్చ నిర్జితాః, 10
తస్య త్వం రాక్షసేన్ద్రస్య భార్యా భవితు మర్హసి.

తతస్తు ప్రఘసానామ రాక్షసీ క్రోధమూర్ఛితా, 11
భర్త్సయన్తీ తదా ఘోర మిదం వచన మబ్రవీత్.

వీర్యోత్సిక్తస్య శూరస్య సంగ్రామే ష్వనివర్తినః, 12
బలినో వీర్యయుక్తస్య భార్యాత్వం కిం నలిప్ససే.

ప్రియాం బహుమతాం భార్యాం త్యక్త్వా రాజా మహాబలః, 13
సర్వాసాం చ మహాభాగాం త్వా ముపైష్యతి రావణః.

5. తరువాత ఏకజట అను రాక్షసి, కోపముతో కన్నులెఱ్ఱచేసి, కేకలెట్టి, పిడికిలిలో ఇముడునడుముగల సీతతో నిట్లు పలికెను.

6, 7, 8. ప్రజాపతు లారుగురిలో నాలుగవ ప్రజాపతి, బ్రహ్మ మానసపుత్రుడు పులస్త్యుడని ప్రసిద్ధికెక్కినవాడు. పులస్త్యునకు మానస పుత్రుడు తేజశ్శాలి, మహర్షిఅగువాడు విశ్రవస్సు. అతడు ప్రజాపతితో సమానమైన కాంతిగలవాడు. ఓ విశాలాక్షీ! ఆ విశ్రవస్సుపుత్రుడు శత్రు ఘాతుకుడైన రావణుడు. రాక్షసరాజయిన ఆతనికి నీవు భార్యవు కాదగి యున్నావు?

అందమైన అన్ని అవయవములు కలదానా! నా మాట నెందుల కంగీకరింపవు?

9. పిమ్మట హరిజటయను రాక్షసి, కోపముచే కన్నులుత్రిప్పి, పిల్లి వంటి కన్నులుకలదై యీ మాట పలికినది.

10. ఎవడు ముప్పదిముగ్గురు దేవతలను దేవేంద్రుని జయించెనో, అట్టి రాక్షసరాజునకు నీవు భార్యవు కాదగియున్నావు.

11. పిమ్మట ప్రఘసఅను రాక్షసి కోపముచే ఒడలెఱుగనిదై భయ పెట్టుచు, అపుడీఘోరమైన మాటపలికెను.

12. పరాక్రమగర్వితుడు, శూరుడు, యుద్ధములలో వెనుకకు మరలనివాడు, బలశాలి, పరాక్రమముగలవాడుఅగువానికి భార్యవగుటను నీవు కోరుకొనవు.

13. మహాబలశాలియైన రావణరాజు ప్రియురాలు మిక్కిలి ఇష్ట మైనది అగు భార్యనువదలి, అందరకంటె మహానుభావురాలైన నిన్నును పొందును.

సమృద్ధం స్త్రీసహస్రేణ నానారత్నోపశోభితమ్, 14
అన్తఃపురం సముత్సృజ్య త్వాం ముపైష్యతి రావణః.

అన్యాతు వికటానామ రాక్షసీ వాక్య మబ్రవీత్. 15

అసకృ ద్దేవతాయుద్ధే నాగగన్ధర్వరాక్షసాః, 16
నిర్జితాః సమరే యేన స తే పార్శ్వ ముపాగతః.

తస్య సర్వసమృద్ధస్య రావణస్య మహాత్మనః, 17
కి మద్య రాక్షసేన్ద్రస్య భార్యాత్వం నేచ్ఛసేఽధమే.

తత స్తు దుర్ముఖినామ రాక్షసీ వాక్య మబ్రవీత్.

యస్య సూర్యో న తపతి భీతో యస్య న మారుతః, 18
న వాతిచాసితాపాఙ్గి కిం త్వం తస్య న తిష్ఠసి.

పుష్పవృష్టిం చ తరవో ముముచు ర్యస్య వై భయాత్, 19
శైలాశ్చ సుభ్రూః పానీయం జలదాశ్చ యదేచ్ఛతి.

తస్య నైరృతరాజస్య రాజరాజస్య భామిని, 20
కిం త్వం నకురుషే బుద్ధిం భార్యార్థే రావణస్యహి.

సాధు తే తత్త్వతో దేవి కథితం సాధు భామిని, 21
గృహాణ సుస్మితే వాక్యం అన్యథా నభవిష్యసి.

ఇతి శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే రాక్షసీ
ప్రరోచనంనామ త్రయోవింశః సర్గః.

14. వేలకొలది స్త్రీలతోనిండి, వివిధరత్నశోభితమయిన అంతః పురమును రావణుడు వదలివేసి, నిన్ను పొందును.

15. వికటయను మఱియొకరాక్షసి ఈ మాట అనెను.

16. ఎవడు యుద్ధములో దేవతలను పలుమాఱులు జయించెనో, ఎవడు యుద్ధములో నాగులను, గంధర్వులను, రాక్షసులను జయించెనో, ఆతడు నీ ప్రక్కకుజేరినాడు.

17. ఓసీ! నీచురాలా! సర్వసమృద్ధిగలవాడు, మహాత్ముడు, రాక్షస రాజుఅగు ఆ రావణునకు భార్యవగుటను నీ విపుడెందులకు కోరుకొనవు ?

ఆ తరువాత దుర్ముఖియను రాక్షసి ఈ వాక్యముపలికెను.

18. ఎవనికి భయపడి సూర్యుడు ఎండకాయడో, ఎవనికి భయపడి గాలివీచదో, ఆతనిదానవై నీ వెందులకుండవు ?

19, 20. ఎవనిభయమువలన వృక్షములు పూలు వర్షించినవో, ఎవడు కోరినపుడు పర్వతములు, మేఘములు, త్రాగుటకు నీరు నిచ్చునో, అట్టి రాక్షసరాజు, రాజులకు రాజు అగు రావణునికి భార్యవగుటకు నీవేల బుద్ధిపెట్టవు ?

21. ఓ దేవీ! నీకు యథార్థముగ మంచి మాట చక్కగా చెప్పితిని. చక్కని చిఱునవ్వుకలదానా! నా మాట మన్నింపుము లేకున్న నీవుండవు.

ఇతి శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాంసంహితాయాం సుందరకాండే రాక్షసీ
ప్రరోచనంనామ త్రయోవింశః సర్గః.

## చతుర్వింశః సర్గః

# రాక్షసీభర్త్సనమ్

తత స్సీతాం సమస్తా స్తా రాక్షస్యో వికృతాననాః, 1
పరుషం పరుషానార్య ఊచు స్తాం వాక్య మబ్రవీత్.

కిం త్వ మన్తఃపురే సీతే సర్వభూతమనోహరే, 2
మహార్హశయనోపేతే న వాస మనుమన్యసే.

మానుషీ మానుషస్యైవ భార్యాత్వం బహుమన్యసే, 3
ప్రత్యాహర మనో రామా న్న త్వం జాతు భవిష్యసి.

త్రైలోక్యవసుభోక్తారం రావణం రాక్షసేశ్వరమ్, 4
భర్తార ముపసంగమ్య విహరస్వ యథాసుఖమ్.

మానుషీ మానుషం తంతు రామ మిచ్ఛసి శోభనే, 5
రాజాద్భ్రష్ట మసిద్ధార్థం విక్లబం త్వ మనిందితే.

రాక్షసీనాం వచః శ్రుత్వా సీతా పద్మనిభేక్షణా, 6
నేత్రాభ్యా మశ్రుపూర్ణాభ్యా మిదం వచన మబ్రవీత్.

య దిదం లోకవిద్విష్ట ముదాహరథసంగతాః, 7
నైత న్మనసివాక్యం మే కిల్బిషం ప్రతిభాతి వః.

న మానుషీరాక్షసస్య భార్యా భవితు మర్హతి, 8
కామం ఖాదత మాం సర్వా నకరిష్యామి వోవచః.

## చతుర్వింశః సర్గః

# రాక్షసీభర్త్సనమ్

1. తరువాత వికృతమైన ముఖములు గలిగి కఠినమైన రాక్షస స్త్రీలు అందఱు సీతతో వినశక్యముగాని వాక్యములు పలికిరి.

2. సీతా! సర్వప్రాణి మనోహరమై, మిక్కిలి విలువగల పఱుపులు గల అన్తఃపురములో నివాసమును నీవేల ఆమోదింపవు?

3. మనుష్య స్త్రీవయి, మనుష్యునకే నీవు భార్యవగుటను మెచ్చుకొను చుంటివి. రామునినుండి మనస్సును మరలించుకొనుము. వానికి నీ వెన్నడును కాజాలవు.

4. మూడులోకముల సంపదననుభవించు రాక్షసప్రభువైన రావణుని భర్తగాపొంది స్వేచ్ఛగా విహరింపుము.

5. మంగళస్వరూపిణివి, ఏవిషయమున నిందింపబడనిదానవు అగునీవు మనుష్యస్త్రీవి గనుక, రాజ్యభ్రష్టుడై, చేతకానివాడై పిరికివాడైన రాముని, మనుష్యుడగుటచే కోరుచున్నావు.

6. రాక్షస స్త్రీల వాక్యములను విని పద్మములవంటి కన్నులుగల సీత కన్నీరుతోనిండిన నేత్రములతో ఇట్లు పలికెను.

7. మీరందఱు కలసి లోకములన్నియు అసహ్యించుకొన్నట్లు చెప్పినమాట పాపపు పనిచేయుటకు నామనసులో నిలుచుటలేదు.

8. మనుష్య స్త్రీ రాక్షసునకు భార్యకాజాలదు. మీరందఱు కలిసి నన్ను తినివేయుడు. మీరు చెప్పినట్లు చేయను.

దీనోవా రాజ్యహీనోవా యో మే భర్తా సమే గురుః, 9
తం నిత్య మనురక్తాస్మి యథా సూర్యం సువర్చలా.

యథాశచీ మహాభాగా శక్రం సమనుతిష్ఠతి, 10
అరున్ధతీ వసిష్ఠంచ రోహిణీ శశినం యథా.

లోపాముద్రా యథాగస్త్యం సుకన్యాచ్యవనం యథా, 11
సావిత్రీ సత్యవన్తం చ కపిలం శ్రీమతీయథా.

సౌదాసం మదయన్తీవ కేశినీ సగరం యథా, 12
నైషధం దమయన్తీవ భైమీ పతి మనువ్రతా.
తథాహ మిక్ష్వాకువరం రామం పతి మనువ్రతా.

సీతాయా వచనం శ్రుత్వా రాక్షస్యః క్రోధమూర్ఛితాః, 13
భర్త్సయన్తి స్మ పరుషై ర్వాక్యై రావణచోదితాః.

అవలీన స్సనిర్వాక్యో హనుమా న్శింశపాద్రుమే, 14
సీతాం సంతర్జయన్తీ స్తా రాక్షసీ రశృణోత్కపిః,

తా మభిక్రమ్య సంక్రుద్ధా వేపమానాం సమంతతః, 15
భృశం సంలిలిహు ర్దీప్తాన్ ప్రలంబాన్ దశనచ్ఛదాన్.

ఊచుశ్చ పరమక్రుద్ధాః ప్రగృహ్యాశుపరశ్వధాన్. 16
నేయ మర్హతి భర్తారం రావణం రాక్షసాధిపమ్.

సంభర్త్స్యమానా భీమాభి రాక్షసీభి ర్వరాననా, 17
సా బాష్ప మపమార్జన్తీ శింశపాం తా ముపాగమత్.

9. దీనుడు కానీ, రాజ్యములేనివాడుకానీ, నాభర్త యెవడో ఆతడే నాకుగురువు. సువర్చల సూర్యునివలె, నే నెల్లప్పుడు వానినే ప్రేమించెదను.

10, 11, 12. మహానుభావురాలైన శచీదేవి యింద్రు నెట్టులు అనుసరించియుండినదో, అరుంధతీదేవి వసిష్ఠుని, రోహిణి చంద్రుని, లోపాముద్ర అగస్త్యుని, సుకన్య చ్యవనమహర్షిని, సావిత్రి సత్యవంతుని, శ్రీమతి కపిలుని, మదయన్తి సౌదాసుని, కేశిని సగరచక్రవర్తిని, భీమసుతయైన దమయన్తి నలమహారాజును, పతిననుసరించుటయే వ్రతముగా మెలగినట్లు, నేను ఇక్ష్వాకు వంశమునకు శ్రేష్ఠుడైన రాముని భర్తనుగా అనుసరించుట వ్రతముగాగల దాననై యున్నదానను.

13. సీతమాటవిని రాక్షసస్త్రీలు కోపముచే ఒడలు తెలియనివారై రావణునిచే ప్రేరేపింపబడినవారై, పరుషమైన వాక్యములచే భయపెట్టిరి.

14. హనుమంతుడు శింశపావృక్షమునందు మాటలేకుండ అణగినవాడై రాక్షసస్త్రీలు సీతాదేవిని భయపెట్టుచుండుటను వినెను.

15, 16. వణకుచున్న సీతను కోపముగల ఆస్త్రీలు, అంతటను చుట్టుముట్టి, వెలుగుచు వ్రేలాడుచున్న పెదవులను మాటిమాటికి చప్పరించిరి. వెంటనే గండ్రగొడ్డళ్లనెత్తి మిక్కిలి కోపముగలవారై యిట్లనిరి.

రాక్షసప్రభువైన రావణుని భర్తగా పొందుటకీమె తగదు.

17. మంచిముఖముగల సీత భయంకరమైన రాక్షసస్త్రీలచే భయపెట్టబడుచు, కన్నీటిని తుడుచుకొనుచు, ఆ శింశపావృక్షమును చేరెను.

తత స్తాం శింశపాం సీతా రాక్షసీభి స్సమావృతా, 18
అభిగమ్య విశాలాక్షీ తస్థా శోకపరిప్లుతా.

తాం కృశాం దీనవదనాం మలినామ్బరధారిణీమ్, 19
భర్త్సయాం చక్రిరే సీతాం రాక్షస్య స్తాం సమన్తతః.

తత స్తాం వినతానామ రాక్షసీ భీమదర్శనా, 20
అబ్రవీ త్కుపితాకారా కరాలా నిర్ణతోదరీ.

సీతే పర్యాప్త మేతావ ద్భర్తుః స్నేహోనిదర్శితః, 21
సర్వత్రాతికృతం భద్రే వ్యసనా యోపకల్పతే.

పరితుష్టాస్మి భద్రం తే మానుష స్తే కృతోవిధిః, 22
మమాపితు వచః పథ్యం బ్రువంత్యాః కురు మైథిలి.

రావణం భజ భర్తారం భర్తారం సర్వరక్షసామ్, 23
విక్రాన్తం రూపవన్తంచ సురేశ మివ వాసవమ్.

దక్షిణం త్యాగశీలంచ సర్వస్య ప్రియదర్శనమ్, 24
మానుషం కృపణం రామం త్యక్త్వా రావణ మాశ్రయ.

దివ్యాఙ్గరాగా వైదేహి దివ్యాభరణభూషితా, 25
అద్యప్రభృతి సర్వేషాం లోకానా మీశ్వరీ భవ.

అగ్నేః స్వాహా యథా దేవీ శచీవేన్ద్రస్య శోభనే, 26
కిం తే రామేణ వైదేహి కృపణేన గతాయుషా.

18. తరువాత సీత రాక్షసస్త్రీలచే చుట్టుకొనబడినదై శింశపావృక్షమునుజేరి దుఃఖములో మునిగినదై యుండెను.

19. కృశించినది, దీనమైన ముఖముగలది, మలినమైన వస్త్రముగలది అగు సీతను రాక్షస్త్రీలు అంతటను భయపెట్టిరి.

20. పిమ్మట భయంకరముగ కనబడు వినత అను రాక్షసి కోపపు ఆకారముదాల్చి పెద్దపొట్ట, శరీరముగలదై యిటనెను.

21. సీతా! యింతవరకు చాలును. భర్తమీద ప్రేమ బాగుగా చూపించితివి. మంచిదానా! ప్రతిచోట అతిగాచేసినది కష్టమును కలిగించును.

22. నీవు మనుష్యులుచేయదగినపని చేసినావు. చాల సంతోషించితిని. నీకు మంగళమగుగాక. సీతా! హితవును బోధించు నా మాటనుకూడ చేయుము.

23. రాక్షసులందరకు భర్తయైన రావణుని నీవు భర్తనుగాపొందుము. అతడు దేవేంద్రునివలె పరాక్రమముగలవాడు, రూపముగలవాడు.

24. సమర్థుడు, త్యాగస్వభావము గలవాడు, అందఱకు ప్రియముగా కనబడువాడును, దీనుడైన మనుష్యుడగు రాముని విడిచిపెట్టి రావణునాశ్రయింపుము.

25. జానకీ! నీవు దివ్యమైన మైపూతలు పూచుకొని, దివ్యమైన అలంకారము లలంకరించుకొని, ఇది మొదలు సకల లోకములకు రాణివగుము.

26. అగ్నికి స్వాహాదేవివలెను, దేవేంద్రునకు శచివలెను, నీ వుండుము. సీతా! దీనుడు ఆయువుచెల్లినవాడు అగు రామునితో నీకేమి పని?

ఏత దుక్తంచ మే వాక్యం యది త్వం న కరిష్యసి, 27
అస్మిన్ ముహూర్తే సర్వా స్త్వాం భక్షయిష్యామహే వయమ్.

అన్యాతు వికటానామ లంబమానపయోధరా, 28
అబ్రవీ త్కుపితా సీతాం ముష్టి ముద్యమ్య గర్జతీ.

బహూ న్యప్రియరూపాణి వచనాని సుదుర్మతే, 29
అనుక్రోశా న్మృదుత్వాచ్చ సోఢాని తవ మైథిలి.

న చ నః కురుషే వాక్యం హితం కాలపురస్సరమ్. 30

ఆనీతాసి సముద్రస్య పార మన్యై ర్దురాసదమ్, 31
రావణా న్తః పురం ఘోరం ప్రవిష్టా చాసి మైథిలి.

రావణా న్తఃపురే రుద్ధా మస్మాభి స్తు సురక్షితామ్, 32
న త్వాం శక్తః పరిత్రాతు మపి సాక్షా త్పురందరః.

కురుష్వ హితవాదిన్యా వచనం మమ మైథిలి, 33
అల మశ్రుప్రపాతేన త్యజ శోక మనర్థకమ్.

భజ ప్రీతిం ప్రహర్షంచ త్యజై తాం నిత్యదైన్యతామ్, 34
సీతే రాక్షసరాజేన సహ క్రీడ యథాసుఖమ్.

జానామిహి యథా భీరు స్త్రీణాం యౌవన మధ్రువమ్, 35
యావ న్న తే వ్యతిక్రామే త్తావ త్సుఖ మవాప్నుహి.

ఉద్యానానిచ రమ్యాణి పర్వతోపవనానిచ, 36
సహ రాక్షసరాజేన చరత్వం మదిరేక్షణే.

27. నేను చెప్పినమాట నీవు చేయకపోయినచో, ఈ క్షణమునందే మేమందరము నిన్ను తిని వేసెదము.

28. వ్రేలాడు స్తనములుగల వికట అను మఱియొక రాక్షసి కోపించినదై, పిడికిలియెత్తి, గర్జించుచు సీతతో ఇట్లనెను.

29. ఓసీ ! మిక్కిలి దుష్టబుద్ధిగలదానా ! నీవాడిన అనేకమైన చెడుమాటలు దయతోను, మార్దవ స్వభావమగుటచేతను సహింపబడినవి.

30. హితము కాలానుగుణము అయిన మేము పలికిన పలుకును నీవు చేయవు.

31. జానకీ ! నీవు ఇతరులకు చేరరాని సముద్రపుటీవలి యొడ్డునకు తీసికొని రాబడితివి. ఘోరమయిన రావణుని అంతఃపురమును ప్రవేశించితివి కూడ.

32. రావణుని అంతఃపురములో నిరోధింపబడి మేము జాగ్రత్తగ కాచుచున్న నిన్ను, సాక్షాత్తు దేవేంద్రుడైనను రక్షింపజాలడు.

33. జానకీ! నీకు హితమును చెప్పుచున్న నామాట చేయుము. కన్నీరు విడువకుము. వ్యర్థమైన శోకమును వదలిపెట్టుము.

34. క్షేమను హెచ్చుసంతోషమును ఆశ్రయింపుము. ఈ నిత్య దైన్యమును వదలిపెట్టుము. సీతా ! రాక్షసరాజుతో స్వేచ్ఛగా క్రీడింపుము.

35. భయస్వభావముగలదానా ! స్త్రీలకు యౌవనము అస్థిరమని నేనెఱుగుదును. అందువలన నీయౌవనము గడచిపోవుటకుముందే సుఖమును పొందుము.

36. మదపుకన్నులుగలదానా ! రాక్షసరాజుతోగూడి, అందమైన ఉద్యానవనములు, పర్వత సమీపమందలి వనములు తిరుగుము.

స్త్రీసహస్రాణి తే సప్త వశే స్థాస్యన్తి సున్దరి, 37
రావణం భజ భర్తారం భర్తారం సర్వరక్షసామ్.

ఉత్పాట్య వా తే హృదయం భక్షయిష్యామి మైథిలి, 38
న చ మే వ్యావృతం వాక్యం న యథావ త్కరిష్యసి.

తత శ్చణ్డోదరీనామ రాక్షసీ క్రోధమూర్ఛితా, 39
భ్రామయన్తీ మహచ్ఛూల మిదం వచన మబ్రవీత్.

ఇమాం హరిణలోలాక్షీం త్రాసోత్కమ్పిపయోధరామ్, 40
రావణేన హృతాం దృష్ట్వా దౌహృదో మే, మహా నభూత్.

యకృ త్ప్లీహ మథోత్పీడం హృదయం చ సబన్ధనమ్, 41
ఆన్త్రాణ్యపి తథాశీర్షం ఖాదేయ మితి మే మతిః.

తతస్తు ప్రఘసానామ రాక్షసీ వాక్య మబ్రవీత్, 42
కంఠ మస్యా నృశంసాయా పీడయామ కి మాస్యతే.

నివేద్యతాం తతో రాజ్ఞే మానుషీ సా మృతేతిహ, 43
నాత్ర కశ్చన సందేహః ఖాదతేతి స వక్ష్యతి.

తత స్త్వజాముఖీనామ రాక్షసీ వాక్య మబ్రవీత్, 44
విశస్యేమాం తతః సర్వాః సమాన్కురుత పిండకాన్,

విభజామ తతః సర్వా వివాదో మే నరోచతే, 45
పేయ మానీయతాం క్షిప్రం లేహ్య ముచ్చావచం బహు.

తతః శూర్పణఖానామ రాక్షసీ వాక్య మబ్రవీత్, 46
అజాముఖ్యా యదుక్తంహి తదేవ మమ రోచతే.

37. ఓ సుందరీ! రాక్షసులందఱకు ప్రభువయిన రావణుని భర్తగా పొందుము. ఏడువేల రాక్షసస్త్రీలు నీ వశమందుందురు.

38. నేను చెప్పినమాట చెప్పినట్లు చేయకపోయినచో, సీతా! నీ హృదయమును, గుండెను పెల్లగించి మేము తినివేయుదుము.

39. తరువాత చండోదరియను రాక్షసి కోపముచే ఒడలుతెలియనిదై పెద్దశూలమును త్రిప్పుచు ఈ విధముగా మాటాడెను.

40. లేడివలె బెదరుచూపులుగలిగి, భయముచే హెచ్చుగా వణకు కుచములుగల యీమెను, రావణుడు అపహరించి తెచ్చినప్పటినుండియు నాకు పెద్దకోరిక కలిగెను.

41. యకృత్తు ప్లీహము (కడుపులో కుడియెడమలనుండెడి మాంసపు ముద్దలు) దానిమీదనున్న మాంసపుముద్ద, హృదయమును, దానిని నిలుపు మాంసమును, ప్రేగులు శిరస్సు తినవలెనని నాకు మనసయినది.

42. పిమ్మట ప్రఘసయను రాక్షసి ఈమాట అనెను. ఈ దుర్మార్గు రాలి గొంతుక పిసికెదము. ఎందులకు ఊరకొనుట ?

43. తరువాత రాజున 'కామనుష్యస్త్రీ చనిపోయినదట' యని తెలి పెదము. ఆతడు మీరు తినివేయుడని చెప్పును. సందేహములేదు.

44, 45. ఆ తరువాత అజాముఖియను రాక్షసి యీమాటననెను. ఈమెను చంపినపిమ్మట, అందఱు సమానమయిన ముద్దలుచేసికొని ఆ తరు వాత సమానముగ పంచుకొందము. దెబ్బలాడుట నాకిష్టముకాదు. తొంద రగా త్రాగుటకు కల్లును, హెచ్చుగా నంజుకొనుటకును తీసికొనిరండు.

46. తరువాత శూర్పణఖయను రాక్షసి యీమాటపలికెను. అజాముఖి చెప్పినమాటయే నాకు బాగున్నది.

సురా చానీయతాం క్షిప్రం సర్వశోకవినాశినీ, 47
మానుషం మాంస మాస్వాద్య నృత్యామోథ నికుమ్భిలామ్.

ఏవం సంభర్త్స్యమానా సా సీతా సురసుతోపమా, 48
రాక్షసీభిః సుఘోరాభి ర్ధైర్య ముత్సృజ్య రోదితి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే రాక్షసీ
నిర్భర్త్సనం నామ చతుర్వింశః సర్గః

---

## పఞ్చవింశః సర్గః

# సీతానిర్వేదః

తథా తాసాం వదన్తీనాం పరుషం దారుణం బహు, 1
రాక్షసీనా మసౌమ్యానాం రురోద జనకాత్మజా.

ఏక ముక్త్వాతు వైదేహీ రాక్షసీభి ర్మనస్వినీ, 2
ఉవాచ పరమత్రస్తా బాష్పగద్గదయా గిరా.

న మానుషీరాక్షసస్య భార్యా భవితు మర్హతి, 3
కామం ఖాదత మాం సర్వా నకరిష్యామి వో వచః.

సా రాక్షసీమధ్యగతా సీతా సురసుతోపమా, 4
నశర్మ లేభే దుఃఖార్తా రావణేన చ తర్జితా.

47. సమస్తదుఃఖములను పోగొట్టు కల్లును తొందరగా తీసికొనిరండు. మనుష్యమాంసమును తిని నికుంభిలనుగూర్చి నాట్యముచేయుదము.

48. దేవకన్యనుబోలిన సీత మిక్కిలిభయంకరులైన రాక్షస స్త్రీలచే ఈ విధముగ బెదరకొట్టబడుచు, ధైర్యమును వదలి ఏడ్చుచుండెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే రాక్షసీ
నిర్భర్త్సనం నామ చతుర్వింశః సర్గః.

---

## పఞ్చవింశః సర్గః
## సీతానిర్వేదః

1. సౌమ్యతలేని రాక్షసస్త్రీలు ఆ విధముగ పరుషముగను భయంకరముగను చాల మాటలు పలుకుచుండగ, విని జానకీదేవి ఏడ్చెను.

2. అభిమానవతియైన జానకి, రాక్షస్త్రీలు ఇట్లు పలుకగా, మిక్కిలి భయపడి, కన్నీటిచే బొంగురుపోయిన మాటతో ఇట్లనెను.

3. మనుష్యస్త్రీ రాక్షసునకు భార్యకాజాలదు. మీరందఱుకలిసి, నన్ను మీయిష్టమువచ్చినట్లు తినివేయుడు. మీమాట నేను చేయను.

4. దేవకన్యతో సాటియైన సీత రాక్షసస్త్రీల మధ్యలోనుండి, రావణుని చేతను భయపెట్టబడి, దుఃఖపీడితయై సుఖమును పొందలేదు.

వేపతేస్మాధికం సీతా విశన్తీవాఙ్గ మాత్మనః, 5
వనే యూథపరిభ్రష్టా మృగీ కోకై రివార్దితా.

సా త్వశోకస్య విపులాం శాఖా మాలంబ్య పుష్పితామ్, 6
చింతయామాస శోకేన భర్తారం భగ్నమానసా.

సా స్నాపయంతీ విపులౌ స్తనౌ నేత్రజలస్రవైః, 7
చిన్తయన్తీ నశోకస్య తదా న్త మవగచ్ఛతి.

సా వేపమానా పతితా ప్రవాతే కదళీ యథా, 8
రాక్షసీనాం భయత్రస్తా వివర్ణవదనాభవత్.

తస్యాః సా దీర్ఘవిపులా వేపన్త్యా సీతయా తదా, 9
దదృశే కంపినీ వేణీ వ్యాళీవ పరిసర్పతీ.

సా నిఃశ్వసన్తీ దుఃఖార్తా శోకోపహతచేతనా, 10
ఆర్తా వ్యసృజ దశ్రూణి మైథిలీ విలలాపహ.

హా రామేతిచ దుఃఖార్తా హా పున ర్లక్ష్మణేతిచ, 11
హా శ్వశ్రు మమ కౌసల్యే హా సుమిత్రేతి భామినీ.

లోకప్రవాదః సత్యోఽయం పండితైః సముదాహృతః, 12
అకాలే దుర్లభో మృత్యుః స్త్రియావా పురుషస్యవా.

యత్రాహ మేవం క్రూరాభీ రాక్షసీభి రిహార్దితా 13
జీవామి హీనా రామేణ ముహూర్తమపి దుఃఖితా.

5. సీత తనశరీరము లోనికి చొచ్చుకుపోవుచున్నట్లుండి, అడవిలో గుంపునుండి చెదరి, తోడేళ్లు పీడించుచున్న ఆడులేడివలె మిక్కిలి వణకు చుండెను.

6. ఆమె పుష్పించిన పెద్ద అశోకవృక్షపు కొమ్మను పట్టుకొని, చెదరిన చిత్తముగలదై!, దుఃఖముతో భర్తనుగూర్చి ఆలోచించెను.

7. ఆమె కన్నీటిప్రవాహములచే పెద్దవైన స్తనములను స్నానము చేయించుచు, ఆలోచించుచుండగా దుఃఖమునకు అంతమును తెలిసికొనలేక పోవుచుండెను.

8. ఆమె పెద్దగాలిలో అరటిచెట్టువలె వణకిపోవుచు పడిపోయి రాక్షసస్త్రీలు పెట్టిన భయముచే భీతిచెంది, దుఃఖమలముకొనిన ముఖముకల దాయెను.

9. పొడుగై విస్తారమయియున్న వణకిపోవుచున్న సీతాదేవిజడ, కదలాడుచున్న ఆడుపామువలె కనిపించెను.

10. సీత దుఃఖముచే పీడింపబడి, నిట్టూర్చుచు, శోకముచే చైతన్య మును గోలుపోయి, ఆర్తురాలై కన్నీరు వదలుచు విలపించెను.

11. ఆమె దుఃఖముచే పీడితయై ఓ రామా ! అని, లక్ష్మణా ! అని నా అత్తా కౌసల్యా ! అని, ఓ సుమిత్రా ! అనియు విలపించెను.

12. పండితులు చక్కగా తెలుపు ఈ లోక ప్రవాదము సత్యము. స్త్రీకిగాని, పురుషునకుగాని కాలము రానిదే చావురాదు.

13. దీనికి నేనీ విధముగ క్రూరస్వభావలైన రాక్షస స్త్రీలచే ఇక్కడ పీడింపబడుచు, దుఃఖించుచు, రాముడు లేకుండ క్షణకాలమైనను జీవించుచుండుటయే నిదర్శనము.

ఏషాల్పపుణ్యా కృపణా వినశిష్యా మ్యనాథవత్, 14
సముద్రమధ్యే నౌః పూర్ణా వాయువేగై రివాహతా.

భర్తారం త మపశ్యన్తీ రాక్షసీవశ మాగతా, 15
సీదామిఖలు శోకేన కూలం తోయహతం యథా.

తం పద్మదళపత్రాక్షం సింహవిక్రాన్త గామినం, 16
ధన్యాః పశ్యన్తి మే నాథం కృతజ్ఞం ప్రియవాదినమ్.

సర్వథా తేన హీనాయా రామేణ విదితాత్మనా, 17
తీక్ష్ణం విష మివాసాద్య దుర్లభం మమ జీవితమ్.

కీదృశంతు మయా పాపం పురా జన్మాన్తరే కృతం, 18
యే నే దం ప్రాప్యతే దుఃఖం మయా ఘోరం సుదారుణమ్.

జీవితం త్యక్తు మిచ్ఛామి శోకేన మహతావృతా, 19
రాక్షసీభిశ్చ రక్షన్త్యా రామో నాసాద్యతే మయా.

ధిగస్తు ఖలు మానుష్యం ధిగస్తు పరవశ్యతామ్, 20
న శక్యం యత్పరిత్యక్తు మాత్మఛందేన జీవితమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సీతా నిర్వేదో నామ పఞ్చ వింశః సర్గః

14. అల్పమైన పుణ్యములు గలదానను, దీనురాలను అగు నేను సముద్రమధ్యములో నిండు పడవ వాయువేగముచే దెబ్బతిని మునిగినట్లు, అనాథనై నశించెదను.

15. ఆ నాథర్తను కనుగొనని దాననై, రాక్షసస్త్రీలకు చే జిక్కిన దాననై, నీటిచే దెబ్బతిన్న ఒడ్డువలె కూలుచున్నాను.

16. పద్మదళములవంటి కన్నులు గలవాడు, సింహమువలె పరాక్రమములో నడచువాడు, కృతజ్ఞుడు, ప్రియమును మాటాడువాడు అగు నా భర్తను ధన్యులైనవారు చూచుచున్నారు.

17. మనస్సునెఱిగిన రాముడు లేకపోవుటచే తీవ్రమైన విషము తగిలినట్లుగా, నాకిక జీవించుట దుర్లభము.

18. నేను వెనుకటిజన్మలో ఎట్టిపాపమును చేసియుంటినో, ఇప్పుడీ ఘోరము దారుణము అయిన దుఃఖమును పొందుచున్నాను.

19. పెద్ద దుఃఖము చుట్టుకొనుటచే జీవితమును వదలిపెట్ట దలచుచుంటిని. రాక్షసస్త్రీలు రక్షించుచున్న నాకు రాముడు లభింపడు.

20. తన యిష్టమువచ్చినట్లు ప్రాణమును వదలుటకు వీలుపడని యీ మనుష్య జీవితమునుగూర్చి నిందయగుంగాక. పరవశత్వమునుగూర్చి నిందయగుగాక.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సీతా నిర్వేదో నామ పఞ్చ వింశః సర్గః

## షడ్వింశః సర్గః

# ప్రాణత్యాగ సంప్రధారణమ్

ప్రసక్తాశ్రుముఖీ త్యేవం బ్రువన్తీ జనకాత్మజా, 1
అథోముఖముఖీ బాలా విలప్తు ముపచక్రమే.

ఉన్మత్తేవ ప్రమత్తేవ భ్రాన్తచిత్తేవ శోచతీ, 2
ఉపావృత్తా కిశోరీవ వివేష్టన్తీ మహీతలే.

రాఘవస్య ప్రమత్తస్య రక్షసా కామరూపిణా, 3
రావణేన ప్రమథ్యాహ మానీతా క్రోశతీ బలాత్.

రాక్షసీవశ మాపన్నా భర్త్స్యమానా సుదారుణమ్, 4
చింతయన్తీ సుదుఃఖార్తా నాహం జీవితు ముత్సహే.

నహిమే జీవితే నార్థో నైవార్థై ర్నచభూషణైః, 5
వసన్త్యా రాక్షసీమధ్యే వినా రామం మహారథమ్.

అశ్మసార మిదం నూన మథవాప్యజరామరమ్, 6
హృదయం మమ యేనేదం న దుఃఖే నావశీర్యతే.

ధిఙ్మా మనార్యా మసతీం యాహం తేన వినాకృతా, 7
ముహూర్తమపి రక్షామి జీవితం పాపజీవితా.

చరణేనాపి సవ్యేన నస్పృశేయం నిశాచరమ్, 8
రావణం కింపున రహం కామయేయ విగర్హితమ్.

277

# షడ్వింశః సర్గః

## ప్రాణత్యాగ సంప్రధారణమ్

1. కన్నీరుకారుచున్న ముఖముగల జానకి ఈ విధముగ పలుకుచు ముఖమును క్రిందకువాల్చుకొని విలపించుటకు మొదలుపెట్టినది.

2. చిత్తవిభ్రాంతి కలిగినదానివలె, ఏకాగ్రత లేనిదానివలె, చిత్తము నిలకడలేనిదానివలె దుఃఖించుచు, బడబ (ఆడుగుఱ్ఱపుపిల్ల) వలె నేలమీద పొరలుచుండెను.

3. రామచంద్రుడు సావధానముగ లేనపుడు, ఇష్టమైనరూపము ధరింపగల రాక్షసుడగు రావణుడు, నన్నుపీడించి, మొఱ్ఱపెట్టుచుండగా బలాత్కారముగ తీసికొని వచ్చినాడు.

4. రాక్షసస్త్రీలకు స్వాధీననై, వారతిదారుణముగా భయపెట్టు చుండగా, చింతలోపడి, మిక్కిలి దుఃఖముచే పీడింపబడుచు, నేను బ్రతుకుట కిష్టపడను.

5. మహారథుడైన రాముడులేకుండ, రాక్షసస్త్రీలమధ్యనున్న నాకు జీవితమెందుకు ? ధనములెందుకు ? అలంకారము లెందులకు ?

6. దుఃఖముచే బ్రద్దలుకాని నా యీ హృదయము నిజముగా ఱాయి వలె కఠినమైనది. లేదా జరామరణములు లేనిది. (ముదిమి చావులేనిది.)

7. ఛీ! అయోగ్యురాలను, పతివ్రతను కానిదానను, అగు నే నెందుకు? పాపపు జీవితముగల నేను రాముడులేకుండ చేయబడి క్షణకాలముకూడ ఈ జీవితమును రక్షించు కొనుచున్నానే !

8. రాక్షసుడైన రావణుని, ఎడమకాలితో తాకనైన తాకను. మిక్కిలి అసహ్యించుకొను వీనిని నేనేమని ప్రేమించెదను ?

ప్రత్యాఖ్యానం నజానాతి నాత్మానం నాత్మనఃకులమ్, 9
యో నృశంసస్వభావేన మాం ప్రార్థయితు మిచ్ఛతి.

ఛిన్నాభిన్నా ప్రభిన్నావా దీప్తావా గ్నౌ ప్రదీపితా, 10
రావణం నోపతిష్ఠేయం కిం ప్రలాపేనవశ్చిరమ్.

ఖ్యాతః ప్రాజ్ఞః కృతజ్ఞశ్చ సానుక్రోశశ్చ రాఘవః, 11
సద్వృత్తో నిరనుక్రోశః శంకే మద్భాగ్యసంక్షయాత్.

రాక్షసానాం జనస్థానే సహస్రాణి చతుర్దశ, 12
యేనైకేన నిరస్తాని స మాం కిం నాభిపద్యతే ?

నిరుద్ధా రావణే నాహ మల్పవీర్యేణ రక్షసా, 13
సమర్థఃఖలు మే భర్తా రావణం హన్తు మాహవే.

విరాధో దణ్డకారణ్యే యేన రాక్షసపుఙ్గవః, 14
రణే రామేణ నిహతః స మాం కిం నాభిపద్యతే.

కామం మధ్యే సముద్రస్య లఙ్కేయం దుష్ప్రధర్షణా, 15
నతు రాఘవబాణానాం గతిరోధీహ విద్యతే.

కింను తత్కారణం యేన రామో దృఢపరాక్రమః, 16
రక్షసాపహృతాం భార్యా మిష్టాం నాభ్యవపద్యతే.

ఇహస్థాం మాం నజానీతే శఙ్కే లక్ష్మణపూర్వజః, 17
జానన్నపిహి తేజస్వీ ధర్షణం మర్షయిష్యతి.

9. క్రూరస్వభావముచే నన్ను ప్రార్థనచేయు వీడు, తన్నుగాని, తన కులమునుగాని, నేను త్రోసిపుచ్చుటను తెలిసికొనుటలేదు.

10. చీల్చినను, ముక్కలు చేసినను, తునకలుచేసినను, మండించినను, నిప్పులో పెట్టి కాల్చినను, రావణునిదరికి జేరను. మీరెంత ప్రేలినను లాభమేమున్నది ?

11. శ్రీరామచంద్రుడు బాగుగ తెలిసినవాడు. చేసినమేలు గుర్తించెడి వాడు, జాలిగలవాడు, మంచినడనడిగలవాడు అని ప్రసిద్ధికెక్కినవాడు. నా అదృష్టము తరుగుటవలన దయలేనివాడైనాడని తలచెదను.

12. ఎవడు ఒక్కడే జనస్థానములో పదునాలుగువేల రక్షసులను తుడిచివైచెనో, అతడు నన్నెందులకు రక్షింపడు ?

13. అల్పమైన పరాక్రమముగల రావణునిచే నేను నిరోధింపబడి నాను. నాభర్త యుద్ధములో రావణుని చంపుటకు సమర్థుడే.

14. దండకారణ్యములో విరాధుడను రాక్షసవర్యుని యుద్ధములో చంపిన రాముడు, నన్నెందులకు రక్షింపడు ?

15. సముద్రమధ్యమందున్న ఈ లంకాపట్టణము బొత్తుగ ముట్టడింప రానిదిగానున్నది. కాని రామునిబాణముల నిచ్చట అడ్డునదేదియులేదు.

16. దృఢమైన పరాక్రమముగలరాముడు రాక్షసుడపహరించిన తన యిష్టమైనభార్యను రక్షింపకుండుటకు కారణమేమయియుండునో ?

17. లక్ష్మణుని అన్నయగు రాముడు నేనిక్కడ నుండినట్లెఱుగడని యనుకొందును. తేజశ్శాలి తెలిసియుండికూడ తిరస్కారమునుసహించునా ?

హృతేతి యోఽధిగత్వా మాం రాఘవాయ నివేదయేత్, 18
గృధ్రరాజోఽపి స రణే రావణేన నిపాతితః.

కృతం కర్మ మహ త్తేన మాం తథాభ్యవపద్యతా, 19
తిష్ఠతా రావణద్వన్ద్వే వృద్ధేనాపి జటాయుషా.

యది మా మిహ జానీయా ద్వర్తమానాం స రాఘవః, 20
అద్య బాణై రభిక్రుద్ధః కుర్యా ల్లోక మరాక్షసమ్.

విధమేచ్చ పురీం లంకాం శోషయేచ్చ మహోదధిమ్, 21
రావణస్యచ నీచస్య కీర్తిం నామచ నాశయేత్.

తతో నిహతనాథానాం రాక్షసీనాం గృహే గృహే, 22
యథాహ మేవం రుదతీ తథా భూయో నసంశయః.

అన్విష్య రక్షసాం లంకాం కుర్యా ద్రామస్య లక్ష్మణః, 23
నహి తాభ్యాం రిపు ర్దృష్టో ముహూర్తమపి జీవతి.

చితాధూమాకులపథా గృధ్రమండలసంకులా, 24
అచిరేణతు లంకేయం శ్మశానసదృశీ భవేత్.

అచిరేణైవ కాలేన ప్రాప్స్యామ్యేవ మనోరథమ్, 25
దుష్ప్రస్థానోఽయ మాఖ్యాతి సర్వేషాం వో విపర్యయః.

యాదృశా నీహ దృశ్యన్తే లంకాయా మశుభాని వై, 26
అచిరేణైవ కాలేన భవిష్యతి హతప్రభా.

నూనం లంకా హతే పాపే రావణే రాక్షసాధమే, 27
శోషం యాస్యతి దుర్ధర్షా ప్రమదా విధవా యథా.

18. నేనపహరింపబడితినని తెలిసి, రామునకు తెలియజెప్ప జటాయు వునుకూడ రావణుడు యుద్ధములో కూల్చినాడు.

19. జటాయువు ముసలివాడయ్యును, రావణునితో యుద్ధమునకు తలపడి, నన్నావిధముగ రక్షించుటకై పెద్దపనిచేసినాడు.

20. ఆ రామచంద్రుడు నేనిక్కడ నుండినట్లు ఎఱిగియున్నచో, మిక్కిలి కోపగించినవాడై ఇప్పుడే బాణములచే లోకమంతటను రాక్షసులు లేకుండచేయును.

21. లంకాపురమును ధ్వంసముచేయును. మహాసముద్రమును ఎండింప జేయును. నీచుడైన రావణునికీర్తిని, పేరును నాశనము చేయును.

22. ఇంటింటను రాక్షసస్త్రీలు భర్తలు చనిపోయి, ఇప్పుడు నేను ఏడ్చుచున్నట్లులు మాటిమాటికి ఏడ్చెదరు. సందేహములేదు.

23. లక్ష్మణునితో కలసి రాముడువెదకి రాక్షసుల యీ లంక నా విధముగ చేయునుగాక. శత్రువు వారిద్దరికంటబడినచో క్షణకాలముకూడ జీవింపడు.

24. ఈలంక, చితుల పొగతోనిండిన మార్గములు కలదై, గ్రద్దల గుంపులు పైగప్పినదై తొందఱలో శ్మశానముతోసమానమై అగుగాక.

25. నేను శీఘ్రకాలములో నాకోరిన కోరికను పొందనే పొందు దును. ఈ దుర్మార్గము మీ అందఱకు నాశనమని చెప్పుచున్నది.

26. ఈ లంకా పట్టణములో కనబడుచున్న అశుభములచే, శీఘ్ర కాలములోనే ఇది కాంతితరిగినదై కాగలదు.

27. పాపాత్ముడైన నీచరావణుడు చంపబడినంతనే చుట్టుముట్టరాని యీ లంకాపట్టణము, భర్తపోయి ముత్తైక్కిన స్త్రీవలె తరిగిపోవును.

పుణ్యోత్సవసముత్థాచ నష్టభర్త్రీ సరాక్షసీ, 28
భవిష్యతి పురీలంకా నష్టభర్త్రీ యథాఙ్గనా.

నూనం రాక్షసకన్యానాం రుదన్తీనాం గృహేగృహే, 29
శ్రోష్యామి నచిరాదేవ దుఃఖార్తానా మిహ ధ్వనిమ్.

సాన్ధకారాహతద్యోతా హతరాక్షస పుఙ్గవా, 30
భవిష్యతి పురీ లంకా నిర్దగ్ధా రామసాయకైః.

యదినామ సశూరోమాం రామో రక్తాన్తలోచనః, 31
జానీయా ద్వర్తమానాంహి రావణస్య నివేశనే.

అనేనతు నృశంసేన రావణే నాధమేన మే, 32
సమయో యస్తు నిర్దిష్ట స్తస్య కాలోఽయ మాంగతః.

సచ మే విహితో మృత్యు రస్మిన్ దుష్టే నవర్తతే, 33
అకార్యం యే నజానన్తి నైరృతాః పాపకారిణః.

అధర్మాత్తు మహోత్పాతో భవిష్యతి హి సాంప్రతమ్, 34
నైతే ధర్మం విజానన్తి రాక్షసాః పిశితాశనాః.

ధ్రువం మాం ప్రాతరాశార్థే రాక్షసః కల్పయిష్యతి, 35
సాహం కథం చరిష్యామి తం వినా ప్రియదర్శనమ్.

రామం రక్తాన్తనయన మపశ్యన్తీ సుదుఃఖితా,

యది కశ్చి త్ప్రదాతా మే విషస్యాద్య భవే దిహ, 36
క్షిప్రం వైవస్వతం దేవం పశ్యేయం పతినావినా,

28. పుణ్యమైన ఉత్సవములు దూరమై, భర్తలుపోయిన రాక్షస స్త్రీలుకలదై యీ లంకాపురి, భర్తపోయిన ఆడుదివలె అగును.

29. ఇక్కడ, ఇంటింటను దుఃఖార్తలై ఏడ్చుచున్న రాక్షసకన్యల రోదనధ్వనిని, తొందరలో వినుదును. నిశ్చయము.

30. ఈ లంకాపురి శ్రీరాముని బాణములచే పూర్తిగ తగులపెట్టబడి, చీకటిగలదై, వెలుగుపోయినదై, చంపబడిన రాక్షసోత్తములుగలదై కాగలదు.

31. శూరుడు, ఎఱ్ఱనైన కనుగొనలుగల రాముడు, నేను రావణ గృహములో ఉండినట్లు తెలిసికొన్నచో పైవిధముగ చేయును.

32. క్రూరుడు, అధముడు అగు నీరావణుడు నాకు పెట్టినగడువు సమయము (పండ్రెడు నెలలు) దగ్గరకు వచ్చినది.

33. పాపమునుచేయు రాక్షసులు చేయకూడనిపని యెఱుగరు. నాకు విధింపబడిన ఆ మృత్యువు ఈ దుష్టునకు వచ్చుటలేదు.

34. అధర్మమువలన ఇప్పుడు పెద్ద అనర్థమురాగలదు. మాంసమును తిను ఈ రాక్షసులు ధర్మమును ఎఱుగనే యెఱుగరు.

35. రావణుడు తప్పకుండ నన్ను చల్దిభోజనమునకై తయారు చేయించగలడు. ప్రియదర్శనుడైన రాముడు లేకుండ అట్టి నేనెట్లు మెలగ గలను.

ఎఱ్ఱనైన కనుగొనలు గల రాముని చూడక మిక్కిలి దుఃఖించుచున్న నేనెట్లు జీవింపగలను ?

36. ఇక్కడ నాకెవరయిన విషమునిచ్చినచో, వెంటనే భర్త లేకుండగనే యముదేవుని చూచెదను.

నాజానా జ్జీవతీం రామః స మాం లక్ష్మణపూర్వజః, 37
జానన్తౌ తౌ నకుర్యాతాం నోర్వ్యాం హి మమమార్గణమ్.

నూనం మమైవ శోకేన సవీరో లక్ష్మణాగ్రజః, 38
దేవలోక మితోయాత స్త్యక్త్వా దేహం మహీతలే.

ధన్యా దేవాః సగన్ధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః, 39
మమ పశ్యన్తి యే నాథం రామం రాజీవ లోచనమ్.

అథవా నహి తస్యార్థో ధర్మకామస్య ధీమతః, 40
మయా రామస్య రాజర్షే ర్భార్యయా పరమాత్మనః.

దృశ్యమానే భవే త్ప్రీతిః సౌహృదం నా స్త్యపశ్యతః, 41
నాశయ న్తి కృతఘ్నాస్తు న రామో నాశయిష్యతి.

కిం ను మే సుగుణాః కేచి త్కిం వా భాగ్యక్షయో మమ, 42
యాహం సీదామి రామేణ హీనా ముఖ్యేన భామినీ.

శ్రేయో మే జీవితా న్మర్తుం విహీనాయా మహాత్మనః, 43
రామా దక్లిష్టచారిత్రా చ్ఛూరాచ్ఛత్రునిబర్హణాత్.

అథవా న్యస్తశస్త్రౌ తౌ వనే మూలఫలాశినౌ, 44
భ్రాతరౌ హి నరశ్రేష్ఠౌ సంవృత్తౌ వనగోచరౌ.

అథవా రాక్షసేన్ద్రేణ రావణేన దురాత్మనా, 45
ఛద్మనా సాదితౌ శూరౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ.

37. లక్ష్మణాగ్రజుడైన రాముడు నేను జీవించియున్నట్లు తెలుగడు. తెలిసియున్నచో వారిద్దరు భూమిపై నన్ను వెదకకుండనుండరు.

38. వీరుడైన రాముడు నిశ్చయముగ నా దుఃఖముచేతనే, శరీరమును భూమిమీదవదలి, యిక్కడనుండి దేవలోకమునకు వెళ్ళినాడు.

39. పద్మనయనుడు నా నాథుడు అగు రాముని చూచుచున్న దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు ధన్యులు.

40. ధర్మమందు కోరికకలవాడు, రాజర్షియైనవాడు, పరమాత్మస్వరూపుడు, బుద్ధిశాలి అగు రామునకు భార్యయైన నాతో ప్రయోజనము లేదు.

41. ఎదురుగ కనబడినపుడే ప్రేమకలుగును. కనబడకున్న ప్రేమ కలుగదు. కృతఘ్నులు (చేసిన మేలు మఱచిపోవువారు) ప్రేమను పోగొట్టుకొందురు. రాము డట్లు పోగొట్టుకొనడు.

42. అభిమానవతినైన నేను రాముడు లేనిదాననై దుఃఖించుటకు, నాలో కొన్ని గుణములులేవా ? లేక నా అదృష్టము తరిగినదా ?

43. మహాత్ముడు, ఇతరులకు క్లేశముకలిగించని నడవడిగలవాడు, శత్రువులను నశింపజేయువాడు అగు రాముడులేకుండ నేను జీవించుటకంటె మరణించుటయే మేలు.

44. లేదా, పురుషోత్తములైన సోదరు లిరువురు, శస్త్రసన్యాసము చేసి అడవిలో కందమూలఫలములు భక్షించుచు, అరణ్యములో తిరుగువారైనారా ?

45. లేదా, దురాత్ముడు రాక్షసరాజు అయిన రావణుడు శూరులైన రామలక్ష్మణ సోదరులను కపటముచే చంపివేసినాడా ?

సహ మేవం గతే కాలే మర్తు మిచ్ఛామి సర్వథా, 46
నచ మే విహితో మృత్యు రస్మిన్ దుఃఖేఽపి వర్తతే.

ధన్యాః ఖలు మహాత్మానో మునయ స్త్యక్తకిల్బిషాః, 47
జితాత్మానో మహాభాగా యేషా న స్తః ప్రియాప్రియే.

ప్రియా న్న సమ్భవే ద్దుఃఖ మప్రియా న్నాధికం భయమ్, 48
తాభ్యాం హి యే వియుజ్య న్తే నమ స్తేషాం మహాత్మనామ్.

సాహం త్యక్తా ప్రియార్హేణ రామేణ విదితాత్మనా, 49
ప్రాణాం స్త్యక్ష్యామి పాపస్య రావణస్య గతావశమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే, ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాండే
ప్రాణత్యాగ సంప్రధారణం నామ
షడ్వింశః సర్గః

---

## సప్తవింశః సర్గః

# త్రిజటా స్వప్నః

ఇత్యుక్తాః సీతయా ఘోరా రాక్షస్యః క్రోధమూర్ఛితాః, 1
కాశ్చి జ్జగ్ము స్తదాఖ్యాతుం రావణస్య తరస్వినః.

తతః సీతా ముపాగమ్య రాక్షస్యో ఘోరదర్శనాః, 2
పునః పరుష మేకార్థ మనర్థార్థ మథా బ్రువన్.

46. కాలమిట్లయినపుడు నేనన్నివిధముల చావగోరుచున్నాను. ఇట్టి దుఃఖములోకూడ నాకు మృత్యువు సమకూడి యుండలేదు.

47. పాపరహితులు, మనోనిగ్రహముకలవారు, మహానుభావులు, ప్రియాప్రియములు (ఇష్టానిష్టములు) లేనివారు అగు మునులు ధన్యులుగదా!

48. ఎవరికి ప్రియమువలన దుఃఖము కలుగదో, అప్రియమువలన హెచ్చు భయముకలుగదో, ఎవరు ప్రియాప్రియములనుండి దూరమగుదురో, అట్టి మహాత్ములకు నమస్కారము.

49. మనస్సునెఱిగినవాడు, ప్రీతిపాత్రుడుఅగురామునిచే విడువబడి పాపాత్ముడగు రావణునిచేతిలోపడిన నేను ప్రాణములు వదలెదను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
ప్రాణత్యాగ సంప్రధారణం నామ
షడ్వింశః సర్గః

---

## సప్తవింశః సర్గః

# త్రిజటాస్వప్నః

1. సీత యిట్లు పలికినంతనే, ఘోరస్వరూపలైన రాక్షసస్త్రీలు కొంతమంది కోపముచే ఒడలుతెలియనివారై, తొందరగా రావణున కావిషయము తెలుపుటకు వెళ్ళిరి.

2. తరువాత భయంకరాకారముగల రాక్షసస్త్రీలు సీతదగ్గరకు వచ్చి, కఠినము, ఒకే ప్రయోజనముగలది, అనర్థదాయకము అగు మాటను తిరిగి పలికిరి.

అద్యేదానీం తవానార్యే సీతే పాపవినిశ్చయే, 3
రాక్షస్యో భక్షయిష్యామో మాంస మేత ద్యథాసుఖమ్.

సీతాం తాభి రనార్యాభి ర్దృష్ట్వా సంతర్జితాం తదా, 4
రాక్షసీ త్రిజటా వృద్ధా ప్రబుద్ధా వాక్య మబ్రవీత్.

ఆత్మానం ఖాదతా నార్యా న సీతాం భక్షయిష్యథ, 5
జనకస్య సుతా మిష్టాం స్నుషాం దశరథస్యచ.

స్వప్నో హ్యద్య మయా దృష్టో దారుణో రోమహర్షణః, 6
రాక్షసానా మభావాయ భర్తు రస్యా జయాయచ.

ఏవ ముక్తా స్త్రిజటయా రాక్షస్యః క్రోధమూర్ఛితాః, 7
సర్వా ఏవాబ్రువన్ భీతా స్త్రిజటాం తా మిదం వచః.

కథయస్వ త్వయా దృష్టః స్వప్నోఽయం కీదృశో నిశి,

తాసాంతు వచనం శ్రుత్వా రాక్షసీనాం ముఖాచ్చ్యుతమ్, 8
ఉవాచ వచనం కాలే త్రిజటాం స్వప్నసంశ్రితమ్.

గజదన్తమయీం దివ్యాం శిబికా మన్తరిక్షగామ్, 9
యుక్తాం హంససహస్రేణ స్వయ మాస్థాయ రాఘవః.

శుక్లమాల్యాంబరధరో లక్ష్మణేన సహాగతః. 10

స్వప్నే చాద్య మయా దృష్టా సీతా శుక్లాంబరావృతా, 11
సాగరేణ పరిక్షిప్తం శ్వేతం పర్వత మాస్థితా
రామేణ సంగతా సీతా భాస్కరేణ ప్రభాయథా.

3. ఓసీ ! దుష్టురాలా ! పాపపుపని చేయనిశ్చయించుకొన్నదానా! సీతా ! రాక్షసులమయిన మేము నీ మాంసము నిప్పుడే స్వేచ్ఛగా భక్షించెదము.

4. దుష్ప్రవర్తనగల రాక్షసస్త్రీలు సీత నా విధముగ భయపెట్టుట చూచి, 'త్రిజట' యను ముదుసలిరాక్షసి మేలుకొని యీవిధముగ పలికినది.

5. దుర్మార్గురాండ్రా ! మిమ్ములను తినివేసికొనుడు. జనకుని కూతురు, దశరథునకిష్టమైనకోడలు అగు సీతను మీరు భక్షింపలేరు.

6. రాక్షసులు నశించుటకు, ఈమెభర్తకు జయము లభించుటకు ఇప్పుడు నేను భయంకరమైన గగుర్పాటు గలిగించు కలగంటిని.

7. త్రిజట యిట్లు చెప్పినంతనే, కోపముచే నోడలుతెలియని రాక్షసస్త్రీలందఱు భయపడినవారై, ఆ త్రిజటతో ఈ మాటననిరి.

రాత్రి నీవు కనినకల యెట్టిదో చెప్పుము.

8. రాక్షసస్త్రీల ముఖమునుండి వచ్చినమాటవిని, త్రిజట ప్రాతః కాలమందువచ్చిన కలనుగూర్చిన విషయము నప్పు డిట్లుచెప్పెను.

9, 10. దివ్యమయినది, ఏనుగుదంతములతో తయారయినది, వేల కొలది హంసలతో కూడినది, ఆకాశమునపోవునది అగు పల్లకీనెక్కి రాముడు, తెల్లనయిన మాలికలు, వస్త్రములు ధరించినవాడై లక్ష్మణునితోగూడి వచ్చినాడు.

11. నేటి స్వప్నములో, సీతాదేవి తెల్లనయిన వస్త్రములు ధరించి, సముద్రముచుట్టియున్న తెల్లని పర్వతమునెక్కియుండి, సూర్యునితో కాంతివలె, రామునితో గూడినట్లు, కనబడినది.

రాఘవశ్చ మయా దృష్ట శ్చతుర్దన్తం మహాగజమ్, 12
ఆరూఢ శ్శైలసంకాశం చకాస సహలక్ష్మణః.

తత స్తౌ నరశార్దూలౌ దీప్యమానౌ స్వతేజసా, 13
శుక్లమాల్యామ్బరధరౌ జానకీం పర్యుపస్థితౌ.

తత స్తస్య నగస్యాగ్రే హ్యాకాశ స్థస్య దన్తినః, 14
భర్త్రా పరిగృహీతస్య జానకీ స్కన్ధమాశ్రితా.

భర్తురఙ్కా త్సముత్పత్య తతః కమలలోచనా, 15
చంద్రసూర్యౌ మయా దృష్టా జానకీ పరిమార్జతీ.

తత స్తాభ్యాం కుమారాభ్యా మాస్థిత స్సగజోత్తమః, 16
సీతయాచ విశాలాక్ష్యా లంకాయా ఉపరిస్థితః.

పాండరర్షభయుక్తేన రథే నాష్టయుజా స్వయమ్, 17
ఇహోపయాతః కాకుత్థ్సస్సీతయా సహభార్యయా.

లక్ష్మణేన సహ భ్రాతా విమానే పుష్పకే స్థితః, 18
శుక్లమాల్యాంబరధరో లక్ష్మణేన సమాగతః.

ఆరుహ్య పుష్పకం దివ్యం విమానం సూర్యసన్నిభమ్, 19
ఉత్తరాం దిశ మాలోక్య జగామ పురుషర్షభః.

సాణ్డం త్రిభువనం భీతం సర్వతః సచరాచరమ్, 20

ఏవం స్వప్నే మయా దృష్టో రామో విష్ణుపరాక్రమః, 21
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా సహ రాఘవః.

12. శ్రీరాముడును నాలుగుదంతములు గలిగి, పర్వతమునుపోలిన పెద్దయేనుగును లక్ష్మణునితో కలిసి యెక్కి, ప్రకాశించినట్లు నేను స్వప్నమునందు చూచితిని.

13. పిమ్మట ఆ పురుషోత్తములు తమ తేజస్సుచే వెలుగుచు, తెల్లని మాలికలు, వస్త్రములు ధరించినవారై సీతాదేవి దగ్గరకు వచ్చిరి.

14. తరువాత పర్వతాగ్రమున ఆకాశమందుండి, తనభర్త యెక్కివచ్చిన ఏనుగుమూపును సీత ఎక్కినది.

15. భర్తఒడిలోనుండి వచ్చి, పద్మనేత్రయయిన జానకి చేతితో చంద్రుని, సూర్యుని తుడుచుచున్నట్లు కనబడినది.

16. ఆ కుమారులిద్దరును, విశాలాక్షియైన సీతయు ఎక్కియున్న ఆ యేనుగు లంకాపట్టణముమీదికి వచ్చెను.

17. తెల్లని ఎడ్లనుపూన్చి, ఎనిమిది కాడులుగల రథమున భార్యయైన సీతతోకూడి శ్రీరాముడు స్వయముగ ఇక్కడకు వచ్చినాడు.

18. శ్రీరాముడు తెల్లనయిన మాల్యములు, వస్త్రములుధరించినవాడై సోదరుడైన లక్ష్మణునితోగూడి విమానము నెక్కి వచ్చినాడు.

19. సూర్యునితో సమానమైన దివ్యమయిన పుష్పకవిమానము నెక్కి పురుషోత్తముడగు రాముడు ఉత్తరదిక్కునుచూచి వెడలెను.

20. బ్రహ్మాండసహితముగ మూడులోకములు, చరాచరములతో సహా అంతటను భీతిచెందెను.

21. ఈ విధముగా కలలో శ్రీరాముడు విష్ణుపరాక్రమము కలవాడై సోదరుడైన లక్ష్మణునితోను, భార్యయైన సీతతోను కూడి కనబడెను.

నహి రామో మహాతేజాః శక్యో జేతుం సురాసురైః, 22
రాక్షసై ర్వాపి చాన్యైర్వా స్వర్గః పాపజనై రివ.

రావణశ్చ మయా దృష్టః క్షితౌ తైలసముక్షితః, 23
రక్తవాసాః పిబ న్మత్తః కరవీరకృతస్రజః.

విమానా త్పుష్పకా దద్య రావణః పతితో భువి, 24
కృష్యమాణః స్త్రియా దృష్టో ముణ్డః కృష్ణాంబరః పునః.

రథేన ఖరయుక్తేన రక్తమాల్యానులేపనః, 25
పిబం స్తైలం హస న్నృత్యన్ భ్రాంతచిత్తాకులేన్ద్రియః.

గర్దభేన యయౌ శీఘ్రం దక్షిణాందిశ మాస్థిత.

పున రేవ మయా దృష్టో రావణో రాక్షసేశ్వరః, 26
పతితో ఽవాక్శిరా భూమౌ గర్దభా ద్భయమోహితః.

సహసోత్థాయ సంభ్రాన్తో భయార్తో మదవిహ్వలః, 27
ఉన్మత్త ఇవ దిగ్వాసా దుర్వాక్యం ప్రలప న్మహుః.

దుర్గంధం దుఃసహం ఘోరం తిమిరం నరకోపమమ్, 28
మలపఙ్కం ప్రవిశ్యాశు మగ్న స్తత్ర స రావణః.

కంఠే బధ్వా దశగ్రీవం ప్రమదా రక్తవాసినీ, 29
కాలీ కర్దమలిప్తాఙ్గీ దిశం యామ్యాం ప్రకర్షతి.

22. మహాతేజశ్శాలియైన రాముడు, పాపాత్ములచే స్వర్గమువలె, సురలచేగాని, అసురులచేగాని, రాక్షసులచేగాని యితరులచేగాని జయించుటకు సాధ్యుడగువాడు కాడు.

23. రావణుడును నూనెపూసుకొనినవాడై, ఎఱ్ఱనివస్త్రములు కట్టుకొని త్రాగి మత్తెక్కి, కరవీరపుష్పముల మాలికలువేసికొని కనబడినాడు.

24. ఇప్పుడు రావణుడు పుష్పకవిమానమునుండి నేలమీదకు పడవేయబడినాడు. ఒక స్త్రీతల గొఱిగించుకొని, నల్లని వస్త్రములను గట్టుకొనిన రావణుని ఈడ్చుచున్నట్లు కనబడెను.

25. రావణుడు, గాడిదలనుపూచిన రథముమీద, ఎఱ్ఱని పూలమాలికలు ఎఱ్ఱని మైపూతధరించి, నూనె త్రాగుచు, నవ్వుచు, గంతులు వేయుచు, చెదరిపోయిన మనస్సు, చంచలమైన ఇంద్రియములు కలవాడై కనబడెను.

అతడు గాడిదపై నెక్కి దక్షిణదిక్కుపట్టి శీఘ్రముగా వెళ్లెను.

26. మఱియు, రాక్షసాధిపతియైన రావణుడు, భయముచే ఒడలెఱుగక, గాడిదమీదినుండి తలక్రిందుగా నేలమీదపడినట్లు కనబడెను.

27. వెంటనేలేచి, మనసుచెదరినవాడై, భయపీడితుడై, మత్తుచే ఒడలుతెలియనివాడై, పిచ్చివానివలె దిగంబరుడై, మాటిమాటికి వినరాని మాటలు ప్రేలుచుండెను.

28. చెడువాసనగలిగి దుర్భరమై భయంకరమై చీకటియై నరకముతో సమానమైన మలపుబురదలో ప్రవేశించి, రావణుడక్కడ వెంటనే మునిగిపోయెను.

29. పదికంఠములుగల రావణునికంఠమున దరిపోసి, ఎఱ్ఱనిబట్టలు కట్టుకొని ఒడలికి బురదపూసికొని నల్లనిస్త్రీ దక్షిణదిక్కునకులాగుచుండెను.

ఏవం తత్ర మయా దృష్టః కుమ్భకర్ణో నిశాచరః, 30

రావణస్యసుతాః సర్వే ముండా స్తైలసముక్షితాః, 31
వరాహేణ దశగ్రీవః శింశుమారేణ చేన్ద్రజిత్,
ఉష్ట్రేణ కుమ్భకర్ణశ్చ ప్రయాతో దక్షిణాం దిశమ్.

ఏక స్తత్ర మయా దృష్టః శ్వేతచ్ఛత్రో విభీషణః, 32
శుక్లమాల్యాంబరధర శ్శుక్లగంధానులేపనః,

శంఖదుందుభినిర్ఘోషై ర్నృత్తగీతై రలంకృతః. 33

ఆరుహ్య శైలసంకాశం మేఘ స్తనితనిస్స్వనమ్, 34
చతుర్దన్తం గజం దివ్య మాస్తే తత్ర విభీషణః.

చతుర్భి స్సచివై స్సార్థం వైహాయస ముపస్థితః, 35
సమాజశ్చ మయా దృష్టో గీతవాదిత్రనిస్స్వనః.

పిబతాం రక్తమాల్యానాం రక్షసాం రక్తవాససామ్, 36
లంకా చేయం పురీ రమ్యా సవాజిరథకుఞ్జరా,
సాగరే పతితాదృష్టా భగ్నగోపురతోరణా.

లంకా దృష్టా మయా స్వప్నే రావణే నాభిరక్షితా, 37
దగ్ధా రామస్య దూతేన వానరేణ తరస్వినా.

పీత్వా తైలం ప్రనృత్తాశ్చ ప్రహసన్త్యో మహాస్వనాః, 38
లంకాయాం భస్మరూక్షాయాం ప్రవిష్టా రాక్షసస్త్రియః.

30. కుంభకర్ణరాక్షసుడుకూడ ఇట్లే నాకా కలలో కనబడెను.

31. రావణుని కొడుకులందఱు తలగొఱిగించుకొని, నూనెపూచుకొని యుండిరి. రావణుడు పందిమీదను, ఇంద్రజిత్తు పిడకమొసలిని, కుంభకర్ణుడు ఒంటెనుఎక్కి దక్షిణదిక్కునుబట్టి వెళ్ళినారు.

32, 33, 34. ఒక్క విభీషణుడు వెల్లగొడుగు ధరించినవాడై కనబడెను. అతడు తెల్లనిమాలికలు, వస్త్రములు ధరించినవాడై తెల్లగంధము పూసికొనినవాడై, శంఖముల, దుందుభుల ధ్వనులతో, ఆటపాటలతో అలంకరింపబడినవాడై పర్వతమునుబోలి, ఉరుమువంటి ఘీంకారముగలిగి, నాలుగుదంతములుగల దివ్యమయిన యేనుగునెక్కి అక్కడ నుండెను.

35. అతఁడు నలుగురు మంత్రులతోఁగూడి విమానమును జేరెను. గాన వాద్యముల ధ్వనితోఁకూడిన సంఘముకూడ నాకు కనబడెను.

36. మద్యముద్రాగి ఎఱ్ఱనిమాలికలు, ఎఱ్ఱనివస్త్రములు ధరించిన రాక్షసులు కనబడిరి. గుఱ్ఱములు, రథములు, ఏనుగులు గలిగి అందమైన యీలంకాపట్టణము గోపురములు, తోరణములు ధ్వంసమై సముద్రములో పడినట్లు కనబడినది.

37. రావణునిచే రక్షింపబడిన యీ లంకాపట్టణము బలవేగముగలిగి రామునిదూతయైన కోతి తగులబెట్టినట్లు ఇప్పుడు నాకు స్వప్నములో కనబడినది.

38. రాక్షసస్త్రీలు నూనెద్రాగి నాట్యముచేయుచు, పెద్దగానవ్వుచు పెద్దధ్వనిచేయుచు, బూడిదతో నిండి పరుషమైన లంకాపట్టణములో ప్రవేశించిరి.

కుమ్భకర్ణాదయ శ్చేమే సర్వే రాక్షసపుఙ్గవాః, 39
రక్తం నివసనం గృహ్య ప్రవిష్టా గోమయహ్రదే.

అపగచ్ఛత నశ్యధ్వం సీతా మాప స రాఘవః, 40
ఘాతయే త్పరమామర్షీ సర్వైః సార్ధం స రాక్షసైః.

ప్రియాం బహుమతాం సీతాం వనవాస మనువ్రతాం, 41
భర్త్సితాం తర్జితాం వాపి నానుమంస్యతి రాఘవః.

తదలం క్రూరవాక్యై ర్వ స్సాన్త్వ మేవాభిధీయతామ్, 42
అభియాచామ వైదేహీ మేతద్ధి మమ రోచతే.

యస్యా మేవం విధ స్స్వప్నః దుఃఖితాయాం ప్రదృశ్యతే, 43
సా దుఃఖై ర్వివిధై ర్ముక్తా ప్రియం ప్రాప్నో త్యనుత్తమమ్.

భర్త్సితామపి యాచధ్వం రాక్షస్యః కిం వివక్షయా, 44
రాఘవాద్ధి భయం ఘోరం రాక్షసానా ముపస్థితమ్.

ప్రణిపాత ప్రసన్నా హి మైథిలీ జనకాత్మజా, 45
అల మేషా పరిత్రాతుం రాక్షసీ ర్మహతో భయాత్.

అపి చాస్యా విశాలాక్ష్యా నకించి దుపలక్షయే, 46
విరూప మపి చాఙ్గేషు సుసూక్ష్మమపి లక్షణమ్.

ఛాయావైగుణ్యమాత్రంతు శఙ్కే దుఃఖ ముపస్థితమ్, 47
అదుఃఖార్హా మిమాం దేవీం వైహాయస ముపస్థితామ్.

39. కుంభకర్ణుడు మొదలయిన యీ రాక్షసోత్తములందఱు, ఎఱ్ఱని కట్టుబట్టలుదాల్చి గోమయపుమడుగులో ప్రవేశించిరి.

40. తొలగిపోవుడు. నశించిపోయెదరు. ఆ రామచంద్రుడు సీతను పొందినాడు. పరమకోపియైన రాముడు రాక్షసులందఱితోసహా లంకను నశింపజేయును.

41. ప్రియురాలు, మిక్కిలి ఇష్టమైనది, అరణ్యవాసములోకూడ అనుసరించియున్నదిఅగు సీతను భయపెట్టినను, బెదరించినను రామచంద్రు డంగీకరింపడు.

42. అందువలన మీ క్రూరవాక్యములు చాలింపుడు. మంచిమాటలనే పలుకుడు. సీతాదేవిని బతిమాలుకొందము. నాకిదియే మంచిదనిపించు చున్నది.

43. దుఃఖపెట్టబడుచున్న యెవతెవిషయమై యిటువంటి కల కన బడినదో, ఆమె వివిధములయిన దుఃఖములనుండి విడువబడినదై అత్యుత్తము డైన ప్రియుని పొందును.

44. ఓ రాక్షసస్త్రీలలారా! అడుగుట యెందులకు? ఆమెను భయ పెట్టినను యాచింపుడు. రామునివలన, రాక్షసులకు ఘోరమైనభయము వచ్చిపడినది.

45. జనకసుతయైన ఈసీత నమస్కారముచే ప్రసన్నురాలై రాక్షస స్త్రీలను పెద్దభయమునుండి రక్షించుటకు సరిపడును.

46. మఱియు విశాలనేత్రయైన యీామె అవయవములలో వికృత మయిన లక్షణము కొంచెముకూడ నాకు కనిపించుటలేదు.

47. దుఃఖమునకు తగనిది, విమానమును జేరిన యీ సీతాదేవికి కాంతి మాఱుటమాత్రమే వచ్చినదుఃఖమని నేను తలచెదను.

అర్థసిద్ధింతు వైదేహ్యాః పశ్యా మ్యహ ముపస్థితామ్, 48
రాక్షసేన్ద్రవినాశం చ విజయం రాఘవస్యచ.

నిమి త్తభూత మేతత్తు శ్రోతు మస్యా మహత్ప్రియమ్, 49
దృశ్యతేచ స్ఫురచ్చక్షుః పద్మపత్ర మివాయతమ్.

ఈషచ్చ హృషితో వాస్యా దక్షిణాయా హ్యదక్షిణః, 50
అకస్మాదేవ వైదేహ్యా బాహు రేకః ప్రకంపతే.

కరేణుహ స్త ప్రతిమః సవ్యశ్చోరు రను త్తమః, 51
వేపమానః సూచయతి రాఘవం పురతః స్థితమ్.

పక్షీచ శాఖానిలయః ప్రహృష్టః, 52
పునపున శ్చో త్తమసా న్త్వవాదీ,
సుస్వాగతాం వాచ ముదీరయాణః,
పునఃపున శ్చోదయతీవ హృష్టః.

తతః సా హ్రీమతీ బాలా భర్తు ర్విజయహర్షితా, 53
అవోచ ద్యది త త్తథ్యం భవేయం శరణంహి వః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
త్రిజటా స్వప్నో నామ సప్తవింశః సర్గః.

48. సీతాదేవికి కార్యసిద్ధిసమీపించినట్లు నేను చూచుచున్నాను. రాక్షసరాజునకు నాశము, రామచంద్రునకు విజయమునాకు కనబడుచున్నది.

49. ఇది ఈమెకు జరుగు గొప్పసంతోషవిషయమును వినుటకు ఇది సూచకమైనది. పద్మపురేకువలె దీర్ఘమైన యీమెకన్ను అదరుచున్నట్లు కనబడుచున్నది.

50. దాక్షిణ్యము (దయ) గల ఈ జానకి యెడమబాహువు, ఒకటియే కొంచెము పులకించినదై, హఠాత్తుగా మిక్కిలి కదలుచున్నది.

51. ఆడుఏనుగుతుండమును బోలినదై, అత్యుత్తమమైన యీమె యెడమతొడ కంపించుచు, రాముడు ఎదురుగనుండినట్లు సూచించుచున్నది.

52. కొమ్మమీదనున్న పక్షికూడ మిక్కిలి సంతోషించినదై మాటి మాటికి మంచి పలుకు పలుకుచు, ప్రియమైన బంధువువచ్చినట్లు పలుకుచు, సంతోషించుచు తిరిగితిరిగి సూచించుచున్నట్లున్నది.

53. అంతట ఆ సీత, సిగ్గుపడినదై, భర్తవిజయమునకు సంతసించినదై ఆ మాట నిజమైనచో నేను మీకు రక్షణ చేయుదాననగుదునని యనెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
త్రిజటా స్వప్నో నామ సప్తవింశః సర్గః.

## అష్టావింశః సర్గః

# ఉద్బంధన వ్యవసాయః

సా రాక్షసేన్ద్రస్య వచో నిశమ్య, 1
తద్రావణస్యా ప్రియ మప్రియార్తా,
సీతా వితత్రాస యథా వనాన్తే
సింహాభిపన్నా గజరాజకన్యా.

సా రాక్షసీమధ్య గతా చ భీరు 2
ర్వాగ్భి ర్భృశం రావణతర్జితాచ,
కాన్తారమధ్యే విజనే విసృష్టా
బాలేవ కన్యా విలలాప సీతా.

సత్యం బతేదం ప్రవదన్తి లోకే 3
నాకాలమృత్యు ర్భవతీతి సన్తః,
యత్రాహ మేవం పరిభర్త్స్యమానా
జీవామి కించి త్క్షణ మప్యపుణ్యా.

సుఖాద్విహీనం బహు దుఃఖపూర్ణ 4
మిదంతు నూనం హృదయం స్థిరం మే,
విదీర్యతే య న్న సహస్రధాద్య
వజ్రాహతం శృంగ మివాచలస్య.

నైవాస్తి దోషో మమ నూన మత్ర 5
వధ్యాహ మస్యా ప్రియ దర్శనస్య,
భావం న చాస్యాహ మలం ప్రదాతు
మలం ద్విజో మంత్రమివా ద్విజాయ.

అష్టావింశః సర్గః

# ఉద్బంధన వ్యవసాయః

1. రాక్షసరాజైన రావణుడు పలికిన అనిష్టమైన వాక్యములువిని సీత అనిష్టముల నూహించుటచే పీడితురాలై, అరణ్యముచివరలో సింహము బారినిపడిన ఆడేనుగుపిల్లవలె భయపడెను.

2. భయశీలయైన సీత, రాక్షసస్త్రీల మధ్యలో పడి, రావణుని వాక్యములచే మిక్కిలి భయపెట్టబడి, నిర్జనమైన అరణ్యముమధ్యలో విడువబడిన లేతవయస్సుగల కన్యకవలె విలపించెను.

3. లోకములో పెద్దలు అకాలమృత్యువురాదని పలుకుదురు. ఇది సత్యమే. ఎందుచేతననగా ఈవిధముగ అంతట భయపెట్టబడుచు, కొంచెము కూడ పుణ్యములేనిదాననైన నేను క్షణముకూడ జీవించుచున్నాను.

4. సుఖరహితమైనది, అనేకదుఃఖములతో నిండినది, అగు ఈ నా హృదయము, వజ్రాయుధముచే కొట్టబడని పర్వతశిఖరమువలె, ఇప్పుడు వేలకొలదిగ ముక్కలుకాకుండుటచే నిశ్చయముగా గట్టిది.

5. ఈ విషయమున నిశ్చయముగా నా దోసములేదు. అప్రియముగ కనబడు రావణునకు నేను చంపదగినదానను. ద్విజుడు (ఉపనయన సంస్కారము గలవాడు) ద్విజుడుకానివానికి వేదమంత్రమునువలె ఈతనికి నేను హృదయము నీయజాలను.

నూనం మమాంగా న్యచిరా దనార్యః 6
శస్త్రైః శితై శ్ఛేత్స్యతి రాక్షసేన్ద్రః,
తస్మి న్ననాగచ్ఛతి లోకనాథే
గర్భస్థజన్తో రివ శల్యకృన్తః.

దుఃఖం బతేదం మమ దుఃఖితాయా 7
మాసౌ చిరా యాధిగమిష్యతో ద్వౌ,
బద్ధస్య వధ్యస్య తథా నిశాన్తే
రాజాపరాధా దివ తస్కరస్య.

హా రామ! హా లక్ష్మణ! హా సుమిత్రే 8
హా రామమాతః! సహ మే జనన్యా,
ఏషా విపద్యా మ్యహ మల్పభాగ్యా
మహార్ణవే నౌ రివ మూఢవాతా.

తరస్వినౌ ధారయతా మృగస్య 9
సత్త్వేన రూపం మనుజేన్ద్రపుత్రౌ,
నూనం విశస్తౌ మమ కారణాత్తౌ
సింహర్షభౌ ద్వావివ వైద్యుతేన.

నూనం స కాలో మృగరూపధారీ 10
మా మల్పభాగ్యాం లులుభే తదానీమ్,
యదార్యపుత్రం విససర్జమూఢా
రామానుజం లక్ష్మణ పూర్వజంచ.

హా రామ! సత్యవ్రత! దీర్ఘబాహో! 11
హా పూర్ణచన్ద్ర ప్రతిమానవక్త్ర,
హా జీవలోకస్య హితః ప్రియశ్చ
వధ్యాం న మాం వేత్సి హి రాక్షసానామ్.

6. లోకములకు ప్రభువయిన శ్రీరాముడు రాకున్నచో, దుష్టుడైన రాక్షసరాజు తీక్ష్ణమైన ఆయుధములచే గర్భమందున్న ప్రాణికి శల్యములు కోసినట్లు నా అవయవములను వెంటనే ఖండించివేయును.

7. దుఃఖించుచున్న నాకు ఈ రెండుమాసములు, రాజనిర్బంధము వలన తెల్లవారుజామున చంపబడదగియుండి, బంధింపబడిన దొంగకువలె, చాలకాలమునకు గడుచును. ఇది నాకు మఱింతకష్టము.

8. ఓ రామా! ఓ లక్ష్మణా! ఓ సుమిత్రా! ఓ కౌసల్యా ఓ నాతల్లీ! మందభాగ్యరాలనైన నేను, మహాసముద్రములో సుడిగాలిబారిపడిన నావ వలె నశించుచున్నాను.

9. మృగరూపధారియైన జంతువుచే కూరులు, ప్రభుపుత్రులు ఇద్దరు నామూలమున, పిడుగుచే సింహవృషభములవలె నిశ్చయముగాచంపబడినారు.

10. నిజముగా ఆకాలము మృగరూపమును ధరించి, మందభాగ్యురాలనైన నన్నప్పుడు లోభపెట్టినది. అందువలన తెలివితక్కువ దాననై లక్ష్మణుని సోదరుడైన రామునికూడ వదలిపెట్టితిని.

11. ఓ రామా! సత్యవ్రతము కలవాడా! పూర్ణచంద్రుని బోలిన ముఖము కలవాడా! ప్రాణిసమూహమునకు ప్రియమైనవాడా! హితమైనవాడా! నన్ను రాక్షసులు చంపుచున్నట్లుగా ఎఱుగవుగదా!

అనన్యదేవత్వ మియం క్షమాచ 12
భూమౌచ శయ్యా నియమశ్చ ధర్మే,
పతివ్రతాత్వం విఫలం మమేదం
కృతం కృతఘ్నే ష్వివ మానుషాణామ్.

మోఘోహి ధర్మశ్చరితో మమాయం 13
తథైకపత్నీత్వ మిదం నిరర్థమ్,
యాత్వాం నపశ్యామి కృశావివర్ణా
హీనా త్వయా సంగమనే నిరాశా.

పితుర్నిదేశం నియమేన కృత్వా 14
వనా న్నివృత్త శ్చరితవ్రతశ్చ,
స్త్రీభిస్తు మన్యే విపులేక్షణాభి
స్త్వం రంస్యసే వీతభయః కృతార్థః.

అహంతు రామ త్వయి జాతకామా 15
చిరం వినాశాయ నిబద్ధభావా,
మోఘం చరిత్వా థ తపోవ్రతం చ
త్యక్ష్యామి ధిగ్జీవిత మల్పభాగ్యా.

సా జీవితం క్షిప్ర మిహ త్యజేయం 16
విషేణ శస్త్రేణ శితేన వాపి,
విషస్య దాతా నహి మే ఽస్తి కశ్చి
చ్ఛస్త్రస్య వా వేశ్మని రాక్షసస్య.

శోకాభితప్తా బహుధా విచిన్త్య 17
సీతాథ వేణ్యుద్గ్రథనం గృహీత్వా,
ఉద్బధ్య వేణ్యుద్గ్రథనేన శీఘ్ర
మహం గమిష్యామి యమస్య మూలమ్

12. మఱియొకని దేవునిగా తలంచకుండుట, ఈ ఓరిమి, నేలమీద పడక, ధర్మమునందు ఏకాగ్రత, పాతివ్రత్యము, నా దిది యంతయు, కృతఘ్నుల విషయమునచేసిన మానవులచేతవలె విఫలమైనది.

13. నేను ఆచరించినధర్మము వ్యర్థము. అటులనే ఈ పాతివ్రత్యము నిష్ఫలము. కృశించి వన్నెతరిగియున్న దాననై నిన్ను చూడలేక పోవు చుంటిని. నీవులేక నిన్ను కలసికొనుటలో ఆశలేని దాననైతిని.

14. తండ్రిఆజ్ఞను నియమముతో పాలించి, వనమునుండిమరలి, వ్రతమునుపూర్తిచేసి, విశాలమైన కన్నులుగల స్త్రీలతో భయములేకుండ కృతార్థుడవై క్రీడించెదవని తలచుచుంటిని.

15. రామా! నేను నీయెడల కోరికగలదాననై, చిరకాలమునుండి నా వినాశమునకే హృదయమునకూర్చినదాననై వ్యర్థముగ తపోవ్రతము నాచరించి, మందభాగ్యురాలనై ఛీ! జీవితమును వదలుదును.

16. అట్టినేను విషముచేగాని, పదునైన ఆయుధము (కత్తి) చే గాని ఇచట శీఘ్రముగ జీవితమును వదలివేసెదను. రాక్షసగృహములో నాకు విషమునిచ్చువాడుగాని, ఆయుధమునిచ్చువాడుగాని యొకడునులేడు.

17. సీత, దుఃఖముచే మిక్కిలి బాధపడినదై, అనేకవిధములుగ ఆలోచించి, తరువాతజడయను ఉరినితీసికొని, ఈ జడయను ఉరిత్రాటితో ఉరిపోసికొని, యమునిదగ్గరకు పోయెదననుకొనెను.

ఉపస్థితా సా మృదుసర్వగాత్రా 18
శాఖాం గృహీత్వా ఽథ నగస్య తస్య,
తస్యాస్తు రామం ప్రవిచింతయంత్యా
రామానుజంస్వంచ కులం శుభాంగ్యాః.

శోకానిమిత్తాని తథా బహూని, 19
ధైర్యార్జితాని ప్రవ రాణి లోకే,
ప్రాదుర్నిమిత్తాని తదా బభూవుః,
పురాపి సిద్ధా న్యుపలక్షితాని.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే ఉద్బంధన వ్యవసాయోనామ అష్టావింశః సర్గః.

---

## ఏకోనత్రింశః సర్గః

# శుభనిమిత్తాని

తథాగతాం తాం వ్యథితా మనిన్దితాం 1
వ్యపేతహర్షాం పరిదీనమానసామ్,
శుభాం నిమిత్తాని శుభాని భేజిరే
నరం శ్రియా జుష్ట మివోపజీవినః

తస్యాః శుభం వామమరాళపక్ష్మ 2
రాజీవృతం కృష్ణవిశాలశుక్లమ్,
ప్రాస్పందతైకం నయనం సుకేశ్యా
మీనాహతం పద్మ మివాభితామ్రమ్.

18. మృదువయిన సమస్తశరీరముగల సీత, ఆచెట్టుదగ్గరకువచ్చి, దాని కొమ్మపట్టుకొని, రాముని, లక్ష్మణుని, తనకులమును ఆలోచించుచుండగా, ఆశుభాంగికి,

19. దుఃఖమును శూచింపనివి, అటులనే బహువిధములైనవి, ధైర్యమును కలిగించినవి, లోకములో ఉత్తమములైనవి, వెనుకకూడ సిద్ధములై ఊహింపబడునవిఅగు శకునములు (శుభసూచకములు) అప్పుడు బయలుదేరినవి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే ఉద్బంధన వ్యవసాయోనామ అష్టావింశః సర్గః.

---

## ఏకోనత్రింశః సర్గః

# శుభనిమిత్తాని

1. ఆ స్థితిలోనుండినది, బాధపెట్టబడినది, నిందింపబడనిది, తొలగిపోయిన సంతోషముగలది, మిక్కిలి దీనమైనమనస్సుగలది, శుభలక్షణముగలదియగు సీతను, సంపదతోగూడినవానిని సేవకులవలె శుభసూచకములయిన శకునములు సేవించినవి.

2. చక్కని కేశములుగల సీతాదేవియొక్క శుభమైనది, వక్రమైన నేత్రరోమములవరుసతోగూడినది, నలుపు విస్తారమైన తెలుపుగలదియగు ఎడమకన్ను ఒక్కటే, చేపకొట్టిన ఎఱ్ఱనిపద్మమువలె మిక్కిలిగా కదలెను.

భుజశ్చ చార్వంచితపీనవృత్తః 3
పరార్థ్యకాలాగరుచందనార్హః,
అనుత్తమేనాధ్యుషితః ప్రియేణ
చిరేణ వామః సమవేప తాశు.

గజేన్ద్రహస్తప్రతిమశ్చ పీన 4
స్తయో ర్ద్వయో స్సంహతయో స్సుజాతః,
ప్రస్పందమానః పున రూరు రస్యా
రామం పురస్తా త్స్థిత మాచచక్షే.

శుభం పున ర్హేమసమానవర్ణ 5
మీషద్రజోధ్వస్త మివామలాక్ష్యాః,
వాసః స్థితాయా శ్శిఖరాగ్రదత్యాః
కించి త్పరిస్రంసత చారుగాత్ర్యాః.

ఏతై ర్నిమిత్తై రపరై శ్చ సుభ్రూః 6
సంబోధితా ప్రాగపి సాధుసిద్ధైః,
వాతాతపక్లాన్త మివ ప్రణష్టం
వర్షేణ బీజం ప్రతిసంజహార.

తస్యాః పున ర్బింబఫలాధరోష్ఠం 7
స్వక్షిభ్రుకేశాన్తమరాళపక్ష్మ,
వక్త్రం బభాసే స్మితశుక్లదంష్ట్రం
రాహోర్ముఖా చ్చంద్ర ఇవ ప్రముక్తః.

3. అందముగానొప్పి బలసి గుండ్రముగా ఉన్నది, మంచికృష్ణాగరు పూచుకొనుటకు తగినది, అత్యుత్తముడైన ప్రియునిచే అధిష్ఠింపబడినది అగు ఎడమభుజము చాలసమయము తొందరగా అదిరినది.

4. ఏనుగుతుండమును బోలినది, బలిసినది, కలిసియున్న వానిలో చక్కనిది అగుసీతతొడ కదలుచు శ్రీరాముడు ఎదురుగ ఉండినట్లుచెప్పెను.

5. మంగళకరమైనది, బంగారముతో సమానమైన రంగుకలది, కొంచెముగ బూడిదచల్లినట్లున్నది, స్వచ్ఛమైనకన్నులు కలిగి దానిమ్మగింజల వంటి పళ్ళుగలిగి అందమైన శరీరముగలిగియున్న సీతాదేవి కట్టుబట్ట కొంచెము జారెను.

6. చక్కని కనుబొమ్మలుగల సీత, ఈ శకునములచేతను, అంతకు ముందు బాగుగ సిద్ధములైన ఇతరశకునములచేతను, తగురీతిగ బోధింపబడినదై, గాలికి, ఎండకు వాడి నశించిపోయిన బీజము (గింజ) వర్షముచేతనువలె, తిరిగి హెచ్చుగ సంతోషించెను.

7. దొండపండువంటి క్రిందిపెదవిగలది, చక్కనికన్నులు, కను రెప్పలు, శిరోజములకొనలు, వంకరైన నేత్రరోమములు గలది, చిఱునవ్వుచే తెల్లనయిన పళ్లుగలది అగు ఆమెముఖము, రాహుముఖమునుండి విడువ బడిన చంద్రునివలె ప్రకాశించెను.

సా వీతశోకా వ్యపనీతతన్ద్రీ 8
శాన్తజ్వరా హర్షవివృద్ధసత్త్వా,
అశోభతార్యా వదనేన శుక్లే,
శీతాంశునా రాత్రి రివోదితేన.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
శుభనిమిత్తానినామ ఏకోనత్రింశః సర్గః.

---

## త్రింశః సర్గః

# హనూమత్కృత్యాకృత్యవిచిన్తనమ్

హనుమా నపి విశ్రాన్తః సర్వం శుశ్రావ తత్త్వతః, 1
సీతాయా స్త్రిజటాయాశ్చ రాక్షసీనాంచ తర్జనమ్.

అవేక్షమాణ స్తాం దేవీం దేవతా మివ నన్దనే, 2
తతో బహువిధాం చింతాం చింతయామాస వానరః.

యాం కపీనాం సహస్రాణి సుబహూ న్యయుతానిచ, 3
దిక్షు సర్వాసు మార్గన్తే సేయ మాసాదితా మయా.

చారేణతు సుయుక్తేన శత్రోః శక్తి మవేక్షతా, 4
గూఢేన చరతా తావ దవేక్షిత మిదం మయా.

రాక్షసానాం విశేషశ్చ పురీ చేయ మవేక్షితా, 5
రాక్షసాధిపతే రస్య ప్రభావో రావణస్యచ.

8. పోగొట్టబడిన దుఃఖముగలది, తొలగింపబడిన మాంద్యముగలది, శాంతించిన తాపముగలది, సంతోషముచే హెచ్చిన బలముగలది యగు పూజ్యురాలైన సీత, ముఖముతో శుక్లపక్షమునఉదయించిన చంద్రునితో గూడిన రాత్రివలె శోభిల్లెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
శుభనిమిత్తానినామ ఏకోనత్రింశః సర్గః.

---

## త్రింశః సర్గః

# హనూమత్కృత్యాకృత్యవిచిన్తనమ్

1. హనుమంతుడును చెట్టుపై విశ్రమించియున్నవాడై, సీత, త్రిజటల మాటలను, రాక్షసస్త్రీల బెదరింపులను సర్వమును యథార్థముగా (మూల ముట్టుగా) వినెను.

2. నందనవనములో దేవతవలెనున్న సీతాదేవిని చూచుచు, ఆ కపి అనేక విధములయిన ఆలోచనల నాలోచించెను.

3. ఎవతెను వేలు, పదివేలు అసంఖ్యాకులు అయిన కపులు (కోతులు) అన్నిదిక్కులందు వెదకుచున్నారో, ఆమెను నేను కనుగొంటిని.

4. చక్కని ఏకాగ్రతగలిగి, శత్రువుశక్తిని చూచుచు, రహస్యముగ సంచరించుచారుడనైన నాచే ఇది చూడబడినది.

5. రాక్షసులకుగల విశేషములను ఈ లంకాపురిని చూచితిని. రాక్షసరాజయిన రావణుని ప్రభావమును చూచితిని.

యుక్తం తస్యా ప్రమేయస్య సర్వసత్త్వదయావతః, 6
సమాశ్వాసయితుం భార్యాం పతిదర్శనకాంక్షిణీమ్.

అహ మాశ్వాసయా మ్యేనాం పూర్ణచన్ద్రనిభాననాం, 7
అదృష్టదుఃఖాం దుఃఖార్తాం దుఃఖస్యా న్త మగచ్ఛతీమ్.

యది హ్యహ మిమాం దేవీం శోకోపహతచేతనామ్, 8
అనాశ్వాస్య గమిష్యామి దోషవ ద్గమనం భవేత్.

గతేహి మయి తత్రేయం రాజపుత్రీ యశస్వినీ, 9
పరిత్రాణ మవిన్ద న్త జానకీ జీవితం త్యజేత్.

మయాచ స మహాబాహుః పూర్ణచంద్రనిభాననః, 10
సమాశ్వాసయితుం న్యాయః సీతాదర్శనలాలసః.

నిశాచరీణాం ప్రత్యక్ష మనర్హం చాపి భాషణమ్, 11
కథంను ఖలు కర్తవ్య మిదం కృచ్ఛ్రగతో హ్యహమ్.

అనేన రాత్రిశేషేణ యది నాశ్వాస్యతే మయా, 12
సర్వథా నాస్తి సందేహః పరిత్యక్ష్యతి జీవితమ్.

రామశ్చ యది పృచ్ఛేన్మాం కిం మాం సీతాబ్రవీ ద్వచః, 13
కి మహం తం ప్రతిబ్రూయా మసంభాష్య సుమధ్యమామ్.

సీతాసందేశరహితం మా మిత స్త్వరయాగతమ్, 14
నిర్దహే దపి కాకుత్స్థః క్రుద్ధ స్తీవ్రేణ చక్షుషా.

6. ఇంతింతనరానివాడు, సమస్తప్రాణులయందు దయగలవాడు అగు రామునిభార్యను, భర్తదర్శనమును కోరుచున్నదానిని, ఓదార్చుట నాకు యుక్తము (తగియున్నది).

7. పూర్ణచంద్రునిబోలిన ముఖముకలది, ఇంతకుముందు దుఃఖమును చూడనిది, ఇప్పుడుదుఃఖముచే పీడింపబడుచున్నది, దుఃఖమునకు తుదిని పొందనిది అగు ఈమెను నేనోదార్చెదను.

8. దుఃఖముచే స్మృతినెఱుగని ఈదేవిని నేను ఓదార్చకుండ పోయి నచో నాపోవుట దోషముతో కూడినదియే యగును.

9. నేను వెళ్లిపోయినచో, కీర్తిగల యీ రాజపుత్రిక, జానకీదేవి, రక్షణము నెఱుగక జీవితమును వదలివేయును.

10. గొప్పబాహుపరాక్రమముగలవాడు, పూర్ణచంద్రుని బోలిన ముఖముగలవాడు, సీతను చూచుటకై తత్తరపడుచున్నవాడు అగు రాముని నేనోదార్చుట న్యాయము.

11. రాక్షసస్త్రీల యెదుట మాటాడుటకూడ తగనిది. ఇది నిర్వ హించుటయెట్లు ? నేను సంకటములోబడితిని.

12. ఈ మిగిలిన రాత్రివేళలో నేనోదార్చకుండిన, నీమె జీవిత మును సర్వవిధముల వదలివేయును. సంశయములేదు.

13. సీత నన్నుగూర్చి యేమనినదని రాముడడిగినచో, చక్కని నడుముగల సీతను పలుకరింపక, వానికేమిబదులు చెప్పుదును ?

14. సీతాదేవి వార్తలేకుండ నేనిక్కడనుండి తొందరగావెళ్ళినచో రామచంద్రుడు కోపించినవాడై తీవ్రమైనచూపుతో తగులబెట్టి వేయ వచ్చునుకూడ.

యదిచోద్యోజయిష్యామి భర్తారం రామకారణాత్, 15
వ్యర్థ మాగమనం తస్య స సైన్యస్య భవిష్యతి.

అన్తరం త్వహ మాసాద్య రాక్షసీనా మిహ స్థితః, 16
శనై రాశ్వాసయిష్యామి సంతాపబహుళా మిమామ్.

అహం త్వతితనుశ్చైవ వానరశ్చ విశేషతః, 17
వాచం చోదాహరిష్యామి మానుషీ మిహ సంస్కృతామ్.

యది వాచం ప్రదాస్యామి ద్విజాతిరివ సంస్కృతామ్, 18
రావణం మన్యమానా సా సీతా భీతా భవిష్యతి.

వానరస్య విశేషేణ కథం స్యా దభిభాషణమ్, 19
అవశ్య మేవ వక్తవ్యం మానుషం వాక్య మర్థవత్.

మయా సాన్త్వయితుం శక్యా నాన్యథేయ మనిన్దితా,

సేయ మాలోక్య మే రూపం జానకీ భాషితం తథా, 20
రక్షోభి స్త్రాసితా పూర్వం భూయ స్త్రాసం గమిష్యతి.

తతో జాతపరిత్రాసా శబ్దం కుర్యా న్మనస్వినీ, 21
జానమానాం విశాలాక్షీ రావణం కామరూపిణమ్.

సీతయాచ కృతే శబ్దే సహసా రాక్షసీగణః, 22
నానాప్రహరణో ఘోరః స మే యా ద న్తకోపమః.

తతో మాం సంపరిక్షిప్య సర్వతో వికృతాననాః, 23
వధేచ గ్రహణేచైవ కుర్యు ర్యత్నం యథాబలమ్.

15. శ్రీరామునిమూలమున, మా ప్రభువయిన సుగ్రీవుని దండెత్తి వచ్చుటకు నేను ప్రేరేపించినచో, సైన్యముతోగూడిన ఆతనిరాక వ్యర్థమగును.

16. నేను అవకాశముచూచుకొని, రాక్షసస్త్రీలున్న ఈ చోట నుండియే, సంతాపములతో నిండియున్న ఈమె నోదార్చెదను.

17. నేను చాల చిన్నశరీరము కలవాడను. విశేషించి వానరుడను (కోతిని). మనుష్యులుమాటాడు సంస్కృతభాష నిచట మాటాడెదను.

18. బ్రాహ్మణునివలె సంస్కృతమైనమాటను మాటాడినచో, ఆ సీతాదేవి, నన్ను రావణునిగా తలచుచు భయపడగలదు.

19. ముఖ్యముగ వానరుడు మాటాడుట యెట్లుసరిపడును? కావున తప్పక మనుజులు మాటాడువాక్యమును అర్థమగునట్లు మాటాడవలయును.

నిందింపరాని యీమెను మఱియొకవిధముగ ఊరడిల్లజేయుట తగదు.

20. ఈ సీతాదేవి నా ఆకారమును, మాటనుచూచి ఇంతకుముందే రాక్షసులచే భయపెట్టబడియున్నదై మరల భయమును పొందును.

21. తరువాత ధైర్యముకలదయినను భయముపుట్టి, విశాలాక్షియైన సీత, నన్ను ఇచ్చవచ్చినరూపము ధరింపగల రావణునిగా తెలిసికొనుచు, ధ్వనిచేయును (అఱచును.)

22. సీతాదేవి చప్పుడుచేసినంతనే, రాక్షసస్త్రీసమూహము వెంటనే అనేకవిధములయిన ఆయుధములధరించి, భయంకరమై యమునిబోలినదై వచ్చిపడును.

23. తరువాత వికృతమయిన ముఖములుగల రాక్షసస్త్రీలు అంతట చుట్టుముట్టి, తమబలమునుబట్టి, నన్నుచంపుటకు పట్టుకొనుటకు యత్నము చేయుదురు.

గృహ్య శాఖాః ప్రశాఖాశ్చ స్కన్ధాం శ్చోత్తమశాఖినామ్, 24
దృష్ట్వా విపరిధావన్తం భవేయు ర్భయశంకితాః.

మమ రూపంచ సంప్రేక్ష్య వనే విచరతో మహత్, 25
రాక్షస్యో భయవిత్రస్తా భవేయు ర్వికృతాననాః.

తతః కుర్యు స్సమాహ్వానం రాక్షస్యో రక్షసా మపి, 26
రాక్షసేన్ద్రనియుక్తానాం రాక్షసేన్ద్రనివేశనే.

తే శూలశక్తినిస్త్రింశవివిధాయుధపాణయః, 27
ఆపతేయు ర్విమర్దే ఽస్మిన్ వేగే నోద్వేగకారణాత్.

సంరుద్ధ స్తైస్తు పరితో విధమన్ రక్షసాం బలమ్, 28
శక్నుయాం నతు సంప్రాప్తుం పరంపారం మహోదధేః.

మాం వా గృహ్ణీయు రాప్లుత్య బహవః శీఘ్రకారిణః, 29
స్యాదియం చా గృహీతార్థా మమచ గ్రహణం భవేత్.

హింసాభిరుచయో హింస్యు రిమాం వా జనకాత్మజామ్, 30
విపన్నం స్యా త్తతః కార్యం రామసుగ్రీవయో రిదమ్.

ఉద్దేశే నష్టమార్గే ఽస్మిన్ రాక్షసైః పరివారితే, 31
సాగరేణ పరిక్షిప్తే గుప్తే వసతి జానకీ.

విశస్తేవా గృహీతేవా రక్షోభి ర్మయి సంయుగే, 32
నాన్యం పశ్యామి రామస్య సాహాయ్యం కార్యసాధనే.

24. పెద్దవృక్షములకొమ్మలను, చిన్నకొమ్మలను, కాండములను పట్టుకొని హెచ్చుగదుముకుచున్న నన్నుచూచి, భయముచే శంకించువా రగుదురు.

25. వనములోతిరుగుచున్న నా పెద్ద ఆకారమునుచూచి, రాక్షస స్త్రీలు భయముచే మిక్కిలి చెదరిపోయి, వికృతమైన ముఖములుకల వా రగుదురు.

26. పిమ్మట రాక్షసస్త్రీలు రావణునినివాసములో రాక్షసరాజుచే నియోగింపబడిన రాక్షసులను పిలుపుపెట్టెదరు.

27. వారుశక్తులు, ఖడ్గములు వివిధములయిన ఆయుధములు చేతబట్టిన వారై, కంగారుమూలమున ఈ దొమ్మిలోనికి తొందరగ వచ్చెదరు.

28. ఆరాక్షసులచే అంతటను నిరోధింపబడినవాడనై, రాక్షసుల బలమును చెండాడుచు, మహాసముద్రమున కావలియొడ్డును చేరజాలను.

29. తొందరగపనిచేయు చాలమంది దుమికి నన్నుపట్టుకొననైన పట్టు కొందురు. దానివలన సీత, తెలియవలసినవిషయమును తెలిసికొననిదగును. నన్ను పట్టుకొనుటయు జరిగిపోవును.

30. హింసించుఅలవాటుగల రాక్షసులు ఈజానకినైన హింసించెదరు. దానివలన రామసుగ్రీవులిద్దరు తలబెట్టిన యీపని నశించిపోవును.

31. దారిలేనిది, రాక్షసులు మూగియున్నది, సముద్రముచుట్టియుండి రహస్యముగానుండినదియగు ఈ ప్రదేశములో జానకి నివసించుచున్నది.

32. యుద్ధములో నేను రాక్షసులచే ఖండింపబడినను, పట్టుకొన బడినను శ్రీరామునకు ఈ కార్యమును సాధించుటలో సహాయముచేయు వానిని మఱియొకనిని చూడను.

విమృశంశ్చ నపశ్యామి యోహ తే మయి వానరః, 33
శతయోజనవిస్తీర్ణం లంఘయేత మహోదధిమ్.

కామం హన్తుం సమర్థోఽస్మి సహస్రాణ్యపి రాక్షసామ్. 34
నతు శక్ష్యామి సంప్రాప్తుం పరం పారం మహోదధేః.

అసత్యానిచ యుద్ధాని సంశయో మే న రోచతే, 35
కశ్చ నిస్సంశయం కార్యం కుర్యా త్ప్రాజ్ఞ స్ససంశయమ్.

ప్రాణత్యాగశ్చ వైదేహ్యా భవే దనభిభాషణే, 36
ఏష దోషో మహాన్హి స్యా న్మమ సీతాభిభాషణే.

భూతాశ్చార్థా విపద్యన్తే దేశకాలవిరోధితాః, 37
విక్లబం దూత మాసాద్య తమ సూర్యోదయే యథా.

అర్థా నర్థాంతరే బుద్ధి ర్నిశ్చితాపి న శోభతే, 38
ఘాతయన్తి హి కార్యాణి దూతాః పండితమానినః

న వినశ్యే త్కథం కార్యం వైక్లబ్యం న కథం భవేత్, 39
లఙ్ఘనం చ సముద్రస్య కథం ను న వృథా భవేత్.

కథంను ఖలు వాక్యం మే శృణుయా న్నోద్విజే తవా, 40
ఇతి సంచింత్య హనుమాం శ్చకార మతిమా న్మతిమ్.

రామ మక్లిష్టకర్మాణం స్వబన్ధు మనుకీర్తయన్, 41
నైనా ముద్వేజయిష్యామి తద్బంధుగతమానసామ్,

33. నేను చంపబడినచో నూరామడలు నిడివిగల ఈ సముద్రమును దాటగలవానరుడు ఎవడును, ఆలోచింపగా కనబడుటలేదు.

34. వేలకొలది రాక్షసులను చంపుటకు నేను కడుసమర్థుడనై యుంటిని. కాని సముద్రమున కావలియొడ్డును మాత్రము చేరజాలను.

35. యుద్ధములు అస్థిరములు. జయాపజయముల నిశ్చయము లేనిది. సంశయమునకు నేనిష్టపడను. తెలివిగలవా డెవడు, సంశయములేనిపనిని సంశయముకలదానినిగా చేయును ?

36. మాట్లాడకపోయినచో సీతాదేవి ప్రాణములు విడిచిపెట్టును. నేను సీతాదేవితో మాటాడిన ఇది పెద్దతప్పు అగును.

37. అవివేకియైన దూత లభించినపుడు సిద్ధమైన ప్రయోజనములు కూడ దేశకాలములకు విరుద్ధములై, సూర్యోదయ సమయమందు చీకటివలె నశించిపోవును.

38. కార్యాకార్యముల నడుమ, నిశ్చితమైనను ఊహశోభించదు. పండితులమని అభిమానపడెడి దూతలు పనులను పాడుచేయుచుందురు.

39. ఎట్లు చేసినపని చెడిపోవదో, ఎట్లుమెలగిన అవివేక మేర్పడదో, సముద్రమునుదాటుట యెట్లు వ్యర్థము కాకుండునో ?

40. నామాట నెట్లువినునో, భయపడకుండునో ? అని ఆలోచించి బుద్ధిమంతుడైన హనుమంతు డిట్లూహచేసెను.

41. క్లేశరహితమైన పనులుగల ఆత్మబంధువైన శ్రీరాముని కీర్తించుచు, ఆతనిబంధువులందు నిలిచియున్న మనస్సుగల యీమెను భయపెట్టకుండెదను.

ఇక్ష్వాకూణాం వరిష్ఠస్య రామస్య విదితాత్మనః, 42
శుభాని ధర్మయుక్తాని వచనాని సమర్పయన్.

శ్రావయిష్యామి సర్వాణి మధురాం ప్రబ్రువన్ గిరమ్, 43
శ్రద్ధాస్యతి యథాహీయం తథా సర్వం సమాదధే.

ఇతి స బహువిధం మహానుభావో 44
జగతిపతేః ప్రమదా మవేక్షమాణః,
మధుర మవితథం జగాద వాక్యం
ద్రుమవిటపా న్తర మాస్థితో హనుమాన్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనుమత్కృత్యాకృత్య చిన్తనం నామ త్రింశః సర్గః.

---

## ఏకత్రింశః సర్గః

# రామవృత్తసంశ్రవః

ఏవం బహువిధాం చింతాం చింతయిత్వా మహాకపిః, 1
సంశ్రవే మధురం వాక్యం వైదేహ్యా వ్యాజహారహ.

రాజా దశరథో నామ రథకుఞ్జరవాజిమాన్, 2
పుణ్యశీలో మహాకీ ర్తి రృజు రాసీ న్మహాయశాః.

రాజర్షీణాం గుణశ్రేష్ఠ స్తపసా చ ర్షిభి స్సమః, 3
చక్రవ ర్తికులే జాతః పురందరసమో బలే.

**42, 43.** ఇక్ష్వాకువంశపు రాజులలో శ్రేష్ఠుడై తన్నెరిగిన రామునకు చెందిన, ధర్మయుక్తమయిన వాక్యములను పలుకుచు, తీయగా మాటాడుచు, అన్నివిషయములను వినిపించెదను. ఈమె యే విధముగా నమ్మునో ఆవిధముగ సమస్తమును సమకూర్చెదను.

**44.** మహానుభావుడైన హనుమంతుడు ఈ విధముగ అనేకరీతులుగా ఆలోచించుచు, లోకాధిపతియైన రామునిభార్యను చూచుచు, చెట్టు కొమ్మలలోనుండి, తీయని యథార్థమైనవాక్యము పలికెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే హనూమత్కృత్యాకృత్య చిన్తనం నామ త్రింశః సర్గః.

---

## ఏకత్రింశః సర్గః

# రామవృత్తసంశ్రవః

**1.** ఆ పెద్దవానరుడు ఈ విధముగ అనేకమయిన ఆలోచనలుచేసి, వినుటకు మధురమైనమాట సీతతో పలికెను.

**2.** దశరథుడనురాజుండెను. అతడు రథములు, ఏనుగులు, గుఱ్ఱములు కలిగియుండెను. ఆతఁడు పుణ్యమాచరించు స్వభావముగలవాడు, గొప్పకీర్తి గలవాడు, తిన్నని నడవడిగలవాడు, గొప్పకీర్తిగలవాడునై యుండెను.

**3.** రాజర్షులలో గుణములచే ఉత్తముడు. తపస్సుచే ఋషులతో సమానుడు. చక్రవర్తికులములో పుట్టినవాడు, బలములో దేవేంద్రునితో సమానుడు.

అహింసారతి రక్షుద్రో ఘృణీ సత్యపరాక్రమః, 4
ముఖ్య శ్చేక్ష్వాకువంశస్య లక్ష్మీవాన్ లక్ష్మివర్ధనః.

ప్రార్థివవ్యఞ్జనై ర్యుక్తః పృథుశ్రీః పార్థివర్షభః, 5
పృథివ్యాం చతురంతాయాం విశ్రుతః సుఖద స్సుఖీ.

తస్య పుత్రః ప్రియో జ్యేష్ఠ స్తారాధిప నిభాననః, 6
రామో నామ విశేషజ్ఞః శ్రేష్ఠః సర్వధనుష్మతామ్.

రక్షితా స్వస్య వృత్తస్య స్వజనస్య చ రక్షితా, 7
రక్షితా జీవలోకస్య ధర్మస్య చ పరన్తపః.

తస్య సత్యాభిసన్ధస్య వృద్ధస్య వచనా త్పితుః, 8
సభార్యః సహచ భ్రాత్రా వీరః ప్రవ్రాజితో వనమ్.

తేన తత్ర మహారణ్యే మృగయాం పరిధావతా, 9
రాక్షసా నిహతాః శూరా బహవః కామరూపిణః.

జనస్థానవధం శ్రుత్వా హతౌచ ఖరదూషణౌ, 10
తత స్త్వ మర్షాపహృతా జానకీ రావణేనతు.

వంచయిత్వా వనే రామం మృగరూపేణ మాయయా, 11
సమార్గమాణ స్తాం దేవీం రామ స్సీతా మనిన్దితామ్,
ఆససాద వనే మిత్రం సుగ్రీవం నామ వానరమ్.

తత స్స వాలినం హత్వా రామః పరపురఞ్జయః, 12
ప్రాయచ్ఛ త్కపిరాజ్యం త త్సుగ్రీవాయ మహాబలః.

4. అహింసయందు ప్రీతిగలవాడు, నీచస్వభావము లేనివాడు, దయగలవాడు, సత్యమైన పరాక్రమము గలవాడు, ఇక్ష్వాకువంశమునకు ప్రధానుడు, లక్ష్మిగలవాడు, లక్ష్మిని వృద్ధిచేయువాడు.

5. రాజలక్షణములతో కూడినవాడు, గొప్ప శోభగలవాడు, రాజశ్రేష్ఠుడు, చతుస్సముద్రమధ్యస్థమైన భూమిలో ప్రసిద్ధమైనవాడు, సుఖముల నిచ్చువాడు, సుఖము లనుభవించువాడును.

6. అతనికి ఇష్టమైన జ్యేష్ఠపుత్రుడు, చంద్రునితో సమానమైన ముఖముగలవాడు అగు రాముడనువాడు, విశేషముగ తెలిసినవాడు, ధనుర్ధారులందఱిలో ఉత్తముడును.

7. తన సత్ప్రవర్తనమును రక్షించుకొనువాడు, తనవారిని రక్షించువాడు, ప్రాణిసమూహమును రక్షించువాడు, ధర్మమును రక్షించువాడు, శత్రువులను తపింపజేయువాడు.

8. సత్యనిరతుడు, వృద్ధుడుఅగు తండ్రిమాటవలన, వీరుడయిన రాముడు భార్యతోను, సోదరునితోనుగూడి అరణ్యమునకు వెడలెను.

9. అత డచట మహారణ్యములో వేటాడుచు కామరూపులు క్రూరులు అగు పెక్కుమంది రాక్షసులను హతమార్చెను.

10. జనస్థానములో జరిగిన రాక్షసవధను విని, ఖరదూషణులు చనిపోయినట్లు వినినతరువాత రావణుడు కోపముతో జానకిని అపహరించెను.

11. రావణుడు మాయలేడి రూపమున రాముని వంచించి సీత నపహరించెను. రాముడు, అనిందితయైన సీతాదేవిని అరణ్యములో వెదకుచు, సుగ్రీవుడను వానరుని మిత్రునిగా పొందెను.

12. తరువాత మహాబలశాలి శత్రునాయకుడైన రాముడు, వాలిని కడతేర్చి ఆ వానరరాజ్యమును సుగ్రీవున కిచ్చివైచెను.

సుగ్రీవేణాపి సందిష్టా హరయః కామరూపిణః, 13
దిక్షు సర్వాసు తాం దేవీం విచిన్వంతి సహస్రశః.

అహం సంపాతివచనా చ్ఛతయోజన మాయతమ్, 14
అస్యా హేతో ర్విశాలాక్ష్యాః సాగరం వేగవాన్ప్లుతః.

యథారూపాం యథావర్ణాం యథాలక్ష్మీం చ నిశ్చితామ్, 15
అశ్రౌషం రాఘవస్యాహం సేయ మాసాదితా మయా.

విరరామైవ ముక్త్వా సౌ వాచం వానరపుఙ్గవః, 16
జానకీచాపి త చ్ఛ్రుత్వా విస్మయం పరమంగతా.

తత స్సా వక్రకేశాన్తా సుకేశీ కేశసంవృతమ్, 17
ఉన్నమ్య వదనం భీరుః శింశపా మన్వవైక్షత.

నిశమ్య సీతావచనం కపేశ్చ 18
దిశశ్చ సర్వాః ప్రదిశశ్చ వీక్ష్య,
స్వయం ప్రహర్షం పరమం జగామ
సర్వాత్మనా రామ మనుస్మరన్తీ.

సా తిర్య గూర్ధ్వం చ తథా ప్యధస్తా 19
న్నిరీక్షమాణా త మచిన్త్యబుద్ధిమ్,
దదర్శ పిఙ్గాధిపతే రమాత్యం
వాతాత్మజం సూర్య మివోదయస్థమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే రామవృత్తాంత సంశ్రవో నామ ఏకత్రింశః సర్గః.

13. ఇష్టమైన రూపముదాల్చు కోతులు, సుగ్రీవు డాజ్ఞాపింపగా, అన్నిదిక్కులందు ఆదేవిని వేలకొలదిగా వెదకుచున్నారు.

14. నేను సంపాతిమాటబట్టి నూరామడలు పొడవైన సముద్రమును, విశాలాక్షియైన ఈమెకొఱకై వేగముగా దాటివచ్చితిని.

15. శ్రీరామునినుండి ఎట్టిరూపము, ఎట్టిరంగు, ఎట్టిశోభగలదిగా నిశ్చయముగ వినియుంటినో, అట్టి యీమెను నేను కనుగొంటిని.

16. వానరోత్తము డీ విధముగ మాటాడి, ఊరకుండెను. అదివిని సీతాదేవియు చాల ఆశ్చర్యపడెను.

17. తరువాత, వంకరతిరిగినశిరోజముల కొనలుగలిగి, చక్కనిజుట్టుగల సీత భయపడుచు, శిరోజములు ఆవరించియున్నముఖమునెత్తి శింశపా వృక్షమును క్రమముగా చూచెను.

18. సీత వానరుడు పలికినమాటలువిని, అన్నిదిక్కులు, విదిక్కులు చూచి, మనసార రాముని స్మరించుకొనుచు, తాను పెద్ద సంతోషమును పొందెను.

19. ఆమె అడ్డముగను, మీదికిని, క్రిందికిని పరికించుచు, ఊహింప రాని బుద్ధిగలవాడు, వానరాధిపతి మంత్రిఅగు వాయుసుతుని ఉదయించు చున్న సూర్యునివలె చూచెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే రామవృత్తాంత సంశ్రవో నామ ఏకత్రింశః సర్గః.

## ద్వాత్రింశః సర్గః

# సీతా స్వప్నాది వితర్కః

తతః శాఖాన్తరే లీనం దృష్ట్వా చలితమానసా, 1
వేష్టితార్జునవస్త్రం తం విద్యుత్సంఘాతపిఙ్గలమ్.

సా దదర్శ కపిం తత్ర ప్రశ్రితం ప్రియవాదినమ్, 2
ఫుల్లాశోకోత్కరాభాసం తప్తచామీకరేక్షణమ్.

మైథిలీ చింతయామాస విస్మయం పరమంగతా, 3
అహో భీమ మిదం రూపం వానరస్య దురాసదమ్.

దుర్నిరీక్ష్య మితి జ్ఞాత్వా పునరేవ ముమోహ సా, 4
విలలాప భృశం సీతా కరుణం భయమోహితా.

రామరామేతి దుఃఖార్తా లక్ష్మణేతిచ భామినీ, 5
రురోద బహుధా సీతా మందం మందస్వరాసతీ.

సా తం దృష్ట్వా హరిశ్రేష్ఠం వినీతవ దుపస్థితమ్, 6
మైథిలీ చిన్తయామాస స్వప్నోఽయ మితి భామినీ.

సా వీక్షమాణా పృథు భుగ్నవక్త్రం 7
శాఖామృగేన్ద్రస్య యథోక్తకారమ్,
దదర్శ పిఙ్గాధిపతే రమాత్యం
వాతాత్మజం బుద్ధిమతాం వరిష్ఠమ్.

# ద్వాత్రింశః సర్గః

## సీతా స్వప్నాది వితర్కః

1. తరువాత సీత, కొమ్మలమధ్యను అణగియుండి తెల్లనివస్త్రము చుట్టుకొని, మెఱుపులగుంపువలె పింగళవర్ణమైన ఆతనిచూచి చెదరిపోయిన మనస్సుకలదయ్యెను.

2. సీత అక్కడ అనుకొనియుండి ప్రియముమాటాడుచున్నవాడు, వికసించిన అశోకపు పూలగుంపువలె ప్రకాశించువాడు, కరగిన బంగారువంటి కన్నులుగలవాడు అగు వానరుని చూచెను.

3. జానకీదేవి మిక్కిలి ఆశ్చర్యపడుచు ఆలోచించెను. చూచుటకు వీలులేని యీ వానరుని రూపమెంత భయంకరముగా నున్నది ?

4. చూడశక్యముకానిదని తెలిసికొని ఆమె మరల ఒడలెఱుగని దయ్యెను. సీత భయమోహితయై జాలిగ మిక్కిలి విలపించెను.

5. సీత దుఃఖపీడితయై రామరామ అని, లక్ష్మణా అని, తగ్గిన స్వరముతో మెల్లగ పరిపరి విధముల విలపించెను.

6. వినమ్రమునివలె సమీపమునకువచ్చిన వానర శ్రేష్ఠుని చూచి జానకీదేవి 'ఇది స్వప్నము' అని ఆలోచించెను.

7. వంకరైన పెద్దమూతి నామె పరికించుచు, వానరరాజుచెప్పినట్లు చేయువాడును, సుగ్రీవుని మంత్రి, వాయువునకుకు మారుడు, బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు అగు హనుమంతుని చూచెను.

సా తం నిరీక్ష్యైవ భృశం విసంజ్ఞా, 8
గతాసు కల్పేవ బభూవ సీతా,
చిరేణ సంజ్ఞాం ప్రతిలభ్య భూయో
విచిన్తయామాస విశాలనేత్రా.

స్వప్నే మయాయం వికృతో ఽద్య దృష్టః 9
శాఖామృగః శాస్త్రగణై ర్నిషిద్ధః,
స్వ స్త్యస్తు రామాయ సలక్ష్మణాయ
తథా పితు ర్మే జనకస్య రాజ్ఞః.

స్వప్నోఽపి నాయం నహి మే ఽస్తి నిద్రా 10
శోకేన దుఃఖేనచ పీడితాయాః,
సుఖంహి మే నాస్తి యతోఽస్మి హీనా
తేనేన్దు పూర్ణప్రతిమాననేన.

రామేతి రామేతి సదైవ బుద్ధ్యా 11
విచింత్య వాచా బ్రువతీ తమేవ,
తస్యానురూపాం చ కథా తదర్థ
మేవం ప్రపశ్యామి తథా శృణోమి.

అహం హి తస్యా ద్య మనోభవేన 12
సంపీడితా తద్గతసర్వభావా,
విచిన్తయన్తీ సతతం తమేవ
తథైవ పశ్యామి తథా శృణోమి.

మనోరథః స్యా దితి చిన్తయామి, 13
తథాపి బుద్ధ్యా చ వితర్కయామి,
కిం కారణం తస్య హి నాస్తి రూపం
సువ్యక్తరూపశ్చ వద త్యయం మామ్.

8. ఆ సీత అతనిచూచినంతనే మిక్కిలిచేష్టలు దక్కి, ప్రాణములు పోయినదానితో సమానమైనదాయెను. చాలసేపటికి తెలివివచ్చి, కన్నులు పెద్దవిచేసికొని మరల ఆలోచించెను.

9. ఇప్పుడు నాకు కలలో, శాస్త్రములలో నిషేధింపబడిన, వికృతమైనకోతి కనబడినది. రామునకు, లక్ష్మణునకు, నా తండ్రియైన జనకమహారాజునకు మంగళమగుగాక.

10. ఇది కలకూడకాదు. ఏడుపుతో, దుఃఖముతో పీడింపబడు నాకు నిద్రయేలేదు. చంద్రుని పూర్తిగాపోలినముఖముగల రాముడులేని నాకు సుఖమనునదియే లేదు. (సుఖములేకున్న నిద్ర యెట్లువచ్చును ?)

11. రామా ! రామా ! అని, ఎల్లపుడు బుద్ధితో ఆలోచించి, పలుకుచే అతనినే పలుకుచుండుటచే, దానికి సరిపడిన కథను, దానిఅర్థము ను ఈ విధముగ చూచుచున్నాను, వినుచున్నాను.

12. నేనిప్పుడు అతనికి చెందిన మనస్తాపముచే పీడింపబడినదాననై, అతనిపొందిన సమస్తభావములు కలదాననై, ఎడతెగకుండ వానినే ఆలోచించుచు, ఆ విధముగనే చూచుచున్నాను, వినుచున్నాను.

18. ఇది మనోరథము (కోరుకొనిన కోరిక) అగు ననుకొనుచున్నాను. అయినను బుద్ధిచే సంశయించుచున్నాను. ఏమన, మనోరథమునకు రూపము లేదు. ఇతడు మిక్కిలి స్పష్టమైనరూపముగలవాడై నాతో మాటాడుచున్నాడు.

నమోఽస్తు వాచస్పతయే సవజ్రిణే 14
స్వయంభువే చైవ హుతాశనాయచ,
అనేన చోక్తం యదిదం మమాగ్రతో
వనౌకసా తచ్చ తథాస్తు నాన్యథా.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సీతాస్వప్నాదివితర్కో నామ ద్వాత్రింశః సర్గః

---

## త్రయస్త్రింశః సర్గః

# హనూమజ్జానకీ సంవాదోపక్రమః

సోఽవతీర్య ద్రుమాత్తస్మాద్విద్రుమ ప్రతిమాననః, 1
వినీతవేషః కృపణః ప్రణిపత్యోపసృత్య చ.

తామబ్రవీన్మహాతేజా హనూమాన్ మారుతాత్మజః, 2
శిరస్యఞ్జలి మాధాయ సీతాం మధురయా గిరా.

కాను పద్మపలాశాక్షి క్లిష్టకౌశేయ వాసిని, 3
ద్రుమస్యశాఖా మాలంబ్య తిష్ఠసి త్వ మనిన్దితే.

కి మర్థం తవ నేత్రాభ్యాం వారి స్రవతి శోకజమ్, 4
పుండరీకపలాశాభ్యాం విప్రకీర్ణ మివోదకమ్,

14. ఇంద్రసహితుడైన బృహస్పతికి నమస్కారము. బ్రహ్మకు, అగ్నికి నమస్కారము. నా యెదుట ఈవానరుడు పలికినది పలికినట్లగుగాక. మఱియొకవిధముగ కాకుండుగాక.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సీతాస్వప్నాదివితర్కో నామ ద్వాత్రింశః సర్గః.

---

## త్రయస్త్రింశః సర్గః

# హనూమజ్జానకీ సంవాదోపక్రమః

1. ఆంజనేయుడు ఆ చెట్టునుండి క్రిందికి దిగి, పవడమునుబోలిన ముఖముగలవాడై వినయముతోగూడిన వేషముగలవాడై దీనుడై నమస్కరించి, దగ్గరకు వచ్చి,

2. మహాతేజశ్శాలి, వాయుసుతుడైన హనుమంతుడు, శిరస్సునందు దోసిలిఒగ్గి, సీతాదేవినిగూర్చి మధురమైనమాట మాటాడెను.

3. తామరరేకులవంటి కన్నులు గలదానా! నలిగినపట్టువస్త్రము కట్టుకొనినదానా! నిందింపరానిదానా! నీ వెవతెవు? ఈ చెట్టుకొమ్మ నేల పట్టుకొని యుంటివి?

4. నీ కన్నులనుండి, దుఃఖముచే బయలుదేరిన నీరు, పద్మదళముల నుండి చిమ్మబడిన నీరువలె, ఎందులకు కారుచున్నది?

సురాణా మసురాణాం వా నాగ గంధర్వ రక్షసామ్, 5
యక్షాణాం కింనరాణాం వా కా త్వం భవసి శోభనే.

కా త్వం భవసి రుద్రాణాం మరుతాం వా వరాననే, 6
వసూనాం వా వరారోహే దేవతా ప్రతిభాసి మే.

కిం ను చంద్రమసా హీనా పతితా విబుధాలయాత్, 7
రోహిణీ జ్యోతిషాం శ్రేష్ఠా శ్రేష్ఠా సర్వగుణాన్వితా.

కా త్వం భవసి కల్యాణి త్వ మనిన్దితలోచనే.

కోపాద్వా యదివా మోహా ద్భర్తార మసితేక్షణే, 8
వసిష్ఠం కోపయిత్వా త్వం నాసి కల్యా ణ్యరున్ధతీ.

కోను పుత్రః పితా భ్రాతా భర్తావా తే సుమధ్యమే, 9
అస్మాల్లోకా దముం లోకం గతం త్వ మనుశోచసి.

రోదనా దతినిఃశ్వాసా ద్భూమిసంస్పర్శనాదపి, 10
న త్వాం దేవీ మహం మన్యే రాజ్ఞః సంజ్ఞావధారణాత్.

వ్యఞ్జనాని చ తే యాని లక్షణాని చ లక్షయే, 11
మహిషీ భూమిపాలస్య రాజకన్యాసి మే మతా.

రావణేన జనస్థానా ద్బలా దపహృతాయది, 12
సీతా త్వ మసి భద్రం తే త న్మమాచక్ష్వ పృచ్ఛతః.

యథాహి తవ వై దైన్యం రూపం చా ప్యతిమానుషమ్, 13
తపసా చాన్వితో వేష స్త్వం రామమహిషీ ధ్రువమ్.

5. చక్కనిదానా ! నీవు దేవతలు, అసురులు, నాగులు, గంధర్వులు, రక్షస్సులు, యక్షులు, కిన్నరులు అను వీరిలో ఎవరికైన సంబంధించినదాన వగుదువా !

6. మంచిముఖము కలదానా! నీవు రుద్రులకో, మరుత్తులకో, వసువులకో చెందినదాన వగుదువా ? ఓ అందకత్తియా ! నీవు నాకు దేవతగా కనిపించుచున్నావు.

7. చంద్రునికి దూరమై, అంతరిక్షమునుండి పడిన, నక్షత్రములలో శ్రేష్ఠమైన, సమస్తగుణములుకలిగి ఉత్తమమైన రోహిణివా ?

మంగళమూర్తీ! దోషమెన్నరాని కన్నులుగలదానా! నీ వెవతెవు ?

8. కల్యాణీ! కోపమువలనగాని, భ్రాంతిచేగాని, భర్తయైన వసిష్ఠుని కోపింపజేసి వచ్చిన అరుంధతీదేవివి కాదుగదా !

9. చక్కని నడుముకలదానా ! ఈ లోకమునుండి పరలోకమునకు వెళ్లిన పుత్రుడా, తండ్రియా, సోదరుడా, భర్తయా ? ఎవని గూర్చి నీవు దుఃఖించుచున్నావు ?

10. ఏడ్చుటవలన, హెచ్చుగా నిట్టూర్చుటవలన, భూమిని తాకియుండుటవలన, రాజలక్షణముల నిర్ధారణవలనను నేను నిన్ను దేవినిగా తలపను.

11. నీకుగల చిహ్నములు, లక్షణములు గుర్తింపగా నీవు ఒక భూపాలునకు పట్టపురాణివైన రాజకన్యవుగా తెలియుచున్నావు.

12. రావణుడు జనస్థానమునుండి బలాత్కారముగ తీసికొని వచ్చిన సీతవు నీవగుదువు. అయినచో నీకు మేలే. అట్లయిన నే నడుగుదానికి బదులు చెప్పుము.

13. నీ దైన్యము, మనుష్యులనుమించిన నీ సౌందర్యము, తపస్సుతో గూడిన నీ వేషము వీనినిబట్టి, నీవు నిశ్చయముగ రాముని పట్టపుదేవివి.

సా తస్య వచనం శ్రుత్వా రామకీర్తనహర్షితా, 14
ఉవాచ వాక్యం వైదేహీ హనుమన్తం ద్రుమాశ్రితమ్.

పృథివ్యాం రాజసింహానాం ముఖ్యస్య విదితాత్మనః, 15
స్నుషా దశరథస్యాహం శత్రుసైన్యప్రమాథినః.

దుహితా జనకస్యాహం వైదేహస్య మహాత్మనః, 16
సీతాచ నామ నామ్నాహం భార్యా రామస్య ధీమతః.

సమా ద్వాదశ తత్రాహం రాఘవస్య నివేశనే, 17
భుఞ్జానా మానుషాన్ భోగాన్ సర్వకామసమృద్ధినీ.

తత స్త్రయోదశే వర్షే రాజ్యే చేక్ష్వాకునన్దనమ్, 18
అభిషేచయితుం రాజా సోపాధ్యాయః ప్రచక్రమే.

తస్మి న్సంభ్రియమాణేతు రాఘవస్యాభిషేచనే, 19
కైకేయీ నామ భర్తార మిదం వచన మబ్రవీత్.

న పిబేయం న ఖాదేయం ప్రత్యహం మమ భోజనమ్, 20
ఏష మే జీవితస్యాంతో రామో య ద్యభిషిచ్యతే.

య త్త దుక్తం త్వయా వాక్యం ప్రీత్యా నృపతిసత్తమ, 21
తచ్చే న్నవితథం కార్యం వనం గచ్ఛతు రాఘవః.

స రాజా సత్యవాగ్దేవ్యా వరదాన మనుస్మరన్, 22
ముమోహ వచనం శ్రుత్వా కైకేయ్యాః క్రూర మప్రియమ్.

14. సీత హనుమంతుని మాటవిని, శ్రీరాముని కొనియాడుటచే సంతోషించినదై, వానరుడైన హనుమన్తునితో నిట్లనెను.

15. భూమిలోనుండెడి రాజసింహములలో ప్రధానుడు, తన్నెతి నవాడు, శత్రుసైన్యములను అణచివేయువాడు అగు దశరథునకు నేను కోడలను.

16. విదేహాధిపతి మహాత్ముడుఅగు జనకునకు నేను కూతురను. నా పేరు సీత, బుద్ధిమంతుడైన రామునకు భార్యను.

17. అక్కడ శ్రీరామభవనములో నేను పండ్రెండు సంవత్సరములు మనుష్యభోగముల ననుభవించుచు, సమస్తమైనకోరికల సమృద్ధికలదాననై యుంటిని.

18. తరువాత పదుమూడవయేట, ఇక్ష్వాకువంశమున కానందము లిగించుపుత్రుని రాజు ఉపాధ్యాయసహితుడై పట్టాభిషేకముచేయుటకు పక్రమించెను.

19. శ్రీరామునకు పట్టాభిషేకము సంసిద్ధముకాగా, కైకేయియను ార్య భర్తతో ఈ మాటనసెను.

20. రామునకు పట్టాభిషేకము చేసినచో, నీరు త్రాగను; ప్రతి దినము నేనుచేయు భోజనమును చేయను. ఇదియే నా జీవితమునకు తుది.

21. రాజోత్తమా! నీవు ప్రేమతో పలికినమాటను, వ్యర్థము చేయకుండ దలచినచో రాముడు అరణ్యమునకు వెళ్లునుగాక.

22. సత్యమైన పలుకుగలరాజు, ఆ దేవికిచ్చిన వరమును స్మరించుచు, కైకపలికినక్రూరము అనిష్టముఅగు మాటవిని మూర్ఛపడెను.

తతస్తు స్థవిరో రాజా సత్యే ధర్మే వ్యవస్థితః, 23
జ్యేష్ఠం యశస్వినం పుత్రం రుదన్ రాజ్య మయాచత.

స పితు ర్వచనం శ్రీమా నభిషేకాత్పరం ప్రియం, 2
మనసా పూర్వ మాసాద్య వాచా ప్రతిగృహీతవాన్.

దద్యాన్న ప్రతిగృహ్ణీయా న్నబ్రూయా త్కించి దప్రియమ్, 25
అపి జీవితహేతో ర్వా రామ స్సత్యపరాక్రమః.

స విహాయో త్తరీయాణి మహార్హాణి మహాయశాః, 26
విసృజ్య మనసా రాజ్యం జన న్యై మాం సమాదిశత్.

సాహం తస్యాగ్రత స్తూర్ణం ప్రస్థితా వనచారిణీ, 2
నహి మే తేన హీనాయా వాసః స్వర్గేఽపి రోచతే.

ప్రాగేవతు మహాభాగః సౌమిత్రి ర్మిత్రనందనః, 2
పూర్వజ స్యానుయాత్రార్థే ద్రుమచీరై రలంకృతః.

తే వయం భర్తు రాదేశం బహుమాన్య దృఢవ్రతాః,
ప్రవిష్టాః స్మ పురా దృష్టం వనం గంభీరదర్శనమ్.
వసతో దండకారణ్యే తస్యాహ మమితౌజసః, 30
రక్షసాపహృతా భార్యా రావణేన దురాత్మనా.
ద్వౌ మాసౌ తేన మే కాలో జీవితానుగ్రహః కృతః, 31
ఊర్ధ్వం ద్వాభ్యాంతు మాసాభ్యాం తత స్త్యక్ష్యామి జీవితమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనుమజ్జానకీ సంవాదో నామ
త్రయస్త్రింశః సర్గః.

23. అంతట వృద్ధుడైనరాజు సత్యమునందు, ధర్మమునందు నిలచినవాడై జ్యేష్ఠుడు, కీర్తిగలవాడు అగు కుమారుని, రోదనముచేయుచు (ఏడ్చుచు) రాజ్యమును యాచించెను.

24. పట్టాభిషేకముకంటె ప్రియమైన తండ్రిమాటను శ్రీమంతుడైన రాముడు మనసుతో ముందుస్వీకరించి, తరువాత వాక్కుతో అంగీకరించెను.

25. సత్యపరాక్రముడైన రాముడు, ఇతరులకిచ్చును. ఇతరులనుండి తీసికొనడు. ప్రాణమునిలుచుటకైనను కొంచెమైనను ఇష్టముకాని మాట మాటాడడు.

26. మహాయశస్సుగల రాముడు, మిక్కిలి విలువగల ఉత్తరీయములను (పై వస్త్రములు) వదలి, రాజ్యమును మనస్సుతో వదలి, తల్లికి నన్ను అప్పగించెను.

27. నేనాతనికంటెముందు, వనమందు తిరుగుదానకై బయలుదేరితిని. ఆతడులేకుండిన నాకు స్వర్గమందయినను నివాసము ఇష్టముకాదు.

28. మిత్రుల నానందపెట్టు మహానుభావుడు సుమిత్రాపుత్రుడు లక్ష్మణుడు అన్న ననుసరించి ప్రయాణముచేయుటకు చెట్టచర్మలను ముందుగనే అలంకరించుకొని యుండెను.

29. ఈ మేము ప్రభువుఆజ్ఞను గౌరవించి, గట్టివ్రతము గలవారమై ఇంతకుముందు చూడనిది, గంభీరముగ కనబడు అడవిని ప్రవేశించితిమి.

30. మహాబలశాలియైన ఆ రామునిభార్యనైన నేను, దండకారణ్యమందు నివసించుచుండగా దురాత్ముడైన రావణునిచే అపహరింపబడితిని.

31. రావణుడు రెండుమాసములకాలము నా జీవితము ననుగ్రహించినాడు. రెండుమాసములయిన వెంటనే జీవితమును వదలివేయుదును.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనుమజ్జానకీ సంవాదోనామ
త్రయస్త్రింశః సర్గః.

3338

## చతుస్త్రింశః సర్గః

## రావణశఙ్కా నివారణమ్

తస్యా స్తద్వచనం శ్రుత్వా హనుమాన్ హరియూథపః, 1
దుఃఖా ద్దుఃఖాభిభూతాయాః సాన్త్వ ముత్తర మబ్రవీత్.

అహం రామస్య సందేశా ద్దేవి దూత స్తవాగతః, 2
వైదేహి కుశలీ రామ స్త్వాం చ కౌశల మబ్రవీత్.

యో బ్రాహ్మ మస్త్రం వేదాంశ్చ వేద వేదవిదాంవరః, 3
స త్వాం దాశరథీ రామో దేవి కౌశల మబ్రవీత్.

లక్ష్మణశ్చ మహాతేజా భర్తు స్తే ఽనుచరః ప్రియః, 4
కృతవా ఞ్ఛోకసంతప్తః శిరసా తే ఽభివాదనమ్.

సా తయోః కుశలం దేవీ నిశమ్య నరసింహయోః, 5
ప్రీతిసంహృష్టసర్వాఙ్గీ హనుమన్త మథా బ్రవీత్.

కల్యాణీ బత గాథేయం తావకీ ప్రతిభాతిమా, 6
ఏతి జీవన్త మానన్దో నరం వర్షశతాదపి.

తయా సమాగతే తస్మి న్ప్రీతి రుత్పాదితా ద్భుతా, 7
పరస్పరేణ చాలాపం విశ్వస్తౌ తౌ ప్రచక్రతుః.

తస్యా స్తద్వచనం శ్రుత్వా హనుమాన్ హరియూథపః, 8
సీతాయాః శోకదీనాయాః సమీప ముపచక్రమే.

## చతుస్త్రింశః సర్గః

# రావణశఙ్కా నివారణమ్

1. వానరసంఘమునురక్షించు హనుమంతుడు దుఃఖముపై దుఃఖముతో నలిగిపోయిన సీతాదేవి పలికినవాక్యములను విని ఊరటగలుగునట్లు బదులు చెప్పెను.

2. దేవీ! నేను శ్రీరాముని ఆజ్ఞవలన నీకు దూతనై వచ్చితిని. జానకీ! రాముడు కుశలియై యున్నాడు. నిన్నుగూర్చి కుశలము పలికినాడు.

3. దేవీ! ఎవడు బ్రహ్మాస్త్రము, వేదములను తెలిసినవాడో, ఎవడు వేదవేత్తలలో శ్రేష్ఠుడో ఆ దశరథరాముడు నిన్ను కుశలమడిగినాడు.

4. మహాతేజశ్శాలి, నీ భర్తకు ప్రియమైనసేవకుడు అగు లక్ష్మణుడు శోకముచే తపించుచున్నవాడై, శిరస్సుతో నీకు నమస్కారము చేసినాడు.

5. సీత నృసింహులయిన రామలక్ష్మణుల కుశలమును విని, సంతోష ముచే పొంగిన సమస్తావయవములు కలదై పిమ్మట హనుమంతునితో నిట్లనె

6. బ్రతికియున్న మనుష్యుని నూరు సంవత్సరములకైన ఆనందము పొందును అను లోకప్రసిద్ధమయిన యీ గాథ నాకు మంగళప్రదమైనదిగ తోచుచున్నది (మంచిదిగ).

7. ఆమెతో కలసినపుడు సీతకు ఆంజనేయునియెడల ఆశ్చర్యకర మైన ప్రీతి బయలుదేరెను. వారిరువురును విశ్వాసముగలవారై ఒకరితో నొకరు సంభాషణము చేసిరి.

8. ఆమె పలికిన మాటవిని వానరసంఘాధిపతియైన హనుమంతుడు శోకముచే దీనురాలయిన సితను సమీపింప మొదలుపెట్టెను.

యథా సమీపం స హనుమా నుపసర్పతి, 9
తథా రావణం సా తం సీతా పరిశఙ్కతే.

హో ధి గ్దుష్కృత మిదం కథితం హి యదస్య మే, 10
రూపా న్తర ముపాగమ్య స ఏవాయం హి రావణః.

తా మశోకస్య శాఖాం సా విముక్త్వా శోకకర్శితా, 11
తస్యా మేవా నవద్యాఙ్గీ ధరణ్యాం సముపావిశత్.

హనుమానపి దుఃఖార్తాం తాం దృష్ట్వా భయమోహితామ్,
అవన్దత మహాబాహు స్తతస్తాం జనకాత్మజామ్. 12

సా చైనం భయవిత్రస్తా భూయో నైవా భ్యుదైక్షత.

తం దృష్ట్వా వందమానంతు సీతా శశినిభాననా, 13
అబ్రవీ ద్దీర్ఘ ముచ్ఛ్వస్య వానరం మధురస్వరా.

మాయాం ప్రవిష్టో మాయావీ యది త్వం రావణః స్వయమ్,
ఉత్పాదయసి మే భూయః సంతాపం త న్నశోభనమ్. 14

స్వం పరిత్యజ్య రూపం యః పరివ్రాజక రూపధృత్, 15
జనస్థానే మయా దృష్ట స్త్వం సఏవాసి రావణః.

ఉపవాసకృశాం దీనాం కామరూప నిశాచర, 16
సంతాపయసి మాం భూయః సంతప్తాం త న్నశోభనమ్.

అథవా నైతదేవం హి య న్మయా పరిశఙ్కితమ్, 17
మనసో హి మమ ప్రీతి రుత్పన్నా తవ దర్శనాత్.

9. హనుమంతుడు సీతను సమీపించుచున్నకొలది, ఆమె వానిని రావణుడని శంకించుచుండెను.

10. ఆహా! వీనికి, నాకు సంబంధించిన విషయము చెప్పితిని. ఛీ! ఇది చెడుపనిచేసితిని. మఱియొకరూపమును స్వీకరించి వచ్చిన రావణుడే వీడు.

11. దుఃఖపీడితయైన ఆమె అశోకవృక్షము కొమ్మనువదలి, దోష రహితమైన శరీరముకలదై ఆ భూమిమీదనే కూర్చుండెను.

12. అంతట హనుమంతుడు దుఃఖపీడితయై భయముచే భ్రాంతి చెందియున్న ఆజానకిని పెద్దబాహువులుకలవాడై నమస్కరించెను.

సీత భయముచే బెదరినదై తిరిగి ఈతని చూడకుండెను.

13. చంద్రునితో సమానమైన ముఖముగల సీత, నమస్కరించుచున్న వానరునిచూచి, పెద్దగా నిట్టూర్చి మధురమైనస్వరముతో పలికెను.

14. మాయను ప్రవేశించిన మాయావియైన రావణుడవే నీవయి, తిరిగి నాకు సంతాపమునుకలిగించుట నీకు మంచిదికాదు.

15. జనస్థానమునందు నిజరూపమును వదలి, సన్యాసివేషమును ధరించి కనబడిన ఆ రావణుడవే నీవు.

16. స్వేచ్ఛా రూపముకలవాడా! రాక్షసా! ఉపవాసములచే కృశించి, దీనురాలనై, సంతాపమును పొందింపబడిన నాకు మరల సంతాప మును కలిగించుచున్నావు. అది మంచిదికాదు.

17. లేదా, ఇది ఈ విధముగా నేను శంకించినట్లుకాదు. నిన్ను చూచుటవలన నా మనస్సునకు సంతుష్టి కలిగినది.

యది రామస్య దూతస్త్వ మాగతో భద్ర మస్తుతే, 18
పృచ్ఛామి త్వాం హరిశ్రేష్ఠ ప్రియా రామకథాహి మే.

గుణాన్ రామస్య కథయ ప్రియస్య మమ వానర, 19
చిత్తం హరసి మే నూనం నదీకూలం యథా రయః.

అహో స్వప్నస్య సుఖతా యా హ మేవం చిరా హృతా, 20
ప్రేషితం నామ పశ్యామి రాఘవేణ వనౌకసమ్.

స్వప్నేపి యద్యహం వీరం రాఘవం సహ లక్ష్మణమ్, 21
పశ్యేయం నావసీదేయం స్వప్నోపి మమ మత్సరీ.

నాహం స్వప్న మిమం మన్యే స్వప్నే దృష్ట్వాహి వానరమ్, 22
న శక్యోఽభ్యుదయః ప్రాప్తుం ప్రాప్తశ్చాభ్యుదయో మమ.

కిం ను స్యా చ్చిత్తమోహోఽయం భవేద్వాతగతి స్త్వియమ్ 23
ఉన్మాదజో వికారోవా స్యా దియం మృగతృష్ణికా.

అథవా నాయ మున్మాదో మోహో ప్యున్మాదలక్షణః, 24
సంబుధ్యే చాహ మాత్మాన మిమం చాపి వనౌకసమ్.

ఇత్యేవం బహుధా సీతా సంప్రధార్య బలాబలమ్, 25
రక్షసాం కామరూపత్వా న్మేనే తం రాక్షసాధిపమ్.

ఏతాం బుద్ధిం తథాబుద్ధ్వా సీతా సా తనుమధ్యమా, 26
న ప్రతి వ్యాజహారాథ వానరం జనకాత్మజా.

సీతాయా శ్చిన్తితం బుద్ధ్వా హనుమా న్మారుతాత్మజః, 27
శ్రోత్రానుకూలై ర్వచనై స్తదా తాం సంప్రహర్షయత్.

18. నీవు శ్రీరాముని దూతవైవచ్చినచో నీకు మేలు కలుగుగాక. వానరోత్తమా! నిన్నడుగు చున్నాను. శ్రీరామునికథ నా కిష్టముగదా!

19. వానరా! నాకు ప్రియుడైన రామునిగుణములను చెప్పుము. ప్రవాహము నదియొడ్డునువలె నిజముగా నాచిత్తమును హరించుచుంటివి.

20. ఏమి యీ స్వప్నసౌఖ్యము! చిరకాలమై తీసికొనిరాబడిన నేను శ్రీరాముడు వానరునిపంపగా చూచుచుంటిని.

21. కలలోనైనను నేను లక్ష్మణసహితుడైన రాముని చూచినచో నశించిపోకుండెదను. నాకు స్వప్నముకూడ వైరియే.

22. నేను దీనిని స్వప్నమనుకొనను. కలలో కోతినిచూచిన మేలు కలుగుటకు వీలుపడదు. నాకు మేలుకలిగినదే!

23. ఇది చిత్తభ్రాంతి యగునా? వాతవికారమా? పిచ్చివలన కలిగిన వికారమగునా? ఇది ఎండమావియా? (ఒకదాని నొకటిగాతలచుట)

24. లేదా ఇదిపిచ్చికాదు. చిత్తభ్రాంతి ఉన్మాదమునకు లక్షణము. నేను నన్నును, ఈ వానరునికూడ బాగుగ తెలిసికొనుచున్నాను.

25. సీత ఈ విధముగ అనేకరీతులుగ బలాబలములను నిర్ధారణచేసి, రాక్షసులు కామరూపులుగనుక, ఆతని రాక్షసరాజునుగనే తలచెను.

26. జనకసుత సూక్ష్మమైన నడుముగల ఆ సీత ఈ నిశ్చయమును చేసికొని ఆ వానరునితో తిరిగి మాటాడలేదు.

27. మారుతసుతుడైన హనుమంతుడు, సీతాదేవిని ఆలోచించిన విషయము తెలిసికొని, అప్పుడు వినుటకింపైన మాటలతో ఆమెను మిక్కిలి సంతోషపెట్టెను.

ఆదిత్య ఇవ తేజస్వీ లోకకాన్త శ్శశీ యథా, 28
రాజా సర్వస్య లోకస్య దేవో వైశ్రవణో యథా.

విక్రమేణోపపన్న శ్చ యథా విష్ణు ర్మహాయశాః, 29
సత్యవాదీ మధురవా గ్దేవో వాచస్పతి ర్యథా.

రూపవాన్ సుభగః శ్రీమాన్ కందర్ప ఇవ మూర్తిమాన్, 30
స్థానక్రోధః ప్రహర్తాచ శ్రేష్ఠో లోకే మహారథః.

బాహుచ్ఛాయా మవష్టబ్ధో యస్య లోకో మహాత్మనః. 31

అపకృష్యాశ్రమపదా న్మృగరూపేణ రాఘవమ్, 32
శూన్యే యేనాపనీతాసి తస్య ద్రక్ష్యసి యత్ఫలమ్.

న చిరా ద్రావణం సంఖ్యే యోవధిష్యతి వీర్యవాన్, 33
రోషప్రముక్తై రిషుభి ర్జ్వలద్భి రివ పావకైః.

తేనాహం ప్రేషితో దూతత్స స్త్వత్సకాశ మిహాగతః, 34
త్వద్వియోగేన దుఃఖార్తః స త్వాం కౌశల మబ్రవీత్.

లక్ష్మణశ్చ మహాతేజాః సుమిత్రానందవర్ధనః, 35
అభివాద్య మహాబాహుః స త్వాం కౌశల మబ్రవీత్.

రామస్యచ సఖా దేవి సుగ్రీవో నామ వానరః, 36
రాజా వానరముఖ్యానాం స త్వాం కౌశల మబ్రవీత్.

నిత్యం స్మరతి తే రామః ససుగ్రీవ స్సలక్ష్మణః, 37
దిష్ట్యా జీవసి వైదేహి రాక్షసీవశ మాగతా.

28. సూర్యునివలె తేజస్సుకలవాడు, చంద్రునివలె లోకమునకు మనోహరుడు, కుబేరునివలె లోకమునకంతకు రాజు.

29. గొప్పకీర్తిగల విష్ణువువలె పరాక్రమముతో గూడినవాడు, దేవుడయినబృహస్పతివలె, సత్యమునుపలుకువాడై తీయనిపలుకులుగలవాడు.

30. సౌందర్యముగలవాడు, అందగాడు, శోభగలవాడు, మన్మథుని వంటి ఆకారముగలవాడు, తగినచోట కోపముగలవాడు. అట్టిచోట దెబ్బ తీయువాడు. లోకములో ఉత్తమమైన మహారథుడు.

31. లోకము ఏ మహాత్ముని బాహువునీడ నానుకొనియున్నదో అట్టివాడు శ్రీరాముడు.

32. లేడివేషముతో శ్రీరాముని ఆశ్రమస్థానమునుండి (పర్ణశాలనుండి) బయటికిలాగి, ఎవ్వరులేనిసమయమున నిన్ను తీసికొనివచ్చినవానికి కలుగు ఫలమును చూడగలవు.

33, 34. ఎవడు యుద్ధములో పరాక్రమవంతుడై క్రోధముతో వదలినబాణములచే మండుచున్న అగ్నులచేతను వలె రావణుని నశింపజేయునో ఆతడు పంపినదూతనై నేను నీదగ్గరకిట్లువచ్చితిని. నీవిరహముచే దుఃఖార్తుడైన రాముడు నిన్నుగూర్చి కుశలము పలికినాడు.

35. మహాతేజశ్శాలి, సుమిత్రపుత్రుడు, మహాబాహువు అగు లక్ష్మణుడును నీకు నమస్కరించి కుశలము తెలుపుమనినాడు.

36. దేవీ! రామునకు స్నేహితుడు, వానరోత్తములకు రాజు అగు సుగ్రీవుడను వానరుడు, నీకు కుశలము తెలుపమనినాడు.

37. రాముడు సుగ్రీవునితో లక్ష్మణునితోగూడి, నిన్నెల్లప్పుడు స్మరించుచున్నాడు. జానకీ! అదృష్టవశమున రాక్షసస్త్రీల చేతిలోపడియు నీవు జీవించియున్నావు.

న చిరా ద్ద్రక్ష్యసే రామం లక్ష్మణంచ మహాబలమ్, 38
మధ్యే వానరకోటీనాం సుగ్రీవం చామితౌజసమ్.

అహం సుగ్రీవసచివో హనుమా న్నామ వానరః, 39
ప్రవిష్టో నగరీం లంకాం లంఘయిత్వా మహోదధిమ్.

కృత్వా మూర్ధ్ని పదన్యాసం రావణస్య దురాత్మనః, 40
త్వాం ద్రష్టు ముపయాతోఽహం సమాశ్రిత్య పరాక్రమమ్.

నాహ మస్మి తథా దేవి యథా మా మవగచ్ఛసి, 41
విశఙ్కా త్యజ్యతా మేషా శ్రద్ధత్స్వ వదతో మమ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణ శంకానివారణం నామ చతుస్త్రింశః సర్గః.

---

## పఞ్చత్రింశః సర్గః

# విశ్వాసోత్పాదనమ్

తాం తు రామకథాం శ్రుత్వా వైదేహీ వానరర్షభాత్, 1
ఉవాచ వచనం సౌమ్య మిదం మధురయా గిరా.

క్వ తే రామేణ సంసర్గః కథం జానాసి లక్ష్మణమ్, 2
వానరాణాం నరాణాంచ కథ మాసీ త్సమాగమః.

యాని రామస్య లిఙ్గాని లక్ష్మణస్య చ వానర! 3
తాని భూయ స్సమాచక్ష్వ నమాం శోక స్సమావిశేత్.

38. శీఘ్రకాలములోనే రాముని, మహాబలశాలియైన లక్ష్మణుని, కోట్లకొలది కోతులనడుమ అపరిమితశక్తిగల సుగ్రీవుని చూడగలవు.

39. నేను సుగ్రీవునకు మంత్రిని. హనుమంతుడను వానరుడను. మహాసముద్రమును దాటి లంకాపట్టణమును ప్రవేశించితిని.

40. పరాక్రమమును చేపట్టి దుర్బుద్ధియైన రావణునితలమీద అడుగు పెట్టి, నేను నిన్ను చూచుటకు వచ్చితిని.

41. నీవు నన్నేవిధముగ అనుకొనుచుంటివో, అట్టివాడను కాను. ఈ సంకోచమును వదలిపెట్టుము. నేను చెప్పునది నమ్ముము.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
రావణ శంకానివారణం నామ చతుస్త్రింశః సర్గః.

---

## పఞ్చత్రింశః సర్గః

# విశ్వాసోత్పాదనమ్

1. జానకి వానరోత్తమునివలన ఆ రామకథను విని, తీయనిపలుకులతో సౌమ్యముగ ఇట్లు మాటాడెను.

2. నీకు రామునితో కలయిక యెక్కడ? లక్ష్మణుని నెట్లెఱుగుదువు? వానరులకు, మనుష్యులకు స్నేహ మెట్లయ్యెను?

3. వానరుడా! రాముని గుర్తులేవో, లక్ష్మణుని గుర్తులేవో, నాలో దుఃఖము ప్రవేశించకుండ, విశేషముగా చెప్పుము.

కీదృశం తస్య సంస్థానం రూపం రామస్య కీదృశమ్, 4
కథ మూరూ కథం బాహూ లక్ష్మణస్యచ శంసమే.

ఏవ ముక్తస్తు వైదేహ్యా హనుమాన్ పవనాత్మజః, 5
తతో రామం యథాతత్త్వ మాఖ్యాతు ముపచక్రమే.

జానతీ బత దిష్ట్యా మాం వైదేహి పరిపృచ్ఛసి, 6
భర్తుః కమలపత్త్రాక్షి సంస్థానం లక్ష్మణస్యచ.

యాని రామస్య చిహ్నాని లక్ష్మణస్యచ యానివై, 7
లక్షితాని విశాలాక్షి వదతః శృణుతాని మే.

రామః కమలపత్త్రాక్షః సర్వసత్త్వ మనోహరః, 8
రూపదాక్షిణ్యసంపన్నః ప్రసూతో జనకాత్మజే.

తేజసాదిత్యసంకాశః క్షమయా పృథివీసమః, 9
బృహస్పతిసమో బుద్ధ్యా యశసా వాసవోపమః.

రక్షితా జీవలోకస్య స్వజనస్యచ రక్షితా, 10
రక్షితా స్వస్య వృత్తస్య ధర్మస్యచ పరన్తపః.

రామో భామిని లోకేఽస్మిం శ్చాతుర్వర్ణ్యస్య రక్షితా, 11
మర్యాదానాం చ లోకస్య కర్తా కారయితాచ సః.

అర్చిష్మా నర్చితో నిత్యం బ్రహ్మచర్యవ్రతే స్థితః, 12
సాధూనా ముపకారజ్ఞః ప్రచారజ్ఞశ్చ కర్మణామ్.

రాజవిద్యా వినీతశ్చ బ్రాహ్మణానా ముపాసితా, 13
శ్రుతవా ఞ్శీలసంపన్నో వినీతశ్చ పరన్తపః.

4. రాముని అవయవములకూర్పు ఎట్టిది ? అందమెట్టిది ? తొడలెట్లుండును ? బాహువు లెట్లుండును ? లక్ష్మణునకెట్లుండునో నాకు చెప్పుము.

5. సీత యీ విధముగ అడుగగా, పవనసుతుడైన హనుమంతుడంతట రాముని ఉన్నవాని నున్నట్లుగ చెప్పుటకు మొదలుపెట్టెను.

6. పద్మదళనేత్రీ ! జానకీ ! అదృష్టవశమున, నీ భర్తది, లక్ష్మణునిది అవయవ సన్నివేశమును తెలిసియుండిమే అడుగుచున్నావు.

7. నేను గుర్తించిన రాముని గుర్తులేవో, లక్ష్మణుని గుర్తులేవో, నేను చెప్పెదను వినుము.

8. జానకీ ! రాముడు పద్మదళములవంటి కన్నులుగలవాఁడై, సమస్త జంతువులకు మనోహరుడై, అందముతోను, దయతోను కూడినవాడైపుట్టెను.

9. తేజస్సుచే సూర్యునకు సాటియైనవాడు, ఓర్మిచే భూమికి సమానుడు, బుద్ధిచే బృహస్పతికి తుల్యుడు, కీర్తిచే ఇంద్రుని పోలినవాడు.

10. అతడు ప్రాణిసమూహమును రక్షించువాడు, తనవారిని రక్షించువాడు, శత్రుతాపకుడైన అతడు తననడవడిని, ధర్మమునురక్షించుకొనువాడు.

11. ఓ భామినీ ! రాముడీలోకమునందలి నాలుగు వర్ణములను రక్షించువాడు. అతడు లోకమర్యాదలను (కట్టుబాట్లను) చేయువాడు, చేయించువాడును.

12. తేజస్సుగలవాడై పూజింపబడువాడు, ఎప్పుడును బ్రహ్మచర్య వ్రతమును పాటించువాడు, సజ్జనులకు ఉపకారము చేయనెఱిగినవాడు, ఐహికాముష్మిక కర్మలప్రచారమును తెలిసినవాడుకూడ.

13. రాజవిద్యలో శిక్షను పొందినవాడు, బ్రాహ్మణులనుపాసించువాడు, వినికిడిగలవాడు, మంచిస్వభావముతోకూడినవాడు, వినయము కలవాడు, శత్రుహింసకుడు.

యజుర్వేదవినీతశ్చ వేదవిద్భిః సుపూజితః, 14
ధనుర్వేదే చ వేదేషు వేదాఙ్గేషుచ నిష్ఠితః.

విపులాంసో మహాబాహుః కమ్బుగ్రీవః శుభాననః, 15
గూఢజత్రుః సుతామ్రాక్షో రామో దేవి జనైః శ్రుతః.

దుందుభిస్వననిర్ఘోషః స్నిగ్ధవర్ణః ప్రతాపవాన్, 16
సమః సమవిభక్తాఙ్గో వర్ణం శ్యామం సమాశ్రితః.

త్రి స్థిర స్త్రి ప్రలంబశ్చ త్రిసమ స్త్రిషు చోన్నతః, 17
త్రి తామ్ర స్త్రిషుచ స్నిగ్ధో గమ్భీర స్త్రిషు నిత్యశః.

త్రివలీనాం త్ర్యవనత శ్చతుర్వ్యంగ స్త్రిశీర్షవాన్, 18
చతుష్కల శ్చతుర్లేఖ శ్చతుష్కిష్కు శ్చతుస్సమః.

చతుర్దశ సమద్వన్ద్వ శ్చతుర్దంష్ట్ర శ్చతుర్గతిః, 19
మహోష్ఠహనునాసశ్చ పఞ్చస్నిగ్ధో ఽష్టవంశవాన్.

14. యజుర్వేదమును నేర్చుకొనినవాడు, వేదవేత్తలచే పూజింపబడువాడు, ధనుర్వేదమునందు, ఇతర వేదములందు, వేదాంగములందు ఆరితేరినవాడు.

15. విస్తారమైన మూపులుగలవాడు, గొప్పబాహువులుగలవాడు, శంఖమువంటి కంఠముగలవాడు, మంచి ముఖముగలవాడు. పైకికనబడని భుజసంధిలోని యెముకలుగలవాడు, ఎఱ్ఱనయిన కన్నులుగలవాడు, శ్రీరాముడిట్టివాడని జనులు చెప్పుకొందురు.

16. దుందుభిధ్వనివంటి కంఠధ్వనికలవాడు, నున్ననిరంగుగలవాడు, ప్రతాపవంతుడు, హెచ్చుతగ్గులులేని శరీరముగలవాడు, సరిపడి వేఱైయున్న అవయవములుగలవాడు, శ్యామలవర్ణముగలవాడు.

17. మూడుస్థానములందు (అఱొమ్ము, మణికట్టు, పిడికిలి) గట్టితనము గలవాడు. మూడుస్థానములందు (లింగము, బాహువులు) పొడవుగలవాడు, మూడుస్థానములు (కేశములకొనలు, వృషణములు, పిక్కలు) సమముగా నున్నవాడు. మూడుచోట్ల (పొట్ట, బొడ్డు, హృదయము) ఎత్తుగలవాడు, మూడుచోట్ల (కన్నులకొనలు, గోళ్లు, అరికాళ్ళు) ఎఱుపుగలవాడు. మూడుచోట్ల (పాదరేఖలు, కేశములు, లింగమణి) నునుపుగలవాడు. మూడింట (మాట, నడక, బొడ్డు) ఎప్పుడు గాంభీర్యముగలవాడు.

18. మూడువళులు (పొట్టమీది ముడుతలు) గలవాడు. వంగిన మూడు (స్తనములు, స్తనాగ్రములు పాదరేఖలు) గలవాడు. నాలుగు (కంఠము, పృష్ఠము, పిక్కలు) గలవాడు. మూడు సుడులతోగూడిన శిరస్సుకలవాడు. నాలుగు కళలు (వేదములు) గలవాడు. నాలుగు రేఖలుగలవాడు. నాలుగు (మోచేతులు మోకాళ్ళు) గలవాడు. నాలుగు (బాహువులు, పిక్కలు, తొడలు, చెక్కిళ్ళు) సమముగానుండినవాడు.

19. పదునాలుగు జంటలు సమానముగనుండినవాడు. నాలుగుకోరలు, నాలుగింటి (సింహము, పెద్దపులి, ఏనుగు, వృషభము) నడకగలవాడు. (దంతములు) గలవాడు, పెద్ద పెదవులు కణతలు ముక్కులుగలవాడు. అయిదు సున్నవయిన అవయవములు (కన్నులు, పండ్లు, చర్మము, పాదములు) కలవాడు, ఎనిమిది పొడవైన ఎముకలుగల అవయవములుగలవాడు.

దశపద్మో దశబృహ త్త్రిభిర్వ్యాప్తో ద్విశుక్లవాన్, 20
షడున్నతో నవతను స్త్రిభి ర్వ్యాప్నోతి రాఘవః.

సత్యధర్మపరః శ్రీమాన్ సంగ్రహానుగ్రహే రతః, 21
దేశకాలవిభాగజ్ఞః సర్వలోకప్రియంవదః.

భ్రాతాచ తస్య ద్వైమాత్రః సౌమిత్రి రపరాజితః, 22
అనురాగేణ రూపేణ గుణై శ్చైవ తథావిధః.

తా వుభౌ నరశార్దూలౌ త్వద్దర్శనసముత్సుకౌ, 23
విచిన్వంతౌ మహీం కృత్స్నా మస్మాభి రభిసంగతౌ.

త్వా మేవ మార్గమాణౌ తౌ విచరన్తౌ వసున్ధరామ్, 24
దదర్శతు ర్మృగపతిం పూర్వజేనావరోపితమ్.

ఋశ్యమూకస్య పృష్ఠేతు బహుపాదపసంకులే, 25
భ్రాతు ర్భయార్త మాసీనం సుగ్రీవం ప్రియదర్శనమ్.

వయంతు హరిరాజం తం సుగ్రీవం సత్యసంగరమ్, 26
పరిచర్యామహే రాజ్యా త్పూర్వజే నావరోపితమ్.

20. పద్మాకారమయిన పది అవయవములు (ముఖము, కన్నులు, నాలుక, పెదవులు, చెలువులు, స్తనములు, గోళ్లు, చేతులు, పాదములు) కలవాడు. పది ఎత్తయిన అవయవములు (వక్షము, శిరస్సు, నుదురు, కంఠము, బాహువులు, మూపులు, బొడ్డు, ప్రక్కలు, వెనుకభాగము, స్వరము) కలవాడు. మూడింటిచే (తేజస్సు, యశస్సు, శోభలు) వ్యాపించినవాడు. తెల్లని రెండు (దంత, నేత్రములు) కలవాడు. ఆఱు ఎత్తయిన అవయవములు (కక్షము, కుక్షి, వక్షము, ముక్కు, మూపు, లలాటము) కలవాడు. తొమ్మిది సూక్ష్మమైనవి (కేశములు, మీసములు, గోళ్లు, లోమములు, మేఢ్రము) కలవాడు. మూడింటిచే (ప్రాతఃకాలమధ్యాహ్నసాయంకాలములందు ధర్మార్థ కామములచే) వ్యాపించియున్నవాడు.

21. సత్యమునందు ధర్మమందు ఆసక్తిగల శ్రీమంతుడు సంగ్రహమునందు (ప్రోగుచేయుటయందు), అనుగ్రహించుటయందు ఆసక్తి గలవాడు. దేశకాలముల ఏర్పాటు తెలిసినవాడు. సమస్తలోకమునకు మంచిని పలుకువాడు.

22. అతని సోదరుడు, రెండవ మాత యగు సుమిత్ర కొడుకు (కౌసల్యాసుమిత్రలు తల్లిగాగలవాడు) శత్రువులకోడనివాడు, లక్ష్మణుడును ప్రీతిచే సౌందర్యముచే గుణములచే అట్టివాడే.

23. నరోత్తములయినవారిరువురు నిన్ను చూచుటకు చాల తహతహపడుచు భూమినంతయూ వెదకుచు మాతో కలిసినారు.

24. రామలక్ష్మణులు నిన్నే వెదకుచు నేలపై తిరుగుచు అన్నచే రాజ్యమునుండి తొలగింపబడిన వానరాధిపతియగు సుగ్రీవుని చూచిరి.

25. మంచివాడైన సుగ్రీవుడు, అన్న భయముచే పీడితుడై, బహువృక్షములతో మూసియున్న ఋశ్యమూకపర్వతమిూద నుండెను.

26. మేమయితే, అన్నచే రాజ్యమునుండి దింపివేయబడి, సత్యమునకై పోరాడు వానరరాజయిన సుగ్రీవుని సేవించుచుంటిమి.

తత స్తౌ చీరవసనౌ ధనుః ప్రవరపాణినౌ, 27
ఋశ్యమూకస్య శైలస్య రమ్యం దేశ ముపాగతౌ.

స తౌ దృష్ట్వా నరవ్యాఘ్రౌ ధన్వినౌ వానరర్షభః, 28
అవప్లుతో గిరే స్తస్య శిఖరం భయమోహితః.

తతః స శిఖరే తస్మిన్ వానరేన్ద్రో వ్యవస్థితః, 29
తయోః సమీపం మామేవ ప్రేషయామాస సత్వరమ్.

తావహం పురుషవ్యాఘ్రౌ సుగ్రీవ వచనా త్ప్రభూ, 30
రూపలక్షణ సంపన్నౌ కృతాఞ్జలి రుపస్థితః.

తౌ పరిజ్ఞాతతత్త్వార్థౌ మయా ప్రీతిసమన్వితౌ, 31
పృష్ఠ మారోప్య తం దేశం ప్రాపితౌ పురుషర్షభౌ.

నివేదితౌ చ తత్త్వేన సుగ్రీవాయ మహాత్మనే, 32
తయోరన్యోన్యసంలాపా ద్భృశం ప్రీతి రజాయత.

తత్ర తౌ ప్రీతిసంపన్నౌ హరీశ్వరనరేశ్వరౌ, 33
పరస్పర కృతాశ్వాసౌ కథయా పూర్వవృత్తయా.

తం తతః సాన్త్వయామాస సుగ్రీవం లక్ష్మణాగ్రజః, 34
స్త్రీహేతో ర్వాలినా భ్రాత్రా నిరస్త మురుతేజసా.

తత స్త్వన్నాశజం శోకం రామస్యాక్లిష్టకర్మణః, 35
లక్ష్మణో వానరేన్ద్రాయ సుగ్రీవాయ న్యవేదయత్.

స శ్రుత్వా వానరేన్ద్ర స్తు లక్ష్మణే నేరితం వచః, 36
తదాసీ న్నిష్ప్రభో ఽత్యర్థం గ్రహగ్రస్త ఇవాంశుమాన్.

27. అంతట, నారచీరలు కట్టుకొని, మంచిధనుస్సులు చేతబట్టి రామలక్ష్మణులు అందమైన ఋశ్యమూకపర్వత ప్రదేశమునకు వచ్చిరి.

28. వానరోత్తముడైన సుగ్రీవుడు నరులలో పెద్దపులులై ధనుర్ధారులైన రామలక్ష్మణులను చూచి భయభ్రాంతుడై ఆ పర్వత శిఖరమునిమీదికి దుమికెను.

29. వానరరాజు ఆ శిఖరముమీద నుండినవాడై రామలక్ష్మణుల దగ్గఱకు నన్నే తొందరగా పంపెను.

30. సుగ్రీవుని మాటపుచ్చుకొని నేను పురుషోత్తములు రూపలక్షణ సంపన్నులైన ఆ ప్రభువుల దగ్గరకు దోసిలియొగ్గి చేరితిని.

31. నాచే యథార్థము తెలిసినవారై ఆ పురుషశ్రేష్ఠులు ప్రీతితో గూడియుండగ నావీపుపై నెక్కించుకొని వారిని సుగ్రీవుడున్న చోటికి గొనిపోయినాను.

32. మహాత్ముడయిన సుగ్రీవునకు వారి యథార్థస్వరూపమును తెలిపితిని. వారిరువురకు ఒకరితోనొకరు మాటాడుకొనుటవలన చాలప్రీతి యేర్పడెను.

33. ఆ వానరాధిపతి, మనుజాధిపతులిద్దరు ప్రీతిగలవారై వెనుక జరిగిన కథలు చెప్పుకొని ఒకరినొకరు ఊరడిల్ల చేసికొనిరి.

34. తరువాత రాముడు, హెచ్చుపరాక్రమముగల సోదరుడైన వాలిచే స్త్రీమూలమున త్రోసివేయబడిన సుగ్రీవుని ఓదార్చెను.

35. అంతట లక్ష్మణుడు, ఇతరులకు క్లేశముకలిగింపని పనులుచేయు నట్టి రామునకు నీ (సీత) నష్టమువలన కలిగిన దుఃఖమును కపీంద్రుడైన సుగ్రీవునకు తెలిపెను.

36. వానరోత్తముడగు సుగ్రీవుడు, లక్ష్మణుడు పలికినమాటలు వినినంతనే, గ్రహముచే ఆవరింపబడిన సూర్యునివలె చాల కాంతిహీను డయ్యెను.

తత స్త్వద్గాత్రశోభీని రక్షసా హ్రియమాణయా, 37
యాన్యాభరణజాలాని పాతితాని మహీతలే,

తాని సర్వాణి రామాయ ఆనీయ హరియూథపాః, 38
సంహృష్టా దర్శయామాసు ర్గతించ న విదు స్తవ.

తాని రామాయ దత్తాని మయైవోపహృతాని చ, 39
స్వనవ న్త్యవకీర్ణాని తస్మి న్విగతచేతసి.

తా న్యఙ్కే దర్శనీయాని కృత్వా బహువిధం తవ, 40
తేన దేవప్రకాశేన దేవేన పరిదేవితమ్.

పశ్యత స్తాని రుదత స్తామ్యతశ్చ పునఃపునః, 41
ప్రాదీపయ న్దాశరథే స్తాని శోకహుతాశనమ్.

శయితంచ చిరం తేన దుఃఖార్తేన మహాత్మనా, 42
మయాపి వివిధై ర్వాక్యైః కృచ్ఛ్రా దుత్థాపితః పునః.

తాని దృష్ట్వా మహార్హాణి దర్శయిత్వా ముహుర్ముహుః, 43
రాఘవః సహ సౌమిత్రిః సుగ్రీవే సంన్యవేశయత్.

స తవాదర్శనే నార్యే రాఘవః పరితప్యతే, 44
మహతా జ్వలతా నిత్య మగ్నినే వాగ్నిపర్వతః.

త్వత్కృతే త మనిద్రాచ శోకశ్చింతా చ రాఘవమ్, 45
తాపయ న్తి మహాత్మాన మగ్న్యగార మివాగ్నయః.

తవాదర్శనశోకేన రాఘవః పరిచాల్యతే, 46
మహతా భూమికమ్పేన మహానివ శిలోచ్చయః.

37, 38. తరువాత నీశరీరమున ప్రకాశించి, రావణుడు నిన్నుతీసికొని పోవునపుడు నేలమీద పడవేసిన ఆభరణముల నన్నిటిని, తీసికొనివచ్చి వానరసంఘాధిపతులు సంతోషముతో రామునకు చూపించిరి. నీవు వెళ్లిన మార్గము మాత్రము తెలిసికొనరైరి.

39. ధ్వనిచేయుచు క్రిందికిపడిన ఆయాభరణములను మొదట తెచ్చినవాడను నేనే. అట్టి వానిని రామున కిచ్చినంతనే ఆతనికి స్మృతి తప్పినది.

40. ఆ నీ యాభరణములను అనేకవిధములుగ నొడిలో పెట్టుకొని దేవునివలె ప్రకాశించు రామదేవుడు పెద్దగ ఏడ్చినాడు.

41. వానిని మాటిమాటికి చూచుచు ఏడ్చుచు, బాధపడుచున్న రాముని దుఃఖాగ్నిని ఆ యాభరణములు మండించినవి.

42. ఆ మహాత్ముడు దుఃఖపీడితుడై చాలసేపు పండుకొనెను. నేను వివిధములయిన వాక్యములు పలికిన కష్టముమీద తిరిగిలేపితిని.

43. పెద్ద విలువగల వానిని లక్ష్మణసమేతుడైన రాముడు మాటిమాటికి చూచి చూపించి, సుగ్రీవున కిచ్చివైచెను.

44. పూజ్యురాలా! రాముడు నీవు కనబడకుండుటచే, నిత్యము పెద్దగా మండుచున్న అగ్నిచే అగ్నిపర్వతమువలె తపింపచేయబడుచున్నాడు.

45. నీకుగా, మహాత్ముడైనరాముని నిద్రలేకపోవుట, దుఃఖము, చింత యనునవి అగ్నులు అగ్నిహోత్రగృహమువలె తపింపజేయుచున్నవి.

46. నీవు కనబడనిదుఃఖముచే రామచంద్రుడు, పెద్దభూకంపముచే పెద్దపర్వతమువలె కంపించిపోవుచున్నాడు.

కాననాని సురమ్యాణి నదీః ప్రస్రవణానిచ, 47
చరన్నరతి మాప్నోతి త్వా మపశ్య న్నృపాత్మజే.

స త్వాం మనుజశార్దూలః క్షిప్రం ప్రాప్స్యతి రాఘవః, 48
స మిత్రబాంధవం హత్వా రావణం జనకాత్మజే.

సహితౌ రామసుగ్రీవా వుభా వకురుతాం తదా, 49
సమయం వాలినం హన్తుం తవ చాన్వేషణంప్రతి.

తత స్తాభ్యాం కుమారాభ్యాం వీరాభ్యాం స హరీశ్వరః, 50
కిష్కింధాం సముపాగమ్య వాలీ యుధి నిపాతితః.

తతో నిహత్య తరసా రామో వాలిన మాహవే, 51
సర్వేషాం హరిసైన్యానాం సుగ్రీవ మకరో త్పతిమ్.

రామసుగ్రీవయో రైక్యం దే వ్యేవం సమజాయత, 52
హనూమంతం చ మాం విద్ధి తయో ర్దూత మిహాగతమ్.

స్వరాజ్యం ప్రాప్య సుగ్రీవః సమానీయ హరీశ్వరాన్, 53
త్వదర్థంప్రేషయామాస దిశోదశ మహాబలాన్.

ఆదిష్టా వానరేంద్రేణ సుగ్రీవేణ మహౌజసా, 54
అద్రిరాజప్రతీకాశాః సర్వతః ప్రస్థితామహీమ్.

తతస్తు మార్గమాణా స్తే సుగ్రీవ వచనానుగాః, 55
చరన్తి వసుధాం కృత్స్నాం వయ మన్యేచ వానరాః.

అఙ్గదోనామ లక్ష్మీవాన్ వాలిసూను ర్మహాబలః, 56
ప్రస్థితః కపిశార్దూల స్త్రిభాగబలసంవృతః.

47. రాజపుత్రీ! నిన్నుచూడక, ఆతడు అందమైనవనములు, నదులు, సెలయేళ్ళుగలచోటులు తిరుగుచున్నను సంతుష్టినందుటలేదు.

48. జానకీ! మానవశ్రేష్ఠుడైన రాముడు మిత్రులతోను, బంధువులతోను సహ రావణునిచంపి, శీఘ్రముగ నిన్ను పొందగలడు.

49. అపుడు రామసుగ్రీవులిద్దరు కలిసి, వాలినిచంపుటకు, నిన్ను వెదకుటకు శపథముచేసిరి.

50. తరువాత వీరులయిన ఆ కుమారులిద్దరితోకూడి సుగ్రీవుడు కిష్కింధకువచ్చెను. యుద్ధములో వాలిని కూల్చెను.

51. పిమ్మట రాముడు బలముచే వాలిని యుద్ధములో హతమార్చి కోతుల, ఎలుగుల సైన్యములన్నింటికి సుగ్రీవుని ప్రభువునుగా చేసెను.

52. దేవీ! శ్రీరామ సుగ్రీవుల కీవిధముగా ఐక్యమేర్పడినది. నేను హనుమంతుడను. వారికి దూతగా ఇక్కడకు వచ్చితినని తెలిసికొనుము.

53. సుగ్రీవుడు తన రాజ్యమును పొంది, హెచ్చుబలముగల వానరోత్తములను రప్పించి, నీ కొఱకై పదిదిక్కులకు పంపించెను.

54. మహాశక్తిసంపన్నుడు వానరప్రభువు సుగ్రీవుడు ఆజ్ఞాపింపగా పర్వతరాజులనుబోలిన వానరులు భూమికంతటికి బయలుదేరినారు.

55. అంతట సుగ్రీవుని మాటపుచ్చుకొని వెదకుచున్న మేము ఇతరులైన వానరులు భూమినంతను తిరుగుచుంటిమి.

56. శ్రీశాలి వాలిసుతుడు గొప్పబలముగలవాడు. వానరోత్తముడు, మూడుచోట బలముతోకూడినవాడు, అంగదుడనువాడును బయలుదేరెను.

తేషాం నో విప్రనష్టానాం వింధ్యే పర్వతసత్తమే, 57
భృశం శోకపరీతానా మహోరాత్ర గణాగతాః.

తే వయం కార్యనైరాశ్యా త్కాలస్యాతిక్రమేణచ, 58
భయాచ్చ కపిరాజస్య ప్రాణాం స్త్యక్తుం సముద్యతాః.

విచిత్య వనదుర్గాణి గిరి ప్రస్రవణానిచ, 59
అనాసాద్యపదం దేవ్యాః ప్రాణాం స్త్యక్తుం వ్యవస్థితాః.

తత స్తస్య గిరే ర్మూర్ధ్ని వయం ప్రాయ ముపాస్మహే, 60
దృష్ట్వా ప్రాయోపవిష్టాంశ్చ సర్వాన్ వానరపుఙ్గవాన్
భృశం శోకార్ణవే మగ్నః పర్యదేవయ దఙ్గదః.

తవ నాశంచ వైదేహి వాలినశ్చ తథా వధమ్, 61
ప్రాయోపవేశ మస్మాకం మరణంచ జటాయుషః,

తేషాం నః స్వామిసందేశా న్నిరాశానాం ముమూర్షతామ్ 62
కార్యహేతో రివాయాతః శకుని ర్వీర్యవా న్మహాన్.

గృధ్రరాజస్య సోదర్యః సంపాతి ర్నామ గృధ్రరాట్, 63
శ్రుత్వా భ్రాతృవధం కోపా దిదం వచన మబ్రవీత్.

యవీయాన్ కేన మే భ్రాతా హతః క్వచ నిపాతితః. 64
ఏత దాఖ్యాతు మిచ్ఛామి భవద్భి ర్వానరోత్తమాః.

అఙ్గదోఽకథయ త్తస్య జనస్థానే మహద్వధమ్,
రక్షసా భీమరూపేణ త్వా ముద్దిశ్య యథాతథమ్.

జటాయుషో వధం శ్రుత్వా దుఃఖితః సోఽరుణాత్మజః, 66
త్వా మాహ స వరారోహే వసన్తీం రావణాలయే.

57. వింధ్యపర్వతమందు నష్టపోయి చాల దుఃఖముతో నిండియున్న మాకు హెచ్చు రాత్రింబవళ్లు గడచిపోయినవి.

58. అట్టి మేము పనిమీద నిరాశవలన, కాలము దాటిపోవుటవలన, సుగ్రీవుని భయమువలన ప్రాణములు విడిచిపెట్టుటకు నిశ్చయించుకొంటిమి.

59. ప్రవేశింపరాని అడవులను, కొండలమీది సెలయేళ్ళను వెదకి సీతాదేవి జాడ తెలియక ప్రాణములు వదలుటకు నిశ్చయించితిమి.

60. అంతట మేమా పర్వతశిఖరమందు ప్రాయోపవిష్టుల మైతిమి. ప్రాయోపవేశము చేయుచున్న వానరశ్రేష్ఠులను చూచి, అంగదుడు దుఃఖసముద్రములో మునిగి పెద్దగా రోదనము చేసెను.

61. జానకీ! నీ నష్టమును, వాలి చనిపోవుటను, మా ప్రాయోపవేశమును, జటాయువు చనిపోవుటనుగూర్చి ఆతడు పెద్దగా ఏడ్చెను.

62. రాజాజ్ఞ వలన నిరాశులమై చనిపోవదలచిన మా పనికొఅకువలె పరాక్రమముగల పెద్దపక్షి వచ్చెను.

63. గృధ్రరాజయిన జటాయువునకు సోదరుడైన సంపాతియను రాబందులరాజు తనసోదరునిచావు విని కోపముతో ఈమాట అనెను.

64. నా కనిష్ఠసోదరుని (తమ్ముని) ఎవడు చంపినాడు? ఎక్కడ పడియున్నాడు? వానరోత్తములారా! మీరు నాకీ విషయము చెప్పుడు.

65. అంగదుడు సంపాతికి, నిన్నుద్దేశించి జనస్థానములో భయంకరాకారుడైన రాక్షసుడు చేసిన జటాయువధను జరిగినది జరిగినట్లు చెప్పెను.

66. అరుణుని కుమారుడైన ఆసంపాతి, జటాయువు చావును విని, దుఃఖించి, నీవు రావణునిగృహమునం దున్నట్లు చెప్పినాడు.

తస్య తద్వచనం శ్రుత్వా సంపాతేః ప్రీతివర్ధనమ్, 67
అంగదప్రముఖా స్సర్వే తతః సంప్రస్థితా వయమ్.

వింధ్యా దుత్థాయ సంప్రాప్తాః సాగరస్యాన్త ముత్తమమ్, 68
త్వద్దర్శనకృతోత్సాహా హృష్టా స్తుష్టాః ప్లవఙ్గమాః.

అఙ్గదప్రముఖాః సర్వే వేలోపాన్త ముపస్థితాః, 69
చిన్తాం జగ్మః పునర్భీతా స్త్వద్దర్శనసముత్సుకాః.

అథాహం హరిసైన్యస్య సాగరం ప్రేక్ష్య సీదతః, 70
వ్యవధూయ భయం తీవ్రం యోజనానాం శతం ప్లుతః.

లఙ్కా చాపి మయా రాత్రౌ ప్రవిష్టా రాక్షసాకులా, 71
రావణశ్చ మయా దృష్ట స్త్వం చ శోకపరిప్లుతా.

ఏత త్తే సర్వ మాఖ్యాతం యథావృత్త మనిన్దితే, 72
అభిభాషస్వ మాం దేవి దూతో దాశరథే రహమ్.

తం మాం రామకృతోద్యోగం త్వన్నిమిత్త మిహాగతమ్, 73
సుగ్రీవసచివం దేవి బుధ్యస్వ పవనాత్మజమ్.

కుశలీ తవ కాకుత్స్థః సర్వశస్త్రభృతాంవరః, 74
గురో రారాధనే యుక్తః లక్ష్మణశ్చ సులక్షణః.

తస్య వీర్యవతో దేవి భర్తు స్తవ హితే రతః, 75
అహ మేక స్తు సంప్రాప్తః సుగ్రీవవచనా దిహ.

మయేయ మసహాయేన చరతా కామరూపిణా, 76
దక్షిణాదిగనుక్రాన్తా త్వన్మార్గవిచయైషిణా.

67. సంతోషమును పెంపొందించు సంపాతిమాటనువిని, అంగదుడు మొదలగు మేమందఱము బయలుదేరితిమి.

68. వింధ్యపర్వతమునుండిలేచి, నిన్నుచూచుట కుత్సాహపడుచు, కోతులు సంతోషించుచు, తృప్తిపడుచు, ఉత్తమమయిన సముద్రపుటొడ్డునకు చేరుకొనిరి.

69. అంగదుడు మొదలయినవారందరు, సముద్రపుటొడ్డునకు జేరి భయపడి, నిన్నుచూడవలెనని తహతహపడుచు, మరల చింతలోపడిరి.

70. తరువాత, నేను సముద్రమునుచూచి బెదరిపోయిన వానర సైన్యము పడు భయమును తొలగించి, నూరామడలు దాటితిని.

71. నేను రాక్షస సంకులమైన లంకాపట్టణమును రాత్రి ప్రవేశించి, రావణుని, దుఃఖములోమునిగిన నిన్నునుచూచితిని.

72. సీతా! జరిగినది యంతయూ నీకు జరిగినట్లు చెప్పినాను. దేవీ! నాతో మాటాడుము. నేను రామునిదూతను.

73. దేవీ! అట్టి నన్ను రామునిపనికై యత్నించుచు నీనిమిత్తమై వచ్చిన సుగ్రీవునిమంత్రియైన వాయుసుతునిగా తెలిసికొనుము.

74. శస్త్రధారులందఱిలో శ్రేష్ఠుడైన రాముడు క్షేమముగా నున్నాడు. అన్నగారి నారాధనచేయుటలో ఏకాగ్రచిత్తుడై మంచిలక్షణ ములుగల లక్ష్మణుడును కుశలముగా నున్నాడు.

75. పరాక్రమవంతుడైన నీభర్తకు హితముచేయగోరిన వాడనై, సుగ్రీవుని మాటపుచ్చుకొని, నే నిక్కడకు వచ్చితిని.

76. అసహాయుడనై, కామరూపినై, నీవుపోయినమార్గము వెదుక గోరి, దక్షిణదిక్కును పట్టికొంటిని.

దిష్ట్యాహం హరిసైన్యానాం త్వన్నాశ మనుశోచతామ్, 77
అపనేష్యామి సంతాపం తవాధిగమశంసనాత్.

దిష్ట్యాహి మమ నవ్యర్థం దేవి సాగరలంఘనమ్, 78
ప్రాప్స్య మ్యహ మిదం దిష్ట్యా త్వద్దర్శనకృతం యశః.

రాఘవశ్చ మహాబాహుః క్షిప్రం త్వా మభిపత్స్యతే, 79
సమిత్రబాంధవం హత్వా రావణం రాక్షసాధిపమ్.

మాల్యవా న్నామ వైదేహి గిరీణా ముత్తమో గిరిః, 80
తతో గచ్ఛతి గోకర్ణం పర్వతం కేసరీ హరిః.

స చ దేవర్షిభి ర్దిష్టః పితా మమ మహాకపిః, 81
తీర్థే నదీపతేః పుణ్యే శంబసాదన ముద్ధరత్.

తస్యాహం హరిణః క్షేత్రే జాతో వాతేన మైథిలి, 82
హనుమా నితి విఖ్యాతో లోకే స్వేనైవ కర్మణా.

విశ్వాసార్థంతు వైదేహి భర్తు రుక్తా మయా గుణాః, 83
అచిరా ద్రాఘవో దేవి త్వా మితో నయితానఘే.

ఏవం విశ్వాసితా సీతా హేతుభిః శోకకర్శితా, 84
ఉపపన్నై రభిజ్ఞానై ర్దూతం త మవగచ్ఛతి.

అతులం చ గతా హర్షం ప్రహర్షేణ చ జానకీ, 85
నేత్రాభ్యాం వక్రపక్ష్మాభ్యాం ముమోచానందజం జలమ్.

చారు తద్వదనం తస్యా స్తామ్రశుక్లాయతేక్షణమ్, 86
అశోభత విశాలాక్ష్యా రాహుముక్త ఇవోడురాట్.

77. అదృష్టవశమున నేను నీవు కానరాకుండుటచే పరితపించుచున్న వానరసైన్యములకు, నీవు లభించినవిషయముచెప్పి సంతాపమును పోగొట్టెదను.

78. దేవీ! అదృష్టవశమున నేను సముద్రముదాటుట వ్యర్థము కాలేదు. నా అదృష్టమూలముననే, నేను నిన్నుచూచుటవలన వచ్చెడి యీ కీర్తిని పొందెదను.

79. మహాబాహువైన రాముడు, రాక్షసాధిపతియైన రావణుని, మిత్రులతో బంధువులతోకూడ చంపి, శీఘ్రముగ నిన్నుపొందగలడు.

80. జానకీ! మాల్యవంతము పర్వతములలో ఉత్తమమైనది. కేసరి యను వానరుడక్కడనుండి గోకర్ణమునకు వెళ్లెను.

81. ఆకేసరి నాకు తండ్రి. దేవర్షులు ఆజ్ఞాపింపగా, సముద్రమునకు చెందిన పుణ్యతీర్థములో శంబసాదనుడనువానిని ఆతడు కడతేర్చెను.

82. ఆ కేసరియను వానరునిభార్యయందు, నేను వాయువునకు పుట్టినాడను. నాపనిచేత నేను లోకములో హనుమంతుడనని ప్రసిద్ధికెక్కితిని.

83. జానకీ! నమ్మకమునకై నేను నీ భర్తగుణములను చెప్పితిని. దోషరహితురాలా! శ్రీరాముడు ఆలస్యములేకుండ నిన్నిక్కడనుండి తీసికొనిపోవును.

84. శోకపీడితయైన సీత, ఈ విధముగ హేతువులచే నమ్మినదై, సరిపడిన ఆనవాళ్ళచే, హనుమంతుని దూతగా తెలిసికొనెను.

85. జానకి సాటిలేనిసంతోషమునుపొందెను. హెచ్చుసంతోషముచే, వంకరైనరోమములుగల నేత్రములనుండి, ఆనందబాష్పజలమును వదలెను.

86. ఎఱ్ఱని తెల్లని విశాలములయిన కన్నులుగలిగి, అందమయిన ఆ విశాలాక్షి ముఖము, రాహువునుండి విడువబడిన చంద్రునివలె శోభిల్లెను.

హనుమన్తం కపిం వ్యక్తం మన్యతే నాన్యథేతిసా, 87
అథో వాచ హనూమాం స్తా ముత్తరం ప్రియదర్శనామ్.

ఏతత్తే సర్వ మాఖ్యాతం సమాశ్వసిహి మైథిలి, 88
కిం కరోమి కథం వా తే రోచతే ప్రతియా మ్యహమ్.

హతేఽసురే సంయతి శంబసాదనే 89
కపిప్రవీరేణ మహర్షిచోదనాత్,
తతోఽస్మి వాయుప్రభవశ్చ మైథిలి
ప్రభావత స్తత్ప్రతిమశ్చ వానరః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
విశ్వాసోత్పాదనం నామ పంచత్రింశః సర్గః.

---

## షట్త్రింశః సర్గః

# అఙ్గులీయక ప్రదానమ్

భూయ ఏవ మహాతేజా హనుమా న్మారుతాత్మజః, 1
అబ్రవీ త్ప్రశ్రితం వాక్యం సీతాప్రత్యయకారణాత్.

వానరోఽహం మహాభాగే దూతో రామస్య ధీమతః, 2
రామనామాఙ్కితం చేదం పశ్య దే వ్యఙ్గులీయకమ్.

ప్రత్యయార్థం తవానీతం తేన దత్తం మహాత్మనా, 3
సమాశ్వసిహి భద్రం తే క్షీణదుఃఖఫలా హ్యసి.

87. ఆమె హనుమంతుని మతియొకడుకాదని, వానరుడని స్పష్టముగా తలచుచుండెను. తరువాత సంతోషముతో కనబడుచున్న ఆమెకు హనుమంతుడిట్లు బదులుచెప్పెను.

88. జానకీ! నీకీవిషయమంతయు చెప్పితిని. విశ్వసింపుము. ఏమి చేయుమందువు? ఎట్లుచేసిన నీకిష్టమో ఆవిధముగ చేయుదును.

89. వానరశ్రేష్ఠుడైన కేసరి, మహర్షుల ప్రేరణవలన యుద్ధమునందు శంబసాదనుడనురాక్షసుని చంపినతరువాత, వాయువునుండి జన్మించిన వాడను. మిథిలాధిపసుతా! శక్తినిబట్టి వాయువునకు సాటియైన వానరుడను నేను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
విశ్వాసోత్పాదనంనామ పంచత్రింశః సర్గః.

---

## షట్త్రింశః సర్గః

# అఙ్గులీయక ప్రదానమ్

1. మహాతేజశ్శాలి, మారుతసుతుడు, హనుమంతుడు సీతకు నమ్మకము కలుగుటకై మరల ఓదార్పుమాటను పలికెను.

2. మహానుభావురాలా! నేను వానరుడను. బుద్ధిశాలియైన రామునకు దూతను. రాముని పేరుతో ముద్రితమైన యీ ఉంగరమును చూడుము.

3. ఆ మహాత్ముడిచ్చిన ఉంగరమును నీ నమ్మకమునకై తీసికొని వచ్చితిని. ఊరడిల్లుము. నీకు మంగళముకలుగుగాక. దుఃఖఫలము తరగిన దానవైతివి.

గృహీత్వా ప్రేక్షమాణా సా భర్తుః కరవిభూషణమ్, 4
భర్తార మివ సంప్రాప్తం జానకీ ముదితా భవత్.

చారు తద్వదనం తస్యా స్తామ్రశుక్లాయ తేక్షణమ్, 5
బభూవ హర్షోదగ్రంచ రాహుము క్త ఇవోడురాట్.

తతః సా హ్రీమతీ బాలా భర్తు ర్విజయహర్షితా, 6
పరితుష్టా ప్రియం కృత్వా ప్రశశంస మహాకపిమ్.

విక్రాన్త స్త్వం సమర్థ స్త్వం ప్రాజ్ఞ స్త్వం వానరోత్తమ, 7
యేనైకం రాక్షసపదం త్వయైకేన ప్రధర్షితమ్.

శతయోజన విస్తీర్ణః సాగరో మకరాలయః, 8
విక్రమశ్లాఘనీయేన క్రమతా గోష్పదీకృతః.

నహి త్వాం ప్రాకృతం మన్యే వానరం వానరర్షభ, 9
యస్య తే నాస్తి సంత్రాసో రావణాన్నాపి సంభ్రమః.

అర్హసే చ కపిశ్రేష్ఠ మయా సమభిభాషితుమ్. 10
యద్యసి ప్రేషిత స్తేన రామేణ విదితాత్మనా.

ప్రేషయిష్యతి దుర్ధర్షో రామో న హ్యపరీక్షితమ్, 11
పరాక్రమ మవిజ్ఞాయ మత్సకాశం విశేషతః.

దిష్ట్యా సకుశలీ రామో ధర్మాత్మా సత్యసఙ్గరః, 12
లక్ష్మణశ్చ మహాతేజాః సుమిత్రానన్దవర్ధనః.

కుశలీయది కాకుత్స్థః కిం న సాగరమేఖలామ్, 13
మహీం దహతి కోపేన యుగాన్తాగ్ని రివోత్థితః.

4. సీత భర్తచేతి యలంకారమును తీసికొని చూచుచు, భర్తవచ్చి నట్లుగా సంతోషించెను.

5. ఎఱ్ఱని, తెల్లని, విశాలమైన కన్నులుగల ఆమె అందమయినముఖము సంతోషముతో పొంగి రాహువునుండివిడువబడిన చంద్రునివలె ఆయెను.

6. తరువాత సీత సిగ్గుపడినదై, భర్తవిజయముచే సంతోషించినదై తనకు ప్రియమును (ఇష్టమైనపని) చేసిన దానికి సంతోషించినదై పెద్దవానరము ను కొనియాడెను.

7. వానరోత్తమా ! నీ వొక్కడవే యీ రాక్షస స్థానమును తిరస్కరించినావు. కావున నీవు పరాక్రమము కలవాడవు. సమర్థుడవు.

8. పరాక్రమమున కొనియాడదగిన నీవు నూరామడ పొడవుగల సముద్రమును దాటుచు గోపాదమునుగా (అతిస్వల్పమును) చేసితివి.

9. వానరోత్తమా ! రావణునివలన భయము, కంగారులేని నిన్ను సామాన్యమైన వానరునిగా భావింపను.

10. మనస్సెఱిగిన రాముడు నిన్ను పంపించినచో, వానరోత్తమా ! నాతో మాటాడుటకు తగియున్నావు.

11. ఇతరులచే తిరస్కరింపబడని రాముడు పరీక్షచేయకుండ, పరాక్రమమును తెలియకుండ ప్రత్యేకముగ నా దగ్గరకు ఎవరిని పంపడు.

12. అదృష్టవశమున ధర్మాత్ముడు, సత్యమునకైన యుద్ధములుగల వాడు అగురాముడు, మహాతేజశ్శాలి, సుమిత్రాపుత్రుడు అగు లక్ష్మణుడు కుశలులై యున్నారు.

13. శ్రీరాముడు కుశలముగా నుండినచో సముద్రముచుట్టియున్న యీ భూమిని, : చెలరేగిన ప్రళయకాలాగ్నివలె, కోపముచే ఏల తగుల పెట్టుటలేదు ?

అథవా శక్తిమన్తౌ తౌ సురాణామపి నిగ్రహే, 14
మమైవతు న దుఃఖానా మస్తి మన్యే విపర్యయః.

కచ్చి న్న వ్యథితో రామః కచ్చిన్న పరితప్యతే, 15
ఉత్తరాణిచ కార్యాణి కురుతే పురుషోత్తమః.

కచ్చి న్న దీనః సంభ్రాన్తః కార్యేషు చ నముహ్యతి, 16
కచ్చి త్పురుషకార్యాణి కురుతే నృపతేఃసుతః.

ద్వివిధం త్రివిధోపాయ ముపాయమపి సేవతే, 17
విజిగీషుః సుహృ త్కచ్చి న్మిత్రేషుచ పరంతపః.

కచ్చి న్మిత్రాణి లభతే మిత్రై శ్చా ప్యభిగమ్యతే, 18
కచ్చి త్కల్యాణమిత్రశ్చ మిత్రైశ్చాపి పురస్కృతః.

కచ్చి దాశా స్తి దేవానాం ప్రసాదం పార్థివాత్మజః, 19
కచ్చి త్పురుషకారం చ దైవంచ ప్రతిపద్యతే.

కచ్చి న్న విగతస్నేహః ప్రవాసా న్మయి రాఘవః, 20
కచ్చి న్మాం వ్యసనా దస్మా న్మోక్షయిష్యతి రాఘవః.

సుఖానా ముచితో నిత్య మసుఖానా మనూచితః, 21
దుఃఖ ముత్తర మాసాద్య కచ్చి ద్రామో నసీదతి.

కౌసల్యాయా స్తథా కచ్చి త్సుమిత్రాయా స్తథైవచ, 22
అభీక్ష్ణం శ్రూయతే కచ్చి త్కుశలం భరతస్యచ.

మన్నిమిత్తేన మానార్హః కచ్చి చ్ఛోకేన రాఘవః, 23
కచ్చి న్నాన్యమనా రామః కచ్చి న్మాం తారయిష్యతి.

14. లేదా, దేవతలనుకూడ వారిరువురు నిగ్రహించుటకు సమర్థులు. నా దుఃఖములకు అంతమే లేదని తలచెదను.

15. రాముడు బాధపడుచుండుటలేదుగదా? పరితపించుటలేదుగదా? పురుషోత్తముడు తరువాతిపనులు చేయుచున్నాడా ?

16. దీనుడై భ్రాంతిచెంది చేయవలసిన పనుల విషయమై మోహపడుటలేదుగదా! రాజపుత్రుడు పురుషుడు చేయవలసిన పనులు చేయుచున్నాడుగదా !

17. జయించు స్వభావముకలవాడై, స్నేహితుడై, శత్రువులకు తాపముకలిగించువాడై, రాముడు సామదానములను, సామదాన భేదములను, దండమును సేవించుచున్నాడుగదా !

18. మిత్రులు లభించుచున్నారా ? మిత్రులకు లభించుచున్నాడా ? మంగళకరులైన మిత్రులుకలిగి యున్నాడా ? మిత్రులు గౌరవించుచున్నారా?

19. రాజపుత్రుడు దేవతల అనుగ్రహమును కోరుచున్నాడా ? పౌరుషమును, అదృష్టమును పాటించుచున్నాడా ?

20. దూరదేశమందు వసించుటచే రామునకు నామీద ప్రేమపోలేదు కదా ! రామచంద్రుడు నన్నీదుఃఖమునుండి విడిపించునా ?

21. ఎప్పుడును సుఖములకు తగినవాడు, దుఃఖములకు తగనివాడు అగు రాముడు హెచ్చుదుఃఖమును పొంది బాధపడుటలేదుగదా !

22. కౌసల్యది, సుమిత్రది, భరతునిది క్షేమము తెలుచుగ వినవచ్చుచున్నదా ?

23. గౌరవార్హుడైన రాఘవుడు నన్నుగూర్చిన శోకముచే కించపడుట లేదుగదా ? రాముడు అన్యమనస్కుడు (వేఱొక విషయమందు మనస్సుగలవాడు) కాడుగదా ! నన్ను తరింపజేయునుగదా !

కచ్చి దక్షౌహిణీం భీమాం భరతో భ్రాతృవత్సలః, 24
ధ్వజినీం మన్త్రిభి ర్గుప్తాం ప్రేషయిష్యతి మత్కృతే.

వానరాధిపతిః శ్రీమాన్ సుగ్రీవః కచ్చి దేష్యతి, 25
మత్కృతే హరిభి ర్వీరై ర్వృతో దన్తనఖాయుధైః.

కచ్చిచ్చ లక్ష్మణః శూరః సుమిత్రానన్దవర్ధనః, 26
అస్త్రవి చ్ఛరజాలేన రాక్షసాన్ విధమిష్యతి.

రౌద్రేణ కచ్చి దస్త్రేణ రామేణ నిహతం రణే, 27
ద్రక్ష్యా మ్యల్పేన కాలేన రావణం స సుహృజ్జనమ్.

కచ్చి న్న తద్ధేమసమానవర్ణం 28
తస్యాననం పద్మసమానగన్ధి,
మయావినా శుష్యతి శోకదీనం
జలక్షయే పద్మ మివాతపేన.

ధర్మాపదేశా త్త్యజతశ్చ రాజ్యం 29
మాం చా ప్యరణ్యం నయతః పదాతిమ్,
నాసీ ద్వ్యథా యస్య నభీ ర్నశోకః
కచ్చిత్స ధైర్యం హృదయే కరోతి.

నచా స్యమాతా న పితా న చాన్యః, 30
స్నేహా ద్విశిష్టోఽ స్తి మయా సమోవా
తావ త్త్వహం దూత జిజీవిషేయం
యావ త్ప్రవృత్తిం శ్రుణుయాం ప్రియస్య.

24. సోదరవాత్సల్యముగల భరతుడు నాకొఱకుగ, మంత్రుల రక్షణతోఁగూడిన భయంకరమైన అక్షౌహిణీసైన్యమును పంపునా ?

25. శ్రీమన్తుడు వానరరాజగు సుగ్రీవుడు నాకై పళ్ళు, గోళ్ళు, ఆయుధములైన వీరవానరులతోఁ కూడివచ్చునా ?

26. శూరుడు, సుమిత్రాసుతుడు, అస్త్రవేత్త అగు లక్ష్మణుడు బాణములప్రోగుతోఁ రాక్షసులను ఖండించునా ?

27. రాముడు యుద్ధములోఁ రౌద్రాస్త్రముచే స్నేహితులతోఁకూడ రావణుని హతమార్పగా, స్వల్పకాలములోఁ చూడగల్గుదునా ?

28. బంగారముతోఁసమానమైన రంగుగలిగి, పద్మముతోఁసమానమైన పరిమళముగలిగియున్న శ్రీరామునిముఖము, నేను లేకపోవుటచే శోకముచే దీనమై, నీరుతరిగి ఎండపోకినపద్మమువలె వాడిపోవుటలేదుగదా !

29. ధర్మమునుద్దేశించి రాజ్యమును వదలివేయుచు, నన్నరణ్యమునకు కాలినడకతోఁ తీసికొనివచ్చునపుడు భయము, దుఃఖములేని రాముడు, హృదయములోఁ ధైర్యముదాల్చి యుండెనా ?

30. రామునకు ప్రేమనుబట్టి, తల్లి, తండ్రి ఇతరులెవ్వరును నాకంటె హెచ్చుగాని, సమానులుగాని కారు. దూతా ! నా ప్రియుని వార్త విను నంతవఱకే నేను జీవింపదలచి యుంటిని.

ఇతీవ దేవీ వచనం మహార్థం, 31
తం వానరేన్ద్రం మధురార్థ ముక్త్వా,
శ్రోతుం పున స్తస్య వచో ఽభిరామం
రామార్థయుక్తం విరరామ రామా.

సీతాయా వచనం శ్రుత్వా మారుతి ర్భీమవిక్రమః, 32
శిర స్యఞ్జలి మాధాయ వాక్య ముత్తర మబ్రవీత్.

న త్వా మిహస్థాం జానీతే రామః కమలలోచనః, 33
తేన త్వాం నానయ త్యాశు శచీమివ పురన్దరః.

శ్రుత్వైవ తు వచో మహ్యం క్షిప్ర మేష్యతి రాఘవః, 34
చమూం ప్రకర్ష న్మహతీం హర్యృక్షగణసంకులామ్.

విష్టంభయిత్వా బాణౌఘై రక్షోభ్యం వరుణాలయమ్, 35
కరిష్యతి పురీం లంకాం కాకుత్స్థః శాంత రక్షసామ్.

తత్ర యద్యన్తరా మృత్యు ర్యది దేవా స్సహాసురాః, 36
స్థాస్యన్తి పథి రామస్య సతానపి వధిష్యతి.

తవాదర్శనజేనార్యే శోకేన స పరిప్లుతః, 37
న శర్మ లభతే రామః సింహార్దితఇవ ద్విపః.

మలయేన చ విన్ధ్యేన మేరుణా మన్దరేణ చ, 38
దర్దురేణ చ తే దేవి శపే మూలఫలేనచ.

యథా సునయనం వల్గు బింబోష్ఠం చారుకుణ్డలమ్, 39
ముఖం ద్రక్ష్యసి రామస్య పూర్ణచన్ద్ర మివోదితమ్.

31. సీతాదేవి, ఆంజనేయునితో ఈ విధముగ గొప్పఅర్థము, మధురమైనఅర్థము (ప్రయోజనము) గల పలుకు పలికి, ఆతడు పలుకబోవు రాముని విషయముతోగూడిన మధురమైనమాటను మరల వినుటకై విరమించెను. (సీత తాను మాటాడుట మానెను.)

32. సీతాదేవి మాటవిని భయంకర పరాక్రమముగల మారుతి శిరసుపై దోసిలిఒగ్గి సమాధాన వాక్యము పలికెను.

33. పద్మనేత్రుడైన రాముడు నీవిక్కడ నుండినట్లెఱుగడు. అందుచే శచీదేవిని దేవేంద్రుడువలె నిన్ను వెంటనే తీసికొనిపోవుటలేదు.

34. రాముడు నామాట వినునంతనే కోతుల, ఎలుగుల మూకతో కూడిన పెద్దసైన్యమును తీసికొని, శీఘ్రముగా వచ్చును.

35. రాముడు కదలింపరాని సముద్రమును బాణములగుంపులచే స్తంభింపజేసి లంకాపట్టణమును, రాక్షసులు నశించునట్లుచేయును.

36. ఆమధ్యలో మృత్యువుగాని, రాక్షసులతోసహా దేవతలుగాని శ్రీరామునిమార్గములో అడ్డువచ్చిన, ఆతడు వారినికూడ కడతేర్చును.

37. రాముడు నీవుకనబడని దుఃఖముచే ఆక్రమింపబడి, సింహము పీడించుచున్న ఏనుగువలె సుఖమునందుటలేదు.

38. నీకొఱకై మలయము, వింధ్యము, మేరువు, మందరము, దర్దరము అను పర్వతములతో, మూలములతో, ఫలములతో ఒట్టుపెట్టుకొందును.

39. చక్కనికన్నులు, దొండపండువంటి అధరోష్ఠము (క్రిందిపెదవి), అందమైన కర్ణాభరణములుకలిగిన రామునిముఖమును ఉదయించిన పూర్ణచంద్రునివలె తప్పక చూడగలవు.

క్షిప్రం ద్రక్ష్యసి వైదేహి రామం ప్రస్రవణే గిరౌ, 40
శతక్రతు మివాసీనం నాకపృష్ఠస్య మూర్ధని.

న మాంసం రాఘవో భుఙ్క్తే నచాపి మధు సేవతే, 41
వన్యం సువిహితం నిత్యం భక్త మశ్నాతి పఞ్చమమ్.

నైవ దంశా న్నమశకా న్నకీటా న్నసరీసృపాన్, 42
రాఘవోఽపనయే ద్గాత్రా త్త్వద్గతే నా న్తరాత్మనా.

నిత్యం ధ్యానపరో రామో నిత్యం శోకపరాయణః, 43
నాన్య చ్చిన్తయతే కించి త్స తు కామవశం గతః.

అనిద్రః సతతం రామో సుప్తోఽపిచ నరోత్తమః, 44
సీతేతి మధురాం వాణీం వ్యాహరన్ ప్రతిబుధ్యతే.

దృష్ట్వా ఫలం వా పుష్పం వా యద్వాన్య త్సుమనోహరమ్, 45
బహుశో హా ప్రియే త్యేవం శ్వసం స్త్వా మభిభాషతే.

స దేవి నిత్యం పరితప్యమాన 46
స్త్వా మేవ సీ తే త్యభిభాషమాణః,
ధృతవ్రతో రాజసుతో మహాత్మా
తవైవ లాభాయ కృతప్రయత్నః.

సా రామసంకీర్తనవీతశోకా 47
రామస్య శోకేన సమానశోకా,
శరన్ముఖే సామ్బుదశేషచన్ద్రా
నిశేవ వైదేహసుతా బభూవ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
అంగులీయకప్రదానం నామ షట్త్రింశః సర్గః.

---

40. ప్రస్రవణపర్వతమునీద, నాకపృష్ఠ శిఖరమునీద, దేవేంద్రుని వలె నిలిచియున్నరాముని శీఘ్రముగ చూడగలవు.

41. రాముడు మాంసముతినుటలేదు. మద్యమును సేవించుటలేదు. అనుదినము శాస్త్రవిహితమైన అరణ్యములోలభించు అన్నమును అయిదవ దానిని తినుచున్నాడు.

42. రాముడు చిత్తము నీమీదనుండుటచే, ఈగలను, దోమలను, పురుగులను, పాములను శరీరమునుండి తొలగింపడు.

43. రాముడు కామవశుడై, ఎల్లప్పుడు ధ్యానించుచు, ఎప్పుడు దుఃఖించుచు మఱియొకటి ఆలోచించుటలేదు.

44. నరోత్తముడైన రాముడు, ఎల్లప్పుడు పరుండినను, నిద్రలేనివాడై, సీతా ! అని తీయనిమాట పలుకుచు, మేలుకొనుచున్నాడు.

45. పండునుగాని, పూవునుగాని, లేదా మనోహరమైన దేదికాని, చూచి, 'హాప్రేయసీ' యని పలుమాఱులు నిట్టూర్చుచు నిన్ను పలవించు చుండును.

46. దేవీ! వ్రతధారి, రాజపుత్రుడు, ఆమహాత్ముడు అనుదినము పరితపించుచు, సీతా అని నిన్నేజపించుచు, నీవులభించుటకే యత్నము చేయుచున్నాడు.

47. సీత, రాముని సంకీర్తనముచే (మంచివాడని చెప్పుకొనుటచే) దుఃఖము వదలినదై, రామునిదుఃఖముతో సమానమైన దుఃఖముకలదై శరత్కాల ప్రారంభమున, మేఘముల మిగులుతోగూడిన చంద్రుడుగల రాత్రివలె ఉండెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
అంగుళీయకప్రదానంనామ షట్త్రింశః సర్గః.

## సప్తత్రింశః సర్గః

# సీతాప్రత్యానయనానౌచిత్యమ్

సీతా తద్వచనం శ్రుత్వా పూర్ణచంద్రనిభాననా, 1
హనూమన్త మువా చేదం ధర్మార్థసహితం వచః.

అమృతం విషసంస్పృష్టం త్వయా వానరభాషితమ్, 2
యచ్చ నాన్యమనా రామో యచ్చ శోకపరాయణః.

ఐశ్వర్యేవా సువిస్తీర్ణే వ్యసనేవా సుదారుణే, 3
రజ్జ్వేవ పురుషం బధ్వా కృతాంతః పరికర్షతి.

విధి ర్నూన మసంహార్యః ప్రాణినాం ప్లవగోత్తమ, 4
సౌమిత్రిం మాంచ రామంచ వ్యసనైః పశ్య మోహితాన్.

శోక స్యాస్య కదా పారం రాఘవోఽధిగమిష్యతి, 5
ప్లవమానః పరిశ్రాన్తో హత నౌః సాగరే యథా.

రాక్షసానాం వధం కృత్వా సూదయిత్వా చ రావణమ్, 6
లఙ్కా మున్మూలితాం కృత్వా కదా ద్రక్ష్యతి మాం పతిః.

స వాచ్యః సన్త్వరస్వేతి యావదేవ న పూర్యతే, 7
అయం సంవత్సరః కాల స్తావ ద్ధి మమ జీవితమ్.

వర్తతే దశమో మాసో ద్వౌతు శేషౌ ప్లవంగమ, 8
రావణేన నృశంసేన సమయో యః కృతో మమ.

విభీషణేనచ భ్రాత్రా మమ నిర్యాతనం ప్రతి, 9
అనునీతః ప్రయత్నేన నచ తత్కురుతే మతిమ్.

379

# సప్తత్రింశః సర్గః

## సీతాప్రత్యానయనానౌచిత్యమ్

1. పూర్ణచంద్రునిబోలిన ముఖముగల సీత హనుమంతుని మాటవిని అతనితో ధర్మపురుషార్థముతో కూడిన ఈ మాటపలికెను.

2. వానరా! రాముడు ఇతర విషయమందు మనస్సులేనివాడు, దుఃఖమందే మునిగియున్నవాడు అని నీవనినమాట, విషముతో కూడిన అమృతము.

3. దైవము (అదృష్టము) పురుషుని విస్తారమైన ఐశ్వర్యమునందుగాని, భయంకరమైన చిక్కునందుగాని, త్రాటితో కట్టినట్లు ఈడ్చి పడవైచును.

4. వానరోత్తమా! ప్రాణులకు దైవము నిశ్చయముగా తప్పింపరానిది. లక్ష్మణుడు నేను, రాముడు కష్టములచే భ్రాంతులమై యున్నాము, చూడుము.

5. సముద్రములో నావ చెడిపోయి, యీదుచు అలసిపోయిన వానివలె, రాముడు ఈ దుఃఖమునకెప్పుడు ఒడ్డును చేరునో?

6. రాక్షసులను వధించి, రావణుని ఖండించి, లంకాపట్టణమును పెల్లగించివైచి, నాభర్త నన్నెప్పుడు చూచునో?

7. అతనితో తొందరపడుమని చెప్పుము. ఈ సంవత్సరకాలము ముగియునంతవఱకే నా జీవితము (నేను బ్రతికియుండుట).

8. వానరా! దుష్టుడైన రావణుడు నాకుపెట్టిన గడువులో పదవమాసము నడుచుచున్నది. రెండునెలలు మిగిలియున్నవి.

9. సోదరుడైన విభీషణుడు, నన్ను పంపించివేయుటకు ప్రయత్నపూర్వకముగ బ్రతిమాలినాడు. కాని దానికి మనస్సు పెట్టుటలేదు.

మమ ప్రతి ప్రదానం హి రావణస్య నరోచతే, 10
రావణం మార్గతే సంఖ్యే మృత్యుః కాలవశం గతమ్.

జ్యేష్ఠా కన్యా నలానామ విభీషణసుతా కపే, 11
తయా మమేద మాఖ్యాతం మాత్రా ప్రహితయా స్వయమ్.

అవిన్ధ్యోనామ మేధావీ విద్వాన్ రాక్షసపుఙ్గవః, 12
ధృతిమాన్ శీలవాన్ వృద్ధో రావణస్య సుసంమతః.

రామాత్ క్షయ మనుప్రాప్తం రక్షసాం ప్రత్యచోదయత్, 13
నచ తస్య సదుష్టాత్మా శృణోతి వచనం హితమ్.

ఆశంసేయం హరిశ్రేష్ఠ క్షిప్రం మాం ప్రాప్స్యతే పతిః, 14
అన్తరాత్మాచ మే శుద్ధ స్తస్మింశ్చ బహవో గుణాః.

ఉత్సాహః పౌరుషం సత్త్వ మానృశంస్యం కృతజ్ఞతా, 15
విక్రమశ్చ ప్రభావశ్చ సన్తి వానర రాఘవే.

చతుర్దశ సహస్రాణి రాక్షసానాం జఘాన యః, 16
జనస్థానే వినాభ్రాత్రా శత్రుః క స్తస్య నోద్విజేత్.

న స శక్య స్తులయితుం వ్యసనైః పురుషర్షభః, 17
అహం తస్య ప్రభావజ్ఞా శక్రస్యేవ పులోమజా.

శరజాలాంశుమా ఞ్ఛూరః కపే రామదివాకరః, 18
శత్రురక్షోమయం తోయ ముపశోషం నయిష్యతి.

ఇతి సంజల్పమానాం తాం రామార్థే శోకకర్శితామ్, 19
అశ్రుసంపూర్ణనయనాం మువాచ వచనం కపిః.

10. నన్ను తిరిగియిచ్చుట రావణునకిష్టమగుటలేదు. కాలవశము నందినరావణుని, యుద్ధములో మృత్యువు వెదకుచున్నది.

11. వానరా! విభీషణుని పెద్దకూతురు నల అనునది కలదు. తల్లి స్వయముగా పంపగావచ్చి ఆమె నాకీవిషయము చెప్పినది.

12, 13. అవింధ్యుడను రాక్షసశ్రేష్ఠుడు, బుద్ధిమంతుడు,విద్వాంసుడు, ధైర్యముగలవాడు, శీలసంపన్నుడు, వృద్ధుడు, రావణున కిష్టుడు - రాముని వలన రాక్షసులకు నాశనముప్రాప్తించెనని హెచ్చరించెను. దుష్టచిత్తుడైన రావణుడు హితమైన వానిమాటను వినుటలేదు.

14. వానరోత్తమా! భర్త నన్ను తొందరగా పొందునని తలచుచున్నాను. నా అంతరాత్మ (మనస్సు) పరిశుద్ధమైనది. రామునియందనేక గుణములు కలవు.

15. రామునిలో ఉత్సాహము, పురుషకారము, బలము, మార్దవము, కృతజ్ఞత, పరాక్రమము, సామర్థ్యమును ఉన్నవి.

16. జనస్థానములో సోదరుడు సహాయము లేకుండగ పదునాలుగు వేల రాక్షసులను చంపినవాని కే శత్రువు భయపడడు?

17. ఆ పురుషశ్రేష్ఠుని దుఃఖములు కదలింపలేవు. దేవేంద్రుని ప్రభావమును శచీదేవివలె, నే నాతని సామర్థ్యము నెఱుగుదును.

18. శూరుడు, బాణసమూహమను కిరణసమూహముగల రాముడను సూర్యుడు, శత్రువులైన రాక్షసులను నీటిని ఎండింపజేయగలడు.

19. ఈ విధముగ మాటాడుచు, రామునికై దుఃఖముచే కృశించుచు కన్నీరువిడుచుచున్న సీతతో వానరు డిట్లు పలికెను.

శ్రుత్వైవతు వచో మహ్యం క్షిప్ర మేష్యతి రాఘవః, 20
చమూం ప్రకర్ష న్మహతీం హర్యృక్షగణసంకులామ్.

అథవా మోచయిష్యామి త్వా మద్యైవ వరాననే, 21
అస్మా ద్దుఃఖా దుపారోహ మమ పృష్ఠమనిన్దితే.

త్వాం తు పృష్ఠగతాం కృత్వా సంతరిష్యామి సాగరమ్, 22
శక్తి రస్తిహి మే వోఢుం లఙ్కా మపి స రావణామ్.

అహం ప్రస్రవణస్థాయ రాఘవా యాద్య మైథిలి, 23
ప్రాపయిష్యామి శక్రాయ హవ్యం హుత మివానలః.

ద్రక్ష్య స్యద్యైవ వైదేహి రాఘవం సహలక్ష్మణమ్, 24
వ్యవసాయసమాయుక్తం విష్ణుం దైత్యవధే యథా.

త్వద్దర్శనకృతోత్సాహ మాశ్రమస్థం మహాబలమ్, 25
పురందర మివాసీనం నగరాజస్య మూర్ధని.

పృష్ఠ మారోహ మే దేవి మావికాంక్షస్వ శోభనే, 26
యోగ మన్విచ్ఛ రామేణ శశాఙ్కేనేవ రోహిణీ.

కథయన్తీవ చన్ద్రేణ సూర్యేణచ మహార్చిషా, 27
మత్పృష్ఠ మధిరుహ్య త్వం తరాకాశే మహార్ణవమ్.

నహి మే సంప్రయాతస్య త్వా మితో నయతోఽఙ్గనే, 28
అనుగంతుం గతిం శక్తాః సర్వే లఙ్కానివాసినః.

యథై వాహ మిహ ప్రాప్త స్తథై వాహ మసంశయమ్, 29
యాస్యామి పశ్య వైదేహి త్వా ముద్యమ్య విహాయసమ్.

20. నా మాట విననంతనే రాముడు కోతుల, ఎలుగుల మూకలతో కూడిన పెద్దసైన్యమును నడిపించుకొనుచు శీఘ్రముగా రాగలడు.

21. లేదా, మంచిముఖముకలదానా ! నిన్నిప్పుడే ఈ దుఃఖమునుండి విడిపించెదను. నిందింపబడనిదానా ! నీవు నా వీపుమీద కూర్చుండుము.

22. నిన్ను వీపుమీదపెట్టుకొని సముద్రమునుదాటెదను. రావణ సహితముగా లంకాపట్టణమునుగూడ మోయుటకు నాకు శక్తికలదు.

23. అగ్నిహోత్రుడు హోమద్రవ్యమును దేవేంద్రునకువలె, నేను ప్రస్రవణపర్వతముపైనున్న శ్రీరామునకు ఇప్పుడే నిన్ను పొందించెదను.

24. జానకీ ! లక్ష్మణసహితుడైన రాముని, రాక్షసవధకై ప్రయత్నించుచున్న విష్ణుమూర్తినివలె ఇప్పుడే చూడగలవు.

25. నిన్నుచూచుట కుత్సాహపడుచు, ఆశ్రమమందున్న మహాబల శాలిని, రాముని మేరుపర్వతశిఖరమునందున్న దేవేంద్రునివలె చూచెదవు.

26. దేవీ ! నా వీపుపైనెక్కుము. మంగళస్వరూపిణీ ! ఉపేక్షింప కుము. చంద్రునితో రోహిణీనక్షత్రమువలె రామునితో కూడుటను కోరుకొనుము.

27. చంద్రునితోను, మహాతేజస్వియైన సూర్యునితోను చెప్పుచున్న దానవువలె నా వీపుపైనధిష్ఠించి, ఆకాశములో మహాసముద్రమునుదాటుము.

28. నిన్నిక్కడనుండి తీసికొనిపోవుచున్న నన్నువెంటాడుటకు లంకలోనున్నవారందఱుకూడ సరిపడరు.

29. చూడు జానకీ ! నేనిక్కడ కేవిధముగ వచ్చితినో, ఆవిధముగ నే నిన్నెత్తుకొని నిస్సంశయముగా ఆకాశములో పోగలను.

మైథిలీతు హరిశ్రేష్ఠా చ్ఛ్రుత్వా వచన మద్భుతమ్, 30
హర్షవిస్మితసర్వాఙ్గీ హనుమన్త మథా బ్రవీత్.

హనుమన్ దూర మధ్వానం కథం మాం వోఢు మిచ్ఛసి, 31
తదేవ ఖలు తే మన్యే కపిత్వం హరియూథప!

కథం వాల్పశరీర స్త్వం మా మితో నేతు మిచ్ఛసి, 32
సకాశం మానవేన్ద్రస్య భర్తు ర్మే ప్లవగర్షభ!

సీతాయా వచనం శ్రుత్వా హనుమా న్మారుతాత్మజః, 33
చిన్తయామాస లక్ష్మీవా న్నవం పరిభవం కృతమ్.

న మే జానాతి సత్త్వంవా ప్రభావం వాసితేక్షణా, 34
తస్మా త్పశ్యతు వైదేహీ యద్రూపం మమ కామతః.

ఇతి సంచిన్త్య హనుమాం స్తదా ప్లవగసత్తమః, 35
దర్శయామాస వైదేహ్యాః స్వంరూప మరిమర్దనః.

స తస్మా త్పాదపా ద్ధీమా నాప్లుత్య ప్లవగర్షభః, 36
తతో వర్ధితు మారేభే సీతాప్రత్యయకారణాత్.

మేరుమందరసంకాశో బభౌ దీప్తానలప్రభః, 37
అగ్రతో వ్యవతస్థేచ సీతాయా వానరోత్తమః.

హరిః పర్వతసంకాశ స్తామ్రవక్త్రో మహాబలః, 38
వజ్రదంష్ట్రనఖో భీమో వైదేహీ మిద మబ్రవీత్.

సపర్వతవనోద్దేశాం సాట్టప్రాకారతోరణామ్, 39
లఙ్కా మిమాం సనాథాం వా నయితుం శక్తి రస్తి మే.

30. జానకి వానరోత్తమునివలన ఆశ్చర్యకరమైన మాటవిని, సంతోషముచే పులకితమైన సర్వావయవములు కలదై, పిమ్మట హనుమంతునితో నిట్లు పలికెను.

31. హనుమంతుడా! దూరమార్గము నీవునన్నెట్లు మోయదలచితివి? వానరసంఘాధిపా! అట్లు తలచుటయే నీవానరత్వము (కోతితనము) అని తలచెదను.

32. వానరశ్రేష్ఠా! స్వల్పశరీరముగల నీవు మానవపతియైన నాభర్త దగ్గరకు నన్నెట్లు తీసికొని పోవదలచితివి?

33. సీతాదేవిమాట విని, వాయుసుతుడు సిరిగలవాడు అగు హనుమంతుడు తనకు క్రొత్తగ పరాభవముజరిగినట్లు తలపోసెను.

34. నల్లనికన్నులుగల సీత నా బలమునుగాని, ప్రభావమును (సామర్థ్యమును) గాని యెఱుగదు. అందువలన నాకుగల కామరూపమును చూచుగాక.

35. అప్పుడు వానరోత్తముడైన హనుమంతుడిట్లాలోచించి, శత్రువులను మర్దింపదలచిన తన ఆకారమును సీతాదేవికి చూపించెను.

36. బుద్ధిమంతుడైన వానరశ్రేష్ఠుడు, ఆ వృక్షమునుండి క్రిందికి దుమికి, సీతాదేవికి నమ్మకముకలిగించుటకుగాను పెరుగుట మొదలుపెట్టెను.

37. వానరోత్తముడు ఎత్తులో మేరుమందర పర్వతములను బోలినవాడై, మండుచున్న అగ్నివంటి కాంతిగలిగి ప్రకాశించువాడై, సతయెదుట నిలచెను.

38. ఆ వానరుడు, పర్వతసమానుడై, ఎఱ్ఱని ముఖముగలవాడై, గొప్పబలశాలియై, వజ్రములవంటి పళ్లు, గోళ్లు కలవాడై, సీతాదేవితో ఇట్లనెను.

39. పర్వతములతో, వనప్రదేశములతో, మేడలతో ప్రాకారములతో, తోరణములతో, ప్రభువుతో సహితముగ ఈ లంకాపట్టణమును తీసికొనిపోవుటకు నాకు శక్తికలదు.

తదవస్థాప్యతాం బుద్ధి రలం దేవి వికాంక్షయా, 40
విశోకం కురు వైదేహి రాఘవం సహ లక్ష్మణమ్.

తం దృష్ట్వాఽచలసంకాశ మువాచ జనకాత్మజా, 41
పద్మపత్రవిశాలాక్షీ మారుత స్యౌరసం సుతమ్.

తవ సత్త్వం బలం చైవ విజానామి మహాకపే, 42
వాయో రివ గతిం చాపి తేజ శ్చాగ్నే రివాద్భుతమ్.

ప్రాకృతో ఽన్యః కథం చేమాం భూమి మాగన్తు మర్హతి, 43
ఉదధే రప్రమేయస్య పారం వానరపుఙ్గవ!

జానామి గమనే శక్తిం నయనేచాపి తే మమ, 44
అవశ్యం సంప్రధార్యాశు కార్యసిద్ధి ర్మహాత్మనః.

అయుక్తంతు కపిశ్రేష్ఠ మమ గన్తుం త్వయాఽనఘ, 45
వాయువేగసవేగస్య వేగో మాం మోహయే త్తవ.

అహ మాకాశ మాపన్నా హ్యుపర్యుపరి సాగరమ్, 46
ప్రపతేయం హి తే పృష్ఠా ద్భయా ద్వేగేన గచ్ఛతః.

పతితా సాగరే చాహం తిమినక్రఝషాకులే, 47
భవేయ మాశు వివశా యాదసా మన్న ముత్తమమ్.

నచ శక్ష్యే త్వయా సార్ధం గంతుం శత్రువినాశన!, 48
కళత్రవతి సందేహః త్వయ్యపి స్యా దసంశయః.

హ్రియమాణాంతు మాం దృష్ట్వా రాక్షసా భీమవిక్రమాః, 49
అనుగచ్ఛేయు రాదిష్టా రావణేన దురాత్మనా.

40. కావున నీబుద్ధిని పదిలపఱుచుకొనుము. వేఱువిధముగ తలపోయకుము. జానకీ! రామలక్ష్మణులను, దుఃఖములేనివారినిగ చేయుము.

41. వాయువునకౌరసపుత్రుడై పర్వతమునుబోలిన హనుమంతుని చూచి, పద్మదళములవలె విశాలమైనకన్నులుగల సీత అతనితో పలికెను.

42. ఓ మహావానరా! నీ సామర్థ్యము, బలము, వాయువువంటి గమనము, ఆశ్చర్యకరమైన అగ్నివంటి తేజస్సు నీకు కలదనియెఱుగుదును.

43. సామాన్యుడు మఱియొకడెవడు అంతులేనిసముద్రమున కీవలియొడ్డుననున్న ఈ చోటికి రాగలడు ?

44. నీకు వెళ్ళుటకు, నన్ను తీసికొని వెళ్ళుటకుగల శక్తిని నే నెఱుగుదును. మహాత్ముడైనవానికి కార్యసిద్ధిని శీఘ్రముగనే నిశ్చయింపవచ్చును.

45. దోషరహితా! వానరోత్తమా! నేను నీతో వచ్చుట తగిన పనికాదు. వాయువుతో సమానమైన వేగముగల నీ గమనవేగము నాకు భ్రాంతిని కలిగింపవచ్చును.

46. నే నాకాశమందుండి, సముద్రమునకు మీద మీద, వేగముగ పోవుచున్న నీ వీపుమీదనుండి భయముచే క్రింద పడిపోవుదును.

47. తిములతో, మొసళ్ళతో, చేపలతో సంకులమైన సముద్రములో పడి, స్పృహతప్పి, జలజంతువులకు మంచిఆహారము కాగలను.

48. శత్రునాశకా! నీతో కలిసి నేను రాజాలను. నీ యందును భార్యగలవాడేమోయను సందేహము తప్పక కలుగును.

49. నీవు నన్ను తీసికొనిపోవుట చూచి, దురాత్ముడైన రావణుడు ఆజ్ఞాపింపగా భయంకర పరాక్రములైన రాక్షసులు వెంట బడుదురు.

తైస్త్వం పరివృత శ్శూరైః శూలముద్గరపాణిభిః, 50
భవే స్త్వం సంశయం ప్రాప్తో మయా వీర కళత్రవాన్.

సాయుధా బహవో వ్యోమ్ని రాక్షసా స్త్వం నిరాయుధః, 51
కథం శక్ష్యసి సంయాతుం మాం చైవ పరిరక్షితుమ్.

యుధ్యమానస్య రక్షోభి స్తవ తైః క్రూరకర్మభిః, 52
ప్రపతేయంహి తే పృష్ఠా ద్భయార్తా కపిసత్తమ!

అథ రక్షాంసి భీమాని మహాన్తి బలవన్తిచ, 53
కథంచి త్సాంపరాయే త్వాం జయేయుః కపిసత్తమ!

అథవా యుధ్యమానస్య పతేయం విముఖస్య తే, 54
పతితాంచ గృహీత్వా మాం నయేయుః పాపరాక్షసాః.

మాం వా హరేయు స్త్వద్ధస్తా ద్విశసేయు రథాపివా, 55
అవ్యవస్థా హి దృశ్యేతే యుద్ధే జయపరాజయౌ.

అహం వాపి విపద్యేయ రక్షోభి రభితర్జితా, 56
త్వత్ప్రయత్నో హరిశ్రేష్ఠ భవే న్నిష్ఫల ఏవతు.

కామం త్వమసి పర్యాప్తో నిహన్తుం సర్వరాక్షసాన్, 57
రాఘవస్య యశో హీయే త్త్వయా శస్తైస్తు రాక్షసైః.

అథవాదాయ రక్షాంసి న్యసేయుః సంవృతేహి మామ్, 58
యత్ర తేనాభిజానీయు ర్హరయోనాపి రాఘవౌ.

ఆరమ్భస్తు మదర్థోఽయం తత స్తవ నిరర్థకః, 59
త్వయాహి సహ రామస్య మహా నాగమనే గుణః.

50. శూలములు, ముద్గరములు చేతబట్టుకొని శూరులయిన రాక్షసులు నిన్ను చుట్టుముట్టిన, నీవు నాచే, భార్యగలవాడవను సంశయములో పడెదవు.

51. ఆకాశములో, ఆయుధములుగల చాలమంది రాక్షసులు, ఆయుధములులేని నీవు, వారి నెట్లు ఎదిరింపగలవు ? నన్నెట్లు రక్షింపగలవు?

52. క్రూరపుపనులుచేయు ఆ రాక్షసులతో నీవు యుద్ధము చేయు చుండగా వానరోత్తమా ! నేను భయపీడితనై నీ వెనుక భాగమునుండి క్రింద పడిపోవుదును.

53. వానరోత్తమా ! అంతట భయంకరులు, గొప్పబలవంతులు అగు రాక్షసులు యుద్ధములో నిన్నెట్టులో జయించెదరు.

54. లేదా, యుద్ధముచేయునపుడు నీవు వెనుక ముఖముపట్టిన నేను క్రిందపడెదను. పడిన నన్ను పాపాత్ములైన రాక్షసులు తీసికొని పోయెదరు.

55. నీ చేతినుండి నన్ను హరింపనైన హరించెదరు. లేదా ఖండించి వేసెదరు. యుద్ధములో జయాపజయములు అనిశ్చితములై కనబడును.

56. రాక్షసులు భయముపెట్టిన నేనైననశింతును. వానరోత్తమా ! నీ ప్రయత్నము నిష్ఫలమేయగును.

57. నీవు రాక్షసులనందఱను చంపుటకు సరిగా సరిపడినవాడవే. నీవు రాక్షసులను చంపివేసినచో రామునికీర్తి తగ్గిపోవును.

58. లేదా, రాక్షసులు నన్నుగొనిపోయి, కోతులుగాని, రామలక్ష్మణులుగాని తెలిసికొనలేని రహస్యప్రదేశమునందుంచెదరు.

59. అట్లయిన నా కొఱకుగ నీవుచేసినయత్నము వ్యర్థమగును. నీతోకూడి రాముడువచ్చుటలో చాల మేలుగలదు.

మయి జీవిత మాయత్తం రాఘవస్య మహాత్మనః, 60
భ్రాతౄణాంచ మహాబాహో తవ రాజకులస్యచ

తౌ నిరాశౌ మదర్థంతు శోకసంతాపకర్శితౌ, 61
సహ సర్వర్క్షహరిభి స్త్యక్ష్యతః ప్రాణసంగ్రహమ్.

భర్తృభక్తిం పురస్కృత్య రామా దన్యస్య వానర, 62
నస్పృశామి శరీరంతు పుంసో వానరపుంగవ !

య దహం గాత్రసంస్పర్శం రావణస్య బలాద్గతా, 63
అనీశా కిం కరిష్యామి వినాథా వివశా సతీ.

యది రామో దశగ్రీవ మిహ హత్వా సబాంధవమ్, 64
మామితో గృహ్య గచ్ఛేత తత్తస్య సదృశం భవేత్.

శ్రుతాహి దృష్టాశ్చ మయా పరాక్రమా 65
మహాత్మన స్తస్య రణావమర్దినః
న దేవగన్ధర్వ భుజఙ్గరాక్షసా
భవన్తి రామేణ సమాహి సంయుగే.

సమీక్ష్య తం సంయతి చిత్రకార్ముకం 66
మహాబలం వాసవతుల్యవిక్రమమ్,
సలక్ష్మణం కో విషహేత రాఘవమ్
హుతాశనం దీప్త మివానిలేరితమ్.

సలక్ష్మణం రాఘవ మాజిమర్దనం 67
దిశాగజం మత్తమివ వ్యవస్థితమ్,
సహేత కో వానరముఖ్య సంయుగే
యుగాన్తసూర్యప్రతిమం శరార్చిషమ్.

60. మహాబాహూ! మహాత్ముడైనరాముడు, ఆతనిసోదరులు, నీవు, నీ రాజవంశము, వీరిజీవితము నా మీద ఆధారపడియున్నది.

61. నా కొఱకైన దుఃఖసంతాపముచే కృశించియున్న రామలక్ష్మణులు, ఆశవదలుకొన్నవారై, ఎలుగులు, కోతులు అందరితోసహితముగ ప్రాణములు వదలివేయుదురు.

62. వానరశ్రేష్ఠా! పతిభక్తిని పురస్కరించుకొని, రామునికంటె వేఱొకపురుషుని శరీరమునుమాత్రము నేను తాకను.

63. బలాత్కారముగ నేను రావణునిశరీరమును తాకినదాననైతిని. అసమర్థురాలనై, రక్షకుడులేనిదాననై, పరవశురాలనైయున్న నే నేమి చేయుదును ?

64. రాముడు, పదిశిరస్సులుగల రావణునిబంధువులతోసహ ఇక్కడ హతమార్చి, నన్నిక్కడనుండి తీసికొనివెళ్ళిన, అది ఆతనికి సరిపడినది అగును.

65. మహాత్ముడు, యుద్ధములో నెదుటివారిని పిండిచేయువాడు అయిన రాముని పరాక్రమము వింటిని; చూచితినికూడ. దేవతలుగాని, గంధర్వులుగాని, నాగులుగాని, రాక్షసులుగాని యుద్ధములో రామునితో సమానులుగారు.

66. యుద్ధములో చిత్రమైన ధనుస్సుచేతబట్టి, మహాబలశాలియై, దేవేంద్రునిబోలిన పరాక్రమముకలవాడై వాయుప్రేరితమై మండుచున్న అగ్నివలెనుండిన లక్ష్మణసహితుడైన రాముని యుద్ధములోజూచి ఎవడు సహింపగలడు ?

67. యుద్ధములో పిండిచేయుచు మదించిన దిగ్గజమువలెనుండిన లక్ష్మణసమేతుడైనరాముని, వానరోత్తమ! బాణము లను మంటలుగలిగి ప్రళయకాల సూర్యుని బోలినవానిని యుద్ధములో ఎవడు సహింపగలడు ?

స మే హరిశ్రేష్ఠ సలక్ష్మణంపతిం 63
సయూథపం క్షిప్ర మిహోపపాదయ,
చిరాయ రామంప్రతి శోకకర్శితాం
కురుష్వ మాం వానరముఖ్య హర్షితామ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే సీతా
ప్రత్యానయనానౌచిత్యం నామ సప్తత్రింశః సర్గః

---

## అష్టత్రింశః సర్గః

# వాయసవృత్తాన్తకథనమ్

తతః స కపిశార్దూల స్తేన వాక్యేన హర్షితః, 1
సీతా మువాచ తచ్ఛ్రుత్వా వాక్యం వాక్యవిశారదః.

యుక్తరూపం త్వయా దేవి భాషితం శుభదర్శనే, 2
సదృశం స్త్రీస్వభావస్య సాధ్వీనాం చరితస్యచ.

స్త్రీత్వా న్నత్వం సమర్థాసి సాగరం వ్యతివర్తితుమ్, 3
మా మధిష్ఠాయ విస్తీర్ణం శతయోజనమాయతమ్.

ద్వితీయం కారణం యచ్చ బ్రవీషి వినయాన్వితే, 4
రామా దన్యస్య నార్హామి సంస్పర్శ మితి జానకి.
ఏత త్తే దేవి సదృశం పత్న్యా స్తస్య మహాత్మనః, 5
కా హ్యన్యా త్వామృతే దేవి బ్రూయా ద్వచన మీదృశమ్.

68. వానరశ్రేష్ఠా! లక్ష్మణునితో, సేనాధిపతులతో సహితముగ నాథ ర్తనిచటికి శీఘ్రముగ రావింపుము. చాలకాలమునుండి రామునికొఱకై దుఃఖముచే కృశించుచున్న నన్ను సంతోషించుదానినిగా చేయుము.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే సీతా
ప్రత్యానయనానౌచిత్యం నామ సప్తత్రింశః సర్గః.

---

## అష్టత్రింశః సర్గః

# వాయసవృత్తాన్తకథనమ్

1. అంతట కోతులలో పెద్దపులియైన హనుమంతుడు, ఆమాటచే సంతసించినవాడై సీతాదేవి పలికినది విని, మాట నేర్పరియై ఆమెతో అనెను.

2. శుభముగ కానవచ్చుదానా! దేవీ! నీవుతగినట్లు మాటాడితివి. నీవుపలికినది స్త్రీస్వభావమునకు, పతివ్రతల చరిత్రమునకు (నడవడికి) తగి యున్నది.

3. నీవు స్త్రీవి అగుటవలన, నన్నధిరోహించి నూరామడలపొడవైన సముద్రమును దాటుటకు సమర్థురాలవుకావు.

4, 5. వినయవతీ! జానకీదేవీ! రామునికంటె మఱియొకని తాకనని నీవుచెప్పిన రెండవకారణము ఆ మహాత్ముని భార్యవైన నీకు తగియున్నది. ఓ దేవీ! నీవుగాక మఱియొకతె ఎవతె ఇట్టిమాట పలుకును?

శ్రోష్యతే చైవ కాకుత్స్థః సర్వం నిరవశేషతః,
చేష్టితం యత్త్వయా దేవి భాషితం చ మమాగ్రతః.

కారణై ర్బహుభి ర్దేవి రామప్రియచికీర్షయా, 7
స్నేహప్రస్కన్నమనసా మయైత త్సముదీరితమ్.

లజ్కాయా దుష్ప్రవేశత్వా ద్దుస్తరత్వా న్మహోదధేః, 8
సామర్థ్యా దాత్మనశ్చైవ మయైత త్సముదీరితమ్.

ఇచ్ఛామి త్వాం సమానేతు మద్యైవ రఘుబన్ధునా, 9
గురుస్నేహేన భక్త్యాచ నాన్య థైత దుదాహృతమ్.

యది నోత్సహసే యాతుం మయాసార్థ మనిన్దితే, 10
అభిజ్ఞానం ప్రయచ్ఛ త్వం జానీయా ద్రాఘవో హి యత్.

ఏవ ముక్తా హనుమతా సీతా సురసుతోపమా, 11
ఉవాచ వచనం మన్దం బాష్పప్రగ్రథితాక్షరమ్.

ఇదం శ్రేష్ఠ మభిజ్ఞానం బ్రూయా స్త్వం తు మమ ప్రియమ్, 12
శైలస్య చిత్రకూటస్య పాదే పూర్వోత్తరే పురా.
తాపసాశ్రమవాసిన్యాః ప్రాజ్యమూలఫలోదకే,

తస్మిన్ సిద్ధాశ్రితే దేశే మందాకిన్యా హ్యదూరతః 13
తస్యోపవనషణ్డేషు నానాపుష్పసుగన్ధిషు.

విహృత్య సలిలక్లిన్నా తవాఙ్కే సముపావిశమ్. 14

తతో మాంససమాయుక్తో వాయసః పర్యతుణ్డయత్, 15
త మహం లోష్ట ముద్యమ్య వారయామిస్మ వాయసమ్.

6. రామచంద్రుడు నీవు నాయెదుట మెలగినపద్ధతిని, మాటాడిన మాటను మిగులులేకుండ (సంపూర్ణముగ) వినగలడుకూడ.

7. దేవీ ! నేను అనేకకారణములచే, రాముని కిష్టముచేయవలెనను కోరికతో, ప్రేమచే ద్రవించిన మనస్సుతో ఇంతవఱకు పలికితిని.

8. లంకాపట్టణము ప్రవేశించుటకు వీలుకాని దగుటవలన, మహాసముద్రము దాటుటకు శక్యముకాని దగుటవలన, నాకుగల సామర్థ్యమును బట్టి నే నిట్లుచెప్పితిని.

9. నిన్ను నిప్పుడే రామునితో కూర్పగోరుచున్నాను. రాముని యెడల గల పెద్దస్నేహముచేతను, భక్తిచేతను చెప్పితినిగాని మఱియొక విధముగ కాదు.

10. మాటపడనిదావా ! నాతోకూడ వచ్చుట కిష్టపడనిచో, రామచంద్రునకు తెలియు ఆనవాలు నిమ్ము.

11. హనుమంతు డిట్లుపలుకగా, దేవకన్యను బోలిన సీత కన్నీటిచే ముద్దబాఱిన అక్షరములు కలుగ మెల్లగా మాటాడెను.

12. నాకు చాల ఇష్టమైన ఈ మంచిఆనవాలు నా ప్రియునకు తెలుపుము. పూర్వము చిత్రకూటపర్వతమునకు తూర్పు ఉత్తరములనున్న సమృద్ధమయిన మూలములు పండ్లు నీళ్లుగల పర్వతపాదమునందు తాపసాశ్రమమందు నివసించెడిదానను.

13, 14. సిద్ధులు ఆశ్రయించియున్న ఆప్రదేశములో, మందాకినీ నదికి దగ్గఱ వివిధములయిన పుష్పముల పరిమళముగల పర్వతపాదపు చిన్న చిన్న వనముల గుంపులో విహరించి, నీటిచే తడిసినదాననై నీ ఒడిలో కూర్చుండితిని.

15. అంతట మాంసలోభముగలకాకి పొడిచినది. దానిని నేను మట్టి ముద్దనెత్తి వారించుచుంటిని.

దారయన్ సచ మాం కాక స్తత్రైవ పరిలీయతే, 16
నచా ప్యుపారమ న్మాంసా ద్భక్షార్థీ బలిభోజనః.

ఉత్కర్షన్త్యాం చ రశనాం క్రుద్ధాయాం మయి పక్షిణే, 17
స్రస్యమానేచ వసనే తతో దృష్టా త్వయా హ్యహమ్.

త్వయాపహసితా చాహం క్రుద్ధా సంలజ్జితా తథా, 18
భక్షగర్ధేన కాకేన దారితా త్వా ముపాగతా.

ఆసీనస్య చ తే శ్రాన్తా పున రుత్సంగ మావిశమ్, 19
క్రుధ్యన్తీ చ ప్రహృష్టేన త్వయాహం పరిసాన్త్వితా.

బాష్పపూర్ణముఖీ మన్దం చక్షుషీ పరిమార్జతీ, 20
లక్షితాహం త్వయా నాథ వాయసేన ప్రకోపితా.

పరిశ్రమా త్ప్రసుప్తాచ రాఘవాఙ్కే ప్యహం చిరమ్, 21
పర్యాయేణ ప్రసుప్తశ్చ మమాఙ్కే భరతాగ్రజః.

స తత్ర పునరేవాథ వాయసః సముపాగమత్, 22
తతః సుప్త ప్రబుద్ధాం మాం రాఘవాఙ్కా త్సముత్థితామ్.
వాయసః సహసా గమ్య విరరాద స్తనాన్తరే, 23
పునఃపున రథోత్పత్య విదదార స మాం భృశమ్.

తతః సముక్షితో రామః ముక్తైః శోణితబిన్దుభిః. 24
వాయసేన తత స్తేన బలవత్క్లిశ్యమానయా.
స మయా బోధితః శ్రీమాన్ సుఖసుప్తః పరంతపః.

సమాం దృష్ట్వా మహాబాహు ర్వితున్నాం స్తనయో స్తదా, 25
ఆశీవిష ఇవ క్రుద్ధః శ్వసన్ వాక్య మభాషత.

16. ఆకాకి నన్ను పొడుచుచు అక్కడనే నక్కుచుండెను. కాకి మాంసమును తినగోరి ఆపని మానలేదు.

17. ఆపక్షి నా మొలనూలునులాగగా నాబట్ట జారిపోయినది. దానికి నేను కోపింపగా నీవు నన్ను చూచినావు.

18. నీవు పరిహాసము చేయగా, నేను కోపించినదానను, సిగ్గుపడినదానను అయి, మాంసము తిను లోభముగల కాకిచే చీల్చబడి నిన్ను పొందితిని.

19. నేను అలసిపోయి, కూర్చుండియున్న నీ ఒడిలో తిరిగి ప్రవేశించితిని. కోపగించియున్న నన్ను సంతోషించిన నీవు ఓదార్చినావు.

20. ముఖము కన్నీటితో నిండగా, మెల్లగా కన్నులు తుడుచుకొనుచు ఉన్ననాకు కాకి కోపము రప్పించినదని నీవు గుర్తించితివి.

21. నేను అలసటవలన రాముని ఒడిలో చాలసేపు నిద్రించితిని. క్రమముగా రాముడును నా ఒడిలో పరుండెను.

22, 23. కాకి తిరిగి అక్కడకును వచ్చెను. అంతట రాముని ఒడిలో పండుకొని లేచిన నన్ను, ఆ కాకి హఠాత్తుగ వచ్చి స్తనమధ్యమందు గీరెను. చాల పొడిచెనుకూడ.

24. అంతట రాముడు జారిన రక్తబిందువులచే తడిసెను. వాయసమా విధముగ నన్ను హెచ్చుగ బాధపెట్టుచుండగా, శత్రుతాపకుడైన శ్రీమంతుని రాముని నేను లేపితిని.

25. మహాబాహువైన రాముడు, స్తనమధ్యమందు గాయపడిన [illegible]

కేన తే నాగనాసోరు విక్షతం వై స్తనాన్తరమ్, 26
కః క్రీడతి సరోషేణ పంచవక్త్రేణ భోగినా.

వీక్షమాణ స్తత స్తం వై వాయసం సముదైక్షత, 27
నఖైః సరుధిరై స్తీక్ష్ణై ర్మా మే వాభిముఖం స్థితమ్.

పుత్రఃకిల సశక్రస్య వాయసః పతతాం వరః, 28
ధరాన్తరగతః శీఘ్రం పవనస్య గతౌ సమః.

తత స్తస్మి న్మహాబాహుః కోపసంవర్తితేక్షణః, 29
వాయసే కృతవాన్ క్రూరాం మతిం మతిమతాం వరః.

సదర్భం సం స్తరా ద్గృహ్య బ్రాహ్మేణా స్త్రేణ యోజయత్, 30
స దీప్త ఇవ కాలాగ్ని ర్జజ్వాలాభిముఖో ద్విజమ్.

స తం ప్రదీప్తం చిక్షేప దర్భం తం వాయసం ప్రతి, 31
తత స్తం వాయసం దర్భ స్సోఽంబరేఽనుజగామ తమ్.

అనుసృష్ట స్తదా కాకో జగామ వివిధాం గతిమ్, 32
తాణకామ ఇమం లోకం సర్వంవై విచచారహ.

స పిత్రాచ పరిత్యక్తః సురై స్సర్వై ర్మహర్షిభిః, 33
త్రీన్ లోకా న్సంపరిక్రమ్య తమేవ శరణం గతః.

స తం నిపతితం భూమౌ శరణ్యః శరణాగతమ్, 34
వధార్హ మపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్.

పరిద్యూనం విషణ్ణంచ స త మాయాన్త మబ్రవీత్, 35
మోఘం కర్తుం నశక్యంతు బ్రాహ్మ మస్త్రం త దుచ్యతామ్.

26. ఏనుగు తుండములవంటి తొడలుకలదానా! నీ స్తనమధ్యమును చీల్చినవా డెవడు? పగ బట్టిన అయిదు ముఖముల పాముతో చెలగాడువా డెవడు?

27. అంతట వానిని వెదకుచు, రక్తముతోగూడి పదునైన గోళ్ళతో నా కెదురుగానున్న కాకిని చూచెను.

28. పక్షిశ్రేష్ఠుడైన ఆకాకి దేవేంద్రుని పుత్రుడట. వాయువుతో సమానమైన సంచారముతో శీఘ్రముగ భూప్రదేశమునకు వచ్చినాడు.

29. అంతట బుద్ధిమంతులలో శ్రేష్ఠుడైన రాముడు, కోపముచే కన్నులు త్రిప్పుచు, వాయస విషయమున క్రూరమయిన నిశ్చయమును చేసెను.

30. రాముడు ఆస్తరణమునుండి దర్భనుతీసి, బ్రహ్మాస్త్రమునుగా కూర్చెను. అది మండుచున్న ప్రళయకాలాగ్నివలె పక్షికెదురుగా ప్రజ్వలించెను.

31. అంతట మండుచున్న ఆదర్భను కాకిమీదికి వదలెను. ఆదర్భ ఆకాశమందా వాయసమును వెంటాడెను.

32. కాకి అప్పుడా అస్త్రము వెంటాడగా, అనేక విధములుగా పాఱిపోయెను. రక్షణకోరుచు ఈ లోకమంతయు తిరిగెను.

33. ఆ వాయసమును తండ్రి, దేవతలు, మహర్షులు వదలిపెట్టగా, మూడు లోకములు తిరిగి తిరిగి, అతనినే (రామునే) శరణు పొందెను.

34. శరణు పొందినవారిని రక్షించు రామచంద్రుడు, శరణాగతుడై నేలమీదపడియున్నవానిని, చంపవలసియున్నను దయతో రక్షించెను.

35. నలిగిపోయి దుఃఖితుడై వచ్చుచున్న వానితో రాముడు ఇట్లనెను. బ్రహ్మాస్త్రము వ్యర్థమగుటకు వీలుపడదు. దానికి లక్ష్యమును చెప్పుమనెను.

హీనస్తు దక్షిణాక్షి త్వ చ్ఛర ఇత్యథ సోఽబ్రవీత్ 36
తత స్తస్యాక్షి కాకస్య హీన స్తిస్మ స దక్షిణమ్.

దత్వా సదక్షిణం నేత్రం ప్రాణేభ్యః పరిరక్షితః. 37
స రామాయ నమస్కృత్వా రాజ్ఞే దశరథాయచ,
విసృష్ట స్తేన వీరేణ ప్రతిపేదే స్వమాలయమ్. 38

మత్కృతే కాకమాత్రేతు బ్రహ్మాస్త్రం సముదీరితమ్, 39
కస్మా ద్యో మాం హరే త్త్వత్తః క్షమసే తం మహీపతే.

స కురుష్వ మహోత్సాహః కృపాం మయి నరర్షభ 40
త్వయా నాథవతీ నాథ హ్యనాథాఇవ దృశ్యతే.

ఆనృశంస్యం పరో ధర్మః త్వత్త ఏవ మయా శ్రుతః, 41
జానామి త్వాం మహావీర్యం మహోత్సాహం మహాబలమ్.

అపారపార మక్షోభ్యం గాంభీర్యా త్సాగరోపమమ్, 42
భర్తారం స సముద్రాయా ధరణ్యా వాసవోపమమ్.

ఏవ మస్త్రవిదాం శ్రేష్ఠః సత్యవాన్ బలవానపి, 43
కి మర్థ మస్త్రం రక్షస్సు నయోజయతి రాఘవః.

న నాగా నాపి గంధర్వా నాసురా న మరుద్గణాః 44
రామస్య సమరే వేగం శక్తాః ప్రతి సమీహితుమ్.

తస్య వీర్యవతః కశ్చి ద్యద్యస్తి మయి సంభ్రమః, 45
కిమర్థం సశరై స్తీక్ష్ణైః క్షయం నయతి రాక్షసాన్.

36. "అంతట నీ బాణముతో నా కుడికన్ను పొడువుము." అని ఆత డనెను. అందుమూలమున రాముడా కాకి కుడికన్ను పొడిచెను.

37,38. అతడు తన కుడికన్ను నిచ్చి, ప్రాణములు పోకుండ రక్షింపబడెను. కాకి రామునకు, దశరథమహారాజునకు నమస్కరించి ఆ వీరుడు వదలివేయగా, తనయింటికి జేరెను.

39. నా నిమిత్తమై కాకిమాత్రమునకు బ్రహ్మాస్త్రమును వదలితివే. భూపతీ ! నీ దగ్గరనుండి నన్నెత్తుకొని పోయిన వాని నెందులకు సహించుచుంటివి ?

40. నరోత్తమా ! ఆ నీవు గొప్పఉత్సాహముతో నా మీద దయచేయుము. నీచే నాథుడు (రక్షకుడు) కల ఈమె అనాథవలె కనబడుచున్నది.

41. దయగలిగియుండుట ఉత్తమధర్మమని, నీనుండియే నేనువింటిని. నీవు గొప్పపరాక్రమము, ఉత్సాహము, బలముకలవాడవని నేనెఱుగుదును.

42. నిన్ను నిరవధికమైన కార్యసమాప్తులు గలవానినిగా, కదలింపరానివానిగా, గాంభీర్యమున సముద్రుని పోలినవానిగా, సముద్రసహితమైన భూమికి భర్తనుగా, దేవేంద్రునకు సాటివానినిగా నే నెఱుగుదును.

43. ఈవిధముగ అస్త్రవేత్తలలో శ్రేష్ఠుడు, సత్యవంతుడు, బలవంతుడు అయినను రాముడు రాక్షసులపై అస్త్రము నెందులకు ప్రయోగింపడో ?

44. నాగులుగాని, గంధర్వులుకాని, రాక్షసులుగాని, దేవతలుగాని, రాముని యుద్ధవేగమును తట్టుకొనజాలరు.

45. పరాక్రమశాలియైన రామునకు నావిషయమున తొందరయున్నచో పదునైన బాణములచే రాక్షసుల నేల నశింపజేయడు ?

భ్రాతు రాదేశ మాదాయ లక్ష్మణో వా పరంతపః 46
కస్య హేతో ర్నమాం వీరః పరిత్రాతి మహాబలః ?

మమ తౌ పురుషవ్యాఘ్రౌ వాయ్వగ్నిసమతేజసౌ 47
సురాణా మపి దుర్ధర్షౌ కిమర్థం మా ముపేక్షతః.

మమైవ దుష్కృతం కించి న్మహ దస్తి న సంశయః, 48
సమర్థావపి తౌ యన్మాం నావేక్షేతే పరంతపౌ.

వైదేహ్యా వచనం శ్రుత్వా కరుణం సాశ్రుభాషితమ్, 49
అథాబ్రవీ న్మహాతేజా హనుమా న్మారుతాత్మజః.

త్వచ్ఛోకవిముఖో రామో దేవి సత్యేన తే శపే, 50
రామేదుఃఖాభిపన్నేతు లక్ష్మణః పరితప్యతే.

కథంచి ద్భవతీ దృష్టా నకాలః పరిశోచితుమ్, 51
ఇమం ముహూర్తం దుఃఖానాం ద్రక్ష్య స్యన్త మనిన్దితే.

తా వుభౌ పురుషవ్యాఘ్రౌ రాజపుత్రౌ మహాబలౌ, 52
త్వద్దర్శన కృతోత్సాహౌ లంకాం భస్మీ కరిష్యతః.

హత్వాచ సమరే క్రూరం రావణంసహ బాంధవమ్, 53
రాఘవ స్త్వాం విశాలాక్షి నేష్యతి స్వాం పురీం ప్రతి.

బ్రూహి య ద్రాఘవో వాచ్యో లక్ష్మణశ్చ మహాబలః, 54
సుగ్రీవో వాపి తేజస్వీ హరయోఽపి సమాగతాః.

46. శత్రుతాపకుడు, వీరుడు, మహాబలుడు అగు లక్ష్మణుడైనను, సోదరుని ఆజ్ఞగొని నన్నేందులకు రక్షింపడు ?

47. పురుషశ్రేష్ఠులు, వాయువుతో, అగ్నితో సమానమైన తేజస్సు గలవారు దేవతలకుకూడ ఎదుర్కొనరానివారు అగు రామలక్ష్మణులు ఎందులకు నన్నుపేక్షించు చున్నారో ?

48. నేనుచేసిన పెద్ద పాపమేదియోయున్నది, సందేహములేదు. లేకున్న, శత్రుహింసకులైనను సమర్థులైనను రామలక్ష్మణులు నన్నేందుకు చూడకుందురు ?

49. దీనముగా కన్నీరువిడుచుచు సీతాదేవిపలికినమాట విని మహా తేజస్వి వాయుసుతుడు హనుమంతు డంతట ఇట్లుపలికెను.

50. దేవీ ! రాముడు నీదుఃఖముచే అన్నివిషయములందు పెడ మొగము పెట్టియున్నాడు. నీకు, సత్యముమీదఒట్టు. రాముడు దుఃఖించు చుండుటచే లక్ష్మణుడు పరితపించుచున్నాడు.

51. ఎట్లులో నీవు కనబడినావు. దుఃఖించుటకిది సమయముకాదు. మాటపడరానిదానా ! ఈక్షణమునందే దుఃఖములకు చివరచూడగలవు.

52. పురుషశ్రేష్ఠులు, రాజకుమారులు, మహాబలవంతులు అగు వారిద్దరు, నిన్నుచూచెడి ఉత్సాహముకలవారై లంకాపట్టణమును భస్మము చేయుదురు.

53. యుద్ధములో బంధుసహితముగ క్రూరుడైన రావణునిచంపి, రాముడు విశాలాక్షీ ! నిన్ను తనపట్టణమునకు గొనిపోవును.

54. రాఘవునితో ఏమిచెప్పమందువు? లక్ష్మణునితో మహాతేజస్వి యైన సుగ్రీవునితో, అక్కడ సమావేశమైన వానరులతో ఏమిచెప్పమందువో చెప్పుము.

ఇత్యుక్తవతి తస్మిం శ్చ సీతా సురసుతోపమా, 55
ఉవాచ శోకసంతప్తా హనుమన్తం ప్లవంగమమ్.

కౌసల్యా లోకభర్తారం సుషువేయం మనస్వినీ, 56
తం మమార్థే సుఖం పృచ్ఛ శిరసా చాభివాదనమ్.

స్రజశ్చ సర్వరత్నాని ప్రియాయాశ్చ వరాఙ్గనాః, 57
ఐశ్వర్యం చ విశాలాయాం పృథివ్యామపి దుర్లభమ్.

పితరం మాతరం చైవ సంమాన్యాభిప్రసాద్య చ, 58
అనుప్రవ్రాజితో రామం సుమిత్రా యేన సుప్రజాః.

ఆనుకూల్యేన ధర్మాత్మా త్యక్త్వా సుఖ మనుత్తమమ్, 59
అనుగచ్ఛతి కాకుత్స్థం భ్రాతరం పాలయ న్వనే.

సింహస్కన్ధో మహాబాహు ర్మనస్వీ ప్రియదర్శనః, 60
పితృవ ద్వర్తతే రామే మాతృవ న్మాం సమాచరన్.

హ్రియమాణాం తదా వీరో నతు మాం వేద లక్ష్మణః, 61
వృద్ధోపసేవీ లక్ష్మీవా న్శక్తో న బహు భాషితా.

రాజపుత్రః ప్రియః శ్రేష్ఠః సదృశః శ్వశురస్య మే, 62
మత్తః ప్రియతరో నిత్యం భ్రాతా రామస్య లక్ష్మణః.

నియుక్తో ధురి యస్యాం తు తా ముద్వహతి వీర్యవాన్, 63
యం దృష్ట్వా రాఘవో నైవ వృత్త మార్య మనుస్మరేత్.

55. ఆతడిట్లు చెప్పగా, దేవకన్యనుబోలిన సీతాదేవి, దుఃఖముచే తపించుచు, వానరుడైన హనుమంతునితో ఇట్లనెను.

56. ధీరురాలు కౌసల్య లోకములకు భర్తనుగా కనిన రాముని, నా కొఱకు, సుఖమునడుగుము. శిరస్సుతో నమస్కరింపుము.

57, 58. తండ్రిని తల్లిని గౌరవించి, వారిని ప్రసన్నులనుజేసి, పూల మాలలను, శ్రేష్ఠవస్తువుల నన్నిటిని, ప్రియమై అందమైన స్త్రీలను, విశాల మైనభూమియందెచ్చటను లభింపని ఐశ్వర్యమును, సన్యసించి అడవికి వెళ్లిన రాముని అనుసరించి వెడలినాడు లక్ష్మణుడు. ఆతని కనుటచే సుమిత్ర మంచి సంతానము గలదయ్యెను.

59. ధర్మాత్ముడాతడు మంచిస్వభావముతో సాటిలేని సుఖమును వదలిపెట్టి, సోదరుడైన రాముని కాపాడుచు అడవిలోనికి అనుసరించి వచ్చియున్నాడు.

60. సింహపు మూపుగలిగి, మహాబాహువై, ధీరుడై, ప్రియముగ కనబడు వాడైన లక్ష్మణుడు నన్నుతల్లినిగా చూచుకొనుచు, రాముని విషయమున తండ్రియందువలె మెలగుచుండును.

61. ఆనాడు అపహరించి తీసికొనిపోవుచున్న నన్ను లక్ష్మణు డెఱుగడు. అతడు పెద్దలను సేవించువాడు, సిరిగలవాడు, సమర్థుడైనను ఎక్కువగ మాటాడనివాడు.

62. రాజపుత్రుడు, ప్రియుడు, మంచివాడు, నామామగారికి సరిపడినవాడు అగులక్ష్మణుడు, రామునకు నాకంటె మిక్కిలి ప్రియమైన సోదరుడు.

63. ఏ కార్యభారమందు నియోగింపబడెనో, దాని నా పరాక్రమ వంతుడు నిర్వహించును. ఆతనిచూచి రాముడు గడచిపోయినతండ్రిని స్మరింపకుండును.

స మమార్థాయ కుశలం వక్తవ్యో వచనా న్మమ, 64
మృదు ర్నిత్యం శుచి ర్దక్షః ప్రియో రామస్య లక్ష్మణః.

యథాహి వానరశ్రేష్ఠ దుఃఖక్షయకరో భవేత్, 65
త్వ మస్మి న్కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమ.

రాఘవ స్త్వత్సమారమ్భా న్మయి యత్నపరో భవేత్, 66
ఇదం బ్రూయాశ్చ మే నాథం శూరం రామం పునః పునః.

జీవితం ధారయిష్యామి మాసం దశరథాత్మజ, 67
ఊర్ధ్వం మాసా న్నజీవేయం సత్యేనాహం బ్రవీమి తే.

రావణే నోపరుద్ధాం మాం నికృత్యా పాపకర్మణా, 68
త్రాతు మర్హసి రామ త్వం పాతాలాదివ కౌశికీమ్.

తతో వస్త్రగతం ముక్త్వా దివ్యం చూడామణిం శుభమ్, 69
ప్రదేయో రాఘవాయేతి సీతా హనుమతే దదౌ.

ప్రతిగృహ్య తతో వీరో మణిరత్న మనుత్తమమ్, 70
అంగుల్యా యోజయామాస న హ్యస్య ప్రాభవ ద్భుజః.

మణిరత్నం కపివరః ప్రతిగృహ్యాభివాద్య చ, 71
సీతాం ప్రదక్షిణం కృత్వా ప్రణతః పార్శ్వతః స్థితః.

హర్షేణ మహతా యుక్తః సీతాదర్శనజేన సః, 72
హృదయేన గతో రామం శరీరేణ చ నిష్ఠితః.

64. ఆతడు నాకొఱకై, నా మాటగా కుశలమడుగఁదగినవాడు, లక్ష్మణుడు మెత్తనివాడు, నిత్యశుద్ధుడు, సమర్థుడు, రామున కిష్టుడు.

65. వానరోత్తమా! ఆతడు ఏ విధముగ నా దుఃఖము నశింపజేయువాడగునో, అట్టికార్యము సంఘటనముచేయుటలో నీవే ప్రమాణము. (భారమునీదే).

66. రాముడు నీ పూనికవలన నా విషయమున ప్రయత్నించువాడు కావలెను. నాకు నాథుడు, శూరుడు అయినరామునితో మరల మరల ఈ విషయము తెలుపుము.

67. రామచంద్రా! ఒకనెల జీవితముధరించెదను. నెలదాటిన జీవింపను. నీకిది సత్యముచెప్పుచున్నాను - అని,

68. పాపపుపనులుచేయు రావణుడు, వంచనచే నిరోధించియున్న నన్ను, నీవు పాతాలమునుండి కౌశికినివలె, ఉద్ధరించి రక్షింపతగియున్నావు.

69. తరువాత సీత వస్త్రమునకుముడివేసిన దివ్యమైన శుభమైన శిరోభూషణమునువిప్పి, రామచంద్రునకిమ్మని, హనుమంతునకిచ్చెను.

70. అంతట ఆవీరుడు అత్యుత్తమమైన మణిశ్రేష్ఠమును స్వీకరించి, వ్రేలినిజొనిపెను. కాని ఆతనిభుజము దానికి సరిపడలేదు.

71. వానరశ్రేష్ఠుడు మణిశ్రేష్ఠమునుతీసికొని, సీతకు ప్రదక్షిణము చేసి నమస్కరించి, నమ్రుడై ప్రక్కనుండి,

72. ఆతడు, సీతనుచూచుటచే కలిగినగొప్పసంతోషముతో కూడినవాడై, హృదయముతో రామునిచేరెను. శరీరముతో మాత్రము నిలచెను.

మణివర ముపగృహ్య తం మహార్హం 73
జనకనృపాత్మజయా ధృతం ప్రభావాత్,
గిరిరివ పవనావ ధూతముక్తః,
సుఖితమనాః ప్రతిసంక్రమం ప్రపేదే.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
వాయసవృత్తాంత కథనంనామ అష్టత్రింశః సర్గః

---

## ఏకోనచత్వారింశః సర్గః

# హనూమత్సందేశః

మణిం దత్వా తతః సీతా హనుమన్త మథాబ్రవీత్, 1
అభిజ్ఞాన మభిజ్ఞాత మేత ద్రామస్య తత్త్వతః.

మణింతు దృష్ట్వా రామోవై త్రయాణాం సంస్మరిష్యతి, 2
వీరో జనన్యా మమచ రాజ్ఞో దశరథస్య చ.

స భూయ స్త్వం సముత్సాహ చోదితో హరిసత్తమ, 3
అస్మి న్కార్యసమారమ్భే ప్రచిన్తయ య దుత్తరమ్.

త్వ మస్మిన్ కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమ, 4
తస్య చింతయ యో యత్నో దుఃఖక్షయకరో భవేత్.

హనుమన్ యత్నమాస్థాయ దుఃఖక్షయకరో భవ, 5
స తథేతి ప్రతిజ్ఞాయ మారుతి ర్భీమవిక్రమః,
శిరసా వన్ద్య వై దేహీం గమనా యోపచక్రమే.

73. గొప్పవిలువ గలిగి జానకీదేవి తనసామర్థ్యమువలన ధరించిన ఆ చూడామణిరత్నమును తీసికొని, వాయువు కదలించివదలిన పర్వతమువలె, సుఖించినమనస్సుతో తిరుగుప్రయాణము పట్టెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
వాయసవృత్తాంత కథనంనామ అష్టత్రింశః సర్గః

---

## ఏకోనచత్వారింశః సర్గః

# హనూమత్సందేశః

1. సీత మణినిచ్చినతరువాత హనుమంతునితో చెప్పెను. రామునకు సంబంధించిన ఈ ఆనవాలును యథార్థముగ చెప్పితిని.

2. మాణిక్యము చూచినచో, వీరుడయిన రాముడు తల్లిని నన్ను దశరథమహారాజును, ఈ ముగురను స్మరింపగలడు.

3. వానరోత్తమా ! నీవీపని ప్రారంభించుటలో ఉత్సాహప్రేరితుడవై తరువాత చేయవలసినదేదియో, బాగుగ ఆలోచింపుము.

4. వానరోత్తమా! ఈకార్యమును నిర్వహించుటలో నీవేప్రమాణము. దానికి, దుఃఖమును నశింపజేయు యత్నము నాలోచింపుము.

5. హనుమంతా ! నీవు పనిబట్టి నాదుఃఖమును నశింపజేయువాడవగుము. భయంకరమైన పరాక్రమముగల ఆ వాయుపుత్రుడు, అట్లేఅని ప్రతిజ్ఞచేసి, సీతాదేవిని శిరస్సుతో నమస్కరించి, ప్రయాణముచేయుట కమించెను.

జ్ఞాత్వా సంప్రస్థితం దేవీ వానరం మారుతాత్మజమ్, 6
బాష్పగద్గదయా వాచా మైథిలీ వాక్య మబ్రవీత్.

కుశలం హనుమన్ బ్రూయాః సహితౌ రామలక్ష్మణౌ, 7
సుగ్రీవం చ సహామాత్యం వృద్ధాన్ సర్వాంశ్చ వానరాన్.

బ్రూయా స్త్వం వానరశ్రేష్ఠ కుశలం ధర్మసంహితమ్, 8
యథా సచ మహాబాహు ర్మాం తారయతి రాఘవః.

అస్మా ద్దుఃఖాంబుసంరోధా త్త్వం సమాధాతు మర్హసి. 9

జీవన్తీం మాం యథా రామః సంభావయతి కీర్తిమాన్, 10
తత్తథా హనుమ న్వాచ్యో వాచా ధర్మ మవాప్నుహి.

నిత్య ముత్సాహయుక్తాశ్చ వాచః శ్రుత్వా త్వయేరితాః, 11
వర్ధిష్యతే దాశరథేః పౌరుషం మదవాప్తయే.

మత్సందేశయుతా వాచ స్త్వత్తః శ్రుత్వైవ రాఘవః, 12
పరాక్రమే మతిం వీరో విధివ త్సంవిధాస్యతి.

సీతాయా వచనం శ్రుత్వా హనుమా న్మారుతాత్మజః, 13
శిర స్యఞ్జలి మాధాయ వాక్య ముత్తర మబ్రవీత్.

క్షిప్ర మేష్యతి కాకుత్స్థో హర్యృక్షప్రవరై ర్వృతః, 14
య స్తే యుధి విజిత్యారీ ఞ్ఛోకం వ్యపనయిష్యతి.

నహి పశ్యామి మర్త్యేషు నామరే ష్వసురేషు వా, 15
య స్తస్య క్షిపతో బాణాన్ స్థాతు ముత్సహతే ఽగ్రతః.

6. జానకీదేవి వాయుసుతుడైన వానరుడు బయలుదేరుట తెలిసికొని, కన్నీటిచే గద్గదమైన పలుకులతో ఇట్లనెను.

7. హనుమంతా! రామలక్ష్మణులిరువురకు, మంత్రులతోకూడియున్న సుగ్రీవునకు, వృద్ధులయిన వానరులందరకు కుశలము చెప్పుము.

8. వానరోత్తమా! నీవు మహాబాహువైన రాముడు నన్నుగట్టెక్కించునట్లు, ధర్మముతోకూడిన కుశలను పలుకుము.

9. ఈ దుఃఖమను నీటినిరోధమునుండి లేవనెత్తుటకు నీవు తగియున్నావు.

10. నేను జీవించియుండగ, రాముడు కీర్తిమంతుడై నన్నెట్లు గౌరవించునో, హనుమంతా! ఆ విధముగ చెప్పుము. పలుకుచే ధర్మము సంపాదింపుము.

11. అనుదినము ఉత్సాహయుక్తమైన మాటలు నీవు చెప్పగావిని, రామునకు నన్నుపొందుటకు పౌరుషము వృద్ధిపొందగలదు.

12. వీరుడైనరాఘవుఁడు, నా సందేశముతోకూడినమాటలు వినుచునే పరాక్రమించుటలో నిశ్చయమును తప్పక చేయును.

13. సీత పలికినమాటవిని, వాయుసుతుడు హనుమంతుడు, తలపై దోసిలియొగ్గి, బదులుమాట చెప్పెను.

14. యుద్ధములో శత్రువులనుజయించి నీ దుఃఖమును పోగొట్టగలవాడై, రాముడు శ్రేష్ఠులైనవానరులతో, ఎలుగుబంట్లతో కూడినవాడై శీఘ్రముగ రాగలడు.

15. రాముడు బాణములు చిమ్ముచున్నప్పుడు, ఎదుటనిలుచుట కుత్సాహపడువానిని, మనుష్యులలోగాని, దేవతలలోగాని, రాక్షసులలో గాని చూడను.

అప్యర్క మపి పర్జన్య మపి వైవస్వతం యమమ్, 16
సహి సోఢుం రణే శక్త స్తవ హేతో ర్విశేషతః.

సహి సాగరపర్యన్తాం మహీం శాసితు మర్హతి, 17
త్వన్నిమిత్తోహి రామస్య జయో జనకనన్దిని !

తస్య తద్వచనం శ్రుత్వా సమ్య క్సత్యం సుభాషితమ్, 18
జానకీ బహుమేనేఽథ వచనం చేద మబ్రవీత్.

తత స్తం ప్రస్థితం సీతా వీక్షమాణా పునఃపునః, 19
భర్తృస్నేహాన్వితం వాక్యం సౌహార్దా దనుమానయత్.

యదివా మన్యసే వీర వసైకాహ మరిందమ, 20
కస్మింశ్చి త్సంవృతే దేశే విశ్రాన్తః శ్వో గమిష్యసి.

మమచై వాల్పభాగ్యాయాః సాంనిధ్యా త్తవ వానర, 21
అస్య శోకస్య మహతో ముహూర్తం మోక్షణంభవేత్.

గతేహి హరిశార్దూల పునరాగమనాయతు, 22
ప్రాణానా మపి సందేహో మమ స్యా న్నాత్ర సంశయః.

తవాదర్శనజః శోకో భూయో మాం పరితాపయేత్, 23
దుఃఖా ద్దుఃఖపరామృష్టాం దీపయన్నివ వానర !

అయంచ వీర సందేహ స్తిష్ఠతీవ మమాగ్రతః, 24
సుమహాం స్త్వత్సహాయేషు హర్యృక్షేషు హరీశ్వర.

కథంను ఖలు దుష్పారం తరిష్య న్తి మహోదధిమ్, 25
తాని హర్యృక్షసైన్యాని తౌ వానరవరాత్మజౌ.

16. నీకుగాని, సూర్యునిగాని, ఇంద్రునిగాని, యమునిగాని, యుద్ధములో సహించుటకు రాముడు విశేషముగ సమర్థుడు.

17. అతడు సముద్రములు మేరగాగల భూమిని శాసించుటకు తగియున్నవాడు. జానకీ! రామునికి నీమూలమున జయము కలుగును.

18. హనుమంతుని ఆమాట, బాగుగను యథార్థముగను మంచిమాటగనుండెను. జానికి ఆమాటవిని మెచ్చుకొని, తరువాత ఈమాట పలికెను.

19. అంతట బయలుదేరిన హనుమంతుని సీత తిరిగి తిరిగి చూచుచు, భర్తృప్రీతితోగూడిన వాక్యము సహృదయతతో పలికెను.

20. వీరుడా! శత్రుపీడకుడా! నీవుండదలచిన ఇక్కడ మాతపడిన (ఇతరులకు కానరాని) ప్రదేశములో ఒక దినముండుము. విశ్రమించి రేపు వెళ్లవచ్చును.

21. వానరా! నీవు దగ్గరఉండుటవలన, అల్పమైన అదృష్టముగల నా యీ పెద్దదుఃఖమునకు క్షణకాలము విడుదల కలుగును.

22. వానరవీరా! నీవు వెళ్లి మరల వచ్చునంతలో నా ప్రాణములు నిలుచుననుటలో నాకు సందేహమే. ఈ విషయమున సంశయములేదు.

23. నీవు కానరాకుండుటవలన కలుగు దుఃఖము, ఒక దుఃఖమునుండి మఱియొక దుఃఖము చుట్టుకొనుచున్ననన్ను మండింపచేయుచున్నట్లులు మఱీ బాధపెట్టును.

24, 25. వీర! వానరప్రభూ! నీకుసహాయులైన వానర భల్లూకసైన్యముల విషయమున నాకీ మిక్కిలి గొప్ప సందేహము ఎదుటనిలిచియున్నట్లున్నది. ఆకోతుల, ఎలుగుల సైన్యములుగాని, ఆరాజపుత్రులుగాని, దాటశక్యముగాని యీ మహాసముద్రము నెట్లు దాటెదరు? అని,

త్రయాణామేవ భూతానాం సాగర స్యాస్య లంఘనే, 26
శక్తిః స్యా ద్వైనతేయస్య తవవా మారుతస్యవా.

తదస్మి న్కార్యనిర్యోగే వీరైవం దురతిక్రమే, 27
కిం పశ్యసి సమాధానం త్వంహి కార్యవిదాంవరః.

కామ మస్య త్వమే వైకః కార్యస్య పరిసాధనే, 28
పర్యాప్తః పరవీరఘ్న యశ స్యస్తే బలోదయః.

బలైః సమగ్రై ర్యది మాం రావణం జిత్య సంయుగే, 29
విజయీస్వ పురీం యాయా త్తత్తుమే స్యా ద్యశస్కరమ్.

శరై స్తు సంకులాం కృత్వా లఙ్కాం పరబలార్దనః, 30
మాం నయే ద్యది కాకుత్స్థః తత్తస్య సదృశం భవేత్.

తద్యథా తస్య విక్రాన్త మనురూపం మహాత్మనః, 31
భవే దాహవశూరస్య తథా త్వ ముపపాదయ.

తదర్థోపహితం వాక్యం సహితం హేతుసంహితమ్, 32
నిశమ్య హనుమా ఞ్ఛేషం వాక్య ముత్తర మబ్రవీత్.

దేవీ హర్యృక్షసైన్యానా మీశ్వరః ప్లవతాం వరః, 33
సుగ్రీవః సత్త్వసంపన్న స్తవార్థే కృతనిశ్చయః.

స వానరసహస్రాణాం కోటీభి రభిసంవృతః, 34
క్షిప్ర మేష్యతి వై దేహి రాక్షసానాం నిబర్హణః.

తస్య విక్రమసంపన్నా స్సత్త్వవన్తో మహాబలాః, 35
మనఃసంకల్పసంపాతా నిదేశే హరయః స్థితాః.

26. ఈ సముద్రముదాటుటకు గరుత్మంతునకు, నీకు, వాయువునకు, ఈ ముగ్గురు ప్రాణులకే శక్తియుండును.

27. వీర! ఈ విధముగ సారము చేరరాని ఈ కార్య నిర్వాహణములో కార్యవేత్తలలో ఉత్తముడవైన నీవు సమాధానమునేమి చూచెదవు?

28. శత్రువీరులను హతమార్చువాడా! ఈ కార్యము సాధించుటలో నీ వొక్కడవే పూర్తిగ సరిపడినవాడవు. నీబలాభివృద్ధి కీర్తి కరమైనది.

29. నన్నుగూర్చి సమగ్రమైన సైన్యములతో రావణుని యుద్ధములో జయించి రాముడు తనపట్టణమునకు వెళ్లిన అది నాకు కీర్తిని కలిగించును.

30. శత్రుబలమర్దనుడైన రాముడు బాణములచే లంకాపురిని చిందర వందరచేసి నన్నుతీసికొని వెళ్లినచో అది అతనికి సరిపడును.

31. మహాత్ముడు యుద్ధసూరుడు అగు రాముడు పరాక్రమించుట కెట్లుచేసిన సరిపడునో, ఆ విధముగ నీవు ప్రతిపాదింపుము.

32. ప్రయోజనముతోకూడి, హేతుసహితమై హితకరమైన సీతాదేవి మాటవిని, హనుమంతుడు మిగిలిన సమాధాన వాక్యము పలికెను.

33. దేవీ! కపిసైన్యములకు ఋక్ష (ఎలుగులు) సైన్యములకు ప్రభువు, దుమికేవారిలో (కోతులలో) ఉత్తముడు, బలసంపన్నుడు అగు సుగ్రీవుడు నీ పనివిషయమై నిశ్చయము చేసికొనియే యున్నాడు.

34. జానకీ! అతడు వేలకొలది వానరుల గుంపులతోకూడి రాక్షసుల ఉద్ధతి నణచువాడై శీఘ్రముగ రాగలడు.

35. పరాక్రమ సంపన్నులు, తేజోవంతులు, మహాబలవంతులు మనస్సులో సంకల్పించినరీతిని పోవువారు అగు కోతులు, అతని ఆజ్ఞకు లోబడియున్నారు.

యేషాం నోపరి నాధస్తా న్నతిర్య క్సజ్జతే రతిః, 36
నచ కర్మసు సీదన్తి మహ త్స్వమిత తేజసః.

అసకృత్తై ర్మహోత్సాహైః ససాగరధరాధరా, 37
ప్రదక్షిణీ కృతాభూమి ర్వాయుమార్గానుసారిభిః.

మద్విశిష్టాశ్చ తుల్యాశ్చ సన్తి తత్ర వనౌకసః, 38
మత్తః ప్రత్యవరః కశ్చి న్నాస్తి సుగ్రీవసన్నిధౌ.

అహం తావ దిహప్రాప్తః కింపున స్తే మహాబలాః, 39
నహి ప్రకృష్టాః ప్రేష్యన్తే ప్రేష్యన్తే హీతరే జనాః.

త దలం పరితాపేన దేవి శోకో వ్యపైతు తే, 40
ఏకోత్పాతేన తే లఙ్కా మేష్యన్తి హరియూథపాః.

మమ పృష్ఠగతౌ తౌచ చంద్రసూర్యా వివోదితౌ, 41
త్వత్సకాశం మహాసత్త్వౌ నృసింహా వాగమిష్యతః.

తౌహి వీరౌ నరవరౌ సహితౌ రామలక్ష్మణౌ, 42
ఆగమ్య నగరీం లంకాం సాయకై ర్విధ మిష్యతః.

సగణం రావణం హత్వా రాఘవో రఘునన్దనః, 43
త్వా మాదాయ వరారోహే స్వపురం ప్రతి యాస్యతి.

తదాశ్వసిహి భద్రం తే భవత్వం కాలకాంక్షిణీ, 44
నచిరా ద్ద్రక్ష్యసే రామం ప్రజ్వలన్త మివానలమ్.

36. వానరులపోక మీదగాని క్రిందగాని అడ్డముగాగాని అడ్డదు. అపరిమితమైన తేజస్సుగలవారు పెద్దపనులకైనను జంకరు.

37. గొప్ప ఉత్సాహముతో, వాయుమార్గమునుబట్టి పోవువారు, అనేకపర్యాయములు సముద్రములతో, పర్వతములతో సహ భూప్రదక్షిణము చేసియున్నారు.

38. సుగ్రీవునిదగ్గర నాకంటె గొప్పవారు, నాతో సమానులు అగు వానరులక్కడ నున్నారు. నాకంటె తీసిపోయినవా డొక్కడును లేడు.

39. నేనయితే యిక్కడకు వచ్చినాను. మహాబలవంతులైన వారి మాట చెప్పనేల ? గొప్పవారిని దూతలుగా పంపరు. తక్కువవారినే దూతలనుగా పంపుదురు.

40. కావున దేవీ! పరితపింపకుము. నీదుఃఖము పోవును. ఆ వానర సంఘాధిపతులు ఒక్కదుముకులో లంకలోనికి రాగలరు.

41. మహాబలశాలురు నరసింహమూర్తులు అగు రామలక్ష్మణు లిరువురు నా వీపుమీదనుండి, ఉదయించిన చంద్రసూర్యులవలె నీ దగ్గరకు రాగలరు.

42. వీరనరవరులైన ఆ రామలక్ష్మణులిద్దరు కలసివచ్చి, బాణములచే లంకాపట్టణమును పూరించివేయుదురు.

43. జానకీ! రఘువంశానందకరుడైన రాముడు రావణుని, వాని మూకలతోకూడ హతమార్చి, నిన్నుతీసికొని తనపట్టణమునకు వెళ్లును.

44. అందువలన నీవూరడిల్లుము. నీకు మంగళమగుగాక. నీవు కాలము నకై నిరీక్షించుచుండుము. రాముని, మండుచున్న అగ్నివలె, ఆలస్యము లేకుండ చూచెదవు.

నిహతే రాక్షసేన్ద్రేఽస్మి న్సపుత్రామాత్యబాంధవే, 45
త్వం సమేష్యసి రామేణ శశాఙ్కే నేవ రోహిణీ.

క్షిప్రం త్వం దేవి శోకస్య పారంయాస్యసి మైథిలి, 46
రావణంచైవ రామేణ నిహతం ద్రక్ష్యసే ఽచిరాత్.

ఏవ మాశ్వాస్య వైదేహీం హనూమా న్మారుతాత్మజః, 47
గమనాయ మతిం కృత్వా వైదేహీం పున రబ్రవీత్.

త మరిఘ్నం కృతాత్మానం క్షిప్రం ద్రక్ష్యసి రాఘవమ్, 48
లక్ష్మణంచ ధనుష్పాణిం లంకాద్వార ముపస్థితమ్.

నఖదంష్ట్రాయుధా న్వీరాన్ సింహశార్దూల విక్రమాన్, 49
వానరా న్వారణేంద్రాభాన్ క్షిప్రం ద్రక్ష్యసి సంగతాన్.

శైలామ్బుదనికాశానాం లఙ్కా మలయసానుషు, 50
నర్దతాం కపిముఖ్యానా మచిరా చ్ఛ్రోష్యసి స్వనమ్.

స తు మర్మణి ఘోరేణ తాడితో మన్మథేషుణా, 51
న శర్మ లభతే రామః సింహార్దిత ఇవ ద్విపః.

మా రుదో దేవి శోకేన మాభూ త్తే మనసో ఽప్రియమ్, 52
శచీవ పత్యా శక్రేణ భర్త్రా నాథవతీహ్యసి.

రామా ద్విశిష్టః కోఽ న్యోస్తి కశ్చి త్సౌమిత్రిణా సమః, 53
అగ్నిమారుత కల్పౌ తౌ భ్రాతరౌ తవ సంశ్రయౌ.

45. ఈ రాక్షసరాజు పుత్రులతో, మంత్రులతో, బంధువులతో సహ చంపబడినప్పుడు, నీవు చంద్రునితో రోహిణివలె రామునితో కూడెదవు.

46. జానకీదేవీ ! నీవు తొందరగా ఈ దుఃఖమున కావలియొడ్డును చేర గలవు. తొందరలో రాముడు రావణుని హతమార్చగా చూచెదవు.

47. వాయుసుతుడైన హనుమంతుడు సీతాదేవి నీ విధముగ ఓదార్చి, ప్రయాణము కొదలచి, జానకితో మరల పలికెను.

48. శత్రుహంతకుడై, తనపని నిర్వర్తించురాముని, ధనుస్సు చేత దాల్చిన లక్ష్మణుని, శీఘ్రముగ లంకాపట్టణద్వారమునకు రాగా చూచెదవు.

49. గోళ్ళు, పళ్ళు, ఆయుధములుగా గలవారు, సింహముల, పెద్ద పులులవంటి పరాక్రమముగలవారు, గజాధిపతులను బోలినవారు అగు వానరులు గుమిగూడగా తొందరలో చూచెదవు.

50. పర్వతములను, మేఘములను పోలినవారై, లంకాపట్టణములో మలయపర్వతము చరియలందు ధ్వనిచేయుచున్న వానరోత్తముల ధ్వనులను శీఘ్రముగ వినగలవు.

51. రాముడు, ఘోరమైన మన్మథబాణముచే మర్మస్థలమందు కొట్ట బడినవాడై, సింహముచే పీడింపబడిన ఏనుగువలె, సుఖము పొందుటలేదు.

52. దేవీ ! దుఃఖముతో ఏడువకు. నీ మనస్సుకు క్లేశము కలుగ కుండుగాక. భర్తయైన ఇంద్రునిచే శచీదేవివలె, నీ భర్తయైన రామునిచే నీవు నాథుడుగలదానవై యుంటివి.

53. రాముని మించిన వాడెవడున్నాడు ? లక్ష్మణునితో సమాను డెవడున్నాడు ? అగ్నితో, వాయువుతో సమానులైన ఆ సోదరు లిరువురు నీ కాశ్రయమైనవారు.

నాస్మిం శ్చిరం వత్స్యసి దేవి దేశే, 54
రక్షోగణై రధ్యుషితే ఒతిరౌద్రే
న తే చిరా దాగమనం ప్రియస్య
క్షమస్వ మత్సంగమకాలమాత్రమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమత్సందేశో నామ ఏకోన చత్వారింశః సర్గః.

---

## చత్వారింశః సర్గః

# హనూమత్ప్రేషణమ్

శ్రుత్వాతు వచనం తస్య వాయుసూనో ర్మహాత్మనః, 1
ఉవా చాత్మహితం వాక్యం సీతా సురసుతోపమా.

త్వాం దృష్ట్వా ప్రియవక్తారం సంప్రహృష్యామి వానర, 2
అర్ధసంజాత సస్యేవ వృష్టిం ప్రాప్య వసుంధరా.

యథా తం పురుషవ్యాఘ్రం గాత్రైః శోకాభికర్శితైః, 3
సంస్పృశేయం సకామాహం తథా కురు దయాం మయి.

అభిజ్ఞానం చ రామస్య దద్యా హరిగణోత్తమ, 4
క్షిప్తా మిషీకాం కాకస్య కోపా దేకాక్షిశాతనీమ్.

మనశ్శిలాయా స్తిలకో గండపార్శ్వే నివేశితః, 5
త్వయా ప్రణష్టే తిలకే తం కిల స్మర్తు మర్హసి.

54. దేవీ! రాక్షసగణము నివసించుటచే భయంకరమైన ఈ ప్రదేశములో చిరకాలము నివసింపవు. నీ ప్రియుడు వచ్చుటకును ఆలస్యముండదు. అతని కలిసికొనుకాలమును మాత్రము సహించుము.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమత్సందేశో నామ ఏకోనచత్వారింశః సర్గః.

---

## చత్వారింశః సర్గః

# హనూమత్ప్రేషణమ్

1. మహాత్ముడైన వాయుసుతుని పలుకులు విని, దేవకన్యనుబోలిన సీత తనకిష్టమైనమాట పలికెను.

2. ప్రియము (మంచిమాట) చెప్పు నిన్ను చూచి, సగముపైరు మొలచిన భూమికి వర్షముపడినట్లు, ఉప్పొంగుచున్నాను.

3. పురుషులలో శూరుడైన రాముని, దుఃఖముచే నలిగిపోయినఅవయవములతో సకామనైననేను ఎట్లుతాకెదనో, అట్లు నామీదదయపెట్టుము.

4. వానరగణశ్రేష్ఠా! కోపముతో కాకికొకకన్ను పోవునట్లు విసరిన దర్భను, రామున కానవాలుగా తెల్పుము.

5. నీవు వెనుకటిబొట్టు చెరిగిపోగా, మణిశిలబొట్టు చెక్కిళ్ల ప్రక్కను (బుగ్గను) పెట్టితివి? దానిని జ్ఞాపకముచేసికొనవచ్చునను.

స వీర్యవాన్ కథం సీతాం హృతాం సమనుమన్యసే, 6
వసన్తీం రక్షసాం మధ్యే మహేన్ద్ర వరుణోపమః.

ఏష చూడామణి ర్దివ్యో మయా సుపరిరక్షితః, 7
ఏతం దృష్ట్వా ప్రహృష్యామి వ్యసనే త్వా మివా నఘ.

ఏష నిర్యాతితః శ్రీమాన్ మయా తే వారిసంభవః, 8
అతః పరం న శక్ష్యామి జీవితుం శోకలాలసా.

అసహ్యానిచ దుఃఖాని వాచశ్చ హృదయచ్ఛిదః, 9
రాక్షసీనాం సుఘోరాణాం త్వత్కృతే మర్షయా మ్యహమ్.

ధారయిష్యామి మాసంతు జీవితం శత్రుసూదన 10
మాసా దూర్ధ్వం నజీవిష్యే త్వయా హీనా నృపాత్మజ.

ఘోరో రాక్షసరాజోఽయం దృష్టిశ్చ నసుఖా మయి, 11
త్వాంచ శ్రుత్వా విషజ్జన్తం నజీవేయ మహం క్షణమ్.

వైదేహ్యా వచనం శ్రుత్వా కరుణం సాశ్రుభాషితమ్, 12
అథాబ్రవీ న్మహా తేజా హనుమా న్మారుతాత్మజః.

త్వచ్ఛోక విముఖో రామో దేవి సత్యేన తే శపే, 13
రామే దుఃఖాభిభూతేతు లక్ష్మణః పరితప్యతే.

కథంచి ద్భవతీ దృష్టా నకాలః పరిశోచితుమ్, 14
ఇమం ముహూర్తం దుఃఖానా మన్తం ద్రక్ష్యసి భామిని.

తా వుభౌ నరశార్దూలౌ రాజపుత్రా వనిన్దితౌ, 15
త్వద్దర్శనకృతోత్సాహౌ లంకాం భస్మీ కరిష్యతః.

6. పరాక్రమవంతుండవు, ఇంద్రునితో, వరుణునితో సాటియైన వాడవు, అయిననీవు, అపహరింపబడి రాక్షసులమధ్య నివసించుచున్న సీతను ఎట్లు అంగీకరించుచున్నావు ?

7. ఈ దివ్యమైన చూడామణిని నేను చాల జాగ్రత్తగా రక్షించితిని. దీనినిచూచి, ఈ దుఃఖములో నిన్నుచూచినట్లు సంతోషించెదను.

8. సిరిగల ఈ రత్నమును నేను తీసియిచ్చితిని. దుఃఖలాలసనైన నే నికమీద జీవింపజాలను.

9. నేను నీకొరకై భరింపరాని దుఃఖములను, భయంకరమూర్తులైన రాక్షసస్త్రీల గుండెచీల్చుమాటలను సహించుచున్నాను.

10. శత్రునాశకా ! ఒకనెలమాత్రమే జీవితమునిలుపబెట్టుకొందును. రాజపుత్రా ! నీవులేకున్న, మాసముతరువాత జీవింపను.

11. ఈ రాక్షసరాజు భయంకరమైనవాడు. అతనికి నామీద మంచి దృష్టిలేదు. నీవాలస్యము చేయుచున్నట్లు వింటినా క్షణకాలమైనను నేను జీవింపను.

12. దీనముగ కన్నీరువిడుచుచు పలికిన సీతాదేవి మాటవిని, మహా తేజశ్శాలి వాయుసుతుడగు హనుమంతు డంతట పలికెను.

13. దేవీ! రాముడు నీదుఃఖముచే అన్నిటికి విముఖుడై యున్నాడు. నీకు సత్యముమీద ఒట్టుపెట్టుకొనుచున్నాను. రాముడు దుఃఖించుచుండిన లక్ష్మణుడు పరితపించును.

14. నీవెట్లో కనబడితివి. ఇక దుఃఖించుటకు సమయములేదు. ఈ క్షణమునందే దుఃఖములకు తుదిని చూచెదవు.

15. పురుషశ్రేష్ఠులు, రాజపుత్రులు శత్రుపీడకులు అగు రామలక్ష్మణు లిద్దరు, నిన్నుచూచెడి ఉత్సాహముగలవారై లంకాపట్టణమును భస్మము చేయగలరు.

హత్వాతు సమరే క్రూరం రావణం సహ బాంధవమ్, 16
రాఘవా త్వాం విశాలాక్షి స్వాం పురీం ప్రాపయిష్యతః.

యత్తు రామో విజానీయా దభిజ్ఞాన మనిన్దితే, 17
ప్రీతిసంజననం తస్య భూయ స్త్వం దాతు మర్హసి.

సా బ్రవీ ద్దత్త మేవేతి మయా ఽభిజ్ఞాన ముత్తమమ్, 18
ఏతదేవ హి రామస్య దృష్ట్వా మత్కేశభూషణమ్.

శ్రద్ధేయం హనుమ న్వాక్యం తవ వీర భవిష్యతి,

స తం మణివరం గృహ్య శ్రీమాన్ ప్లవగసత్తమః, 19
ప్రణమ్య శిరసా దేవీం గమనా యోపచక్రమే.

త ముత్పాత కృతోత్సాహ మవేక్ష్య హరిపుఙ్గవమ్, 20
వర్ధమానం మహావేగ మువాచ జనకాత్మజా.

అశ్రుపూర్ణముఖీ దీనా బాష్పగద్గదయా గిరా, 21

హనుమన్ సింహసంకాశౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ, 22
సుగ్రీవంచ సహామాత్యం సర్వాన్ బ్రూయా హ్యనామయమ్.

యథాచ స మహాబాహు ర్మాం తారయతి రాఘవః, 23
అస్మాద్దుఃఖాంబు సంరోధా త్త్వం సమాధాతు మర్హసి.

ఇమంచ తీవ్రం మమ శోకవేగం 24
రక్షోభి రేభిః పరిభర్త్సనం చ
బ్రూయాస్తు రామస్య గతః సమీపం
శివశ్చ తే ఽధ్వాస్తు హరిప్రవీర.

16. క్రూరుడైన రావణుని బంధుసహితముగా యుద్ధములో చంపి, విశాలాక్షీ! రామ లక్ష్మణులు నిన్ను తమపట్టణమునకు గొనిపోవుదురు.

17. మాట పడనిదానా! రాముడు బాగుగ గుర్తించునది, ఆతని ప్రీతిని కలిగించునది అగు మతియొక ఆనవాలును నీవీయదగుదువు.

18. నేను బాగుగ చూచి, నాకేశభూషణమునిచ్చుటయే రాముని కుత్తమమైన ఆనవాలు నిచ్చితినని సీత అనెను.

వీరా! హనుమంతా! నీకు నా వాక్యము నమ్మవలసియున్నది.

19. శ్రీమంతుడైన వానరోత్తముడు, ఆ మణిశ్రేష్ఠమును తీసికొని సీతాదేవికి శిరసానమస్కరించి, ప్రయాణించుట కుపక్రమించెను.

20. మీదికెగురుట కుత్సాహపడుచు, మహావేగముతో వృద్ధి పొందుచున్న ఆంజనేయుని జూచి జానకీదేవి ముఖమునుండి

21. కన్నీరు కార్చుచు, కన్నీటిచే గద్గదమైన మాటలతో ఇట్లనెను.

22. హనుమంతా! సింహములబోలిన రామ లక్ష్మణ సోదరులను, మంత్రిసమేతుడైన సుగ్రీవుని అనామయమును (కుశలమును) అడిగితి ననుము.

23. మహాబాహువైన రామచంద్రుడు, నన్నీ దుఃఖజలనిరోధము నుండి గట్టెక్కించునట్లు నీవు యత్నింప దగియున్నావు.

24. తీవ్రమైన నా యీ దుఃఖవేగమును, రాక్షసుల యీ జడిపించుటను రామునిదగ్గరకు వెళ్ళి చెప్పుము. వానరవీరా! నీ మార్గము మంగళకర మగుగాక.

స రాజపుత్ర్యా ప్రతివేదితార్థః 25
కపిః కృతార్థః పరిహృష్టచేతాః,
అల్పావశేషం ప్రసమీక్ష్య కార్యం
దిశం హ్యుదీచీం మనసా జగామ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమత్ప్రేషణం నామ చత్వారింశః సర్గః.

---

## ఏక చత్వారింశః సర్గః

# ప్రమదావనభఞ్జనమ్

సచ వాగ్భిః ప్రశస్తాభి ర్గమిష్యన్ పూజిత స్తయా, 1
తస్మా ద్దేశా దపక్రమ్య చి న్తయామాస వానరః.

అల్ప శేష మిదం కార్యం దృష్టేయ మసి తేక్షణా, 2
త్రీ నుపాయా నతిక్రమ్య చతుర్థ ఇహ దృశ్యతే.

న సామరక్షః స్సు గుణాయ కల్పతే 3
న దాన మర్థోపచి తేషు యుజ్యతే,
న భేద సాధ్యా బలదర్పితా జనాః
పరాక్రమ స్త్వేవ మమేహ రోచ తే.

న చాస్య కార్యస్య పరాక్రమాదృతే 4
వినిశ్చయః కశ్చి దిహోపపద్యతే,
హతప్రవీరా శ్చ రణే హి రాక్షసాః
కథంచి దీయు ర్యది హాద్య మార్దవమ్.

25. రాజపుత్రియైన సీత విషయము తెలుపగా వానరుడు కృతార్థుడై సంతుష్టచిత్తుడై, తనపని కొలదిగ మిగిలియున్నట్లు చూచి, మనస్సుతో ఉత్తరదిక్కునకు వెళ్ళెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే హనూమత్ప్రేషణం నామ చత్వారింశః సర్గః.

---

## ఏక చత్వారింశః సర్గః

# ప్రమదావనభఞ్జనమ్

1. ఆ వానరుడు ప్రయాణము చేయదలఁచినవాడై, ప్రశస్తమైన పలుకులతో సీతచే పూజితుఁడై ఆ ప్రదేశమునుండి, తొలగి ఆలోచించెను.

2. ఈ పనికొంచెము మిగిలియున్నది. ఈ సీతకనబడినది. ఇక్కడ మూడు ఉపాయములను దాటి, నాల్గవ ఉపాయము కనబడుచున్నది.

3. రాక్షసుల విషయమై సామవాక్యము గుణమునీయదు. ధనము పెరిగినవారిపట్ల దానము సరిపడదు. బలముచే గర్వించిన జనులు భేదోపాయమునకు సాధ్యపడరు. ఇక నిక్కడ నాకు పరాక్రమమే రుచించుచున్నది.

4. పరాక్రమమును వదలి, ఈ పనికిచట మఱియొక నిశ్చయము చేయుటతగదు. ఇక్కడ రాక్షసవీరులను యుద్ధములో హతమార్చిన ఏదో విధముగ మెత్తబడుదురు.

కార్యే కర్మణి నిర్దిష్టే యో బహూన్యపి సాధయేత్, 5
పూర్వకార్యావిరోధే న స కార్యం కర్తు మర్హతి.

న హ్యేకః సాధకో హేతుః స్వల్పస్యాపీహ కర్మణః, 6
యో హ్యర్థం బహుధా వేద స సమర్థో ఽర్థసాధనే.

ఇహైవ తావ త్కృతనిశ్చయో హ్యహం 7
యది వ్రజేయం ప్లవగేశ్వరాలయమ్,
పరాత్మసంమర్దవిశేషతత్త్వవి
త్తతః కృతం స్యా న్మమ భర్తృశాసనమ్.

కథంను ఖల్వద్యభవే త్సుఖాగతం, 8
ప్రసహ్య యుద్ధం మమ రాక్షసై స్సహ
తథైవ ఖల్వాత్మబలంచ సారవ
త్సమ్మానయే న్మాం చరణే దశాననః.

తతః సమాసాద్య రణే దశాననం 9
సమన్త్రివర్గం సబలప్రయాయినమ్,
హృది స్థితం తస్య మతం బలంచ
సుఖేన మత్వా హ మితః పునర్వ్రజే.

ఇద మస్య నృశంసస్య నందనోపమ ముత్తమమ్, 10
వనం నేత్రమనఃకాన్తం నానాద్రుమ లతాయుతమ్.

ఇదం విధ్వంసయిష్యామి శుష్కం వన మివానలః, 11
అస్మి న్భగ్నే తతః కోపం కరిష్యతి దశాననః.

5. చేయదగినపని సిద్ధమైనపుడు, వెనుకటిపనికి విరోధము లేకుండ ఎవడు చాలపనులు సాధించునో, వాడు పనిచేయదగి యుండును.

6. స్వల్పమైనపని సాధించునది ముఖ్యకారణము కానేరదు. ఎవడు అనేకవిధముల ప్రయోజనముల నెఱుగునో వాడు, కార్యసాధనమున సమర్థుడగును.

7. ఇతురులది నాది యుద్ధములోగల విశేషమును యథార్థముగా తెలిసికొని, ఇక్కడనే నిశ్చయముచేసికొని, సుగ్రీవ నివాసమునకు వెళ్లినచో, నేను ప్రభువు ఆజ్ఞను చేసినట్లగును.

8. ఇప్పుడు నాకు రాక్షసులతో, బలాత్కారముగా యుద్ధము, శ్రమలేకుండ ఏ విధముగ వచ్చునో? అటులనే రావణుడు, యుద్ధములో సారముగల తనబలమును, నన్నును తగురీతిగ ఎట్లు లెక్కించునో?

9. యుద్ధమునకు మంత్రివర్గముతో సేనానాయకులతో, కలిసివచ్చిన దశకంఠుని అభిప్రాయమును, బలమును, అనాయాసముగా తెలిసికొనియే నే నిక్కడనుండి తిరిగి వెళ్లెదను.

10. ఇది దుష్టుడైన రావణుని నందనవనమును బోలిన ఉద్యానవనము కన్నులకు, మనస్సునకు అందమైనది. అనేక వృక్షములతో, తీగలతో కూడినది.

11. ఈ వనమును, అగ్నిహోత్రుడు ఎండిన అడవినివలె ధ్వంసము చేసెదను. ఇది భగ్నమైనంతనే దశగ్రీవుడు (రావణుడు) కోపించును.

తతో మహా త్సాశ్వమహారథద్విపం 12
బలం సమాదేక్ష్యతి రాక్షసాధిపః,
త్రిశూలకాలాయసపట్టసాయుధం
తతో మహద్యుద్ధ మిదం భవిష్యతి.

అహంతు తైః సంయతిచండవిక్రమైః 13
సమేత్య రక్షోభి రసహ్యవిక్రమః,
నిహత్య తద్రావణచోదితం బలం
సుఖం గమిష్యామి కపీశ్వరాలయమ్.

తతో మారుతవ త్క్రుద్ధో మారుతి ర్భీమవిక్రమః, 14
ఊరువేగేన మహతా ద్రుమాన్ క్షేప్తు మథారభత్.

తత స్తు హనుమా న్వీరో బభఞ్జ ప్రమదావనమ్, 15
మ త్తద్విజసమాఘుష్టం నానాద్రుమలతాయుతమ్.

తద్వనం మథితై ర్వృక్షై ర్భిన్నైశ్చ సలిలాశయైః, 16
చూర్ణితైః పర్వతాగ్రైశ్చ బభూ వాప్రియదర్శనమ్.

నానాశకు న్తవిరుతైః ప్రభిన్నైః సలిలాశయైః, 17
తామ్రైః కిసలయైః క్లాన్తైః క్లా న్తద్రుమలతాయుతమ్.

న బభౌ తద్వనం తత్ర దావానలహతం యథా, 18
వ్యాకులావరణా రేజు ర్విహ్వలా ఇవ తా లతాః.

లతాగృహైశ్చిత్రగృహైశ్చ నాశితై 19
ర్మహోరగై ర్వ్యాళమృగైశ్చ నిర్ధుతైః,
శిలాగృహై రున్మథితై స్తథా గృహైః
ప్రనష్ట రూపం తదభూ న్మహద్వనమ్.

12. అంతట, రాక్షసరాజు గుఱ్ఱములతో, గొప్పరథములతో, ఏనుగులతోగూడి త్రిశూలములు, ఉక్కుకత్తులు ఆయుధములుగల పెద్దసైన్యమును యుద్ధమున కాజ్ఞాపించును. తన్మూలకముగ ఇది యొక పెద్దయుద్ధము కాగలదు.

13. యుద్ధములో తీవ్రపరాక్రములైన రాక్షసులతో ఇతరులకు సహింపరాని పరాక్రమముగల నేను ఢీకొని రావణుడు పురికొల్పిపంపిన సైన్యమును హతమార్చి సుఖముగా వానరరాజనివాసమునకు చేరెదను.

14. అంతట వాయువువలె కోపించిన వాయుసుతుడు భయంకర పరాక్రముడై పెద్ద తొడలవేగముతో వృక్షములు చిమ్మివేయుట కారంభించెను.

15. అంతట వీరుడైన హనుమంతుడు మత్తెక్కి పక్షులకూతలతో ధ్వనించుచు వివిధములయిన వృక్షములతోను, తీగలతోనుకూడిన ఉద్యాన వనమును ధ్వంసము చేసెను.

16. ఆ వనము విరిచినవృక్షములతో, కలచివేసిన జలాశయములతో, పిండిచేసిన పర్వతశిఖరములతో చూడరానిదయ్యెను.

17. వివిధములయిన పక్షుల వికృతధ్వనులతో, కట్టలు తెంపిన జలాశయములతో, వాడిపోయిన ఎఱ్ఱనిచిగుళ్ళతో, వాడిపోయిన వృక్షములతో, తీగలతోకూడి యుండెను.

18. ఆచట దావానలము ధ్వంసము చేసినట్లు, ఆ వనము ప్రకాశింప లేదు. ఆ లతలు చెదరిపోయిన ఆవరణలు (కంచెలు) గలవై భయపడి నట్లుండెను.

19. ఆ పెద్దవనము, ధ్వంసమైన తీగలయిండ్లతో, చిత్రగృహములతో చెదరిపోయిన పెద్దపాములతో, క్రూరమృగములతో, విరిగిపోయిన రాతి యిండ్లతో, సామాన్య గృహములతో కూడి రూపముచెడినదయ్యెను.

సావిహ్వలా శోకలతా ప్రతానా, వనస్థలీ శోకలతా ప్రతానా 20
జాతా దశాస్యప్రమదావనస్య, కపే ర్బలాద్ధి ప్రమదావనస్య.

స తస్య కృత్వార్థపతే ర్మహా కపి 21
ర్మహద్వ్యలీకం మనసో మహాత్మనః,
యుయుత్సు రేకో బహుభి ర్మహాబలైః
శ్రియా జ్వలం స్తోరణ మాశ్రితః కపిః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
ప్రమదావన భంజనం నామ ఏకచత్వారింశః సర్గః.

---

## ద్విచత్వారింశః సర్గః

# కింకరనిషూదనమ్

తతః పక్షినినాదేన వృక్షభఙ్గస్వనేన చ, 1
బభూవు స్త్రాససంభ్రాన్తాః సర్వే లఙ్కానివాసినః.

విద్రుతాశ్చ భయత్రస్తా వినేదు ర్మృగపక్షిణః, 2
రక్షసాం చ నిమిత్తాని క్రూరాణి ప్రతిపేదిరే.

తతో గతాయాం నిద్రాయాం రాక్షస్యో వికృతాననాః, 3
త ద్వనం దదృశు ర్భగ్నం తం చ వీరం మహాకపిమ్.

స తా దృష్ట్వా మహాబాహు ర్మహాసత్త్వో మహాబలః, 4
చకార సుమహద్రూపం రాక్షసీనాం భయావహమ్.

20. రావణుని గొప్పమదమును (సంతోషమును) రక్షించునట్టి ఉద్యానవనప్రదేశము వానరునిబలముచే చెదరిపోయిన అశోకవృక్షసమూహము కలదై శోకలతల సమూహము కలది ఆయెను.

21. ఆ మహావానరుడు, అర్థపతి (ధనాధిపతి) యైన మహాత్ముని (రావణుని) మనస్సునకు పెద్ద క్లేశమును కలిగించి, ఒక్కడు పెద్దబలముగల చాలమందితో యుద్ధముచేయ దలచినవాడై శోభతో ప్రజ్వలించుచు, ఉద్యానవన బహిర్ద్వారమును ఆశ్రయించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
ప్రమదావన భంజనం నామ ఏకచత్వారింశః సర్గః.

---

## ద్విచత్వారింశః సర్గః

# కింకరనిషూదనమ్

1. తరువాత పక్షుల కూతలతోను, చెట్లువిరిగిన చప్పుడుతోను, లంకాపురవాసులందరును భయముచే కంగారుపడిరి.

2. మృగములు, పక్షులు భయభ్రాంతములై పరుగెత్తినవి. రాక్షసులకు క్రూరమైనశకునములు తటస్థించినవి.

3. అంతట వికృతమైనముఖముగల రాక్షసస్త్రీలు, నిద్రపోయిన వెనుక, ఆవనము ధ్వంసమైనట్లును, వీరుడైన ఆ మహావానరమును చూచిరి.

4. గొప్పబాహులు, గొప్పశక్తి, గొప్పబలమునుగల ఆతడు వారిని చూచి, రాక్షసస్త్రీలకు భయముకలిగించు చాలపెద్దఆకారమును దాల్చెను.

తత స్తం గిరిసంకాశ మతికాయం మహాబలమ్,
రాక్షస్యో వానరం దృష్ట్వా పప్రచ్ఛు ర్జనకాత్మజామ్.

కోఽయం కస్య కుతో వాఽయం కిం నిమిత్త మిహాగతః, 6
కథం త్వయా సహానేన సంవాదః కృత ఇత్యుత.

ఆచక్ష్వ నో విశాలాక్షి మాభూ త్తే సుభగే భయమ్, 7
సంవాద మసితాపాఙ్గే త్వయా కిం కృతవా నయమ్.

అథాబ్రవీ త్తదా సాధ్వీ సీతా సర్వాఙ్గసున్దరీ, 8
రక్షసాం భీమరూపాణాం విజ్ఞానే మమ కా గతిః.

యూయ మేవాభిజానీత యోఽయం యద్వా కరిష్యతి, 9
అహి రేవ హ్యహేః పాదా న్విజానాతి న సంశయః.

అహ మప్యస్య భీతాస్మి నైనం జానామి కోఽన్వయమ్, 10
వేద్మి రాక్షస మేవైనం కామరూపిణ మాగతమ్.

వైదేహ్యా వచనం శ్రుత్వా రాక్షస్యో విద్రుతాదిశః, 11
స్థితాః కాశ్చి ద్గతాః కాశ్చి ద్రావణాయ నివేదితుమ్.

రావణస్య సమీపేతు రాక్షస్యో వికృతాననాః, 12
విరూపం వానరం భీమ మాఖ్యాతు ముపచక్రముః.

అశోకవనికా మధ్యే రాజన్ భీమవపుః కపిః, 13
సీతయా కృతసంవాద స్తిష్ఠ త్యమితవిక్రమః.

నచ తం జానకీ సీతా హరిం హరిణలోచనా, 14
అస్మాభి ర్బహుధా పృష్టా నివేదయితు మిచ్ఛతి.

5. తరువాత పర్వతమునుబోలిన పెద్దశరీరము, గొప్పబలముగల కోతిని చూచి, రాక్షసస్త్రీలు సీతాదేవి నడిగిరి.

6. వీడెవడు ? ఎవనికిసంబంధించినవాడు ? ఎక్కడనుండివచ్చినాడు? దేనికివచ్చినాడు ? వీనితో నీవు ఏవిధముగ మాటాడితివి ? మాటాడినావా?

7. విశాలాక్షీ! మాకుచెప్పుము. సౌభాగ్యవతీ నీకు భయములేదు. నల్లనిక్రీగన్నులుకలదానా! వీడు నీతో ఏమిసంభాషించినాడు ?

8. అప్పుడు సర్వాంగసుందరియై పతివ్రతయైన సీతయిట్లనెను. భయంకరస్వరూపులయిన రాక్షసులను తెలిసికొనుటకు నాకేమిశక్తి ?

9. ఈతడెవడో? ఏమిచేయునో ? మీరే యెఱుగవలెను. పాముపాదములు పామునకే తెలియును. సంశయములేదు.

10. నేనును వీనికి భయపడినాను. ఈత డెవడో నేనెఱుగను. వీనిని కామరూపియైవచ్చిన రాక్షసుడనియే అనుకొనుచున్నాను.

11. జానకీదేవిమాటవిని, రాక్షసస్త్రీలు దిక్కులకు పాఱిపోయిరి. కొంత మంది నిలిచిపోయిరి. కొంతమంది రావణున కీ విషయము తెలుపుటకు వెళ్ళిపోయిరి.

12. వికృతమైన ముఖముగల రాక్షసస్త్రీలు రావణుని దగ్గర విపరీతాకారముగలిగి భయమునుపుట్టించు వానరునిగూర్చి చెప్పుటకు మొదలు పెట్టిరి.

13. రాజా! అశోకవన మధ్యములో, భయంకరాకారముగల కోతి సీతతోమాటాడి, అపరిమిత పరాక్రమవంతుడై ఉన్నాడు.

14. లేడి చూపులుగల జనకసుత సీత, మేమాకోతినిగూర్చి అనేక విధములుగ అడిగినను చెప్పదలచుటలేదు.

వాసవస్య భవే ద్దూతో దూతో వైశ్రవణస్య వా, 15
ప్రేషితో వాపి రామేణ సీతాన్వేషణకాంక్షయా.

తేన త్వద్భుతరూపేణ యత్త త్తవ మనోహరమ్, 16
నానామృగగణాకీర్ణం ప్రమృష్టం ప్రమదావనమ్.

న తత్ర కశ్చి దుద్దేశో య స్తేన న వినాశితః, 17
యత్ర సా జానకీ సీతా స తేన న వినాశితః.

జానకీ రక్షణార్థం వా శ్రమాద్వా నోపలభ్యతే, 18
అథవా కః శ్రమ స్తస్య సైవ తేనాభిరక్షితా.

చారు పల్లవపుష్పాఢ్యం యం సీతా స్వయ మాస్థితా, 19
ప్రవృద్ధః శింశపావృక్షః సచ తేనాభిరక్షితః.

తస్యోగ్రరూప స్యోగ్రం త్వం దండ మాదాతు మర్హసి, 20
సీతా సంభాషితా యేన తద్వనం చ వినాశితమ్.

మనః పరిగృహీతాం తాం తవ రక్షోగణేశ్వర, 21
కః సీతా మభిభాషేత యో నశ్యా త్త్యక్తజీవితః.

రాక్షసీనాం వచః శ్రుత్వా రావణో రాక్షసేశ్వరః, 22
హుతాగ్నిరివ జజ్వాల కోపసంవర్తితేక్షణః.

తస్య క్రుద్ధస్య నేత్రాభ్యాం ప్రాపత న్నశ్రుబిన్దవః, 23
దీప్తాభ్యా మివ దీపాభ్యాం సార్చిషః స్నేహబిందవః.

ఆత్మనః సదృశా ఞ్ఛూరాన్ కింకరా న్నామ రాక్షసాన్, 24
వ్యాదిదేశ మహాతేజా నిగ్రహార్థం హనూమతః.

15. దేవేంద్రుని దూతకావలెను. కుబేరుని దూతయైన కావలెను. లేదా, సీతను వెదకించు కోరికతో, రాముడు పంపినదూతయైన కావలయును.

16. అద్భుతాకారముగల ఆ కోతి, నీకు మనోహరమై వివిధములైన పశువులగుంపులతోనిండిన ఉద్యానవనమును తుడిచివేసినాడు.

17. ఆ వనములో అతడు ధ్వంసముచేయని ప్రదేశమేదియు లేదు. జనకపుత్రి సీత ఉన్నప్రదేశమును మాత్రమతడు ధ్వంసముచేయలేదు.

18. జానకిని రక్షించుటకో, అలసటమూలముననో తెలియుటలేదు. లేదా, వానికి శ్రమఏమిటి ? వాడు జానకినిరక్షించుటకే అట్లుచేసినాడు.

19. అందమైనచిగుళ్ళతోను, పూవులతోను నిండి, ఎదిగియుండి, సీతాదేవి స్వయముగ ఆశ్రయించియున్న శింశపావృక్షమును మాత్రము అతడు రక్షించినాడు.

20. సీతాదేవితో మాటాడి, ఆమెయున్న వనమును ధ్వంసముచేసిన ఆ భయంకర స్వరూపునకు, నీవు భయంకరమైన శిక్షనీయదగును.

21. రాక్షసగణాధిపా! నీవు మనస్సుతో స్వీకరించిన సీతతో ఎవడు మాటాడునో, వాడు జీవితము వదలకుండ నెట్లుండును ?

22. రాక్షసస్త్రీల మాటలువిని, రాక్షసరాజు రావణుడు, కోపముచే గ్రుడ్లుత్రిప్పుచు, హోమముచేసిన అగ్నివలె మండిపడెను.

23. క్రుద్ధుడైన రావణుని రెండు కన్నులనుండి కన్నీటి బిందువులు, వెలుగుచున్న దీపములనుండి మంటలతోగూడిన చమురుచుక్కలవలె రాలెను.

24. మహాతేజోవంతుడైన రావణుడు, హనుమంతుని నిగ్రహించుటకు, తనకు సాటియైన కింకరులను పేరుగల శూరులైన రాక్షసులను ఆజ్ఞాపించెను.

తేషా మశీతిసాహస్రం కింకరాణాం తరస్వినామ్, 25
నిర్యయు ర్భవనా త్తస్మా త్కూటముద్గర పాణయః.

మహోదరా మహాదంష్ట్రా ఘోరరూపా మహాబలాః, 26
యుద్ధాభి మనసః సర్వే హనుమద్గ్రహణోన్ముఖాః.

తే కపిం తం సమాసాద్య తోరణస్థ మవస్థితమ్, 27
అభిపేతు ర్మహావేగాః పతఙ్గా ఇవ పావకమ్.

తే గదాభి ర్విచిత్రాభిః పరిఘైః కాఞ్చనాఙ్గదైః, 28
ఆజఘ్ను ర్వానరశ్రేష్ఠం శరై శ్చాదిత్యసన్నిభైః.

ముద్గరైః పట్టసైః శూలైః ప్రాస తోమర శక్తిభిః, 29
పరివార్య హనూమన్తం సహసా తస్థు రగ్రతః.

హనుమా నపి తేజస్వీ శ్రీమాన్ పర్వతసన్నిభః, 30
క్షితా వావిధ్య లాఙ్గూలం ననాద చ మహాస్వనమ్.

స భూత్వా సుమహాకాయో హనుమా న్మారుతాత్మజః, 31
ధృష్ట మాస్ఫోటయామాస లఙ్కాం శబ్దేన పూరయన్.

తస్యా స్ఫోటితశబ్దేన మహతా సానునాదినా, 32
పేతు ర్విహఙ్గా గగనా దుచ్చై శ్చేద మఘోషయత్.

25. బలవంతులైన కింకరులు ఎనుబదివేలమంది, అయోమయదండములు, ముద్గరలు చేతబట్టినవారై రావణభవనమునుండి బయలువెడలిరి.

26. వారందఱు, పెద్దపొట్టలు, పెద్దకోరలు, భయంకరరూపములు, గొప్పబలముకలిగి యుద్ధమునకు మనసుపడుచు, హనుమంతుని పట్టుకొనుటకుద్యుక్తులైయుండిరి.

27. ఆ రాక్షసులు తోరణమందు నిలచియున్న ఆంజనేయుని కనుగొని, గొప్పవేగముతో, మిడతలు అగ్నియందు దుమికినట్లు దుమికిరి.

28. వారు విచిత్రమైన గదలతో, కజ్జులతో, బంగారు భుజకీర్తులతో కూడి, వానరోత్తముని సూర్యసమానమైన బాణములతో కొట్టిరి.

29. ముద్గరలతో, పట్టాకత్తులతో, శూలములతో, ఈటెలతో, చిల్లకోలలతో, శక్తులతో చుట్టుకొని హనుమంతునియెదుట నిలచిరి.

30. తేజశ్శాలి, శ్రీమంతుడు, పర్వతమును పోలినవాడు అగు హనుమంతుడును, తోకనేలమీదకొట్టి పెద్దధ్వనియగునట్లఱచెను.

31. వాయుసుతుడు హనుమంతుడు, శరీరమును పెద్దగాపెంచి, లంకాపట్టణమును చప్పుడుతో నిండించుచు గట్టిగా దండచఱచెను.

32. హనుమంతుని భుజము చఱచినప్పుడు పెద్దదై కొండచరియలలో ప్రతిధ్వనింపగా, పక్షులు ఆకాశమునుండి క్రిందకు పడినవి. అతడీవిధముగ గట్టిగా ఘోషించెను.

జయ త్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః, 33
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః.

దాసోఽహం కోసలేంద్రస్య రామస్యాక్లిష్టకర్మణః, 34
హనుమా ఞ్ఛత్రుసైన్యానాం నిహన్తా మారుతాత్మజః.

న రావణసహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్, 35
శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చ సహస్రశః.

అర్దయిత్వా పురీం లఙ్కా మభివాద్య చ మైథిలీమ్, 36
సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసామ్.

తస్య సంనాదశబ్దేన తే భవ న్భయశఙ్కితాః, 37
దదృశు శ్చ హనూమన్తం సంధ్యా మేఘ మివోన్నతమ్.

స్వామిసందేశనిశ్శఙ్కా స్తత స్తే రాక్షసాః కపిమ్, 38
చిత్రైః ప్రహరణై ర్భీమై రభిపేతు స్సహస్రశః.

స తైః పరివృతః శూరై స్సర్వత స్స మహాబలః, 39
ఆససా దాయసం భీమం పరిఘం తోరణాశ్రితమ్.

స తం పరిఘ మాదాయ జఘాన చ నిశాచరాన్, 40
స పన్నగ మివాదాయ స్ఫురంతం వినతాసుతః.

విచచా రామ్బరే వీరః పరిగృహ్య చ మారుతిః, 41
స హత్వా రాక్షసాన్ వీరాన్ కింకరా న్మారుతాత్మజః,
యుద్ధకాంక్షీ పున ర్వీర స్తోరణం సముపాశ్రితః

తత స్తస్మా ద్భయా న్ముక్తాః కతిచి త్తత్ర రాక్షసాః, 42
నిహతాన్ కింకరాన్ సర్వాన్ రావణాయ న్యవేదయన్.

33-36. అతిబలుడైన రామునకు జయము. మహాబలుడైన లక్ష్మణునకు జయము. రాఘవపాలితుడైన సుగ్రీవరాజునకు జయము. క్లేశములేని పనులుగల కోసలదేశాధిపతియగు రామునకు నేను దాసుడను. శత్రుసైన్యములను చంపివేయు వాయుసుతుడనైన హనుమంతుడను. యుద్ధములో రాళ్ళతోను, వేలకొలది వృక్షములతోను, కొట్టుచున్ననాకు వేయిమంది రావణులు సరిపడరు. లంకాపట్టణమును ధ్వంసముచేసి, సీతాదేవికి నమస్కరించి, వచ్చినపనిముగించుకొని (సంపూర్ణప్రయోజనుడనై) రాక్షసులందఱు చూచుచుండగా వెళ్లెదను.

37. అతని అఱపుధ్వనిచే ఆ కింకరులు భయముతో శంకించుచు సంధ్యాకాల మేఘమువలె ఉన్నతుడైన హనుమంతుని చూచిరి.

38. అంతట ఆ రాక్షసులు రాజాజ్ఞచే శంకారహితులై వేలకొలదిగ చిత్రమై భయంకరమైన ఆయుధములతో వానరునిమీదికి వచ్చిపడిరి.

39. మహాబలుడగు హనుమంతుడు శూరులైన ఆరాక్షసులు అంతటను చుట్టి మూగగా, తోరణములోనున్న భయంకరమైన ఉక్కుదూలమును చేత బట్టెను.

40. గరుత్మంతుడు ప్రకాశించుచున్న పామునువలె అతడా పరిఘను తీసికొని రాక్షసులను కొట్టెను.

41. దానిని తీసికొని వీరుడైనవాయుసుతుడు ఆకాశములో తిరిగెను. వాతాత్మజుడా కింకరులను రాక్షసవీరులను చంపి వీరుడై యుద్ధకాంక్షతో తిరిగి తోరణమును జేరెను.

42. తరువాత ఆ భయమునుండి విడువబడిన రాక్షసులు కొందరు, 'కింకరు లందఱు చంపబడినా'రని రావణునకు నివేదించిరి.

స రాక్షసానాం నిహతం మహద్బలం 43
నిశమ్య రాజా పరివృత్తలోచనః,
సమాదిదేశా ప్రతిమం పరాక్రమే
ప్రహస్తపుత్రం సమరే సుదుర్జయమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
కింకరనిషూదనంనామ ద్విచత్వారింశః సర్గః.

---

## త్రిచత్వారింశః సర్గః

# చైత్యప్రాసాద దాహః

తత స్స కింకరా న్హత్వా హనుమా న్ధ్యాన మాస్థితః, 1
వనం భగ్నం మయా చైత్యప్రాసాదో న వినాశితః.

తస్మా త్ప్రాసాద మప్యేవ మిమం విధ్వంసయామ్యహమ్, 2
ఇతి సంచింత్య మనసా హనుమాన్ దర్శయన్ బలమ్.

చైత్యప్రాసాద మాప్లుత్య మేరుశృంగమివోన్నతమ్, 3
ఆరురోహ హరిశ్రేష్ఠో హనుమా న్మారుతాత్మజః.

ఆరుహ్య గిరిసంకాశం ప్రాసాదం హరియూథపః, 4
బభౌ స సుమహాతేజాః ప్రతిసూర్యఇవోదితః.

సంప్రధృష్య చ దుర్ధర్షం చైత్యప్రాసాద ముత్తమమ్, 5
హనూమాన్ ప్రజ్వల న్లక్ష్మ్యా పారియాత్రోపమో ఽభవత్.

43. రాక్షసరాజు పెద్దసైన్యము నశించి పోయినట్లు విని, కన్నులు తిరిగిపోయి, పరాక్రమమున సాటిలేనివాడై యుద్ధములో బొత్తుగా జయింప వీలుపడని ప్రహస్తపుత్రుని అజ్ఞాపించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
కింకరనిషూదనంనామ ద్విచత్వారింశః సర్గః.

---

## త్రిచత్వారింశః సర్గః

# చైత్యప్రాసాద దాహః

**1.** తరువాత, హనుమంతుడు కింకరులను చంపి ఆలోచనలో పడెను. వనమును విరిచితినిగాని, చైత్యభవనమును (రచ్చమేడను) ధ్వంసముచేయలేదు.

**2, 3.** అందువలన ఈ భవనమును కూడ ఈ విధముగనే ధ్వంసము చేయుదును. మనస్సులో ఇట్లాలోచించి, హనుమంతుడు భయంకరమైన బలమును చూపించుచు, మేరుశిఖరమువలె ఎత్తయిన చైత్యభవనమునకు దుమికి కూర్చుండెను.

**4.** వానరయూధపతి, పర్వతమును పోలియున్న భవనము నెక్కి, మహాతేజశ్శాలియై, మాలిసూర్యుడు ఉదయించినటు ప్రకాశించెను.

**5.** కదలింపరాని ఆ ఉత్తమచైత్యభవనమును పెల్లగించి హనుమంతుడు లక్ష్మీసంపన్నుడై పారియాత్రమును పోలిన వాడయ్యెను. (పారియాత్రమను నది ఒక కొండ)

స భూత్వా సుమహాకాయః ప్రభావాన్మారుతాత్మజః, 6
ధృష్ట మాస్ఫోటయామాస లంకాం శబ్దేన పూరయన్.

తస్యా స్ఫోటితశబ్దేన మహతా శ్రోత్రఘాతినా, 7
పేతు ర్విహంగమా స్తత్ర చైత్యపాలాశ్చ మోహితాః.

అస్త్రవిజ్జయతాం రామో లక్ష్మణశ్చ మహాబలః, 8
రాజా జయతి సుగ్రీవో రాఘవే ణాభిపాలితః.

దాసోఽహం కోసలేంద్రస్య రామ స్యాక్లిష్టకర్మణః, 9
హనుమా ఞ్ఛత్రుసైన్యానాం నిహన్తా మారుతాత్మజః.

న రావణసహస్రం మే యుద్ధే ప్రతిబలం భవేత్, 10
శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చ సహస్రశః.

అర్దయిత్వా పురీం లంకా మభివాద్యచ మైథిలీమ్, 11
సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసామ్.

ఏవ ముక్త్వా మహాబాహు శ్చైత్యస్థో హరియూథపః, 12
ననాద భీమనిర్హ్రాదో రక్షసాం జనయ న్భయమ్.

తేన శబ్దేన మహతా చైత్యపాలాః శతం యయుః, 13
గృహీత్వా వివిధా నస్త్రాన్ ప్రాసా న్కుంతా న్పరశ్వధాన్.
విసృజన్తో మహాకాయా మారుతిం పర్యవారయన్.

తే గదాభి ర్విచిత్రాభిః పరిఘైః కాఞ్చనాఙ్గదైః, 14
ఆజఘ్ను ర్వానరశ్రేష్ఠం బాణై శ్చాదిత్యసన్నిభైః.

6. వాయుసుతుడు తన ప్రభావమువలన, చాలపెద్దశరీరము గలవాడై, ధ్వనితో లంకాపట్టణము నిండిపోవునట్లు గట్టిగా దండ చఱచెను.

7. అతని చెవికి దెబ్బకొట్టు పెద్దదండ చఱపుచప్పుడుచే, పక్షులు క్రిందికి పడిపోయినవి. అక్కడ చైత్యమును కాపాడువారు మూర్ఛపడిరి.

8, 9, 10, 11. అస్త్రవేత్తయయిన రామునకుజయము. మహాబలుడైన లక్ష్మణునకుజయము. రాఘవపాలితుడైనసుగ్రీవరాజునకుజయము. క్లేశములేని పనులుగల కోసలదేశాధిపతియగు రామునకు నేను దాసుడను. శత్రుసైన్యములను చంపివేయు వాయుసుతుడనైన హనుమంతుడు యుద్ధములో రాళ్ళతోను, వేలకొలది వృక్షములతోను, కొట్టుచున్న నాకు వేయిమంది రావణులు సరిపడరు. లంకాపట్టణమును ధ్వంసముచేసి, సీతాదేవికి నమస్కరించి, వచ్చినపనిముగించుకొని (సంపూర్ణప్రయోజనుడనై) రాక్షసు లందఱు చూచుచుండగా వెళ్ళెదను.

12. మహాబాహువైన వానరసంఘాధిపతి, ఈ విధముగ తెలిపి, రాక్షసులకు భయమును కలిగించుచు భయంకరముగ అఱచెను.

13. ఆ పెద్ద ధ్వనితో, నూఱురమంది చైత్యపాలకులు, వివిధములయిన అస్త్రములు, బల్లెములు, ఈటెలు, గండ్రగొడ్డళ్లు పట్టుకొని వచ్చిరి.

పెద్ద శరీరములుగలవారు ఆయుధములు విసరుచు, హనుమంతుని చుట్టివేచిరి.

14. వారు విచిత్రమైన గదలతో, పరిఘలతో (కట్లున్న కఱ్ఱలతో) బంగారు బాహుపురులతో, సూర్యునిబోలిన బాణములతో వానరశ్రేష్ఠుని కొట్టిరి.

ఆవర్త ఇవ గఙ్గాయా స్తోయస్య విపులో మహాన్, 15
పరిక్షిప్య హరిశ్రేష్ఠం స బభౌ రక్షసాం గణః.

తతో వాతాత్మజః క్రుద్ధో భీమరూపం సమాస్థితః, 16
ప్రాసాదస్య మహా స్తస్య స్తమ్భం హేమపరిష్కృతమ్.

ఉత్పాటయిత్వా వేగేన హనుమాన్ పవనాత్మజః, 17
తత స్తం భ్రామయామాస శతధారం మహాబలః.

తత్ర చాగ్ని స్సమభవ త్ప్రాసాద శ్చాప్యదహ్యత, 18
దహ్యమానం తతో దృష్ట్వా ప్రాసాదం హరియూథపః.

స రాక్షసశతం హత్వా వజ్రే ణేన్ద్ర ఇవా సురాన్, 19
అన్తరిక్షే స్థితః శ్రీమా నిదం వచన మబ్రవీత్.

మాదృశానాం సహస్రాణి విసృష్టాని మహాత్మనామ్, 20
బలినాం వానరేన్ద్రాణాం సుగ్రీవవశవర్తినామ్.

అటన్తి వసుధాం కృత్స్నాం వయ మన్యేచ వానరాః. 21

దశనాగబలాః కేచి త్కేచి ద్దశగుణోత్తరాః, 22
కేచి న్నాగసహస్రస్య బభూవు స్తుల్యవిక్రమాః.

సన్తి చౌఘబలాః కేచి త్కేచి ద్వాయుబలోపమాః, 23
అప్రమేయ బలా శ్చాన్యే తత్రాస న్హరియూథపాః.

15. ఆ రాక్షసులగుంపు కపిశ్రేష్ఠుని చుట్టుముట్టి, గంగోదకములో పెద్దగా బయలుదేరిన సుడివలె ప్రకాశించెను.

16, 17. అంతటవాయుపుత్రుడు కోపించి భయంకర రూపము దాల్చి ఆ పెద్ద భవనమునకున్న బంగారు నగిషీపనిగల స్తంభమును పెల్లగించి, నూరంచులేర్పడునట్లుగా వేగముతో త్రిప్పెను.

18. అక్కడ అగ్నిబయలుదేరెను. ప్రాసాదముకూడ తగులబడెను.

19. తరువాత వానరాయూథపతి, ఆ మేడతగులబడుటచూచి, వందలకొలది రాక్షసులను, వజ్రాయుధముతో దేవేంద్రుడు అసురులను చంపినట్లు స్తంభముతో చంపి, ఆ శ్రీమంతు డాకాశమందు నిలచియుండి ఇట్లు పలికెను.

20. సుగ్రీవునకు వశవర్తులై, మహాత్ములై, బలవంతులైయున్న మావంటి వానరప్రభువుల సహస్రములు (వేలు) విడిచిపెట్టబడినవి.

21. మేము, ఇతరమైనవానరులు భూమినంతటను తిరుగుచున్నారు.

22. కొంతమంది పదిఏనుగుల బలముగలవారు, కొంతమంది అంతకు పదిరెట్లు హెచ్చినబలముగలవారు, కొంతమంది వేయిఏనుగులకు సమానమైన పరాక్రమముగలవారై యున్నారు.

23. కొంతమంది ప్రవాహమునకున్నంత బలముగలవారు. కొందరు వాయువునుబోలిన బలముగలవారు. మఱికొందరు వానరసంఘాధిపతులు అపరిమితబలముగలవారై యున్నారు.

ఈదృ గ్విధై స్తు హరిభి ర్వృతో దన్తనఖాయుధైః 24
శైలైః శతసహస్రైశ్చ కోటీభి రయుతై రపి.
ఆగమిష్యతి సుగ్రీవ స్సర్వేషాం వో నిషూదనః.

నేయ మస్తి పురీ లఙ్కా న యూయం నచ రావణః, 25
యస్మా దిక్ష్వాకునాథేన బద్ధం వైరం మహాత్మనా.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
చైత్యప్రాసాదదాహో నామ
త్రిచత్వారింశః సర్గః.

---

## చతుశ్చత్వారింశః సర్గః

# జమ్బుమాలి వధః

సందిష్టో రాక్షసేన్ద్రేణ ప్రహస్తస్య సుతో బలీ, 1
జంబుమాలీ మహాదంష్ట్రో నిర్జగామ ధనుర్ధరః.

రక్తమాల్యామ్బరధరః స్రగ్వీ రుచిర కుణ్డలః, 2
మహా న్వివృత్తవదన శ్చండః సమరదుర్జయః.

ధనుః శక్రధనుః ప్రఖ్యం మహ ద్రుచిరసాయకమ్, 3
విస్ఫారయాణో వేగేన వజ్రాశనిసమస్వనమ్.

తస్య విస్ఫారఘోషేణ ధనుషో మహతా దిశః,
ప్రదిశశ్చ నభశ్చైవ సహసా సమపూర్యత.

24. వందలు, లక్షలు, కోట్లు, అయుతములు సంఖ్యగలిగి దన్తములు, గోళ్ళు, ఆయుధములుగాగల యిట్టికోతులతోగూడి సుగ్రీవుడు మిమ్ములనందఱను కడతేర్చువాడై వచ్చును.

25. ఇక్ష్వాకువంశప్రభువైన మహాత్మునితో వైరము కూర్చుకొన్నారు గనుక, ఈ లంకాపట్టణము లేదు. మీరును లేరు. రావణుఁడు లేడు.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
చైత్యప్రాసాదదాహోనామ
త్రిచత్వారింశః సర్గః.

---

## చతుశ్చత్వారింశః సర్గః

# జమ్బుమాలి వధః

1. ప్రహస్తుని కొడుకు, బలవంతుడు. పెద్దకోరలుగలవాడు, జంబుమాలియనువాడు, రాక్షసరాజు ఆజ్ఞాపించగా ధనుస్సుధరించి వచ్చెను.

2. అతడు ఎఱ్ఱనిమాలికలు, వస్త్రములు ధరించియుండెను. హారములు అందమైన కర్ణాభరణములు కలిగియుండెను. పెద్దగకళ్లుత్రిప్పుచు తీవ్రమైనవాడుగ నుండెను. యుద్ధములో జయింపరానివాడై యుండెను.

3. అందమైనబాణములుగలిగి ఇంద్రధనుస్సును బోలిన ధనుస్సునుండి పిడుగుచప్పుడుతో సమానముగధ్వనించునట్లు టంకారముచేయుచుండెను.

4. ఆ ధనుష్టంకారపు పెద్దచప్పుడుచే, దిక్కులు, ఆకాశమును వెంటనే నిండిపోయెను.

రథేన ఖరయు క్తేన త మాగత ముదీక్ష్య సః, 5
హనుమాన్వేగసంపన్నో జహర్ష చ ననాద చ.

తం తోరణవిటఙ్కస్థం హనుమ న్తం మహాకపిమ్, 6
జమ్బుమాలీ మహాబాహు ర్వివ్యాధ నిశితైః శరైః.

అర్ధచన్ద్రేణ వదనే శిరస్యేకేన కర్ణినా, 7
బాహ్వో ర్వివ్యాధ నారాచై ర్దశభి స్తం కపీశ్వరమ్.

తస్య త చ్ఛుశుభే తామ్రం శరేణాభిహతం ముఖమ్, 8
శరదీవామ్బుజం ఫుల్లం విద్ధం భాస్కరరశ్మినా.

త త్తస్య ర క్తం ర క్తేన రఞ్జితం శుశుభే ముఖమ్, 9
యథాకాశే మహాపద్మం సి క్తం చందనబిందుభిః.

చుకోప బాణాభిహతో రాక్షసస్య మహాకపిః, 10
తతః పార్శ్వేఽతివిపులాం దదర్శ మహతీం శిలామ్.

తరసా తం సముత్పాట్య చిక్షేప బలవ ద్బలీ, 11
తాం శరై ర్దశభిః క్రుద్ధ స్తాడయామాస రాక్షసః.

విపన్నం కర్మ త ద్దృష్ట్వా హనుమాం శ్చండవిక్రమః, 12
సాలం విపుల ముత్పాట్య భ్రామయామాస వీర్యవాన్.

భ్రామయ న్తం కపిం దృష్ట్వా సాలవృక్షం మహాబలమ్, 13
చిక్షేప సుబహూ న్బాణాన్ జంబుమాలీ మహాబలః.

సాలం చతుర్భి శ్చిచ్ఛేద వానరం పఞ్చభి ర్భుజే, 14
శిర స్యేకేన బాణేన దశభి స్తు స్తనా న్తరే.

5. గాడిదలుపూన్చిన రథముతో అతడు వచ్చుటచూచి, హనుమంతుడు వేగముగలవాడై, సంతసించెను. ధ్వనిచేసెనుకూడ.

6. బహిర్ద్వారపుకపోతపాలికమీదఉన్న పెద్దకోతిని హనుమంతుని, మహాబాహువైన జంబుమాలి తీక్ష్ణమైన బాణములతో కొట్టెను.

7. ముఖమందొక అర్ధచంద్రాకారబాణముతోను, శిరస్సునందు చెవులుగల ఒక బాణముతోను, బాహువులందు పదిబాణములతోను ఆ వానర రాజును కొట్టెను.

8. బాణముతగిలిన అతనియెఱ్ఱనైన ముఖము, శరత్కాలములో వికసించి, సూర్యకిరణముతగిలియున్న పద్మమువలె శోభిల్లెను.

9. రక్తముచే పూయబడి ఎఱ్ఱనయిన అతని ముఖము, ఆకాశమునందు రక్తచందన బిందువులచే తడుపబడిన పెద్దపద్మమువలె ప్రకాశించెను.

10. మహావానరుడు రాక్షస బాణములచే దెబ్బతిని కోపించెను. తరువాత ప్రక్కనే చాల వెడల్పైన పెద్దరాయిని చూచెను.

11. బలవంతుడైన వానరుడు, బలముతో ఆ రాయిని పెల్లగించి, విసరెను. ఆ రాయిని రాక్షసుడు కోపముతెచ్చుకొని పది బాణములతో కొట్టెను.

12. తీవ్రపరాక్రమముగల హనుమంతుడు, ఆ పనిచెడిపోవుటచూచి, పెద్దచెట్టు పెల్లగించి త్రిప్పెను.

13. చెట్టు త్రిప్పుచు మహాబలవంతుడై యున్నవానరుని చూచి, పెద్ద బలముగల జంబుమాలి, చాలబాణములు వదలెను.

14. నాలుగు బాణములతో చెట్టును నరకెను. వానరుని భుజమందయిదు బాణములతోను, శిరస్సునందు ఒక బాణముతోను, వక్షస్థలమందు పదిబాణములతోను కొట్టెను.

స శరైః పూరితతనుః క్రోధేన మహతా వృతః 15
త మేవ పరిఘం గృహ్య భ్రామయామాస వేగతః.

అతివేగో ఽతివేగేన భ్రామయిత్వా బలోత్కటః, 16
పరిఘం పాతయామాస జంబుమాలే ర్మహోరసి.

తస్య చైవ శిరో నాస్తి న బాహూ నచ జానునీ, 17
నధను ర్నరథో నాశ్వా స్తత్రా దృశ్యన్త నేషవః.

స హత స్తరసా తేన జంబుమాలీ మహాబలః, 18
పపాత నిహతో భూమౌ చూర్ణితాఙ్గవిభూషణః.

జమ్బుమాలిం చ నిహతం కింకరాం శ్చ మహాబలాన్, 19
చుక్రోధ రావణః శ్రుత్వా కోపసంర క్తలోచనః.

స రోషసంవ ర్తిత తామ్రలోచనః 20
ప్రహ స్తపుత్రే నిహ తే మహాబలే,
అమాత్యపుత్రా నతివీర్యవిక్రమాన్,
సమాదిదేశాశు నిశాచ రేశ్వరః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
జంబుమాలివధోనామ చతుశ్చత్వారింశః సర్గః

---

15. హనుమంతుడు బాణములతో నిండినఒడలు గలవాడై, పెద్ద కోపముతో గూడి, వెనుకటి పరిఘను వేగముగా త్రిప్పెను.

16. బలముచేమిన్నయై హెచ్చువేగముగల హనుమంతుడు అతి వేగముతో త్రిప్పి పరిఘను (ఉక్కుదూలమును) జంబుమాలి పెద్దఱొమ్ముపై పడవేసెను.

17. అతనికి శిరస్సు లేదు. బాహువులులేవు, మోకాళ్లును లేవు, ధనుస్సులేదు, రథములేదు, గుఱ్ఱములు, బాణములు కనబడలేదు.

18. మహాబలశాలిని జంబుమాలిని ఆంజనేయుడు బలముతో కొట్టివేయగా, అతడు పిండియైన శరీరాభరణములు కలవాడై నేలమీద కూలెను.

19. జంబుమాలిని, మహాబలవంతులైన కింకరులను హతమార్చుటవిని, రావణుడు కోపించెను. కోపముచే కన్నులెఱ్ఱబడెను.

20. రోషముచే తిరుగుడువడిన ఎఱ్ఱనికన్నులుగల రావణుడు, మహా బలవంతుడైన ప్రహస్తపుత్రుడు హతమారగా, గొప్పబలపరాక్రమములుగల మంత్రిపుత్రులను రాక్షసరాజు వెంటనే ఆదేశించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
జంబుమాలివధోనామ చతుశ్చత్వారింశః సర్గః

## పఞ్చచత్వారింశః సర్గః

# అమాత్యపుత్ర వధః

తత స్తే రాక్షసేన్ద్రేణ చోదితా మంత్రిణః సుతాః, 1
నిర్యయు ర్భవనా త్తస్మా త్సప్త సప్తార్చివర్చసః.

మహాబల పరీవారా ధనుష్మన్తో మహాబలాః, 2
కృతాస్త్రాస్త్రవిదాం శ్రేష్ఠాః పరస్పరజయైషిణః.

హేమజాలపరిక్షిప్తై ర్ధ్వజవద్భిః పతాకిభిః, 3
తోయదస్వననిర్ఘోషై ర్వాజియుక్తై ర్మహారథైః.

త ప్తకాఞ్చనచిత్రాణి చాపా న్యమితవిక్రమాః, 4
విస్ఫారయ న్తః సంహృష్టా స్తటిత్వ న్త ఇవామ్బుదాః.

జనన్యస్తు తత స్తేషాం విదిత్వా కింకరా న్హతాన్, 5
బభూవు శ్శోకసంభ్రాన్తాః సబాన్ధవసుహృజ్జనాః.

తే పరస్పరసంఘర్షా త్తప్తకాఞ్చనభూషణాః, 6
అభిపేతు ర్హనూమ న్తం తోరణస్థ మవస్థితమ్.

సృజన్తో బాణవృష్టిం తే రథగర్జితనిఃస్వనాః, 7
వృష్టిమ న్త ఇవామ్భోదా విచేరు ర్నైరృతామ్బుదాః.

అవకీర్ణ స్తత స్తాభి ర్హనుమా న్శరవృష్టిభిః, 8
అభవ త్సంవృతాకారః శైలరా డివ వృష్టిభిః.

## పఞ్చ చత్వారింశః సర్గః

# అమాత్యపుత్ర వధః

1. రాక్షసరాజుచే ప్రేరితులై మంత్రిపుత్రులు ఏడుగురు అగ్ని తేజస్సు గలవారు ఆ భవనమునుండి బయలుదేరిరి.

2. వారు గొప్పసైన్యపరివారము గలవారు, ధనుర్ధరులు, మహాబలశాలురు, అతితేటిన అస్త్రవేత్తలలో ఉత్తములు, ఒకరి నొకరు జయింప వలెనను కోరికగలవారు.

3. బంగారుజాలరులు చుట్టునుగలిగి, జండాలు గలిగి, ఉఱుముల చప్పుడులుగలిగి, గుఱ్ఱములుపూనిచియున్న మహారథములతో వారు వచ్చిరి.

4. అపరిమిత పరాక్రమముగల మంత్రిపుత్రులు కరగిపోసిన బంగారముతో చిత్రములైన ధనుస్సులను టంకారముచేయుచు సంతుష్టులై యుండి, మెఱుపులు గల మేఘములవలె నుండిరి.

5. ఆ మంత్రిపుత్రుల తల్లులు కింకరులు చనిపోయినట్లు విని, బంధువులతోను, స్నేహితులతోను కలసి దుఃఖాతురులైరి.

6. వారు ఒకరి నొకరు రాసికొనుటవలన కరగిపోయిన బంగారు భూషణములు గలవారగుచు తోరణమందున్న హనుమంతునిమీద పడిరి.

7. ఆ రాక్షసు లను మేఘములు, బాణములనువర్షమును సృజించుచు రథధ్వని ఉరుములధ్వని కాగా, వర్షించుచున్న మేఘములవలె సంచరించిరి.

8. తరువాత బాణవర్షములతో చుట్టుకొనిన హనుమంతుడు వర్షములతో పర్వతరాజువలె మాటుపడినఆకారముగలవా డయ్యెను.

స శరా న్మోఘయామాస తేషా మాశు చరః కపిః, 9
రథవేగం చ వీరాణాం విచర న్విమలే ఽమ్బరే.

స తైః క్రీడ న్ధనుష్మద్భి ర్వ్యోమ్ని వీరః ప్రకాశతే, 10
ధనుష్మద్భి ర్యథా మేఘై ర్మారుతః ప్రభు రమ్బరే.

స కృత్వా నినదం ఘోరం త్రాసయం స్తాం మహాచమూమ్, 11
చకార హనుమా న్వేగం తేషు రక్షస్సు వీర్యవాన్.

తలే నాభ్యహన త్కాంశ్చి త్పద్భ్యాం కాంశ్చి త్పరంతపః, 12
ముష్టినా భ్యహన త్కాంశ్చి న్నఖైః కాంశ్చి ద్వ్యదారయత్.

ప్రమమాథోరసా కాంశ్చి దూరుభ్యా మపరా న్కపిః, 13
కేచి త్తస్య నినాదేన తత్రైవ పతితా భువి.

తత స్తేష్వవసన్నేషు భూమౌ నిపతితేషు చ, 14
త త్సైన్య మగమ త్సర్వం దిశో దశ భయార్దితమ్.

వినేదు ర్విస్వరం నాగా నిపేతు ర్భువి వాజినః, 15
భగ్ననీడధ్వజచ్ఛత్రై ర్భూశ్చకీర్ణాభవ ద్రథైః.

స్రవతా రుధిరేణాథ స్రవన్త్యో దర్శితాః పథి, 16
వివిధై శ్చ స్వరై ర్లంకా ననాద వికృతం తదా.

9. ఆ కోతి తొందరగా తిరుగుచు, వారువేసిన బాణములను నిర్మలమైన ఆకాశముమీద తిరుగుచు, ఆ రాక్షసవీరుల రథవేగమును వ్యర్థము చేసెను.

10. వానరవీరు డాకాశమంగుండి, ధనుర్ధారులైన రాక్షసులతో ఆడుకొనుచు, సర్వసమర్థుడైన వాయువు ఇంద్రధనుస్సులు గల మేఘములతో క్రీడించుచున్నట్లు ప్రకాశించెను.

11. హనుమంతుడు ఘోరముగ అఱచి, ఆ మహాసైన్యమును భయపెట్టుచు, పరాక్రమవంతుడై ఆ రాక్షసుల విషయమున తీవ్రతవహించెను.

12. శత్రుపీడకుడై కొంతమందిని అరికాలితోను, కొంతమందిని పాదములతోను తన్నెను. కొంతమందిని పిడికిలితో గ్రుద్దెను. కొంతమందిని గోళ్ళతో చీల్చివైచెను.

13. కోతి, కొంతమందిని రొమ్ముతో నలిపివేసెను. మఱి కొందఱను తొడలతో నలిపివేసెను. కొంతమంది అతని అఱపుతో అక్కడనే నేలమీద పడిరి.

14. అంతట ఆ సైన్యములోనివారు నశించి నేలమీదపడిపోగా మిగిలిన సైన్యము భయపీడితమై, పదిదిక్కులకు చెదరిపోయెను.

15. ఏనుగులు వికృతస్వరముతో అఱచినవి. గుఱ్ఱములు అడ్డముగా నేలమీదపడినవి. విఱిగినకప్పులు, జండాలు, గొడుగులుగల రథములతో భూమి కప్పబడెను.

16. ప్రవహించుచున్న రక్తముతో మార్గమందు నదులుకొనవచ్చినవి. వివిధములైన స్వరములతో లంకాపట్టణము వికృతముగా మొఱ్ఱపెట్టినది.

స తాన్ ప్రవృద్ధా న్వినిహత్య రాక్షసాన్ 17
మహాబల శ్చండపరాక్రమః కపిః,
యుయుత్సు రన్యైః పున రేవ రాక్షసై
స్త దేవ వీరో ఽభిజగామ తోరణమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సున్దరకాండే అమాత్యపుత్రవధో నామ పఞ్చచత్వారింశః సర్గః.

---

## షట్చత్వారింశః సర్గః

# సేనాపతి పఞ్చక వధః

హతాన్ మన్త్రిసుతా న్బుద్ధ్వా వానరేణ మహాత్మనా, 1
రావణః సంవృతాకార శ్చకార మతిముత్తమామ్.

స విరూపాక్షయూపాక్షౌ దుర్ధరం చైవ రాక్షసమ్, 2
ప్రఘసం భాసకర్ణం చ పఞ్చ సేనాగ్రనాయకాన్.

ఆదిదేశ దశగ్రీవో వీరా న్నయవిశారదాన్, 3
హనుమద్గ్రహణే వ్యగ్రాన్ వాయువేగసమాన్ యుధి.

యాత సేనాగ్రగాః సర్వే మహాబలపరిగ్రహాః, 4
సవాజిరథమాతఙ్గాః స కపిః శాస్యతా మితి.

యత్తైశ్చ ఖలు భావ్యం స్యా త్త మాసాద్య వనాలయమ్, 5
కర్మ చాపి సమాధేయం దేశకాలావిరోధితమ్.

17. మహాబలశాలి, తీవ్రపరాక్రముడు ఆ వానరుడు, పెచ్చుపెరిగిన ఆ రాక్షసులను కడతేర్చి, తిరిగి యితరరాక్షసులతో యుద్ధముచేయ దలచుచు, వీరుడై ఆ తోరణమునకే చేరెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
అమాత్యపుత్రవధోనామ పఞ్చచత్వారింశః సర్గః.

---

## షట్చత్వారింశః సర్గః

# సేనాపతి పఞ్చక వధః

1. మహాత్ముడైన వానరునిచే మన్త్రిపుత్రులు హతమాయినట్లు తెలిసికొని రావణుడు, ఆకారగోపనముచేసి (పైకితెలియకుండ) మంచి ఊహ చేసెను.

2, 3. దశకంఠుడు విరూపాక్షుడు, యూపాక్షుడు, దుర్ధరుడు, ప్రఘసుడు, భాసకర్ణుడు అను రాక్షసులను సేనకు ముఖ్యనాయకులైన అయిదుగురిని ఆజ్ఞాపించెను. వారు వీరులు, నీతి విశారదులు, హనుమంతుని పట్టుకొనవలెనని తొందర పడుచున్నవారు. యుద్ధములో వాయువేగముతో సమానమైన వేగముకలవారు.

4. ప్రధానసేనానాయకులారా! మీరందఱు పెద్దసైన్యముం దీసికొని గుఱ్ఱములు, రథములు, ఏనుగులు వెంటబెట్టుకొని వెళ్లుడు. ఆ కోతిని శిక్షింపుడని ఆజ్ఞాపించెను.

5. జాగ్రతగలవారై యుండి, ఆ వానరుని పట్టుకొని, దేశకాలములకు విరోధింపని పనిని చక్కగా చేయవలెను.

న హ్యహం తం కపిం మన్యే కర్మణా ప్రతితర్కయన్, 6
సర్వథా త న్మహద్భూతం మహాబలపరిగ్రహమ్.

భవే దిన్ద్రేణ వా సృష్ట మస్మదర్థం తపోబలాత్, 7
సనాగయక్షగన్ధర్వా దేవాసుర మహర్షయః.

అస్మాభిః సహితైః సర్వై ర్మయాసహ వినిర్జితాః, 8
తై రవశ్యం విధాతవ్యం వ్యలీకం కించి దేవ నః.

త దేవ నాత్ర సం దేహః ప్రసహ్య పరిగృహ్యతామ్, 9
నావమాన్యశ్చ యుష్మాభి ర్హరిః క్రూరపరాక్రమః,

దృష్టాహి హరయః పూర్వం మయా విపుల విక్రమాః, 10
వాలీచ సహ సుగ్రీవో జాంబవాం శ్చ మహాబలః.

నీలః సేనాపతిశ్చైవ యేచాన్యే ద్వివిదాదయః, 11
నైవం తేషాం గతి ర్భీమా న తేజో న పరాక్రమః.

న మతి ర్నబలోత్సాహా న రూపపరికల్పనమ్, 12
మహత్సత్త్వ మిదం జ్ఞేయం కపిరూపం వ్యవస్థితమ్.

ప్రయత్నం మహదాస్థాయ క్రియతా మస్య నిగ్రహః, 13
కామం లోకా స్త్రయ స్సేన్ద్రాః ససురాసురమానవాః.
భవతా మగ్రతః స్థాతుం నపర్యాప్తా రణాజిరే.

తథాపి తు నయజ్ఞేన జయ మాకాంక్షతా రణే, 14
ఆత్మా రక్ష్యః ప్రయత్నేన యుద్ధసిద్ధి ర్హి చఞ్చలా.

6. పనినిబట్టి, ఆలోచించిన, వానిని నేను కోతినిగా తలచుటలేదు. సర్వవిధముల అది, పెద్దబలముచేబట్టిన మహాభూతము.

7, 8. ఇంద్రుడు మన కొఱకై తపోబలమువలన సృష్టించినదైన కావలయును. నాగులతో, యక్షులతో, గంధర్వులతోసహా, దేవతలను, అసురలను, మహర్షులను నాతో కలసి, మీ రందఱు జయించినారు. వారు మన కేదియో యొక అనిష్టమును తప్పకచేయవలయును.

9. ఇది అదియే. దీనిలో సందేహములేదు. బలాత్కారముగ పట్టు కొనుడు. క్రూరపరాక్రమముగల కోతిని మీరు తేలికగా చూడవలదు.

10. విస్తారమైన పరాక్రమముగల కోతులను నేనింతకుముందు చూచి యుంటిని. వాలిని, సుగ్రీవుని మహాబలశాలిని జాంబవంతుని,

11. సేనాపతియైన నీలుని, ఇతరులైన ద్వివిదుడు మున్నగువారిని చూచితిని. కాని వారి గమన మింత భయంకరముకాదు. వారి కీ తేజస్సు, ఈ పరాక్రమము లేదు.

12. వారి కీ బుద్ధి, ఇట్టిబలము, ఉత్సాహము, ఆకారమునుమార్చుట లేవు. ఇది కోతిరూపముగా వచ్చిన మహాభూతమని తెలియ వలయును.

13. గట్టిప్రయత్నముచేసి వీనిని నిగ్రహింపవలెను. ఇంద్రునితో, సురలతో,అసురులతో, మానవులతోసహా మూడులోకములుయుద్ధభూమిలో మీయెదుట నిలుచుటకు సరిపడవు.

14. అయినను యుద్ధములో జయమునుకోరునీతిమంతుడు ప్రయత్న పూర్వకముగ తన్ను రక్షించుకొనవలెను. యుద్ధములో కార్యసిద్ధి అనిశ్చితము గదా!

తే స్వామివచనం సర్వే ప్రతిగృహ్య మహౌజసః, 15
సముత్పేతు ర్మహావేగా హుతాశసమతేజసః.

రథై ర్మత్తైశ్చ మాతఙ్గై ర్వాజిభి శ్చ మహాజవైః, 16
శస్త్రై శ్చ వివిధై స్తీక్ష్ణైః సర్వై శ్చోపచితాబలైః.

తత స్తం దదృశు ర్వీరా దీప్యమానం మహాకపిమ్ 17
రశ్మిమన్త మివోద్యన్తం స్వతేజోరశ్మిమాలినమ్.

తోరణస్థం మహోత్సాహం మహావేగం మహాబలమ్, 18
మహామతిం మహాసత్త్వం మహాకాయం మహాభుజమ్.

తం సమీక్ష్యైవ తే సర్వే దిక్షు సర్వా స్వవస్థితాః. 19
తై స్తైః ప్రహరణై ర్భీమై రభిపేతు స్సమన్తతః.

తస్య పఞ్చాయసా స్తీక్ష్ణాః శితాః పీతముఖాః శరాః, 20
శిర స్యుత్పలపత్త్రాభా దుర్ధరేణ నిపాతితాః.

స తైః పఞ్చభి రావిద్ధః శరైః శిరసి వానరః, 21
ఉత్పపాత నదన్ వ్యోమ్ని దిశో దశ వినాదయన్.

తతస్తు దుర్ధరో వీరః సరథః సజ్యకార్ముకః, 22
కిరన్ శరశతైః తీక్ష్ణై రభిపేదే మహాబలః.

స కపి ర్వారయామాస తం వ్యోమ్ని శరవర్షిణమ్, 23
వృష్టిమన్తం పయోదాన్తే పయోద మివ మారుతః.

15. మహాబలవంతులైనవారందఱు ప్రభువుమాట పుచ్చుకొని, పెద్ద వేగముతో, అగ్నిహోత్రసమానమైన తేజస్సుగలవారై వచ్చిపడిరి.

16. రథములతో, మదించిన ఏనుగులతో, గొప్పవేగముగల గుఱ్ఱములతో, పదునైన వివిధాయుధములతో, బలములన్నిటితో కూడియుండిరి.

17. తరువాత ఆ వీరులందఱు, ప్రకాశించుచున్న ఆ మహావానరుని, తన తేజోరూపమయిన కిరణములమాలికలతో ఉదయించుచున్న సూర్యునివలె చూచిరి.

18, 19. తోరణమందున్నవానిని గొప్పఉత్సాహవేగము, బలము, బుద్ధి, శక్తి, శరీరము, భుజములుగలవానిని హనుమంతుని చూచినంతనే సేనాధిపతు లందఱు అన్నిదిక్కులలోను ఉండి, భయంకరమైన ఆ యా ఆయుధములతో అంతటను వచ్చిపడిరి.

20. హనుమన్తుని శిరస్సుమీద దుర్ధరుడు ఉక్కుతో తయారై, పదునెక్కి, పచ్చని అలుగులుగలిగి, నల్లకలువలనుబోలిన అయిదుబాణములు పడవేసెను.

21. ఆ వానరుడు, తలమీద అయిదుబాణములు తగిలి, పదిదిక్కులు ప్రతిధ్వనించునట్లు ధ్వనిచేయుచు ఆకాశములోని కెగిరెను.

22. తరువాత వీరుడు, మహాబలుడు అయిన దుర్ధరుడు, రథము మీదనుండి ధనుస్సుఎక్కుపెట్టి, తీక్ష్ణమైన వందలకొలది బాణములు విసరుచు మీదికివచ్చెను.

23. బాణములు వర్షించుచున్న దుర్ధరుని, హనుమంతు డాకాశమందుండి, వర్షాకాలముచివర వాయువు వర్షించుచున్న మేఘమునువలె అడ్డుకొనెను.

అర్ద్యమాన స్తత స్తేన దుర్ధరే ణానిలాత్మజః, 24
చకార నినదం భూయో వ్యవర్ధత చ వేగవాన్.

స దూరం సహసోత్పత్య దుర్ధరస్య రథే హరిః, 25
నిపపాత మహావేగో విద్యుద్రాశి గిరావివ.

తతః సమథితాష్టాశ్వం రథం భగ్నాక్షకూబరమ్, 26
విహాయ న్యపత ద్భూమౌ దుర్ధర స్త్యక్తజీవితః.

తం విరూపాక్ష యూపాక్షౌ దృష్ట్వా నిపతితం భువి, 27
సంజాతరోషౌ దుర్ధర్షా వుత్పేతతు రరిన్దమౌ.

స తాభ్యాం సహసోత్పత్య విష్ఠితో విమలేఽమ్బరే 28
ముద్గరాభ్యాం మహాబాహు ర్వక్ష స్యభిహతః కపిః.

తయో ర్వేగవతో ర్వేగం వినిహత్య మహాబలః, 29
నిపపాత పున ర్భూమౌ సుపర్ణసమ విక్రమః.

స సాలవృక్ష మాసాద్య త ముత్పాట్య చ వానరః, 30
తా వుభౌ రాక్షసౌ వీరౌ జఘాన పవనాత్మజః.

తత స్తాం స్త్రీ న్హతాన్ జ్ఞాత్వా వానరేణ తరస్వినా, 31
అభిపేదే మహావేగః ప్రసహ్య ప్రఘసో హరిమ్.

భాసకర్ణశ్చ సంక్రుద్ధః శూల మాదాయ వీర్యవాన్, 32
ఏకతః కపిశార్దూలం యశస్విన మవస్థితమ్.

పట్టసేన శితాగ్రేణ ప్రఘసః ప్రత్యయోధయత్, 33
భాసకర్ణశ్చ శూలేన రాక్షసః కపిసత్తమమ్.

24. దుర్ధరుడు పీడించుచుండగా, వాయుసుతుడు, మరల పెద్దగా ధ్వనిచేసెను. వేగముతో తిరిగి వృద్ధిపొందెను.

25. అతడు వెంటనే దూరముగా మీదికెగిరి, పెద్దవేగముతో, మెఱుపులగుంపు పర్వతముమీదవలె, దుర్ధరుని రథముమీదపడెను.

26. అంతట గుఱ్ఱములెనిమిది పిండియై, ఇరుసు, కాడి విరిగిపోగా దుర్ధరుడు నేలమీదపడి జీవితమువదలెను.

27. విరూపాక్షయూపాక్షులు, దుర్ధరుడు నేలమీదపడుటచూచి రోషముతో శత్రువును మర్దించువారై మీదికేగిరి.

28. శీఘ్రముగా మీదికెగిరి, స్వచ్ఛమైన ఆకాశములో వారిరువురితో ఎదురొడ్డిన మహాబాహుని హనుమంతుని వారు ముద్గరలతో వక్షస్థలమున కొట్టిరి.

29. వేగముగల వారిద్దరివేగమును హనుమంతుడు అణచివేసి, గరుత్మంతుని కీడయిన పరాక్రమనుగలవాడై భూమిమీదకి దిగెను.

30. ఆవానరుడు ఏపచెట్టు చూచి, దానిని పెల్లగించి, ఆ రాక్షసవీరుల నిద్దరను దానితో కొట్టెను.

31. బలవంతుడైన వానరుడు, వారిని ముగ్గురను హతమార్చుట తెలిసి కొని, ప్రఘసుడు ఆ కోతిని మహావేగముతో, పట్టుదలతో ఎదుర్కొనెను.

32. పరాక్రమవంతుడైన భాసకర్ణుడును పెద్దగ కోపించినవాడై, శూలముతీసికొని, కీర్తిశాలియైయున్న కోతిని ఒకవైపున ఎదుర్కొనెను.

33. పదునైనకొనగల పట్టాకత్తితో ప్రఘసుడు యుద్ధముచేసెను. భాసకర్ణుడను రాక్షసుడు శూలముపట్టి వానరోత్తమునితో యుద్ధముచేసెను.

సతాభ్యాం విక్షతై ర్గాత్రై రసృగ్దిగ్ధతనూరుహః, 34
అభవ ద్వానరః క్రుద్ధో బాలసూర్యసమప్రభః.

సముత్పాట్య గిరేః శృంగం సమృగవ్యాలపాదపమ్, 35
జఘాన హనుమా న్వీరో రాక్షసౌ కపికుఞ్జరః.

తత స్తే ష్వవసన్నేషు సేనాపతిషు పఞ్చసు, 36
బలం తదవశేషంచ నాశయామాస వానరః.

అశ్వైరశ్వాన్ గజై ర్నాగాన్ యోధై ర్యోధాన్ రథై
రథాన్, 37
స కపి ర్నాశయామాస సహస్రాక్ష ఇవాసురాన్.

హతై ర్నాగై స్తురగై శ్చ భగ్నాక్షై శ్చ మహారథైః, 38
హతై శ్చ రాక్షసై ర్భూమీ రుద్ధమార్గా సమ న్తతః.

తతః కపి స్తాన్ ధ్వజినీపతీ న్రణే 39
నిహత్య వీరాన్ సబలాన్ సవాహనాన్,
తదేవ వీరః పరిగృహ్య తోరణం
కృతక్షణః కాల ఇవ ప్రజాక్షయే.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాణ్డే సేనాపతి
పఞ్చకవధో నామ షట్చత్వారింశః సర్గః

---

34. ఆ వానరుడు, రాక్షసులిరువురు అవయవములను గాయపఱచగా కాఱినరక్తముతో, పూయబడిన రోమములుగలవాడై, బాలసూర్యునిబోలిన కాంతిగలవాడై కోపించెను.

35. కపిసత్తముడు హనుమంతుడు మృగములతో, సర్పములతో, వృక్షములతోకూడిన పర్వతశిఖరమును పెల్లగించి రాక్షసులను కొట్టెను.

36. అంతట సేనాపతులయిదుగురు నశించిపోగా, హనుమంతుడు మిగిలిన బలమునుకూడ నశింపజేసెను.

37. గుఱ్ఱములతో గుఱ్ఱములను, ఏనుగులతో ఏనుగులను, యుద్ధభటులతో యుద్ధభటులను, దేవేంద్రుడు అసురులనువలె నశింపజేసెను.

38. చచ్చిపోయిన ఏనుగులతో, గుఱ్ఱములతో, ఇరుసులు ఊడిపోయిన పెద్దరథములతో, చచ్చిపోయిన రాక్షసులతో భూమి, అంతటను మార్గము అడ్డుపడిపోయెను.

39. తరువాత వీరుడైన వానరుడు యుద్ధములో బలములతో, వాహనములతో సహితముగ వీరులయిన సేనాపతులను కడతేర్చి, ప్రజల నశింపజేయుటకు ముచ్చటపడు కాలునివలె, ఆ తోరణమునే ఆశ్రయించియుండెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాణ్డే సేనాపతి
పఞ్చకవధోనామ షట్చత్వారింశః సర్గః

468

## సప్తచత్వారింశః సర్గః

# అక్షకుమారవధః

సేనాపతీ న్పఞ్చ సతు ప్రమాపితాన్ 1
హనూమతా వేగవతా సవాహనాన్,
నిశమ్య రాజా సమరోద్ధతోన్ముఖం
కుమార మక్షం ప్రసమైక్షతాగ్రతః.

స తస్య దృష్ట్యర్పణసంప్రచోదితః 2
ప్రతాపవాన్ కాఞ్చనచిత్రకార్ముకః,
సముత్పపాతాథ సదస్యుదీరితో
ద్విజాతిముఖ్యై ర్హవిషేవ పావకః.

తతో మహాన్ బాలదివాకరప్రభం 3
ప్రతప్తజాంబూనదజాలసంతతమ్,
రథం సమాసాయ యయౌ స వీర్యవాన్
మహాహరిం తం ప్రతి నైరృతర్షభః.

తతస్తపః సంగ్రహసంచయార్జితం 4
ప్రతప్తజాంబూనదజాలశోభితమ్,
పతాకినం రత్నవిభూషితధ్వజం
మనోజవాష్టాశ్వవరైః సుయోజితమ్.

సురాసురాధృష్య మసఙ్గచారిణం 5
రవిప్రభం వ్యోమచరం సమాహితమ్,
సతూణ మష్టాసినిబద్ధబంధురం
యథాక్రమావేశితచారుతోమరమ్.

## సప్తచత్వారింశః సర్గః

# అక్షకుమారవధః

**1.** వేగవంతుడైన హనుమంతుడు వాహనసహితముగ సేనాపతుల నయిదుగురను చంపివేసినట్లు విని, రాక్షసరాజు యుద్ధమున సుద్రిక్తుడై యెదురుచూచుచున్న అక్షకుమారు నెదురుగా చూచెను.

**2.** అక్షకుమారుడు రావణుని దృష్టిప్రసారముచే ప్రేరేపితుడై, ప్రతాపవంతుడై, బంగారపుచిత్రమైన ధనుస్సుపట్టి, సదస్సులో బ్రాహ్మణ శ్రేష్ఠులు మంత్రము లుచ్చరింపగా, ఆజ్యాదిహవిస్సుతో అగ్నిహోత్రమువలె మీదికి లేచెను.

**3.** తరువాత గొప్పవాడు, పరాక్రమవంతుడు ఆ రాక్షసశ్రేష్ఠుడు బాలసూర్యునిబోలిన కాంతిగలిగి, కరగిపోసినబంగారు జాలరులుకూర్చిన రథమునధిష్ఠించి, పెద్దవానరముమీదికి వెడలెను.

**4, 5, 6.** ఆ రథము తపస్సంగ్రహము ప్రోగుచేసంపాదించినది. బంగారు జాలరులతో ప్రకాశించునది. రత్నఖచితమయిన జండాలు కట్టియున్నది. మనోవేగముగల ఎనిమిది గుఱ్ఱములు పూన్చినది. దేవాసురులకు కదలింపరానిది. సూర్యకాన్తి గలది. ఆకాశమందు పోవునది. చక్కగా కూర్చినది. అమ్ముల పొది గలది. ఎనిమిది కత్తులకూర్పుచే అందమైనది. క్రమబద్ధముగా నుంచిన

విరాజమానం ప్రతిపూర్ణవస్తునా
సహేమదామ్నా శశిసూర్యవర్చసా,
దివాకరాభం రథమాస్థిత స్తతః
స నిర్జగా మామరతుల్యవిక్రమః.

స పూరయన్ ఖం చ మహీం చ సాచలాం 7
తురఙ్గమాతఙ్గ మహారథ స్వనైః,
బలైః సమేతైః సహితోరణస్థితం
సమర్థ మాసీన ముపాగమ త్కపిమ్.

స తం సమాసాద్య హరిం హరీక్షణో 8
యుగాన్తకాలాగ్ని మివ ప్రజాక్షయే,
అవస్థితం విస్మితజాతసంభ్రమః
సమైక్ష తాక్షో బహుమానచక్షుషా.

స తస్య వేగంచ కపే ర్మహాత్మనః 9
పరాక్రమం చారిషు రావణాత్మనః,
విచారయన్ స్వంచ బలం మహాబలో
యుగక్షయే సూర్యఇవాభివర్ధతే.

స జాతమన్యుః ప్రసమీక్ష్య విక్రమం 10
స్థిరం స్థితః సంయతి దుర్నివారణమ్,
సమాహితాత్మా హనుమన్త మాహవే
ప్రచోదయామాస శరై స్త్రిభి శ్శితైః.
తతః కపిం తం ప్రసమీక్ష్య గర్వితం 11
జితశ్రమం శత్రుపరాజయోర్జితమ్,
అవైక్ష తాక్షః సముదీర్ణ మానసః
సబాణపాణిః ప్రగృహీత కార్ముకః.

అందమైన చిల్లకోలలు గలది. ప్రతివిషయమున సంపూర్ణమయిన వస్తువులతో విరాజిల్లునది. చంద్రసూర్యుల కాంతిగల బంగారుమాలికతోగూడి సూర్యుని పోలియున్న ఆ రథము నెక్కి దేవతలతో తుల్యమైన పరాక్రమముగలవాడై బయలుదేరెను.

7. గుఱ్ఱముల, ఏనుగుల, పెద్దరథముల ధ్వనులతో ఆకాశమును పర్వత సహితమైన భూమినిపూరించుచు, వెంటవచ్చిన సైన్యములతోకూడ తోరణమందు సమర్థముగా కూర్చుండినవానరుని సమీపించెను.

8. సింహపుచూపుగల అక్షుడు ప్రజాక్షయముపట్ల ప్రళయకాలాగ్నివలె ఉండిన వానరమును, సమీపించి ఆశ్చర్యముచే కంగారెత్తి గౌరవసమేతమైన చూపుతో బాగుగ చూచెను.

9. మహాత్ముడైన వానరుని వేగమును, శత్రువిషయమున ఆతని పరాక్రమమును, తనబలమును, మహాబలుడైన రావణపుత్రుడు ఆలోచించుచుయుగాన్తకాలములో సూర్యుడువలె వృద్ధిపొందుచుండెను.

10. యుద్ధములో స్థిరమైన పరాక్రమమునుచూచి కోపమువచ్చిన అక్షుడు యుద్ధములో మరలింపరాని హనుమంతుని మీద సావధానచిత్తుడై మూడువందల బాణములు విసరెను.

11. గర్వించియున్నవానిని, అలసటను జయించినవానిని, శత్రుపరాజయముచే పెరిగియున్న వానిని, వానరుని పరికించి, అక్షుడు ఉదాత్తమైన మనస్సుగలవాడై, ధనుర్బాణములు చేతపట్టి చూచెను.

స హేమనిష్కాఙ్గదచారుకుణ్డలః 12
సమాససా దాశు పరాక్రమః కపిమ్,
తయో ర్బభూవా ప్రతిమః సమాగమః
సురా సురాణా మపి సంభ్రమప్రదః.

రరాస భూమి ర్న తతాప భానుమాన్ 13
వవౌ నవాయుః ప్రచచాల చాచలః,
కపేః కుమారస్యచ వీక్ష్య సంయుగం
ననాద చ ద్యౌ రుదధిశ్చ చుక్షుభే.

తతః స వీరః సుముఖాన్ పతత్రిణః 14
సువర్ణపుంఖాన్ సవిషానివోరగాన్,
సమాధి సంయోగ విమోక్షతత్త్వవి
చ్ఛరా నథ త్రీన్ కపిమూర్ధ్న్యపాతయత్.

స తైః శరై ర్మూర్ధ్ని సమం నిపాతితైః 15
క్షరన్నసృగ్దిగ్ధవివృత్తలోచనః,
నవోదితాదిత్యనిభః శరాంశుమాన్
వ్యరోచ తాదిత్య ఇవాంశుమాలికః.

తతః స పిఙ్గాధిపమన్త్రిసత్తమః 16
సమీక్ష్య తం రాజవరాత్మజం రణే,
ఉదగ్రచిత్రాయుధచిత్రకార్ముకం
జహర్ష చాపూర్యత చాహవోన్ముఖః.

స మన్దరాగ్రస్థ ఇవాంశుమాలికో 17
వివృద్ధకోపో బలవీర్యసంయుతః,
కుమార మక్షం సబలం సవాహనం
దదాహ నేత్రాగ్నిమరీచిభి స్తదా.

12. బంగారపు పతకము, భుజకీర్తులు, అందమైన కుండలములు కలిగి, తీవ్రపరాక్రమముగల అక్షకుమారుడు కోతిని డీకొనెను. సాటిలేని వారి యిరువుర సమాగమము దేవతలకు, రాక్షసులకు కూడ కంగారు కలిగించెను.

13. భూమిఅఱచెను. సూర్యుడు తపింపలేదు (ఎండకాయలేదు). వాయువు వీచలేదు. పర్వతము కదలిపోయెను. కోతియొక్క, అక్షకుమారుని యొక్క యుద్ధముచూచి ఆకాశము ధ్వనిచేసెను. సముద్రము పెల్లుబికెను.

14. అంతట, బాణములు కూర్చుట, వదలుట - వీనితత్త్వమెరిగిన వీరుడైన అక్షకుమారుడు, మంచి మొనలు, రెక్కలు బంగారు అలుగులుకలిగి, విషముగల పాములవలెనున్న మూడుబాణములు వానరుని శిరస్సుమీద పడవేసెను.

15. హనుమంతుడు తలమీద ఒక్కమాఱుగాపడిన ఆ బాణములచే, కారినరక్తపుపూతతో తిరిగిపోవుకన్నులుగలవాడై, బాణము లను కిరణ ములు గలిగి అప్పుడే ఉదయించిన సూర్యుని పోలినవాడై కిరణమాలలుగల సూర్యుడువలె ప్రకాశించెను.

16. వానరపతికి మంత్రిసత్తముడైన హనుమంతుడు రాజశ్రేష్ఠుని కొడుకు, యుద్ధములో ఉన్నతమైనచిత్తము ఆయుధములు చిత్రమైన విల్లుపూని యుండుట చూచి సంతసించెను. యుద్ధమున కభిముఖుడై వృద్ధి పొందెనుకూడ.

17. హనుమంతుడు మందరపర్వతము చివరనున్న సూర్యునివలె, పెరిగినకోపము, బలము, పరాక్రమముగలవాడై, అప్పుడు అక్షకుమారుని, సైన్యములతో, వాహనములతోసహ, కన్నులనిప్పుకొంతులతో తగుల బెట్టెను.

తత స్స బాణాసనచిత్రకార్ముకః 18
శర ప్రవర్షో యుధి రాక్షసామ్బుదః,
శరా న్ముమోచాశు హరీశ్వరాచలే
వలాహకో వృష్టి మివా చలో త్తమే.

తతః కపి స్తం రణచణ్డవిక్రమం 19
వివృద్ధ తేజో బలవీర్యసంయుతమ్,
కుమార మక్షం ప్రసమీక్ష్య సంయుగే
ననాద హర్షా ద్ఘనతుల్యనిస్వనః.

సబాలభావా ద్యుధివీర్యదర్పితః 20
ప్రవృద్ధమన్యుః క్షతజోపమేక్షణః,
సమాససా దాప్రతిమం కపిం రణే
గజో మహాకూప మివావృతం తృణైః.

స తేన బాణైః ప్రసభం నిపాతితై 21
శ్చకార నాదం ఘననాదనిస్స్వనః,
సముత్పపాతాశు నభః స మారుతిః
భుజోరు విక్షేపణ ఘోరదర్శనః.

సముత్పత న్తం సమభిద్రవద్బలీ 22
స రాక్షసానాం ప్రవరః ప్రతాపవాన్,
రథీరథిశ్రేష్ఠతమః కిర ఞ్ఛరైః
పయోధరః శైలమివాశ్మవృష్టిభిః.

స తా ఞ్ఛరాం స్తస్య విమోక్షయ న్కపి 23
శ్చచార వీరః పథి వాయుసేవితే,
శరా న్తరే మారుతవ ద్వినిష్పతన్
మనోజవః సంయతి చణ్డవిక్రమః.

18. అంతట రాక్షసుడను మేఘుడు ధనస్సను ఇంద్రధనుస్సు, బాణ వర్షమను వర్షముకలవాడై యుద్ధములో వానరపతియను పర్వతముమీద, మేఘము పర్వతముమీదవర్షించునట్లు బాణములు వెంటనే కురిపించెను.

19. అంతట వానరుడు, యుద్ధములో తీవ్రపరాక్రమముగలిగి, వృద్ధి పొందిన తేజస్సు, బలము, పరాక్రమమునుగల అక్షకుమారునిచూచి, సంతోషముతో మేఘముఉరిమినట్లు గర్జించెను.

20. చిన్నతనముమూలముగ, యుద్ధములో పరాక్రమగర్వము కలవాడై, కోపము హెచ్చి, రక్తమునుబోలినకన్నులతో రాక్షసుడు యుద్ధములో సాటిలేని వానరునిమీద గడ్డిపరకలుకప్పిన పెద్దనూతిమీద ఏనుగు పడినట్లు పడెను.

21. అక్షకుమారుడు బలాత్కారముగ విసిరిన బాణములు పడుటచే, మేఘము ఉరిమినట్లు కపి ధ్వనిచేసెను. వెంటనే మారుతి భుజములు చాచి భయంకరముగ కనబడుచు ఆకాశమున కెగిరెను.

22. బలము, ప్రతాపము గలిగి రథికులలో ఉత్తమ రథికుడైన ఆ రాక్షసోత్తముడు, మీదికెగురుచున్న వానరుని మేఘము రాళ్లవర్షములతో పర్వతమునువలె, బాణములు చిమ్ముచు వెంటాడెను.

23. వీరుడైన వానరుడాతడు వేసిన బాణములు తగులకుండ, బాణములనడుమనుండి గాలివలె బయటికి వచ్చుచు, యుద్ధములో తీవ్ర పరాక్రమము చూపించుచు, వాయుమార్గములో సంచరించెను.

తమాత్తబాణాసన మాహవోన్ముఖం 24
ఖ మాస్తృణన్తం వివిధైః శరోత్తమైః,
అవైక్షతాక్షం బహుమానచక్షుషా
జగామ చింతాం చ స మారుతాత్మజః.

తత శ్శరై ర్భిన్నభుజాంతరః కపిః 25
కుమారవీర్యేణ మహాత్మనా నదన్,
మహాభుజః కర్మవిశేషతత్త్వవి
ద్విచిన్తయామాస రణే పరాక్రమమ్.

అబాలవ ద్బాలదివాకరప్రభః 26
కరో త్యయం కర్మ మహా న్మహాబలః,
నచాస్యసర్వాహవకర్మశోభినః
ప్రమాపణే మే మతి రత్ర జాయతే.

అయం మహాత్మా చ మహాంశ్చవీర్యతః 27
సమాహిత శ్చాతిసహశ్చ సంయుగే,
అసంశయం కర్మగుణోదయాదయం
స నాగయక్షై ర్మునిభిశ్చ పూజితః.

పరాక్రమోత్సాహ వివృద్ధమానసః 28
సమీక్షతే మాం ప్రముఖాగతః స్థితః,
పరాక్రమో హ్యస్య మనాంసి కమ్పయే
త్సురాసురాణా మపి శీఘ్రగామినః.

నఖల్వయం నాభిభవే దుపేక్షితః 29
పరాక్రమో హ్యస్య రణే వివర్ధతే,
ప్రమాపణం త్వేవ మమాస్యరోచతే
న వర్ధమానోఽగ్ని రుపేక్షితుం క్షమః.

24. ధనుస్సు తీసికొని, యుద్ధమునకు సంసిద్ధుడై, వివిధములయిన ఉత్తమబాణములచే ఆకాశమును కప్పివేయుచున్న అక్షుని, వాయుసుతుడు, గౌరవదృష్టితో చూచెను. చింతలో పడెనుకూడ.

25. మహాత్ముడు కుమారస్వామినిపోలిన పరాక్రమముగల అక్షకుమారుడు బాణములతో భుజములనడుమను కొట్టగా మహాభుజుడగు వానరుడు అఱచుచు, కార్యవిశేషముల రహస్యమునెఱిగినవాడు కావున యుద్ధములో పరాక్రమమునుగూర్చి ఆలోచించెను.

26. లేతసూర్యునికాంతిగల యితడు మహాబలవంతుడై, బాలునివలె గాక పెద్దపనిచేయుచున్నాడు. అన్నియుద్ధముల పనులలోను ఒప్పుచున్న యీతని చంపుటకు నా బుద్ధిప్రసరించుటలేదు.

27. ఈతడు మహాత్ముడు, పరాక్రమముచే గొప్పవాడు. ఏకాగ్రత కలవాడు. యుద్ధములో విశేషముగ సహించువాడు. పనిలో గుణాభివృద్ధి వలన నాగులచే, యక్షులచే, మునులచేతను పూజింపబడువాడు.

28. ఈతడు పరాక్రమమువలని ఉత్సాహముచేపెరిగిన మనస్సు కలవాడై, నాకు బాగుగ ఎదురుగానుండి, నన్నుచూచుచున్నాడు. వేగముగాపోవు ఈతని పరాక్రమము దేవాసురులకును మనస్సును కదలించును.

29. ఈతని ఉపేక్షించిన నన్నుతప్పక మీఱిపోవును. యుద్ధములో వీని పరాక్రమము పెరుగుచున్నది. వీనినికడతేర్చుటయే నాకిష్టమగుచున్నది. వృద్ధిపొందుచున్న అగ్ని నుపేక్షించుట వీలుకాదు.

ఇతి ప్రవేగంతు పరస్య తర్కయన్ 30
స్వకర్మయోగం చ విధాయ వీర్యవాన్,
చకార వేగంతు మహాబల స్తదా
మతించ చక్రే ఽస్య వధే మహాకపిః.

స తస్య తా నష్టహయా న్మహాజవాన్ 31
సమాహితాన్ భారసహాన్ వివర్తనే,
జఘాన వీరః పథి వాయుసేవితే
తలప్రహారైః పవనాత్మజః కపిః.

తత స్తలే నాభిహతో మహారథః 32
స తస్య పిఙ్గాధిపమన్త్రినిర్జితః,
ప్రభగ్ననీడః పరిభుగ్నకూబరః
పపాత భూమౌ హతవాజి రంబరాత్.

స తం పరిత్యజ్య మహారథో రథం 33
స కార్ముకః ఖడ్గధరః సముత్పతన్,
తతో ఽభియోగా దృషి రుగ్రవీర్యవాన్
విహాయ దేహం మరుతా మివాలయమ్.

తతః కపి స్తం విచర న్త మమ్బరే 34
పతత్రిరాజానిలసిద్ధ సేవితే,
సమేత్య తం మారుతతుల్య విక్రమః
క్రమేణ జగ్రాహ సపాదయో ర్దృఢమ్.

స తం సమావిధ్యసహస్రశః కపి 35
ర్మహోరగం గృహ్యఇవాణ్డజేశ్వరః,
ముమోచ వేగా త్పితృతుల్యవిక్రమో
మహీతలే సంయతి వానరోత్తమః.

30. ఈ విధముగ శత్రువేగము నూహించుచు, తానుచేయవలసిన పనిని నిర్ణయించుకొని వీర్యవంతుడై మహాబలవంతుడైన వానరుడు వేగము తెచ్చుకొని వీనిని చంపుటకు నిశ్చయించుకొనెను.

31. గొప్పవేగముగలవి, శిక్షపొందినవి, గతితడబడినను భారము మోయునవి, అగు అక్షకుమారుని గుఱ్ఱములనెనిమిదింటిని, వాయుసుతుడైన కోతి ఆకాశ మార్గములో అరచేతి, అరకాలిదెబ్బలతో కొట్టెను.

32. అంతట పెద్దరథము హస్తపాదతలములచే కొట్టబడి, సుగ్రీవుని మంత్రియగు ఆంజనేయునిచే జయింపబడి, గూడు ఊడిపోయి, నొగలు విరిగిపోయి, గుఱ్ఱములు చనిపోయి, నేలపైబడెను.

33. మహారథుడయిన అక్షకుమారుడు. ఆ రథము వదలిపెట్టి, ధనుస్సు, ఖడ్గము చేతబట్టి ఉగ్రమైన వీర్యముగల ఋషియోగాభిముఖ్యము వలన దేహమునువదలి స్వర్గలోకమునకు ఎగిరినట్లు ఆకాశమున కెగిరెను.

34. తరువాత, గరుడపక్షులు, వాయువు, సిద్ధులు సంచరించు ఆకాశములో తిరుగుచున్న వానిని (అక్షుని) వాయుసమానమైన పరాక్రమముగల వానరుడు కలసికొని, క్రమముగా పాదములు గట్టిగాపట్టెను.

35. యుద్ధములో తండ్రితో సమానమైన పరాక్రమముగల వానరోత్తముడు, పెద్దసర్పమును పక్షిరాజు (గరుత్మంతుడు) వలెపట్టి, వేయి విధములుగా పొడిచి వేగముగా నేలమీదికి వదలెను.

స భగ్నబాహూరు కటీశిరోధరః 36
క్షరన్నసృఙ్నిర్మథితాస్థిలోచనః,
ప్రభిన్నసంధిః ప్రవికీర్ణబంధనో
హతః క్షితౌ వాయుసుతేన రాక్షసః.

మహాకపి ర్భూమితలే నిపీడ్య తం
చకార రక్షోధిపతే ర్మహద్భయం. 37

మహర్షిభి శ్చక్రచరై ర్మహావ్రతైః
సమేత్య భూతై శ్చ స యక్షపన్నగైః,
సురై శ్చ సేన్ద్రై ర్భృశజాతవిస్మయై
ర్హతే కుమారే స కపి ర్నిరీక్షితః.

నిహత్య తం వజ్రసుతోపమం రణే 38
కుమార మక్షం క్షతజోపమేక్షణమ్,
తదేవ వీరోభిజగామ తోరణం,
కృతక్షణః కాలఇవ ప్రజాక్షయే.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే అక్షకుమారవధోనామ!
సప్తచత్వారింశః సర్గః

36. వాయుసుతుడు హతమార్చగా ఆ రాక్షసుడు నేలమీద బాహువులు, తొడలు, మొల, కంఠము విరిగి రక్తముకార్చుచు, యెముకలు, కన్నులు పిండియై, సంధులువిడిపోయి, ముడులు చెదరి యుండెను.

37. మహావానరుడు నేలమీద వానినిపిండిచేసి, రాక్షస రాజునకు పెద్ద భయము కలిగించెను.

37. గొప్పవ్రతములుగలిగి జ్యోతిశ్చక్రములో సంచరించు మహర్షులు యక్షులతో, భూతములతో, నాగులతో కూడి, ఇంద్ర సహితముగ దేవతలు అక్ష కుమారుని చంపిన హనుమంతుని మిక్కిలి ఆశ్చర్యపడుచు చూచిరి.

38. రక్తమును బోలిన కన్నులు గలిగి, ఇంద్రపుత్రునకు సాటియైన అక్షకుమారుని యుద్ధములో చంపి, వీరుడగు హనుమంతుడు, ప్రజాక్షయ మందు వినోదపడు కాలునివలె ఆ తోరణమునే (బహిర్ద్వారమునే) మరలఁ చేరెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే అక్షకుమారవధో నామ
సప్తచత్వారింశః సర్గః

# అష్టచత్వారింశః సర్గః

## ఇన్ద్రజిదభియోగః.

తతస్తు రక్షోఽధిపతి ర్మహాత్మా 1
హనూమ తాక్షే నిహతే కుమారే,
మనః సమాధాయ త దేన్ద్రకల్పం
సమాదిదే శేన్ద్రజితం సరోషాత్.

త్వ మస్త్రవి చ్ఛస్త్రవిదాం వరిష్ఠః 2
సురాసురాణా మపి శోకదాతా,
సురేషు సేన్ద్రేషు చ దృష్టకర్మా
పితామహారాధనసంచితాస్త్రః.

తవాస్త్రబల మాసాద్య నాసురా నమరుద్గణాః, 3
న శేకుః సమరే స్థాతుం సురేశ్వరసమాశ్రితాః.

నకశ్చి త్త్రిషు లోకేషు సంయుగే న గతశ్రమః.

భుజవీర్యాభిగుప్త శ్చ తపసా చాభిరక్షితః, 4
దేశకాలవిభాగజ్ఞ స్త్వమేవ మతిసత్తమ.

న తేఽస్త్యశక్యం సమరేషు కర్మణా 5
న తేఽస్త్యకార్యం మతిపూర్వమన్త్రణే,
న సోఽస్తి కశ్చి త్త్రిషు సంగ్రహేషు వై
న వేదయ స్తేఽస్త్రబలం బలంచ తే.

## అష్టచత్వారింశః సర్గః

## ఇన్ద్రజిదభియోగః.

1. మహాత్ముడైన రాక్షసరాజు హనుమంతుడు అక్షకుమారుని హత మార్చిన తరువాత, మనస్సును పదిలపఱచుకొని, రోషముతో ఇంద్రునకు సాటియైన ఇంద్రజిత్తును ఆజ్ఞాపించెను.

2. నీవు అస్త్రములు తెలిసినవాడవు. శస్త్రముల నెఱిగిన వారిలో శ్రేష్ఠుడవు. దేవతలకు, రాక్షసులకుకూడ దుఃఖము కలిగించెడివాడవు. ఇంద్ర సహితమైనదేవతలయెడ నీపనితనము చూపించినవాడవు. బ్రహ్మదేవు నారాధించి, అస్త్రము సంపాదించిన వాడవు.

3. యుద్ధములో నీ అస్త్రబలము నెదిరించి, రాక్షసులుగాని, దేవతలు గాని, దేవేంద్రుని ఆశ్రయించినవారుగాని నిలువజాలక పోయిరి.

మూడులోకములలో ఒకడును నీ యుద్ధములో అలసటపడనివాడు లేడు.

4. భుజపరాక్రమముచే రక్షితుడవు. తపస్సుచే రక్షితుడవు. దేశకాలముల విభాగము నెఱిగిన బుద్ధిమంతుడవు నీవే.

5. యుద్ధములలో నీవు చేయలేనిపనిలేదు. బుద్ధి (నిశ్చయ)పూర్వకముగ నీవాలోచించిన, నీవు చేయలేనిదిలేదు. మూడులోకములందు నీ అస్త్రబల మును, దేహబలమును ఎఱుగనివాడు లేడు.

మమానురూపం తపసో బలంచ తే 6
పరాక్రమ శ్చాస్త్రబలం చ సంయుగే,
న త్వాం సమాసాద్య రణావమర్దే
మనః శ్రమం గచ్ఛతి నిశ్చితార్థమ్.

నిహతాః కింకరాః సర్వే జంబుమాలీచ రాక్షసః, 7
అమాత్యపుత్రా వీరాశ్చ పఞ్చసేనాగ్రయాయినః.

బలాని సుసమృద్ధాని సాశ్వనాగరథానిచ, 8
సహోదర స్తే దయితః కుమారోఽక్షశ్చ సూదితః.

నహి తేష్వేవ మే సారః య స్త్వ య్యరినిషూదన.

ఇదంహి దృష్ట్వా మతిమ న్మహద్బలం 9
కపేః ప్రభావం చ పరాక్రమం చ
త్వ మాత్మన శ్చాపి సమీక్ష్య సారం
కురుష్వ వేగం స్వబలానురూపమ్.

బలావమర్ద స్త్వయి సన్నికృష్టే 10
యథాగతే శామ్యతి శాన్తశత్రౌ,
తథా సమీక్ష్యాత్మబలం పరం చ
సమారభ స్వాస్త్రవిదాం వరిష్ఠ.

న వీర సేనాగణశో చ్యవన్తి 11
న వజ్ర మాదాయ విశాలసారమ్,
న మారుత స్యాస్య గతిప్రమాణం
నచాగ్నికల్పః కరణేన హన్తుమ్.

6. నీ తపోబలము, పరాక్రమము, యుద్ధములో అస్త్రబలమును నాకుసరిపడినవి (నాతో సమానమయినవి). యుద్ధసమర్థములో నీవుండిన నిశ్చితమైన ప్రయోజనము (లభించు) విషయమున నామనస్సు క్లేశపడదు.

7. కింకరులందఱును, రాక్షసుడగు జంబుమాలియు, వీరులును, సేనలకు ముందునడుచువారును అయిన మంత్రిపుత్రు లయిదుగురు చనిపోయినారు.

8. గుఱ్ఱములతో, ఏనుగులతో రథములతో కూడి సంపూర్ణములైన సైన్యములు కడతేరినవి. నీ ప్రియమైన సోదరుడు అక్షకుమారుడును చంపబడినాడు.

శత్రుఘాతుకా! నీలో ఉన్న నా బలము వారిలో లేదు.

9. బుద్ధిమంతుడా! ఈ పెద్దసైన్యమును చూచి, వానరప్రభావమును, ప్రతాపమును బాగుగచూచి, నీ శక్తిచూచుకొని, నీబలమునకు తగిన వేగము చేయుము.

10. అస్త్రవేత్తలలో ఉత్తముడా! నీవు సమీపమునకు వెళ్లినంతనే, శత్రువులను నశింపజేసిన వానరుని బలోద్రేకము తగ్గిపోవునట్లు నీ బలము, శత్రుబలము బాగుగచూచి ప్రారంభింపుము.

11. వీర! ఈతడు గుంపులుగావిరిగిపోవు సైన్యము కాదు. విస్తారమైన సారముగల వజ్రము తీసికొని వచ్చినవాడు కాడు. వాయుసుతుడైన వీని గమనమునకు పరిమితిలేదు. సాధనములతో చంపుటకు అగ్నినిపోలిన వాడు కాడు.

తమేవ మర్థం ప్రసమీక్ష్య సమ్యక్ 12
స్వకర్మ సామ్యాద్ధి సమాహితాత్మా,
స్మరంశ్చ దివ్యం ధనుషోఽస్త్రవీర్యం
వ్రజాక్షతం కర్మ సమారభస్వ.

నఖల్వియం మతిః శ్రేష్ఠా యత్త్వాం సంప్రేషయామ్యహమ్, 13
ఇయంచ రాజధర్మాణాం క్షత్రస్యచ మతిర్మతా.

నానాశస్త్రైశ్చ సంగ్రామే వైశారద్య మరిందమ, 14
అవశ్య మేవ బోద్ధవ్యం కామ్యశ్చ విజయో రణే.

తతః పితు స్తద్వచనం నిశమ్య 15
ప్రదక్షిణం దక్షసుతప్రభావః,
చకార భర్తార మహీనసత్త్వో
రణాయ వీరః ప్రతిపన్నబుద్ధిః.

తత స్తైః స్వగణై రిష్టై రింద్రజి త్ప్రతిపూజితః, 16
యుద్ధోద్ధతః కృతోత్సాహః సంగ్రామం ప్రత్యపద్యత.

శ్రీమాన్ పద్మపలాశాక్షో రాక్షసాధిపతేః సుతః, 17
నిర్జగామ మహాతేజాః సముద్ర ఇవ పర్వసు.

స పక్షిరాజానిలతుల్యవేగై 18
ర్వ్యాలై శ్చతుర్భిః సితతీక్ష్ణదంష్ట్రైః,
రథం సమాయుక్త మసఙ్గవేగం
సమారురో హేన్ద్రజి దింద్రకల్పః.

12. ఈ కార్యమును ఈ విధముగ బాగుగ పరికించి, నీవు చేయు పనికి సరిపడునట్లు ఏకాగ్రచిత్తుడవై నీ ధనుస్సునకుండెడి దివ్యమైన అస్త్రవీర్యమును స్మరించుకొనుచు వెళ్లుము. తిరుగులేనిపని ప్రారంభింపుము.

13. నిన్ను నేను పంపించుట మంచిఊహ కాదు. ఇట్టిఊహ రాజధర్మములలో క్షత్రియున కిష్టమైనది.

14. శత్రునాశకా! యుద్ధములో వివిధాయుధములతోను, నేర్పరితనము తప్పక తెలిసికొనవలసినదే. యుద్ధములో జయముకోరదగినదికూడ.

15. అంతట తండ్రి పలికిన ఆ మాటవిని, దక్షపుత్రుని ప్రభావము గలిగి తరగనిబలముగల ఆ వీరుడు, యుద్ధమునకు బుద్ధిలో నిశ్చయించుకొని ప్రభువునకు ప్రదక్షిణముచేసెను.

16. తరువాత ఇంద్రజిత్తు, ఇష్టులైన తనవారిచే గౌరవింపబడి, యుద్ధమున కుద్రిక్తుడై, ఉత్సాహము చూపించి యుద్ధమునకు దిగెను.

17. శ్రీమంతుడు, పద్మదళనేత్రుడు, రాక్షసరాజుకొడుకు మహాతేజస్వియై పర్వములలో పొంగిన సముద్రమువలె బయలుదేరెను.

18. ఇంద్రునిపోలిన ఇంద్రజిత్తు, గరుడునితో, వాయువుతో సమాన వేగముగలిగి, తెల్లని పదునైన కోరలుగల నాలుగు నాగులనుకట్టి, సాటిలేని వేగముగల రథము నెక్కెను.

స రథీ ధన్వినాం శ్రేష్ఠః శస్త్రజ్ఞోఽస్త్రవిదాం వరః, 19
రథే నాభియయా క్షిప్రం హనుమాన్ యత్ర సోఽభవత్.

స తస్య రథనిర్ఘోషం జాస్వనం కార్ముకస్య చ, 20
నిశమ్య హరివీరోఽసౌ సంప్రహృష్టతరోఽభవత్.

సుమహచ్చాప మాదాయ శితశల్యాంశ్చ సాయకాన్, 21
హనుమన్త మభిప్రేత్య జగామ రణపణ్డితః.

తస్మిం స్తతః సంయతి జాతహారే 22
రణాయ నిర్గచ్ఛతి బాణపాణౌ,
దిశశ్చ సర్వాః కలుషా బభూవు
ర్మృగాశ్చ రౌద్రా బహుధా వినేదుః.

సమాగతా స్తత్ర తు నాగయక్షా 23
మహర్షయ శ్చక్రచరాశ్చ సిద్ధాః,
నభః సమావృత్యచ పక్షిసఙ్ఘా
వినేదు రుచ్చైః పరమప్రహృష్టాః.

ఆయాన్తం సరథం దృష్ట్వా తూర్ణ మింద్రజితం కపిః, 24
విననాద మహానాదం వ్యవర్ధతచ వేగవాన్.

ఇంద్రజి త్తు రథం దివ్యమాస్థిత శ్చిత్రకార్ముకః, 25
ధను ర్విస్ఫారయామాస తటిదూర్జిత నిఃస్వనమ్.

తత స్సమేతా వతితీక్ష్ణవేగా 26
మహాబలా తౌ రణనిర్విశంకా,
కపిశ్చ రక్షోధిపతే శ్చ పుత్రః
సురాసురేంద్రా వివ బద్ధవైరా.

19. రథికుడు, ధనుర్ధారులలో ఉత్తముడు, ఆయుధములెఱిగినవాడు, అస్త్రవేత్తలలో ఉత్తముడు అగు ఇంద్రజిత్తు, రథముతో హనుమంతుడున్న చోటికి శీఘ్రముగా డీకొనుటకు వెళ్ళెను.

20. వానరవీరు డాతని రథముచప్పుడు, ధనుష్టంకారధ్వని విని చాల సంతోషించెను.

21. రణపండితుడైన ఇంద్రజిత్తు పెద్దవిల్లు, వాడిఅలుగులుగల బాణములు తీసికొని హనుమంతుని కెదురుగా వచ్చెను.

22. ఇంద్రజిత్తు యుద్ధమునకు సంతసించుచు, బాణములు చేతబట్టి, రణమునకు వచ్చుచుండగా, దిక్కులన్నియు కలుషములయినవి. భయంకరమైన మృగములు బహువిధములుగ అఱచినవి.

23. అక్కడకు వచ్చిన నాగులు, యక్షులు, జ్యోతిశ్చక్రమందు సంచరించు సిద్ధులు, పక్షిసంఘములు ఆకాశమును ఆవరించి, చాల సంతోషించి గట్టిగా అఱచినవి.

24. రథముతో వేగముగా వచ్చుచున్న ఇంద్రజిత్తును వానరుడు చూచి, పెద్దచప్పుడగునట్టులు అఱచెను. వేగముతో పెరిగెనుకూడ.

25. ఇంద్రజిత్తు దివ్యమైనరథము నెక్కి, చిత్రమైన ధనుస్సుతో మెఱుపులతో కూడిన ఉఱుములవంటి ధనుష్టంకారము చేసెను.

26. తీక్ష్ణమైన వేగముకలవారు, గొప్పబలవంతులు, యుద్ధమునకు సందేహింపనివారు, వానరరావణ పుత్రులు, సురాసురుల (దేవతల, రాక్షసుల) ప్రభువులవలె బద్ధవైరులై కలసికొనిరి.

స తస్య వీరస్య మహారథస్య 27
ధనుష్మతః సంయతి సమ్మతస్య,
శరప్రవేగం వ్యహన త్ప్రవృద్ధ
శ్చచార మార్గే పితు రప్రమేయః.

తతః శరా నాయతతీక్ష్ణశల్యాన్ 28
సుపత్త్రిణః కాఞ్చనచిత్రపుంఖాన్,
ముమోచ వీరః పరవీరహన్తా
సుసంనతాన్ వజ్రనిపాతవేగాన్.

స తస్యతు స్యన్దననిఃస్వనంచ 29
మృదఙ్గభేరీపటహస్వనంచ,
వికృష్యమాణస్యచ కార్ముకస్య
నిశమ్యఘోషం పున రుత్పపాత.

శరాణా మంతరే ష్వాశు వ్యవ ర్తత మహాకపిః, 30
హరి స్తస్యాభిలక్ష్యస్య మోహయ ల్లక్ష్యసంగ్రహమ్.

శరాణా మగ్రత స్తస్య పునః సమభివ ర్తత, 31
ప్రసార్య హస్తౌ హనుమా నుత్పపా తానిలాత్మజః.

తా వుభౌ వేగసంపన్నౌ రణకర్మవిశారదౌ, 32
సర్వభూతమనోగ్రాహి చక్రతు ర్యుద్ధ ముత్తమమ్.

హనూమతో వేద న రాక్షసోఽ న్తరం 33
న మారుతి స్తస్య మహాత్మనో న్తరమ్,
పరస్పరం నిర్విషహౌ బభూవతుః
సమేత్య తౌ దేవసమాన విక్రమౌ.

27. వీరుడు, మహారథుడు, ధనుర్ధారి, యుద్ధమున మిక్కుటవగలవాడు అగు ఇంద్రజిత్తు బాణవేగమును ఇంతింతవాడనరాని హనుమంతుడు వాయు మార్గమున తిరుగుచు పెరిగి కొట్టివేసెను. (బాణవేగమునకు లొంగలేదు).

28. అంతట శత్రువీరులనుచంపు ఇంద్రజిత్తు, పొడవైన మొనలుగలిగి, మంచి రెక్కలుండి, బంగారుఅలుగులతో కూడి, వంగి, పిడుగుపాటు వేగము గల బాణములు వదలెను.

29. హనుమంతుడు, వాని రథముచప్పుడు, మద్దెలల, భేరీల, పటహముల చప్పుడు, లాగుచున్న విల్లుచప్పుడు విని, మరల మీదికెగిరెను.

30. పెద్దకోతి, వానిబాణములమధ్యగా, గుఱిచూచుచున్న వాని గుఱిని భ్రమింపజేయుచు తొందరగా తిరిగెను.

31. తిరిగి, ఇంద్రజిత్తు వేయుబాణములకు ఎదురుగా నిలచెను. వాయుసుతుడైన హనుమంతుడు చేతులుచాచి మరల మీదికెగిరెను.

32. వేగముకలవారు, యుద్ధముచేయుటలో నేర్పరులు, వారిద్దరు సమస్తప్రాణుల మనస్సును ఆకర్షించుచు మంచియుద్ధముచేసిరి.

33. రాక్షసునకు హనుమంతునిలోతు తెలియుటలేదు. హనుమంతునకు రాక్షసునిలోతు తెలియలేదు. దేవతలబోలిన పరాక్రమముగలవా రిరువురు ఒకరి నొకరు సహింపలేనివారైరి.

తతస్తు లక్ష్యే సవిహన్యమానే 34
శరేష్వమోఘేషు చ సంపతత్సు,
జగామ చింతాం మహతీం మహాత్మా
సమాధిసంయోగసమాహితాత్మా.

తతో మతిం రాక్షసరాజసూను 35
శ్చకార తస్మిన్ హరివీరముఖ్యే,
అవధ్యతాం తస్య కపేః సమీక్ష్య
కథం నిగచ్ఛే దితి నిగ్రహార్థమ్.

తతః పైతామహం వీరః సోఽస్త్రం మస్త్రవిదాంవరః, 36
సందధే సుమహాతేజా స్తం హరిప్రవరం ప్రతి.

అవధ్యోఽయ మితి జ్ఞాత్వా త మస్త్రేణాస్త్ర తత్త్వవిత్, 37
నిజగ్రాహ మహాబాహు ర్మారుతాత్మజ మింద్రజిత్.

తేన బద్ధ స్తతోఽస్త్రేణ రాక్షసేన స వానరః 38
అభవ న్నిర్విచేష్టశ్చ పపాత చ మహీతలే.

తతోఽవబుద్ధ్వా స తదస్త్రబంధం 39
ప్రభోః ప్రభావా ద్విగతాత్మవేగః,
పితామహానుగ్రహ మాత్మనశ్చ
విచిన్తయామాస హరిప్రవీరః.

తతః స్వాయంభువై ర్మంత్రై ర్బ్రహ్మాస్త్ర మభిమన్త్రితమ్, 40
హనుమాం శ్చిన్తయామాస వరదానం పితామహాత్.

34. అమోఘమైన బాణములు పడుచున్నను లక్ష్యము చెదరిపోవు చుండుట చూచి, మహాత్ముడైన ఇంద్రజిత్తు ఏకాగ్రచిత్తముతో పెద్ద చింతలో పడెను.

35. అంతట రాక్షసరాజసుతుడు, ఆ వానర వీరప్రధానుడు చంపబడ కుండుటచూచి, వీడెట్లుకడతేరునని అతనినిగ్రహమునకై ఆలోచించెను.

36. తరువాత, అస్త్రవేత్తలలో ఉత్తముడైన ఆ వీరుడు మహాతేజ శ్శాలియై వానరోత్తముని మీద వేయుటకు బ్రహ్మాస్త్రమును కూర్చెను.

37. మహాబాహువైన ఇంద్రజిత్తు హనుమంతుడు చంపుటకు వీలుపడనివాడని తెలిసికొని, అస్త్రములతత్త్వము నెఱిగినవాడై, వాయు సుతుని బ్రహ్మాస్త్రముతో బంధించెను.

38. రాక్షసుడు బ్రహ్మాస్త్రముచే బంధించినపుడు, వానరుడు చేష్టలు దక్కినవాడై నేలమీద పడిపోయెనుకూడ.

39. అంతట వానరోత్తముడైన హనుమంతుడు, బ్రహ్మాస్త్రముచే తాను కట్టబడినట్లు తెలిసికొని, ప్రభుప్రభావమున మనోవేగముపోయినవాడై తనకు బ్రహ్మదేవుని అనుగ్రహము కలదని యనుకొనెను.

40. తరువాత బ్రహ్మదేవతగాగల మంత్రములచే అభిమంత్రితమైన బ్రహ్మాస్త్రమునుగూర్చి, హనుమంతుడు తనకు పితామహునివలన వరము లభించియుండుటను తలచెను.

న మే ఽస్య బంధస్యచ శక్తి రస్తి 41
విమోక్షణే లోకగురోః ప్రభావాత్,
ఇత్యేవ మత్వా విహితో ఽస్త్రబన్ధో
మయాత్మయోనే రనువర్తితవ్యః.

స వీర్య మస్త్రస్య కపి ర్విచార్య 42
పితామహానుగ్రహ మాత్మనశ్చ,
విమోక్షశక్తిం పరిచిన్తయిత్వా
పితామహాజ్ఞా మనువర్తతేస్మ.

అస్త్రేణాపి హి బద్ధస్య భయం మమ నజాయతే, 43
పితామహామహేంద్రాభ్యాం రక్షితస్యానిలేన చ.

గ్రహణేవాపి రక్షోభి ర్మహా న్మే గుణదర్శనః, 44
రాక్షసేన్ద్రేణ సంవాద స్తస్మా ద్గృహ్ణంతు మాం పరే.

స నిశ్చితార్థః పరవీరహన్తా 45
సమీక్ష్యకారీ వినివృత్తచేష్టః,
పరైః ప్రసహ్యాభిగతై ర్నిగృహ్య
ననాద తై స్తైః పరిభర్త్స్యమానః.

తత స్తం రాక్షసా దృష్ట్వా నిర్విచేష్ట మరిన్దమమ్, 46
బబన్ధు శ్శణవల్కైశ్చ ద్రుమచీరై శ్చ సంహతైః.

స రోచయామాస పరై శ్చ బన్ధనం 47
ప్రసహ్య వీరై రభినిగ్రహంచ,
కౌతూహలా న్మాం యది రాక్షసేన్ద్రో
ద్రష్టుం వ్యవస్యేదితి నిశ్చితార్థః.

41. లోకగురువు ప్రభావము వలన, ఈ అస్త్రబంధనమును విడిపించుకొనుటకు నాకు శక్తిలేదని తెలిసికొని, బ్రహ్మదేవుని, సిద్ధమయిన అస్త్రబంధము ననుసరింపవలె ననుకొనెను.

42. వానరుడు, అస్త్రసామర్థ్యము నాలోచించి, తనకు బ్రహ్మదేవుని అనుగ్రహము కలుగుటను, అస్త్రమును వదలించుటకుగలశక్తిని ఆలోచించియు బ్రహ్మదేవునిఆజ్ఞను అనుసరించుచుండెనట.

43. బ్రహ్మ, మహేంద్రుడు, వాయువు నన్ను రక్షించుచుండుటచే బ్రహ్మాస్త్రముచే కట్టబడినను నాకు భయమువేయుటలేదు.

44. రాక్షసులు నన్ను పట్టుకొనుటలో నాకు పెద్దగుణమే కనబడుచున్నది. రాక్షసరాజుతో మాటాడుటకు వీలుపడును. కనుక శత్రువులు నన్ను పట్టుకొందురుగాక.

45. శత్రువీరులను కడతేర్చువాడు, ఆలోచించి పనిచేయువాడైన హనుమంతుడు, తాను చేయవలసినపని నిశ్చయించుకొని, బలాత్కారముగ వచ్చి పట్టుకొనిన ఆ శత్రువులను భయముపెట్టునప్పుడు గట్టిగా అఱచెను.

46. శత్రుహింసకుడైనట్టి హనుమంతుడు, కదలకుండుట చూచి, రాక్షసులు వేరుపనసచెట్లచర్మములను, నారచీరలను త్రాడుగాచేసి కట్టిరి.

47. రాక్షసరాజు కుతూహలముతో తన్నుచూచుటకు యత్నించునని నిశ్చయించుకొనినవాడై, శత్రువులు కట్టుటకు, బలాత్కారముగా నిగ్రహించుటకు హనుమంతు డిష్టపడెను.

DPRI. Acc. No.

స బద్ధ స్తేన వల్కేన విముక్తో స్త్రేణ వీర్యవాన్, 48
అస్త్రబంధః సచాన్యం హి నబన్ధ మనువర్తతే.

అథేంద్రజి త్తు ద్రుమచీరబద్ధం 49
విచార్య వీరః కపిస త్తమం తమ్,
విముక్త మస్త్రేణ జగామ చిన్తాం
నాన్యేన బద్ధో హ్యనువర్తతే ఽస్త్రమ్.

అహో మహత్కర్మ కృతం నిరర్థకం 50
న రాక్షసై ర్మంత్రగతి ర్విమృష్టా,
పున శ్చ నాస్త్రే విహతే ఽస్త్ర మన్య
త్ప్రవర్తతే సంశయితాః స్మ సర్వే.

అస్త్రేణ హనుమా న్ముక్తో నాత్మాన మవబుధ్యత, 51
కృష్యమాణస్తు రక్షోభి స్తైశ్చ బన్ధై ర్నిపీడితః.

హన్యమాన స్తతః క్రూరై రాక్షసైః కాష్ఠముష్టిభిః, 52
సమీపం రాక్షసేన్ద్రస్య ప్రాకృష్యత స వానరః.

అథేన్ద్రజి త్తం ప్రసమీక్ష్య ముక్త 53
మస్త్రేణ బద్ధం ద్రుమచీర సూత్రైః,
వ్యదర్శయ త్తత్ర మహాబలం తం
హరిప్రవీరం సగణాయ రాజ్ఞే.

తం మత్తమివ మాతఙ్గం బద్ధం కపివరోత్తమమ్, 54
రాక్షసా రాక్షసేన్ద్రాయ రావణాయ న్యవేదయన్.

48. చెట్లచర్మముతో కట్టబడి ఆ పరాక్రమశాలి అస్త్రబంధము నుండి విడివడెను. మఱియొకబంధనమున్నప్పుడు అస్త్రబంధము పట్టుబట్టదు.

49. తరువాత ఇంద్రజిత్తు చెట్లచర్మములచే కట్టబడిన వీరుడైన వానరోత్తముడు, అస్త్రబంధమునుండి విడివడుటచూచి, మఱియొకదానిచే కట్టబడినప్పుడు అస్త్రబంధముండదని యనుకొని చింతలోపడెను.

50. ఆహా! పెద్దగచేసిన పనియంతయు నిష్ఫలమైనది. రాక్షసులు మంత్రములపద్ధతిని సరిగావిమర్శింపలేదు. ఒక అస్త్రము పనికిమాలినదైనప్పుడు, ఇంకొక అస్త్రము పనిచేయదు. దీనిమూలమున మనమందఱము సందేహపడవలసినవారమైతిమి.

51. రాక్షసులు ఈడ్చుకొని పోవుచుండగ, కట్లరాపిడిచే బాధపడుచు హనుమంతుడు, తాను అస్త్రబంధమునుండి వదలబడినట్లు తెలిసికొనలేకపోయెను.

52. క్రూరులయిన రాక్షసులు కఱ్ఱలతో కొట్టుచు, పిడికిళ్ళతో గ్రుద్దుచు ఆ వానరుని రాక్షసరాజుసమీపమునకు ఈడ్చుకొని పోయిరి.

53. తరువాత ఇంద్రజిత్తు, హనుమంతుడు అస్త్రమునుండి విడువబడి, నారచీరలతోను, త్రాళ్ళతోను కట్టబడియుండగా, మహాబలశాలియైన వానరవీరుని, రాక్షసగణముతో గూడిన రావణరాజునకు చూపించెను.

54. కట్టివేసిన మదపుటేనుగువలె ఉన్న ఆ వానరోత్తముని రాక్షసులు, రాక్షసప్రభువయిన రావణునకు నివేదించిరి.

కోఽయం కస్య కుతో వాత్ర కిం కార్యం కో వ్యపాశ్రయః
ఇతి రాక్షసవీరాణాం తత్ర సఞ్జజ్ఞిరే కథాః.

హన్యతాం దహ్యతాం వాపి భక్ష్యతా మితి చాపరే 56
రాక్షసా స్తత్ర సంక్రుద్ధాః పరస్పర మథా బ్రువన్,

అతీత్యమార్గం సహసా మహాత్మా 57
స తత్ర రక్షోఽధిపపాదమూలే,
దదర్శ రాజ్ఞః పరిచారవృద్ధాన్
గృహం మహారత్న విభూషితంచ.

స దదర్శ మహాతేజా రావణః కపిసత్తమమ్ 58
రక్షోభి ర్వికృతాకారైః కృష్యమాణ మితస్తతః.

రాక్షసాధిపతిం చాపి దదర్శ కపిసత్తమః 59
తేజోబలసమాయుక్తం తపన్త మివ భాస్కరమ్.

స రోషసంవర్తితతామ్రదృష్టి 60
ర్దశానన స్తం కపి మన్వవేక్ష్య,
అథోపవిష్టాన్ కులశీల వృద్ధాన్
సమాదిశ త్తం ప్రతి మంత్రిముఖ్యాన్.

యథాక్రమం తైః స కపి ర్విపృష్టః 61
కార్యార్థ మర్థస్య చ మూల మాదౌ,
నివేదయామాస హరీశ్వరస్య,
దూతః సకాశా దహ మాగతో ఽస్మి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతిసహస్రికాయాం సంహితాయాం, సుందరకాండే
ఇంద్రజిదభియోగో నామ అష్టచత్వారింశః సర్గః

55. ఈత డెవడు ? ఎవనివాడు ? వీని కిక్కడ పనియేమిటి ? ఈతని కండ యెవరు ? ఈ విధముగా అచట రాక్షసవీరులలో గుసగుసలు బయలు దేరినవి.

56. అక్కడ చాలకోపించిన కొందఱు రాక్షసులు, చంపుడు లేక తగులబెట్టుడు, కాకున్న తినివేయుడు అని ఒకరితోనొకరు అనిరి.

57. మహాత్ముడైన హనుమంతుడు తొందరగా మార్గముగడచి, అక్కడ రాక్షసరాజు పాదసమీపమున సేవచేయు వృద్ధులను చూచెను. గొప్పరత్నము లలంకరించిన గృహమునుకూడ చూచెను.

58. మహాతేజశ్శాలియైన ఆ రావణుడు, వికృతాకారులైనరాక్షసులు ఇటునటు లాగుచున్న వానరోత్తముని చూచెను.

59. వానరోత్తముడును తేజస్సుతోను, బలముతోనుకూడి వెలుగు చున్న సూర్యునివలె ఉన్న రాక్షసరాజునుకూడ చూచెను.

60. దశాననుడు కోపముచే నెఱ్ఱనయిన చూపులు త్రిప్పుచు, ఆ వానరునిచూచి, తరువాత కూర్చున్న కులముచే, శీలముచే వృద్ధులయిన ప్రధానమంత్రులను ఆంజనేయుని తెలిసికొనుటకై ఆజ్ఞాపించెను.

61. వారు క్రమముగా చేయదగినపని, రాకకు ప్రయోజనము, మూలమునుగూర్చి ఆతని నడిగిరి. హనుమంతుడు, వానరరాజుదగ్గరనుండి నేను దూతనైవచ్చితినని తెలిపెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతిసహస్రికాయాం సంహితాయాం, సుందరకాండే
ఇంద్రజిదభియోగో నామ అష్టచత్వారింశః సర్గః

## ఏకోనపఞ్చాశః సర్గః

# రావణ ప్రభావ దర్శనమ్

తతః స కర్మణా తస్య విస్మితో భీమవిక్రమః, 1
హనుమాన్ రోషతామ్రాక్షో రక్షోఽధిప మవైక్షత.

భ్రాజమానం మహార్హేణ కాఞ్చనేన విరాజతా, 2
ముక్తాజాలావృతే నాథ ముకుటేన మహాద్యుతిమ్.

వజ్రసంయోగసంయుక్తై ర్మహార్హై ర్మణివిగ్రహైః, 3
హైమై రాభరణై శ్చిత్రై ర్మనసేవ ప్రకల్పితైః.

మహార్హక్షౌమసంవీతం రక్తచన్దనరూషితమ్, 4
స్వనులిప్తం విచిత్రాభి ర్భక్తిభి స్సమలంకృతమ్.

వివృతై ర్దర్శనీయై శ్చ రక్తాక్షై ర్భీమదర్శనైః,
దీప్తతీక్ష్ణమహాదంష్ట్రైః ప్రలంబదశనచ్ఛదైః.

శిరోభి ర్దశభి ర్వీరం భ్రాజమానం మహౌజసమ్, 6
నానావ్యాళసమాకీర్ణైః శిఖరై రివ మన్దరమ్.

నీలాఞ్జనచయప్రఖ్యం హారేణోరసి రాజతా, 7
పూర్ణచన్ద్రాభవక్త్రేణ స బలాక మివాంబుదమ్.

బాహుభి ర్బద్ధకేయూరై శ్చందనోత్తమరూషితైః, 8
భ్రాజమానాఙ్గదైః పీనైః పఞ్చశీర్షై రివోరగైః.

## ఏకోనపఞ్చాశః సర్గః

# రావణ ప్రభావ దర్శనమ్

1. భయంకరమైన పరాక్రమముగల హనుమంతుడు, రావణునిచేతకు ఆశ్చర్యపడి, కోపముతో కన్నులెఱ్ఱజేసి రాక్షసరాజును చూచెను.

2. అతడు గొప్పవిలువగలిగి, బంగారముతో నిర్మింపబడి, ముత్యాల జాలరులతోకూడిన కిరీటముదాల్చి గొప్పకాంతితో ప్రకాశించుచుండెను.

3. వజ్రముపొదిగినవి, గొప్ప విలువగలవి, మాణిక్యాకారములు గలవి, చిత్రమైనవి, మనస్సుచేతనే నిర్మించినట్లున్నవి. అట్టి బంగారపు అలంకారములతో ఒప్పియుండెను.

4. గొప్పవిలువగల పట్టువస్త్రము కట్టుకొనియుండెను. ఎఱ్ఱటిగంధము పూసికొనియుండెను. విచిత్రములయిన రచనలుగల మైపూతలు చక్కగా పూసికొనియుండెను.

5, 6. తెఱచియుండి చూడదగిన ఎఱ్ఱని కన్నులతో భయంకరముగ కనబడునవి, వెలుగుచు పదునైన పెద్దకోరలుగలవి, వ్రేలాడుచున్న పెదవులు గలవి, రైయున్న పదిశిరస్సులతో గొప్ప ఓజస్సుకలిగి ప్రకాశించుచున్న ఆవీరుడు, అనేక విధములయిన సర్పములు నిండియున్న శిఖరములతో ఒప్పిన మందర పర్వతమువలె నుండెను.

7. నల్లనికాటుక ప్రోగువలెనుండి, వక్షమునందు హారము ప్రకాశించుచుండి, పూర్ణచంద్రుని బోలినముఖముతోకూడి, బెగ్గురు పక్షుల పంక్తితో కూడిన మేఘమువలె నుండెను.

8. మంచిగంధము పూసి, కంకణములుదాల్చి, భుజకీర్తులు మెఱయుచుండగా బలిసిన బాహువులు అయిదుతలలుగల పాములవలె నుండెను.

మహతి స్ఫాటికే చిత్రే రత్నసంయోగసంస్కృతే, 9
ఉత్తమా స్తరణా స్తీర్ణే సూపవిష్టం వరాసనే.

అలంకృతాభి రత్యర్థం ప్రమదాభి స్సమన్తతః, 10
వాలవ్యజనహస్తాభి రారా త్సముపసేవితమ్.

దుర్ధరేణ ప్రహస్తేన మహాపార్శ్వేన రక్షసా, 11
మంత్రిభి ర్మంత్రతత్త్వజ్ఞై ర్నికుంభేనచ మంత్రిణా.

ఉపోపవిష్టం రక్షోభి శ్చతుర్భి ర్బలదర్పితైః, 12
కృత్స్నం పరివృతం లోకం చతుర్భి రివ సాగరైః.

మన్త్రిభి ర్మంత్రతత్త్వజ్ఞై రన్యైశ్చ శుభబుద్ధిభిః, 13
అన్వాస్యమానం సచివైః సురై రివ సురేశ్వరమ్.

అపశ్య ద్రాక్షసపతిం హనుమా నతి తేజసమ్, 14
విష్ఠితం మేరుశిఖరే స తోయ మివ తోయదమ్.

స తైః సంపీడ్యమానోఽపి రక్షోభి ర్భీమవిక్రమైః, 15
విస్మయం పరమం గత్వా రక్షోధిప మవైక్షత.

భ్రాజమానం తతో దృష్ట్వా హనుమాన్ రాక్షసేశ్వరమ్, 16
మనసా చిన్తయామాస తేజసా తస్య మోహితః.

అహో రూప మహో ధైర్య మహో సత్త్వ మహో బలమ్, 17
అహో రాక్షసరాజస్య సర్వలక్షణయుక్తతా.

య ద్యధర్మో న బలవాన్ స్యాదయం రాక్షసేశ్వరః, 18
స్యా దయం సురలోకస్య సశక్రస్యాపి రక్షితా.

9. స్ఫటికములతో నిర్మించి, చిత్రముగ రత్నముకూర్చిపెట్టి, ఉత్తమమైన కంబళము పఱచియుండి గొప్పది మంచిది అగు ఆసనమం దాతడు కూర్చుండి యుండెను.

10. హెచ్చుగ అలంకరించుకొన్న స్త్రీలు అంతటను నిలిచి, వింజామరలు చేతబట్టి, దగ్గరగానుండి అతని వీచుచుండిరి.

11, 12. ఆలోచన స్వరూపము తెలిసి, పరిశుద్ధ బుద్ధులుగలిగిన రాక్షస మంత్రులు దుర్ధరుడు, ప్రహస్తుడు, మహాపార్శ్వుడు, కుంభుడును బలగర్వితులై సమీపమున చుట్టి కూర్చుండియుండగ, నాలుగు సముద్రములు చుట్టియున్న సమస్తలోకమువలె నుండెను.

13. మంత్రతత్త్వము తెలిసిన మంత్రులు మంచిబుద్ధిగల యితర సచివులు సేవించుచుండగా, దేవతలు సేవించుచున్న ఇంద్రునివలె నుండెను.

14. గొప్ప తేజశ్శాలియయిన రాక్షస రాజును హనుమంతుడు మేరుపర్వత శిఖరమందు నీటితోగూడి నిలిచియున్న మేఘమునువలె చూచెను.

15. భయము పుట్టించు పరాక్రమముగల రాక్షసులు తన్ను పీడించు చున్నను హనుమంతుడు మిక్కిలి ఆశ్చర్యపడి, రాక్షస రాజును చూచెను.

16. తరువాత ప్రకాశించుచున్న రాక్షస ప్రభువును చూచి, అతని తేజస్సుచే మోహితుడై మనస్సులో ఇట్లాలోచించెను.

17. ఏమి రూపము ? ఏమి ధైర్యము ? ఏమి సత్త్వము ? ఏమి బలము ? ఏమి రాక్షస రాజునకీ సర్వలక్షణములు కూడియుండుట ?

18. అధర్మము బలమైనది కాకుండిన, ఈ రాక్షసరాజు, దేవేంద్రునితోసహా దేవలోకమును రక్షించువాడు అగును.

అస్య క్రూరై ర్నృశంసై శ్చ కర్మభి ర్లోకకుత్సితైః, 19
తేన బిభ్యతి ఖల్వస్మా ల్లోకాః సామరదానవాః.

అయం హ్యుత్సహతే క్రుద్ధః కర్తు మేకార్ణవం జగత్, 20
ఇతి చింతాం బహువిధా మకరో న్మతిమాన్ కపిః.
దృష్ట్వా రాక్షసరాజస్య ప్రభావ మమితౌజసః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాండే
రావణప్రభావ దర్శనంనామ
ఏకోనపఞ్చాశః సర్గః

---

## పఞ్చాశః సర్గః

# ప్రహస్తప్రశ్నః

త ముద్వీక్ష్య మహాబాహుః పిఙ్గాక్షం పురతః స్థితమ్, 1
రోషేణ మహతావిష్టో రావణో లోకరావణః.

శఙ్కాహృతాత్మా దధ్యౌ స కపీన్ద్రం తేజసావృతమ్, 2
కి మేష భగవా న్నన్దీ భవే త్సాక్షా దిహాగతః.

యేన శప్తోఽస్మి కైలాసే మయా సంచాలితే పురా, 3
వాఽయం వానరమూర్తిః స్యా త్కింస్వి ద్బాణోపి వా సురః.

స రాజా రోషతామ్రాక్షః ప్రహస్తం మన్త్రిసత్తమమ్, 4
కాలయుక్త మువాచేదం వచో విపుల మర్థవత్.

19. క్రూరములు ఘాతుకములు, లోకములునిందించునవి అగు ఈతని పనులచే దేవదానవ సహితముగ లోకము లీతనికి భయపడుచున్నవి.

20. ఈతడు కోపగించినవాడై లోకమును ఒక్కసముద్రముగ చేయుట కుత్సహించును. అపరిమిత శక్తిసామర్థ్యములుగల రాక్షసరాజు ప్రభావమును చూచి, మతిమంతుడైన హనుమంతుడు ఈ విధముగ బహువిధములయిన ఆలోచనలు చేసెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాండే
రావణప్రభావ దర్శనం నామ
ఏకోనపఞ్చాశః సర్గః

---

## పఞ్చాశః సర్గః

# ప్రహస్తప్రశ్నః

1, 2, 3. మహాబాహువై లోకములనన్నిటిని పీడించు రావణుడు, ఎదురుగా నుండిన వానరునిచూచి, పెద్దకోపము తెచ్చుకొని, మనస్సులో శంకకలిగి, తేజస్సుతో నిండియున్న ఈ వానరుడు, పూర్వము నేను కైలాసమును కదలించినపుడు, నన్ను శపించిన నందీశ్వరుడే ప్రత్యక్షముగా ఇట్లు వచ్చినాడా? లేక బాణాసురుడా? యనుకొనెను.

4. ఆ రాక్షసరాజు కోపముతో కన్నులెఱ్ఱజేసి, ప్రహస్తుడను మంత్రి సత్తమునితో, ఆ కాలమునకు సరిపడి విస్తారమైన అర్థముగల వాక్యము నిట్లు పలికెను.

దురాత్మా పృచ్ఛ్యతా మేష కుతః కిం వా స్యకారణమ్, 5
వనభఙ్గే చ కోఽస్యార్థో రాక్షసీనాఞ్చ తర్జనే.

మత్పురీ మప్రధృష్యాం వా గమనే కిం ప్రయోజనమ్, 6
ఆయోధనేవా కిం కార్యం పృచ్ఛ్యతా మేష దుర్మతిః.

రావణస్య వచః శ్రుత్వా ప్రహస్తో వాక్య మబ్రవీత్, 7
సమాశ్వసిహి భద్రం తే న భీః కార్యా త్వయా కపే.

యది తావ త్త్వ మిన్ద్రేణ ప్రేషితో రావణాలయమ్, 8
త త్త్వ మాఖ్యాహి మాభూ త్తే భయం వానర మోక్ష్యసే.

యది వైశ్రవణస్య త్వం యమస్య వరుణస్యచ, 9
చారరూప మిదం కృత్వా ప్రవిష్టో నః పురీ మిమామ్.

విష్ణునా ప్రేషితో వాపి దూతో విజయకాంక్షిణా, 10
నహి తే వానరం తేజో రూపమాత్రంతు వానరమ్.

త త్త్వతః కథయస్వాద్య తతో వానర మోక్ష్యసే, 11
అనృతం వదతశ్చాపి దుర్లభం తవ జీవితమ్.

అథవా యన్నిమి త్తం తే ప్రవేశో రావణాలయే,

ఏత ముక్తో హరివర స్తదా రక్షో గణేశ్వరమ్. 12
అబ్రవీ న్నాస్మి శక్రస్య యమస్య వరుణస్యవా, 13
ధనదేన నమే సఖ్యం విష్ణునా నాస్మి చోదితః.
జాతి రేవ మమ త్వేషా వానరోఽహ మిహాగతః

5. ఈ దురాత్ముని అడుగుము. వీడెక్కడినుండి వచ్చినాడు ? వనమును విఱుచుటకు కారణమేమి ? రాక్షసస్త్రీలను భయపెట్టుటలో ప్రయోజన మేమిటి ?

6. ప్రవేశింపరాని నాపట్టణములోనికి వచ్చినదానికి ప్రయోజనమేమి? యుద్ధమునకు ప్రయోజనమేమో ? ఈ దుర్బుద్ధి నడుగుము.

7. రావణునిమాట విని ప్రహస్తుడు ఇట్లుపలికెను. ఓవానరా ! ఊరడిల్లుము. నీకు భయపడవలసిన పనిలేదు.

8. రావణుని నివాసమునకు ఇంద్రుడు పంపగా వచ్చితివేమో ? నిజముచెప్పుము. నీకు భయమక్కఱలేదు. వానరా ! నిజము చెప్పిన నిన్ను విడిచిపెట్టెదము.

9. నీవు కుబేర యమ వరుణులలో ఒకరి గూఢచారివై, ఈ వానర రూపముదాల్చి మాపట్టణమును ప్రవేశించితివా ?

10. విజయమును కోరి విష్ణువు నిన్ను దూతగా పంపెనా ? నీది వానర తేజస్సు గాదు. ఆకారముమాత్రమే కోతిది.

11. వానరా ! నీవిప్పుడు నిజముచెప్పిన నిన్ను విడిచిపెట్టెదము. అసత్యము చెప్పిన నీకు జీవితము దుర్లభము (దక్కదు.)

లేదా నీవు రావణనివాసము ప్రవేశించుటకు నిమిత్తమేమో తెలుపుము.

12, 13. ఇట్లు అడుగగా, వానరోత్తముడు రాక్షసప్రభువుతో ఇట్లనెను. నేనుఇంద్రునకుగాని, యమునకుగాని, వరుణునకుగాని సంబంధించిన వాడనుగాను. కుబేరునితో నాకు స్నేహములేదు. విష్ణువునన్నుప్రేరేపించి యుండలేదు.

నాజాతియే ఇది. నేను వానరుడనయి ఇక్కడకు వచ్చినాను.

దర్శనే రాక్షసేన్ద్రస్య దుర్లభే త దిదం మయా, 14
వనం రాక్షసరాజస్యదర్శనార్థే వినాశితమ్.

తత స్తే రాక్షసాః ప్రాప్తా బలినో యుద్ధకాంక్షిణః, 15
రక్షణార్థం తు దేహస్య ప్రతియుద్ధా మయా రణే.

అస్త్రపాశై ర్నశక్యోఽహం బద్ధుం దేవాసురై రపి, 16
పితామహా దేవ వరో మమాప్యేషో ఽభ్యుపాగతః.

రాజానం ద్రష్టు కామేన మయాస్త్ర మనువ ర్తితమ్. 17

విముక్తో హ్యహ మస్త్రేణ రాక్షసై స్త్వభిపీడితః, 18
కేనచి ద్రాజకార్యేణ సంప్రాప్తోఽస్మి తవా న్తికమ్.

దూతో ఽహ మితి విజ్ఞేయో రాఘవ స్యామితౌజసః, 19
శ్రూయతాం చాపి వచనం మమ పథ్య మిదం ప్రభో.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
ప్రహస్తప్రశ్నో నామ పఞ్చాశః సర్గః.

14. రాక్షసరాజు దర్శనము లభింపనప్పుడు, ఆతని దర్శించుటకై ఆ రాక్షసరాజు వనమును ధ్వంసము చేసితిని.

15. అంతట బలవంతులయిన రాక్షసులు యుద్ధమును కోరుచు వచ్చిరి. దేహమును రక్షించుకొనుటకై నేను వారిని యుద్ధములో ఎదిరించి యుద్ధము చేసినాను.

16, 17. దేవతలుగాని, రాక్షసులుగాని అస్త్రపాశములచే నన్ను బంధింపలేరు. బ్రహ్మదేవు నుండియే నాకిట్టి వరము లభించినది. రాజును చూడవలెనను కోరిక గలిగి, నేనీ అస్త్రమునకు కట్టువడియుంటిని.

18. అస్త్రమునుండి విడువడిన తరువాత రాక్షసులు నన్ను పీడించినారు. ఒకానొక రాజకార్యముతో నీ దగ్గఱకు వచ్చినాను.

19. గొప్పబలవంతుడైన శ్రీరాముని దూతను నేనని తెలిసికొనుము. ప్రభూ ! నేను చెప్పు ఈ హితవచనము (మంచిమాట) వినుము.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
ప్రహస్తప్రశ్నో నామ పఞ్చాశః సర్గః.

## ఏకపఞ్చాశః సర్గః

# హనూమదుపదేశః

తం సమీక్ష్య మహాసత్త్వం సత్త్వవాన్ హరిసత్తమః, 1
వాక్య మర్థవ దవ్యగ్ర స్త మువాచ దశాననమ్.

అహం సుగ్రీవసందేశా దిహ ప్రాప్త స్తవాలయమ్, 2
రాక్షసేన్ద్ర హరీశ స్త్వాం భ్రాతా కుశల మబ్రవీత్.

భ్రాతుః శృణు సమాదేశం సుగ్రీవస్య మహాత్మనః. 3
ధర్మార్థోపహితం వాక్య మిహ చాముత్ర చ క్షమమ్.

రాజా దశరథో నామ రథకుఞ్జరవాజిమాన్, 4
పితేవ బన్ధు ర్లోకస్య సురేశ్వరసమద్యుతిః.

జ్యేష్ఠ స్తస్య మహాబాహుః పుత్రః ప్రియకరః ప్రభుః, 5
పితు ర్నిదేశా న్నిష్క్రాన్తః ప్రవిష్టో దణ్డకావనమ్.

లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా చాపి భార్యయా, 6
రామో నామ మహాతేజా ధర్మ్యంపన్థాన మాశ్రితః.

తస్య భార్యా వనేనష్టా సీతా పతి మనువ్రతా, 7
వైదేహస్య సుతా రాజ్ఞో జనకస్య మహాత్మనః.

స మార్గమాణ స్తాం దేవీం రాజపుత్రః సహానుజః, 8
ఋశ్యమూక మనుప్రాప్తః సుగ్రీవేణ సమాగతః.

తస్య తేన ప్రతిజ్ఞాతం సీతాయాః పరిమార్గణమ్, 9
సుగ్రీవస్యాపి రామేణ హరిరాజ్యం నివేదితమ్.

## ఏక పఞ్చాశః సర్గః

# హనూమదుపదేశః

1. మహాబలశాలియైన రావణునిచూచి, వానరోత్తముడు ధైర్యవంతుడై తొట్రుపాటులేకుండ, అర్థవంతమైన మాటపలికెను.

2. రాక్షసరాజా! నేను సుగ్రీవుని సందేశమువలన నీ నివాసమునకు వచ్చితిని. సోదరుడైన వానరరాజు నిన్నుకుశలమడిగినాడు.

3. మహాత్ముడైన సోదరుడైన సుగ్రీవుని సందేశమును వినుము. అతడు పలికినమాట ధర్మార్థములతో కూడినది. ఇహపర లోకములకు సరిపడినదియును.

4. రథములు, ఏనుగులు, గుఱ్ఱములు సమృద్ధిగాగల దశరథుడను రాజుకలడు. అతడు లోకమునకు తండ్రివంటి బంధువు. ఇంద్రునితో సమానమైన తేజస్సుగలవాడు.

5. అతని జ్యేష్ఠపుత్రుడు, మహాబాహువు, ప్రియమైన పుత్రుడు సర్వసమర్థుడై, తండ్రి ఆజ్ఞచే బయలుదేరి దండకారణ్యము ప్రవేశించెను.

6. రాముడును మహాతేజశ్శాలి, ధర్మమార్గము నాశ్రయించి, సోదరుడైన లక్ష్మణునితో భార్యయైన సీతతో కూడియుండెను.

7. అతనిభార్య పతివ్రత, విదేహాధిపతియైన జనక మహారాజు కూతురు, సీత, వనములో కనబడకుండ పోయినది.

8. ఆ రాజపుత్రుడు సోదరసహితుడై, ఋశ్యమూక పర్వతమునకు వచ్చి, సుగ్రీవునితో కలిసెను.

9. సుగ్రీవుడు సీతను వెదకుటకై ప్రతిజ్ఞచేసెను. రాముడు సుగ్రీవునకు వానరరాజ్యము నిచ్చెదననెను.

తత స్తేన మృధే హత్వా రాజపుత్రేణ వాలినమ్, 10
సుగ్రీవః స్థాపితో రాజ్యే హర్యృక్షాణాం గణేశ్వరః.

త్వయా విజ్ఞాతపూర్వశ్చ వాలీ వానరపుఙ్గవః, 11
రామేణ నిహతః సంఖ్యే శరేణైకేన వానరః.

స సీతా మార్గణే వ్యగ్రః సుగ్రీవః సత్యసఙ్గరః, 12
హరీన్ సంప్రేషయామాస దిశః సర్వా హరీశ్వరః.

తాం హరీణాం సహస్రాణి శతాని నియుతానిచ, 13
దిక్షు సర్వాసు మార్గన్తే హ్యధ శ్చోపరి చామ్బరే.

వైనతేయసమాః కేచి త్కేచి త్తత్రానిలోపమాః, 14
అసఙ్గగతయః శీఘ్రా హరివీరా మహాబలాః.

అహంతు హనుమా న్నామ మారుత స్యౌరసః సుతః, 15
సీతాయా స్తు కృతే తూర్ణం శతయోజన మాయతమ్.

సముద్రం లంఘయిత్వైవ తాం దిదృక్షు రిహాగతః, 16
భ్రమతా చ మయా దృష్టా గృహే తే జనకాత్మజా.

తద్భవాన్ దృష్టధర్మార్థ స్తపః కృతపరిగ్రహః, 17
పరదారాన్ మహాప్రాజ్ఞ నోపరోద్ధు మిహార్హసి.

నహి ధర్మవిరుద్ధేషు బహ్వపాయేషు కర్మసు, 18
మూలఘాతిషు సజ్జన్తే బుద్ధిమన్తో భవ ద్విధాః.

కశ్చ లక్ష్మణముక్తానాం రామకోపానువర్తినామ్, 19
శరాణా మగ్రతః స్థాతుం శక్తో దేవాసురేష్వపి.

10. తరువాత రాజపుత్రుడు వాలిని యుద్ధములోచంపి, వానరుల, భల్లూకముల కధిపతిగా సుగ్రీవుని వానరరాజ్యమందు నిలిపెను.

11. వానరశ్రేష్ఠుడైన వాలి నీకింతకుముందు తెలిసినవాడే. రాముడా వానరుని యుద్ధములో ఒక్క బాణముతో చంపెను.

12. సత్యప్రతిజ్ఞగల సుగ్రీవుడు, సీతను వెదకుటలో తొందఱ పడుచు అన్నిదిక్కులకు కోతులను పంపించెను.

13. సీతను వేలు వందలు లక్షలు వానరులు దిక్కులన్నిటిలోను క్రింద, మీద, ఆకాశమున అంతటను వెదకుచున్నారు.

14. మహాబలశాలులైన ఆ వానరవీరులలో కొందఱు గరుత్మంతునితో సమానులు, కొందఱు వాయువునకు సాటియైనవారు, కొందఱు సాటిలేని సంచారముగలవారు.

15-16. వారిలో నేను హనుమంతుడనువాడను. వాయువున కౌరస పుత్రుడను. సీతాదేవికై నూఱామడలపొడవైన సముద్రమును దాటివేసి ఆమెనుచూడదలచి ఇక్కడకు వచ్చితిని. తిరుగుచుండగా నీయింటిలో జానకిని నేను చూచితిని.

17. అందువలన, ధర్మప్రయోజన మెఱిగినవాడవు, తపస్సును స్వీకరించినవాడవు, మిక్కిలి ప్రాజ్ఞుడవు అయిన నీకు పరభార్యలను నిరోధించుట తగదు.

18. నీవంటి బుద్ధిమంతులు ధర్మమున విరుద్ధములై, అనేకాపాయ ములు గలిగి, సమూలముగ నశింపజేయు పనులలో చిక్కుకొనరు.

19. రామునికోపము ననుసరించుచున్నవై లక్ష్మణుడు వదలిన బాణముల యెదుట నిలుచుటకు, దేవాసురులలో సమర్థుడెవడున్నాడు ?

నచాపి త్రిషు లోకేషు రాజన్ విద్యేత కశ్చన, 20
రాఘవస్య వ్యలీకం యః కృత్వా సుఖ మవాప్నుయాత్.

తత్త్రికాలహితం వాక్యం ధర్మ్య మర్థానుబన్ధిచ, 21
మన్యస నరదేహాయ జానకీ ప్రతిదీయతామ్.

దృష్టా హీయం మయా దేవీ లబ్ధం యదిహ దుర్లభమ్, 22
ఉత్తరం కర్మ యచ్ఛేషం నిమిత్తం తత్ర రాఘవః.

లక్షితేయం మయాసీతా తథా శోకపరాయణా, 23
గృహ్య యాం నాభిజానాసి పఞ్చాస్యామివ పన్నగీమ్.

నేయం జరయితుం శక్యా సాసురై రమరై రపి, 24
విషసంసృష్ట మత్యర్థం భుక్త మన్న మివౌజసా.

తప స్సంతాపలబ్ధస్తే యోఽయం ధర్మపరిగ్రహః, 25
న స నాశయితుం న్యాయ్య ఆత్మప్రాణపరిగ్రహః.

అవధ్యతాం తపోభిర్యాం భవాన్ సమనుపశ్యతి, 26
ఆత్మనః సాసురైర్దేవై ర్హేతు స్తత్రాప్యయం మహాన్.

సుగ్రీవో నహి దేవోఽయం నాసురో నచ రాక్షసః, 27
న దానవో న గన్ధర్వో న యక్షో నచ పన్నగః.
తస్మా త్ప్రాణ పరిత్రాణం కథం రాజన్ కరిష్యసి.

నను ధర్మోపసంహార మధర్మఫల సంహితమ్, 28
తదేవ ఫల మన్వేత ధర్మశ్చాధర్మనాశనః.

20. రాజా! రామునకు అప్రియముచేసి, సుఖముపొందగలిగినవాడు మూడు లోకములలో ఒక్కడును ఉండడు.

21. అంగువలన మూడుకాలములకు హితమైనది, ధర్మమును వీడనిది, అర్థమునకు సంబంధించినది అగు నా మాటను పాటించి, నరదేవుడయిన రామునకు జానకిని తిరిగి యిమ్ము.

22. నేను సీతాదేవిని చూచితిని. ఈ పని పొందశక్యము కానిది. తరువాత మిగిలిన పనికి రాముడు నిమిత్తమాత్రుడే.

23. శోకపరాయణయైన సీతను నేను చూచితిని. ఈమెను పట్టుకొనుట, అయిదు తలలుగల పామును పట్టుకొనుట యని తెలియకున్నావు.

24. హెచ్చువిషము కలసిన అన్నముతిని, శక్తిచే జీర్ణించుకొనరాని యట్లు, దేవాసురుల కీమె జీర్ణము చేసికొనరానిది.

25. నీకీ ధర్మసంగ్రహము, తపస్సంగ్రహము, తపస్సంతాపముచే లభించినది. ప్రాణసంగ్రహముతో సమానమయిన (నీ ప్రాణములు నిలుపు) దీనిని నశింపజేయుట న్యాయము గాదు.

26. నీవు తపస్సులచే దేవాసురులకు వధింపరాని వాడననుకొనుచున్నావు. కాని దానికికూడ ఈ పెద్ద హేతువు ఉన్నది.

27. ఈ సుగ్రీవుడు దేవుడుకాడు, అసురుడుకాడు, రాక్షసుడుకాడు, దానవుడుకాని, గంధర్వుడుకాని, యక్షుడుకాని, నాగుడుకాని కాడు. రాజా! వానివలననీవు ప్రాణరక్షణము నెట్లుచేసికొనగలవు?

28. అధర్మఫలముతో కూడినధర్మఫలము, అధర్మమును నశింపజేయుధర్మము, అఫలమునే అనుసరించునుగదా!

ప్రాప్తం ధర్మఫలం తావ ద్భవతా నాత్ర సంశయః, 29
ఫల మస్యా ప్యధర్మస్య క్షిప్ర మేవ ప్రపత్స్యసే.

జనస్థానవధం బుధ్వా బుధ్వా వాలివధం తథా, 30
రామసుగ్రీవసఖ్యంచ బుధ్యస్వ హిత మాత్మనః.

కామం ఖల్వహ మప్యేకః సవాజిరథకుఞ్జరామ్, 31
లఙ్కాం నాశయితుం శక్త స్తస్యైషతు ననిశ్చయః.

రామేణహి ప్రతిజ్ఞాతం హర్యృక్షగణసన్నిధౌ, 32
ఉత్సాదన మమిత్రాణాం సీతాయైస్తు ప్రధర్షితా.

అపకుర్వన్ హి రామస్య సాక్షాదపి పురందరః, 33
న సుఖం ప్రాప్నుయా దన్యః కింపున స్త్వాదృశో జనః.

యాం సీతేత్యభిజానాసి యేయం తిష్ఠతి తే వశే, 34
కాలరాత్రీతి తాం విద్ధి సర్వలంకావినాశినీమ్.

తదలం కాలపాశేన సీతావిగ్రహరూపిణా, 35
స్వయం స్కన్ధావసక్తేన క్షమ మాత్మని చిన్త్యతామ్.

సీతాయా స్తేజసా దగ్ధాం రామకోప ప్రపీడితామ్, 36
దహ్యమానా మిమాం పశ్య పురీం సాట్ట ప్రతోళికామ్.

స్వానిమిత్రాణి మంత్రీంశ్చ జ్ఞాతీ న్భ్రాతౄన్ సుతా న్హితాన్, 37
భోగా న్దారాంశ్చ లఙ్కాంచ మా వినాశ ముపానయ.

సత్యం రాక్షసరాజేన్ద్ర శృణుష్వ వచనం మమ, 38
రామదాసస్య దూతస్య వానరస్య విశేషతః.

29. నీవు ధర్మఫలము పొందితివనుటలో సంశయములేదు. ఈ అధర్మ ఫలమునుకూడ శీఘ్రముగ పొందెదవు.

30. జనస్థానములో జరిగిన రాక్షసవధను తెలిసికొని, వాలివధను గుర్తెఱిగి, రామసుగ్రీవుల స్నేహము తెలిసికొని నీమేలు తెలిసికొనుము.

31. నేనొక్కడనే గుఱ్ఱములతో, రథములతో, ఏనుగులతో కూడిన లంకాపట్టణమును నశింపజేయుటకు పూర్తిగ సరిపడెదను. అతని నిశ్చయ మిది కాదు.

32. వానరభుక్షుసన్నిధానమున, సీతను బలాత్కారముగ గొనిపోయిన శత్రువుల నాశనమునుగూర్చి రాముడు ప్రతిజ్ఞ చేసియున్నాడు.

33. రామున కపకారము చేసినవాడు సాక్షాత్తు దేవేంద్రుడైనను సుఖమును పొందడు. నీవంటి వానిమాట చెప్పెడి దేమున్నది ?

34. నీవు సీత యని యెవతె ననుకొనుచున్నావో, నీవశములో ఎవతె యున్నదో,. ఆమెను లంకాపట్టణమంతయు నశింపజేయు కాళరాత్రినిగా, సంహారరాత్రినిగా తెలిసికొనుము.

35. చాలు. అందుచే సీత ఆకారముదాల్చిన కాలపాశమును మెడకు తగిలించుకొన్న నీవు, నీకుసరిపడిన దాలోచించుకొనుము.

36. ఈపట్టణము, శ్రీరాముని కోపముచే హెచ్చుగ పీడింపబడి, సీత తేజస్సుచే దగ్ధమై మేడలతో, రాచబాటలతో సహితముగ తగులబడుట చూడుము.

37. నీ మిత్రులను, మంత్రులను, జ్ఞాతులను, సోదరులను, పుత్రులను, ఇష్టులను, భోగములను, భార్యలను లంకా పట్టణమును నశింపజేసికొనకుము.

38. రాక్షసరాజోత్తమా ! రామునకు దాసుడను, వానికి దూతను, వానరుడను అయిన నేను ముఖ్యముగ చెప్పుయథార్థవచనము వినుము.

సర్వా న్లోకా న్సుసంహృత్య సభూతాన్ సచరాచరాన్, 39
పునరేవ తథా స్రష్టుం శక్తో రామో మహాయశాః.

దేవాసురనరేన్ద్రేషు యక్షరక్షోగణేషుచ, 40
విద్యాధరేషు సర్వేషు గన్ధర్వేషూరగేషుచ.
సిద్ధేషు కిన్నరేన్ద్రేషు పతత్రిషు చ సర్వతః, 41
సర్వభూతేషు సర్వత్ర సర్వకాలేషు నాస్తి సః.
యో రామం ప్రతియుధ్యేత విష్ణుతుల్యపరాక్రమమ్. 42
సర్వలోకేశ్వర స్యైవం కృత్వా విప్రియ మీదృశమ్, 43
రామస్య రాజసింహస్య దుర్లభం తవ జీవితమ్.

దేవాశ్చ దైత్యాశ్చ నిశాచరేన్ద్రా 44
గన్ధర్వవిద్యాధరనాగయక్షాః,
రామస్య లోకత్రయనాయకస్య
స్థాతుం నశక్తాః సమరేషు సర్వే.
బ్రహ్మా స్వయంభూ శ్చతురాననో వా 45
రుద్ర స్త్రినేత్ర స్త్రిపురాంతకో వా,
ఇంద్రో మహేన్ద్రః సురనాయకో వా
త్రాతుం నశక్తా యుధి రామవధ్యమ్.
స సౌష్ఠవోపేతమదీనవాదినః 46
కపే ర్నిశమ్యా ప్రతిమోఽప్రియంవచః,
దశాననః కోపవివృత్తలోచనః
సమాదిశ త్తస్య వధం మహాకపేః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమదుపదేశో నామ ఏకపఞ్చాశః సర్గః.

39. భూతములతో, చరాచరములతో కూడిన లోకములన్నిటిని ఉపసంహరింపజేసి, మహాయశశ్శాలియైన రాముడు తిరిగి ఆ విధముగనే సృజింపగలడు.

40, 41, 42. దేవతలలో, రాక్షసులలో, మనుష్య శ్రేష్ఠులలో, యక్షరక్షస్సంఘములలో, విద్యాధరులలో, గంధర్వులలో, నాగులలో, సిద్ధులలో, కిన్నరోత్తములలో, పక్షులన్నిటిలో, సర్వభూతములలో అంతటను అన్నికాలములందును, విష్ణువునకు సాటియైన పరాక్రమముగల రామునితో ఎదిరియుద్ధము చేయువాడులేడు.

43. సకలలోక ప్రభువు రాజసింహుడుఅయిన రామునకీ విధముగ అపకారముచేసిన నీకు జీవించుట దుర్లభము.

44. రాక్షసరాజా ! దేవతలుగాని, దైత్యులుగాని, గంధర్వులుగాని, విద్యాధరులుగాని, నాగులు యక్షులుగాని, అందఱును మూడు లోకములకు నాయకుడైన రాముని యెదుట యుద్ధములో నిలువజాలరు.

45. స్వయముగా ఉద్భవించినవాడై నాలుగుముఖములుగల బ్రహ్మదేవుడుగాని, మూడుకన్నులుండి త్రిపురాసుర సంహారియైన రుద్రుడుగాని, మహైశ్వర్యసంపన్నుడై దేవనాయకుడైన ఇంద్రుడుగాని, యుద్ధములో రాముడు చంపదలచినవానిని రక్షింపజాలరు.

46. సాటిలేనివాడైన రావణుడు, దైన్యములేకుండ మాటాడిన అప్రియమైన కపివచనమును (కోతిమాటను) విని, దశకంఠుడు కోపముచే కన్నులు త్రిప్పుచు, ఆ మహావానరుని చంపుట కాజ్ఞాపించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమదుపదేశో నామ ఏకపఞ్చాశః సర్గః.

## ద్విపఞ్చాశః సర్గః

# దూతవధనివారణమ్

తస్య తద్వచనం శ్రుత్వా వానరస్య మహాత్మనః, 1
ఆజ్ఞాపయ త్తస్యవధం రావణః క్రోధమూర్ఛితః.

వధే తస్య సమాజ్ఞప్తే రావణేన దురాత్మనా, 2
నివేదితవతో దౌత్యం నానుమేనే విభీషణః.

తం రక్షోధిపతిం క్రుద్ధం తచ్చ కార్య ముపస్థితమ్, 3
విదిత్వా చిన్తయామాస కార్యం కార్యవిధౌ స్థితః.

నిశ్చితార్థ స్తతఃసామ్నా పూజ్యం శత్రుజి దగ్రజమ్, 4
ఉవాచ హిత మత్యర్థం వాక్యం వాక్యవిశారదః.

క్షమస్వ రోషం త్యజ రాక్షసేన్ద్ర 5
ప్రసీద మద్వాక్య మిదం శృణుష్వ,
వధం నకుర్వన్తి పరావరజ్ఞా
దూతస్య సన్తో, వసుధాధిపేన్ద్రాః.

రాజధర్మవిరుద్ధంచ లోకవృత్తైశ్చ గర్హితమ్, 6
తవ చాసదృశం వీర కపే రస్య ప్రమాపణమ్.

ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ రాజధర్మవిశారదః, 7
పరావరజ్ఞో భూతానాం త్వమేవ పరమార్థవిత్.

గృహ్యన్తే యది రోషేణ త్వాదృశోపి విపశ్చితః, 8
తత శ్శాస్త్రవిపశ్చిత్త్వం శ్రమఏవ హి కేవలమ్.

521

## ద్విపఞ్చాశః సర్గః

# దూతవధనివారణమ్

1. మహాత్ముడైన ఆ వానరునిపలుకువిని, రావణుడు కోపముచే ఒడలెఱుగనివాడై, ఆ కోతిని చంపివేయుమని ఆజ్ఞాపించెను.

2. దుష్టబుద్ధియైన రావణుడు ఆతనిచంపుట కాజ్ఞాపింపగా, దౌత్యమును (దూతచేయుపనిని) తెలిపినవానిని చంపుటకు, విభీషణుడు అంగీకరింపలేదు.

3. విభీషణుడు కోపించియున్న రాక్షసరాజును, తటస్థించిన కార్యమును (చేయవలసినపనిని) గుర్తించి, కర్తవ్యమునందు నిలువబడి, చేయవలసినపనినిగూర్చి యాలోచించెను.

4. కార్యనిశ్చయముచేసినవాడై పూజ్యుడు శత్రువులను జయించువారిలో మొదటివాడు అగు అన్ననుగూర్చి మాటనేర్పుగల విభీషణుడు విషయనిశ్చయముచేసికొని సామముతో మిక్కిలిహితమైనమాట పలికెను.

5. రాక్షసరాజా! క్షమింపుము. కోపము వదలివేయుము. ప్రసన్నుడవగుము. నా యీ మాటవినుము. మంచిచెడ్డలు తెలిసినవారై సజ్జనులైన భూపాలోత్తములు దూతనుచంపరు.

6. ఈ కోతినిచంపుట రాజధర్మమునకు విరుద్ధము. లోకపునడవడిలో నీచము. వీరా! నీకు బొత్తుగాతగనిది.

7. నీవే ధర్మమెఱిగినవాడవు. కృతజ్ఞుడవు. రాజధర్మమునందు నేర్పరివి. ప్రాణుల మంచిచెడ్డలు తెలిసినవాడవు. భూతముల పరమార్థమెఱిగినవాడవు.

8. నీవంటి విద్వాంసులుకూడ రోషమునకు గుఱియైనచో, నీ శాస్త్రపాండిత్యము కేవలము శ్రమయే యగును.

తస్మాత్ప్రసీద శత్రుఘ్న రాక్షసేన్ద్ర దురాసద, 9
యుక్తాయుక్తం వినిశ్చిత్య దూతే దణ్డో విధీయతామ్.

విభీషణవచః శ్రుత్వా రావణో రాక్షసేశ్వరః, 10
రోషేణ మహతావిష్టో వాక్య ముత్తర మబ్రవీత్.

న పాపానాం వధే పాపం విద్యతే శత్రుసూదన, 11
తస్మాదేనం వధిష్యామి వానరం పాపకారిణమ్.

అధర్మమూలం బహురోషయుక్త 12
మనార్యజుష్టం వచనం నిశమ్య,
ఉవాచ వాక్యం పరమార్థతత్త్వం
విభీషణో బుద్ధిమతాం వరిష్ఠః.

ప్రసీద లఙ్కేశ్వర రాక్షసేన్ద్ర 13
ధర్మార్థయుక్తం వచనం శృణుష్వ,
దూతా నవధ్యాన్ సమరేషు రాజన్
సర్వేషు సర్వత్ర వదన్తి సన్తః.

అసంశయం శత్రు రయం ప్రవృద్ధః 14
కృతం హ్యనేనాప్రియ మప్రమేయమ్
న దూతవధ్యాం ప్రవదన్తి సన్తో
దూతస్య దృష్టా బహవోహి దణ్డాః.

వైరూప్య మఙ్గేషు కశాభిఘాతో 15
మౌండ్యం తథా లక్షణసన్నిపాతః,
ఏతాన్ హి దూతే ప్రవదన్తిదణ్డాన్
వధస్తు దూతస్య న నః శ్రుతోఽపి.

9. శత్రు హంతకుడా! రాక్షసరాజా! ఇతరులు చేరరానివాడా! మంచిచెడ్డలను నిశ్చయించి, దూత విషయమున శిక్ష విధింపుము.

10. విభీషణుని మాటవిని రాక్షసరాజు రావణుడు గొప్ప రోష మావేశించినవాడై సమాధానము పలికెను.

11. శత్రుహింసకా! పాపాత్ములను చంపుటలో పాపములేదు. అందుచే పాపముచేసిన వీనిని చంపివేయుదును.

12. అధర్మమునకు మూలము, విస్తారమైన రోషముతో కూడినది. దుష్టు లుపయోగించునది అగు అన్నమాట విని, బుద్ధిమంతులలో శ్రేష్ఠుడైన విభీషణుడు పరమార్థ నిశ్చయముగల మాట పలికెను.

13. లఙ్కాధిపతీ! రాక్షసరాజా! ప్రసన్నుడవగుము. ధర్మార్థ పురుషార్థములతో గూడిన నామాట వినుము. రాజా! యుద్ధములలో దూతలను చంపరాదని, అన్నిచోట్ల పెద్దలందఱు చెప్పుదురు.

14. నిస్సంశయముగ ఈతడు పెచ్చు పెరిగిన శత్రువు. ఈతడు ఇంతింతనరాని అనిష్టమును చేసినాడు. కాని సజ్జనులు దూతను చంపుమని చెప్పరు. దూతకు శిక్షలనేకము కనబడుచున్నవి.

15. అవయవములలో నొకటి వికృతముచేయుట, కొరడాతో కొట్టుట, తలగొరిగించుట, గుర్తులుంచుట, అను వీనిని దూతకు శిక్షలనుగా చెప్పుదురు. దూతను చంపుట మనకు వినబడనైన లేదు.

కథంచ ధర్మార్థ వినీతబుద్ధిః 16
పరావర ప్రత్యయ నిశ్చితార్థః,
భవద్విధః కోపవశే హి తిష్ఠే
త్కోపం నియచ్ఛన్తి హి సత్త్వవన్తః.

న ధర్మవాదే నచ లోకవృత్తే 17
నశాస్త్రబుద్ధి గ్రహణేషు చాపి,
విద్యేతకశ్చి త్తవ వీరతుల్య
స్త్వం హ్యుత్తమః సర్వసురాసురాణామ్.

శూరేణ వీరేణ నిశాచరేన్ద్ర 18
సురాసురాణామపి దుర్జయేన,
త్వయా ప్రగల్భా స్సురదైత్యసఙ్ఘాః
యుద్ధేషు యుద్ధే ష్వసకృ న్నరేంద్రాః.

ఇత్థం విధ స్యామర దైత్యశత్రోః 19
శూరస్య వీరస్య తవాజితస్య,
కుర్వన్తి మూఢా మనసోవ్యలీకం
ప్రాణై ర్వియుక్తా నను యే పురా తే.

నచాప్యస్య కపే ర్ఘాతే కఞ్చి త్పశ్యా మ్యహం గుణమ్, 20
తే ష్వయం పాత్యతాం దండో యై రయం ప్రేషితః కపిః.

సాధుర్వా యదివా సాధుః పరై రేష సమర్పితః, 21
బ్రువన్ పరార్థం పరవా న్నదూతో వధ మర్హతి.

అపి చాస్మి న్హతేరాజ న్నాన్యం పశ్యామి ఖేచరమ్, 22
ఇహ యః పునరాగచ్ఛే త్పరం పారం మహోదధేః.

16. ధర్మార్థములందు శిక్షితమైన బుద్ధి గలవాడు, మంచిచెడ్డల నెఱిగి కార్యనిశ్చయము చేయువాడు, అగు నీవంటివాడు, కోపమునకు లొంగినవాడై యెట్లుండును ? సత్త్వముగలవారే కోపమును నిరోధింపగలరు.

17. ధర్మమును తెలుపుటలోగాని, లోకవ్యవహారములోగాని, శాస్త్రసిద్ధాంతములు గ్రహించుటలోగాని, దేవాసురులందరిలో నీవు ఉత్తముడవు.

18. రాక్షసరాజా ! శూరుడవు, వీరుడవు దేవాసురులకు జయింప రాని వాడవు అగునీచే అనేకయుద్ధములలో పెక్కుమాఱులు ప్రౌఢమైన దేవాసుర సంఘములు మనుజాధిపులు జయింపబడినారు.

19. శూరుడవు, వీరుడవు, దేవాసురవైరివి, ఇతరులకు జయింపరాని వాడవు ఇటువంటి నీకు, ఇంతకుముందే ప్రాణములు వదలుకొన్న మూఢులు, చిత్తవైకల్యమును కలిగించుచున్నారు.

20. ఈ కోతిని చంపిన నాకు లాభమేమియు కనబడదు. వీనిని పంపినవానికి శిక్ష విధింపవలెను.

21. సజ్జనుడైనను, దుర్జనుడైనను, ఇతరులు పంపిన యీ దూత, ఇతరులు తెలిపిన విషయమును తెలుపుటలో పరతంత్రుడు. అందుచే దూత చంపుట కర్హుడుగాడు.

22. రాజా ! మఱియు, వీనిని చంపివేసినచో, ఈ మహాసముద్రము దాటి ఈవలి ఒడ్డునకువచ్చే ఆకాశచారి మఱియొకడు నాకు కనబడడు.

తస్మా న్నాస్యవధే యత్నః కార్యః పరపురఞ్జయ, 23
భవా న్సేన్ద్రేషు దేవేషు యత్న మాస్థాతు మర్హతి.

అస్మి న్వినష్టే న హి దూత మన్యం 24
పశ్యామి యస్తౌ నరరాజపుత్రౌ,
యుద్ధాయ యుద్ధప్రియ దుర్వినీతా
వుద్యోజయే దీర్ఘ పథావరుద్ధౌ.

పరాక్రమోత్సాహ మనస్వినాఞ్చ 25
సురాసురాణా మపి దుర్జయేన,
త్వయా మనో నన్దన నైరృతానాం
యుద్ధాయతి ర్నాశయితుం నశక్యా.

హితాశ్చ శూరాశ్చ సమాహితాశ్చ 26
కులేషు జాతాశ్చ మహాగుణేషు,
మనస్వినః శస్త్రభృతాం వరిష్ఠాః
కోట్యగ్రత స్తే సుభృతాశ్చ యోధాః.

త దేకదేశేన బలస్య తావ 27
త్కేచి త్తవాదేశకృతో ఽభియాన్తు,
తౌ రాజపుత్రౌ వినిగృహ్య మూఢౌ
పరేషు తే భావయితుం ప్రభావమ్.

నిశాచరాణా మధిపో ఽనుజస్య 28
విభీషణ స్యోత్తమవాక్య మిష్టమ్,
జగ్రాహ బుద్ధ్యా సురలోకశత్రు
ర్మహాబలో రాక్షసరాజముఖ్యః.

23. శత్రుపురనాశకా! అందువలన నీవీతని చంపుటలో యత్నము చేయవలదు. ఈ వధ ప్రయత్నమును ఇంద్రసహితమైన దేవతల విషయమున చేయదగును.

24. వీడు చనిపోయినచో, యుద్ధప్రియులై, దుష్టులై, దూరమార్గమున నిరోధింపబడియున్న ఆ మనుజాధిపపుత్రులను, మనుష్యులైన రాజపుత్రులను, ఇక్కడకు యుద్ధమునకు రేపి దీసితీసికొనివచ్చు మఱియొక దూతను చూడను.

25. పరాక్రమను, ఉత్సాహము, ధైర్యముకలిగియున్న దేవాసురులకు సైతము జయింపరాని వాడవై రాక్షసుల మనస్సును సంతోషపెట్టు నీవు, వారికి యుద్ధమువలనవచ్చు ఫలమును నశింపజేయ తగదు.

26. నీకు హితులు, శూరులు, ఏకాగ్రచిత్తముగలవారు, గొప్పగుణములుగల కులములలో పుట్టినవారు, ధీరులు, శస్త్రధారులలో శ్రేష్ఠులు, చక్కగ పోషింపబడిన యోధులు కోటిమంది నీయెదుటనున్నారు.

27. అందుచే, నీ ఆజ్ఞను పాటించు సైన్యములో ఒకభాగము మూఢులైన ఆ రాజపుత్రులను నిగ్రహించి, శత్రువులకు నీ ప్రభావమును తెలియజేయుటకై వెళ్లెదరుగాక.

28. దేవలోకశత్రువు, మహాబలుడు, రాక్షసరాజులలో ప్రధానుడు అగు రాక్షసరాజు సోదరుడగు విభీషణుని ఇష్టమైనమాటను మంచిదని బుద్ధితో గ్రహించెను.

క్రోధంచ జాతం హృదయే నిరుధ్య 29
విభీషణోక్తం వచనం సుపూజ్య,
ఉవాచ రక్షోఽధిపతి ర్మహాత్మా
విభీషణం శస్త్రభృతాం వరిష్ఠమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
దూతవధ నివారణంనామ ద్విపఞ్చాశః సర్గః.

---

## త్రిపఞ్చాశః సర్గః

# పావకశైత్యమ్

తస్య తద్వచనం శ్రుత్వా దశగ్రీవో మహాత్మనః, 1
దేశకాలహితం వాక్యం భ్రాతు రుత్తర మబ్రవీత్.

సమ్య గుక్తం హి భవతా దూతవధ్యా విగర్హితా, 2
అవశ్యంతు వధా దన్యః క్రియతా మస్య నిగ్రహః.

కపీనాం కిల లాఙ్గూల మిష్టం భవతి భూషణమ్, 3
తదస్య దీప్యతాం శీఘ్రం తేన దగ్ధేన గచ్ఛతు.

తతః పశ్య న్త్విమం దీన మఙ్గవైరూప్యకర్శితమ్, 4
సమిత్ర జ్ఞాతయ స్సర్వే బాన్ధవా స్ససుహృజ్జనాః.

ఆజ్ఞాపయ ద్రాక్షసేన్ద్రః పురం సర్వం సచత్వరమ్, 5
లాఙ్గూలేన ప్రదీప్తేన రక్షోభిః పరిణీయతామ్.

29. మహాత్ముడైన రాక్షసరాజు, బయలుదేరిన కోపమును హృదయములో అణచుకొని, విభీషణుడు చెప్పినమాటను గౌరవించి, శస్త్రధారులలో శ్రేష్ఠుడైన విభీషణునితో ఇట్లనెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
దూతవధ నివారణంనామ ద్విపఞ్చాశః సర్గః

---

త్రిపఞ్చాశః సర్గః

# పావకశైత్యమ్

1. దశకంఠుడు, మహాత్ముడయిన విభీషణుడుచెప్పిన ఆ మాటలువిని సోదరునకు దేశకాలములకు సరిపడినమాట సమాధానముగ పలికెను.

2. దూతనుచంపుట నింద్యమని నీవు బాగుగచెప్పినావు. చంపుటగాక మఱియొకశాస్తి వీనికి తప్పకచేయవలెను.

3. కోతులకు తోకయిష్టమైన అలంకారమగును. వీనికాతోకను వెంటనే అంటించిన, ఈతడు తోకతగులబడి వెళ్ళునుగాక.

4. అంతట వీడు దీనుడై, అవయవలోపముచే కృశించియుండగా ఈతనిమిత్రులు, జ్ఞాతులు, బంధువులు, స్నేహితులు అందఱు చూచెదరుగాక.

5. రాక్షసరాజు, వీనితోకఅంటించి, నాలుగుత్రోవలు కలసిన చోటులలో పట్టణమంతటను త్రిప్పుమని రాక్షసుల కాజ్ఞాపించెను.

తస్య తద్వచనం శ్రుత్వా రాక్షసాః క్రోధకర్కశాః, 6
వేష్టయన్తి స్మ లాఙ్గూలం జీర్ణైః కార్పాసజైః పటైః.

సంవేష్ట్యమానే లాఙ్గూలే వ్యవర్ధత మహాకపిః, 7
శుష్క మిన్ధన మాసాద్య వనేష్వివ హుతాశనః.

తైలేన పరిషిచ్యాథ తే ఽగ్నిం తత్రావపాతయన్, 8
లాఙ్గూలేన ప్రదీప్తేన రాక్షసాం స్తా నపాతయత్.

సతు రోషపరీతాత్మా బాలసూర్యసమాననః.

లాఙ్గూలం సంప్రదీప్తం త ద్దృష్ట్వా తస్య హనూమతః, 9
సహ స్త్రీబాలవృద్ధాశ్చ జగ్ముః ప్రీతా నిశాచరాః.

స భూయః సఙ్గతైః క్రూరై రాక్షసై ర్హరిసత్తమః, 10
నిబద్ధః కృతవాన్ వీర స్తత్కాలసదృశీం మతిమ్.

కామం ఖలు న మే శక్తా నిబద్ధస్యాపి రాక్షసాః, 11
ఛిత్వా పాశాన్ సముత్పత్య హన్యా మహ మిమాన్ పునః.

యది భర్తృహితార్థాయ చరన్తం భర్తృశాసనాత్, 12
బధ్నం త్యేతే దురాత్మానో నతు మే నిష్కృతిః కృతా.

సర్వేషామేవ పర్యాప్తో రాక్షసానా మహం యుధి, 13
రామస్య కింతు ప్రీత్యర్థం విషహిష్యేహ మీదృశమ్.

లఙ్కా చారయితవ్యా వై పునరేవ భవేదితి, 14
రాత్రౌ నహి సుదృష్టా మే దుర్గకర్మవిధానతః.

6. క్రోధకరినులయిన రాక్షసులు, రావణుని ఆమాటలువిని హనుమంతునితోకను చినిగిపోయిన గుడ్డపేలికలతో చుట్టుట మొదలు పెట్టిరి.

7. తోకను వస్త్రములతో చుట్టునపుడు, ఆ మహాకపి, అడవులలో ఎండుచితుకులలో పడి అగ్నివృద్ధిపొందినట్లు పెరిగిపోయెను.

8. తరువాత రాక్షసులు నూనెతో తడిపి, అచట నిప్పుముట్టించిరి. బాగుగ మండుచున్న తోకతో ఆ రాక్షసులను పడవైచెను.

హనుమంతుడు రోషముతో నిండినమనస్సుతో బాలసూర్యుని బోలిన ముఖముగల వాడయ్యెను.

9. హనుమంతునితోక బాగామండుటచూచి స్త్రీలు, బాలురు, వృద్ధులతోసహా రాక్షసులు సంతోషించుచు పోయిరి.

10. మరల గుమిగూడిన క్రూరరాక్షసులు వానరోత్తముని కట్టివేయగా వీరుడైన వానరుడు ఆ సమయమునకు సరిపడినట్లాలోచించెను.

11. కట్టబడియున్నను నాకీ రాక్షసులేపాటియు సరిపడజాలరు. ఈ కట్లుత్రెంచుకొని, మీదికెగిరి నే నీ రాక్షసులనయితే చంపగలను.

12. ప్రభువుకు హితముముకోరి చరించుచున్న నన్నుప్రభుశాసనమును బట్టి దురాత్ములయిన రాక్షసులు బంధించుచున్నచో, నాకు ప్రతీకారము చేయువారుకారు.

13. యుద్ధములో ఈ రాక్షసులందఱకు నేను సరిపడెదను. కాని రాముని ప్రీతికొఱకై నేనిట్టి పీడను సహించెదను.

14. లఙ్కాపట్టణము తిరిగి తిరుగవలసి యుండును. దుర్గములో ప్రవేశించు పనినిబట్టి, రాత్రివేళ లంకాపట్టణమును బాగుగ చూడలేదు.

అవశ్యమేవ ద్రష్టవ్యా మయా లఙ్కా నిశాక్షయే. 15

కామం బన్ధైశ్చ మే భూయః పుచ్ఛస్యోద్దీపనేనచ, 16
పీడాం కుర్వన్తు రక్షాంసి నమేఽస్తి మనసః శ్రమః.

తత స్తే సంవృతాకారం సత్త్వవన్తం మహాకపిమ్, 17
పరిగృహ్య యయు ర్హృష్టా రాక్షసాః కపికుఞ్జరమ్.

శఙ్ఖభేరీనినాదై శ్చ ఘోషయన్తః స్వకర్మభిః, 18
రాక్షసాః క్రూరకర్మాణ శ్చారయన్తి స్మ తాం పురీమ్.

అన్వీయమానో రక్షోభి ర్యయౌ సుఖ మరిన్దమః, 19
హనూమాం శ్చారయామాస రాక్షసానాం మహాపురీమ్.

అథా పశ్య ద్విమానాని విచిత్రాణి మహాకపిః, 20
సంవృతాన్ భూమిభాగాంశ్చ సువిభక్తాంశ్చ చత్వరాన్.

వీథీశ్చ గృహసంబాధాః కపిః శృఙ్గాటకానిచ, 21
తథా రథ్యోపరథ్యాశ్చ తథైవ గృహకాన్తరాన్.

గృహాంశ్చ మేఘసంకాశాన్ దదర్శ పవనాత్మజః 22
చత్వరేషు చతుష్కేషు రాజమార్గే తథైవచ,
ఘోషయన్తి కపిం సర్వే చారఇత్యేవ రాక్షసాః.

స్త్రీబాలవృద్ధా నిర్జగ్ము స్తత్రతత్ర కుతూహలాత్, 23
తం ప్రదీపితలాఙ్గూలం హనుమన్తం దిదృక్షవః.

15. ఈ రాత్రి శేషములో (పగటివేళ) లఙ్కాపట్టణమును తప్పక చూడవలెను.

16. రాక్షసులు నన్నుకట్టి, తోకకు నిప్పుఅంటించి, పీడను కలిగించినను, నా మనస్సునకు క్లేశములేదు.

17. అంతట రాక్షసులు, ఆకారమును దాల్చినవాడు, బలవంతుడు, వానరోత్తముడు అగు ఆ పెద్దకోతిని బట్టి సంతోషించుచు బయలుదేరిరి.

18. శంఖధ్వనులతో భేరీల చప్పుళ్ళతో, తాము చేయుపనులతో, క్రూరకర్ములైన (క్రూరపు పనులు చేయువారైన) రాక్షసులు ఆ పట్టణమంతయు త్రిప్పుచుండిరి.

19. శత్రుమర్దనుడైన హనుమంతుడు రాక్షసులు తీసికొనిపోవుచుండ సుఖముగా పోవుచుండెను. ఆ రాక్షసుల పట్టణమునంతయు తిరుగుచుండెను.

20. ఆ మహా వానరుడు విచిత్రములయిన విమానములను, (దివ్య భవనములను) మూతపడియున్న భూభాగములను, తీర్చియున్న వాకిళ్ళను చూచెను.

21. ఇండ్లత్రొక్కిడిగల వీధులను, చతుష్పథములను (నాలుగువీధులు కలిసినచోట్లను) పెద్ద రచ్చపట్లను, చిన్న రచ్చపట్లను, చిన్నయిండ్ల మధ్యభాగములను ఆ వానరుడు చూచెను.

22. మేఘములనుబోలిన యిండ్లను పవనసుతుడు చూచెను. నాలుగు వీధులు కలిసినచోటులందు, నాలుగు స్తంభములుగల చావడులలో, రాచబాటలలో రాక్షసులందఱు కోతిని గూఢచారి అని ఘోషించుచుండిరి.

23. అక్కడక్కడ తోక అంటించియున్న హనుమంతుని కుతూహలముతో చూడదలచినవారై స్త్రీలు, బాలురు, వృద్ధులు బయటికి వచ్చిరి.

దీప్యమానే తత స్తస్య లాఙ్గూలాగ్రే హనూమతః, 24
రాక్షస్య స్తా విరూపాక్ష్య శ్శంసు ర్దేవ్యా స్తదప్రియమ్.

య స్త్వయా కృత సంవాద స్సీతే తామ్రముఖః కపిః, 25
లాఙ్గూలేన ప్రదీప్తేన సఏష పరిణీయతే.

శ్రుత్వా తద్వచనం క్రూర మాత్మాపహరణోపమమ్, 26
వైదేహీ శోకసంతప్తా హుతాశన ముపాగమత్.

మఙ్గళాభిముఖీ తస్య సా తదాసీ న్మహాకపేః, 27
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హవ్యవాహనమ్.

యద్యస్తి పతిశుశ్రూషా యద్యస్తి చరితం తపః, 28
యదివా స్త్యేకపత్నీత్వం శీతో భవ హనూమతః.

యది కశ్చి దనుక్రోశ స్తస్య మయ్యస్తి ధీమతః, 29
యదివా భాగ్యశేషో మే శీతో భవ హనూమతః.

యదిమాం వృత్తసంపన్నాం తత్సమాగమలాలసామ్, 30
స విజానాతి ధర్మాత్మా శీతో భవ హనూమతః.

యదిమాం తారయే దార్యః సుగ్రీవ స్సత్యసఙ్గరః,
అస్మా ద్దుఃఖామ్బుసంరోధా చ్ఛీతో భవ హనూమతః.

తత స్తీక్ష్ణార్చి రవ్యగ్రః ప్రదక్షిణశిఖో ఽనలః, 32
జజ్వాల మృగశాబాక్ష్యాః శంసన్నివ శివం కపేః.

హనూమజ్జనకశ్చాపి పుచ్ఛానలయుతో ఽనిలః, 33
వవౌ స్వాస్థ్యకరో దేవ్యాః ప్రాలేయానిలశీతలః.

24. తరువాత హనుమంతుని తోకచివరిభాగము మండుచుండగా, వికృతమైన కన్నులుగల రాక్షసస్త్రీలు సీతాదేవికి, అనిష్టమైన ఆ మాట చెప్పిరి.

25. సీతా ! నీతో మాటాడిన ఆ యెఱుపుమూతిగల కోతిని, తోక అంటించి ఊరంతయూ త్రిప్పుచున్నారు - అని,

26. తన్నపహరించుటను పోలియుండి క్రూరమైన వారి మాటవిని, జానకి దుఃఖముచే తపించుచు అగ్నిహోత్రుని మనసునందు సేవించెను.

27. అప్పుడామె మహావానరునకు (పెద్దకోతికి) మంగళము కలుగుటకై యత్నించెను. దానికై ఆ విశాలాక్షి నియమముతో అగ్నిహోత్రుని ప్రార్థించెను.

28. నేను భర్తకు సేవచేసిఉండిన, తపస్సుచేసిఉండిన, నాకు పాతివ్రత్యముండిన అగ్నిదేవుడా! హనుమంతునకు చల్లారుము.

29. బుద్ధిమంతుడైన రామునకు నామీదదయయున్న, లేదా నా అదృష్టము మిగిలియున్న హనుమంతునికి చల్లారుము.

30. సత్ప్రివర్తనముతోకూడి, భర్తనుకలియుటకు తత్తరపడుచున్న దానినిగానున్న ధర్మాత్ముడైన రాముడు తెలిసికొన్నచో హనుమంతునకు చల్లబడుము.

31. పూజ్యుడైన సుగ్రీవుడు సత్యప్రతిజ్ఞగలవాడై నన్నీదుఃఖమను నీటినిరోధమునుండి తరింపజేయుచో (బయటపడవేయుచో) హనుమంతునకు చల్లారుము.

32. అంతట అగ్నిహోత్రుడు తీక్ష్ణమైనమంటలు, ప్రదక్షిణము చేయుచున్న జ్వాలలుకలవాడై సీతకు, వానరునకు జరుగు మంగళము చెప్పుచున్నట్లు ప్రజ్వలించెను.

33. తోకకంటిన అగ్నితోకూడి హనుమంతునితండ్రియైన వాయువు కూడ, సీతాదేవికి స్వస్థతకలిగించుచు, మంచుతోగూడిన గాలివలె చల్లగా వీచెను.

దహ్యమానేచ లాఙ్గూలే చిన్తయామాస వానరః, 34
ప్రదీప్తో ఽగ్ని రయం కస్మా న్నమాం దహతి పావకః.

దృశ్యతే చ మహాజ్వాలో నకరోతి చ మే రుజమ్, 35
శిశిరస్యేవ సంపాతో లాంగూలాగ్రే ప్రతిష్ఠితః.

అథవా తదిదం వ్యక్తం యద్దృష్టః ప్లవతా మయా, 36
రామ ప్రభావా దాశ్చర్యం పర్వతః సరితాం పతౌ.

యది తావ త్సముద్రస్య మైనాకస్య చ ధీమతః, 37
రామార్థం సంభ్రమ స్తాదృ క్కి-మగ్ని ర్నకరిష్యతి.

సీతాయా శ్చానృశంస్యేన తేజసా రాఘవస్యచ, 38
పితు శ్చ మమ సఖ్యేన నమాం దహతి పావకః.

భూయః స చిన్తయామాస ముహూర్తం కపికుఞ్జరః, 39
ఉత్పపాతాథ వేగేన ననాదచ మహాకపిః.

పురద్వారం తతః శ్రీమాన్ శైలశృంగ మివోన్నతమ్, 40
విభక్తరక్షః సంబాధ మాససా దానిలాత్మజః.

స భూత్వా శైలసంకాశః క్షణేన పున రాత్మవాన్, 41
హ్రస్వతాం పరమాం ప్రాప్తో బంధనా న్యవశాతయత్.

విముక్త శ్చాభవ చ్ఛ్రీమాన్ పునః పర్వతసన్నిభః, 42
వీక్షమాణశ్చ దదృశే పరిఘం తోరణాశ్రితమ్.

స తం గృహ్య మహాబాహుః కాలాయసపరిష్కృతమ్, 43
రక్షిణ స్తాన్ పునః సర్వాన్ సూదయామాస మారుతిః.

34. హనుమంతుడు, తోకతగులబెట్టబడుచుండగ, బాగామండు చున్న ఈ అగ్ని నన్నెందుకు తగులబెట్టుటలేదని ఆలోచించెను.

35. అగ్ని పెద్దమంటలతో కనబడుచున్నాడు. నాకేమి బాధ కలిగించుటలేదు. తోకచివర మంచుపెట్టినట్లున్నది.

36. నేను సముద్రము దాటుచున్నపుడు శ్రీరాముని ప్రభావము వలన సముద్రములో పర్వతము కనబడుట స్పష్టమైన ఆశ్చర్యము.

37. సముద్రమునకును, సద్బుద్ధిగల మైనాకునకును, శ్రీరామునకై అంత ఆతురత యుండినపుడు అగ్నిహోత్రుడు ఏమిచేయకుండును ?

38. సీతాదేవి మంచితనముచేత, శ్రీరాముని తేజస్సుచేత, నా తండ్రితో స్నేహముండుటచేత, నన్ను అగ్ని తగులబెట్టుటలేదు.

39. ఆవానరుడు మరల కొంచెమాలోచించి, వేగముతో మీదికెగిరి పెద్దగా ధ్వనిచేసెను.

40. అంతట శ్రీమంతుడైన వాయుసుతుడు పర్వతశిఖరమువలె ఎత్తయి రాక్షసులు కూడియున్న పట్టణద్వారమును జేరెను.

41. అతడు క్షణములో పర్వతముపోలినవాడై, మరల మనోనిగ్రహముతో చాల చిన్నవాడై కట్లను పడిపోవునట్లు చేసెను.

42. కట్లనుండి విడువడినవాడై, శ్రీమంతుడైన హనుమంతుడు మరల పర్వతముతో సమానుడై చూచుచు, బహిర్ద్వారమునందున్న అడ్డుదూలమును చూచెను.

43. వాయుసుతుడు ఉక్కుతో తయారుచేయబడిన ఆ దూలమును తీసికొని, ఆ ద్వార రక్షకులనందఱను కడతేర్చెను.

సతా న్నిహత్వా రణచణ్డవిక్రమః
సమీక్షమాణః పునరేవ లఙ్కామ్,
ప్రదీప్తలాఙ్గూల కృతార్చిమాలీ
ప్రకాశతాదిత్య ఇవార్చిమాలీ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి-
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
పావకశైత్యంనామ త్రిపఞ్చాశః సర్గః.

---

## చతుః పఞ్చాశః సర్గః

# లఙ్కాదాహః

వీక్షమాణ స్తతో లఙ్కాం కపిః కృత మనోరథః, 1
వర్ధమానసముత్సాహః కార్యశేష మచిన్తయత్.

కిం ను ఖల్వవశిష్టం మే కర్తవ్య మిహ సాంప్రతమ్, 2
య దేషాం రక్షసాం భూయః సంతాపజననం భవేత్.

వనం తావ త్ప్రమథితం ప్రకృష్టా రాక్షసా హతాః, 3
బలైకదేశః క్షపితః శేషందుర్గవినాశనమ్.

దుర్గే వినాశితే కర్మ భవే త్సుఖపరిశ్రమమ్, 4
అల్పయత్నేన కార్యేఽస్మిన్ మమ స్యా త్సఫలః శ్రమః.

యో హ్యయం మమ లాఙ్గూలే దీప్యతే హవ్యవాహనః, 5
అస్య సంతర్పణం న్యాయ్యం కర్తు మేభి ర్గృహోత్తమైః.

44. యుద్ధములో తీవ్రపరాక్రమముగల హనుమంతుడు, వారిని చంపివేసి, తిరిగి లంకాపట్టణము చూచుచు, శోకతోమండుచున్న అగ్నితో తేజోమాలికలుగల సూర్యుడువలె ప్రకాశించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే పావకశైత్యంనామ త్రిపఞ్చాశః సర్గః.

---

## చతుఃపఞ్చాశః సర్గః

## లఙ్కాదాహః

1. తరువాత హనుమంతుడు లంకాపట్టణము చూచుచు, కోరికపుట్టి, ఉత్సాహముపెరిగి చేయుటకు మిగిలిన పనినిగూర్చి ఆలోచించెను.

2. ఈ రాక్షసులకు తిరిగి సంతాపమును కలిగించునట్లు చేయవలసిన పని నాకేమి మిగిలియున్నదనుకొనెను.

3. వనమంతయు విరిచివేసినాను. గట్టిరాక్షసులను చంపినాను. సైన్యములో కొంత భాగమును నశింపజేసితిని. కోటను పాడుచేయుట మిగిలియున్నది.

4. కోటను నశింపజేసిన, నా పని మంచిపరిశ్రమ కలదగును. ఈ పనిలో కొంచెము ప్రయత్నించిన నా పడినశ్రమ సఫలమగును.

5. నా శోకలోమండుచున్న అగ్నిహోత్రునకు, ఈ మంచిగృహములతో తృప్తినిచేయుట న్యాయము.

తతః ప్రదీప్తలాఙ్గూలః సవిద్యు దివ తోయదః, 6
భవనాగ్రేషు లఙ్కాయా విచచార మహాకపిః.

గృహాద్గృహం రాక్షసానా ముద్యానానిచ వానరః,
వీక్షమాణో హ్యసంత్రస్తః ప్రాసాదాంశ్చ చచార సః.

అవప్లుత్య మహావేగః ప్రహస్తస్య నివేశనమ్, 8
అగ్నిం తత్ర సునిక్షిప్య శ్వసనేన సమో బలీ.

తతో ఽన్య త్పుప్లువే వేశ్మ మహాపార్శ్వస్య వీర్యవాన్, 9
ముమోచ హనుమా నగ్నిం కాలానలసమప్రభమ్.

వజ్రదంష్ట్రస్యచ తథా పుప్లువే స మహాకపిః, 10
శుకస్య చ మహాతేజాః సారణస్యచ ధీమతః.

తథా చేన్ద్రజితో వేశ్మ దదాహ స మహాకపిః, 11
జమ్బుమాలేః సుమాలేశ్చ దదాహ భవనం తతః.

రశ్మికేతోశ్చ భవనం సూర్యశత్రో స్తథైవచ, 12
హ్రస్వకర్ణస్య దంష్ట్రస్య రోమశస్యచ రక్షసః.

యుద్ధోన్మత్తస్య మత్తస్య ధ్వజగ్రీవస్య రక్షసః, 13
విద్యుజ్జిహ్వస్య ఘోరస్య తథా హస్తిముఖస్యచ.

కరాలస్య విశాలస్య శోణితాక్షస్య చైవహి, 14
కుమ్భకర్ణస్య భవనం మకరాక్షస్య చైవహి.

యజ్ఞశత్రోశ్చ భవనం బ్రహ్మశత్రో స్తథైవచ, 15
నరాన్తకస్య కుమ్భస్య నికుమ్భస్య దురాత్మనః.

వర్జయిత్వా మహాతేజా విభీషణగృహం ప్రతి, 16
క్రమమాణః క్రమేణైవ దదాహ హరిపుఙ్గవః.

6. పిమ్మట మహావానరుడగు హనుమంతుడు మండెడితోకతో, మెఱుపుతోకూడిన మేఘమువలె లంకాపట్టణ భవనములమీద సంచరించెను.

7. ఆ కోతి, రాక్షసుల యింటినుండియింటికి, ఉద్యానమునుండి ఉద్యానమునకు, మేడలనుండిమేడలకు చూచుచు నిర్భయముగ తిరిగెను.

8, 9. మహావేగముతో ప్రహస్తునిగృహముమీదికురికి, అక్కడ బాగుగ నిప్పుముట్టించి వాయువేగముతో మహాపార్శ్వుని భవనముమీది కురికి, ఉక్కువంటి అగ్నినక్కడ ముట్టించెను.

10, 11. అట్లే మహాతేజస్వియైన హనుమంతుడు వజ్రదంష్ట్రుని, శుకుని, సారణుని యిండ్లమీదికురికెను. అటులనే ఇంద్రజిత్తుగృహమును తగులపెట్టెను. తరువాత జంబుమాలిసుమాలుల యిండ్లు తగులబెట్టెను.

12, 13. రశ్మికేతువు, సూర్యశత్రువు, హ్రస్వకర్ణుడు, దంష్ట్రుడు, రోమశుడు, యుద్ధోన్మత్తుడు, మత్తుడు, ధ్వజగ్రీవుడు, విద్యుజ్జిహ్వుడు, హస్తిముఖుడు అను రాక్షసుల భవనముల మీదికురికెను.

14,15,16. కరాళుడు, విశాలుడు, శోణితాక్షుడు, కుమ్భకర్ణుడు, మకరాక్షుడు, యజ్ఞశత్రువు, బ్రహ్మశత్రువు, నరాన్తకుడు, కుంభుడు, దుష్టుడైన నికుంభుడు అను వీరి గృహములను క్రమముగా దాటుచు, విభీషణుని గృహమును మాత్రము వదలి, వానరోత్తముడు తగులబెట్టెను.

తేషు తేషు మహార్హేషు భవనేషు మహాయశాః, 17
గృహే ష్వృద్ధిమతా మృద్ధిం దదాహ స మహాకపిః.

సర్వేషాం సమతిక్రమ్య రాక్షసేన్ద్రస్య వీర్యవాన్, 18
ఆససాదాథ లక్ష్మీవాన్ రావణస్య నివేశనమ్.

తత స్తస్మిన్ గృహే ముఖ్యే నానారత్నవిభూషితే, 19
మేరుమందరసంకాశే సర్వమఙ్గలశోభితే.

ప్రదీప్త మగ్ని ముత్సృజ్య లాఙ్గూలాగ్రే ప్రతిష్ఠితమ్, 20
ననాద హనుమాన్ వీరో యుగాన్తే జలదో యథా.

శ్వసనేన చ సంయోగా దతివేగో మహాబలః, 21
కాలాగ్ని రివ సందీప్తః ప్రావర్ధత హుతాశనః.

ప్రవృద్ధ మగ్నిం పవన స్తేషు వేశ్మ స్వచారయత్, 22
అభూ చ్ఛ్వసన సంయోగా దతివేగో హుతాశనః.

తాని కాఞ్చనజాలాని ముక్తామణిమయానిచ, 23
భవనాని వ్యశీర్యన్త రత్నవన్తి మహాన్తిచ.

తాని భగ్నవిమానాని నిపేతు ర్ధరణీతలే, 24
భవనానీవ సిద్ధానా మమ్బరా త్పుణ్యసంక్షయే.

సంజజ్ఞే తుముల శ్శబ్దో రాక్షసానాం ప్రధావనాత్, 25
స్వగృహస్య పరిత్రాణే భగ్నోత్సాహోర్జితశ్రియామ్.

నూన మేషోఽగ్ని రాయాతః కపిరూపేణ హాఇతి, 26
క్రన్దన్త్యః సహసా పేతుః స్తనంధయ ధరాః స్త్రియః.

17. మహాయశస్వియైన హనుమంతుడు, మంచి విలువగల ఆయాభవనములలో, సర్వసమృద్ధి గలవారి సమృద్ధిని తగులబెట్టెను.

18. పరాక్రమవంతుడై శోభాసంపన్నుడైన హనుమంతుడు, అందఱి యిండ్లు గడచి, రావణభవనమునకు చేరెను.

19,20. వివిధములయిన రత్నము లలంకరించియుండి మేరు మందర పర్వతములనుబోలి, సకలమంగళములతో శోభించుచున్న ఆ ప్రధాన గృహమందు, తోకచివర స్థిరముగానుండి మండుచున్న అగ్నిని ముట్టించి, వీరుడైన హనుమంతుడు ప్రళయకాల మేఘమువలె గర్జించెను.

21. ఆ యగ్ని, వాయువుకూడుటవలన హెచ్చువేగము, పెద్దబలము గలిగి మండుచు, ప్రళయకాలాగ్నివలె వృద్ధిపొందెను.

22. వాయువు, పెరిగిన ఆ అగ్నిని, ఆ యిండ్లలో తిరుగునట్లుచేసెను. వాయువు కలియుటవలన అగ్ని హెచ్చువేగముగలదయ్యెను.

23. ముత్యాల జాలరులు గలిగి, ముత్యములతో, మణులతోనిర్మించిన పెద్దభవనములు కాలి విడిపోయినవి.

24. శిథిలములైన ఆ దివ్యభవనములు నేలమీదకూలిపడి, పుణ్యము తరుగగా ఆకాశమునుండి నేలకుకూలిన సిద్ధుల భవనములవలె నుండెను.

25. తమ తమ గృహముల రక్షించుకొనుటలో ఉత్సాహముపోయి, విస్తారమైన సంపదగలిగియు రాక్షసులు పరుగెత్తుచుండగ సంకులధ్వని బయలుదేరెను.

26. అయ్యో! నిశ్చయముగా అగ్నియే ఈ కోతిరూపములో వచ్చినదని, పాలుత్రాగుచున్న బిడ్డలుగల స్త్రీలు మొఱ్ఱవెట్టుచు వెంటనే క్రిందపడిరి.

కాశ్చి దగ్నిపరీతాఙ్గ్యో హర్మ్యేభ్యో ముక్తమూర్ధజాః, 27
పతన్త్యో రేజిరే భ్రేభ్యః సౌదామిన్య ఇవామ్బరాత్.

వజ్రవిద్రుమవైదూర్య ముక్తారజత సంహితాన్, 28
విచిత్రాన్ భవనా ద్ధాతూన్ స్యన్దమానాన్ దదర్శ సః.

నాగ్ని స్తృప్యతి కాష్ఠానాం తృణానాం చ యథాతథా, 29
హనూమాన్ రాక్షసేన్ద్రాణాం వధే కించి న్నతుష్యతి.

నాగ్నే ర్నాపి విశస్తానాం రాక్షసానాం వసున్ధరా, 30
న హనూమద్విశస్తానాం రాక్షసానాం వసున్ధరా.

క్వచి త్కింశుకసంకాశాః క్వచి చ్ఛాల్మలిసన్నిభాః,
క్వచి త్కుఙ్కుమసంకాశాః శిఖా వహ్నే శ్చకాసిరే. 31

హనూమతా వేగవతా వానరేణ మహాత్మనా, 32
లఙ్కాపురం ప్రదగ్ధం త ద్రుద్రేణ త్రిపురం యథా.

తత స్తు లఙ్కాపురపర్వతాగ్రే 33
సముత్థితో భీమపరాక్రమో ఽగ్నిః,
ప్రసార్య చూడావలయం ప్రదీప్తో
హనూమతా వేగవతా విసృష్టః.

యుగాన్తకాలానలతుల్యవేగః 34
స మారుతో ఽగ్ని ర్వవృధే దివిస్పృక్,
విధూమరశ్మి ర్భవనేషు సక్తో
రక్షః శరీరాజ్యసమర్పితార్చిః.

27. అగ్ని చుట్టుముట్టిన శరీరములతో జుట్టు విరిసిపోయిన కొందఱు స్త్రీలు మేడలనుండి క్రిందికిపడుచు ఆకాశములో మేఘములనుండి పడుచున్న మెఱుపు తీగలవలె ఒప్పిరి.

28. వజ్రములతో, వైదూర్యములతో, ముత్యములతో, వెండితో కూడినవై విచిత్ర ధాతువులు (రంగురాళ్లు) భవనములనుండి జాలువాఱగా, కపిచూచెను.

29. అగ్నిహోత్రుడు, కట్టెలకు, గడ్డిపరకలకు తృప్తిపడనట్లు, హనుమంతుడు, రాక్షసోత్తముల నెందఱను చంపినను కొంచెము కూడ తృప్తిపడుటలేదు.

30. భూమి, అగ్నికిని చంపబడిన రాక్షసులకును తృప్తినొందుటలేదు. హనుమంతుడు చంపిన రాక్షసులకు భూమి తృప్తిపడుటలేదు. (ఈ శ్లోకములో మొదటి భాగము అన్ని ప్రతులలోను లేదు.)

31. అగ్నిహోత్రపు మంటలు, ఒకచోట మోదుగు పూవులవలెను, ఒకచోట బూరుగుపూవులవలెను, ఒకచోట కుంకుమ పూవులవలెను ప్రకాశించెను.

32. మహాత్ముడు, వానరుడు అగు హనుమంతుడు వేగవంతుడై లంకాపురమును తగులబెట్టుట, రుద్రుడు త్రిపురములను తగులబెట్టినట్లుండెను.

33. అంతట హనుమంతుడు వేగముతో వదలిపెట్టగా, లంకాపట్టణమను పర్వతముచివర, భయంకరప్రతాపముతో చెలరేగిన అగ్ని, జ్వాలల వలయమును ప్రసరింపచేయుచు ముండెను.

34. వాయుసహితమైన అగ్ని, ప్రళయకాలాగ్నితో సమానమైన వేగముతో ఆకాశమునుతాకుచు, రాక్షసగృహములలో తగుల్కొని, రాక్షసుల శరీరములనునేతితో మంటలులేచి, పొగలు రశ్మిలులేకుండ వృద్ధిపొందెను.

ఆదిత్యకోటీసదృశః సుతేజా 35
లఙ్కాం సమస్తాం పరివార్య తిష్ఠన్,
శబ్దై రనేకై రశనిప్రరూఢై
ర్భింద న్నివాణ్డం ప్రబభౌ మహాగ్నిః.
తత్రామ్బరా దగ్ని రతిప్రవృద్ధో 36
రూక్షప్రభః కింశుకపుష్పచూడః,
నిర్వాణధూమాకులరాజయశ్చ
నీలోత్పలాభాః ప్రచకాశిరే ఽభ్రాః.
వజ్రీ మహేన్ద్ర స్త్రిదశేశ్వరో వా 37
సాక్షా ద్యమో వా వరుణో ఽనిలో వా,
రుద్రో ఽగ్ని రర్కో ధనదశ్చ సోమో
న వానరో ఽయం స్వయమేవ కాలః.
కిం బ్రహ్మణః సర్వపితామహస్య 38
సర్వస్య ధాతు శ్చతురాననస్య,
ఇహాగతో వానర రూపధారీ
రక్షోపసంహారకరః ప్రకోపః.
కిం వైష్ణవం వా కపిరూప మేత్య 39
రక్షోవినాశాయ పరం సుతేజః,
అనన్త మవ్యక్త మచిన్త్య మేకం
స్వమాయయా సాంప్రత మాగతం వా.
ఇత్యేవ మూచు ర్బహవో విశిష్టా 40
రక్షోగణా స్తత్ర సమేత్య సర్వే,
సప్రాణిసఙ్ఘాం సగృహాం సవృక్షాం
దగ్ధాం పురీం తాం సహసా సమీక్ష్య.

35. పెద్దఅగ్ని, కోటిసూర్యులతో సమానముగ మంచితేజస్సుతో లంకాపట్టణమంతయు అలముకొనియుండి, పిడుగులవలె బయలుదేరిన అనేక విధములయినచప్పుళ్ళతో బ్రహ్మాండమును బ్రద్దలుచేయుచున్నట్లుగ మిక్కిలిప్రకాశించెను.

36. అచ్చట అగ్ని పరుషమైన కాంతితో మోదుగుపువ్వులవంటి జ్వాలలు కలదై, ఆకాశమువఱకు హెచ్చుగా పెరిగిపోయెను. ప్రళయకాల ధూమపంక్తులు, నల్లకలువలవంటి మేఘములై ఒప్పినవి.

37. ఈతడు వానరుడుకాడు. దేవతాప్రభువు, వజ్రాయుధ ధారియైన మహేన్ద్రుడో, సాక్షాత్తు యముడో, వరుణుడో, వాయువో, రుద్రుడో, అగ్నియో, సూర్యుడో, కుబేరుడో, చంద్రుడో, లేక స్వయముగా కాలుడో కావలయును.

38. అందఱకు పితామహుడు, సమస్తమునకు సృష్టికర్త చతుర్ముఖుడు అగుబ్రహ్మదేవుని కోపము రాక్షససంహారముచేయునదియై వానరరూపము దాల్చి యిక్కడకు వచ్చియైన యుండవలెను.

39. అనన్తమైనది, తెలియరానిది, ఊహింపరానిది, అద్వితీయమైనది ఉత్కృష్టమై వైష్ణవమైన (విష్ణుమూర్తి సంబంధమైన) ది అగు ఉత్తమ తేజస్సు రాక్షసులను నశింపజేయుటకై తనమాయచే వానరరూపముదాల్చి వచ్చెనేమో?

40. ప్రాణి సమూహములతో, ఇండ్లతో, వృక్షములతోసహా, ఆకస్మికముగ తగులబడిపోయిన లంకాపట్టణమును చూచి, అనేకమంది రాక్షసులు గుంపులుకూడి పైవిధముగా అనుకొనిరి.

తతస్తు లఙ్కా సహసా ప్రదగ్ధా 14
సరాక్షసా సాశ్వరథా సనాగా,
సపక్షిసఙ్ఘా సమృగా సవృక్షా
రురోద దీనా తుములం సశబ్దమ్.

హా తాత హా పుత్రక కాన్త మిత్ర 42
హా జీవితం భోగయుతం సుపుణ్యమ్,
రక్షోభి రేవం బహుధా బ్రువద్భిః
శబ్దః కృతో ఘోరతరః సుభీమః.

హుతాశనజ్వాలసమావృతా సా 43
హతప్రవీరా పరివృత్తయోధా,
హనూమతః క్రోధవశాభిభూతా
బభూవ శాపోపహతేవ లఙ్కా.

స సంభ్రమత్రస్త విషణ్ణరక్షసాం 44
సముజ్జ్వలజ్జ్వాలహుతాశనాఙ్కితామ్,
దదర్శ లఙ్కాం హనుమాన్ మహామనాః
స్వయంభుకోపోపహతా మివావనిమ్.

భఙ్క్త్వా వనం పాదపరత్న సంకులం 45
హత్వా తు రక్షాంసి మహాన్తి సంయుగే,
దగ్ధ్వా పురీం తాం గృహరత్నమాలినీమ్
తస్థౌ హనూమాన్ పవనాత్మజః కపిః.

త్రికూట శృంగాగ్రతలే విచిత్రే 46
ప్రతిష్ఠితో వానర రాజసింహః,
ప్రదీప్తలాఙ్గూల కృతార్చిమాలీ
వ్యరాజ తాదిత్య ఇవాంశుమాలీ.

41. అంతట, హఠాత్తుగా తగులబడిపోయిన లంకాపట్టణము, రాక్షసులతో, గుఱ్ఱములతో, రథములతో, ఏనుగులతో, పక్షిసంఘములతో మృగములతో, వృక్షములతో సహా దీనముగ పెద్దపెట్టున ఏడ్చెను.

42. అయ్యో తండ్రీ ! అయ్యో కొడుకా ప్రియుడా! స్నేహితుడా! భోగములుగల పుణ్యజీవితమా! ఈ విధముగా రాక్షసులు, బహువిధములుగ పలుకుచు అతి ఘోరముగ భయంకరమైనధ్వని చేసినారు.

43. లంకాపురి, హనుమంతుని కోపముచే తిరస్కరింపబడి, అగ్నిహోత్రజ్వాలతో చుట్టబడి, వీరులు దెబ్బతిని, యోధులు తిరిగిపోయి, శాపముచే దెబ్బతిన్నట్లు అయిపోయెను.

44. హనుమంతుడు చూచుసరికి లంకాపట్టణము కంగారుతో భయపడి దుఃఖించుచున్న రాక్షసులతోగూడి అగ్నిహోత్రుని మండుచున్న మంట లలముకొని, బ్రహ్మదేవుని కోపముచే దెబ్బతినిన భూమివలె ఉండెను.

45. వాయుసుతుడైన హనుమంతుడు క్రోధియై రత్నములవంటి వృక్షములతో నిండిన ఉద్యానవనమును విఱిచి, యుద్ధములో పెద్ద పెద్ద రాక్షసులను చంపి, మంచియిండ్ల వరుసలుగల ఆ పట్టణమును తగులబెట్టి ఊరకుండెను.

46. విచిత్రమైన త్రికూట పర్వతశిఖరాగ్రప్రదేశమున సింహమువలె నిలిచియున్న వానరోత్తముడు, తోక చివరమందుచున్న అగ్నికలవాడై, కిరణమాలికలు గల సూర్యుడువలె ప్రకాశించెను.

స రాక్షసాం స్తాన్ సుబహూంశ్చ హత్వా 47
వనంచ భఙ్క్త్వాబహుపాదపం తత్,
విసృజ్య రక్షో భవనేషు చాగ్నిం
జగామ రామం మనసా మహాత్మా.

తతస్తు తం వానరవీరముఖ్యం 48
మహాబలం మారుతతుల్య వేగమ్,
మహామతిం వాయుసుతం వరిష్ఠం
ప్రతుష్టువు ర్దేవగణాశ్చ సర్వే.

భఙ్క్త్వా వనం మహాతేజా హత్వా రక్షాంసి సంయుగే, 49
దగ్ధ్వా లంకాపురీం రమ్యాం రరాజ స మహాకపిః.

తత్ర దేవా స్సగంధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః, 50
దృష్ట్వా లఙ్కాం ప్రదగ్ధాం తాం విస్మయం పరమంగతాః.

తం దృష్ట్వా వానరశ్రేష్ఠం హనుమన్తం మహాకపిమ్, 51
కాలాగ్ని రితి సంచింత్య సర్వభూతాని తత్రసుః.

దేవాశ్చ సర్వే మునిపుఙ్గవాశ్చ 52
గంధర్వవిద్యాధరకింనరాశ్చ,
భూతాని సర్వాణి మహాన్తి తత్ర
జగ్ముః పరాం ప్రీతి మతుల్యరూపామ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే వాల్మీకీయే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాణ్డే లఙ్కాదాహోనామ
చతుః పఞ్చాశః సర్గః

47. మహాత్ముడైన హనుమంతుడు చాలమంది రాక్షసులను చంపి వనములో ఉన్న చాలచెట్లు విఱిచి, రాక్షసుల యిండ్లలో నిప్పు ముట్టించి, మనస్సులో రాముని దగ్గఱకు వెళ్ళెను. ఈ పనులు అయినవెంటనే రాముని స్మరించెనని భావము.

48. అంతట, వానవీరులలో శ్రేష్ఠుడు, గొప్పబలశాలి, వాయువుతో సమానమయిన వేగముగలవాడు, గొప్పబుద్ధిమంతుడు ఉత్తమోత్తముడు అగు వాయుసుతుని హనుమంతుని దేవతాగణములన్నియు స్తోత్రము చేసినవి.

49. ఆ మహావానరుడు వనమునువిరిచి, యుద్ధములో రాక్షసులను చంపి, అందమైన లంకాపట్టణమునుకాల్చి ప్రకాశించెను.

50. అక్కడ దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులును, లంకా పట్టణము తగులబడుటచూచి, పెద్దగ ఆశ్చర్యపడిరి.

51. భూతములన్నియు, వానరోత్తముడైన హనుమంతుడను పెద్ద కోతినిచూచి, ప్రళయకాలాగ్నియనుకొని భయపడినవి.

52. దేవతలు, మునిశ్రేష్ఠులందఱు, గంధర్వులు, విద్యాధరులు, కిన్నరులు, సమస్తమైన మహాభూతములు, అక్కడ వేర్వేఱుగ మహానందము నొందిరి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే వాల్మీకీయే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
లంకాదాహోనామ చతుః పఞ్చాశః సర్గః

## పఞ్చపఞ్చాశః సర్గః

# హనూమద్విభ్రమః

లఙ్కాం సమస్తాం సందీప్య లాంగూలాగ్నిం మహాబలః, 1
నిర్వాపయామాస తదా సముద్రే హరిసత్తమః.

సందీప్యమానాం విధ్వస్తాం త్రస్తరక్షోగణాం పురీమ్, 2
అవేక్ష్య హనుమాన్ లఙ్కాం చిన్తయామాస వానరః.

తస్యాభూ త్సుమహాం స్త్రాసః కుత్సా చాత్మ న్యజాయత, 3
లఙ్కాం ప్రదహతా కర్మ కింస్వి త్కృత మిదం మయా.

ధన్యా స్తే పురుషశ్రేష్ఠా యే బుద్ధ్యా కోప ముత్థితమ్, 4
నిరున్ధన్తి మహాత్మానో దీప్త మగ్ని మివామ్భసా.

క్రుద్ధః పాపం నకుర్యా త్కః క్రుద్ధో హన్యా ద్గురూనపి, 5
క్రుద్ధః పరుషయా వాచా నరః సాధూ నధిక్షిపేత్.

వాచ్యావాచ్యం ప్రకుపితో నవిజానాతి కర్హిచిత్, 6
నాకార్య మస్తి క్రుద్ధస్య నావాచ్యం విద్యతే క్వచిత్.

యః సముత్పతితం క్రోధం క్షమయైవ నిరస్యతి, 7
యథోరగ స్త్వచం జీర్ణాం సవై పురుష ఉచ్యతే.

ధిగస్తు మాం సుదుర్బుద్ధిం నిర్లజ్జం పాపకృత్తమమ్, 8
అచిన్తయిత్వా తాం సీతా మగ్నిదం స్వామిఘాతకమ్.

## పఞ్చపఞ్చాశః సర్గః

# హనూమద్విభ్రమః

1. మహాబలుడగు హనుమంతుడు, లంకాపట్టణమంతయు అంటించి, తోకయందున్న అగ్నిని సముద్రములో చల్లార్చెను.

2. హను[illegible] మండిపోవుచు, ధ్వంసమై, భయపడిపోయిన రాక్షసగణములుగల లంకాపురినిచూచి ఇట్లు ఆలోచించెను.

3. అతనికి పెద్దభయముకలిగెను. తనమీద అసహ్యముకూడ కలిగెను. లంకాపట్టణమును తగులబెట్టుట అను నీ పని నే నెందులకు చేసితినను కొనెను.

4. ఏమహాత్ములు పైకిలేచినకోపమును బుద్ధిచే, మండెడి అగ్నిని నీటితో అణచినట్లు అణచివేయుదురో, ఆ పురుషశ్రేష్ఠులు ధన్యులు.

5. కోపగించువాడెవడు పాపముచేయకుండును ? కోపించినవాడు గురువులనుకూడ చంపివేయును. కోపముతెచ్చుకొన్ననరుడు కఠినమైన పలుకులతో సజ్జనులను నిందించును.

6. హెచ్చుకోపించినవాడేవిధముగను మాటాడతగినది, తగనిది యెఱుగలేడు. కోపించినవాడు చేయనిపని యుండదు. ఎక్కడను మాటాడనిదికూడ ఉండదు.

7. ఎవడు హెచ్చుగ బయలుదేరినకోపమును, పాము శిథిలమైన కుబుసమును దూరముచేసినట్లు, శాంతితో దూరముచేయునో వాడే పురుషుడనబడును.

8. నేను చాల దుర్బుద్ధిగలవాడను, సిగ్గులేనివాడను, హెచ్చుగ పాపములు చేసినవాడను, సీతాదేవినిగూర్చి ఆలోచింపకుండ నిప్పుముట్టించి ప్రభువునకు ఘాతచేసినవాడను ఛీ! నాబ్రతుకు!

యది దగ్ధా త్వియం లఙ్కా నూన మార్యాపి జానకీ, 9
దగ్ధా తేన మయా భర్తు ర్హతంకార్య మజానతా.

యదర్థ మయ మారమ్భ స్తత్కార్య మవసాదితమ్, 10
మయాహి దహతా లఙ్కాం న సీతా పరిరక్షితా.

ఈషత్కార్య మిదం కార్యం కృత మాసీ న్న సంశయః, 11
తస్య క్రోధాభిభూతేన మయా మూలక్షయః కృతః.

వినష్టా జానకీ నూనం నహ్యదగ్ధః ప్రదృశ్యతే, 12
లఙ్కాయాం కశ్చి దుద్దేశః సర్వా భస్మీకృతా పురీ.

యది త ద్విహతం కార్యం మమ ప్రజ్ఞా విపర్యయాత్, 13
ఇహైవ ప్రాణసన్న్యాసో మమాపి హ్యద్య రోచతే.

కి మగ్నౌ నిపతా మ్యద్య ఆహోస్వి ద్బడబాముఖే, 14
శరీర మాహో సత్త్వానాం దద్మి సాగరవాసినామ్.

కథంహి జీవతా శక్యో మయా ద్రష్టుం హరీశ్వరః, 15
తౌ వా పురుషశార్దూలౌ కార్యసర్వస్వఘాతినా.

మయా ఖలు తదేవేదం రోషదోషా త్ప్రదర్శితమ్, 16
ప్రథితం త్రిషు లోకేషు కపిత్వ మనవస్థితమ్.

ధిగస్తు రాజసంభావ మనీశ మనవస్థితమ్, 17
ఈశ్వరేణాపి య ద్రాగా న్మయా సీతా న రక్షితా.

9. నేను ఈ లంకాపట్టణము అంతయు తగులపెట్టినపుడు, పూజ్యురాలైన సీతయు తగులబడియుండును. తెలివితక్కువవాడనై నేను ప్రభుకార్యమును ధ్వంసముచేసినాను.

10. నేను దేనికై దీనినారంభించినానో, ఆపని ధ్వంసమైపోయినది. లంకాపట్టణమును నేను తగులబెట్టినపుడు సీతాదేవిని రక్షింపలేదు.

11. ఈ చేసినపని తక్కువపని. సందేహములేదు. రావణునిమీది కోపము ఆవరించి నేను మూలవినాశనము చేసినాను.

12. జానకీదేవి తప్పక నశించియుండును. లంకలో తగులబడని ప్రదేశమేదియు కనబడుటలేదు. పట్టణమంతయు భస్మము చేయబడినది.

13. నా తెలివితక్కువవలన ఆ పనియే జరిగియున్నచో, నేను కూడ ప్రాణములు వదలివేయుటయే మంచిది.

14. ఇప్పుడే అగ్నిలో దుముకుదునా ? లేక బడబాగ్నిలో పడుదునా ? లేదా సముద్రములో ఉన్న జంతువులకు శరీరమునిచ్చివేయుదునా ?

15. కార్యమునంతను ధ్వంసముచేసిన నేను బ్రతికియుండి, వానరరాజగు సుగ్రీవుని ఎట్లుచూడగలను ? నరులలో పెద్దపులులవంటి రామలక్ష్మణుల నెట్లు చూడగలను ?

16. కోపదోషమువలన నేను, మూడులోకములలోను ప్రసిద్ధమైయున్న చంచలమైన కోతిచేష్టను చూపించినాను.

17. ఛీ ! నిగ్రహములేకుండ, స్థైర్యములేకుండ చేసెడి ఈ రాజసభావమెందులకు ? నేను ఈ రాజసభావము మీది ప్రీతిచే, నిగ్రహముకలవాడనైయుండికూడ, సీతాదేవిని రక్షింపకపోతిని.

వినష్టాయాం తు సీతాయాం తా వుభౌ వినశిష్యతః, 18
తయో ర్వినాశే సుగ్రీవః సబన్ధు ర్వినశిష్యతి.

ఏతదేవ వచః శ్రుత్వా భరతో భ్రాతృవత్సలః, 19
ధర్మాత్మా సహ శత్రుఘ్నః కథం శక్ష్యతి జీవితుమ్.

ఇక్ష్వాకువంశే ధర్మిష్ఠే గతే నాశ మసంశయమ్, 20
భవిష్యన్తి ప్రజాః సర్వాః శోకసన్తాపపీడితాః.

తదహం భాగ్యరహితో లుప్తధర్మార్థసంగ్రహః, 21
రోషదోషపరీతాత్మా వ్యక్తం లోకవినాశనః.

ఇతి చింతయత స్తస్య నిమిత్తా న్యుపపేదిరే, 22
పూర్వమ ప్యుపలబ్ధాని సాక్షా త్పున రచిన్తయత్.

అథవా చారు సర్వాఙ్గీ రక్షితా స్వేన తేజసా, 23
న నశిష్యతి కల్యాణీ నాగ్ని రగ్నౌ ప్రవర్తతే.

నహి ధర్మాత్మన స్తస్య భార్యా మమితతేజసః, 24
స్వచారిత్రాభిగుప్తాం తాం స్ప్రష్టు మర్హతి పావకః.

నూనం రామప్రభావేన వైదేహ్యాః సుకృతేన చ, 25
యన్మాం దహనకర్మాయం నాదహ ద్ధవ్యవాహనః.

త్రయాణాం భరతాదీనాం భ్రాతౄణాం దేవతాచ యా, 26
రామస్యచ మనఃకాంతా సా కథం వినశిష్యతి.

యద్వా దహనకర్మాయం సర్వత్ర ప్రభు రవ్యయః, 27
న మే దహతి లాఙ్గూలం కథ మార్యాం ప్రధక్ష్యతి.

18. సీతాదేవి నశించినపుడు, రామలక్ష్మణులిద్దరు నశింతురు. వారిరువురు నశించిన, బంధువులతోసహా సుగ్రీవుడు నశించును.

19. ఈ మాటవిని, సోదరప్రేమగలవాడు, ధర్మాత్ముడు అగు భరతుడు శత్రుఘ్నునితో కూడ ఎట్లు బ్రదికి యుండగలడు?

20. ధర్మతత్పరమైన ఇక్ష్వాకువంశము నశించిపోయినపుడు, ప్రజ లందఱు దుఃఖసంతాపముచే నిస్సంశయముగ పీడింపబడుదురు.

21. అందువలన నేను, అదృష్టహీనుడనై, ధర్మార్థముల సంచయము లోపించినవాడనై, కోపదోషము అలముకొన్న మనస్సుగలవాడనై, స్పష్టముగ లోకములను నశింపజేసినవాడనైతిని.

22. ఈ విధముగ ఆలోచించు హనుమంతునకు, ఇదివఱకు ప్రత్యక్ష ముగ చూడబడిన మంచిశకునములు కానవచ్చినవి.

23. లేదా, అందమైన సకలావయవములుగల ఆ మంగళరూపిణియైన సీత, తన తేజస్సుచేతనే రక్షింపబడినది. ఆమెనశింపదు. అగ్ని, అగ్ని నేమియూ చేయలేదు.

24. ధర్మాత్ముడు, మహాతేజశ్శాలియైన రాముని భార్యను, తన సచ్చరిత్రముచే రక్షింపబడుచున్నదానిని, అగ్ని ముట్టుకొనజాలడు.

25. తగులబెట్టుటయే పనిగాగల అగ్ని నన్ను మండింపకపోవుట నిశ్చయముగ రామునిప్రభావముచేత, సీతాదేవి సుకృతముచేతనే.

26. ఎవతె, భరతుడు మొదలయిన సోదరులు ముగ్గురకు దేవతయో, రామునిమనస్సునకు ప్రియురాలో, ఆసీత ఎట్లు నశించును?

27. లేదా, అన్నిచోట్ల తగులబెట్టు సామర్థ్యముగలిగి నశింపని అగ్ని, నాతోకనే తగులబెట్టుటలేదే! సీతాదేవినెట్లు తగులబెట్టును?

పున శ్చాచిన్తయ త్తత్ర హనుమా న్విస్మిత స్తదా, 28
హిరణ్యనాభస్య గిరే ర్జలమధ్యే ప్రదర్శనమ్.

తపసా సత్యవాక్యేన అనన్యత్వాచ్చ భర్తరి, 29
అపి సా నిర్దహే దగ్నిం న త మగ్నిః ప్రధక్ష్యతి.

స తథా చింతయ స్తత్ర దేవ్యా ధర్మపరిగ్రహమ్, 30
శుశ్రావ హనుమాన్ వాక్యం చారణానాం మహాత్మనామ్.

అహో ఖలు కృతం కర్మ దుష్కరం హి హనూమతా, 31
అగ్నిం విసృజతాభీక్ష్ణం భీమం రాక్షససద్మని.

ప్రపలాయితరక్షః స్త్రీబాలవృద్ధసమాకులా, 32
జనకోలాహలధ్మాతా క్రన్దన్తీ వాద్రికన్దరే.

దగ్ధేయం నగరీ సర్వా సాట్టప్రాకారతోరణా, 33
జానకీ నచ దగ్ధేతి విస్మయో ఽద్భుతఏవ నః.

ఇతి శుశ్రావ హనుమాన్ వాచం తా మమృతోపమామ్, 34
బభూవ చాస్య మనసో హర్ష స్తత్కాలసంభవః.

స నిమిత్తై శ్చ దృష్టార్థైః కారణై శ్చ మహాగుణైః, 35
ఋషివాక్యైశ్చ హనుమా నభవ త్ప్రీతమానసః.

28. అప్పుడక్కడ హనుమంతు డాశ్చర్యపడుచు, నీటిమధ్య మైనాకపర్వతము కనబడుటనుగూర్చి తిరిగి ఆలోచించెను.

29. తపస్సుచేతను, సత్యముపలుకుటచేతను, భర్తవిషయమున ఏకాగ్రచిత్తయై యుండుటచేతను, పనివచ్చినసీతయే అగ్నినితగులబెట్టును గాని, అగ్నిహోత్రుడామెను తగులబెట్టలేడు.

30. హనుమంతుడక్కడ జానకీదేవి ధర్మతత్పరతను గూర్చి ఆ విధముగ ఆలోచించుచుండగా, మహాత్ములయిన చారణుల ఈ క్రింది మాటను వినెను.

31. అహా! హనుమంతుడు రాక్షస గృహములో భయంకరమై తెరపిలేని నిప్పుముట్టించి, ఇతరులకు చేయరానిపని చేసినాడుగదా!

32. లంకాపురి, పరుగెత్తి పోవుచున్న రాక్షసస్త్రీలతో, పిల్లలతో, ముదుసళ్లతో చెల్లాచెదరై, జనులకోలాహలముతో పూరితమై పర్వత గుహలో మొఱ్ఱపెట్టుచున్నట్లున్నది.

33. అంతస్థులతో, ప్రాకారములతో బహిర్ద్వారములతోసహ లంకా పట్టణము తగులబడినను, జానకీదేవి తగులబడకుండుట, మనకు ఆశ్చర్యము, అద్భుతము అనిపించుచున్నది.

34. హనుమంతుడు అమృతముతో సమానమయిన ఆ మాట వినెను. దానితో తాత్కాలికముగ ఆపని మనస్సునకు సంతోషము కలిగెను.

35. కనబడిన ఫలములుగల మంచిశకునములచేతను, గొప్పగుణములు గల కారణములచేతను, ఋషుల మాటలచేతను, హనుమంతుడు మనస్సులో సంతసించెను.

తతః కపిః ప్రాప్తమనోరథార్థ 36
స్తా మక్షతాం రాజసుతాం విదిత్వా,
ప్రత్యక్షత స్తాం పునరేవ దృష్ట్వా
ప్రతిప్రయాణాయ మతిం చకార.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాండే హనూమద్విభ్రమో నామ
పఞ్చపఞ్చాశః సర్గః.

---

## షట్పఞ్చాశః సర్గః

# ప్రతిప్రయాణోత్పతనమ్

తత స్తాం శింశపామూలే జానకీ పర్యవస్థితామ్, 1
అభివాద్యాబ్రవీ ద్దిష్ట్యా పశ్యామి త్వా మిహాక్షతామ్.

తత స్తం ప్రస్థితం సీతా వీక్షమాణా పునఃపునః, 2
భర్తృస్నేహాన్వితం వాక్యం హనూమన్త మభాషత.

కామ మస్య త్వమేవైకః కార్యస్య పరిసాధనే, 3
పర్యాప్తః పరవీరఘ్న యశస్య స్తే బలోదయః.

శరై స్తు సంకులాం కృత్వా లఙ్కాం పరబలార్దనః, 4
మాం నయే ద్యది కాకుత్స్థః త త్తస్య సదృశం భవేత్.

త ద్యథా తస్య విక్రాన్త మనురూపం మహాత్మనః, 5
భవే దాహవశూరస్య తథా త్వ ముపపాదయ.

36. అంతట హనుమంతుడు, కోరిన ప్రయోజనము సఫలమై, రాజసుత జానకి చెక్కుచెదరలేదని తెలిసికొని, ఆమెను ప్రత్యక్షముగచూచి తిరుగుప్రయాణము చేయవలెనని యనుకొనెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమద్విధ్రమోనామ పఞ్చపఞ్చాశః సర్గః.

---

## షట్పఞ్చాశః సర్గః

# ప్రతిప్రయాణోత్పతనమ్

1. తరువాత శింశపావృక్షము మొదటఉన్న జానకీదేవికి నమస్కరించి, అదృష్టముచే నీవిక్కడ చెక్కుచెదరకుండ ఉండుట చూచుచుంటినని యనెను.

2. అంతట తిరిగిపోనైయున్న హనుమంతుని, సీతాదేవి మాటిమాటికి చూచుచు, భర్తమీది ప్రేమతోగూడినమాట హనుమంతునితో ఇట్లనెను.

3. శత్రువీరులను హతమార్చువాడా! ఈ కార్యమును సాధించుటలో నీ వొక్కడవే సరిపడినవాడవు. కీర్తినికలిగించు బలాభివృద్ధి నీకు కలదు.

4. పరబలమును త్రొక్కివేయు రాముడు, లంకాపురిని బాణములచే చిందర వందరచేసి, నన్ను తీసికొనిపోయినచో అది అతనికి తగియుండును.

5. మహాత్ముడై యుద్ధశూరుడైన ఆ రాముడెట్లు పరాక్రమించుట ఆతనికి తగియుండునో, ఆ విధముగ నీవు తెలుపుము.

తదర్థోపహితం వాక్యం ప్రశ్రితం హేతుసంహితమ్, 6
నిశమ్య హనుమాం స్తస్యా వాక్య ముత్తర మబ్రవీత్.

క్షిప్ర మేష్యతి కాకుత్స్థో హర్యృక్షప్రవరై ర్వృతః, 7
యస్తే యుధి విజిత్యారీన్ శోకం వ్యపనయిష్యతి.

ఏవ మాశ్వాస్య వైదేహీం హనుమా న్మారుతాత్మజః, 8
గమనాయ మతిం కృత్వా వైదేహీ మభ్యవాదయత్.

తతః స కపిశార్దూలః స్వామిసందర్శనోత్సుకః, 9
ఆరురోహ గిరిశ్రేష్ఠ మరిష్ట మరిమర్దనః.

తుఙ్గపద్మకజుష్టాభి ర్నీలాభి ర్వనరాజిభిః, 10
సోత్తరీయ మివామ్భోదైః శృఙ్గాంతర విలమ్బిభిః.

బోధ్యమాన మివ ప్రీత్యా దివాకరకరై శ్శుభైః, 11
ఉన్మిషన్త మివోద్ధూతై ర్లోచనై రివ ధాతుభిః.

తోయౌఘనిస్స్వనై ర్మన్ద్రైః ప్రాధీత మివ సర్వతః, 12
ప్రగీత మివ విస్పష్టై ర్నానాప్రస్రవణస్వనైః.

దేవదారుభి రత్యుచ్చై రూర్ధ్వబాహు మివ స్థితమ్, 13
ప్రపాత జలనిర్ఘోషైః ప్రాక్రుష్ట మివ సర్వతః.

వేపమాన మివ శ్యామైః కమ్పమానైః శరద్వనైః, 14
వేణుభి ర్మారుతోద్ధూతైః కూజన్త మివ కీచకైః.

6. మంచి అర్థముతోకూడినది, వినయముతో ఒప్పినది, కారణములతోకూడినది అగు ఆమాటవిని హనుమంతుడు ఆమెకిట్లు బదులుపలికెను.

7. రామచంద్రుడు వానరభల్లూకవీరులతోకూడి శీఘ్రముగ ఇక్కడికి వచ్చి, యుద్ధములో శత్రువులనుజయించి, నీ దుఃఖమును పోగొట్టగలడు.

8. వాయుసుతుడు హనుమంతుడు, సీత నీవిధముగ ఓదార్చి ప్రయాణమునకు నిశ్చయించుకొని, సీతాదేవికి నమస్కరించెను.

9. అంతట శత్రుమర్దనుడైన కపిసత్తముడు, ప్రభువును చూచుటకు తహతహపడుచు, అరిష్టమను పర్వతశ్రేష్ఠము నెక్కెను.

10. ఆపర్వతము పెద్దపద్మకములుంగలవి, నల్లనివి అగు వనపంక్తులతో శిఖరములమధ్య వ్రేలాడుచున్న మేఘములతో ఉత్తరీయము (పైబట్ట) వేసికొన్నట్లుండెను.

11. ప్రీతిచే, శుభకరమైన సూర్యకిరణములవలన మేలుకొలుపబడుచున్నట్లుండెను. మీదికెగురుచున్న రంగురాళ్లతో కన్నులు తెఱచినట్లుండెను.

12. మంద్రధ్వని (మధ్యమస్వరము) గల నీటిచప్పుళ్లతో అంతట వేదము చదువుచున్నట్లుండెను. వివిధములయిన సెలయేళ్లచప్పుళ్లచే విస్పష్టముగ (తారస్వరముతో) సామగానము చేయుచున్నట్లుండెను.

13. ఎత్తయిన దేవదారు వృక్షములచే చేతులు మీదికెత్తినట్లుండెను. చరియలమీదనుండిపడే నీటిచప్పుళ్లచే అంతట మొఱపెట్టుచున్నట్లుండెను.

14. కదలుచున్న నల్లనైన రెల్లువనములచే వణకుచున్నట్లుండెను. వాయువుచే కదలింపబడి ధ్వనిచేయుచున్న బొంగువెదుళ్లతో కూతకూయుచున్నట్లుండెను.

నిఃశ్వసన్త మివామర్షా ద్ఘోరై రాశీవిషోత్తమైః, 15
నీహారకృతగమ్భీరై ర్ధ్యాయన్త మివ గహ్వరైః.

మేఘపాదనిభైః పాదైః ప్రక్రాన్త మివ సర్వతః, 16
జృమ్భమాణ మివాకాశే శిఖరై రభ్రశాలిభిః.

కూటైశ్చ బహుధా కీర్ణైః శోభితం బహు కన్దరైః, 17
సాలతాలాశ్వకర్ణైశ్చ వంశైశ్చ బహుభిర్వృతమ్.

లతావితానై ర్వితతైః పుష్పవద్భి రలంకృతమ్, 18
నానామృగగణాకీర్ణం ధాతునిష్యన్దభూషితమ్.

బహుప్రస్రవణోపేతం శిలాసంచయసంకటమ్, 19
మహర్షియక్షగన్ధర్వ కిన్నరోరగసేవితమ్.

లతాపాదపసంబాధం సింహాధ్యుషితకన్దరమ్, 20
వ్యాఘ్రసంఘసమాకీర్ణం స్వాదుమూల ఫలోదకమ్.

త మారురోహ హనుమాన్ పర్వతం ప్లవగోత్తమః, 21
రామదర్శన శీఘ్రేణ ప్రహర్షే ణాభిచోదితః.

తేన పాదతలాక్రాన్తా రమ్యేషు గిరిసానుషు, 22
సఘోషాః సమశీర్యన్త శిలాశ్చూర్ణీకృతా స్తతః.

స త మారుహ్య శైలేన్ద్రం వ్యవర్ధత మహాకపిః, 23
దక్షిణా దుత్తరం పారం ప్రార్థయన్ లవణామ్భసః.

15. భయంకరమైన సర్పశ్రేష్ఠములచే, అమర్షముతో నిట్టూర్పులు విడుచుచున్నట్లుండెను. మంచుచే గంభీరములైన గండశిలలచే ధ్యానము చేయుచున్నట్లుండెను.

16. మేఘములపాదములతో సమానమైన పాదములతో అంతటను నడచుచున్నట్లుండెను. (పాదములనగా పెద్దకొండనుబట్టి కాళ్ళవలెసాగిన చిన్న కొండలు) ఆకాశములో ప్రకాశించుచున్న శిఖరములచే ఆకాశములో వ్యాపించుచున్నట్లుండెను.

17. అనేకవిధములుగ చెదరియుండి, చాలగుహలుగల శిఖరములతో ఒప్పుచుండెను. మద్ది, తాడి, గుజ్జుపుచెవిచెట్లతో, చాలవెదురుపొదలతో చుట్టుముట్టియుండెను.

18. పుష్పించి విస్తరించిన లతలజొంపములతో అలంకరింపబడి యుండెను. వివిధములయిన మృగములగుంపులతో గుమిగూడి యుండెను. ధాతుద్రవములతో అలంకృతమై యుండెను.

19. విస్తారమైన సెలయేళ్ళతో కూడియుండెను. రాళ్ళగుట్టలతో చిక్కగనుండెను. మహర్షులు, యక్షులు, గంధర్వులు, కిన్నరులు, ఉరగులు ఆశ్రయించినదై యుండెను.

20. తీగలవృక్షములు చిక్కలుగలిగి యుండెను. సింహములు తిష్ఠ వేసిన గుహలుగలిగి యుండెను. పెద్దపులులగుంపులు అలముకొనియుండెను. మధురమైన వ్రేళ్ళు, పండ్లు, నీళ్ళు గలిగియుండెను.

21. వానరోత్తముడైన హనుమంతుడు శ్రీరాముని చూచుటకు కొండలపెట్టుచున్న పెద్దసంతోషముచే ప్రేరితుడై ఆ పర్వతమునెక్కెను.

22. అందమైన కొండచరియలలో ఆతడు అరికాళ్లతో త్రొక్కిన రాళ్లు పెద్దచప్పుడుతో పగిలిపోయినవి. తరువాత పిండియైనవి.

23. లవణసముద్రము దక్షిణపు ఒడ్డునుండి, ఉత్తరపు ఒడ్డును చేరదలచి, ఆ మహావానరుడు ఆ పర్వతరాజమునెక్కి పెద్దగా పెరిగెను.

అధిరుహ్య తతో వీరః పర్వతం పవనాత్మజః, 24
దదర్శ సాగరం భీమం మీనోరగనిషేవితమ్.

స మారుత ఇవాకాశం మారుతస్యాత్మసంభవః, 25
ప్రపేదే హరిశార్దూలో దక్షిణా దుత్తరాం దిశమ్.

స తదా పీడిత స్తేన కపినా పర్వతోత్తమః, 26
రరాస సహ తై ర్భూతైః ప్రవిశన్ వసుధాతలమ్.

కమ్పమానై శ్చ శిఖరైః పతద్భి రపి చ ద్రుమైః, 27
తస్యోరువేగో న్మథితాః పాదపాః పుష్పశాలినః,
నిపేతు ర్భూతలే రుగ్ణాః శక్రాయుధహతా ఇవ.

కన్దరోదరసంస్థానాం పీడితానాం మహౌజసామ్, 28
సింహానాం నినదో భీమో నభో భిన్దన్ హి శుశ్రువే.

స్రస్తవ్యావిద్ధవసనా వ్యాకులీకృతభూషణాః, 29
విద్యాధర్యః సముత్పేతుః సహసా ధరణీతలాత్.

అతిప్రమాణా బలినో దీప్తజిహ్వా మహావిషాః, 30
నిపీడితశిరోగ్రీవా వ్యవేష్టన్త మహాహయః.

కింనరోరగగన్ధర్వ యక్షవిద్యాధరా స్తదా, 31
పీడితం తం నగవరం త్యక్త్వా గగన మాశ్రితాః.

సచ భూమిధరః శ్రీమాన్ బలినా తేన పీడితః, 32
సవృక్షశిఖరోదగ్రః ప్రవివేశ రసాతలమ్.

24. తరువాత వీరుడయిన వాయుసుతుడు, పర్వతమునెక్కి, చేపలతో, పాములతోగూడి భయంకరమైన సముద్రమును చూచెను.

25. తేజమునబుట్టిన వానరోత్తముడు, వాయువువలె దక్షిణపు దిక్కునుండి, ఉత్తరపు దిక్కును పట్టెను.

26. అప్పుడు ఆ వానరునిచే త్రొక్కబడిన పర్వతశ్రేష్ఠము, భూమిలోనికి చొచ్చుకొనిపోవుచు, అక్కడనుండెడి భూతములతోసహా మొఱపెట్టెను.

27. కదలుచున్న శిఖరములతోను, పడిపోవుచున్న చెట్లతోను, పర్వతము భూమిలోనికి పోయెను. ఆతని తొడలవేగముచే రాపిడిపడి పూవులతో అందమైన చెట్లు, పిడుగుపడినట్లు కూలిపోయి నేలమీద పడెను.

28. గుహలమధ్యలోనుండి, గొప్పశక్తిగల సింహములు బాధపడి, ఘీంకరింపగా, ఆ ధ్వని భయంకరమై ఆకాశమును చీల్చివేయుచు వినవచ్చెను.

29. విద్యాధరస్త్రీలు, జారి చెదరిపోయిన కట్టుబట్టలతో, తారుమారైన అలంకారములతో, వెంటనే భూమినుండి మీదికెగిరిరి.

30. చాలపెద్దవి, హెచ్చుబలముగలవి, మండుచున్న నాలుకలుగలవి, విస్తారమైన విషముగలవి అయిన మహాసర్పములు, తలలు, కంఠములు చితికి చుట్టలుచుట్టుకొనెను.

31. కింనరులు, నాగులు, గంధర్వులు, యక్షులు, విద్యాధరులు అప్పుడు వానరునిచే పీడింపబడిన పర్వతమువదలి ఆకాశము నాశ్రయించిరి.

32. అందమైన ఆ పర్వతము, బలశాలియైన వానరునిచే పీడింపబడి, పెద్దచెట్లతోను, శిఖరములతోను, పాతాళమునకు చొచ్చుకొని పోయెను.

దశయోజనవిస్తార స్త్రింశద్యోజన ముచ్ఛ్రితః, 33
ధరణ్యాం సమతాం యాతః సబభూవ ధరాధరః.

సలిలఙ్ఘయిషు ర్భీమం సలీలం లవణార్ణవమ్, 34
కల్లోలాస్ఫాలవేలాన్త ముత్పపాత నభో హరిః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
ప్రతిప్రయాణోత్పతనం నామ షట్పఞ్చాశః సర్గః.

---

## సప్తపఞ్చాశః సర్గః

# హనూమత్ప్రత్యాగమనమ్

స చన్ద్రకుముదం రమ్యం సార్కకారణ్డవం శుభమ్ 1
తిష్యశ్రవణకాదమ్బ మభ్రశైవాలశాద్వలమ్.

పునర్వసుమహామీనం లోహితాఙ్గ మహాగ్రహమ్, 2
ఐరావతమహాద్వీపం స్వాతీ హంసవిలోలితమ్.

వాతసఙ్ఘాతజాలోర్మి చన్ద్రాంశు శిశిరామ్బుమత్, 3
భుజఙ్గ యక్ష గన్ధర్వ ప్రబుద్ధ కమలోత్పలమ్.

హనుమా న్మారుతగతి ర్మహానౌ రివ సాగరమ్, 4
అపార మపరిశ్రాన్తః పుప్లువే గగనార్ణవమ్.

33. పది ఆమడలు వెడల్పు, ముప్పది ఆమడల ఎత్తుగల ఆ పర్వతము నేలతో సమానమై పోయినది.

34. తరంగములచే ఒడ్డునుచఱచుచు భయంకరమైన లవణసముద్రమును ఆ వానరుడు హేలగా దాటదలచినవాడై ఆకాశమున కెగిరెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే ప్రతిప్రయాణోత్పతనం నామ షట్పఞ్చాశః సర్గః

---

## సప్తపఞ్చాశః సర్గః

# హనూమత్ప్రత్యాగమనమ్

1, 2, 3, 4. చంద్రుడను కలువతోగూడి అందమైనది, సూర్యుడను నీటికోడిగలిగి శుభమైనది, పుష్య శ్రవణ నక్షత్రములను హంసగలది, మేఘములను నాచుపచ్చికగలది, పునర్వసువను పెద్ద చేపగలది, అంగారక గ్రహమను పెద్ద మొసలిగలది, ఐరావతమను పెద్దద్వీపముగలది. స్వాతి నక్షత్రమను హంససంచారముగలది, వాయుసమూహముచే తరంగములు రేగిన చంద్రకిరణములను చల్లని నీరుకలది, నాగులు యక్షులు గంధర్వులు అను వికసించిన పద్మములు, కలువలు గలది అగు అపారమైన ఆకాశమను సముద్రమును హనుమంతుడు వాయువేగము కలవాడై, పెద్ద నావ సముద్రమును దాటినట్లు అలసట పడకుండ దాటెను.

గ్రసమాన ఇవాకాశం తారాధిప మివోల్లిఖన్, 5
హరన్నివ సనక్షత్రం గగనం సార్కమణ్డలమ్.

మారుతస్యాత్మజః శ్రీమాన్ కపి ర్వ్యోమచరో మహాన్, 6
హనుమాన్ మేఘజాలాని వికర్ష న్నివ గచ్ఛతి.

పాణ్డరారుణవర్ణాని నీలమాఞ్జిష్ఠకానిచ 7
హరితారుణవర్ణాని మహాభ్రాణి చకాశిరే.

ప్రవిశ న్నభ్రజాలాని నిష్క్రామం శ్చ పునఃపునః, 8
ప్రకాశశ్చాప్రకాశశ్చ చంద్రమా ఇవ లక్ష్యతే.

వివిధాభ్రఘనాపన్నగోచరో ధవళామ్బరః, 9
దృశ్యాదృశ్యతను ర్వీర స్తదా చన్ద్రాయతేఽమ్బరే.

తార్క్ష్యాయమాణో గగనే బభాసే వాయునన్దనః, 10
దారయ న్మేఘబృన్దాని నిష్పతంశ్చ పునః పునః.

నద న్నాదేన మహతా మేఘస్వనమహాస్వనః, 11
ప్రవరాన్ రాక్షసా న్హత్వా నామ విశ్రావ్య చాత్మనః.
ఆకులాం నగరీం కృత్వా వ్యథయిత్వా చ రావణమ్,
అర్దయిత్వా బలం ఘోరం వైదేహీ మభివాద్యచ, 12
ఆజగామ మహాతేజాః పున ర్మధ్యేన సాగరమ్.

పర్వతేన్ద్రం సునాభంచ సముపస్పృశ్య వీర్యవాన్, 13
జ్యాముక్త ఇవ నారాచో మహావేగో ఽభ్యుపాగతః.

స కించి దనుసంప్రాప్తః సమాలోక్య మహాగిరిమ్, 14
మహేన్ద్రం మేఘసంకాశం ననాద హరిపుఙ్గవః.

5, 6. హనుమంతుడు ఆకాశమును మ్రింగివేయుచున్నట్లును, చంద్రుని రాయుచున్నట్లును, నక్షత్రములతోను, సూర్యమండలముతోను కూడిన ఆకాశమును హరించుచున్నట్లును ఉండెను. శ్రీమంతుడు వాయుసుతుడు ఆకాశసంచారియైన మహావానరుడు హనుమంతుడు మేఘముల గుంపులను లాగివేయుచున్నట్లు వెళ్లుచుండెను.

7. తెలుపు ఎరుపురంగుగలవి, నల్లని కాషాయపు రంగుగలవి, పసుపు ఎరుపురంగు గలవి అయిన పెద్దమేఘములు విలసిల్లినవి.

8. మేఘముల గుంపులలో మాటిమాటికి ప్రవేశించుచు, బయటికి వచ్చుచు, కనబడుచు, కనబడకుండపోవుచు చంద్రునివలె నుండెను.

9. వివిధములయిన మేఘములలో ప్రవేశించుచు, తెల్లని వస్త్రముగలిగి ఆ వీరుడు ఆకాశములో కనబడీకనబడని శరీరముతో చంద్రుడనిపించుచుండెను.

10. మాటిమాటికి మేఘబృందములను చీల్చుకొని పోవుచు, బయటికి వచ్చుచు వాయుసుతుడు ఆకాశములో గరుత్మంతుడై ప్రకాశించుచుండెను.

11, 12. మేఘముల ఉరుములవంటి పెద్దధ్వని చేయుచు, గట్టి రాక్షసులనుచంపి, తనపేరు వినిపించి, పట్టణమంతయు చెల్లాచెదరుచేసి, రావణుని పీడించి, ఘోరమైన సైన్యమును పిండిచేసి, సీతాదేవికి నమస్కరించి, మహాతేజశ్శాలియై, తిరిగి సముద్రమధ్యమునబడి వచ్చెను.

13. పరాక్రమశాలియైన అతడు మైనాకపర్వతమును ముట్టుకొని నారినుండి విడువబడిన బాణమువలె గొప్పవేగముతో వచ్చెను.

14. ఆ వానరోత్తముడు మరికొంతదూరమువచ్చి మేఘమును బోలిన పెద్దకొండను మహేంద్రపర్వతమునుచూచి ధ్వని చేసెను.

స పూరయామాస కపి ర్దిశో దశ సమ న్తతః, 15
నద న్నాదేన మహతా మేఘస్వనమహాస్వనః.

స తం దేశ మనుప్రాప్తః సుహృద్దర్శనలాలసః, 16
ననాద హరిశార్దూలో లాఙ్గూలం చాప్యకమ్పయత్.

తస్య నానద్యమానస్య సుపర్ణచరితే పథి, 17
ఫలతీ వాస్యఘోషేణ గగనం సార్క-మణ్డలమ్.

యేతు తత్రోత్తరే తీరే సముద్రస్య మహాబలాః, 18
పూర్వం సంవిష్ఠితాః శూరా వాయుపుత్ర దిదృక్షవః.

మహతో వాయునున్నస్య తోయదస్యేవ గర్జితమ్, 19
శుశ్రువు స్తే తదాఘోష మూరువేగం హనూమతః.

తే దీనవదనాః సర్వే శుశ్రువుః కాననౌకసః, 20
వానరేంద్రస్య నిర్ఘోషం పర్జన్యనినదోపమమ్.

నిశమ్య నదతో నాదం వానరా స్తే సమ న్తతః, 21
బభూవు రుత్సుకాః సర్వే సుహృద్దర్శన కాంక్షిణః.

జామ్బవాంస్తు హరిశ్రేష్ఠః ప్రీతిసంహృష్టమానసః, 22
ఉపామన్త్ర్య హరీ న్సర్వా నిదం వచన మబ్రవీత్.

సర్వథా కృతకార్యో ఽయం హనుమా న్నాత్రసంశయః, 23
నహ్యస్యాకృతకార్యస్య నాద ఏవంవిధో భవేత్.

తస్య బాహూరువేగంచ నినాదం చ మహాత్మనః, 24
నిశమ్య హరయో హృష్టాః సముత్పేతు స్తత స్తతః.

15. ఆ కోతి పెద్దధ్వనితో మేఘము ఉఱిమినట్లు ఉఱిమి, ఆచప్పుడుతో పదిదిక్కులను అంతటను నిండించివేసెను.

16. వానరోత్తముడు ఆ చోటికి వచ్చి, స్నేహితులను చూచుట కాతురుడై ధ్వనిచేసెను. తోకను కదలించెనుకూడ.

17. గరుత్మంతుడు సంచరించు ఆకాశమార్గమున, గట్టిగా ఉఱుము చున్న ఆతని ధ్వనిచే, సూర్యమండలముతోసహ ఆకాశము పగులు చున్నట్లుండెను.

18, 19. అంతకుముందు అక్కడ ఉత్తరపుఒడ్డున వాయుసుతుని చూడగోరినవారైయున్న శూరులైన వానరులు హనుమంతుని ధ్వనిని, తొడల వేగమును, వాయువుచే ప్రేరేపితమైన మేఘముఉఱుమును విన్నట్లు వినిరి.

20. అడవులలో నివసించు ఆ వానరులందఱు దీనముఖులైయుండి, మేఘముఉఱుమునుబోలిన వానరోత్తముని ధ్వనిని వినిరి.

21. ధ్వనిచేయుచున్న హనుమంతుని నాదము నాకోతులందఱు అన్నివైపులనుండి విని, స్నేహితుని చూడగోరినవారై తహతహపడిరి.

22. వానరులలో ఉత్తముడైన జాంబవంతుడు, ప్రేమతోనిండిన మనస్సుగలవాడై, కోతులనందఱను పిలిచి ఈవిధముగ పలికెను.

23. ఈ హనుమంతుడు సర్వవిధముల పనిపూర్తిచేసి యున్నాడు. ఈ విషయములో సంశయములేదు. పనిచేయకున్న వానిధ్వని యిట్లుండదు.

24. మహాత్ముడైన హనుమంతుని బాహువులతొడలవేగమును, చేసిన ధ్వనిని విని, వానరులు సంతోషించినవారై అక్కడ కక్కడనే మీదికెగిరిరి.

తే నగాగ్రా న్నగాగ్రాణి శిఖరా చ్ఛిఖరాణిచ, 25
ప్రహృష్టాః సమపద్యన్త హనూమన్తం దిదృక్షవః.

తే ప్రీతాః పాదపాగ్రేషు గృహ్య శాఖాః సుపుష్పితాః, 26
వాసాంసీవ ప్రశాఖాశ్చ సమావిధ్యన్త వానరాః.

గిరిగహ్వరసంలీనో యథా గర్జతి మారుతః, 27
ఏవం జగర్జ బలవాన్ హనుమాన్ మారుతాత్మజః.

తమభ్ర ఘనసంకాశ మాపతన్తం మహాకపిమ్, 28
దృష్ట్వా తే వానరాః సర్వే తస్థుః ప్రాఞ్జలయ స్తథా.

తత స్తు వేగవాం స్తస్య గిరే ర్గిరినిభః కపిః, 29
నిపపాత మహేన్ద్రస్య శిఖరే పాదపాకులే.

హర్షే ణాపూర్యమాణో ఽసౌ రమ్యే పర్వతనిర్ఝరే, 30
ఛిన్నపక్ష ఇవాకాశా త్పపాత ధరణీధరః.

తత స్తే ప్రీతమనసః సర్వే వానరపుఙ్గవాః, 31
హనూమన్తం మహాత్మానం పరివార్యోపతస్థిరే.

పరివార్య చ తే సర్వే పరాం ప్రీతి ముపాగతాః, 32
ప్రహృష్టవదనా స్సర్వే త మరోగ ముపాగతమ్.

ఉపాయనాని చాదాయ మూలానిచ ఫలానిచ, 33
ప్రత్యర్చయన్ హరిశ్రేష్ఠం హరయో మారుతాత్మజమ్.

హనుమాంస్తు గురూన్ వృద్ధా న్జామ్బవత్ప్రముఖాం స్తదా, 34
కుమార మఙ్గదం చైవ సో ఽవన్దత మహాకపిః.

25. వారు సంతోషించుచు, హనుమంతుని చూడగోరినవారై ఒక పర్వతముచివరనుండి ఇంకొక పర్వతముచివరకు, శిఖరమునుండి శిఖరమునకు చేరుచుండిరి.

26. వానరులు సంతోషించినవారై, చెట్లచివరలందుండి, పుష్పించిన పెద్దకొమ్మలను, చిన్నరెమ్మలను పట్టుకొని, వస్త్రములనువలె కదలించిరి.

27. వాయువు కొండగుహలలోదూరి యెట్లు గర్జించునో, వాయుసుతుడు బలవంతుడైన హనుమంతుడట్లు గర్జించెను.

28. మేఘముపై మేఘమువలె వచ్చుచున్న ఆ మహాకపినిచూచి, ఆ వానరులందరు అట్లే దోసిళ్ళొగ్గి నిలచిపోయిరి.

29. అంతట పర్వతమునుబోలిన హనుమంతుడు వేగవంతుడై, వృక్షములతో చుట్టుకొనియున్న మహేంద్రపర్వత శిఖరమునందురికెను.

30. అతడు సంతోషముతో నిండినవాడై, అందమైన కొండసెలయేటిలో రెక్కలుతెగిన పర్వతమువలె ఆకాశమునుండి పడెను.

31. అంతట వానరోత్తములందరు మనస్సులో సంతోషించుచు, మహాత్ముడైన హనుమంతునిచుట్టు మూగిరి.

32. అతనిచుట్టుమూగి వారందరు పెద్దగ సంతోషముపొందిరి. అందరు ఆతడు బాధలేకుండ తిరిగివచ్చుట చూచి వికసించిన ముఖములు గలవారైరి.

33. వాయుసుతుడైన వానరశ్రేష్ఠుని, కోతులు దుంపలు, పండు కానుకలుగా తెచ్చి పూజించిరి.

34. మహాకపి హనుమంతుడు పెద్దలు, వృద్ధులు అయిన జాంబవంతుడు మొదలగువారిని, కుమారుడైన అంగదుని నమస్కరించెను.

స తాభ్యాం పూజితః పూజ్యః కపిభిశ్చ ప్రసాదితః, 35
దృష్టాసీతేతి విక్రాన్తః సంక్షేపేణ న్యవేదయత్.

నిషసాద చ హస్తేన గృహీత్వా వాలినః సుతమ్, 36
రమణీయే వనోద్దేశే మహేన్ద్రస్య గిరే స్తదా.

హనుమా నబ్రవీ త్పృష్ట స్తదా తా న్వానరర్షభాన్, 37
అశోకవనికా సంస్థా దృష్టా సా జనకాత్మజా.

రక్ష్యమాణా సుఘోరాభీ రాక్షసీభి రనిన్దితా, 38
ఏకవేణీధరా దీనా రామదర్శనలాలసా.

ఉపవాసపరిశ్రాన్తా జటిలా మలినా కృశా. 39

తతో దృష్టేతి వచనం మహార్థ మమృతోపమమ్, 40
నిశమ్య మారుతేః సర్వే ముదితా వానరా భవన్.

క్ష్వేల న్త్యన్యే నద న్త్యన్యే గర్జ న్త్యన్యే మహాబలాః, 41
చక్రుః కిలకిలా మన్యే ప్రతిగర్జన్తి చాపరే.

కేచి దుచ్ఛ్రితలాఙ్గూలాః ప్రహృష్టాః కపికుఞ్జరాః, 42
అఞ్చితాయతదీర్ఘాణి లాఙ్గూలాని ప్రవివ్యధుః.

అపరేచ హనూమ న్తం వానరా వారణోపమమ్, 43
ఆప్లుత్య గిరిశృఙ్గేభ్యః సంస్పృశ న్తి స్మ హర్షితాః.

ఉక్తవాక్యం హనూమ న్త మఙ్గద స్త మథాబ్రవీత్, 44
సర్వేషాం హరివీరాణాం మధ్యే వాచ మనుత్తమామ్.

35. పూజింపదగిన హనుమంతుని జాంబవంతుడు అంగదుడు పూజించిరి. కోతులు ప్రసన్నతచూపించినవి. అంతట పరాక్రమించిన హనుమంతుడు సీతను చూచితినని సంక్షేపముగ తెలిపెను.

36. వాలిసుతుడైన అంగదుని చేతితో పట్టుకొని అందమైన మహేంద్ర పర్వతవన ప్రదేశములో కూర్చుండెను.

37. హనుమంతుడు అప్పుడు సంతసించినవాడై, ఆ వానరోత్తములతో, అశోకవనములోఉన్న సీతను నేను చూచితిననెను.

38, 39. అతిఘోరమైన రాక్షసస్త్రీలచే ఆమె రక్షింపబడుచు, నిందింపరానిదై ఒక్క జడను ధరించియున్నది. దీనురాలైయున్నది. రాముని చూచుటకై తహతహలాడుచున్నది. ఉపవాసములచే అలసిపోయి ఉన్నది. జుట్టు జడలుకట్టి మలినయై కృశించియున్నది.

40. వాయుసుతుని వలన, 'చూడబడినది' అను, పెద్ద అర్థముగల అమృతోపమానమైన మాటవిని, ఆ వానరులందరు సంతసించిరి.

41. మహాబలవంతులు కొందరు సింహనాదములు చేయుచుండిరి. కొందరు అఱచుచుండిరి. కొందరు ఉరుముచుండిరి. కొందరు కిలకిలమనుచుండిరి. మఱికొందరు ఒకరికిబదులుగా గర్జించుచుండిరి.

42. వానరోత్తములు కొందరు మిక్కిలి సంతసించినవారై తోకలను మీదికెత్తుచుండిరి. కొంతమంది తోకలు పొడుగుగాచేసి నేలమీద మోదుచుండిరి.

43. మఱికొందరు వానరులు, సంతోషించినవారై, పర్వతశిఖరముల నుండి దుమికి, ఏనుగునుబోలిన హనుమంతుని ముట్టుకొనుచుండిరి.

44. హనుమంతుడు ఆమాట అనినతరువాత, వానరవీరులందరి నడుమ నుండి అంగదుడు హనుమంతునితో అత్యుత్తమమైన మాటననెను.

సత్త్వే వీర్యేన తే కశ్చి త్సమో వానర విద్యతే, 45
య దవప్లుత్య విస్తీర్ణం సాగరం పున రాగతః.

జీవితస్య ప్రదాతా న స్త్వ మేకో వానరోత్తమ, 46
త్వత్ప్రసాదా త్సమేష్యామః సిద్ధార్థా రాఘవేణతు.

అహో స్వామిని తే భక్తి రహో వీర్య మహో ధృతిః, 47
దిష్ట్యా దృష్టా త్వయా దేవీ రామపత్నీ యశస్వినీ.

దిష్ట్యా త్యక్ష్యతి కాకుత్స్థః శోకం సీతావియోగజమ్, 48
తతో ఽఙ్గదం హనూమన్తం జామ్బవన్తం చ వానరాః. 49
పరివార్య ప్రముదితా భేజిరే విపులా శ్శిలాః,
శ్రోతుకామాః సముద్రస్య లఙ్ఘనం వానరోత్తమాః.

దర్శనం చాపి లఙ్కాయాః సీతాయా రావణస్యచ, 50
తస్థుః ప్రాఞ్జలయ స్సర్వే హనుమద్వదనోన్ముఖాః.

తస్థౌ తత్రాఙ్గదః శ్రీమాన్ వానరై ర్బహుభి ర్వృతః, 51
ఉపాస్యమానో విబుధై ర్దివి దేవపతి ర్యథా.

హనూమతా కీర్తిమతా యశస్వినా, 52
తథాఙ్గదేనాఙ్గదబద్ధబాహునా.
ముదా తదా ధ్యాసిత మున్నతం మహ
న్మహీధరాగ్రం జ్వలితం శ్రియా భవత్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాణ్డే
హనూమత్ప్రత్యాగమనం నామ సప్తపఞ్చాశః సర్గః.

45. చాలపొడవైన సముద్రమునుదాటి తిరిగివచ్చిన నీకు, బలము లోను, పరాక్రమములోను సాటియైనవాడులేడు.

46. వానరోత్తమా! నీవే మాకు బ్రతుకునిచ్చినవాడవు. నీ అనుగ్రహమువలన కృతకృత్యులమై శ్రీరాముని కలియగలము.

47. నీ ప్రభుభక్తియేమి? ఏమి నీపరాక్రమము? ఏమి నీధైర్యము? కీర్తిమతియైన రామపత్నిని అదృష్టవశమున నీవు చూచినావు.

48. అదృష్టవశమున రాముడు సీతావియోగమువలన కలిగినదుఃఖమును వదలివేయును.

49. తరువాత వానరోత్తములు హనుమంతుడు సముద్రముదాటిన విధమును వినదలచినవారై, అంగదుని, హనుమంతుని చుట్టుకొని సంతోషించినవారై పెద్దరాళ్ళమీదికి చేరిరి.

50. లంకాపట్టణమును, సీతాదేవిని, రావణుని చూచుట, వినగోరి వానరులందఱు దోసిలులొగ్గి హనుమంతుని ముఖమున కెదురుగానుండిరి.

51. అక్కడ అంగదుడు అనేకమైన వానరులచే చుట్టుకోబడి, దేవతలచే సేవింపబడుచు స్వర్గములో దేవేంద్రుడున్నట్లుండెను.

52. కీర్తిశాలి, యశోవంతుడు అయిన హనుమంతుడు, మడిచేతులం తాల్చిన (చేతులు కట్టుకొన్న)అంగదుడును, సంతోషముతో అధిష్ఠించియున్న ఆ పర్వతశిఖరము శోభతో వెలుగొండెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనూమత్ప్రత్యాగమనంనామ సప్తపఞ్చాశః సర్గః.

అష్టపఞ్చాశః సర్గః

# హనూమద్వృత్తాన్తకథనమ్

తత స్తస్య గిరేః శృఙ్గే మహేన్ద్రస్య మహాబలాః, 1
హనుమత్ప్రముఖాః ప్రీతిం హరయో జగ్ము రుత్తమామ్.

తం తతః ప్రీతిసంహృష్టః ప్రీతిమన్తం మహాకపిమ్, 2
జామ్బవా న్కార్యవృత్తాన్త మపృచ్ఛ దనిలాత్మజమ్.

కథం దృష్టా త్వయా దేవీ కథం వా తత్ర వర్తతే, 3
తస్యాం వా సః కథం వృత్తః క్రూరకర్మా దశాననః.

తత్త్వతః సర్వ మేత న్నః ప్రబ్రూహి త్వం మహాకపే, 4
సంమార్గితా కథం దేవీ కించ సా ప్రత్యభాషత.

శ్రుతార్థా శ్చిన్తయిష్యామో భూయః కార్యవినిశ్చయమ్ 5
య శ్చార్థ స్తత్ర వక్తవ్యో గతై రస్మాభి రాత్మవాన్,
రక్షితవ్యం చ య త్తత్ర త ద్భవాన్ వ్యాకరోతు నః.

స నియుక్త స్తత స్తేన సంప్రహృష్టతనూరుహః, 6
ప్రణమ్య శిరసా దేవ్యై సీతాయై ప్రత్యభాషత.

ప్రత్యక్ష మేవ భవతాం మహేన్ద్రాగ్రా త్ఖమాప్లుతః, 7
ఉదధే ర్దక్షిణం పారం కాంక్షమాణః సమాహితః.

గచ్ఛత శ్చ హి మే ఘోరం విఘ్నరూప మివా భవత్. 8
కాఞ్చనం శిఖరం దివ్యం పశ్యామి సుమనోహరమ్. 9

స్థితం పన్థాన మావృత్య మేనే విఘ్నంచ తం నగమ్.

581

## అష్టపఞ్చాశః సర్గః

# హనూమద్వృత్తాన్త కథనమ్

1. తరువాత ఆమహేన్ద్రి పర్వతశిఖరమునందు గొప్పబలవంతులయిన హనుమంతుడు మొదలయినవారు ఉత్తమమైన ప్రీతిని పొందియుండిరి.

2. అంతట జాంబవంతుడు, ప్రేమతో సంతోషించుచు, తమయెడల ప్రేమగల వాయుసుతుడైన హనుమంతుని మహావానరుని చేసినపనికి జరిగిన కథ నడిగెను.

3. సీతాదేవిని నీవెట్లు చూచితివి ? ఆమె అక్కడ ఎట్లున్నది ? క్రూరపుపనులుచేయు రావణుడామె విషయమున నెట్లు మెలగుచున్నాడు ?

4. మహావానర ! ఇది అంతయు మాకు ఉన్నదున్నట్లు చెప్పుము. నీవు సీతాదేవి నెట్లు వెదకితివి ? ఆమె యేమని బదులుచెప్పినది ?

5. విషయము విన్నవారమై తరువాత కార్యనిశ్చయము చేయుదము. మనము వెళ్లి, ఆత్మాభిమానముగల ఆతనికేవిషయమును చెప్పవలెనో, ఏవిషయమును దాచవలెనో, దానినంతయు నీవు వివరింపుము.

6. జాంబవంతునిచే నియోగింపబడి హనుమంతుడు, ఒడలు గఱిపొడిచినవాడై, సీతాదేవికి శిరస్సుతో నమస్కరించి బదులుచెప్పెను.

7. మీ యెదురుగనే, మహేంద్రపర్వతము చివరనుండి, సముద్రపు దక్షిణపు ఒడ్డును చేరగోరుచు, ఏకాగ్రచిత్తుడనై, ఆకాశమున కెగిరితిని.

8, 9. వెళ్లుచుండగా నాకు ఘోరమైన విఘ్నములాగ ఆయెను. అందమైన బంగారు పర్వతమును, శిఖరమును చూచితిని. మార్గమును ఆవరించియున్న ఆ పర్వతమును విఘ్నముగానే తలచితిని.

ఉపసఙ్గమ్య తం దివ్యం కాఞ్చనం నగస త్తమమ్, 10
కృతా మే మనసా బుద్ధి ర్భేత్తవ్యో ఽయం మయేతిచ.

ప్రహతంచ మయా తస్య లాఙ్గూలేన మహాగిరేః, 11
శిఖరం మేఘసఙ్కాశం వ్యశీర్యత సహస్రధా.

వ్యవసాయంచ తం బుద్ధ్వా సహోవాచ మహాగిరిః, 12
పుత్రేతి మధురాం వాణీం మనః ప్రహ్లాదయన్నివ.

పితృవ్యం చాపి మాం విద్ధి సఖాయం మాతరిశ్వనః, 13
మైనాక మితి విఖ్యాతం నివస న్తం మహోదధౌ.

పక్షవ న్తః పురా పుత్ర! బభూవుః పర్వతో త్తమాః, 14
ఛన్దతః పృథివీం చేరు ర్బాధమానాః సమ న్తతః.

శ్రుత్వా నగానాం చరితం మహేన్ద్రః పాకశాసనః, 15
చిచ్ఛేద భగవాన్ పక్షా న్వజ్రే ణైషాం సహస్రశః.

అహంతు మోక్షిత స్తస్మా త్తవ పిత్రా మహాత్మనా, 16
మారుతేన తదా వత్స ప్రక్షిప్తో ఽస్మి మహార్ణవే.

రామస్య చ మయా సాహ్యే వ ర్తితవ్య మరిందమ, 17
రామో ధర్మభృతాం శ్రేష్ఠో మహేన్ద్రసమవిక్రమః.

ఏతచ్ఛ్రుత్వా వచ స్తస్య మైనాకస్య మహాత్మనః, 18
కార్య మావేద్యచ గిరే రుద్యతంచ మనో మమ.

10. దివ్యమైన ఆ బంగారుకొండదగ్గరకు వచ్చినంతనే, ఈ పర్వతమును బగులగొట్టవలసియుండునని నాకు బుద్ధిపుట్టినది.

11. నేను తోకతో సూర్యునిపోలియున్న ఆ పెద్ద కొండశిఖరమును కొట్టితిని, దానితో ఆ శిఖరము వేయి ముక్కలయినది.

12. ఆ మహాగిరి (పెద్దకొండ) ఆ నా ప్రయత్నమును తెలిసికొని 'పుత్రా!' అని తీయనిమాటను, మనస్సును సంతోషపెట్టునట్లు పలికెను.

13. నన్ను నీ తండ్రికి సోదరునిగా తెలిసికొనుము. వాయువునకు నేను స్నేహితుడను. మైనాకుడని ప్రసిద్ధికెక్కినవాడను. మహాసముద్రములో నివసించువాడను.

14. పుత్రుడా! పూర్వము పర్వతోత్తమము లన్నియు రెక్కలు గలవిగా నుండి, భూమినంతటను ఇష్టమువచ్చినట్లు బాధించుచు తిరుగుచుండెడివి.

15. పాకశాసనుడై, భగవంతుడైన మహేంద్రుడు, పర్వతముల నడవడినిగూర్చి విని, వజ్రాయుధముతో ఈ పర్వతములరెక్కలను వేయి ముక్కలు చేసెను.

16. బిడ్డా! నేనప్పుడు మహాత్ముడైన నీ తండ్రి వాయువుచే, ఆ దేవేంద్రుని బారినుండి విడిపింపబడి, మహాసముద్రములో పడవేయబడితిని.

17. నేను రామునకు సహాయపడుటలో ఉండవలెను. శత్రునాశనా! రాముడు ధర్మధారులలో ఉత్తముడు, దేవేన్ద్రునితో సమానమైన పరాక్రమము గలవాడు.

18. మహాత్ముడైన మైనాకుని యీ మాటవిని, ఆపర్వతమునకు నా పని తెలిపిన వెనుక నామనస్సు కార్యోన్ముఖమైనది.

తేన చాహ మనుజ్ఞాతో మైనాకేన మహాత్మనా 19
స చాప్యనన్తరం శైలో మానుషేణ వపుష్మతా,
శరీరేణ మహాశైలః శైలేనచ మహోదధౌ.

ఉత్తమం జవ మాస్థాయ శేషం పన్థాన మాస్థితః, 20
తతో ఽహం సుచిరం కాలం వేగేనాభ్యగమం పథి.

తతః పశ్యామ్యహం దేవీం సురసాం నాగమాతరం, 21
సముద్రమధ్యే సా దేవీ వచనం మా మభాషత.

మమ భక్షః ప్రదిష్ట స్త్వ మమరై ర్హరిసత్తమ, 22
అత స్త్వాం భక్షయిష్యామి విహిత స్త్వం చిరస్య మే.

ఏవ ముక్తః సురసయా ప్రాఞ్జలిః ప్రణతః స్థితః, 23
వివర్ణవదనో భూత్వా వాక్యం చేద ముదీరయమ్.

రామో దాశరథిః శ్రీమాన్ ప్రవిష్టో దణ్డకావనమ్, 24
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా చ పరన్తపః.

తస్య సీతా హృతా భార్యా రావణేన దురాత్మనా, 25
తస్యాః సకాశం దూతో ఽహం గమిష్యే రామశాసనాత్.

కర్తు మర్హసి రామస్య సాహాయ్యం విషయేసతి. 26

అథవా మైథిలీం దృష్ట్వా రామంచా క్లిష్టకారిణమ్, 27
ఆగమిష్యామి తే వక్త్రం సత్యం ప్రతిశృణోమి తే.

19. మహాత్ముడైన మైనాకుడు నాకు అనుజ్ఞ ఇచ్చెను. ఆ పర్వతము కూడ మనుష్యశరీరముతోను, పర్వతశరీరముతోనుసహా, మహాసముద్రములో అంతర్ధానము నొందెను.

20. మంచివేగముపట్టి మిగిలిన త్రోవ నందుకొంటిని. తరువాత నేను చాలకాలము మార్గములో వేగముతో పోయితిని.

21. తరువాత నేను నాగులకు తల్లియైన సురసాదేవిని చూచితిని. సముద్రమధ్యములో ఆదేవి నాతో ఇట్లు పలికెను.

22. వానరోత్తమా! దేవతలచే నీవు నాకు ఆహారముగా నిర్దేశింపబడి నావు. అందుచే చిరకాలమునకు సందర్భపడిన నిన్ను నేను తినివేసెదను.

23. ఈ విధముగా సురస పలికినపుడు, నేను దోసిలిబగ్గి నమస్కరించుచు నుండి, వెలవెలబోయిన ముఖముగలవాడనై, ఈమాట పలికితిని.

24. దశరథసుతుడై శ్రీమంతుడైన రాముడు, శత్రుతాపకుడై, సోదరుడైన లక్ష్మణునితోను, భార్యయైన సీతతోను, దణ్డకారణ్యమును ప్రవేశించెను.

25. రాముని భార్యను సీతను దురాత్ముడైన రావణుడు అపహరించెను. నేను రాముని ఆజ్ఞనుబట్టి సీతాదేవిదగ్గరకు వెళ్లెదను.

26. పనివచ్చినచో నీవురామునకు సాహాయ్యమునుచేయదగియుంటివి.

27. లేదా, సీతాదేవినిచూచి, క్లేశము లేకుండునట్టి పనిచేయు రాముని చూచి, నీనోటిదగ్గరకు వచ్చెదను. నీకు సత్యమును ప్రతిజ్ఞ చేయుచున్నాను.

ఏవ ముక్తా మయా సా తు సురసా కామరూపిణీ, 28
అబ్రవీ న్నాతివర్తేత కశ్చి దేష వరో మమ.

ఏవ ముక్త స్సురసయా దశయోజనమాయతః, 29
తతో ర్ధగుణవిస్తారో బభూవాహం క్షణేనతు.

మత్ప్రమాణాధికం చైవ వ్యాదితం చ ముఖం తయా, 30
తద్దృష్ట్వా వ్యాదితం చాస్యం హ్రస్వం హ్యకరవం వపుః.

తస్మి న్ముహూర్తే చ తదా బభూవాఙ్గుష్ఠ మాత్రకః, 31
అభిపత్యాశు తద్వక్త్రం నిర్గతో ఽహం తతః క్షణాత్.

అబ్రవీ త్సురసా దేవీ స్వేనరూపేణ మాం పునః, 32
అర్థసిద్ధ్యై హరిశ్రేష్ఠ గచ్ఛ సౌమ్య యథాసుఖమ్.

స మానయచ వైదేహీం రాఘవేణ మహాత్మనా, 33
సుఖీభవ మహాబాహో ప్రీతాస్మి తవ వానర.

తతో ఽహం సాధు సాధ్వీతి సర్వభూతైః ప్రశంసితః, 34
తతో ఽన్తరిక్షం విపులం ప్లుతో ఽహం గరుడో యథా.

ఛాయా మే నిగృహీతాచ నచ పశ్యామి కిఞ్చన, 35
సో ఽహం విగతవేగస్తు దిశోదశ విలోకయన్.

నకించి త్తత్ర పశ్యామి యేన మే ఽపహృతా గతిః,

తతో మే బుద్ధి రుత్పన్నా కిం నామ గగనే మమ. 36

ఈదృశో విఘ్నఉత్పన్నో రూపం యత్ర నదృశ్యతే, 37
అధోభాగేన మే దృష్టిః శోచతా పాతితా మయా.

28. నేనిట్లనగనే, కామరూపిణియైన సురస, "నన్నెవడును మీరి పోలేడు. ఇది నాకు వరము" అని అనినది.

29. సురస ఇట్లు పలికినతరువాత, నేను క్షణములో పదిఆమడల పొడవు, దానిలో సగము వెడల్పు కలిగినవాడనైతిని.

30. సురస, నన్ను మించిన నోరును తెఱచెను. అట్లు తెఱచిన నోటిని చూచి, నేను నాశరీరమును చిన్నదిగా చేసితిని.

31. ఆసమయములో నేను బొటనవ్రేలంత అయితిని. ఆమె నోటిలో వెంటనే ప్రవేశించి, క్షణములో బయటికి వచ్చివేసితిని.

32. సురసాదేవి నిజరూపములో నాతో ఇట్లనెను. సౌమ్యుడా! నీ కార్యము సిద్ధించుటకై నీ యిష్టము వచ్చినట్లు వెళ్లుము.

33. మహాత్ముడైన రామునితో సీతాదేవిని కూడునట్లు చేయుము. మహాబాహూ! సుఖింపుము. వానరా! నిన్నుగూర్చి సంతసించితిని.

34. అంతట నన్ను సర్వభూతములు బాగు బాగని ప్రశంసించినవి. తరువాత నేను గరుత్మంతునివలె, విస్తారమైన ఆకాశమున కెగిరితిని.

35. నానీడ గట్టిగా లాగబడినది. నాకేమియు కనబడలేదు. నేను వేగము తగ్గిపోయి, పదిదిక్కులు చూచుచుంటిని.

నా నడక నపహరించిన దేదియూ నాకక్కడ కనబడలేదు.

36-37. తరువాత నాకీబుద్ధి కలిగినది. నాకు నడకలో ఆకారమేదో కనబడని ఇట్టివిఘ్నము పుట్టినది. ఆట్లాలోచించుచు, క్రింది భాగమునకు నా దృష్టి పడినది.

తతో ఉద్రాక్ష మహం భీమాం రాక్షసీం సలిలేశయామ్, 38
ప్రహస్యచ మహానాద ముక్తో ఉహం భీమయా తయా.

అవస్థిత మసంభ్రాన్త మిదం వాక్య మశోభనమ్.

క్వాసి గన్తా మహాకాయ క్షుధితాయా మమేప్సితః, 39
భక్షః ప్రీణయ మే దేహం చిర మాహారవర్జితమ్.

బాఢ మిత్యేవ తాం వాణీం ప్రత్యగృహ్ణా మహం తతః, 40
ఆస్యప్రమాణా దధికం తస్యాః కాయ మపూరయమ్.

తస్యా శ్చాస్యం మహ ద్భీమం వర్ధతే మమ భక్షణే, 41
నచ మాం సాతు బుబుధే మమవా నికృతం కృతమ్.

తతో ఉహం విపులం రూపం సంక్షిప్య నిమిషాంతరాత్, 42
తస్యా హృదయ మాదాయ ప్రపతామి నభ స్థలమ్.

సా విసృష్టభుజా భీమా పపాత లవణామ్భసి, 43
మయా పర్వతసంకాశా నికృత్త హృదయాసతీ.

శృణోమి ఖగతానాంచ సిద్ధానాం చారణైః సహ, 44
రాక్షసీ సింహికా భీమా క్షిప్రం హనుమతా హతా.

తాం హత్వా పునరేవాహం కృత్యమాత్యయికం స్మరన్, 45
గత్వా చాహం మహాధ్వానం పశ్యామి నగమణ్డితమ్.

దక్షిణం తీర ముదధే ర్లంకా యత్రచ సా పురీ. 46

38. అంతట నేను నీటిలో పండుకొనియున్న భయంకరమైన రాక్షసిని చూచితిని. ఆమె పెద్దచప్పుడగునట్లు నవ్వి, భయంకరరూపముతో నన్నిట్లనెను.

కంగారులేకుండ ఉన్న నన్నుగూర్చి అమంగళమైన యీ మాట పలికెను.

39. పెద్దదేహము కలవాడా! ఎక్కడికి పోయెదవు? ఆకలి గలిగి యున్నా నాకు, ఇష్టమైన ఆహారమై, చాలకాలమునుండి ఆహారములేని నా దేహమును తృప్తిపఱచుము.

40. అంతట నేను సరియే అని ఆమె మాటను అంగీకరించితిని. ఆమె నోటికిమించునట్లుగ శరీరమును పెంచితిని.

41. నన్ను మ్రింగుటకు ఆమె ముఖము పెద్దదిగను, భయంకరముగను వృద్ధిపొందుచుండెను. ఆమె నన్నుగాని, నేనుచేసిన వంచననుగాని తెలిసి కొనలేకుండెను.

42. అంతట నేను క్షణకాలములో పెద్దరూపమును తరిగించి, ఆమె హృదయము చీల్చి ఆకాశమునకు పోయితిని.

43. సింహిక, భుజములు విడిపోయి భయంకరరూపిణియై, పర్వత మును బోలియుండి, నేను గుండెచీల్చివేయగా, ఉప్పునీటిలో పడిపోయినది.

44. సింహిక అనే భయంకర రాక్షసిని హనుమంతుడు శీఘ్రముగ చంపినాడని, ఆకాశమందు తిరిగెడి సిద్ధులు, చారణులు అనుకొను మాటలు వినుచుంటిని.

45,46. ఆమెనుచంపి, తిరిగి నేను అవశ్యకర్తవ్యమైనపనిని స్మరించుచు, పెద్దదారినిపోయి, పర్వతముచే అలంకరింపబడి లంకాపట్టణమున్న సముద్రపు దక్షిణతీరమును చూచితిని.

అస్తం దినకరే యాతే రక్షసాం నిలయం పురమ్, 47
ప్రవిష్టో ఽహ మవిజ్ఞాతో రక్షోభి ర్భీమవిక్రమైః.

తత్ర ప్రవిశత శ్చాపి కల్పాన్తఘనసన్నిభా, 48
అట్టహాసం విముఞ్చన్తీ నారీ కా ప్యుత్థితా పురః.

జిఘాంసన్తీం తత స్తాంతు జ్వలదగ్నిశిరోరుహామ్, 49
సవ్యముష్టిప్రహారేణ పరాజిత్య సుభైరవామ్.

ప్రదోషకాలే ప్రవిశం భీతయా ఽహం తయోదితః, 50
అహం లంకాపురీ వీర నిర్జితా విక్రమేణ తే,
యస్మా త్తస్మా ద్విజేతాసి సర్వరక్షాం స్యశేషతః.

తత్రాహం సర్వరాత్రంతు విచిన్వ న్జనకాత్మజామ్, 51
రావణా న్తః పురగతో నచాపశ్యం సుమధ్యమామ్.

తత స్సీతా మపశ్యంస్తు రావణస్య నివేశనే, 52
శోకసాగర మాసాద్య న పార ముపలక్షయే.

శోచతా చ మయా దృష్టం ప్రాకారేణ సమావృతమ్, 53
కాఞ్చనేన వికృష్టేన గృహోపవన ముత్తమమ్.

సప్రాకార మవప్లుత్య పశ్యామి బహుపాదపమ్, 54
అశోకవనికా మధ్యే శింశపా పాదపో మహాన్.

త మారుహ్య చ పశ్యామి కాఞ్చనం కదలీవనమ్. 55

47. సూర్యుడస్తమించినపుడు, భయంకరరాక్షసులకు తెలియబడనివాడనై, నేను రాక్షసనిలయమైన లంకాపురము ప్రవేశించితిని.

48. అక్కడ ప్రవేశించుచుండగా, ప్రళయకాల మేఘమును పోలినదై, అట్టహాసము (పెద్దనవ్వు) చేయుచు ఒకస్త్రీ ఎదురుగనిలువబడెను.

49. అంతట మండుచున్న నిప్పువంటి శిరోజములు గలిగి, మిక్కిలి భయంకరయై చంపుటకువచ్చుచున్న ఆ రాక్షసస్త్రీని ఎడమచేతి పిడికిలి గ్రుద్దుతో ఓడించి,

50. ప్రదోషసమయములో లంకాపట్టణము ప్రవేశించితిని. ఆమె భయపడుచు ఇట్లనెను. వీరా! నేను లంకాపురిని. నీపరాక్రమముచే నన్ను జయించితివిగాన, రాక్షసులనందరిని మిగులకుండ జయించెదవు.

51. అక్కడనేను రావణాంతఃపురము ప్రవేశించి, సీతను రాత్రి అంతయు వెదకుచుండినను ఆమెను చూడనైతిని.

52. అంతట, రావణభవనములో సీతాదేవినిచూడక, దుఃఖసముద్రములో పడి, ఆవలియొడ్డును చూడలేక పోయితిని.

53. దుఃఖించుచున్న నేను, పొడవైన బంగారు ప్రాకారముతో చుట్టియున్న ఉత్తమమైన గృహోద్యానవనమును చూచితిని.

54. ప్రాకారముతోగూడిన చోటినుండి పైకెక్కి, చాల చెట్లతో గూడిన ఉద్యానవనము చూచితిని. అశోకవన మధ్యలో పెద్ద శింశపావృక్షముండెను.

55. దాని నెక్కి, బంగారు అరటితోట చూచితిని.

అదూరే శింశపావృక్షా త్పశ్యామి వరవర్ణినీమ్, 56
శ్యామాం కమలపత్రాక్షీ ముపవాసకృశాననామ్.

తదేకవాస స్సంవీతాం రజోధ్వ_స్తశిరోరుహామ్, 57
శోకసన్తాపదీనాఙ్గీం సీతాం భ_ర్తృహితే స్థితామ్.

రాక్షసీభి ర్విరూపాభిః క్రూరాభి రభిసంవృతామ్, 58
మాంసశోణితభక్ష్యాభిః వ్యాఘ్రీభిః హరిణీమివ.

సా మయా రాక్షసీ మధ్యే తర్జ్యమానా ముహుర్ముహుః, 59
ఏకవేణీ ధరా దీనా భర్తృచిన్తాపరాయణా.

భూమిశయ్యా వివర్ణాఙ్గీ పద్మినీవ హిమాగమే, 60
రావణా ద్వినివృత్తార్థా మ_ర్తవ్యకృతనిశ్చయా,
కథంచి న్మృగశాబాక్షీ తూర్ణ మాసాదితా మయా.

తాం దృష్ట్వా తాదృశీం నారీం రామపత్నీం యశస్వినీమ్, 61
తత్రైవ శింశపావృక్షే పశ్య న్నహ మవస్థితః.

తతో హాలహలాశబ్దం కాఞ్చీనూపురమిశ్రితమ్, 62
శృణో మ్యధికగమ్భీరం రావణస్య నివేశనే.

తతో ఽహం పరమోద్విగ్నః స్వరూపం ప్రతిసంహరన్, 63
అహంతు శింశపావృక్షే పక్షీవ గహనే స్థితః.

తతో రావణదారాశ్చ రావణశ్చ మహాబలః, 64
తం దేశం సమనుప్రాప్తా యత్ర సీతా భవ త్స్థితా.

తం దృష్ట్వా థ వరారోహా సీతా రక్షో గణేశ్వరమ్, 65
సంకుచ్యోరూ _స్తనౌ పీనౌ బాహుభ్యాం పరిరభ్యచ.

56,57. శింశపావృక్షముదగ్గరలో, మంచివర్ణముగలది,యౌవనమధ్యస్థురాలు, పద్మదళములవంటి కన్నులుగలది, ఉపవాసముచే కృశించిన ముఖముగలది, ఆ ఒక్కవస్త్రమునే కట్టుకొన్నది, ధూళిధూసరమైన తలవెంట్రుకలు కలది, దుఃఖసంతాపముచే దీనమయి అవయవములు గలది, భర్తను హితవు కోరుచున్న స్థితిలో ఉన్నది అగు సీతను చూచితిని.

58,59,60. వికృతమైన ఆకారముగలిగి, క్రూరమైన స్వభావముగల రాక్షసస్త్రీలు చుట్టువారి, 'మాంసము రక్తము ఆహారముగాగల ఆడు పెద్దపులులమధ్యనున్న ఆడులేడివలె' ఉన్న ఆ సీత రాక్షసస్త్రీలచే మాటిమాటికి భయపెట్టబడుచు, ఒక్క జడధరించినదై, దీనురాలై, భర్తృగతమైన చింతలో మునిగినదై, నేల పరుపుగాగలదై హేమంతములోని పద్మ లేవలె వెలవెలబోయిన శరీరముగలదై, రావణునినుండి ప్రయోజనము లేనిదై, చచ్చిపోవుటకు నిశ్చయముచేసికొన్నదై, లేడిపిల్లచూపులవంటి చూపులు గలదై యున్నస్థితిలో ఎట్టులో నా కంటబడినది.

61. రామునకు పత్నియై, కీర్తిశాలినియై, ఆ స్థితిలో ఉన్న ఆ స్త్రీని చూచి, అక్కడనే శింశపావృక్షమునందుండి, చూచుచు ఉండిపోయితిని.

62. అంతట, రావణుని భవనములో మొలనూళ్ల అందెలచప్పుడుతో కలసి మిక్కిలి గంభీరమైన హలహలమను చప్పుడు వినుచుంటిని.

63. తరువాత నేను హెచ్చుగ కంగారుపడి, నా స్వరూపమును ముడుచుకొనుచు శింశపావృక్షములో ఆకాశములో పక్షి ఉన్నట్లుంటిని.

64. అంతట, రావణునిభార్యలు, మహాబలశాలియైన రావణుడును సీతయున్న ప్రదేశమునకు వచ్చిరి.

65. ఉత్తమాకారముగల సీత రాక్షసరాజును చూచి, తొడలను ముడిచి, బలసిన కుచములను, బాహువులచేచుట్టి,

విత్రస్తాం పరమోద్విగ్నాం వీక్షమాణాం తత స్తతః, 66
త్రాణం కిఞ్చి దపశ్య న్తీం వేపమానాం తపస్వినీమ్.

తా మువాచ దశగ్రీవః సీతాం పరమదుఃఖితామ్. 67

అవాక్ఛిరాః ప్రపతితో బహుమన్యస్వ భామిని 68
యదిచే త్త్వం తు దర్పా న్మాం నాభినన్దసి గర్వితే,
ద్వౌ మాసావ న్తరం సీతే పాశ్యామి రుధిరం తవ.

ఏత చ్ఛ్రుత్వా వచ స్తస్య రావణస్య దురాత్మనః, 69
ఉవాచ పరమక్రుద్ధా సీతా వచన ము త్తరమ్.

రాక్షసాధమ! రామస్య భార్యా మమిత తేజసః. 70

ఇక్ష్వాకుకులనాథస్య స్నుషాం దశరథస్యచ, 71
అవాచ్యం వదతో జిహ్వా కథం న పతితా తవ.

కింస్వి ద్వీర్యం తవానార్య యో మాం భ ర్తు రసన్నిధౌ, 72
అపహృత్యాగతః పాప తేనాదృష్టో మహాత్మనా.

న త్వం రామస్య సదృశో దాస్యే ఽప్యస్య న యుజ్యసే, 73
అజేయః సత్యవాదీచ రణశ్లాఘీచ రాఘవః.

జానక్యా పరుషం వాక్య మేవ ముక్తో దశాననః, 74
జజ్వాల సహసా కోపా చ్చితాస్థ ఇవ పావకః.

వివృత్య నయనే క్రూరే ముష్టి ముద్యమ్య దక్షిణమ్, 75
మైథిలీం హ న్తు మారబ్ధః స్త్రీభి ర్హాహాకృతం తదా.

66, 67. మిక్కిలి భయపడియున్నది, చాల కంగారుపడి యున్నది. ఇటునటు చూచుచున్నది. కొంచెపాటియు రక్షణను కాంచనిది, దీనురాలు, హెచ్చుగ దుఃఖించియున్నది అగు ఆ సీతతో దశకంఠుడు (రావణుడు) ఇట్లనెను.

68. క్రిందకు శిరస్సువోపి పడినవాడై, భామినీ! నన్ను అంగీకరింపుము సీతా! రెండు నెలలుగడువు. గర్వించియున్నదాన! గర్వమువలన నన్ను అంగీకరింపకున్నచో, నీ రక్తము త్రాగివేసెదను.

69. దురాత్ముడైన రావణుని యీమాట విని, సీతాదేవి చాల కోపగించినదై బదులుమాట చెప్పెను.

70, 71. అధమరాక్షసుడా! అపరిమితతేజశ్శాలియైన రామునకు భార్యను, ఇక్ష్వాకుకుల ప్రభువైన దశరథునకు కోడలను, అయిన నన్ను అనరానిమాట లనుచున్న నీ నాలుక ఏల పడిపోవుటలేదు?

72. దుష్టుడా! నీపరాక్రమమిదియేనా? నన్ను భర్త దగ్గరలేనప్పుడపహరించి వచ్చినావు. కావున ఆ మహాత్మునిచే నీవు చూడబడలేదు.

73. నీవు రామునికేపాటియు సరిపడవు. ఆతనికి దాస్యముచేయుటకైనను తగవు. రామచంద్రుడు ఇతరులకు జయింపరానివాడు. సత్యము పలుకువాడు, యుద్ధములందు మెప్పుపొందినవాడు.

74. దశకంఠుడు, జానకీదేవి ఈవిధముగ పరుషముగ పలుకగా విని, చితిలో ఉన్న అగ్నివలె ఒక్కసారి మండిపడెను.

75. క్రూరమైన కన్నులు త్రిప్పి, కుడిచేతిపిడికిలి ఎత్తి, సీతాదేవిని చంపుటకు ప్రారంభించెను. స్త్రీలప్పుడు హాహాకారముచేసిరి.

స్త్రీణాం మధ్యా త్సముత్పత్య తస్య భార్యా దురాత్మనః, 76
వరా మన్దోదరీ నామ తయా స ప్రతిషేధితః.

ఉక్తశ్చ మధురాం వాణీం తయా స మదనార్దితః, 77
సీతయా తవ కిం కార్యం మహేన్ద్రసమవిక్రమ.

దేవగన్ధర్వకన్యాభి ర్యక్షకన్యాభి రేవచ, 78
సార్ధం ప్రభో రమస్వేహ సీతయా కిం కరిష్యసి.

తత స్తాభిః సమేతాభి ర్నారీభిః స మహాబలః, 79
ప్రసాద్య సహసానీతో భవనం స్వం నిశాచరః.

యా తే తస్మి న్దశగ్రీవే రాక్షస్యో వికృతాననాః, 80
సీతాం నిర్భర్త్సయామాసు ర్వాక్యైః క్రూరైః సుదారుణైః.

తృణవ ద్భాషితం తాసాం గణయామాస జానకీ, 81
తర్జితంచ తదా తాసాం సీతాం ప్రాప్య నిరర్థకమ్.

వృథా గర్జితనిశ్చేష్టా రాక్షస్యః పిశితాశనాః, 82
రావణస్య శశంసు స్తాః సీతా వ్యవసితం మహత్.

తత స్తాః సహితాః సర్వా విహతాశా నిరుద్యమాః, 83
పరిక్షిప్య సమన్తా త్తాం నిద్రావశ ముపాగతాః.

తాసు చైవ ప్రసుప్తాసు సీతా భర్తృహితే రతా, 84
విలప్య కరుణం దీనా ప్రశుశోచ సుదుఃఖితా.

తాసాం మధ్యా త్సముత్థాయ త్రిజటా వాక్య మబ్రవీత్, 85
ఆత్మానం ఖాదత క్షిప్రం నసీతా వినశిష్యతి.
జనక స్యాత్మజా సాధ్వీ స్నుషా దశరథస్యచ,

76. స్త్రీలమధ్యనుండివచ్చి, దుష్టుడైన అతనిభార్యయైనను యోగ్యురాలైన మన్దోదరి అనునామె రావణుని ఆపనిచేయవలదనెను.

77. ఆమె మన్మథపీడితుడైన ఆతనితో తీయనిమాట పలికెను. దేవేంద్రునితో సమానమైన పరాక్రమముకలవాడా! నీకు సీతతో ఏమిపని?

78. ప్రభూ! దేవకన్యలతోను, గంధర్వకన్యలతోను, యక్షకన్యలతోను, కూడి రమింపుము. ఇక్కడ సీతతో నీవేమిచేయుదువు?

79. అంతట స్త్రీలందఱుకలసి, మహాబలుడైన రావణుని ప్రసన్నుని చేసి, వెంటనే తన భవనమునకు తీసికొనిపోయిరి.

80. ఆ రావణాసురుడు వెళ్ళినంతనే, వికృతమయిన ముఖములుగల రాక్షసస్త్రీలు, చాల దారుణములు, క్రూరములు అయిన మాటలతో సీతాదేవిని భయపెట్టిరి.

81. సీతాదేవి ఆ స్త్రీల మాటలను గడ్డిపరకలుగా లెక్కించెను. అప్పుడు వారిభయపెట్టుటకూడ సీతాదేవివిషయమున పనికిమాలినదయ్యెను.

82. మాంసమునుభక్షించు రాక్షసస్త్రీలు వ్యర్థముగాగర్జించి, చేష్టలుదక్కినవారై, సీతాదేవిచేయు గట్టినిశ్చయమును రావణునకు తెలిపిరి.

83. అంతట ఆ స్త్రీలందఱుకలిసి, ఆశలేనివారై, ప్రయత్నముమాని, ఆమెనంతట వదలివేసి నిద్రలో మునిగినారు.

84. భర్తకు హితమునుగోరు సీతాదేవి, ఆ స్త్రీలు నిద్రించినవెనుక, జాలిపుట్టినట్లు విలపించి, దీనురాలై, చాల దుఃఖించుచు పెద్దగా ఏడ్చెను.

85. ఆ స్త్రీలమధ్యనుండి త్రిజటలేచి ఈమాట పలికెను. వెంటనే మిమ్ము్మను మీరు తినివేసికొనుడు. సీతాదేవి నశింపదు.

ఆమె జనకుని కూతురు, పతివ్రత, దశరథునకు కోడలు.

స్వప్నో హ్యద్య మయా దృష్టో దారుణో రోమహర్షణః, 86
రక్షసాంచ వినాశాయ భర్తు రస్యా జయాయచ.

అల మస్మాన్ పరిత్రాతుం రాఘవా ద్రాక్షసీగణమ్, 87
అభియాచామ వైదేహీ మేతద్ధి మమ రోచతే.

యస్యా హ్యేవంవిధః స్వప్నో దుఃఖితాయాః ప్రదృశ్యతే, 88
సా దుఃఖై ర్వివిధై ర్ముక్తా సుఖం ప్రాప్నో త్యనుత్తమమ్.

ప్రణిపాత ప్రసన్నా హి మైథిలీ జనకాత్మజా. 89

తతః సా హ్రీమతీ బాలా భర్తు ర్విజయహర్షితా, 90
అవోచ ద్యది త త్తథ్యం భవేయం శరణం హి వః.

తాం చాహం తాదృశీం దృష్ట్వా సీతాయా దారుణాం దశామ్ 91
చిన్తయామాస విక్రాన్తో నచ మే నిర్వృతం మనః.

సంభాషణార్థంచ మయా జానక్యా శ్చింతితో విధిః, 92
ఇక్ష్వాకూణాం హి వంశస్తు తతో మమ పురస్కృతః.

శ్రుత్వాతు గదితాం వాచం రాజర్షిగణపూజితామ్, 93
ప్రత్యభాషత మాం దేవీ బాష్పైః పిహితలోచనా.

క స్త్వం కేన కథం చేహ ప్రాప్తో వానరపుఙ్గవ, 94
కాచ రామేణ తే ప్రీతి స్తన్మే శంసితు మర్హసి.

తస్యా స్తద్వచనం శ్రుత్వా హ్యహ మప్యబ్రవం వచః, 95
దేవి రామస్య భర్తు స్తే సహాయో భీమవిక్రమః.

86. రాక్షసులు నశించుటకు, ఈమె భర్త జయించుటకు, ఇప్పుడు దారుణమై ఒడలు గగురుపొడుచు స్వప్నమొకటి నేను చూచినాను.

87. రామచంద్రునివలన మనలను, రాక్షసస్త్రీ గణమును రక్షించుటకీమె సరిపడును. సీతాదేవి నిందులకు యాచించెదము. ఇట్లు చేయుటకు నాకు మంచిదనిపించుచున్నది.

88. దుఃఖించుచున్న యెవతె విషయమున ఇట్టిస్వప్నము కనబడుచున్నదో, ఆమె వివిధములైన దుఃఖములనుండి విడువబడి సాటిలేని సుఖమును పొందును.

89. జనకుని కూతురైన సీత నమస్కారముచే ప్రసన్న యగును.

90. తరువాత సిగ్గుగల ఆబాల, భర్తకు విజయమనుటచే సంతోషించినదై, ఆమాట యథార్థమైనచో మీకు నేను శరణమయ్యెదనని పలికెను.

91. సీతాదేవికి అట్టి ఆ భయంకరస్థితినిచూచి, పరాక్రమించవలెనని ఆలోచించితిని కాని నామనస్సు తృప్తిపడలేదు.

92. సీతాదేవితో మాటాడుటకు నేనొక పద్ధతి నాలోచించి తరువాత ఇక్ష్వాకురాజుల వంశమును స్తుతించితిని.

93. రాజర్షిసంఘముచే పూజింపబడెడి నేపలికిన మాటవిని, సీతాదేవి కన్నీరు కప్పిన నేత్రములు కలదై నాతో తిరిగిమాటాడెను.

94. వానరోత్తమా ! నీవెవడవో ? ఎవడు పంపగా నీవిక్కడి కెట్లు వచ్చితివో ? రామునితో నీకెట్టి స్నేహమో ? అది నాకు చెప్పుము.

95. ఆమె పలికిన ఆమాటవిని, నేనును ఈ విధముగ పలికితిని. దేవీ! నీభర్తయైన రామునకు నేను సాయపడేవాడను. భయంకరమైన పరాక్రమము గలవాడను.

సుగ్రీవో నామ విక్రాన్తో వానరేన్ద్రో మహాబలః, 96
తస్య మాం విద్ధి భృత్యం త్వం హనుమన్త మిహాగతమ్.

భర్త్రాహం ప్రేషిత స్తుభ్యం రామే ణాక్లిష్టకర్మణా, 97
ఇదంచ పురుషవ్యాఘ్రః శ్రీమాన్ దాశరథిః స్వయమ్.
అఙ్గులీయ మభిజ్ఞాన మదా త్తుభ్యం యశస్విని.

త దిచ్ఛామి త్వయా జ్ఞప్తం దేవి కింకరవా ణ్యహమ్, 98
రామలక్ష్మణయోః పార్శ్వం నయామి త్వాం కిము త్తరమ్.

ఏత చ్ఛ్రుత్వా విదిత్వాచ సీతా జనకనన్దినీ, 99
ఆహ రావణ ముత్సాద్య రాఘవో మాం నయత్వితి.

ప్రణమ్య శిరసా దేవీ మహ మార్యా మనిన్దితామ్, 100
రాఘవస్య మనోహ్లాద మభిజ్ఞాన మయాచిషమ్.

అథ మా మబ్రవీ త్సీతా గృహ్యతా మయ ముత్తమః, 101
మణి ర్యేన మహాబాహూ రామ స్త్వాం బహుమన్యతే.

ఇత్యుక్త్వాతు వరారోహా మణిప్రవర మద్భుతమ్, 102
ప్రాయచ్ఛ త్పరమోద్విగ్నా వాచా మాం సందిదేశహ.

తత స్తస్యై ప్రణమ్యాహం రాజపుత్ర్యై సమాహితః, 103
ప్రదక్షిణం పరిక్రమ్య ఇహాభ్యుద్గతమానసః.

ఉక్తో ఒహం పునరేవేదం నిశ్చిత్య మనసా తయా, 104
హనుమాన్ మమవృత్తాన్తం వక్తు మర్హసి రాఘవే.

96. సుగ్రీవుడను పరాక్రమవంతుడు మహాబలశాలియగు వానరరాజు గలడు. నేను వాని సేవకుడను, హనుమంతుడ నిక్కడకు వచ్చితినని తెలిసికొనుము.

97. క్లేశములేని పనులుచేయు శ్రీరాముడు నీ భర్త నన్ను పంపినాడు. పురుషశ్రేష్ఠుడు, శ్రీమంతుడు, రామచంద్రుడు స్వయముగా, కీర్తిమతీ! నీకీ ఆనవాలు ఉంగరము ఇచ్చినాడు.

98. దేవీ! నన్నేమిచేయమందువో ఆజ్ఞాపింప గోరుచున్నాను. రామలక్ష్మణుల దగ్గరకు నిన్ను తీసికొని వెళ్లెదను. సమాధానమేమో తెలుపుము.

99. జనకసుతయైన సీత, ఇది విని, తెలిసికొని, రావణుని నశింపజేసి, రాముడు నన్నుతీసికొని వెళ్ళవలె నని తెలిపెను.

100. నేను, పూజ్యురాలు అనింద్యయైన సీతాదేవిని తలయొగ్గి నమస్కారముచేసి, రామచంద్రుని మనస్సునకు సంతోషమునుకలిగించు ఆనవాలు నిమ్మని కోరితిని.

101. అంతట సీతాదేవి, మహాబాహువు రాముడు నిన్ను మెచ్చుకొనునట్టి ఈ ఉత్తమమణిని తీసికొమ్మని, నాతో అనెను.

102. ఉత్తమాకృతిగల సీత ఇట్లని, అద్భుతమైన ఉత్తమరత్నమును నాకిచ్చి, వాక్కుతోను సందేశము చెప్పినది.

103. అంతటనేను ఆ రాజపుత్రికి నమస్కరించి, శ్రద్ధగ ప్రదక్షిణము తిరిగి, ఇక్కడకు రాదలచితిని.

104. ఆమె మనసార నిశ్చయించుకొని, తిరిగి నాతో నిట్లనినది. "హనుమంతా! రామునకు నావృత్తాంతము తెలుపుము."

యథా శ్రుత్వైవ నచిరా త్తా వుభౌ రామలక్ష్మణౌ, 105
సుగ్రీవసహితౌ వీరా వుపేయాతాం తథా కురు.

యద్యన్యథా భవే దేతౌ ద్వౌమాసౌ జీవితం మమ, 106
న మాం ద్రక్ష్యతి కాకుత్స్థో మ్రియే సాహ మనాథవత్.

తచ్ఛ్రుత్వా కరుణం వాక్యం క్రోధో మా మభ్యవర్తత, 107
ఉత్తరంచ మయా దృష్టం కార్యశేష మనన్తరమ్.

తతో ఽవర్ధత మే కాయ స్తదా పర్వతసన్నిభః, 108
యుద్ధకాంక్షీ వనం తచ్చ వినాశయితు మారభే.

తద్భగ్నవనషండంతు భ్రాన్త త్రస్త మృగద్విజమ్, 109
ప్రతిబుద్ధ్వా నిరీక్షన్తే రాక్షస్యో వికృతాననాః.

మాం చ దృష్ట్వా వనే తస్మిన్ సమాగమ్య తత స్తతః, 110
తాః సమభ్యాగతాః క్షిప్రం రావణాయాచ చక్షిరే.

రాజన్ వన మిదం దుర్గం తవ భగ్నం దురాత్మనా, 111
వానరేణ హ్యవిజ్ఞాయ తవ వీర్యం మహాబల.

దుర్బుద్ధే స్తస్య రాజేన్ద్ర తవ విప్రియకారిణః, 112
వధ మాజ్ఞాపయ క్షిప్రం యథాసౌ విలయం వ్రజేత్.

తచ్ఛ్రుత్వా రాక్షసేన్ద్రేణ విసృష్టా భృశదుర్జయాః, 113
రాక్షసాః కింకరానామ రావణస్య మనోఽనుగాః.

105. నీవు చెప్పినది వినినంతనే, వీరులైన రామలక్ష్మణులిద్దరు, సుగ్రీవసహితులై శీఘ్రముగ వచ్చునట్లు చేయుము.

106. మఱియొక విధముగ అయినచో నాకు జీవితము రెండునెలలే. తరువాత నన్ను రాముడు చూడడు. నేను అనాథవలె మరణింతును.

107. జాలిగొలుపు ఆ మాటవినినంతనే నాకు కోపము వచ్చినది. నేను తరువాతచేయుటకు మిగిలినపనినే సమాధానముగ తలచితిని.

108. అంతట నాశరీరము పర్వతముతో సమానముగా పెరిగినది. యుద్ధమును కోరుకొనుచు, ఆ ఉద్యానవనమును ధ్వంసము చేయుటకు ప్రారంభించితిని.

109. ఆ వనసమూహము భగ్నమై, మృగములు, పక్షులు చెదరి భయపడి పోగా, వికృతమైన ముఖములుగల రాక్షసస్త్రీలు మేలుకొని చూచుచుండిరి.

110. ఆ అశోకవనములో అక్కడక్కడనుండి వచ్చి నన్నుచూచి, ఆ స్త్రీలందఱుకలిసి, వెంటనే రావణునకు చెప్పిరి.

111. రాజా! మహాబలుడా! నీ పరాక్రమము తెలియక, దుష్టుడైన వానరుడు ఎవ్వరు ప్రవేశింపరాని నీ ఉద్యానవనమును ధ్వంసముచేసినాడు.

112. రాజోత్తమా! నీకు అనిష్టముచేసిన ఆదుష్టుని వెంటనే చంపివేయుటకు ఆజ్ఞాపింపుము. దానితో ఆతడు నశించిపోవును.

113. ఆమాటవిని, రాక్షసరాజు, బొత్తుగా జయించుటకు శక్యముగాని కింకరులను రాక్షసులను, రావణుని మనస్సునుబట్టి పోవువారిని యుద్ధమునకు వదలిపెట్టెను.

తేషా మశీతి సాహస్రం శూలముద్గరపాణినామ్, 114
మయా తస్మిన్ వనోద్దేశే పరిఘేణ నిషూదితాః.

తేషాంతు హతశేషాయే తే గత్వా లఘువిక్రమాః, 115
నిహతంచ మహత్సైన్యం రావణాయాచ చక్షిరే.

తతో మే బుద్ధిరుత్పన్నా చైత్యప్రాసాద మాక్రమమ్, 116
తత్రస్థాన్ రాక్షసాన్ హత్వా శతం స్తమ్భేన వై పునః.

లలామభూతో లఙ్కాయాః సచ విధ్వంసితో మయా, 117
తతః ప్రహస్తస్య సుతం జమ్బుమాలిన మాదిశత్.

రాక్షసై ర్బహుభిః సార్ధం ఘోరరూపై ర్భయానకైః. 118

త మహం బలసంపన్నం రాక్షసం రణకోవిదమ్, 119
పరిఘే ణాతిఘోరేణ సూదయామి సహానుగమ్.

తచ్ఛ్రుత్వా రాక్షసేన్ద్ర స్తు మన్త్రిపుత్రాన్ మహాబలాన్, 120
పదాతిబలసంపన్నాన్ ప్రేషయామాస రావణః.
పరిఘేణైవ తాన్ సర్వా న్నయామి యమసాదనమ్,

మంత్రిపుత్రా న్హతాన్ శ్రుత్వా సమరే లఘువిక్రమాన్, 121
పఞ్చసేనాగ్రగాన్ శూరాన్ ప్రేషయామాస రావణః.

తా నహం సహ సైన్యాన్వై సర్వా నేవాభ్యసూదయమ్, 122
తతః పున ర్దశగ్రీవః పుత్ర మక్షం మహాబలమ్.

బహుభీ రాక్షసైః సార్ధం ప్రేషయామాస రావణః, 123

114. శూలములు, ముద్గరలు చేతబట్టివచ్చిన ఎనుబది వేలమంది ఆ కింకరులను రాక్షసులను, ఆవన ప్రదేశములో, అడ్డుదూలముతో చంపి వేసితిని.

115. వారిలో శీఘ్రమైన పరాక్రమముగలిగి చావగా మిగిలినవారు వెళ్ళి 'చాల సైన్యమును వానరుడు చంపివేసె' నని రావణునకు చెప్పిరి.

116. అంతట నాకు బుద్ధిపుట్టి, రచ్చమేడను ఆక్రమించితిని. అచటి స్తంభముతోనే అక్కడనున్న నూర్గురు రాక్షసులను చంపితిని.

117, 118. లంకాపట్టణమున కలంకారమైన ఆ భవనమును ధ్వంసము చేసితిని. తరువాత ప్రహస్తునికుమారుని జంబుమాలిని, ఘోరరూపముగలిగి భయమును కలిగించు చాలమంది రాక్షసులతో కూడ పొమ్మని రావణు డాజ్ఞాపించెను.

119. బలముగలవాడు, యుద్ధములో నేర్పరిఅగు ఆరాక్షసుని అతి ఘోరమైన దూలముతో, వానివెంట వచ్చిన వారితో సహ చంపివేసితిని.

120. ఆ మాటవిని రాక్షసరాజు రావణుడు, చాల బలవంతులైన మంత్రి కుమారులను, పదాతి (పాదచారుల) సైన్యముతో కూడ పంపెను. వారి నందఱిని దూలముతోనే యమునియింటికి పంపుచుంటిని.

121. యుద్ధములలో తీవ్రపరాక్రమముగల మంత్రిపుత్రులు చనిపోవుటవిని, రావణుడు అయిదుగురు శూరులైన సేనాపతులను పంపెను.

122, 123. సైన్యసమేతులయిన ఆ మంత్రిపుత్రుల నందఱను నేను చంపివేసితిని. అంతట దశకంఠుడు, మహాబలవంతుడు అక్షుడను కుమారుని చాలమంది రాక్షసులతో కూడ పంపెను.

తంతు మన్డోదరీపుత్రం కుమారం రణపణ్డితమ్, 124
సహసా ఖం సముత్క్రాన్తం పాదయోశ్చ గృహీతవాన్,

త మాసీనం శతగుణం భ్రామయిత్వా వ్యపేషయమ్.

త మక్ష మాగతం భగ్నం నిశమ్య స దశాననః, 125
తత ఇంద్రజితం నామ ద్వితీయం రావణః సుతమ్.

వ్యాదిదేశ సుసంక్రుద్ధో బలినం యుద్ధదుర్మదమ్. 126

తచ్చాప్యహం బలం సర్వం తఞ్చ రాక్షసపుఙ్గవమ్, 127
నష్టౌజసం రణే కృత్వా పరంహర్ష ముపాగమమ్.

మహతా హి మహాబాహుః ప్రత్యయేన మహాబలః, 128
ప్రేషితో రావణే నైవ సహవీరై ర్మదోత్కటైః.

సో ఽవిషహ్యాం చ మాం బుధ్వా స్వసైన్యం చావమర్దితమ్, 129
బ్రాహ్మేణాస్త్రేణ సతు మాం ప్రాబధ్నా చ్చాతివేగితః.

రజ్జుభి శ్చాభిబధ్నంతి తతో మాం తత్ర రాక్షసాః, 130
రావణస్య సమీపంచ గృహీత్వా మా ముపానయన్.

దృష్ట్వా సంభాషిత శ్చాహం రావణేన దురాత్మనా, 131
పృష్టశ్చ లఙ్కాగమనం రాక్షసానాం చ తం వధమ్.

తత్సర్వం తు మయా తత్ర సీతార్థ మితి జల్పితమ్, 132
తస్యాస్తు దర్శనాకాఙ్క్షీ ప్రాప్త స్త్వద్భవనం విభో.

మారుత స్యౌరసః పుత్రో వానరో హనుమా నహమ్, 133
రామదూతం చ మాం విద్ధి సుగ్రీవసచివం కపిమ్.

124. యుద్ధవిశారదుడు, మందోదరిపుత్రుడు అగు అక్షకుమారుడు శీఘ్రముగ ఆకాశమున కెగురుచుండగా, కాళ్లు రెండును పట్టుకొంటిని.

వాడు కూలబడగా, నూరు త్రిప్పలు త్రిప్పి పిండిచేసితిని.

125, 126. యుద్ధమునకు వచ్చిన అక్షకుమారుడు కూలినట్లు విని, దశకంఠుడు, చాల కోపించి, పిమ్మట బలవంతుడు, యుద్ధమునకు లక్ష్యము లేనివాడు, ఇంద్రజిత్తు అను రెండవకుమారుని ఆజ్ఞాపించెను.

127. వానివెంటవచ్చిన సైన్యమునంతను, ఆ రాక్షసోత్తముని, యుద్ధములో శక్తితరిగినవానినిగాజేసి, మిక్కిలి సంతోషించితిని.

128. రావణుడు పెద్ద నమ్మకముతో మహాబలుడు మహాబాహు పరాక్రమవంతుడు అగు ఇంద్రజిత్తును, బలగర్వితులైన వీరులతోకూడ పంపించెను.

129. సైన్యముతోసహా చితికిపోయిన ఇంద్రజిత్తు, నన్ను తట్టుకొనరాని వానినిగా తెలిసికొని, మిక్కిలి తొందరపడి, బ్రహ్మాస్త్రముచే నన్ను కట్టివేసెను.

130. అక్కడ నన్ను రాక్షసులు త్రాళ్ళతోకూడ కట్టివేసి, పట్టుకొని రావణుని దగ్గరకు తీసికొనిపోయిరి.

131. రావణునిచూచి, దుష్టుడైన వానితో మాటాడితిని. లంకా పట్టణమునకు వచ్చుట, రాక్షసులను చంపుట వీనినిగూర్చి అతడు నన్నడిగెను.

132. అది యంతయు సీతకొఱకు చేసితినని నే నంటిని. ప్రభూ, ఆమెను చూడగోరి నీభవనమునకు వచ్చితిని.

133. నేను వాయువునకు ఔరసపుత్రుడను, హనుమంతుడను. రామునకు దూతను, నన్ను సుగ్రీవుని మంత్రిగా తెలిసికొనుము.

సో ఽహం దూత్యేన రామస్య త్వత్సకాశ మిహాగతః, 134
సుగ్రీవశ్చ మహాతేజాః స త్వాం కుశల మబ్రవీత్.
ధర్మార్థకామసహితం హితం పథ్య మువాచచ.

వసతో ఋశ్యమూకే మే పర్వతే విపులద్రుమే, 135
రాఘవో రణవిక్రాన్తో మిత్రత్వం సముపాగతః.

తేన మే కథితం రాజ్ఞా భార్యా మే రక్షసాహృతా, 136
తత్ర సాహాయ్య మస్మాకం కార్యం సర్వాత్మనా త్వయా.

మయాచ కథితం తస్మై వాలినశ్చ వధంప్రతి, 137
తత సాహాయ్య హేతోర్మే సమయం కర్తు మర్హసి.

వాలినాహృతరాజ్యేన సుగ్రీవేణ సహ ప్రభుః, 138
చక్రే ఽగ్నిసాక్షికం సఖ్యం రాఘవః సహ లక్ష్మణః.

తేన వాలిన ముత్పాట్య శరేణైకేన సంయుగే, 139
వానరాణాం మహారాజః కృతః స ప్లవతాంవరః.

తస్య సాహాయ్య మస్మాభిః కార్యం సర్వాత్మనా త్విహ 140
తేన ప్రస్థాపిత స్తుభ్యం సమీప మిహ ధర్మతః.

క్షిప్ర మానీయతాం సీతా దీయతాం రాఘవాయచ, 141
యావ న్న హరయో వీరా విధమ న్తి బలం తవ.

వానరాణాం ప్రభావో హి న కేన విదితః పురా, 142
దేవతానాం సకాశంచ యే గచ్ఛన్తి నిమన్త్రితాః.
ఇతి వానరరాజ స్త్వా మాహే త్యభిహితో మయా. 143

134. నేను రామునకు దూత్యముచేయుటకు నీదగ్గర కిక్కడకు వచ్చితిని. మహాతేజశ్శాలియైన సుగ్రీవుడును నీక్షేమము నడిగినాడు. ధర్మార్థకామపురుషార్థములతో కూడి, హితము, పథ్యము అయినమాట పలికినాడుకూడ.

135. నేను విస్తారమైన వృక్షములుగల ఋశ్యమూకపర్వతమునందు నివసించుచుండగ, రణశూరుడైన రామునితో నాకు మిత్రత్వమేర్పడినది.

136. ఆ రామప్రభువు "రాక్షసుడు నా భార్య నపహరించినాడు. ఆ విషయమున నీవు నాకు సర్వవిధముల సహాయపడవలెను" అని నాతో చెప్పినాడు.

137. నేను, వాలినిచంపుటనుగూర్చి రామునితో చెప్పితిని. ఆవిషయమున సహాయపడుటకు ప్రతిజ్ఞచేయదగునని కోరితిని.

138. వాలి అపహరించిన రాజ్యముగల సుగ్రీవునితో రామప్రభువు లక్ష్మణసహితముగ అగ్నిసాక్షిగ స్నేహమును చేసెను.

139. రాముడు, ఒక్కబాణముతో వాలిని పెల్లగించివేసి, వానరోత్తముడైన సుగ్రీవుని కోతులకు మహారాజునుగా చేసెను.

140. అట్టిరామునకు మేము సర్వవిధముల సాయపడవలెను. ఆ రాముడు ధర్మముగ నన్ను నీ సమీపమునకు పంపినాడు.

141. వానరవీరులు, నీ బలమును ధ్వంసముచేయకముందే సీతాదేవిని శీఘ్రముగ తీసికొనివచ్చి, రామునకు ఇమ్ము.

142, 143. వానరుల ప్రభావము ఇంతకుముందెవనికి తెలియదు. వానరులు పిలుపుమీద దేవతలదగ్గఱకుకూడ పోవుచుందురు. ఈ విధముగ వానరరాజు నీతో చెప్పమనినాడని, నేను రావణునితో నంటిని.

మామైక్షత తతః క్రుద్ధ శ్చక్షుషా ప్రదహన్నివ, 144
తేన వధ్యోఽహ మాజ్ఞప్తో రక్షసా రౌద్రకర్మణా.

మన్త్రప్రభావ మవిజ్ఞాయ రావణేన దురాత్మనా,

తతో విభీషణో నామ తస్య భ్రాతా మహామతిః, 145
తేన రాక్షసరాజోఽసౌ యాచితో మమ కారణాత్.

నైవం రాక్షసశార్దూల త్యజ్యతా మేష నిశ్చయః, 146
రాజశాస్త్రవ్యపేతో హి మార్గః సంసేవ్యతే త్వయా.

దూతవధ్యా న దృష్టా హి రాజశాస్త్రేషు రాక్షస, 147
దూతేన వేదితవ్యం చ యథార్థం హితవాదినా.

సుమహత్యపరాధేఽపి దూతస్యాతులవిక్రమ, 148
విరూపకరణం దృష్టం న వధోఽస్తీతి శాస్త్రతః.

విభీషణేనైవ ముక్తో రావణః సందిదేశ తాన్, 149
రాక్షసానేతదేవాస్య లాఙ్గూలం దహ్యతా మితి.

తత స్తస్య వచః శ్రుత్వా మమ పుచ్ఛం సమన్తతః, 150
వేష్టితం శణవల్కైశ్చ జీర్ణైః కార్పాసజైః పటైః.

రాక్షసా స్సిద్ధసంనాహా స్తత స్తే చణ్డవిక్రమాః, 151
తదా దహన్త మే పుచ్ఛం నిఘ్నన్తః కాష్ఠముష్టిభిః.

144. అంత రావణుడు కోపించినవాడై, కంటితో తగులబెట్టుచున్నట్లు నన్నుచూచెను. రౌద్రపుపనులుచేయు ఆ రాక్షసుడు నన్నుచంపుమని ఆజ్ఞాపించెను.

దుష్టచిత్తుడైన రావణుడు, నాప్రభావము నెఱుంగక యిట్లాజ్ఞాపించినాడు.

145. అంత గొప్పబుద్ధిమంతుడు, రావణుని సోదరుడు విభీషణుడను వాడు, నామూలమున రాక్షసరాజును (దూతను చంపవలదని) కోరెను.

146. రాక్షస శ్రేష్ఠుడా! ఈ విధముగ చేయుట తగదు. ఈ నిర్ణయము వదలివేయుము. నీవు రాజకీయ శాస్త్రమునకు సరిపడని మార్గమును సేవించు చున్నావు.

147. రాక్షసా! రాజశాస్త్రములలో దూతను వధించుట కనబడదు. హితవును తెలిపెడి దూతచే యథార్థము తెలిసికొనదగును.

148. సాటిలేని పరాక్రమము గలవాడా! శాస్త్రమునుబట్టి చాల పెద్దఅపరాధము చేసినను దూతకు వికృతరూపమును చేయుట కనబడు చున్నది. చంపుటలేదు.

149. విభీషణుడు ఈ విధముగ చెప్పగా, రావణుడు, వీనితోక తగులబెట్టుడని, ఆ రాక్షసులను ఆజ్ఞాపించెను.

150. తరువాత రావణుని ఆ మాటవిని, నా తోకనంతను చెట్ల చర్మములతోను, ప్రాత గుడ్డపేలికలతోను చుట్టిరి.

151. అంతట, తీవ్ర పరాక్రమముగల రాక్షసులు, సిద్ధమైన సంనాహముగలవారై, కఱ్ఱలతోను, పిడికిళ్లతోను కొట్టుచు, నాతోక కప్పుడు నిప్పు ముట్టించిరి.

బద్ధస్య బహుభిః పాశై ర్యంత్రితస్య చ రాక్షసైః, 152
న మే పీడా భవే త్కాచి ద్దిదృక్షో ర్నగరీం దివా.

తత స్తే రాక్షసాః శూరా బద్ధం మా మగ్నిసంవృతమ్, 153
అఘోషయ న్రాజమార్గే నగరద్వార మాగతాః.

తతో ఽహం సుమహద్రూపం సంక్షిప్య పునరాత్మనః, 154
విమోచయిత్వా తం బంధం ప్రకృతిస్థః స్థితః పునః.

ఆయసం పరిఘం గృహ్య తాని రక్షాంస్యసూదయమ్, 155
తత స్తం నగరద్వారం వేగే నాప్లుతవా నహమ్.

పుచ్ఛేన చ ప్రదీప్తేన తాం పురీం సాట్టగోపురామ్, 156
దహా మ్యహ మసంభ్రాన్తో యుగాన్తాగ్ని రివ ప్రజాః.

వినష్టా జానకీ వ్యక్తం నహ్యదగ్ధః ప్రదృశ్యతే, 157
లఙ్కాయాం కశ్చి దుద్దేశః సర్వా భస్మీకృతా పురీ.

దహతా చ మయా లఙ్కాం దగ్ధా సీతా నసంశయః, 158
రామస్య హి మహత్కార్యం మయేదం వితథీకృతమ్.
ఇతి శోకసమావిష్ట శ్చిన్తా మహ ముపాగతః. 159

అథాహం వాచ మశ్రౌషం చారణానాం శుభాక్షరామ్, 160
జానకీ నచ దగ్ధేతి విస్మయోద న్తభాషిణామ్.

తతో మే బుద్ధి రుత్పన్నా శ్రుత్వా తా మద్భుతాం గిరమ్, 161
అదగ్ధా జానకీ త్యేవం నిమిత్తై శ్చోపలక్షితా.

152. చాల త్రాళ్లతో కట్టబడి, రాక్షసులచే పీడింపబడుచున్నను, పగటివేళ లంకాపట్టణమును చూడగోరిన నాకేమియు బాధకలుగలేదు.

153. అంతట శూరులైన రాక్షసులు, కట్టి, అగ్నిచుట్టుముట్టియున్న నన్ను రాజవీథిలో చాటించుచు పట్టణద్వారమునకు చేరిరి.

154. తరువాత, నాపెద్ద ఆకారమును చిన్నదిచేసి, ఆ కట్లను విడిపించుకొని, తిరిగి వెనుకటిస్థితికి వచ్చితిని.

155. ఉక్కుదూలమును తీసికొని ఆ రాక్షసులను హతమార్చితిని. తరువాత పట్టణద్వారముమీదికి నేను తొందరతో దుమికితిని.

156. మండుచున్న తోకతో ఆ పట్టణమును, అంతస్తులతోను, గోపురములతోను సహితముగ ప్రళయకాలాగ్ని ప్రజలనువలె, అలజడి లేకుండ నేను తగులబెట్టితిని.

157. జానకీదేవి తప్పక నశించియుండును. లంకాపట్టణములో తగులబడని ప్రదేశమొక్కటియు కనబడుటలేదు. పట్టణమంతయూ భస్మము చేయబడినది.

158, 159. లంకాపట్టణమును తగులబెట్టినప్పుడు, సీత తగులబడియేయుండును. సంశయములేదు. రాముని పెద్దపనినంతను నేను ఈ విధముగా విఫలముచేసితిని అని యిట్లు శోకము ఆవేశించినవాడనై నేను చింతలో పడితిని.

160. తరువాత నేను, జానకీదేవి తగులబడలేదని, ఆశ్చర్యమైన వార్తను చెప్పుకొను చారణుల శుభాక్షరములుగల వాక్కును వింటిని.

161. ఆశ్చర్యకరమైన ఆ మాటను వినుసరికి శకునములనుబట్టి ఊహించినను జానకి తగులబడలేదను నిశ్చయము నాకు కలిగినది.

దీప్యమానేతు లాఙ్గూలే నమాం దహతి పావకః, 162
హృదయం చ ప్రహృష్టం మే వాతాః సురభిగన్ధినః.

తై ర్నిమిత్తైశ్చ దృష్టార్థైః కారణైశ్చ మహాగుణైః, 163
ఋషివాక్యైశ్చ సిద్ధార్థై రభవం హృష్టమానసః.

పున ర్దృష్ట్వాచ వైదేహీం విసృష్టశ్చ తయా పునః, 164
తతః పర్వత మాసాద్య తత్రారిష్ట మహం పునః.
ప్రతిప్లవన మారేభే యుష్మద్దర్శనకాంక్షయా.

తతః పవనచంద్రార్కసిద్ధగన్ధర్వసేవితమ్, 165
పన్థాన మహ మాక్రమ్య భవతో దృష్టవానిహ.

రాఘవస్య ప్రభావేణ భవతాం చైవ తేజసా, 166
సుగ్రీవస్యచ కార్యార్థం సర్వ మేత దనుష్ఠితమ్.

ఏత త్సర్వం మయా తత్ర యథావ దుపపాదితమ్, 167
అత్ర య న్నకృతం శేషం తత్సర్వం క్రియతా మితి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే హనూమద్వృత్తాంత కథనంనామ అష్ట పఞ్చాశః సర్గః.

**162, 163.** శోక తగులబడినను, అగ్ని నన్ను దహించుటలేదు. నా హృదయమును సంతోషము గలిగియున్నది. వాయువులు పరిమళించుచున్నవి. ప్రత్యక్షఫలముగల ఆశకునములచేతను, మంచి గుణములుగల కారణములచేతను, సిద్ధఫలములైన ఋషివాక్యములచేతను మనస్సులో సంతోషించినవాడనైతిని.

**164.** మరలసీతాదేవినిచూచి, ఆమెచే విడిచిపెట్టబడినవాడనై, తరువాత అరిష్టమను పర్వతముచేరి, మిమ్ములను చూచెడి కోరికతో తిరుగు ప్రయాణమున కెగురనారంభించితిని.

**165.** తరువాత వాయువు, చంద్రసూర్యులు, సిద్ధులు, గంధర్వులు సేవించుచున్న (ఆకాశ)మార్గమును బట్టుకొనివచ్చి, ఇక్కడ మిమ్ముజూచితిని.

**166.** రామచంద్రునిప్రభావముచేతను, మీ తేజస్సుచేతను, సుగ్రీవుని పని సఫలమగుటకు ఇదియంతయు చేసితిని.

**167.** అక్కడ నేనుచేసినదంతయు ఉన్నదున్నట్లు తెలిపితిని. ఈ విషయములో చేయకుండ మిగిలియున్న అదియంతయు చేయబడుగాక.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సున్దరకాణ్డే హనూమద్వృత్తాంత కథనంనామ అష్టపఞ్చాశః సర్గః.

## ఏకోనషష్టితమః సర్గః

# అనన్తరకార్యపర్యాలోచనమ్

ఏత దాఖ్యాయ తత్సర్వం హనుమా న్మారుతాత్మజః, 1
భూయ స్సముపచక్రామ వచనం వక్తు ముత్తరమ్.

సఫలో రాఘవోద్యోగః సుగ్రీవస్య చ సంభ్రమః, 2
శీల మాసాద్య సీతాయా మమచ ప్రవణం మనః.

తపసా ధారయే ల్లోకాన్ క్రుద్ధో వా నిర్దహే దపి, 3
సర్వథాతిప్రవృద్ధో ఽసౌ రావణో రాక్షసాధిపః.

తస్య తాం స్పృశతో గాత్రం తపసా న వినాశితమ్ 4
న త దగ్నిశిఖా కుర్యా త్సంస్పృష్టా పాణినా సతీ,
జనకస్యాత్మజా కుర్యా ద్యత్క్రోధ కలుషీకృతా.

జామ్బవత్ప్రముఖా న్సర్వా ననుజ్ఞాప్య మహాహరీన్, 5
అస్మి న్నేవం గతే కార్యే భవతాం చ నివేదితే.

న్యాయ్యం స్మ సహ వైదేహ్యా ద్రష్టుం తౌ పార్థివాత్మజౌ. 6

అహ మేకో ఽపి పర్యాప్తః సరాక్షసగణాం పురీం, 7
తాం లఙ్కాం తరసా హన్తుం రావణంచ మహాబలమ్.

కిం పునః సహితై ర్వీరై ర్బలవద్భిః కృతాత్మభిః, 8
కృతాస్త్రైః ప్లవగైః శూరై ర్భవద్భి ర్విజయైషిభిః.

# ఏకోనషష్టితమః సర్గః

## అనన్తరకార్యపర్యాలోచనమ్

1. వాయుసుతుడు హనుమంతుడు ఇదియంతయు చెప్పి, మరల సమాధానము చెప్పుటకు తిరిగి మొదలుపెట్టెను.

2. రాముని ప్రయత్నము సఫలము. సుగ్రీవుని అలజడియు సఫలమే. సీతాదేవి శీలము తెలిసికొనిన తరువాత నా మనస్సును మ్రొగ్గినది.

3. రాక్షసాధిపతియైన రావణుడు, తపస్సుచే లోకమును నిలువబెట్ట గలడు. కోపమువచ్చిన లోకములు తగులబెట్టగలడు. ఈతడన్నివిధముల ఉన్నతుడై ఉన్నాడు.

4. సీతాదేవిని తాకిన రావణుని శరీరము తపస్సుచే నశింపకుండ నిలువబెట్టుకొనబడినది. జనకసుత సీత కోపముచే కలుషిత (చెదరిన మనస్సు కలది) అయినపుడు చేయుహాని మండెడిమంట చేతితో ముట్టుకొన్నను చేయదు.

5, 6. జాంబవంతుడు మొదలగు పెద్దవానరులందఱకు తెలిపి, ఈ పని యిట్లుజరిగినపుడు, మీకీవిషయమును విన్నవించుకొనిన తరువాత రాజకుమారులైన రామలక్ష్మణులను, సీతాదేవితోసహా చూచుట న్యాయ్యమైనది.

7. రాక్షస గణములతోకూడిన లంకాపట్టణమును, మహాబలశాలియైన రావణుని, బలముచే చంపుటకు నేనొక్కడనే సరిపడెదను.

8. వీరులు, బలవంతులు, నిశ్చితబుద్ధులు, అస్త్రములు నేర్చినవారు, విజయమును కోరువారు శూరులయిన వానరులగు మీతోకూడిన, చెప్పునదేమున్నది ?

అహం తు రావణం యుద్ధే ససైన్యం స పురస్సరమ్, 9
సహపుత్రం వధిష్యామి సహోదర యుతం యుధి.

బ్రాహ్మ మైన్ద్రంచ రౌద్రంచ వాయవ్యం వారుణం తథా, 10
యది శక్రజితోఽస్త్రాణి దుర్నిరీక్షాణి సంయుగే.

తా న్యహం విధమిష్యామి నిహనిష్యామి రాక్షసాన్, 11
భవతా మభ్యనుజ్ఞాతో విక్రమో మే రుణద్ధితమ్.

మయా తులా విసృష్టాహి శైలవృష్టి ర్నిరన్తరా, 12
దేవానపి రణే హన్యా త్కింపున స్తా న్నిశాచరాన్.

సాగరో ఽప్యతియా ద్వేలాం మందరః ప్రచలే దపి, 13
న జామ్బవన్తం సమరే కమ్పయే దరివాహినీ.

సర్వరాక్షససఙ్ఘానాం రాక్షసా యే చ పూర్వకాః, 14
అల మేకో వినాశాయ వీరో వాలిసుతః కపిః.

పనస స్యోరువేగేన నీలస్య చ మహాత్మనః, 15
మన్దరోఽపి విశీర్యేత కిం పున ర్యుధి రాక్షసాః.

స దేవాసురయక్షేషు గంధర్వోరగపక్షిషు, 16
మైన్దస్య ప్రతియోద్ధారం శంసత ద్వివిదస్యవా.

అశ్విపుత్రౌ మహాభాగా వేతౌ ప్లవగసత్తమౌ, 17
ఏతయోః ప్రతియోద్ధారం నపశ్యామి రణాజిరే.

పితామహవరోత్సేకా త్పరమం దర్ప మాస్థితౌ, 18
అమృతప్రాశినా వేతౌ సర్వవానరసత్తమౌ.

9. నేనే యుద్ధములో రావణుని సైన్యములతో, సేనాప్రముఖులతో, పుత్రులతో, సోదరులతో సహితముగ చంపి వేయుదును.

10, 11. బ్రహ్మాస్త్రముగాని, ఐంద్రాస్త్రముగాని, రౌద్రాస్త్రముగాని, వాయవ్యాస్త్రముగాని, వారుణాస్త్రముగాని, యుద్ధములో చూడరాని ఇంద్రుని జయించినవాని అస్త్రములుగాని, వానినన్నిటిని ధ్వంసము చేయుదును. రాక్షసుల నందఱను చంపివేయుదును. మీవలన అనుజ్ఞ పొందినచో, నాపరాక్రమమే రావణుని నిరోధించును (హతమార్చును.)

12. నేను యుద్ధములో సాటిలేని తెలిపిలేకుండ కురిపించిన పర్వత వర్షము దేవతలనుకూడ చంపివేయును. రాక్షసులమాట చెప్పవలదేమున్నది?

13. సముద్రము చెలియలికట్ట దాటినను, మందరపర్వతము కదలిపోయినను, శత్రుసైన్యప్రవాహము జాంబవంతుని యుద్ధములో కదలింపజాలదు.

14. వీరుడైన వాలిపుత్రుడు అంగదు డొక్కడే, రాక్షసుల గుంపులను, ఆ రాక్షసులపూర్వులను కూడ నశింపజేయుటకు సరిపడును.

15. పనసుని, మహాత్ముడైన నీలుని తొడల వేగముచే, మందర పర్వతముకూడ విడిపోవును. యుద్ధములో రాక్షసులమాట ఏమి చెప్పవలెను?

16. దేవతలలో, రాక్షసులలో, యక్షులలో, గంధర్వులలో, నాగులలో, పక్షులలోగాని మైందునకు, ద్వివిదునకు ఎదురుగానిలచి యుద్ధము చేయువానిని చెప్పుడు?

17. ఈ వానరోత్తము లిద్దరు అశ్వినీదేవతల పుత్రులు. మహానుభావులు. యుద్ధాంగణములో వీరికి మాఱుగ యుద్ధముచేయువారిని చూడను.

18. బ్రహ్మ ఇచ్చిన వరముల యభివృద్ధిచే మిక్కిలి గర్వించియున్నవారు, అమృతమును భక్షించియున్న వీరు వానరు లందఱిలోను ఉత్తములు.

అశ్వినో ర్మాననార్థం హి సర్వలోకపితామహః, 19
సర్వావధ్యత్వ మతుల మనయో ర్దత్తవా న్పురా.

వరోత్సేకేన మత్తౌచ ప్రమథ్య మహతీం చమూమ్, 20
సురాణా మమృతం వీరౌ పీతవన్తౌ ప్లవఙ్గమౌ.

ఏతా వేవ హి సంక్రుద్ధౌ సవాజిరథకుఞ్జరామ్, 21
లఙ్కాం నాశయితుం శక్తౌ సర్వే తిష్ఠన్తు వానరాః.

మయైవ నిహతా లఙ్కా సర్వా భస్మీకృతా పునః, 22
రాజమార్గేషు సర్వత్ర నామవిశ్రావితం మయా.

జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః, 23
రాజా జయతి సుగ్రీవో రాఘవే ణాభిపాలితః.

అహం కోసలరాజస్య దాసః పవనసంభవః, 24
హనుమా నితి సర్వత్ర నామవిశ్రావితం మయా.

అశోకవనికా మధ్యే రావణస్య దురాత్మనః, 25
అధస్తా చ్ఛింశపా వృక్షే సాధ్వీ కరుణ మాస్థితా.

రాక్షసీభిః పరివృతా శోకసంతాపకర్శితా, 26
మేఘలేఖా పరివృతా చంద్రలేఖేవ నిర్మలా.

అచిన్తయన్తీ వైదేహీ రావణం బలదర్పితమ్, 27
పతివ్రతాచ సుశ్రోణీ అవష్టబ్ధాచ జానకీ.

అనురక్తాహి వైదేహీ రామం సర్వాత్మనా శుభా, 28
అనన్యచిత్తా రామేచ పౌలోమీవ పురందరే.

19. సకలలోకములకు పితామహుడైన బ్రహ్మ, అశ్వినీదేవతలను మన్నించుటకు, వీరిద్దరు ఎవ్వరిచేతను చంపబడకుండుట వరముగా ముందే యిచ్చినాడు.

20. వరగర్వముచే మదించిన ఈ వానరులిద్దరు, దేవతల పెద్దసైన్యమును మథించి, అమృతమును త్రాగియుండిరి.

21. వానరులందరును ఉండనిందు. కోపించిన వీరిద్దరే గుఱ్ఱములతో, రథములతో, ఏనుగులతోసహా లంకాపట్టణమును నశింపజేయుటకు సరిపడి యున్నారు.

22. లంకాపట్టణమునంతను నేనే చిదుకగొట్టినాను. భస్మముచేసితిని కూడ. రాజవీథులలో పేరును వినిపించితిని.

23, 24. ఎక్కువ బలముగల రామునకు జయము. మహాబలుడైన లక్ష్మణునకు జయము. రామునిచే రక్షింపబడిన సుగ్రీవునకు జయము. నేను కోసలదేశాధిపతియైన రామునకు దాసుడను. వాయుసుతుడను. హనుమంతుడను, అని నాపేరు వినిపించితిని.

25. దుష్టుడైన రావణునకు చెందిన అశోకవనము మధ్యలో, శింశపా వృక్షముక్రింద, పతివ్రత దీనముగ ఉన్నది.

26. రాక్షసస్త్రీలచే చుట్టబడియున్నది. దుఃఖసంతాపముచే కృశింప చేయబడినది. మేఘపంక్తిచుట్టిన చంద్రకళవలె నిర్మలముగ నున్నది.

27. అందకత్తె జానకి బలగర్వితుడైన రావణుని లెక్కచేయకుండ, పతివ్రతయై స్థిరముగనున్నది.

28. మంగళస్వరూపిణియైనజానకి, ఏకాగ్రచిత్తముగలదై, శచీదేవి యింద్రునివలె, రామునియందు సర్వవిధముల అనురాగముగలదై యున్నది.

తదేకవాసః సంవీతా రజోధ్వస్తా తథైవచ, 29
శోకసన్తాపదీనాఙ్గీ సీతా భర్తృహితే రతా.

సా మయా రాక్షసీమధ్యే తర్జ్యమానా ముహుర్ముహుః, 30
రాక్షసీభి ర్విరూపాభి ర్దృష్టాహి ప్రమదావనే.

ఏకవేణీ ధరా దీనా భర్తృచిన్తా పరాయణా, 31
అధః శయ్యా వివర్ణాఙ్గీ పద్మినీవ హిమాగమే.

రావణా ద్వినివృత్తార్థా మర్తవ్యకృతనిశ్చయా, 32
కథంచి న్మృగశాబాక్షీ విశ్వాస ముపపాదితా.

తతః సంభాషితా చైవ సర్వ మర్థంచ దర్శితా, 33
రామసుగ్రీవసఖ్యంచ శ్రుత్వా ప్రీతి ముపాగతా.

నియతః సముదాచారో భక్తి ర్భర్తరి చోత్తమా, 34
య న్న హన్తి దశగ్రీవం స మహాత్మా దశాననః,
నిమిత్తమాత్రం రామస్తు వధే తస్య భవిష్యతి.

సా ప్రకృత్యైవ తన్వఙ్గీ తద్వియోగాచ్చ కర్శితా, 35
ప్రతిపత్పాఠశీలస్య విద్యేవ తనుతాంగతా.

ఏవ మాస్తే మహాభాగా సీతా శోకపరాయణా, 36
య దత్ర ప్రతికర్తవ్యం తత్సర్వ ముపపాద్యతామ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
అనన్తరకార్య ప్రరోచనంనామ ఏకోనసప్తితమః సర్గః.

29. ఆ ఒక్కవస్త్రమునే కట్టుకొనియున్నదై, అట్లే ధూళిధూసరమై యున్నదై, దుఃఖసంతాపముచే దీనమైన అవయవములుగలదైన సీతాదేవి భర్తకు హితవుచేయుటలో ఆసక్తిగలదై యున్నది.

30. ఆ సీతను వికృతరూపములుగల రాక్షస స్త్రీలు, మాటి మాటికి భయపెట్టుచుండగా, ఉద్యానవనములో రాక్షసస్త్రీలమధ్య నేను చూచితిని.

31, 32. సీత, ఒక్కజడను ధరించి, దీనయై, భర్తను గూర్చిన చింతలో మునిగినదై, నేలయేప్రక్కగా గలదై, హేమంతకాలములో తామరతీగవలె వెలవెలబోయిన శరీరముగలదై, రావణునివలన ప్రయోజనము లేదని మరణించుటకు నిశ్చయము చేసికొనియున్నది. ఆస్థితిలో లేడిపిల్ల చూపులుగలదైయున్న సీతాదేవికి ఎట్లో విశ్వాసముకలుగునట్లు చేసితిని.

33. అంతట ఆమెతో మాటాడి, విషయమంతయు తెలిపితిని. రామసుగ్రీవుల స్నేహమును విని ఆమె సంతసించినది.

34. ఆమెకు మంచినడవడి స్థిరముగానున్నది. భర్తయెడల భక్తికూడ ఉత్తమమైనది. అందువలననే రావణుని చంపుటలేదు. రావణుడును మహాత్ముడు. రావణుని చంపుటలో రాముడు నిమిత్తమాత్రుడు కాగలడు.

35. ఆమె సహజముగ కృశించిన శరీరముగలది. రాముని వియోగముచేతను కృశింపజేయబడినదై, పాడ్యమినాడు చదువగోరువాని చదువువలె తరిగియున్నది.

36. మహానుభావురాలైన సీత, దుఃఖపరాయణయై ఇట్లున్నది. ఈ విషయమున ఏమిబదులు చేయవలెనో, అది యంతయు తెలుపుడు.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాండే
అనన్తరకార్య ప్రరోచనంనామ ఏకోనషష్టితమః సర్గః

## షష్టితమః సర్గః

# అఙ్గదజామ్బవత్సంవాదః

తస్య తద్వచనం శ్రుత్వా వాలిసూను రభాషత 1
అయుక్తంతు వినా దేవీం దృష్టవద్భి శ్చ వానరాః,
సమీపం గన్తు మస్మాభీ రాఘవస్య మహాత్మనః.

దృష్టా దేవీ నచానీతా ఇతి తత్ర నివేదనమ్, 2
అయుక్త మివ పశ్యామి భవద్భిః ఖ్యాతవిక్రమైః.

నహి నః ప్లవనే కశ్చి న్నాపి కశ్చి త్పరాక్రమే, 3
తుల్యః సామరదైత్యేషు లోకేషు హరిసత్తమాః.

తేష్వేవం హతవీరేషు రాక్షసేషు హనూమతా, 4
కి మన్య దత్ర కర్తవ్యం గృహీత్వాయామ జానకీమ్.

రామలక్ష్మణయో ర్మధ్యే న్యస్యామ జనకాత్మజామ్, 5
కిం వ్యలీకై స్తు తాన్ సర్వాన్ వానరా న్వానరర్షభాన్.

వయమేవ హి గత్వా తాన్ హత్వా రాక్షసపుఙ్గవాన్, 6
రాఘవం ద్రష్టు మర్హామః సుగ్రీవం సహ లక్ష్మణమ్.

తమేవం కృతసంకల్పం జామ్బవాన్ హరిసత్తమః, 7
ఉవాచ పరమప్రీతో వాక్య మర్థవ దర్థవిత్.

నైషాబుద్ధి ర్మహాబుద్ధే యద్బ్రవీషి మహాకపే, 8
విచేతుం వయ మాజ్ఞప్తా దక్షిణాం దిశ ముత్తమామ్.

నానేతుం కపిరాజేన నైవం రామేణ ధీమతా. 9

## షష్టితమః సర్గః

# అఙ్గదజామ్బవత్సంవాదః

1. హనుమంతుని మాటవిని, వాలిసుతుడు ఇట్లనెను. సీతాదేవిని చూచిన వానరులమైన మనము, సీతాదేవిలేకుండ మహాత్ముడైన రాముని దగ్గరకు వెళ్లుట అయుక్తము.

2. సీతాదేవిని చూచితిమి. తీసికొనిరాలేదు అని ప్రసిద్ధమైన పరాక్రమముగల మీరు అక్కడ చెప్పుట తగదన్నట్లు నేను అనుకొనుచున్నాను.

3. వానరోత్తములారా! దుముకుటలోగాని, పరాక్రమములోగాని మనకు సాటియైనవాడు, దేవదైత్యులతో కూడియున్న లోకములలో ఒక్కడును లేడు.

4. హనుమంతుడు రాక్షసవీరులనిట్లు హతమార్చినపుడు, ఇక చేయవలసిన దేమున్నది? జానకీదేవిని తీసికొనిపోవుదము.

5. రామలక్ష్మణులమధ్యలో సీతాదేవినుంచెదము. అసత్యములతో పనియేమి? మిగిలినవానరోత్తములెందుకు?

6. మనమేపోయి గట్టిరాక్షసులను చంపి, శ్రీరాముని లక్ష్మణసహితుడైన సుగ్రీవుని చూచుటకు తగియున్నాము.

7. ఈవిధముగ సంకల్పముచేసియున్న అంగదునిగూర్చి, వానరులలో ఉత్తముడైన జాంబవంతుడు చాల సంతోషించినవాడై, కార్యము తెలిసినవాడై సార్థకమైనమాట పలికెను.

8, 9. గొప్పబుద్ధిమంతుడా! మహావానరా! నీవుపలికినది తగిన ఆలోచనగాదు. మనము ఉత్తమమైన దక్షిణదిక్కు వెదకివచ్చుట కాజ్ఞాపింపబడితిమి. కపిరాజయిన సుగ్రీవునిచేగాని, బుద్ధిశాలియైన రామునిచేగాని సీతను తీసికొనివచ్చుట కాజ్ఞాపింపబడలేదు.

కథంచి న్నిర్జితాం సీతా మస్మాభి ర్నాభిరోచయేత్, 10
రాఘవో నృపశార్దూలః కులం వ్యపదిశన్ స్వకమ్.

ప్రతిజ్ఞాయ స్వయం రాజా సీతా విజయ మగ్రతః, 11
సర్వేషాం కపిముఖ్యానాం కథం మిథ్యా కరిష్యతి.

విఫలం కర్మచ కృతం భవే త్తుష్టి ర్న తస్య చ, 12
వృథాచ దర్శితం వీర్యం భవే ద్వానరపుఙ్గవాః.

తస్మా ద్గచ్ఛామ వై సర్వే యత్ర రామః సలక్ష్మణః, 13
సుగ్రీవశ్చ మహాతేజాః కార్యస్యాస్య నివేదనే.

నతావ దేషా మతిరక్షమానో 14
యథా భవాన్ పశ్యతి రాజపుత్ర,
యథాతు రామస్య మతి ర్నివిష్టా
తథా భవాన్ పశ్యతు కార్యసిద్ధిమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
అఙ్గదజామ్బవత్సంవాదో నామ
షష్టితమః సర్గః

10. మనమెట్లో విజయమునుసాధించి, సీతను గొనిపోయిన రాజ శార్దూలుడు రాముడు తనకులమును పెద్దదనుచు ఇష్టపడకపోవచ్చును.

11. రాజు ముందుగ వానరశ్రేష్ఠులందఱయెదుట సీతావిజయమును ప్రతిజ్ఞచేసి, దానినెట్లు అసత్యముచేయును ?

12. వ్యర్థమయినపనిచేసినట్లగును. ఆతనికి సంతుష్టియు ఉండదు. వానరోత్తములారా ! వ్యర్థముగ పరాక్రమముచూపించుటయగును.

13. అందువలన రాముడు, లక్ష్మణుడు, మహాతేజశ్శాలియైన సుగ్రీవుడు, ఉన్నచోటికి ఈకార్యమును తెలుపుటకు వెళ్లుదము.

14. రాజపుత్రా ! నీవు తలచిన యీ ఆలోచన మాకు సరిపడిలేదు. రామునిఆలోచన ఏవిధముగనుండునో, ఆవిధమైన కార్యసిద్ధిని నీవు చూపెదవుగాక.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాండే
అఙ్గదజామ్బవత్సంవాదో నామ
షష్టితమః సర్గః

## ఏకషష్టితమః సర్గః

# మధువన ప్రవేశః

తతో జామ్బవతో వాక్య మగృహ్ణన్త వనౌకసః, 1
అఙ్గదప్రముఖా వీరా హనుమాంశ్చ మహాకపిః.

ప్రీతిమన్త స్తతః సర్వే వాయుపుత్రపురస్సరాః, 2
మహేన్ద్రాగ్రం పరిత్యజ్య పుప్లువుః ప్లవగర్షభాః.

మేరుమన్దరసంకాశా మత్తా ఇవ మహాగజాః, 3
ఛాదయన్త ఇవాకాశం మహాకాయా మహాబలాః.

సభాజ్యమానం భూతై స్త మాత్మవన్తం మహాబలమ్, 4
హనుమన్తం మహావేగం వహన్త ఇవ దృష్టిభిః.

రాఘవే చార్థనిర్వృత్తిం కర్తుంచ పరమం యశః, 5
సమాధాయ సమృద్ధార్థాః కర్మసిద్ధిభి రున్నతాః.

ప్రియాఖ్యానోన్ముఖాః సర్వే సర్వే యుద్ధాభినన్దినః, 6
సర్వే రామప్రతీకారే నిశ్చితార్థా మనస్వినః.

ప్లవమానాః సముత్పత్య తత స్తే కాననౌకసః, 7
నన్దనోపమ మాసేదు ర్వనం ద్రుమలతాయుతమ్.

యత్తన్మధువనం నామ సుగ్రీవస్యాభిరక్షితమ్, 8
అధృష్యం సర్వభూతానాం సర్వభూతమనోహరమ్.

## ఏకషష్టితమః సర్గః

# మధువన ప్రవేశః

1. అంతట అఙ్గదుడు మొదలయిన వానరవీరులు, మహాకపియైన హనుమన్తుడును, జాంబవంతుని మాటను ఒప్పుకొనిరి.

2. తరువాత వానరులందఱు సంతోషించినవారై, హనుమంతుని ముందుంచుకొనినవారై, మహేంద్రపర్వత శిఖరమునువదలి మీదికెగిరిరి.

3. వారు పెద్దశరీరములు; గొప్పబలములు గలవారు, మేరుమందర పర్వతములను పోలినవారై, మహాపుమేనుగులవలె, ఆకాశమును కప్పివేయు చున్నట్లుండిరి.

4. భూతములచే గౌరవింపబడుచున్నవాడు, మనోనిగ్రహము కల వాడు, గొప్ప బలముగలవాడు, గొప్ప వేగముగలవాడు అగు హనుమంతుని వానరులు చూపులతో మోయుచున్నట్లుండిరి.

5. రామచంద్రునకు కార్యసిద్ధిని, గొప్పకీర్తిని కూర్చుటకు సిద్ధము చేసికొని, సంపూర్ణ ప్రయోజనముగలవారై కార్యసిద్ధిచే ఇతరులకంటె ఉన్నతమైనవారై యుండిరి.

6. అందఱు ప్రియమును చెప్పుటకు సంసిద్ధులు, అందఱు యుద్ధమును అభినందించువారు, అందఱు రామునకు జరిగిన అపకారమునకు బదులు తీర్చుటకు నిశ్చయించుకొన్నవారు, అందఱును ధీరులునై యుండిరి.

7. తరువాత ఆ వానరులు దుముకుచువచ్చి, చెట్లతోను, తీగలతోను కూడి, నందనవనముతో సమానమైన వనమును జేరిరి.

8. అది మధువనమను పేరుగల వనము. సుగ్రీవుని రక్షణలో ఉన్నది సమస్త భూతములకు తాకరానిది. సమస్త ప్రాణులకు మనోహరమైనవి.

య ద్రక్షతి మహావీర్యః సదా దధిముఖః కపిః, 9
మాతులః కపిముఖ్యస్య సుగ్రీవస్య మహాత్మనః.

తే త ద్వన ముపాగమ్య బభూవుః పరమోత్కటాః, 10
వానరా వానరేన్ద్రస్య మనః కా న్తతమం మహత్.

తత స్తే వానరా హృష్టా దృష్ట్వా మధువనం మహత్, 11
కుమార మభ్యయాచ న్త మధూని మధుపిఙ్గలాః.

తతః కుమార స్తా న్వృద్ధా న్జామ్బవత్ప్రముఖా న్కపీన్, 12
అనుమాన్య దదౌ తేషాం నిసర్గం మధుభక్షణే.

తత శ్చానుమతాః సర్వే సంప్రహృష్టా వనౌకసః, 13
ముదితాః ప్రేరితా శ్చాపి ప్రనృత్యన్తో ఽభవం స్తదా.

గాయ న్తి కేచి త్ప్రణమ న్తి కేచిత్ 14
నృత్య న్తి కేచి త్ప్రహస న్తి కేచిత్,
పత న్తి కేచి ద్విచర న్తి కేచి
త్ప్లవ న్తి కేచి త్ప్రలప న్తి కేచిత్.

పరస్పరం కేచి దుపాశ్రయ న్తే 15
పరస్పరం కేచి దుపాక్రమ న్తే,
పరస్పరం కేచి దుపబ్రువ న్తే
పరస్పరం కేచి దుపారమ న్తే.

ద్రుమా ద్ద్రుమం కేచి దభిద్రవ న్తి 16
క్షితౌ నగాగ్రా న్నిపత న్తి కేచిత్,
మహీతలా త్కేచి దుదీర్ణవేగా
మహాద్రుమాగ్రా ణ్యభిసంపత న్తి.

9. వానరోత్తముడు మహాత్ముడు అయిన సుగ్రీవునకు మేనమామ, గొప్ప పరాక్రమవంతుడు దధిముఖుడను వానరుడు, ఆ మధువనము నెప్పుడు రక్షించుచుండును.

10. ఆ వానరులు, వానరరాజైన సుగ్రీవుని మనస్సునకు చాల నచ్చిన ఆ మధువనమును జేరి, చాల సంతోషించినవారైరి.

11. తరువాత తేనెవలె పిఙ్గలవర్ణముగల వానరులు, పెద్దమధువనమును చూచి, సంతసించి, అఙ్గదకుమారుని తేనెలడిగిరి.

12. అంతట అంగదుడు వృద్ధులైన జాంబవంతుడు మున్నగు వానరులతో నాలోచించి, మధువును తినుటకు వారికి అనుమతి నిచ్చెను.

13. తరువాత అంగదునిచే అనుమతింపబడిన వానరులు, మిక్కిలి మెచ్చుకొనినవారై, సంతోషించుచు, ఒకరినొకరు ప్రేరేపించుకొనుచు నాట్యము చేయమొదలుపెట్టిరి.

14. కొందఱు పాడుచుండిరి. కొందఱు నమస్కరించుచుండిరి. కొందఱు నాట్యము చేయుచుండిరి. కొందఱు నవ్వుచుండిరి. కొందఱు పడుచుండిరి. కొందఱు తిరుగుచుండిరి. కొందఱు దుముకుచుండిరి. కొందఱు అతిగ మాటాడుచుండిరి.

15. కొందఱు ఒకరి నొకరు పట్టుకొనుచుండిరి. కొందఱు ఒకరి నొకరు ఆక్రమించుచుండిరి. కొందఱు ఒకరితో నొకరు మాటాడుచుండిరి. కొందఱు ఒకరితో నొకరు మాటాడక ఊరుకొనుచుండిరి.

16. కొందఱు ఒకచెట్టునుండి మఱియొకచెట్టునకు పరుగెత్తుచుండిరి. వృక్షాగ్రమునుండి కొందఱు నేలమీదికి దుముకుచుండిరి. కొందఱు వేగముపట్టి భూమిమీదనుండి పెద్దచెట్లచివర్ల కెగురుచుండిరి.

గాయన్త మన్యః ప్రహస న్నుపైతి 17
హసన్త మన్యః ప్రరుద న్నుపైతి,
రుదన్త మన్యః ప్రణద న్నుపైతి
నదన్త మన్యః ప్రణుద న్నుపైతి.

సమాకులం తత్కపిసైన్య మాసీ 18
న్మధుప్రపానోత్కటసత్త్వచేష్టమ్,
న చాత్ర కశ్చి న్న బభూవ మత్తో
నచాత్ర కశ్చి న్నబభూవ తృప్తః.

తతో వనం తైః పరిభక్ష్యమాణం 19
ద్రుమాంశ్చ విధ్వంసిత పత్త్రపుష్పాన్,
సమీక్ష్య కోపా ద్దధివక్త్రనామా
నివారయామాస కపిః కపీంస్తాన్.

స తైః ప్రవృద్ధైః పరిభ ర్త్స్యమానో 20
వనస్య గోప్తా హరివీరవృద్ధః,
చకార భూయో మతి ముగ్రతేజా
వనస్య రక్షాం ప్రతి వానరేభ్యః.

ఉవాచ కాంశ్చి త్పరుషాణి ధృష్ట 21
మసక్త మన్యాంశ్చ తలై ర్జఘాన,
సమేత్య కైశ్చి త్కలహం చకార
తథైవ సామ్నోపజగామ కాంశ్చిత్.

స తై ర్మదా త్సంపరివార్య వాక్యై 22
ర్బలాచ్చ తేన ప్రతివార్యమాణైః,
ప్రధర్షిత స్త్యక్త భయై స్సమేత్య
ప్రకృష్యతే చా ప్యనవేక్ష్య దోషమ్.

17. ఒకడు పాడుచుండగా మఱియొకడు నవ్వుచు వాని దగ్గరకు పోవుచుండెను. నవ్వుచున్నవానిదగ్గరకు మఱియొకడేడ్చుచు పోవుచుండెను. ఏడ్చుచున్నవానిదగ్గరకు మఱియొకడు పెద్దగా కేకలువేయుచు పోవుచుండెను. కేకలువేయువానిదగ్గరకు వానిని ప్రేరేపించుచు మఱియొకడు పోవుచుండెను.

18. ఆ వానరసైన్యము మధుపానముచే (తేనెత్రాగుటచే) బలము, చేష్టలు, మితిమీఱి చాలవ్యాకులమై యుండెను. వారిలో మత్తెక్కనివాడు ఒక్కడును లేడు. మధుపానముచే తృప్తినొందనివాడుకూడ ఒక్కడును లేడు.

19. అంతట మధువనమును వానరులు తినివేయుట, చెట్ల ఆకులు, పూవులు ధ్వంసముచేయుట చూచి, దధివక్త్రుడను కోతి ఆ కోతులను వలదని వారించెను.

20. మధువనరక్షకుడైన వానరవీరవృద్ధుడు, దధిముఖుడు బాగ పెచ్చుపెరిగిపోయిన ఆకోతులు భయపెట్టుచుండగ, ఉగ్రమైన పరాక్రమము గలిగినవాడై వానరులనుండి వనమును రక్షించుటకు మరల ఆలోచించెను.

21. కొంతమందితో ధృష్టుడై (పొగరుబోతై) పరుషముగ మాటాడెను. మఱికొందఱిని తగలకుండ అరచేతులతో అరకాళ్ళతో కొట్టెను. కొందరితో కూడి దెబ్బలాడెను. అట్లే కొందరితో మంచిమాటలాడెను.

22. మత్తమూలమున గుమిగూడి మాటలతోను, బలముచేతను నివారింపబడుచున్నను భయములేని వానరులచే దధిముఖుడు తప్పులేకుండనే లాగబడుచుండెను.

నఖైస్తు దన్తో దశనై ర్దశన్త 23
స్తలైశ్చ పాదైశ్చ సమాపయన్తః,
మదాత్కపిం తం కపయ స్సమగ్రా
మహావనం నిర్విషయం చ చక్రుః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి-
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
మధువన ప్రవేశో నామ ఏకషష్టితమః సర్గః.

---

## ద్విషష్టితమః సర్గః

# దధిముఖ ఖిలీకారః

తా నువాచ హరిశ్రేష్ఠో హనూమా న్మారుతాత్మజః, 1
అవ్యగ్రమనసో యూయం మధు సేవత వానరాః.

అహ మావారయిష్యామి యుష్మాకం పరిపన్థినః

శ్రుత్వా హనుమతో వాక్యం హరీణాం ప్రవరో ఽఙ్గదః, 2
ప్రత్యువాచ ప్రసన్నాత్మా పిబన్తు హరయో మధు.

అవశ్యం కృతకార్యస్య వాక్యం హనుమతో మమ, 3
అకార్యమపి కర్తవ్యం కి మఙ్గ పున రీదృశమ్.

అఙ్గదస్య ముఖా చ్ఛ్రుత్వా వచనం వానరర్షభాః, 4
సాధుసాధ్వితి సంహృష్టా వానరాః ప్రత్యపూజయన్.

పూజయిత్వాఙ్గదం సర్వే వానరా వానరర్షభమ్, 5
జగ్ము ర్మధువనం తత్ర నదీవేగా ఇవ ద్రుతమ్.

23. కోతులందఱు మత్తువలన, దధిముఖుని గోళ్ళతో రక్కుచు, పళ్ళతో కఱచుచు, అరచేతులతో అరకాళ్ళతో, చావదన్నుచు, ఆ మధు వనములో ఏమియు లేకుండ చేసివేసిరి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే మధువన ప్రవేశో నామ ఏకషష్టితమః సర్గః.

---

## ద్విషష్టితమః సర్గః

## దధిముఖఖిలీకారః

1. వానరశ్రేష్ఠుడు, వాయుసుతుడు హనుమంతుడు, వారితో ఇట్లనెను. వానరులారా! మీరు స్వస్థచిత్తులై తేనె సేవింపుడు.

మీశత్రువులను నేను వారించెదను. (రాకుండ అడ్డగించెదను)

2. హనుమంతునిమాటవిని, వానరోత్తముడైన అఙ్గదుడు ప్రసన్న చిత్తుడై బదులుచెప్పెను. వానరులు తేనె త్రాగెదరుగాక.

3. పనినెఱవేర్చుకొని వచ్చిన హనుమంతుడు చెప్పినమాట, చేయ కూడనిదైనను చేయవలసినదే. ఇటువంటిమాటకు చెప్పవలదేమున్నది ?

4. వానరోత్తములు అఙ్గదునినోట ఆమాటవిని, బాగుబాగని సంత సించి అభినందించిరి.

5. వానరులందఱు కపిసత్తముడైన అంగదుని అభినందించి నదీవేగములవలె తొందరగా మధువనమునకు వెళ్లిరి.

తే ప్రవిష్టా మధువనం పాలా నాక్రమ్య వీర్యతః, 6
అతిసర్గాచ్చ పటవో దృష్ట్వా శ్రుత్వాచ మైథిలీమ్.
పపుః సర్వే మధు తథా రసవత్ఫల మాదదుః. 7

ఉత్పత్యచ తతః సర్వే వనపాలా న్సమాగతాన్, 8
తాడయన్తి స్మ శతశః సక్తాన్ మధువనే తదా.

మధూని ద్రోణమాత్రాణి బాహుభిః పరిగృహ్యచ, 9
పిబన్తి సహితాః సర్వే నిఘ్నన్తిస్మ తథా పరే.

కేచి త్పీత్వా పవిధ్యన్తి మధూని మధుపిఙ్గలాః, 10
మధూచ్ఛిష్టేన కేచిచ్చ జఘ్ను రన్యోన్య ముత్కటాః.

అపరే వృక్షమూలేతు శాఖాం గృహ్య వ్యవస్థితాః, 11
అత్యర్థం చ మదగ్లానాః పర్ణా నాస్తీర్య శేరతే.

ఉన్మత్తభూతాః ప్లవగా మధుమత్తాశ్చ హృష్టవత్, 12
క్షిపన్తిచ తథాన్యోన్యం స్ఖలన్తిచ తథాపరే.

కేచిత్ క్ష్వేలాం ప్రకుర్వన్తి కేచి త్కూజన్తి హృష్టవత్, 13
హరయో మధునా మత్తాః కేచి త్సుప్తా మహీతలే.

కృత్వా కిఞ్చి ద్ధసన్త్యన్యే కేచి త్కుర్వన్తి చేతరత్, 14
కృత్వా కిఞ్చి ద్వదన్త్యన్యే కేచి ద్విధ్యన్తి చేతరత్.

యేఽప్యత్ర మధుపాలాః స్యుః ప్రేష్యా దధిముఖస్య తు, 15
తేఽపి తై ర్వానరై ర్భీమైః ప్రతిషిద్ధా దిశో గతాః.

6, 7. వారందఱు కలసి వనరక్షకులను, పరాక్రమముచే ఆక్రమించి, మధువనములో ప్రవేశించి, అంగదుడనుమతించుటవలన, సీతాదేవిని చూచి విని సమర్థులై రుచిగల తేనెత్రాగి పండ్లను తినిరి.

8. అంతట అందఱు ఎగిరి, మధువనము దాసక్తి గలిగి అడ్డు వచ్చిన వనరక్షకులను వందలరీతులుగ కొట్టుచుండిరి.

9. వారందఱు కలిసి, దొప్పెడు దొప్పెడు తేనె చేతులతో పట్టుకొని త్రాగుచుండిరి. మఱికొందఱు మధుపాత్రలను పగులగొట్టుచుండిరి.

10. తేనెవలె పింగళవర్ణముగల కొందఱు కోతులు తేనెత్రాగి కొట్టుకొనుచుండిరి. కొందఱు ఉద్ధతులై తేనెపట్లతో ఒకరినొకరు కొట్టుకొనుచుండిరి.

11. మఱికొందఱు కొమ్మపట్టుకొని చెట్లమొదళ్లలో నిలిచిపోయిరి. కొందఱు మిక్కిలిగ మత్తుచే వాడినవారై ఆకులు పఱచుకొని పండుకొనుచుండిరి.

12. వానరులు మధుపానముచే మత్తెక్కిన వారై, ఒడలు తెలియని వారై, సంతసించినవారివలె ఒకరినొకరు త్రోసివేయుచుండిరి. మఱి కొందఱు తూలుచుండిరి.

13. మధుపానముచే మత్తులయిన వానరులు కొందఱు సింహనాదము చేయుచుండిరి. కొందఱు సంతోషించిన వారివలె కూయుచుండిరి. కొంతమంది నేలమీద నిద్రించుచుండిరి.

14. కొందరు ఒక పనిచేసి నవ్వుచుండగా మఱియొక రింకొకపని చేయుచుండిరి. మఱికొందఱు ఒక పనిచేసి చెప్పుచుండగా కొందఱు మఱియొకటి కొట్టుచుండిరి.

15. దధిముఖునకు భృత్యులైయుండి తేనె కాయుచున్నవారు, భయంకరులైన అంగదాది వానరులచే వారింపబడి, దిక్కులుపట్టిరి.

జానుభిస్తు ప్రకృష్టాశ్చ దేవమార్గం చ దర్శితాః, 16
అబ్రువన్ పరమోద్విగ్నా గత్వా దధిముఖం కపిమ్.

హనూమతా దత్తవరై ర్హతం మధువనం బలాత్, 17
వయంచ జానుభిః కృష్టా దేవమార్గంచ దర్శితాః.

తతో దధిముఖః క్రుద్ధో వనప స్తత్ర వానరః, 18
హతం మధువనం శ్రుత్వా సాన్త్వయామాస తాన్హరీన్
ఇహాగచ్ఛత గచ్ఛామో వానరాన్ బలదర్పితాన్. 19
బలేన వారయిష్యామో మధు భక్షయతో వయమ్.

శ్రుత్వా దధిముఖ స్యేదం వచనం వానరర్షభాః, 20
పున ర్వీరా మధువనం తేనైవ సహితా యయుః.

మధ్యే చైషాం దధిముఖః ప్రగృహ్య తరసా తరుమ్, 21
సమభ్యధావ ద్వేగేన తేచ సర్వే ప్లవఙ్గమాః.

తే శిలాః పాదపాం శ్చాపి పర్వతాం శ్చాపి వానరాః, 22
గృహీత్వా భ్యగమన్ క్రుద్ధా యత్ర తే కపికుఞ్జరాః.

తే స్వామివచనం వీరా హృదయే ష్వవసజ్య తత్, 23
త్వరయా హ్యభ్యధావ న్త సాలతాలశిలాయుధాః.

వృక్షస్థాంశ్చ తలస్థాంశ్చ వానరా న్బలదర్పితాన్, 24
అభ్యక్రామం స్తతో వీరాః పాలా స్తత్ర సహస్రశః.

అథ దృష్ట్వా దధిముఖం క్రుద్ధం వానరపుఙ్గవాః, 25
అభ్యధావ న్త వేగేన హనుమత్ప్రముఖా స్తదా.

16. కొందఱను మోకాళ్లతో పొడిచి, లేక మోకాళ్లు పట్టుకొని యీడ్చి, దేవమార్గమును (ఆకాశమును, పృష్ఠభాగమును) చూపించిరి. వానరులు చాల వ్యాకులపడి పోయి, దధిముఖునితో ఇట్లు పలికిరి.

17. హనుమంతుడు వరమీయగా, వానరులు మధువనమును బలాత్కారముగా ధ్వంసముచేసినారు. మమ్ము మోకాళ్లుపట్టుకొని యీడ్చినారు. మాకు దేవమార్గము చూపించినారు.

18. అంతట అక్కడ వనరక్షకుడైన దధిముఖుడను వానరుడు కోపగించినవాడై, మధువనము ధ్వంసమగుట విని, ఆ కోతులను ఓదార్చెను.

19. ఇటు రండు పోవుదము. బలగర్వితులై తేనె త్రాగుచున్న వానరులను మనము బలముచే వారించెదము.

20. దధిముఖుని యీ మాటవిని వీరులయిన వానరోత్తములు దధిముఖునితో కూడి, తిరిగి మధువనమునకు వెళ్ళిరి.

21. వారి మధ్యలో దధిముఖుడు బలముకొలది ఒక చెట్టుపట్టుకొని, తొందరగ పరుగెత్తెను. ఆ వానరు లందఱును అట్లే చేసిరి.

22. ఆ వానరులు రాళ్లను, చెట్లను, పర్వతములను తీసికొని కోపముతో ఆ వానరోత్తములున్నచోటికి వెళ్లిరి.

23. ఆ వీరులు ప్రభువుపలికిన ఆమాట మనసులో పెట్టుకొని, ఏపెచెట్లు, తాటిచెట్లు, రాళ్లు ఆయుధములుగ చేసికొని, తొందరగ పరుగెత్తిరి.

24. వీరులయిన వేలకొలది వనపాలకులు, వృక్షమందు నేలమీద ఉన్న బలగర్వితులైన వానరులను ఆక్రమించిరి.

25. తరువాత హనుమంతుడు మొదలయిన వానరోత్తములు, దధిముఖుడు కోపగించుటచూచి, వేగముతో ఎదురుగా పఱుగెత్తి వచ్చిరి.

తం సవృక్షం మహాబాహు మాపతన్తం మహాబలమ్, 26
ఆర్యకం ప్రాహర త్తత్ర బాహుభ్యాం కుపితో ఽఙ్గదః.

మదాన్ధశ్చ న వేదైనం ఆర్యకో ఽయం మమేతి సః, 27
అథైనం నిష్పిపేషాశు వేగవ ద్వసుధాతలే.

సభగ్నబాహూరుభుజో విహ్వలః శోణితోక్షితః, 28
ముమోహ సహసా వీరో ముహూర్తం కపికుఞ్జరః.

స సమాశ్వస్య సహసా సంక్రుద్ధో రాజమాతులః, 29
వానరా న్వారయామాస దణ్డేన మధుమోహితాన్.

స కథంచి ద్విముక్త స్తై ర్వానరై ర్వానరర్షభః, 30
ఉవా చైకాన్త మాశ్రిత్య భృత్యాన్ స్వా న్సముపాగతాన్.

ఏతే తిష్ఠన్తు గచ్ఛామో భర్తా నో యత్ర వానరః, 31
సుగ్రీవో విపులగ్రీవః సహ రామేణ తిష్ఠతి.

సర్వం చై వాఙ్గదే దోషం శ్రావయిష్యామి పార్థివే, 32
అమర్షీ వచనం శ్రుత్వా ఘాతయిష్యతి వానరాన్.

ఇష్టం మధువనం హ్యేత త్సుగ్రీవస్య మహాత్మనః, 33
పితృపైతామహం దివ్యం దేవై రపి దురాసదమ్.

స వానరా నిమా న్సర్వాన్ మధులుబ్ధా న్గతాయుషః, 34
ఘాతయిష్యతి దణ్డేన సుగ్రీవ స్ససుహృజ్జనాన్.

వధ్యా హ్యేతే దురాత్మానో నృపాజ్ఞా పరిభావినః, 35
అమర్ష ప్రభవో రోష స్సఫలో నో భవిష్యతి.

26. మహాబాహువు, గొప్పబలశాలి, పూజ్యుడు అగు దధిముఖుడు వృక్షముచేతబట్టి వచ్చుటచూచి అంగదుడు కోపించి, తన బాహువులతో కొట్టెను.

27. మదముచే గ్రుడ్డివాడైన అంగదుడు, దధిముఖుడు తనకు పూజ్యుడను విషయమునే తెలిసికొనలేదు. అంతట వీనిని వేగముగ నేలమీద పిండి చేసిపెట్టెను.

28. దెబ్బలుతిన్నచేతులు, తొడలు, భుజములు కలవాడై, బెదరినవాడై, రక్తముతో తడిసినవాడై, వీరుడైన వానరోత్తముడు హఠాత్తుగ క్షణకాలము స్మృతిలేనివాడయ్యెను.

29. సుగ్రీవునకు మేనమామయైన ఆదధిముఖుడు శీఘ్రముగ తేరుకొని కోపించినవాడై, మధుపానముచే ఒడలు తెలియని వానరులను కఱ్ఱతో వారించెను.

30. వానరోత్తముడు దధిముఖుడు, ఎట్టులో అంగదాదులచే విడువబడి, రహస్యముగ తనతోవచ్చిన భృత్యులతో ఇట్లనెను.

31. వీరిని ఇక్కడ ఉండనిండు. మనప్రభువు, విశాలకంఠముగల సుగ్రీవ వానరుడు రామునితోగూడి ఉన్నచోటికే మనము పోవుదము.

32. వానరరాజుదగ్గర దోషమంతయు అంగదునిదేయని వినిపించెదను. కోపియయిన సుగ్రీవుడామాటల్విని, ఈ వానరులను కొట్టింపగలడు.

33. ఈ మధువనము మహాత్ముడైన సుగ్రీవునకు ఇష్టమైనది. పితృపితామహక్రమముగా వచ్చుచున్నది. దివ్యమైనది, దేవతలకుకూడ లభింపనిది.

34. తేనెకులోభపడి, ఆయుర్దాయమును కోలుపోయిన యీ వానరులనందఱకు స్నేహితులతో సహా, సుగ్రీవుడు శిక్షవిధించి కొట్టింపగలడు.

35. రాజాజ్ఞను తిరస్కరించు ఈ దుష్టులు చంపవలసినవారే. అప్పుడు మనకు కోపమువలన పుట్టినరోషము సఫలమగును.

ఏవ ముక్త్వా దధిముఖో వనపాలాన్ మహాబలః, 36
జగామ సహసోత్పత్య వనపాలైః సమన్వితః.

నిమేషా న్తరమాత్రేణ సహి ప్రాప్తో వనాలయః, 37
సహస్రాంశుసుతో ధీమాన్ సుగ్రీవో యత్ర వానరః.

రామంచ లక్ష్మణం చైవ దృష్ట్వా సుగ్రీవ మేవచ, 38
సమప్రతిష్ఠాం జగతీ మాకాశా న్నిపపాతహ.

సన్నిపత్య మహావీర్యః సర్వై స్తైః పరివారితః, 39
హరి ర్దధిముఖః పాలైః పాలానాం పరమేశ్వరః.

స దీనవదనో భూత్వా కృత్వా శిరసి చాఞ్జలిమ్, 40
సుగ్రీవస్య శుభౌ మూర్ధ్నా చరణౌ ప్రత్యతాడయత్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతిసహస్రికాయాం సంహితాయాం, సుందరకాణ్డే
దధిముఖఖిలీకారో నామ ద్విషష్టితమః సర్గః.

36. గొప్ప బలముగల దధిముఖుడు, తోటకాపరులతో ఇట్లుచెప్పి, వెంటనే వారితోకూడి ఎగిరివెళ్ళెను.

37. ఆ వానరుడు ఒక్క నిమేషములో రెప్పపాటు కాలములో బుద్ధిమంతుడు సూర్యసుతుడైన సుగ్రీవుడున్నచోటికి వెళ్ళెను.

38. శ్రీరాముని, లక్ష్మణుని, సుగ్రీవునిచూచి ఆకాశమునుండి వారున్న నేలమీదపడెను.

39. మహాపరాక్రమవంతుడు, తోటకాపరులకు ప్రభువుఅగు దధిముఖుడు, వారందఱిని చుట్టబెట్టుకొని దగ్గరకువచ్చి,

40. దధిముఖుడు మొగము వ్రేలాడవేసికొని, తలపై దోసిలిఒగ్గి, సుగ్రీవుని శుభమైన పాదములను శిరస్సుతో తాడించెను (కొట్టెను).

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాణ్డే
దధిముఖఖిలీకారో నామ ద్విషష్టితమః సర్గః.

## త్రిషష్టితమః సర్గః

# సుగ్రీవప్రహర్షః

తతో మూర్ధ్నా నిపతితం వానరం వానరర్షభః, 1
దృష్ట్వై వోద్విగ్నహృదయో వాక్య మేత దువాచహ.

ఉత్తిష్ఠోత్తిష్ఠ కస్మా త్త్వం పాదయోః పతితో మమ, 2
అభయం తే భయం వీర సర్వ మే వాభిధీయతామ్.

సతు విశ్వాసిత స్తేన సుగ్రీవేణ మహాత్మనా, 3
ఉత్థాయ సుమహా ప్రాజ్ఞో వాక్యం దధిముఖో ఽబ్రవీత్.

నైవర్క్ష రజసా రాజ న్నత్వయా నాపి వాలినా, 4
వనం నిసృష్టపూర్వంహి భక్షితం తచ్చ వానరైః.

ఏభిః ప్రధర్షితా శ్చైవ వానరా వనరక్షిభిః, 5
మధూ న్యచిన్తయి త్వేమాన్ భక్షయన్తి పిబన్తిచ.

శిష్ట మత్రాపవిధ్యన్తి భక్షయన్తి తథాపరే, 6
నివార్యమాణా స్తే సర్వే భ్రుకుటిం దర్శయన్తిచ.

ఇమేహి సంరబ్ధతరా స్తథా తై స్సంప్రధర్షితాః, 7
వారయన్తో వనా త్తస్మా త్క్రుద్ధై ర్వానరపుఙ్గవైః.

తత స్తై ర్బహుభి ర్వీరై ర్వానరై ర్వానరర్షభ, 8
సంరక్తనయనైః క్రోధా ద్ధరయః ప్రవిచాలితాః.

# త్రిషష్టితమః సర్గః

# సుగ్రీవప్రహర్షః

1. తరువాత శిరస్సుతో వ్రాలపడిన దధిముఖుని, వానరోత్తముడైన సుగ్రీవుడు చూచినంతనే మనస్సులో వ్యాకులపడి ఈమాటననెను.

2. వీరుడా! లే లే. నీవు నాపాదములమీద ఎందులకుపడితివి ? నీకు అభయమునిచ్చితిని. నీకువచ్చిన భయమేదియో అంతయూ చెప్పుము.

3. మహాత్ముడైన సుగ్రీవునిచే దధిముఖుడు నమ్మకము కలిగింపబడినవాడై మహాప్రాజ్ఞుడై మాటాడెను.

4. రాజా! నీ తండ్రియగు ఋక్షరజస్సుచేగాని, నీచేగాని, వాలిచేగాని, మధువనము స్వేచ్ఛగా భక్షించుటకు ఇంతకు ముందెన్నడును వదలబడలేదు. ఆవనమును అంగదుడు మొదలయిన వానరులు తినివేసినారు.

5. తోటకాపరులైన వీరు అడ్డుకొనినను, వీరిని లెక్కచేయకుండ తేనెపట్లను, తేనెను తినుచు త్రాగుచున్నారు.

6. మిగిలినదానిని కొందఱు క్రింద పడవేయుచున్నారు. మఱికొందఱు తినుచున్నారు. వారి నడ్డుకొనిన బొమముడి చూపించు చున్నారు (కనుబొమ్మ లెగురవేయు చున్నారు.)

7. వీరుచాల పూనికతో ఉండి, ఆ వనమునుండి వానరులను నివారింపగా, వారు కోపముతో వీరిని ఎదుర్కొనిరి.

8. అంతట, వానరోత్తమా! వీరులయిన అంగదాదులు, చాలమంది వానరులు, కోపముతో కన్నులెఱ్ఱజేసి, వీరిని దూరముగ తొలగించివేసిరి.

పాణిభి ర్నిహతాః కేచి త్కేచి జ్జానుభి రాహతాః, 9
ప్రకృష్టాశ్చ యథాకామం దేవమార్గంచ దర్శితాః.

ఏవ మేతే హతా శ్శూరా స్త్వయి తిష్ఠతి భర్తరి, 10
కృత్స్నం మధువనం చైవ ప్రకామం తైః ప్రభక్ష్యతే.

ఏవం విజ్ఞాప్యమానం తం సుగ్రీవం వానరర్షభమ్, 11
అపృచ్ఛ త్తం మహాప్రాజ్ఞో లక్ష్మణః పరవీరహా.

కి మయం వానరో రాజన్ వనపః ప్రత్యుపస్థితః, 12
కంచార్థ మభినిర్దిశ్య దుఃఖితో వాక్య మబ్రవీత్.

ఏవ ముక్తస్తు సుగ్రీవో లక్ష్మణేన మహాత్మనా, 13
లక్ష్మణం ప్రత్యువా చేదం వాక్యం వాక్యవిశారదః.

ఆర్య లక్ష్మణ సంప్రాహ వీరో దధిముఖః కపిః, 14
అఙ్గదప్రముఖై ర్వీరై ర్భక్షితం మధు వానరైః.

విచిత్య దక్షిణామాశా మాగతై ర్హరిపుఙ్గవైః, 15
నైషా మకృతకృత్యానా మీదృశః స్యా దుపక్రమః.

ఆగతైశ్చ ప్రమథితం యథా మధువనం హి తైః, 16
ధర్షితంచ వనం కృత్స్న ముపయుక్తం చ వానరైః.

వనం య దభిపన్నం తైః సాధితం కర్మ వానరైః, 17
దృష్టా దేవీ న సందేహో నచాన్యేన హనూమతా.

న హ్యన్యః సాధనే హేతుః కర్మణో ఽస్య హనూమతః, 18
కార్యసిద్ధి ర్మతిశ్చైవ తస్మి న్వానరపుఙ్గవే.

9. కొందమందిని చేతులతో కొట్టినారు. కొంతమందిని మోకాళ్లతో పొడిచినారు. కొంతమందిని యిష్టము వచ్చినట్లు పీకినారు. కొంతమందికి దేవమార్గము చూపించినారు.

10. నీవు ప్రభువువై యుండగా ఈ శూరులనిట్లు హతమార్చినారు. అంగదుడు మొదలైనవా రా మధువనమంతయూ స్వేచ్ఛగా భక్షించుచున్నారు.

11. ఈవిధముగా దధిముఖునిచే విన్నవింపబడుచున్న వానరోత్తము డైన సుగ్రీవుని, మంచిప్రాజ్ఞుడు, శత్రువీరులను హతమార్చు లక్ష్మణు డది యేమియని అడిగెను.

12. రాజా! వనపాలకుడయిన వానరుడెందులకు వచ్చినాడు? ఏ విషయము నుద్దేశించి యీతడు దుఃఖించుచు మాటాడు చున్నాడు?

13. మహాత్ముడైన సుగ్రీవుని, లక్ష్మణుడిట్లడుగగా, మాటాడ నేర్చిన సుగ్రీవుడు లక్ష్మణునకిట్లు బదులు చెప్పెను.

14. ఆర్యా! లక్ష్మణా! వీరుడైన యీదధిముఖవానరుడు చెప్పున దేమనగా, 'అంగదుడు మొదలయిన వీరులయిన వానరులు మధువును తినివేసినా' రని.

15. దక్షిణదిశను వెదకివచ్చిన వానరోత్తములు, కృతకృత్యులు కాని నాడు, మధుభక్షణమునకు మొదలుపెట్టియుండరు.

16, 17. వచ్చుచుండగనే మధువనమును త్రొక్కివేయుట, వానరు లను బెదరించి వనమంతయూ ఉపయోగించుట, వనమును ఆక్రమించుటే జరిపిన వానరులు పనిని సాధించియున్నారు. సీతాదేవి కనబడిన దనుటలో సందే హము లేదు. ఇతరు డెవ్వడు కాదు. హనుమంతుడే చూచియుండును.

18. ఈ పనిసాధించుటలో హేతువు (కారణమైనవాడు) హను మంతుని కంటె మఱియొకడు కాజాలడు. ఆ వానరోత్తమునిలో, కార్యసిద్ధి, దానికి సరిపడిన ఆలోచనయూ గలదు.

వ్యవసాయశ్చ వీర్యంచ శ్రుతం చాపి ప్రతిష్ఠితమ్ 19
జామ్బవా న్యత్ర నేతాస్యా దఙ్గదశ్చ మహాబలః,
హనూమాం శ్చాప్యధిష్ఠాతా న తస్య గతి రన్యథా.

అఙ్గద ప్రముఖై ర్వీరై ర్హతం మధువనం కిల, 20
వారయ న్తశ్చ సహితా స్తథా జానుభి రాహతాః.

ఏత దర్థ మయం ప్రాప్తో వక్తుం మధురవా గిహ, 21
నామ్నా దధిముఖో నామ హరిః ప్రఖ్యాతవిక్రమః.

దృష్టా సీతా మహాబాహో సౌమిత్రే పశ్య తత్త్వతః, 22
అభిగమ్య తథా సర్వే పిబన్తి మధు వానరాః.

నచా ప్యదృష్ట్వా వైదేహీం విశ్రుతాః పురుషర్షభ, 23
వనం దత్తవరం దివ్యం ధర్షయేయు ర్వనౌకసః.

తతః ప్రహృష్టో ధర్మాత్మా లక్ష్మణః సహ రాఘవః, 24
శ్రుత్వా కర్ణసుఖాం వాణీం సుగ్రీవవదనాచ్చ్యుతామ్.

ప్రాహృష్యత భృశం రామో లక్ష్మణశ్చ మహాబలః, 25
శ్రుత్వా దధిముఖ స్యేదం సుగ్రీవస్తు ప్రహృష్యచ.
వనపాలం పునర్వాక్యం సుగ్రీవః ప్రత్యభాషత. 26
ప్రీతోఽస్మి సోఽహం యద్భుక్తం వనం తైః కృతకర్మభిః 27
మర్షితం మర్షణీయంచ చేష్టితం కృతకర్మణామ్.

19. హనుమంతునిలో కార్యప్రయత్నము, పరాక్రమము, వినికిడియును స్థిరపడియున్నవి. జాంబవంతుడు, మహాబలవంతుడగు అంగదుడు నెక్కడ పనినడిపించువారుగ నుండెదరో, హనుమంతు డెక్కడ అధిష్ఠాతగా నుండునో వారినడవడి వేఱొకరీతిగా ఉండదు.

20. అంగదుడు మొదలయిన వీరులచే మధువనము ధ్వంసము చేయబడినదట. వలదని కలసివారింపగా, వీరిని మోకాళ్లతో కొట్టినారట.

21. మధురముగమాటాడు ఈ వానరుడీవిషయమును చెప్పుట కిక్కడికివచ్చినాడు. ఈతని పేరు దధిముఖుడు. ఈ వానరుడు ప్రసిద్ధ పరాక్రముడు.

22. లక్ష్మణా! యథార్థముపరికింపుము. సీతాదేవి కనబడినది. వానరులందఱుకలసి వనమునాక్రమించి మధుపానముచేయుటను బట్టియే యీ విషయము తెలియుచున్నది.

23. పురుషవరా! ప్రసిద్ధులయిన అంగదాది వానరులు సీతాదేవిని చూడకుండ, వరమీయబడియున్న దివ్యమైన మధువనమును పాడుచేయరు.

24. తరువాత సుగ్రీవుని ముఖమునుండివచ్చిన చెవుల కింపైనమాటను విని, ధర్మాత్ముడైన లక్ష్మణుడు రామసహితుడై సంతోషించెను.

25,26. శ్రీరాముడు, మహాబలశాలియైన సుగ్రీవుడును మిక్కిలి సంతోషించిరి. దధిముఖుని యీవాక్యమునువిని సుగ్రీవుడు సంతోషించి, వనపాలకునితో తిరిగి యిట్లనెను.

27. పనిచేసివచ్చి అంగదుడు మొదలగువారు మధువనమును భక్షించుటవలన నేను సంతోషించితిని. పనిపూర్తిచేసినవారి చరిత్రము (నడవడి) సహింపదగినదని సహించితిని.

ఇచ్ఛామి శీఘ్రం హనుమత్ప్రధానా 28
ఞ్ఛాఖామృగాం స్తాన్ మృగరాజదర్పాన్,
ద్రష్టుం కృతార్థాన్ సహ రాఘవాభ్యాం
శ్రోతుంచ సీతాధిగమే ప్రయత్నమ్.

ప్రీతిస్ఫీతాక్షౌ సంప్రహృష్టౌ కుమారౌ 29
దృష్ట్వా సిద్ధార్థౌ వానరాణాంచ రాజా,
అఙ్గైః సంహృష్టైః కర్మసిద్ధిం విదిత్వా
బాహ్వో రాసన్నాం సో ఽతిమాత్రం ననన్ద.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సున్దరకాణ్డే
సుగ్రీవహర్షో నామ త్రిషష్టితమః సర్గః.

---

## చతుః షష్టితమః సర్గః

# హనూమదాద్యాగమనమ్

సుగ్రీవేణైవ ముక్తస్తు హృష్టో దధిముఖః కపిః, 1
రాఘవం లక్ష్మణం చైవ సుగ్రీవం చాభ్యవాదయత్.

స ప్రణమ్య చ సుగ్రీవం రాఘవౌ చ మహాబలౌ, 2
వానరైః సహితః శూరై ర్దివమే వోత్పపాత హ.

స యథై వాగతః పూర్వం తథైవ త్వరితం గతః, 3
నిపత్య గగనా ద్భూమౌ తద్వనం ప్రవివేశ హ.

28. హనుమంతుడు ముఖ్యుడుగాఉండి సింహదర్పముగల ఆ శాఖామృగములను, కృతార్థులైనవారిని చూడగోరుచున్నాను. సీతనుపొందుటలో ప్రయత్నమును వినగోరుచున్నాను.

29. రాజకుమారులు కృతార్థులై, ప్రీతిచే పెద్దకన్నులుగలవారై, సంతోషించుట వానరరాజు చూచి, వికసించిన అవయవములతో కార్యసిద్ధి చేతులదగ్గరకు వచ్చినట్లు ఆతడు మిక్కిలి సంతోషించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాణ్డే
సుగ్రీవహర్షోనామ త్రిషష్టితమః సర్గః

---

## చతుః షష్టితమః సర్గః

# హనూమదాద్యాగమనమ్

1. సుగ్రీవుడిట్లు చెప్పినంతనే దధిముఖ వానరుడు సంతోషించినవాడై శ్రీరాముని, లక్ష్మణుని, సుగ్రీవుని నమస్కరించెను.

2. దధిముఖుడు సుగ్రీవుని, మహాబలులైన రామలక్ష్మణులను నమస్కరించి, శూరులైన వానరులతోకూడి ఆకాశమునకు ఎగిరెను.

3. ఆతడు వచ్చినట్లే తొందరగాపోయి, ఆకాశమునుండి నేలకురికి ఆ మధువనమునే ప్రవేశించెను.

స ప్రవిష్టో మధువనం దదర్శ హరియూథపాన్, 4
విమదా నుత్థితాన్ సర్వా న్మేహమానా న్మధూదకమ్.

స తా నుపాగమ ద్వీరో బధ్వా కరపుటాఞ్జలిమ్, 5
ఉవాచ వచనం శ్లక్ష్ణ మిదం హృష్టవ దఙ్గదమ్.

సౌమ్య రోషో న కర్తవ్యో య దేభి రభివారితః, 6
అజ్ఞానా ద్రక్షిభిః క్రోధా ద్భవన్తః ప్రతిషేధితాః.

యువరాజ స్త్వ మీశ శ్చ వనస్యాస్య మహాబల, 7
మౌర్ఖ్యా త్పూర్వం కృతో దోష స్తం భవాన్ క్షన్తు మర్హసి.

యథైవ హి పితా తే ఽభూ త్పూర్వం హరిగణేశ్వరః, 8
తథా త్వమపి సుగ్రీవో నాన్యస్తు హరిసత్తమ.

ఆఖ్యాతం హి మయా గత్వా పితృవ్యస్య తవానఘ, 9
ఇహోపయానం సర్వేషా మేతేషాం వనచారిణామ్.

స త్వదాగమనం శ్రుత్వా సహైభి ర్హరియూథపైః, 10
ప్రహృష్టో నతు రుష్టో ఽసౌ వనం శ్రుత్వా ప్రధర్షితమ్.

ప్రహృష్టో మాం పితృవ్య స్తే సుగ్రీవో వానరేశ్వరః, 11
శీఘ్రం ప్రేషయ సర్వాం స్తా నితి హోవాచ పార్థివః.

శ్రుత్వా దధిముఖ స్యైత ద్వచనం శ్లక్ష్ణ మఙ్గదః, 12
అబ్రవీ త్తాన్ హరిశ్రేష్ఠో వాక్యం వాక్యవిశారదః.

4. దధిముఖుడు మధువనములో ప్రవేశించుసరికి, వానరవీరు లందరు మదము తగ్గిలేచి, తేనెనీటిని వదలుచుండుట చూచెను.

5. వీరుడయిన దధిముఖుడు, వారిదగ్గరకుజేరి, దోసిలియొగ్గి, సంతోషించినట్లు అంగదునుద్దేశించి సున్నితముగ ఇట్లు మాటాడెను.

6. సౌమ్యుడా! వీరు (ఈవానరులు) మధువనమును భక్షించుటను వారించినారని కోపపడవలదు. వనపాలకులైన వీరు తెలివితక్కువవలన కోపముతో మిమ్మడ్డగించినారు.

7. మహాబలశాలీ! యువరాజువైన నీవు ఈ వనమున కధికారివే. తెలివితక్కువచే మేముచేసిన తప్పును క్షమింపదగియున్నావు.

8. వానరోత్తమా! పూర్వము మీతండ్రి వానరసంఘములకు ఏవిధముగ ప్రభువైనాడో ఆ విధముగ నీవును, సుగ్రీవుడును ప్రభువులు కాదగియున్నారు. మఱియొకడు కాదగడు.

9. మీ పినతండ్రిదగ్గరకుపోయి, మీరందరు వానరులు ఇక్కడకు వచ్చిన సంగతి చెప్పితిని.

10. అతడు ఈ వానర సేనాధిపతులతో గలిసి నీ వచ్చుటకు వచ్చుట విని, ఈ వనము ధ్వంసము చేసినందులకు సంతోషించెను గాని కోపపడలేదు.

11. నీ పినతండ్రి, వానరప్రభువైన సుగ్రీవుడు సంతోషించి, వారి నందరిని తొందరగా పంపించుమని నాతో అనెను.

12. దధిముఖుడు పలికిన సున్నితమైన మాటవిని, వానరోత్తముడు, మాటనేర్పరియైన అంగదుడు ఆ వానరులతో ఇట్లనెను.

శఙ్కే శ్రుతో ఽయం వృత్తాన్తో రామేణ హరియూథపాః, 13
త త్క్షమం నేహ నః స్థాతు కృతే కార్యే పరంతపాః.

పీత్వా మధు యథాకామం విశ్రాన్తా వనచారిణః, 14
కిం శేషం గమనం తత్ర సుగ్రీవో యత్ర నో విభుః.

సర్వే యథా మాం వక్ష్యన్తి సమేత్య హరియూథపాః, 15
తథాస్మి కర్తా కర్తవ్యే భవద్భిః పరవా నహమ్.

నాజ్ఞాపయితు మీశో ఽహం యువరాజో ఽస్మి యద్యపి, 16
అయుక్తం కృతకర్మాణో యూయం ధర్షయితుం మయా.

బ్రువత శ్చాఙ్గద స్యైవం శ్రుత్వా వచన మవ్యయమ్, 17
ప్రహృష్టమనసో వాక్య మిద మూచు ర్వనౌకసః.

ఏవం వక్ష్యతి కో రాజన్ ప్రభుః సన్ వానరర్షభః, 18
ఐశ్వర్య మదమత్తో హి సర్వో ఽహ మితి మన్యతే.

తవ చేదం సుసదృశం వాక్యం నాన్యస్య కస్యచిత్, 19
సంనతిర్హి తవాఖ్యాతి భవిష్య చ్ఛుభయోగ్యతామ్.

సర్వే వయమపి ప్రాప్తా స్తత్ర గంతుం కృతక్షణాః, 20
స యత్ర హరివీరాణాం సుగ్రీవః పతి రవ్యయః.

త్వయా హ్యనుక్తై ర్హరిభి ర్నైవ శక్యం పదాత్పదమ్, 21
క్వచి ద్గన్తుం హరిశ్రేష్ఠ బ్రూమః సత్య మిదం మ తే.

ఏవంతు వదతాం తేషా మఙ్గదః ప్రత్యభాషత, 22
బాఢం గచ్ఛామి ఇత్యుక్త్వా ఉత్పపాత మహీతలాత్.

13. వానరసంఘాధిపతులారా! రాము డీవృత్తాంతమును తెలిసికొనె నని శంకించుచున్నాను. అందువలన పనిఅయినతరువాత మనమిక్కడ ఉండుట భావ్యముకాదు.

14. ఇష్టమువచ్చినట్లు మధుపానముచేసి, వానరులు విశ్రాంతి తీసికొనియున్నారు. మనప్రభువైన సుగ్రీవుడున్నచోటికి వెళ్ళుటయే మిగిలి యున్నది.

15. వానరసంఘాధిపతులు మీరందఱుకలసి చెప్పినట్లుచేయుదును. కర్తవ్యవిషయమున మీమీదనే నేనాధారపడియున్నాను.

16. నేను యువరాజునైనను, మిమ్మాజ్ఞాపించుట కధికారినిగాను. పనిచేసియున్న మిమ్ము బెదరించుట నాకుతగదు.

17. అంగదుడు పలికిన తిరుగులేనిమాటవిని, వానరులు మనస్సులో సంతోషించి యీమాటపలికిరి.

18. రాజా! వానరోత్తము డెవ్వడు ప్రభువైయుండి ఈవిధముగ పలుకును? ప్రభుత్వమదమత్తుడైన ప్రతివాడు నేనే అని తలచును.

19. ఈపలుకు నీకే బాగుగ సరిపడియున్నది. ఇతరున కెవ్వనికి ఇది తగదు. నీ వినయమే, రాబోవు శుభమునకు నీవు తగియుంటివని చెప్పుచున్నది.

20. ఇక్కడ ఉన్న మేమందఱము, వానరవీరులకు ప్రభువైన సుగ్రీవుడు చెక్కుచెదరనివాడై ఉన్నచోటికి పోవుటకు ఉత్సాహముగలవారమై యుంటిమి.

21. వానరోత్తమా! నీతో చెప్పనిదే కోతులు ఎక్కడికి అడుగుతీసి అడుగు పెట్టుటకు వీలుపడదు. ఇది నీకు సత్యము చెప్పుచున్నాను.

22. వానరు లిట్లు పలుకుచుండగ అంగదుడు బదులుచెప్పెను. సరే పోవుదము. ఇట్లని భూమినుండి మీదికెగిరెను.

ఉత్పేతు స్తమనుత్పేతుః సర్వే తే హరియూథపాః, 23
కృత్వాకాశం నిరాకాశం యన్త్రోత్క్షిప్తా ఇవాచలాః.

తే ఽమ్బరం సహసోత్పత్య వేగవన్తః ప్లవఙ్గమాః, 24
వినదన్తో మహానాదం ఘనా వాతేరితా యథా.

అఙ్గదే హ్యననుప్రాప్తే సుగ్రీవో వానరాధిపః, 25
ఉవాచ శోకోపహతం రామం కమలలోచనమ్.

సమాశ్వసిహి భద్రం తే దృష్టా దేవీ నసంశయః, 26
నాగన్తు మిహ శక్యం తై రతీతే సమయే హి నః.

న మత్సకాశ మాగచ్ఛే త్కృత్యే హి వినిపాతితే, 27
యువరాజో మహాబాహుః ప్లవతాం ప్రవరో ఽఙ్గదః.

యద్య ప్యకృతకృత్యానా మీదృశః స్యా దుపక్రమః, 28
భవే త్సదీనవదనో భ్రాన్తవిప్లుతమానసః.

పితృపైతామహం చైత త్పూర్వకై రభిరక్షితమ్, 29
న మే మధువనం హన్యా దహృష్టః ప్లవగేశ్వరః.

కౌసల్యా సుప్రజా రామ సమాశ్వసిహి సువ్రత, 30
దృష్టా దేవీ న సందేహో న చాన్యేన హనూమతా.

నహ్యన్యః కర్మణో హేతుః సాధనే ఽస్య హనూమతః, 31
హనూమతి హి సిద్ధిశ్చ మతిశ్చ మతిసత్తమ.

23. ఆ వానరసంఘాధిపతులందఱు యంత్రముచే మీది కెత్తబడిన పర్వతములవలె, ఆకాశమును అవకాశములేకుండ చేయుచు ఎగురుచున్న అంగదునివెంట ఆకాశమున కెగిరిరి.

24. ఆ కోతులు వేగముతో ఆకాశమునకు ఒక్కమాఱుగ, వాయువుచే ప్రేరేపింపబడిన మేఘములవలె పెద్దగ ధ్వనిచేయుచు ఎగిరిరి.

25. అంగదుడు రాకపోగా, వానరప్రభువు సుగ్రీవుడు, దుఃఖపీడితుడై పద్మనేత్రుడైన రామునితో అనెను.

26. ఊరడిల్లుము. నీకు శుభమేయగును. సీత కనబడినది. సంశయము లేదు. మనముపెట్టిన గడువుదాటిన తరువాత వారిక్కడికి రాజాలరు.

27. యువరాజు గొప్పబాహువు పరాక్రమము గలవాడు, కోతులలో శ్రేష్ఠుడు, అంగదుడు కార్యముచెడిపోయినచో నాదగ్గరకు రాడు.

28. కృతకృత్యులు (చేయవలసిన పనిచేసినవారు) కానినాడు, ఇటువంటి పని ప్రారంభించుటయుండదు. అట్టివాడు ముఖము వ్రేలాడబడి, భ్రాంతిచే చెదరిపోయిన మనస్సుగలవాడైయుండును.

29. తండ్రితాతల క్రమముగా మాపూర్వులచే రక్షింపబడుచు వచ్చిన మధువనమును వానరాధిపతి ధ్వంసము చేయబోడు.

30. రామచంద్రా! కౌసల్యాదేవి మంచి సంతానముగలది, మంచి వ్రతము (చక్కనినిష్ఠ) గలవాడా! ఊరడిల్లుము. సీతాదేవి కనబడినది. సందేహము లేదు. ఇతరునకెవ్వనికిగాదు. హనుమంతునకే.

31. హనుమంతుడుగాక మఱియొక డీపనికి కారణముగాడు. బుద్ధిమంతులలో ఉత్తముడా! హనుమంతునిలో, కార్యసిద్ధి, బుద్ధి రెండును గలవు.

వ్యవసాయశ్చ వీర్యంచ సూర్యే తేజ ఇవ ధ్రువమ్ 32
జామ్బవా న్యత్ర నేతాస్యా దజ్గదశ్చ బలేశ్వరః,
హనుమాం శ్చా ప్యధిష్ఠాతా న తస్య గతి రన్యథా.

మాభూ శ్చిన్తా సమాయుక్త సంప్ర త్యమితవిక్రమ. 33

తతః కిలకిలాశబ్దం శుశ్రా వాసన్న మమ్బరే, 34
హనుమత్కర్మ దృప్తానాం నర్దతాం కాననౌకసామ్.

కిష్కిన్ధా ముపయాతానాం సిద్ధిం కథయతా మివ, 35
తతః శ్రుత్వా నినాదం తం కపీనాం కపిసత్తమః,
ఆయతాఞ్చితలాఙ్గూలః సో ఽభవ ద్ధృష్టమానసః.

ఆజగ్ము స్తే ఽపి హరయో రామదర్శనకాంక్షిణః, 36
అఙ్గదం పురతః కృత్వా హనూమన్తం చ వానరమ్.

తే ఽఙ్గదప్రముఖా వీరాః ప్రహృష్టా శ్చ ముదాన్వితాః, 37
నిపేతు ర్హరిరాజస్య సమీపే రాఘవస్యచ.

హనుమాంశ్చ మహాబాహుః ప్రణమ్య శిరసా తతః, 38
నియతా మక్షతాం దేవీం రాఘవాయ న్యవేదయత్.

నిశ్చితార్థ స్తత స్తస్మిన్ సుగ్రీవః పవనాత్మజే, 39
లక్ష్మణః ప్రీతిమాన్ ప్రీతం బహుమానా దవైక్షత.

32. ప్రయత్నము, పరాక్రమము సూర్యునిలో తేజస్సువలె అతనిలో స్థిరములైయున్నవి. ఎక్కడ జాంబవంతుడుపని నడిపించువాడో, అంగదుడు సైన్యాధిపతియో, హనుమంతుడు కార్యము నిర్వహించువాడో, వాని వర్తనము మఱియొక విధముగ నుండదు.

33. అపరిమిత పరాక్రమముగల రామా ! చింతింపకుము.

34. అంతట ఆకాశములో హనుమంతుడు సాధించిన పనిచే గర్వించియున్న వానరుల కిలకిలధ్వని దగ్గరగా వినబడెను.

35. వారు కార్యసిద్ధిని తెలుపుచు కిష్కింధా పట్టణమునకు వచ్చుచుండిరి. వానరోత్తముడైన సుగ్రీవుడు, కోతులు చేయుచున్న చప్పుడువిని, తోకను పొడుగుచేసి, మనస్సులో సంతసించెను.

36. ఆ వానరులును శ్రీరాముని దర్శనమును కోరుచు, అంగదుని, హనుమంతుని ముందఱ పెట్టుకొని వచ్చిరి.

37. అంగదుడు మొదలయిన వానర వీరులు మిక్కిలి హర్షించినవారై, సంతోషముతో సుగ్రీవునకు, రామునకు సమీపమున దిగిరి.

38. మహాబాహువైన హనుమంతు డంతట రామునకు శిరస్సుతో నమస్కరించి, సీతాదేవి నియమవతియై చెక్కుచెదరకుండ ఉండెనని రామునకు విన్నవించెను.

39. తరువాత సుగ్రీవుడు వాయుసుతుడే పనిసాధించెనని నిశ్చయించుకొనెను. లక్ష్మణుడు హనుమంతునియెడల ప్రీతిగలవాడై, ఆదరముతో అతని చూచెను.

ప్రీత్యాచ రమమాణో ఽథ రాఘవః పరవీరహా, 40
బహుమానేన మహతా హనుమన్త మవైక్షత.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనుమదాద్యాగమనంనామ చతుఃషష్టితమః సర్గః.

## పఞ్చషష్టితమః సర్గః

# చూడామణి ప్రదానమ్

తతః ప్రస్రవణం శైలం తే గత్వా చిత్రకాననమ్, 1
ప్రణమ్య శిరసా రామం లక్ష్మణంచ మహాబలమ్.

యువరాజం పురస్కృత్య సుగ్రీవ మభివాద్యచ, 2
ప్రవృత్తి మథ సీతాయాః ప్రవక్తు ముపచక్రముః.

రావణాన్తః పురే రోధం రాక్షసీనాం చ తర్జనమ్, 3
రామే సమనురాగంచ య శ్చాయం సమయః కృతః.

ఏత దాఖ్యాన్తి తే సర్వే హరయో రామసన్నిధౌ, 4
వైదేహీ మక్షతాం శ్రుత్వా రామ స్తూత్తర మబ్రవీత్.

క్వ సీతా వర్తతే దేవీ కథం చ మయి వర్తతే, 5
ఏత న్మే సర్వ మాఖ్యాత వైదేహీం ప్రతి వానరాః.

రామస్య గదితం శ్రుత్వా హరయో రామసన్నిధౌ, 6
చోదయన్తి హనూమన్తం సీతావృత్తాన్తకోవిదమ్.

40. శత్రువీరహన్తకుడైనరాముడు ప్రీతితో విహరించుచు, హనుమంతుని గొప్పఆదరముతో చూచెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
హనుమదాద్యాగమనంనామ చతుఃషష్టితమః సర్గః.

---

## పఞ్చషష్టితమః సర్గః

# చూడామణి ప్రదానమ్

1. అంతట ఆ వానరులు చిత్రమైన వనములుంగల ప్రస్రవణ పర్వతమునకు వెళ్లి, శ్రీరాముని, మహాబలశాలియైన లక్ష్మణుని శిరస్సువంచి నమస్కరించి,

2. యువరాజును ముందుపెట్టుకొని సుగ్రీవునకు నమస్కరించి, సీతాదేవి వృత్తాంతమును చెప్పుట కుపక్రమించిరి.

3, 4. సీతాదేవికి రావణుని అంతఃపురములో నిరోధము, రాక్షస స్త్రీలు భయపెట్టుట, సీతకు రామునియెడల గల మంచిప్రేమ, రావణుడు రెండు నెలలు గడువుపెట్టుట, ఈ విషయమును కోతులందఱు రామసన్నిధానములో చెప్పుచుండిరి. జానకీదేవి చెదరకుండుటవిని రాముడు బదులు పలికెను.

5. వానరులారా! సీతాదేవి ఎక్కడఉన్నది? నా విషయమున ఎట్లున్నది? సీతాదేవిని గూర్చిన ఈవిషయమంతయు నాకు చెప్పుడు.

6. రాముని సంభాషణమువిని, వానరులు, సీతావృత్తాంతమును బాగుగ తెలిసియున్న హనుమంతుని, రాముని సన్నిధానములో ఆ వృత్తాంతము తెలుపుమని ప్రోత్సహించుచుండిరట.

శ్రుత్వాతు వచనం తేషాం హనుమాన్ మారుతాత్మజః 7
ప్రణమ్య శిరసా దేవ్యై సీతాయై తాం దిశంప్రతి,
ఉవాచ వాక్యం వాక్యజ్ఞః సీతాయా దర్శనం యథా.

సముద్రం లంఘయి త్వాహం శతయోజన మాయతమ్, 8
అగచ్ఛం జానకీం సీతాం మార్గమాణో దిదృక్షయా.

తత్ర లఙ్కేతి నగరీ రావణస్య దురాత్మనః, 9
దక్షిణస్య సముద్రస్య తీరే వసతి దక్షిణే.

తత్ర సీతా మయా దృష్టా రావణా న్తఃపురే సతీ, 10
సంన్యస్య త్వయి జీవన్తీ రామారామ మనోరథమ్.

దృష్టా మే రాక్షసీ మధ్యే తర్జ్యమానా ముహుర్ముహుః, 11
రాక్షసీభి ర్విరూపాభీ రక్షితా ప్రమదావనే.

దుఃఖ మాపద్య తే దేవీ తవాదుఃఖోచితా సతీ, 12
రావణా న్తఃపురే రుద్ధా రాక్షసీభిః సురక్షితా.

ఏకవేణీధరా దీనా త్వయి చిన్తా పరాయణా, 13
అధః శయ్యా వివర్ణాఙ్గీ పద్మినీవ హిమాగమే.

రావణా ద్వినివృత్తార్థా మర్తవ్య కృతనిశ్చయా, 14
దేవీ కథంచి త్కాకుత్స్థ త్వన్మనా మార్గితా మయా.

ఇక్ష్వాకువంశవిఖ్యాతిం శనైః కీర్తయతా నఘ, 15
సా మయా నరశార్దూల విశ్వాస ముపపాదితా.

7. వాయుసుతుడు హనుమంతుడు వానరులమాటవిని, సీతాదేవికి ఆదిక్కునకు నమస్కరించి, మాటాడుపద్ధతి నెఱిగినవాడై, ఏవిధముగ సీత కనబడెనో, ఆ విషయమును మాటాడెను (ఆ మాట చెప్పెను).

8. జనకసుతయైన సీతను వెదకుచు, ఆమెను కనుగొనుతలంపులో, నూరామడల పొడవుగల సముద్రమును లంఘించి (దాటి) వెళ్ళితిని.

9. అక్కడ, దక్షిణసముద్రము దక్షిణపుఒడ్డున, దురాత్ముడైన రావణునకు 'లంక' అను పట్టణము ఉన్నది.

10. రామా! అక్కడ రావణుని అంతఃపురములో, పతివ్రతయైన సీత నాచే చూడబడినది. ఆ వనిత, కోరికనంతయూ నీయందుంచి జీవించుచు కొనవచ్చినది.

11. రాక్షసస్త్రీలమధ్యలో మాటిమాటికి భయపెట్టబడుచు చూడబడినది. వికృతరూపముగల రాక్షసస్త్రీలు ఉద్యానవనములో ఆమెను రక్షించుచున్నారు.

12. దుఃఖమునకు తగని పతివ్రత నీరాణి, రావణుని అన్తఃపురములో నిరోధింపబడి, రాక్షసస్త్రీలచే సురక్షితయై దుఃఖపడుచున్నది.

13. ఒక్కజడను దాల్చినదై, దీనురాలై, నిన్ను ఏకరీతిగ చింతించుచు, నేలమీద పండుకొనుచు, హేమంతకాలములో తామరతీగవలె, వన్నెతరిగిన శరీరముగలదై యున్నది.

14. రావణునివలన ప్రయోజనములేదని, మరణించుటకు నిశ్చయము చేసికొనియున్న సీతాదేవి, రామా! నీయందే మనసుపెట్టుకొని యుండగా నేను వెదకినాను.

15. దోషరహితా! నరోత్తమా! ఇక్ష్వాకువంశ ప్రసిద్ధిని మెల్లగా కీర్తింపగా ఆమె నామీద విశ్వాసము కలదైనది.

తతః సంభాషితా దేవీ సర్వ మర్థంచ దర్శితా, 16
రామ సుగ్రీవ సఖ్యంచ శ్రుత్వా ప్రీతి ముపాగతా.

నియతః సముదాచారో భక్తిశ్చాస్యా స్తథా త్వయి, 17
ఏవం మయా మహాభాగా దృష్టా జనకనన్దినీ.

ఉగ్రేణ తపసా యుక్తా త్వద్భక్త్యా పురుషర్షభ. 18

అభిజ్ఞానం చ మే దత్తం యథావృత్తం తవాన్తికే. 19
చిత్రకూటే మహాప్రాజ్ఞ వాయసంప్రతి రాఘవ.

విజ్ఞాప్యశ్చ నరవ్యాఘ్రో రామో వాయుసుత త్వయా, 20
అఖిలేనేహ యద్దృష్ట మితి మా మాహ జానకీ.

అయం చాస్మై ప్రదాతవ్యో యత్నా త్సుపరిరక్షితః, 21
బ్రువతా వచనా న్యేవం సుగ్రీవ స్యోపశృణ్వతః.
ఏష చూడామణిః శ్రీమాన్ మయా సుపరిరక్షితః, 22
మనశ్శిలాయా స్తిలకో గణ్డపార్శ్వే నివేశితః.
త్వయా ప్రణష్టే తిలకే తంకిల స్మర్తు మర్హసి, 23
ఏష నిర్యాతితః శ్రీమాన్ మయా తే వారిసంభవః,
ఏనం దృష్ట్వా ప్రమోదిష్యే వ్యసనే త్వా మివానఘ.

జీవితం ధారయిష్యామి మాసం దశరథాత్మజ, 24
ఊర్ధ్వం మాసా న్నజీవేయం రక్షసాం వశ మాగతా.

ఇతి మా మబ్రవీ త్సీతా కృశాఙ్గీ వరవర్ణినీ, 25
రావణాంతఃపురే రుద్ధా మృగీవోత్ఫుల్లలోచనా.

ఏతదేవ మయాఖ్యాతం సర్వం రాఘవ యద్యథా, 26
సర్వథా సాగరజలే సంతారః ప్రవిధీయతామ్.

తౌ జాతాశ్వాసౌ రాజపుత్రౌ విదిత్వా 27
తచ్చాభిజ్ఞానం రాఘవాయ ప్రదాయ,
దేవ్యా చాఖ్యాతం సర్వమేవానుపూర్వ్యా
ద్వాచా సంపూర్ణం వాయుపుత్రః శశంస.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే చూడామణిప్రదానంనామ పఞ్చషష్టితమః సర్గః.

---

## షట్షష్టితమః సర్గః

## సీతాభాషిత ప్రశ్నః

ఏవ ముక్తో హనుమతా రామో దశరథాత్మజః, 1
తం మణిం హృదయే కృత్వా ప్రరురోద సలక్ష్మణః.

తం తు దృష్ట్వా మణిశ్రేష్ఠం రాఘవః శోకకర్శితః, 2
నేత్రాభ్యా మశ్రుపూర్ణాభ్యాం సుగ్రీవ మిద మబ్రవీత్.

యథైవ ధేనుః స్రవతి స్నేహా ద్వత్సస్య వత్సలా, 3
తథా మమాపి హృదయం మణిరత్నస్య దర్శనాత్.

మణిరత్న మిదం దత్తం వైదేహ్యాః శ్వశురేణ మే, 4
వధూకాలే యథా బద్ధ మధికం మూర్ధ్ని శోభతే.

26. రామచంద్రా! ఇది ఏదియెట్లున్నదో అది అంతయు ఆ విధముగనే నేను చెప్పివేసినాను. సర్వవిధముల సముద్రజలములో సేతువు నిర్మింపబడుగాక.

27. రాజకుమారులు (రామలక్ష్మణులు) ఊరటపొందినట్లు తెలిసికొని, ఆ ఆనవాలును రామచంద్రునకిచ్చి, వాయుపుత్రుడు, సీతాదేవి చెప్పిన దంతయు సక్రమముగ తనమాటలతో సంపూర్ణముగ చెప్పెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సుందరకాండే చూడామణిప్రదానంనామ పఞ్చషష్టితమః సర్గః.

---

## షట్షష్టితమః సర్గః
## సీతాభాషిత ప్రశ్నః

1. హనుమంతు డిట్లుచెప్పగా, దశరథసుతుడైన రాముడు, ఆ మాణిక్యమును హృదయమున బెట్టుకొని లక్ష్మణసహితుడై రోదనముచేసెను.

2. ఆ ఉత్తమమణినిచూచి, రాముడు దుఃఖపీడితుడై, కన్నీరు నిండిన నేత్రములతో సుగ్రీవున కిట్లనెను.

3. ఆవు దూడమీది వాత్సల్యముచే ప్రేమవలన నెట్లు పాలు కార్చునో, ఈ మణిశ్రేష్ఠము కనిపించుటవలన నా హృదయ మట్లు ద్రవించుచున్నది.

4. జానకికి, మామగారయిన దశరథుడు, పెండ్లికూతురయిన సమయమున శిరస్సుపై పెట్టిన చాల శోభించునట్టుగ, ఈ మాణిక్యమును నాకిచ్చినాడు.

అయం హి జలసంభూతో మణిః సజ్జనపూజితః, 5
యజ్ఞే పరమతుష్టేన దత్తః శక్రేణ ధీమతా.

ఇమం దృష్ట్వా మణిశ్రేష్ఠం యథా తాతస్య దర్శనమ్, 6
అద్యాస్మ్యవగతః సౌమ్య వైదేహస్య తథా విభోః.

అయంహి శోభతే తస్యాః ప్రియాయా మూర్ధ్ని మే మణిః, 7
అద్యాస్య దర్శనే నాహం ప్రాప్తాం తా మివ చిన్తయే.

కి మాహ సీతా వైదేహీ బ్రూహి సౌమ్య పునఃపునః, 8
పిపాసు మివ తోయేన సిఞ్చన్తీ వాక్యవారిణా.

ఇతస్తు కిం దుఃఖతరం య దిమం వారిసంభవమ్, 9
మణిం పశ్యామి సౌమిత్రే వైదేహీ మాగతాం వినా.

చిరం జీవతి వైదేహీ యది మాసం ధరిష్యతి, 10
న జీవేయం క్షణమపి వినా తా మసితేక్షణామ్.

నయ మామపి తం దేశం యత్ర దృష్టా మమ ప్రియా, 11
న తిష్ఠేయం క్షణమపి ప్రవృత్తి ముపలభ్య చ.

కథం సా మమ సుశ్రోణీ భీరుభీరుః సతీ సదా, 12
భయావహానాం ఘోరాణాం మధ్యే తిష్ఠతి రక్షసామ్.

శారద స్తిమిరో న్ముక్తో నూనం చంద్ర ఇవామ్బుదైః, 13
ఆవృతం వదనం తస్యా న విరాజతి రాక్షసైః.

కి మాహ సీతా వైదేహీ త త్త్వతః కథ యాద్య మే, 14
ఏతేన ఖలు జీవిష్యే భేషజే నాతురో యథా.

5. ఈ మాణిక్యము జలమునుండి పుట్టినది. సజ్జనులు మెచ్చుకొన్నది. యజ్ఞములో బుద్ధిశాలియైన దేవేంద్రుడు చాల సంతోషించి యిచ్చినది.

6. సౌమ్యుడా! ఈ ఉత్తమమణిని చూచుట ఇప్పుడు తండ్రిని చూచినట్లు విదేహాధిపతియైన జనకుని చూచినట్లు అనిపించినది.

7. ఈ మణి నా ప్రియురాలి శిరస్సునందే శోభించును. ఇది యిప్పుడు కనబడుటచే, ఆమెవచ్చినట్లే అనుకొనుచున్నాను.

8. సౌమ్యుడా! దప్పిక గొన్నవాని నీటితోవలె, వాక్యము లను ఉదకముతో తడుపుచు, జానకి ఏమిపలికినదో, తిరిగి తిరిగి చెప్పుము.

9. సీతాదేవి రాకుండ, నీటిలోపుట్టిన యీమణిని చూచుచుంటిని. ఇంతకంటె పెద్దదుఃఖమేమున్నది?

10. జానకి, మాసము ప్రాణములు నిలువబెట్టుకొనిన చాలకాలము జీవించును. నల్లని కన్నులుగల ఆమెలేకుండ నేనిక క్షణకాలము కూడ జీవింపను.

11. నా ప్రియురాలెక్కడ కనబడినదో ఆ ప్రదేశమునకు నన్ను కూడ చేర్చుము. ఆమెవార్త తెలిసికొనిన తరువాత క్షణకాలముకూడ నిలువలేను.

12. నా భార్య ఎప్పుడు భయపడుచు, భయమును కలిగించు ఘోర రాక్షసుల మధ్య ఎట్లు ఉండుచున్నదో?

13. చీకటినుండి విడువబడి మేఘములచే ఆవరింపబడిన శరత్కాల చంద్రునివలె, రాక్షసులచే చుట్టుకొనబడిన ఆమె ముఖము ప్రకాశింపదు.

14. హనుమన్తా! విదేహరాజసుతయైన సీత ఏమనినదో, నాకిప్పుడు యథార్థముగా తెలుపుము. రోగాతురుడు ఔషధముతోవలె, నేనిప్పుడు దీనితో జీవించెదనుగదా!

మధురా మధురాలాపా కిమాహ మమభామినీ, 15
మద్విహీనా వరారోహా హనుమన్ కథయస్వ మే.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతి సహస్రికాయాం సంహితాయాం సున్దరకాణ్డే
సీతాభాషిత ప్రశ్నోనామ షట్షష్టితమః సర్గః.

---

## స ప్తషష్టితమః సర్గః

# సీతాభాషితానువచనమ్

ఏవ ము క్తస్తు హనుమాన్ రాఘవేణ మహాత్మనా, 1
సీతాయా భాషితం సర్వం న్యవేదయత రాఘవే.

ఇద ము క్తవతీ దేవీ జానకీ పురుషర్షభ, 2
పూర్వవృ త్త మభిజ్ఞానం చిత్రకూటే యథాతథమ్.

సుఖసుప్తా త్వయా సార్థం జానకీ పూర్వ ముత్థితా, 3
వాయసః సహసోత్పత్య విదదార స్తనా న్తరే.

పర్యాయేణ చ సు ప్త స్త్వం దేవ్యఙ్కే భరతాగ్రజ, 4
పునశ్చ కిల పక్షీ స దేవ్యా జనయతి వ్యథామ్.

పునః పున రుపాగమ్య విరరాద భృశం కిల, 5
తత స్త్వం బోధిత స్తస్యాః శోణితేన సముక్షితః.

వాయసేన చ తేనై వ సతతం బాధ్యమానయా, 6
బోధితః కిల దేవ్యా త్వం సుఖసు ప్తః పరంతప.

15. మధుర యయినది, మధురముగ మాటాడునది, మంచిఆకారము గలది నాకుదూరమైనది, నాభార్య యేమన్నదో హనుమన్తా! నాకు చెప్పుము.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
చతుర్వింశతిసహస్రికాయాం సంహితాయాం సుందరకాండే
సీతాభాషిత ప్రశ్నోనామ షట్షష్టితమః సర్గః.

---

## సప్తషష్టితమః సర్గః

# సీతాభాషితానువచనమ్

1. మహాత్ముడైన రామచంద్రు డిట్లనగా, సీత మాటాడినవిషయ మంతయు హనుమంతుడు రామునకు విన్నవించెను.

2. పురుషోత్తమా! జానకీదేవి చిత్రకూట పర్వతమునందుండగ వెనుకజరిగిన ఆనవాలు విషయమును ఉన్నదున్నట్లుగ ఈ విధముగ చెప్పినది.

3. జానకి, నీతోకూడ సుఖముగ నిద్రించి ముందులేచియుండగా, కాకి ఆకస్మికముగావచ్చి స్తనమధ్యములో చీల్చివేసెను.

4. భరతాగ్రజా! క్రమముగ నీవు సీతాదేవి యొడిలో నిద్రించితివి. ఆ పక్షి మరల మరల సీతాదేవికి పీడకలిగించుచుండెను.

5. తిరిగి తిరిగివచ్చి, గట్టిగా అఱచుచుండెనట. అంత ఆమె రక్తముచే తడిసి నీవు మేలుకొంటివట.

6. శత్రుతాపకుడా! సుఖముగ నిద్రించిననిన్ను, కాకి ఎడతెగకుండ బాధించుచుండగా, సీతాదేవి నిన్ను లేపినదట.

తాం తు దృష్ట్వా మహాబాహో దారితాం చ స్తనాన్తరే 7
ఆశీవిష ఇవ క్రుద్ధో నిఃశ్వస న్నభ్యభాషథాః.

నఖాగ్రైః కేన తే భీరు దారితంతు స్తనాంతరమ్, 8
కః క్రీడతి స రోషేణ పఞ్చవక్త్రేణ భోగినా.

నిరీక్షమాణః సహసా వాయసం సమవైక్షథాః, 9
నఖై స్స రుధిరై స్తీక్ష్ణై స్తమే వాభిముఖం స్థితమ్.

సుతః కిల సశక్రస్య వాయసః పతతాం వరః, 10
ధరాన్తరచరః శీఘ్రం పవనస్య గతౌ సమః.

తత స్తస్మి న్మహాబాహో కోపసంవర్తితేక్షణః, 11
వాయసే త్వం కృథాః క్రూరాం మతిం మతిమతాంవర.

స దర్భం సంస్తరా ద్గృహ్య బ్రహ్మాస్త్రేణ హ్యయోజయః, 12
స దీప్త ఇవ కాలాగ్ని ర్జజ్వాలాభిముఖః ఖగమ్.

క్షిప్తవాం స్త్వం ప్రదీప్తం హి దర్భం తం వాయసం ప్రతి, 13
తతస్తు వాయసం దీప్తః సదర్భోఽనుజగామహ.

స పిత్రాచ పరిత్యక్తః సురైశ్చ స మహర్షిభిః, 14
త్రీ న్లోకా న్సంపరిక్రమ్య త్రాతారం నాధిగచ్ఛతి.

పున రేవాగత స్త్రస్త స్త్వత్సకాశ మరిన్దమ, 15
సతం నిపతితం భూమౌ శరణ్యః శరణాగతమ్,
వధార్హ మపి కాకుత్స్థః కృపయా పర్యపాలయః.

7. మహాబాహూ! నీవు స్తనమధ్యమున చీల్చబడిన జానకినిచూచి త్రాచుపామువలె కోపించి బుసకొట్టుచు పలికితివి.

8. భయశీలా! నీ స్తనమధ్యమును గోళ్ళకొనలతో ఎవడుచీరినాడు? పగబట్టిన అయిదుముఖములుగలపాముతో ఎవడుచెలగాట మాడుచున్నాడు?

9. బాగుగ పరికించుచు, రక్తముతోగూడిన గోళ్ళతో ఎదురుగా ఉన్న ఆ కాకిని వెంటనే చూచితివి.

10. పక్షులలో శ్రేష్ఠమై వాయుసమానవేగముతో భూమిమీద తొందరగా తిరుగుచున్న ఆ వాయసము దేవేంద్రుని కొడుకట.

11. బుద్ధిమంతులలో ఉత్తముడా! మహాబాహూ! నీవంతట కోపముచే గ్రుడ్లు త్రిప్పుచు, ఆ కాకియెడల క్రూరమైన ఆలోచనచేసితివి.

12. నీవప్పుడు దర్భలప్రోగునుండి ఒక దర్భను తీసి బ్రహ్మాస్త్ర మంత్రముతో సంఘటించితివి. ఆ దర్భ ప్రళయకాలాగ్నివలె, ఆ పక్షి కెదురుగా మండెను.

13. మండుచున్న ఆ దర్భను నీవు కాకిమీదికి వదలితివి. అంతట మండుచున్న ఆ దర్భ, కాకిని వెంటబడి వెళ్లెను.

14. ఆ కాకి తండ్రిచేతను, మహర్షి సహితముగ దేవతలచేతను త్రోసి వేయబడి, మూడులోకములు తిరిగి రక్షించువానిని పొందలేకపోయెను.

15. వాడు భయపడి, శత్రుఘాతుకుడవైన నీదగ్గరకే తిరిగివచ్చెను. శరణాగతుడై భూమిమీద పడియున్నవానిని వధింపతగియున్నను, రామా! నీవు దయతో రక్షించితివి.

మోఘ మస్త్రం న శక్యం తు కర్తు మిత్యేవ రాఘవ, 16
భవాం స్తస్యాక్షి కాకస్య హిన స్తిస్మ సదక్షిణమ్.

రామ త్వాం స నమస్కృత్య రాజ్ఞే దశరథాయచ, 17
విసృష్టస్తు తదా కాకః ప్రతిపేదే స్వ మాలయమ్.

ఏవ మస్త్రవిదాం శ్రేష్ఠః సత్త్వవా న్శీలవా నపి, 18
కిమర్థ మస్త్రం రక్షస్సు న యోజయతి రాఘవః.

ననాగా నాపి గంధర్వా నాసురా న మరుద్గణాః, 19
నచ సర్వే రణే శక్తా రామం ప్రతి సమాసితుమ్.

తస్య వీర్యవతః కశ్చి ద్యద్యస్తి మయి సంభ్రమః, 20
క్షిప్రం సునిశితై ర్బాణై ర్హన్యతాం యుధి రావణః.

భ్రాతు రాదేశ మాదాయ లక్ష్మణో వా పరన్తపః, 21
స కిమర్థం నరవరో నమాం రక్షతి రాఘవః.

శక్తౌ తౌ పురుషవ్యాఘ్రౌ వాయ్వగ్నిసమ తేజసౌ, 22
సురాణా మపి దుర్ధర్షౌ కిమర్థం మా ముపేక్షతః.

మమైవ దుష్కృతం కిఞ్చి న్మహ దస్తి న సంశయః, 23
సమర్థా వపి తౌ యన్మాం నావేక్షేతే పరన్తపౌ.

వైదేహ్యా వచనం శ్రుత్వా కరుణం సాశ్రుభాషితమ్, 24
పున రప్యహ మార్యాం తా మిదం వచన మబ్రువమ్.

16. రామచంద్రా! అస్త్రమును వ్యర్థము చేయుటకు వీలులేదని నీవాతనిని కుడికంటిని హింసించితివట (తీసివేసితివట).

17. రామా! కాకి అప్పుడు నిన్ను, దశరథ మహారాజునకును నమస్కరించి, నీచే విడువబడి తననివాసమును జేరెను.

18. ఈ విధముగ అస్త్రవేత్తలలో ఉత్తముడైన రాముడు, బలవంతుడైనను, ఉత్తమశీలవంతుడైనను రాక్షసులయెడల అస్త్రము నెందులకు ప్రయోగింపడు?

19. రామున కెదురుగా యుద్ధములో నిలుచుటకు నాగులుగాని, గంధర్వులుగాని, అసురులుగాని, దేవతాగణములుగాని అందఱుకూడ సరిపడరు.

20. పరాక్రమవంతుడైన రామునకేమేని నా విషయమైకంగారుపడుట ఉన్నచో, శీఘ్రముగ మిక్కిలి పదునైనబాణములతో రావణుని యుద్ధములో చంపునుగాక.

21. సోదరునిఆజ్ఞ తీసికొని, శత్రుతాపకుడు, రఘువంశమునపుట్టిన నరోత్తముడు అగు లక్ష్మణుడయినను, నన్నేల రక్షింపడు?

22. సమర్థులు, పురుషులలో పెద్దపులులవంటివారు, వాయ్వగ్నులతో సమానమైన తేజస్సుగలవారు, దేవతలకుకూడ కదలింపరానివారు అగు ఆ రామలక్ష్మణులు నన్నెందు కుపేక్షించెదరు?

23. నాదే ఏదో పెద్దపాపకర్మ మున్నదనుటలో సందేహములేదు. సమర్థులైయుండియు, శత్రుతాపకులైనను, రామలక్ష్మణులు నన్నుపేక్షించుచున్నారు.

24. దీనముగకన్నీరుకార్చుచు మాటాడిన సీతాదేవిమాటలు విని నేను మరల ఆ పూజ్యురాలితో ఈ మాటలు పలికితిని.

త్వ చ్ఛోక విముఖో రామో దేవి సత్యేన తే శపే, 25
రామే దుఃఖాభిభూతే తు లక్ష్మణః పరితప్యతే.

కథంచి ద్భవతీ దృష్ట్వా నకాలః పరిశోచితుమ్, 26
ఇమం ముహూర్తం దుఃఖానా మన్తం ద్రక్ష్యసి భామిని.

తా వుభౌ నరశార్దూలౌ రాజపుత్రౌ వనిన్దితౌ, 27
త్వ ద్దర్శన కృతోత్సాహౌ లఙ్కాం భస్మీ కరిష్యతః.

హత్వాచ సమరే క్రూరం రావణం సహ బాన్ధవమ్, 28
రాఘవ స్త్వాం వరారోహే స్వాం పురీం నయితా ధ్రువమ్.

యత్తు రామో విజానీయా దభిజ్ఞాన మనిన్దితే, 29
ప్రీతిసఞ్జననం తస్య ప్రదాతుం త్వ మిహార్హసి.

సాభివీక్ష్య దిశః సర్వా వేణ్యుద్గ్రథన ముత్తమమ్, 30
ముక్త్వా వస్త్రా ద్దదౌ మహ్యం మణిమేతం మహాబల.

ప్రతిగృహ్య మణిం దివ్యం తవ హేతో రఘూద్వహ, 31
శిరసా తాం ప్రణమ్యార్యా మహ మాగమనే త్వరే.

గమనేచ కృతోత్సాహ మవేక్ష్య వరవర్ణినీ, 32
వివర్ధమానం చ హి మా మువాచ జనకాత్మజా.

అశ్రుపూర్ణముఖీ దీనా బాష్పసందిగ్ధభాషిణీ, 33
మమోత్పతనసంభ్రాన్తా శోకవేగ సమాహతా.

25. దేవీ! నీకు సత్యమువీూద ఒట్టుపెట్టుకొనుచున్నాను. రాముడు నీ దుఃఖముచే అన్నిపనులకు విముఖుడై (పెడమొగము పెట్టుకొనినవాడై) యున్నాడు. రాముడు దుఃఖములో పడియున్నపుడు లక్ష్మణు డాతనికై పరితపించుచున్నాడు.

26. ఓ భామినీ! నీవతికష్టముమీద కనబడినావు. ఇకదుఃఖింపవలసిన కాలము కాదు. ఈ క్షణములోనే నీవు దుఃఖములకుచివర చూచెదవు.

27. మనుష్యులలో పెద్దపులులు, రాజకుమారులు, నిందింపబడనివారు అగు రామలక్ష్మణు లిరువురు, నిన్నుచూచుట కుత్సాహపడుచు లంకా పట్టణమును భస్మముచేయుదురు.

28. రాముడు, యుద్ధములో భయంకరుడైన రావణుని బంధుసహిత ముగ హతమార్చి, నిన్ను తనపట్టణమునకు తప్పకతీసికొనిపోవును.

29. నిందింపబడనిదానా! రాముడే తెలిసికొనదగిన ఆనవాలునొకటి, ఆతనికి ప్రీతికలిగించుదానిని ఇక్కడ నీవిచ్చుట మంచిది.

30. మహాబలశాలీ! ఆమె అన్నిదిక్కులకుచూచి, ఉత్తమమైన జడముడినివిప్పి, వస్త్రము (చాటు) నుండి నాకీమాణిక్యము నిచ్చినది.

31. రామచంద్రా! నీకయి దివ్యమయిన ఆ మణితీసుకొని, సీతాదేవికి శిరసువంచి నమస్కారముచేసి, ఇక్కడకువచ్చుటకై తొందరపడితిని.

32. ఉత్తమ వర్ణవతియైన జానకి తిరుగు ప్రయాణముచేయుటకుగల నా ఉత్సాహముచూచి, వృద్ధిపొందుచున్న నాతో ఇట్లనెను.

33. ఆమె కన్నీరునిండిన ముఖముగలదై, కన్నీటిచే సంశయమేర్పడు నట్లు మాటాడుచు, నేను ఎగురుటచే భ్రాంతిపొందినదై, దుఃఖవేగముచే పీడింపబడినదై పలికినది.

హనుమన్ సింహసంకాశౌ తావుభౌ రామలక్ష్మణౌ, 34
సుగ్రీవంచ సహామాత్యం సర్వాన్ బ్రూయా హ్యనామయమ్.

మా మువాచ తతః సీతా స భాగ్యోసి మహాకపే, 35
య ద్ద్రక్ష్యసి మహాబాహుం రామం కమలలోచనమ్.
లక్ష్మణంచ మహాబాహుం దేవరం మే యశస్వినమ్. 36

సీతయా ప్యేవ ముక్తో౽హ మబ్రువం మైథిలీం తథా, 37
పృష్ఠ మారోహ మే దేవి క్షిప్రం జనకనన్దిని.
యావ త్తే దర్శయా మ్యద్య స సుగ్రీవం సలక్ష్మణమ్, 38
రాఘవంచ మహాభాగే భర్తార మసితేక్షణే.

సా౽బ్రవీ న్మాం తతో దేవీ నైష ధర్మో మహాకపే, 39
య త్తే పృష్ఠం సిషేవే ౽హం స్వవశా హరిపుంగవ.

పురా చ యదహం వీర స్పృష్టా గాత్రేషు రక్షసా, 40
తత్రాహం కిం కరిష్యామి కాలే నోపనిపీడితా.

గచ్ఛ త్వం హరిశార్దూల యత్ర తౌ నృపతేః సుతౌ, 41
ఇత్యేవం మాం సమాభాష్య భూయః సందేష్టు మాస్థితా.

యథాచ స మహాబాహు ర్మాం తారయతి రాఘవః, 42
అస్మా ద్దుఃఖాంబుసంరోధా త్త్వం సమాధాతు మర్హసి.

ఇమంచ తీవ్రం మమ శోకవేగం 43
రక్షోభి రేభిః పరిభర్త్సనం చ,
బ్రూయా స్తు రామస్య గతః సమీపం
శివశ్చ తే౽ధ్వాస్తు హరిప్రవీర.

34. హనుమంతా! సింహసమానులైన రామలక్ష్మణులనిద్దరను, మంత్రిసహితుడైన సుగ్రీవుని, అందఱను కుశలమడిగితినని చెప్పుము.

35,36. మహాకపీ! మహాబాహువు పద్మనేత్రుడు అగు రాముని, మహాబాహుపరాక్రమవంతుడు, నాకుమఱిది, కీర్తిమంతుడు అగు లక్ష్మణుని చూడగలిగిననీవు భాగ్యవంతుడవు అని సీత నాతో అనెను.

37,38. సీత యిట్లనగా, నేను ఆతీరుగనే సీతాదేవితో ఇట్లంటిని. జానకీ! శీఘ్రముగా నావీపును నీవు ఆరోహింపుము (ఎక్కుము). మహానుభావురాలా! ఇప్పుడే సుగ్రీవ, లక్ష్మణసహితముగ భర్తయైన శ్రీరాముని నీకు జూపించెదను.

39. అంతట ఆ దేవి నాతో ఇట్లుపలికినది. మహావానరా! నేను నాస్వాధీనమునందుండినంతవఱకు నీవీపునాశ్రయించుట యిదిధర్మముకాదు.

40. పూర్వము నేను రాక్షసునిచే అవయవములందు కాలముచే నిర్బంధింపబడినదాననై స్పృశింపబడితిని (తాకబడితిని). ఆ విషయమున నేనేమిచేయగలను?

41. వానరోత్తమా! రాజపుత్రులున్నచోటికే నీవు వెళ్ళుము. ఈ విధముగ నాతో చెప్పి, మరల వార్త చెప్పమొదలుపెట్టినది.

42. మహాబాహువగు రామచంద్రుడు, నన్నీదుఃఖసముద్రమునుండి ఏవిధముగ గట్టెక్కించునో, నీవా విధముగ సమకూర్ప తగియున్నావు.

43. తీవ్రమయిన ఈ నా దుఃఖవేగమును, ఈ రాక్షసులు భయపెట్టుటను, రామునిదగ్గరకుపోయి చెప్పుము. వానరవీరా! నీమార్గము శుభకరమగుగాక.

ఏత త్తవార్యా నృపరాజసింహ 44
సీతా వచః ప్రాహ విషాదపూర్వమ్,
ఏతచ్చ బుద్ధ్వా గదితం మయా త్వం,
శ్రద్ధత్స్వ సీతాం కుశలాం సమగ్రామ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాణ్డే
సీతాభాషితానువచనంనామ సప్తషష్టితమః సర్గః.

---

## అష్టషష్టితమః సర్గః

# హనూమత్సమాశ్వాస వచనానువాదః

అ థాహ ము త్తరం దేవ్యా పున రు క్తః స సంభ్రమః, 1
తవ స్నేహా న్నరవ్యాఘ్ర సౌహార్దా దనుమాన్య వై.

ఏవం బహువిధం వాచ్యో రామో దాశరథి స్త్వయా, 2
యథా మా మాప్నుయా చ్ఛీఘ్రం హత్వా రావణమాహవే.

యదివా మన్యసే వీర వసైకాహ మరిన్దమ, 3
కస్మింశ్చి త్సంవృతే దేశే విశ్రాన్తః శ్వో గమిష్యసి.

మమ చాప్యల్పభాగ్యాయాః సాన్నిధ్యా త్తవ వానర, 4
అస్య శోకవిపాకస్య ముహూర్తం స్యా ద్విమోక్షణమ్.

గతే హి త్వయి విక్రాన్తే పున రాగమనాయ వై, 5
ప్రాణానా మపి సందేహో మమ స్యా న్నాత్ర సంశయః.

44. మనుష్యపాలకా! రాజసింహమా! పూజ్యురాలయిన సీత నీకు దుఃఖపూర్వకముగ ఈమాటచెప్పినది. నేపలికిన ఈమాటలు తెలిసికొని, సీత సంపూర్ణముగ కుశలముగలదియై యున్నట్లు నమ్ముము.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాణ్డే
సీతాభాషితానువచనం నామ సప్తషష్టితమః సర్గః.

---

## అష్టషష్టితమః సర్గః

# హనూమత్సమాశ్వాస వచనానువాదః

1. అంతట ప్రయాణపు తొందరలోఉన్న నాకు, నీతోగల స్నేహమును, సౌహార్దమును (మంచిహృదయము కలిగియుండుటను) ఊహించి సీతాదేవి మరల బదులుపలికినది.

2. రావణుని యుద్ధములోచంపి దశరథపుత్రుడైన రాముడు, నన్ను శీఘ్రముగ ఎట్లుపొందునో, ఈవిధముగా అనేకరీతులుగ తెలుపుము.

3. శత్రుమర్దనుడవైన వీరా! నీవుండదలచినచో, ఒక చాటైనచోట ఒకదినము ఉండుము. విశ్రమించి రేపు వెళ్లవచ్చును.

4. వానరా! స్వల్పమయిన అదృష్టముగల నాకు నీవు దగ్గరఉండుట వలన, ఈ దుఃఖపరిణతికి క్షణకాలము విడుదల అగును.

5. పరాక్రమవంతుడవైన నీవు వెళ్లిన, తిరిగివచ్చునంతలో నా ప్రాణములకుకూడ సందేహమే ఏర్పడును. ఇందులో సంశయములేదు.

తవాదర్శనజః శోకః భూయో మాం పరితాపయేత్, 6
దుఃఖా ద్దుఃఖపరాభూతాం దుర్గతాం దుఃఖభాగినీమ్.

అయం చ వీర సందేహ స్తిష్ఠతీవ మమాగ్రతః, 7
సుమహాం స్త్వత్సహాయేషు హర్యృక్షేషు హరీశ్వర.

కథంను ఖలు దుష్పారం తరిష్యన్తి మహోదధిమ్, 8
తాని హర్యృక్షసైన్యాని తౌ వా నరవరాత్మజౌ.

త్రయాణా మేవ భూతానాం సాగరస్యాస్య లఙ్ఘనే, 9
శక్తిః స్యా ద్వైనతేయస్య వాయో ర్వా తవ వా నఘ.

త దస్మిన్ కార్యనిర్యోగే వీరైవం దురతిక్రమే, 10
కిం పశ్యసి సమాధానం త్వం హి కార్యవిదాం వర.

కామ మస్య త్వమేవైకః కార్యస్య పరిసాధనే, 11
పర్యాప్తః పరవీరఘ్న యశస్య స్తే బలోదయః.

బలైః సమగ్రై ర్యది మాం హత్వా రావణ మాహవే, 12
విజయీ స్వాం పురీం రామో నయే త్త త్స్యా ద్యశస్కరమ్.

యథాహం తస్య వీరస్య వనా దుపధినా హృతా, 13
రక్షసా తద్భయా దేవ తథా నార్హతి రాఘవః.

బలైస్తు సంకులాం కృత్వా లఙ్కాం పరబలార్దనః, 14
మాం నయే ద్యది కాకుత్స్థ స్త త్తస్య సదృశం భవేత్.

తద్యథా తస్య విక్రాన్త మనురూపం మహాత్మనః, 15
భవ త్యాహవశూరస్య తథా త్వ ముపపాదయ.

6. దుఃఖమునుండి దుఃఖమేర్పడి పరాభవింపబడి, దుస్థితికివచ్చి, దుఃఖమును పొందియున్న నన్ను, నీవు కనబడకుండుటవలన పుట్టిన దుఃఖము మరల పరితపింపజేయును.

7. వీరా ! ఈ పెద్దసందేహము నాయెదురుగ ఉన్నట్టులున్నది. నీవు సహాయముగా గల వానరుల ఎలుగులసైన్యములో,

8. ఆ వానర ఋక్షసైన్యములుగాని, ఆ రాజపుత్రులుగాని బొత్తుగ దాటరాని యీ సముద్రమును ఎట్లు దాటగలరని ?

9. గరుత్మంతునకు, వాయువునకు, నీకు ఈ ముగ్గురు ప్రాణులకే ఈ సముద్రము దాటుటకు శక్తియుండును.

10. కార్యవేత్తలలో ఉత్తముడా ! మీఱ శక్యముగాని ఈ కార్య సంఘటనములో సమాధాన మేమి చూచెదవో ?

11. శత్రువీరులను హతమార్చువాడా ! ఈ పని సాధించుటకు నీవొక్కడవే పూర్తిగా సరిపడినవాడవు. నీబలసమృద్ధి కీర్తిని కలిగించునది.

12. రాముడు సరిపడిన సైన్యములతో వచ్చి, యుద్ధములో రావణుని చంపి, విజయవంతుడై నన్ను తనపట్టణము తీసికొనివెళ్లిన అది అతనికి కీర్తి కలిగించునదగును.

13. వీరుడయిన రామునివలని భయముచేతనే రాక్షసుడు కపటముతో నన్నపహరించినాడు. రాముడు, ఆ విధముగ చేయతగడు.

14. శత్రుబలపీడకుడైన రాముడు, సైన్యములతో లంకాపట్టణము చిందరవందరచేసి, నన్ను తీసికొని వెళ్లినచో అది అతనికి సరిపడియుండును.

15. యుద్ధశూరుడయిన ఆ మహాత్ముడు, ఎట్లుపరాక్రమించిన అతనికి తగియుండునో, ఆ విధముగ నీవు తెలుపుము.

తదర్థోపహితం వాక్యం ప్రశ్రితం హేతుసంహితమ్, 16
నిశమ్యాహం తతః శేషం వాక్య ముత్తర మబ్రువమ్.

దేవి హర్యృక్షసైన్యానా మీశ్వరః ప్లవతాం వరః, 17
సుగ్రీవః సత్త్వసంపన్న స్తవార్థే కృతనిశ్చయః.

తస్య విక్రమసంపన్నాః సత్త్వవన్తో మహాబలాః, 18
మనః సంకల్పసంపాతా నిదేశే హరయః స్థితాః.

యేషాం నోపరి నాధస్తా న్న తిర్య క్సజ్జతే గతిః, 19
నచ కర్మసు సీద న్తి మహ త్స్వమితతేజసః.

అసకృత్తై ర్మహాభాగై ర్వానరై ర్బలదర్పితైః, 20
ప్రదక్షిణీకృతాభూమి ర్వాయుమార్గానుసారిభిః.

మద్విశిష్టాశ్చ తుల్యాశ్చ సన్తి తత్ర వనౌకసః, 21
మత్తః ప్రత్యవరః కశ్చి న్నాస్తి సుగ్రీవసన్నిధౌ.

అహం తావ దిహప్రాప్తః కిం పున స్తే మహాబలాః, 22
నహి ప్రకృష్టాః ప్రేష్య న్తే ప్రేష్య న్తే హీతరే జనాః.

తదలం పరితాపేన దేవి మన్యు ర్వ్యపైతు తే 23
ఏకోత్పాతేన తే లఙ్కా- మేష్య న్తి హరియూథపాః.

మమ పృష్ఠగతౌ తౌచ చన్ద్ర సూర్యా వివోదితౌ, 24
త్వత్సకాశం మహాభాగా నృసింహా వాగమిష్యతః.

16. ప్రయోజనముతో కూడి, వినయసహితమై, హేతుయుక్తమైన ఆ వాక్యమునువిని, తరువాత మిగిలిన సమాధానపుమాట చెప్పితిని.

17. దేవీ! వానరుల, ఎలుగుల సైన్యములకు ప్రభువు, దుముకువారిలో ఉత్తముడు, బలసంపన్నుడు అగు సుగ్రీవుడు, నీ విషయమున నిశ్చయము చేసికొని యున్నాడు.

18. పరాక్రమముగలవారు, స్థైర్యముగలవారు, గొప్పబలముగలవారు, మనస్సంకల్ప మున్నచోటికి పోవువారు అగువానరులు ఆతని ఆజ్ఞకు కట్టుబడియున్నారు.

19. వారిపోక మీదకాని, క్రిందకాని, మధ్యనుగాని అడ్డదు. అపరిమితమైన పరాక్రమముగలవారు, పెద్దపనులలోకూడ వెనుకకు తగ్గరు.

20. మహానుభావులు, బలగర్వితులయినవానరులు వాయుమార్గమును బట్టి పోవుచు మాటిమాటికి భూమిని ప్రదక్షిణముచేసిరి.

21. అక్కడ నాకంటె పెద్దవాళ్ళు, నాతోసమానులు అగువానరులు ఉన్నారు. నాకంటె తక్కువవాడొక్కడును, సుగ్రీవునిదగ్గర లేడు.

22. నేనయితే ఇక్కడికి వచ్చితిని. మహాబలవంతులయిన మిగిలిన వారిమాట చెప్పనదేమున్నది ? పెద్దవారలను దూతలుగా పంపరు. సామాన్యులనే దూతలనుగా పంపుదురు.

23. అందువలన పరితాపను వలదు. నీకు దైన్యముపోవుగాక. ఆ వానర యూథపతులు ఒక్కదుముకుతో లంకకు వచ్చివేయుదురు.

24. మహానుభావులయిన మనుజసింహులు ఇద్దరు, నా వీపునెక్కి ఉదయించిన చంద్రసూర్యులవలె నీ దగ్గరకు వచ్చెదరు.

అరిఘ్నం సింహసంకాశం క్షిప్రం ద్రక్ష్యసి రాఘవమ్, 25
లక్ష్మణం చ ధనుష్పాణిం లఙ్కాద్వార ముపస్థితమ్.

నఖదంష్ట్రాయుధా న్వీరాన్ సింహశార్దూలవిక్రమాన్, 26
వానరా న్వారణేన్ద్రాభాన్ క్షిప్రం ద్రక్ష్యసి సంగతాన్.

శైలామ్బుదనికాశానాం లఙ్కాం మలయసానుషు, 27
నర్దతాం కపిముఖ్యానా మచిరా చ్ఛ్రోష్యసి స్వనమ్.

నివృత్తవనవాసంచ త్వయా సార్ధ మరిన్దమమ్, 28
అభిషిక్త మయోధ్యాయాం క్షిప్రం ద్రక్ష్యసి రాఘవమ్.

తతో మయా వాగ్భి రదీనభాషిణా 29
శివాభి రిష్టాభి రభిప్రసాదితా,
జగామ శాన్తిం మమ మైథిలాత్మజా
తవాపి శోకేన తదాభిపీడితా.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతిసహస్రికాయాం సంహితాయాం సుందరకాణ్డే
హనూమత్సమాశ్వాసవచనానువాదో నామ అష్టషష్టితమః సర్గః

సుందరకాణ్డః సంపూర్ణః.

25. సింహమునుపోలినవాడై శత్రుసంహారకుడైన రాముని, ధనుస్సు చేతబట్టినలక్ష్మణుని లంకాద్వారమునకు రాగా తొందరలో నీవు చూచెదవు.

26. గోళ్లు, కోరలు ఆయుధములుగాగలవారు, వీరులు సింహముల వంటి, పెద్దపులులవంటి పరాక్రమముగలవారు, గజరాజులను పోలినవారు అగు వానరులు గుమిగూడుట తొందరలో చూచెదవు.

27. పర్వతములను, మేఘములను పోలినవారై లంకాపట్టణములో మలయపర్వత శిఖరములందు, ధ్వనిచేయుచున్న వానరోత్తములధ్వనిని అచిరకాలములో విందువు.

28. శత్రుమర్దకుడైన రాముడు, అరణ్యవాసము వదలి, నీతోకూడ అయోధ్యాపట్టణములో పట్టాభిషిక్తుడగుటను తొందరగ చూడగలవు.

29. తరువాత నీ దుఃఖముచేతను పీడితయైన జానకీదేవి, దైన్యము లేకుండ పలికిన నా మంగళకరమై ఇష్టమైన మాటలచే అంతట తేరుకొనినదై శాన్తిని పొందినది.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుర్వింశతి
సహస్రికాయాం సంహితాయాం సుందరకాణ్డే
హనూమత్సమాశ్వాసవచనానువాదో నామ అష్టషష్టితమః సర్గః

సుందరకాణ్డః సంపూర్ణః.

688

వేంకట్రామ్ పవర్ ప్రెస్,
పవరుపేట - ఏలూరు.

B CI

A00A10UB146.
BC
V.R. NARLA M
D
Acc

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA104B146 |
| పుస్తకం పేరు | శ్రీమద్వాల్మీకి రామాయణాన్తర్గత సుందరకాండము |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 745 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | CI, 16(16), BCI |
| లేని పేజీలు | no |
| తయారు చేసినది | Jayalakshmi |
| పేజీలు విడదీసినది | Jayalakshmi |
| స్కాన్ చేసినది | Hasmad |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good. |